# ప్రభు క్రీస్తు సిలువ సాక్షులు



సేకరణ : సిస్టర్ గ్రేస్ విజయ టి.యస్

## ప్రభువు నామమునకు సదా మహిమ కలుగును గాక!



ప్రభుయేసు దివ్యనామములో స్తుతిమహిమ ఘనత చెల్లిస్తున్నాను. నన్ను అభిమానిస్తూ, ప్రేమిస్తూ పుస్తక పరిచర్య కొరకు ప్రార్థిస్తున్న అభిమానులు శ్రేయోభిలాషులందరికీ నా వందనాలు. ప్రభువు నాకిచ్చిన దర్శన ఫలితంగా కొనసాగిన ఈ సాక్ష్యాల సేకరణ అనుభవం దేవుని చిత్తం నెరవేర్చుచూ, అశ్రద్ధ చేయక క్రీస్తు అనుచరుల జీవిత గాథలు ఆత్మీయంగా నన్ను ఆధ్యాత్మిక లోతుల్లోకి నడిపించే ధన్యతను ప్రసాదిస్తున్నాయి. వీరంతా మహోన్నతుని స్పర్శతో మార్పు నొందిన వ్యక్తుల అనుభవ గాథలు సువార్త సేవలో ప్రోతాహన్నిస్తున్నాయి. గతంలో యు.ఇ.సి. యఫ్ ద్వారా నేను నా భర్త రాసిన పుస్తకాలు పొందుపర్చబడ్డాయి. నేడు ఈ పుస్తకము 52దిగా ఆధ్యాత్మిక పుష్ప  కదంబమాలలో కూర్చబడుట నాకు పరమానందాన్నిస్తుంది. ఈ 51, 52 పుస్తకాల సేకరణ నా భర్తగారు సుందరరావు గారు పరలోక యాత్ర తరువాత చేసిన అవిరామ కృషి ఫలితము. కొందరి ముఖాముఖి పరిచయాలు నాకు చాలా నెమ్మదిని ఊరటను కల్గించి ఒంటరితనంలో సేదను దీర్చుటను బట్టి దేవుని స్తుతిస్తున్నాను మన జీవితాలు వింతైనవి, విలువైనవిఎన్నో మలుపులు తిరిగితేనే గానీ గమ్యం చేరలేము. ఎన్నో కష్టనష్టాలు కన్నీటి లోయలు ఎత్తుపల్లాలు ఎదుర్కొనవలసి వస్తుంది. స్వకీయుల, స్నేహితుల అకాల మరణాలు గుండె గాయాలను చేసాయి. ప్రతి ఒక్క వ్యక్తి విభిన్న మనస్తత్వాలు గలవారే. విభిన్న కులాలు, నమ్మకాలు, అనుభవాలు ఉన్ననూ క్రీస్తు రక్తంలో కడుగబడిన బంధువులముగా ఒక పుస్తకములో ఇమిడిపోవు ధన్యత ఈ పుస్తకంలో సాక్ష్యాల అనుభవాలు దేవుడందించిన స్ఫూర్తితో నా 60వ యేట ఆరంభించిన పుస్తక సేకరణలో అలుపెరుగక ఆర్థిక సహాయ ప్రోత్సాకాలు నా కుటుంబం అందించగా మీ అందరికీ అందించు గొప్ప భాగ్యము కలిగించిన నా ప్రభువుకే సదా మహిమ కలుగాలని నా ప్రార్థన. సదా దీవిస్తున్న దేవునికి సాక్ష్యాలనందించిన నేటితరం విశ్వాస వీరులు, వీరవనితలందరికీ అభినందనలు, నిండు కృతజ్ఞతలు తెలుపుచున్నాను. మంచి మాట, ముందు మాట రాసిన ఆత్మీయులకు వందనాలు. వెబ్‌సైట్‌లో భద్రపరచిన యు.ఇ.సి.యఫ్ సహవాస అధినేతలకు పెద్దలకు కృతజ్ఞతలు ప్రచురణకు సహకరించిన ప్రియ సోదరిమణులకు జోయ్ పీటర్ గారికి, వసంత  గారికి వందనాలు. మీరంతా చూపిస్తున్న గుర్తింపుకై కృతజ్ఞతతో

సదా మీ సేవలో...

**సోదరి గ్రేస్ విజయ.**

## FAMILY AND FRIENDS ROOM




## DR. SUNDARA RAO MEMORIAL SERVICE IN NEW JERSEY, USA



# ప్రభు క్రీస్తు సిలువ సాక్షులు

సేకరణ :

**శ్రీమతి గ్రేస్ విజయ**



**ప్రభు క్రీస్తు సిలువ సాక్షులు**

ప్రథమ ముద్రణ
ఫిబ్రవరి 2022

ప్రతులు
1000 కాపీలు

సంకలనం
**సిస్టర్. గ్రేస్ విజయ**
విజయవాడ, అమెరికా

ముద్రణ
**గమాలియేల్ ప్రింటర్స్**
36, హుడా కాంప్లెక్స్
తార్నాక, హైదరాబాద్
ఫోన్ : 040-27018467, 9912862800, 9391159657
E-mail : gamalielprinters@gmail.com

# శుభాశీస్సులతో ముందుమాట!



"ప్రభు క్రీస్తు సిలువ సాక్షులు" పుస్తక ముద్రణకు ముందు నా ప్రియ రక్షకుని దీవెనలు మెండుగా నాపై మీపై వర్షించాలని వినయంతో ప్రార్థిస్తూ స్తుతిస్తూ వ్రాయు పదాలు ఆశీర్వాదాన్నందించగలవు.

నేను నమ్మిన క్రీస్తు నన్ను తన బిడ్డగా రక్షణ ఉచితంగా కృప ద్వారా ప్రసాదించిన నాటి నుండి నేటి వరకు ఆయన నాలో ఉంచిన దీపానికి వాక్యము, ప్రార్థన సహనమనె నూనెను అందించి ఆ కాంతిని నిలుపుకోగల్గాను. వెనుదిరగక సిలువను చూస్తూ ఎన్నో శిఖరానుభవాలు, లోయానుభవాలు స్వకీయుల మరణాన్ని ఎదుర్కొన్నాను. ప్రభువు నన్ను ఆదరించి లేవనెత్తి పుస్తక ప్రచురణకు ప్రోత్సహించుటకు ఎందరో సాక్ష్యాలు దరి చేరగా రెండు పుస్తకాలు నింపేశాను. **"క్రీస్తు ప్రేమకు సాక్షులు"** 51వ పుస్తకముగా **"ప్రభు క్రీస్తు సిలువ సాక్షులు"** 52వ పుస్తకంగా ముద్రించు ధన్యతకై సదా దేవుని స్తుతిస్తున్నాను. ఈ అనుభవానికి పునాదిగా నాతో సహకరించిన ఎందరో ఆత్మీయ విశ్వాసుల అండదండలున్నాయి. సాక్ష్యాలందించిన వారు, యూ ట్యూబు సహకారంతో అందుకొని ఫోను ద్వారా అనుమతి పొందగా సేకరించాను.

డి.టి.పి. చేయుటకు సహకరించిన డేవిడ్ మైఖేల్‌తో పాటు సరిదిద్దుటలో ఓర్పు, నేర్పు గల విశ్వాస వీర వనితలుగా సోదరీమణులు జోయ్ పీటర్ గారు, పబ్లిషర్‌గా వసంత మనష్షే గారు వారి స్టాఫ్ నాకెంతో సహకరించి అవిరామంగా కృషి సల్పారు. చాలమంది మిషనెరీ సేవలో పాస్టర్లుగా, ఎవాంజలిస్ట్‌లుగా, అనేక కులాలు, మతాలకతీతంగా వారిచ్చిన గతానుభవాలు నాకెంతో స్ఫూర్తినిచ్చాయి. ఒక్కొక్క సాక్ష్యములో ఔన్నత్యము క్రీస్తు సంధించిన రీతి నాలో విశ్వాసాన్ని పెంచాయి. రుచి చూచి ఎరిగిన క్రీస్తును ఘనపర్చుటకు యీ పుస్తకంలో అందించిన సాక్ష్యాలు అందించిన వారికి పుస్తక రూపంగా నిండు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 60వ ఏట ఆరంభించిన నా సేకరణ నేడు 77 సంవత్సరాలలో అంచెలంచెలుగా అభివృద్ధి చెందించిన రీతి ప్రభువు ప్రేమకు చిహ్నముగా భావిస్తున్నాను. నా కుటుంబీకుల ఆర్థిక సహకారము గతం నుండి నేటి



వరకు ప్రేమ కానుకగా ఆశీర్వాదాలకు ఆలంబనగా నుండి చదువుచూ, ప్రోత్సాహాన్నందించే మీకు ముందు మాట వ్రాయటంలో డాక్టరు దండాల దేవసహాయం స్పందన, నా భర్త, స్నేహితులు, నా ప్రియ సోదరుడు గొప్ప వక్త విశ్వాసిగా నున్న బ్రదర్ సుందరరావుగారు, అధినేత, వర్జినీయాలో న్యూజెర్సీలో యునైటెడ్ ఎవాంజలిస్ట్ గుంపుకు ప్రెసిడెంట్‌గా వర్తించే ప్రియమైన పిల్లి బ్రదర్స్, శ్యామ్‌గారు, జాషువా ఫణి గారు, వారి వాక్యాలు నాకు ఊపిరిగా నిలిచాయి.

వందనాలు అందరికీ కృతజ్ఞతలతో

సదా మీ సేవలో

**సోదరి గ్రేస్ విజయ**

# ముందుమాట

యేసుక్రీస్తు వారి దివ్య నామములో ప్రియ పాఠకులకు శుభములు. శుభములు కలుగును గాక.



“దుప్పి నీటి వాగుల కొరకు ఆశ పడునట్లు దేవా, నీ కొరకు నా ప్రాణము ఆశ పడుచున్నది” (కీర్త. 42:1).

దేవుని సేవ చేయాలనే తృష్ణ సహోదరి శ్రీమతి గ్రేస్ విజయ గారిలో పై వాక్యములోని దుప్పిని పోలి యున్నది. దాహముతో ఉన్న దుప్పి నీటి వాగుల జాడల కొరకు వెదకి తన దప్పిక తీర్చుకుంటుంది. సహోదరి గ్రేస్ విజయగారు అనేకుల సాక్ష్యాలను సేకరించి, ప్రచురించి అనేక విశ్వాసుల దాహము తీరుస్తూ దేవుని సేవ చేయాలనే తన తృష్ణను తీర్చుకుంటున్నారు.

సహో. గ్రేస్ విజయగారు తన 60వ ఏట సాక్ష్యాలను సేకరించి, కూర్చి గ్రంథ రూపంలోనికి తీసికొనివచ్చి తన రచనా వ్యాసాంగాన్ని నిర్వహిస్తున్నారు. ఇది యాదృచ్ఛికంగ జరిగినట్లు కాదు. ఇది దేవుని ప్రణాళికలోని భాగమే ! సహోదరి నాతో మాట్లాడుతూ చిన్నతనము నుండి అనేక భక్తుల జీవిత చరిత్రలు, సాక్ష్యాలు చదువుట తనకు ఎంతో ఇష్టం అని నాతో చెప్పారు. ఈ ఇష్టముతోనే వేల పుస్తకాలు చదివారు. పుస్తకాలను చదువుటకు వీరి పెద్ద అన్నగారు లేటు పాస్టర్ పీటర్ సింగ్ గారు బహుగా ప్రోత్సహించే వారు. పీటర్ సింగ్గారు గొప్ప సంగీత ప్రియులు మరియు రచయిత. ఆంధ్ర క్రైస్తవ లోకంలో బహు ప్రాచుర్యం పొందిన “కుమ్మరీ ! ఓ కుమ్మరీ ! జగదుత్పత్తదారి, అను పాట వీరు రచించి పాడినదే. తన పెద్దన్న గారైన పాస్టరు పీటర్ సింగ్ గారి ప్రభావము తన మీద చాల ఎక్కువగా ఉన్నదని సహోదరి నాతో చెప్పినారు.

అనేకుల సాక్ష్యాలు, భక్తుల జీవిత చరిత్రలు చదువుట వలన వీరిలోని రచయిత్రి బయటకు వచ్చారు. దీనికి తోడు ప్రవచన వరం కలిగిన ఒక సహోదరి వీరిని గురించి యేమి చెప్పారు అంటే, “ప్రియమైన రాజకుమారి నీవు కష్టాలలో ఉన్నావు. దేవుడు నిన్ను ఆశీర్వదించబోవుచున్నాడు. నీవు అనేక గ్రంథాలు రాయబోవుచున్నావు. అవి అనేక భాషలలోనికి తర్జుమా చేయబడతాయి. నీవు నేర్చుకున్న అనుభవాలన్ని పుస్తక రూపంలో బెట్టు, అని ప్రవచించినారు.

ఈ రెండు సంఘటనల ఫలితమే వారి మొదటి పుస్తకము, “ప్రభు యేసుని ప్రియ సాక్షులు”. దీనితో ప్రారంభమయిన సహోదరి రచనా వ్యాసాంగము ప్రభువు కృపతో దినదినాభివృద్ధి చెంది అనేక శ్రమలు, శోధనల గుండా పయనించి 52 పుస్తకాలు



ప్రచురించుటకు దోహద పడింది. ఇవన్నీ సాక్ష్యాలై, ప్రభువు వారి జీవితాలలో చేసిన గొప్ప కార్యాలు ప్రభువును సొంత రక్షకునిగా అంగీకరించి గొప్ప విశ్వాస జీవితము గడుపుచున్నారు. కొందరు గొప్ప సేవకులుగా ఉన్నారు. ఇన్ని సాక్ష్యాలు సేకరించడం అంత తేలికైన విషయం కాదు. ఇందుకు ఎంతో పట్టుదల, సంకల్పం ఉండాలి. మహోన్నతుడైన దేవుని కృపతో ఇట్టి గొప్ప కార్యమును చేపట్టి సహో. గ్రేస్ విజయగారు విజయం సాధించారు అనడంలో అతిశయోక్తి లేదు.

సహోదరే కాదు వారి భర్త లేట్ రెవ.టి.ఎస్.సుందర రావుగారు కూడ తన 70వ ఏట రచన చేయడం ప్రారంభించారు. మరణించు నాటికి 10 పుస్తకాలు ప్రచురించారు. వీరి కంటిచూపు 40% లేనప్పటికి ప్రభువు దగ్గర ప్రార్థించి ఆ గ్రంథాలు రచించారు. ఇవి Research oriented books పరిశోధనాత్మకమైన గ్రంథాలు కనుకనే ఒక క్రైస్తవ యూనివర్సిటీ వారు D.Litt. తో సత్కరించి అభిషేకించారు.

సహో. గ్రేస్ విజయ గారిలో ఉన్న ఒక విశిష్ట గుణం తగ్గింపు స్వభావము. ఎదిగిన కొలది ఒదిగే స్వభావము. మరియొక విశిష్ట గుణం దాతృత్వం. పేదల ఎడల విశేషమైన ప్రేమాభిమానాలు కలిగి యున్నారు. వీరు పుస్తకాలు ప్రచురించినవి డబ్బు కోసం కాదు. వీరు వీరి భర్త ఇరువురు కూడ వారి గ్రంథాలను free గా విశ్వాసులకు అందిస్తున్నారు. వారి ఉద్దేశం అనేకులు ఈ సాక్ష్యాలు చదివి ప్రభువులో ఎదిగి విశ్వాసంలో బలపడాలని సహో. గ్రేస్ విజయగారు రచించిన గ్రంథాలు నాకు కూడ ఎంతో ఉపయోగపడ్డాయి. నా ప్రసంగాలలో ఆ సాక్ష్యాలను ఉటంకించడం జరిగింది.

సహో. గ్రేస్ విజయ గారు ప్రచురించిన పుస్తకాల వెనుక వారి కుటుంబ సభ్యుల పాత్ర ఎంతైన ఉన్నది. అందును బట్టి దేవుడు వారి కుమార్తె కుటుంబాన్ని కుమారుల కుటుంబాలను బహుగా దీవించును గాక.

సహోదరి రచనలలో ప్రముఖంగా 1. ఆధ్యాత్మిక సభ్యుల కదంబమాల, 2. జయించువారి అద్భుత సాక్ష్యాలు, 3. బంగారు పరిగె, 4. 1000 ఆత్మీయ మెళకువలు ప్రముఖమైనవి.

సహో. గ్రేస్ విజయ గారు రచించిన “క్రీస్తు ప్రేమకు సాక్షులు” అను గ్రంథంలోని మొదటి సాక్షి డా॥ గఫూర్ షేక్. వీరు ముస్లిం అయినప్పటికి ఇంటర్మీడియట్లో క్రీస్తును గురించి తెలిసికొని ఉన్న చదువులలో ప్రభువును స్వరక్షకుడుగా అంగీకరించారు. ప్రభువును అంగీకరించుట వలన కుటుంబ సభ్యుల నుండి తీవ్ర ఇబ్బందులు

ఎదుర్కొనినను ప్రభువు పాదాలు విడిచిపెట్టలేదు. ప్రభువును స్తుతిస్తూ ఎన్నో పాటలు రాశారు. తన సాక్ష్యం ద్వారా, వాక్య పరిచర్య ద్వారా అనేకులను ప్రభావితము చేస్తున్నారు.

మరొక సాక్షి పాస్టర్ జోసఫ్ మోజస్ గారు. వీరు విగ్రహారాధికుల కుటుంబంలో జన్మించారు. తండ్రి పోలీసు అధికారి. తల్లి గర్భంలో ఉండగా సమస్య రావడం వలన తల్లి తన బిడ్డ ఆరోగ్యంగా ఉన్న ఎడల ఆ బిడ్డను దేవునికి సమర్పిస్తాను అని అనుకున్నారు. Pre-matured babyగ పుట్టిన వీరు మంచి ఆరోగ్యంతో ఉన్నందున doctor ఆశ్చర్యపోయాడు. ఆంధ్రా యూనివర్సిటీలో post graduation చేసి business manager అయ్యారు. ఒక ప్రమాదంలో కనుదృష్టి పోయింది. అప్పుడు ప్రార్థిస్తూ ప్రభువా నాకు కనుదృష్టి ఇస్తే నీ సేవ చేస్తానని అని అనుకున్నారు. ప్రభువు కనుదృష్టి అనుగ్రహించారు. ఇది ఒక గొప్ప Turning point (మలుపు). పాస్టరుగా మారి విజయవాడను కేంద్రంగా చేసుకొని తండాల మధ్య Tribals మధ్య సేవ చేస్తూ 46 సంఘాలను స్థాపించారు. ప్రభువు సేవ చేస్తు ఇటీవలే ప్రభువు సన్నిధి చేరారు.

ఇలాంటి విశ్వాసులను బలపరచే అనేక సాక్ష్యాలు తన 52వ గ్రంథమైన "ప్రభు క్రీస్తు సిలువ సాక్షులు" అను గ్రంథంలో రచించబడ్డాయి. ఈ సాక్ష్యాలు చదివినవారు, విన్నవారు మరియు చెప్పినవారు బహుగా దీవించబడుదురు గాక. సహో. గ్రేస్ విజయగారు ఇంకా అనేక గ్రంథాలు రచించి ప్రభు సేవలో తరించును గాక. వారికి దేవుడు మంచి ఆరోగ్యము ప్రసాదించును గాక. వారి ప్రచురణకు సహకరిస్తున్న కుటుంబ సభ్యులు బలముగా దీవించబడుదురు గాక.

ప్రియ పాఠకులను దేవుడు బహుగా దీవించాలని ప్రార్థిస్తూ...

**ప్రభు సేవలో**

**Sri D.S. Sundara Rao Garu**

Associate Professor of English (Rtd.) &
Evangelist



# అభినందనలు



దేవునిచే యెంచబడి, క్రీస్తు కృపకు పాత్రులై, యేసే మార్గం, సత్యం, జీవం అని గుర్తెరిగి తమ జీవన గమనాన్ని మార్చుకొని ధన్యులైన అనేకమంది సాక్ష్యాలను "క్రీస్తు ప్రేమకు సాక్షులు" గా గ్రంథనం గావించిన శ్రీమతి గ్రేస్ విజయ గారికి హృదయ పూర్వక అభినందనలు !

ఇందులో పొందుపరచిన సాక్ష్యాల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో నేపథ్యం. విగ్రహారాధనతో సనాతన హైందవ్యంలో నుండి వచ్చిన వారు కొందరైతే, ముస్లిం, నాస్తికత్వం, నామమాత్రపు క్రైస్తవ నేపథ్యం యింకొందరిది. విశ్వాసంతో వివిధ వ్యాధుల నుండి స్వస్థత పొందుట ద్వారా క్రీస్తు ప్రేమకు సాక్షులైన వారు మరికొందరు.

వీరిలో ఒక్కొక్కరి పూర్వస్థితి ఒక్కో ప్రత్యేక పరిస్థితి. దుర్భర దారిద్ర్యం, కటిక పేదరికం, రౌడీయిజం, కమ్యూనిజం కొందరిదైతే, దుర్వ్యసనం, జైలు జీవితం, క్రైస్తవ ద్వేషం మరికొందరిది. అగమ్య గోచర జీవితం యింకొందరిది. నేపథ్యమేదైనా, ఏ పరిస్థితైనా కాదేదీ క్రీస్తు ప్రేమకనర్హం. వీరందరి జీవితాలే అందుకు సాక్ష్యం. వీరిలో కొందరు సంఘస్థాపనలో, సువార్త సేవలో ఆత్మల జాలర్లుగా కొనసాగుతుండగా మరికొందరు ప్రభువు సేవలో బలంగా వాడబడి మహిమ ప్రవేశమొందారు. వీరి జీవిత సాక్ష్యాలు దేవుని మహిమను వెల్లడిస్తాయి. అనేకమందికి ప్రేరణ కలిగిస్తాయి. దేవుని క్రియలు ఆశ్చర్యమైనవి. ఎవరిని ఎప్పుడు ఎలా యెంచుకోవాలనేది దేవుని ప్రణాళిక. మన ప్రభువైన యేసు చెప్పినట్లు "నన్ను పంపిన తండ్రి వానిని ఆకర్షించితేనే గాని ఎవడును నా యొద్దకు రాలేడు" – యోహాను 6:43.

శ్రీమతి గ్రేస్ విజయ గారు కొన్నేళ్ల క్రితం తన జ్యేష్ఠ కుమారుని కోల్పోయినా, క్రిందటేడు తన జీవిత భాగస్వామి పరమపదించినా, ఎంతో నిబ్బరంగా, విశ్వాసం వదలకుండా, దైవ వాక్యమే ఆలంబనగా, మొక్కవోని ధైర్యంతో ప్రభువు పరిచర్యలో ముందుకు సాగుతున్న తీరు మమ్మందరినీ అచ్చెరువొందిస్తుంది.

సాక్షి సమూహంలో చేరిన దైవసేవకుల జీవిత గాథలను సేకరిస్తూ అహరహరం శ్రమిస్తూ వ్యయ ప్రయాసలకోర్చి పుస్తక రూపంలో అందిస్తున్న శ్రీమతి గ్రేస్ విజయ గారు అమెరికాలోని న్యూజెర్సీ సంఘాల్లోనే కాకుండా వాట్సప్ గ్రూపుల్లో దైవ సందేశమిస్తూ, అనేకులను ప్రోత్సహిస్తూ, తెలుగు రాష్ట్రాల్లోను మరియు ప్రపంచవ్యాప్తంగా చేస్తున్న పరిచర్యను దేవుడు బహుగా ఆశీర్వదించాలని మా ప్రార్థన.

**శ్రీ శ్యామ్ పిల్లి గారు**

**వ్యవస్థాపకులు, యునైటెడ్ తెలుగు క్రిస్టియన్ ఫెలోషిప్ ఆఫ్ వర్జీనియా**






# అభినందనలు

శ్రీమతి గ్రేస్ విజయ గారి సాక్ష్యాల సంకలనంలో మరో కలికితురాయి చేరడం మాకెంతో ముదావహం. అవిరళ కృషితో, వినూత్న బాణీలో ప్రభువు పరిచర్యలో ముందుకు సాగుతున్న శ్రీమతి గ్రేస్ విజయగార్కి యీ పుస్తక ప్రచురణ తరుణాన మా హృదయపూర్వక శుభాభివందనం !

వీరు తమ రచనల ద్వారా అనేకులను ఉత్తేజపరుస్తూ వారి ఆత్మీయ ఎదుగుదలకు ఇతోధికంగా తోడ్పడుతున్న తీరు అత్యంత శ్లాఘనీయం. వీరి రచనా శైలి సామాన్య క్రైస్తవ మరియు క్రైస్తవేతరులకు అర్థమయ్యే సరళ మధుర భాషా మిళితం. ఆత్మల రక్షణకై క్రైస్తవేతరుల మధ్య కొనసాగిస్తున్న వీరి పరిచర్య ఫలప్రదం మరియు నిజమైన దైవాశీర్వాదం. ఈ పుస్తకంలోని ప్రతి సాక్ష్యం ఒక్కొక్కరి జీవితాల్లో మన ప్రభువైన యేసుక్రీస్తు కనపరచిన మిక్కుటమైన కృపకు ప్రబల నిదర్శనం. ఇతర విశ్వాసులకిది స్ఫూర్తిదాయకం మరియు చదువరులకు ఆశీర్వాదకరం. పుస్తక ప్రచురణకే పరిమితమౌక ఈ-మెయిల్ పరిచర్యలో క్రొత్త పుంతలు తొక్కుతున్న వైనం మిక్కిలి అమోఘం.

న్యూ జెర్సీలోని **యునైటెడ్ ఇవాంజిలికల్ క్రిస్టియన్ ఫెలోషిప్** సహవాసాన్ని ప్రోత్సహిస్తూ, ముఖ్యంగా వెబ్‌సైట్ (WWW.UECF.NET) అభివృద్ధికి తగు సూచనలిస్తున్న వీరి రచనలను వెబ్‌సైట్‌లో పొందుపరచడం మా మహద్భాగ్యం. తద్వారా వెబ్‌సైట్ ట్రాఫిక్ బహుగా పెరగడమే దీనికి తగిన తార్కాణం. ఇందుకు పరిశుద్ధ దేవునికే స్తోత్రం, మహిమ ఘనత ప్రభావం.

**“మందలో చేరని గొర్రెలెన్నో కోట్లకొలదిగా కలవు యిల – ఆత్మల కొరకై వేదనతో వెదకెదము రమ్ము ఓ సంఘమా”** అనే పాటను పాడుతూ ఉంటాం కానీ శ్రీమతి గ్రేస్ విజయ గారి పరిచర్యలోని విజయ రహస్యం యీ పాటను ఆచరణలో చూపడమే అనేది నిస్సందేహం. ఇట్టి పరిచర్యను యింకా గట్టిగా నిర్వర్తించడానికి, యింకా బలపడడానికి ప్రభువు కృప వీరిపై సమృద్ధిగా ఉండాలని దేవాది దేవుని ప్రార్థిస్తున్నాం.

**శ్రీ జాషువా ఫణి పిల్లి గారు**

**ప్రెసిడెంట్, యునైటెడ్ తెలుగు క్రిస్టియన్ ఫెలోషిప్ ఆఫ్ వర్జీనియా**

United Evangelical Christian Fellowship Church(UECF), 1 East Broad St, Westfield, NJ-07090
Website: www.uecf.net, Phone: 732-476-8899



# మన(సు)లో మాట



క్రీస్తునందు ప్రియ పాఠకులారా ! యేసయ్య దివ్య నామమున మీకు శుభములు తెల్పుతున్నాను. శ్రీమతి గ్రేస్ విజయగారి కలం నుండి వెలువడిన అమూల్య గ్రంథాన్ని చదవటానికుపక్రమించిన మీకు నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. శ్రీమతి గ్రేస్ విజయగారు ఆధ్యాత్మిక పుస్తకాల ముద్రణలో అలుపెరుగని యోధురాలు. ఓ గ్రంథాన్ని ప్రచురించట ఎంత ప్రయాసతో కూడిన పనో ఓ పత్రిక సంపాదకునిగా నాకు బాగా తెలుసు. అయితే, అనతి కాలంలోనే అనేక గ్రంథాలు ఈ దంపతులిరువురూ కలిసి ముద్రించి, ప్రచురించటం ఎంతో ముదావహం ! తెలుగు ప్రజల ఆధ్యాత్మిక క్షేమం కోసం మంచి గ్రంథాలను అందించాలని అంకురిత దీక్ష, పట్టుదల ఈ ప్రియ సోదరిలో ఎంతో ఎక్కువగా వుండటాన్ని చూచి నేను ప్రభువును స్తుతిస్తున్నాను. శ్రీమతి గ్రేస్ విజయగారు పదవీ విరమణ చేశాక వారి సమయాన్ని దేవుడు వారికిచ్చిన వనరులను అద్భుతమైన ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచురణకు శ్రేష్టమైన ఈ పరిచర్యకు సమర్పించుకోవటం ఎంతో సంతోషం కలిగించే విషయం. అమెరికా, న్యూయార్కులో సోదరి గ్రేస్ విజయగారి కజిన్ రెవ. డా॥ జ్ఞాన భాస్కర్ గారింట్లో నేను అతిథిగా ఉన్నపుడు వారో వ్యాఖ్య చేశారు. “మా గ్రేస్ విజయ అట్లు వేసినట్లు పుస్తకాలు ప్రచురించటం ఎంతో సంతోషం కలిగించే విషయం” అన్నారు. మేము సరదాగా నవ్వుకున్నాము. అవును ! అలాంటి తలాంతును ఈ ప్రియ సోదరికి దేవుడు ప్రసాదించాడు. అనేక ప్రాంతాలకు నేను పర్యటిస్తూ వుండగా చాలా మంది పుస్తక ప్రియులు గ్రేస్ విజయ గారు రాసిన ‘యెరూషలేము’ బుక్ కోసం, ‘భూదిగంత విశ్వాస వీరవనితలు’ అనే పుస్తకాలు వున్నాయా? అంటూ చాలామంది అడుగుతుంటారు. ఈ విషయాన్ని సోదరికి తెలియజేయగానే వెంటనే ఆ గ్రంథాలు ప్రింట్ చేయటానికి కావల్సిన ఏర్పాట్లు చేశారు.

అమెరికా దేశంలో వున్న వారి కుమార్తె డా॥ బ్యూలా, డా॥ హేమంత్‌గార్లు కూడా దేవుని సేవను, దేవుని సేవకులను ఎంతగానో ప్రేమిస్తారు, ఆతిథ్యమిస్తారు. దేవునికి స్తోత్రాలు. యుఇసిఎఫ్ అధ్యక్షులు ప్రియ సోదరులు జాషువా పిల్లిగారిని ఈ సమయంలో నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఈ ప్రచురణలన్నిటిని వారి వెబ్‌సైట్ www.uecf.netలో వుంచి ప్రపంచవ్యాప్తంగా వున్న మన తెలుగువారికి ఈ పుస్తకాలను అందుబాటులో వుంచారు. ప్రపంచవ్యాప్తంగా చెదరియున్న తెలుగు ప్రజలకు ఈ వెబ్‌సైట్ ఎంతగానో ఉపయోగపడుతుంది. దేవునికి స్తోత్రాలు.

ఈ పుస్తక ప్రచురణ పరిచర్యను దేవుడు నిండారుగా దీవించాలని, రానున్న రోజుల్లో మరిన్ని గ్రంథాలు వీరి ద్వారా దేవుడు వెలువరించాలని, సంఘ క్షేమాభివృద్ధికి ఈ ప్రచురణలు ఎంతగానో తోడ్పడతాయని ప్రభువును స్తుతిస్తున్నాను. ఈ దివ్యమైన పరిచర్యకు ఈ ప్రియుల సమర్పణకు మరోసారి ఈ సహోదరికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

ప్రేమతో

**శ్రీ డా॥ దేవ దండల గారు**

**స్పందన, పోస్టు బాక్స్ 819, విజయవాడ-520004, ఫోన్ : 9490113300**

# విషయసూచిక


శుభాశీస్సులతో – సోదరి గ్రేస్ విజయ iii

ముందు మాట – శ్రీ డి.ఎస్. సుందర రావ్ గారు v

అభినందనలు – శ్రీ శ్యామ్ పిల్లి గారు viii

అభినందనలు – శ్రీ జాషువా ఫణి పిల్లి గారు ix

మన(సు)లో మాట – శ్రీ డా॥ దేవ దండాల గారు x

విషయసూచిక xi

సాక్ష్యుల పరిచయం 1

**స్వీయ సాక్ష్యాలు:**

1. క్రీస్తు కొరకు బ్రతుకుటలో గల గొప్ప ఆధిక్యతకై నా జీవితాన్ని అంకితం చేయగా వైద్యవృత్తిలో గొప్ప ప్రగతితో పాటు దీవెనలను పొంది వృద్ధాప్యంలో కూడా క్రీస్తును ప్రేమతో సేవించి ఘనపర్చుట భాగ్యమని స్తుతిస్తున్నాను.
   – డాక్టర్ సరళా ఎలీషా గారు, గుంటూరు **15**

2. పూజారుల వంశంలో జన్మించి వేదాల మధ్య జీవించినను సరియైన భర్త కానందున శ్రమల కొలిమిలో నలిగిన స్థితిలో తోటి విశ్వాసి క్రీస్తే గొప్ప రక్షకుడని పరిచయం చేయగా క్రీస్తు దర్శించి ఆదరించి నా జీవితాన్ని కాపాడారు ఆయనకే కృతజ్ఞతలు స్తుతి మహిమ కలుగుగాక. – సిస్టర్ బ్యులా మంగళగిరి / విజయవాడ **22**

3. నామకార్థ క్రైస్తవుడను, నాస్తికుడనై క్రీస్తుకు వ్యతిరేకినయ్యాను. నన్ను వెదకి రక్షించి ప్రియ మిత్రుడిగా ప్రియ సోదరుడిగా పిలిచి కలలు దర్శనాలు ప్రత్యక్షతలనిచ్చి దీవించిన క్రీస్తుకే స్తుతులు. – శ్రీ అనుపర్తి యోవేలుగారు, పెద్దకొత్తపలి **26**

4. నామకార్థ క్రైస్తవ కుటుంబంలో నుండి పరలోక దర్శనాలు చూడగల్గి దేవుని మెల్లని సర్వం విని దేవుని చిత్తమును జరిగించు విశ్వాసిగా, ఆత్మల జాలరిగా నన్ను మార్చారు. కఠిన శోధనలు శారీరక బాధలలో కాపాడారు నా జీవితం దేవునికే అంకితము. – శ్రీమతి శారదా కృపాదానము, పత్తిపాడు **34**





5. కఠినమైన పేదరికంలో ఉండగా క్రీస్తు విశ్వాసి క్రీస్తు ప్రేమను పరిచయం చేసింది. ఆ గొప్ప ప్రేమతో మమ్ములను బ్రతికించగా అంచెలంచెలుగా ధన సమృద్ధితో దీవించిన యేసుకే మా ధనాన్ని వెచ్చించి సువార్త సేవలో నిలిచాము – శ్రీ డేవిడ్ రాజు గారు కోటయ్య మెస్, విజయవాడ **40**

6. క్రైస్తవులను ద్వేషించి ముస్లింగా జన్మించిన నన్ను నా ఆచారాలు నా భయంకర రక్త స్రావ రోగం నుండి నయం చేయలేదు. క్రీస్తు పేరు తలంచగానే అద్భుత వెలుగులో హస్తం చాచి రక్షించారు.
   – పాస్టర్ షేక్ మక్బుల్ గారు రాజమండ్రి **45**

7. క్రీస్తు తెలియని స్థితిలో ఒక విశ్వాసి క్రీస్తు గురించి తెలుపగా బలమైన విశ్వాసిగా శ్రమలలో ధైర్యం చూపాను. అనేక వరాలు తలాంతులతో ఆత్మల జాలరిగా జీవించిన క్రీస్తుకే నా కృతజ్ఞతలు
   – బ్రదర్ సత్యానందం గారు, హైదరాబాదు **49**

8. ఈ జీవితంలో ఎంతో గొప్ప డాక్టరైనా ధనవంతులైనా దేవుని రాజ్యానికి వారసులగుటకు రక్షణ, సేవ అవసరమని క్రీస్తు నాకు నేర్పారు. క్రీస్తును ఎరుగని నన్ను రక్షించి ఆత్మల జాలరిగా మార్చారు.
   – డా॥ లూకా గారు, విశాఖ పట్నం **52**

9. చదువులేని నాకు కుటుంబంలో చిన్న పనులు చేసుకొని కష్టాలు వ్యాధులలో క్రీస్తుతో పరిచయం కల్గి రక్షణ పొంది, దర్శనంలో సేవకురాలినై అనేకులకు ఆత్మల జాలరిగా ఉన్నాను. – శ్రీమతి అన్నమ్మ గారు, పశ్చిమ గోదావరి **58**

10. విగ్రహారాధన కుటుంబంలో జన్మించి చక్కగా చదువుకొను దినాల్లో చెడు స్నేహాల వల్ల యావజ్జీవ ఖైదీగా నుండగా క్రీస్తు దర్శించి క్రీస్తు ఖైదీగా మార్చి సేవకుడిగా నిలిపారు. – శివశంకర్ (లాజరస్) సీయోను మందిరము **64**

11. దైవ భక్తి గల తల్లిదండ్రుల పెంపకములో క్రీస్తును సేవించు మెళకువలను పొందిననూ క్రీస్తే దర్శించి సేవకు పిలిచి దీవించారు.
    – బ్రదర్ ఇమ్మానుయేలు **73**

12. బయెర్షెబా సహవాసంలో విశ్వాసిగా స్థిరపరచి రక్షణ ద్వారా తన కుమార్తెగా స్వీకరించిన క్రీస్తుకు స్తుతి. ఆయన సేవలో స్థిరపరచి నోరు బాగుగా తెరచి నింపుతున్నారు. – సిస్టర్ నేష కుమారి **79**

13. క్రీస్తును ద్వేషించిన నన్ను నా భార్య భక్తితో చేసిన 7 వారాల ఉపవాస ప్రార్థనలు నన్ను క్రీస్తులో రక్షణ భాగ్యము పొందు కృపనివ్వగా నేడు క్రీస్తు సాక్షిగా సేవిస్తున్నాను
– బ్రదర్ పౌలు సి. హెచ్. గుంటూరు ఆరాధనకర్త పరిచర్యలు 89

14. క్రీస్తు తెలియని స్థితిలో నుండి విశ్వాసిగా నా జీవితాన్ని మార్చిన క్రీస్తుకే నా స్తుతి కృతజ్ఞత చెల్లిస్తున్నాను. పేరు మోసిన రౌడీగా నున్న నన్ను క్రీస్తు ప్రేమతో రక్షించారు. క్రీస్తు క్షమ గొప్పదని తెల్పి సాక్ష్యమిస్తూ దేవుని ఘనపర్చుచున్నాను
– బ్రదర్ భవానీ శంకర్, విజయవాడ 94

15. విగ్రహారాధన జీవితము నుండి జీవము గల క్రీస్తును కనుగొన్నాను. అనేక కన్నీటి లోయలలో నుండి చేయి చాచి ఆదుకున్న రక్షకుని సదా సేవిస్తున్నాను.
– ఎలిజబెత్ పరిశుద్ధ ప్రార్థనా సహవాసము, కాకినాడ 97

16. క్రీస్తు తెలియని హిందూ సాంప్రదాయాలతో పెరిగిననూ కీస్తు నన్ను వెదకారు స్నేహితుల ద్వారా మందిరములో చేరి రక్షణ పొంది సాక్షిగా జీవిస్తున్నాను
– శ్రీమతి శ్రావణి ఆర్యన్ జోసెఫ్ జె.ఎస్.ఎమ్ పరిచర్యలు, విశాఖపట్నం 102

17. భాషలు వేరు కులాలు, మతాలు విభిన్నములు గాని క్రీస్తు అందరికి ప్రభువని తెలిసికొని నిర్భయంగా క్రీస్తును అంగీకరించి కుటుంబముతో క్రీస్తునే సేవిస్తున్నాము
– శ్రీమతి స్వరూప శాంభవి 105

18. దేవుడు నన్ను మరణము నుండి తప్పించగలడా అని దుఃఖములో నుండగా విశ్వాసులిద్దరు క్రీస్తు చెంతకు నడిపించగా క్రీస్తు దర్శించి స్వస్థత యిచ్చారు
– శ్రీమతి సీయోను కుమారి, విశాఖపట్నము 110

19. విగ్రహారాధన నుండి నన్ను నా కుటుంబాన్ని రక్షించి స్వస్థతనిచ్చి దైవ సేవకు పిలిచి సాక్షిగా నిలిపిన క్రీస్తుకు స్తుతి మహిమ కలుగును గాక
– శ్రీమతి అమృత రెడ్డి 114

20. విగ్రహారాధన కుటుంబంలో జన్మించగా నా బలహీనతలో ఆదుకున్న క్రైస్తవుల ప్రేమతో విశ్వాసి నయ్యాను, కుటుంబం వెలి వేసినను ప్రార్థించి జ్యోతినై రక్షించి సాక్షినయ్యాను. – శ్రీమతి జ్యోతి 117

21. నిజ దేవుడు క్రీస్తేనని గ్రహించినందున క్రీస్తు దర్శనము మెల్లని స్వరం విని క్రీస్తు సేవకు అంకితం చేసుకొని విగ్రహారాధన తగదని చెప్తూ నిజదేవుని సేవిస్తున్నాను.
– శ్రీ నతనియేలు రెడ్డి, ద్వారపుడి 121



22. క్రైస్తవ జీవితములో తల్లి ప్రార్థన విశ్వాసుల హెచ్చరికలు నా జీవితంలో ప్రతి అనుభవంలో కొండంత శక్తినిచ్చి ఉన్నత స్థానంలో నిలబెట్టగా క్రీస్తును కుటుంబంలోనే సేవించు కృప పొందాను.
– శ్రీమతి సంధ్యా డేవిడ్, ద్వారపుడి 127

23. కడు దీన స్థితిలోనున్న నా బాల్యము నేను నా కుటుంబము నమ్మిన క్రీస్తు ద్వారా ప్రార్థనా ఫలితంగా గొప్ప స్థితిలో ఉంచి క్రీస్తు సాక్షిగా మలిచారు
– శ్రీ తిమోతి (అప్పల నాయుడు) 132

24. క్రీస్తే సజీవుడుగా నా జీవితంలో నిరూపించుకొని ఉన్నత విద్య కన్నా సేవించుట భాగ్యమని ఆత్మల సంపాదన నేర్పిన క్రీస్తుకే స్తుతి కలుగును గాక
– బ్రదర్ ఎలైజా హోలి స్పిరిట్, బోయనేర్గెస్ టీమ్ 135

25. భక్తి గల క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. బాల్యంలో గుండె ఆపరేషన్ ద్వారా కోమాలో నుండి ప్రభువు బ్రతికించారు. వేదాంత విద్యను నేర్చుకొని క్రీస్తు సేవ చేస్తూ ఆత్మల జాలరిగా నిలబెట్టారు–బ్రదర్ పాల్ విజయ్ కోయంబత్తురు 139

26. క్రీస్తు ద్వారా రక్షింపబడి దేవుని సేవలోభారత దేశం అంతటా సంచరించి గోడలపై వాక్యం వ్రాసి సువార్త చాటి చెప్పిన గొప్ప దైవజనుడు
– శ్రీ ముంగండ శాంతారావు అమలాపురం 142

27. క్రీస్తును ద్వేషిస్తూ క్రైస్తవులను దూషిస్తూ జీవించిన నన్ను క్రీస్తు క్షమించి ప్రేమించి సేవకు పిలిచారు. క్రీస్తే నా గొప్ప రక్షకుడు.
– బ్రదర్ రామమోహన రావు, మైవిట్నెస్ టి.వి. 146

28. మాసిలామణి గారి జీవితచరిత్ర – శ్రీ మాసిలామణి, పిఠాపురం 148

29. క్రీస్తు తెలియని అన్య జనాంగములో జన్మించి శ్రమలో నుండగా సోదరి ప్రోత్సహించగా క్రీస్తులో గొప్పతనాన్ని రుచి చూచి తెలిసికో గల్గాను. కన్నీటి ప్రార్థనల ద్వారా విశ్వాసంతో అద్భుతాలు పొంది నేడు సాక్షిగా జీవిస్తున్నాను.
– శ్రీమతి. కె.బ్యూలా, ఆర్.ఎస్.జె.సి. మినిస్ట్రీస్ 152

30. హిందూ సంప్రదాయంలో గడిపిన నన్ను క్రీస్తు సేవలో మెడికల్ మిషనరీగా ఆత్మ జాలరిగా మార్చుటకు ప్రభువు నా స్నేహితురాల్ని వాడుకున్నారు. నా తల్లి దర్శనాలు

నాకు స్ఫూర్తినిచ్చాయి కాశ్మీరులో గణనీయ సేవ చేసినందుకు క్రీస్తుకు మహిమ కల్గుగాక. – డాక్టరు శారానాగేశ్వరి, నర్సాపూర్/ కాశ్మీర్ 156

31. ఎన్నిక లేని నా జీవితంలో నాలో క్రీస్తు కొరకు మిషనరీగా నుండాలన్న కోరిక కల్గించారు. క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన నాటి నుండి క్రీస్తు సువార్త ప్రకటించు భారమిచ్చారు, నర్స్‌గా ఆరంభించి గొప్ప పదవిలో గొప్ప రీతిగా దేవుని మహిమ పర్చుచున్నాను. – శ్రీమతి ఎస్తేర్ ఐజక్, గుజరాత్/ విజయవాడ 162

32. క్రీస్తును నమ్మని కుటుంబంలో జన్మించాను పెంతెకోస్తు వారి బోధలు మాకుటుంబాన్ని ప్రభావితం చేయగా నమ్మి నేను సేవకై సమర్పించుకొని ఉన్నత ఉద్యోగం వదిలి ఆత్మ జాలరిగా మిషనేరిగా ఉన్నాను. క్రీస్తు నా ప్రభువు.
– బ్రదర్ శ్రీధర్ గారు మిషనేరి, గుజరాత్ / ఆంధ్రప్రదేశ్. 165

33. క్రీస్తు తెలియని కుటుంబంలో జన్మించాను. స్వరం విని సమర్పిస్తుకొని సేవ చేయుటకు కృపనిచ్చారు. నా సేవలో దర్శనాలు వాక్యం ద్వారా క్రీస్తు నడిపించారు. దేవుడు నన్ను పిలిచి పాత్రుడిగా దర్శనంగల పరిచర్యని క్రీస్తు దీవించారు.
– బ్రదర్ ఎం. గాబ్రియేలు, మిషనరి రాజమండ్రి 167

34. గొప్ప వంశంలో జన్మించి ఉన్నత విద్య డాక్టరు కోర్స్ ముగించగా సత్యాన్వేషణలో క్రీస్తు దర్శనంపొంది గొప్పసేవకు క్రీస్తు పిలువగా గొప్పగా సేవించి ఘన పరుచుచున్నాను. – డాక్టరు వి. రవి, విజయవాడ / కేరళ 172

35. అయ్యర్ కుటుంబంలో పూజారి కుటుంబంలో జన్మించి క్రైస్తవులను హింసించిన నన్ను క్రీస్తు రక్షించి ఆత్మల జాలరిగా నిలబెట్టి మహిమ పొందుచున్నారు.
– బ్రదర్ ఆనంద్ ప్రభుదాస్ గారు, జబల్‌పూర్ 175

36. హిందూ సంప్రదాయాలు పాటిస్తూ బాల్యం గడిపినను తల్లి విశ్వాసి గనుక దైవజనుల ప్రవచనాల నెరవేర్పుతో గొప్ప విశ్వాసిగా క్రీస్తు నన్ను మార్చారు. అనేక విదేశాలలో సాక్షిగా నిలిపారు. యోగ్యుడైన విశ్వాసి భర్తతో క్రీస్తును సేవిస్తున్నాను. – శ్రీమతి యోజనా రెడ్డి గుంటూరు 181

37. చదువు రాదు ఆస్తి లేదు, ఒంటరిగా బిడ్డను పోషిస్తూ బాధలో ఉండగా క్రీస్తును ప్రేమించే విశ్వాసుల సువార్త ద్వారా నేను క్రీస్తును నమ్మి సువార్త చేస్తూ దేవుని స్తుతిస్తు ఘనపరున్నాను. – శ్రీమతి దానమ్మ, కంచుమర్రు 192



38. హిందూ మతంలో జన్మించినను నా తల్లిదండ్రులు క్రీస్తు శక్తిని కనుగొను పరిస్థితులు ప్రభువే సమకూర్చారు. నన్ను క్రీస్తు సేవకై ప్రతిష్ఠించారు. దైవ పిలుపు ద్వారా సేవలో స్థిరపరచగా ఆత్మజాలరిగా రెండు సంఘాలను నడిపించి దేవుని సేవిస్తున్నాను.
– అల్లు సుజాత గారు, ఎలికెపాడు 194

39. క్రీస్తు శక్తి గొప్పది అని ప్రక్కింటి ఆంటీగారు క్రీస్తును పరిచయం చేసారు. నాన్న కాళ్ళునొప్పికి స్వస్థత లభించగా అందరము క్రీస్తును నమ్మి వెంబడించి సాక్షులుగా జీవిస్తున్నాము. క్రీస్తు సజీవుడు. ప్రేమ గల దేవుడు. – పాస్టర్ మధుబాబు 199

40. అన్యుడనైన నేను క్రైస్తవుల ప్రేమకు ఆకర్షించబడ్డాను. అనేక అనారోగ్యము ప్రాణాపాయములో దేవుడే కాపాడారు. ఇంజనీరింగు చదివి ఉద్యోగిగా నుండగా రక్తపు కేన్సరు ఆఖరి స్టేజిలో క్రీస్తు అద్భుత సాక్షిగా నిలిపి దీవించారు.
– బ్రదర్ పొట్లూరు నాగేశ్వరరావు, (శ్రీ ఆర్యన్ జోసఫ్) విశాఖపట్నం 201

41. క్రీస్తు తెలియని కుటుంబములో జన్మించాను. క్రీస్తు అనుచరులను విపరీతంగా ద్వేషించే తల్లిదండ్రులు నేను సత్యాన్వేషణలో క్రీస్తును నమ్మినందున నేను అసహ్యింపబడినను క్రీస్తును వెంబడించి ఆత్మజాలరిగా నున్నాను.
– బ్రదర్ పెంకల వెంకట సత్యవరప్రసాద్, చెరుకువాడ, ప.గో.జిల్లా 205

42. అన్య జనుల కుటుంబములో జన్మించాను. నాన్న త్రాగుబోతుగా అమ్మ అన్యాయపు సొమ్ము ఆశించే బలహీనతలు తట్టుకోలేక యిల్లు వదలి ప్రవేట్లు చెప్పి జీవించాను. ప్రవేటు చెప్పే విద్యార్థుల తండ్రి క్రీస్తును పరిచయం చేయగా క్రీస్తు బిడ్డనై సేవలో లీనమయి ఆనందిస్తున్నాను. – బ్రదర్ మురళి, హైదరాబాదు 211

43. ఎండిపోయిన నా జీవితాన్ని పచ్చదనంతో చిగురింపజేసి గొడ్రాలిగా అవమానింపబడిన నన్ను తల్లిగా దీవించారు. మరణము నుండి రక్షించారు. స్వరంతో మాట్లాడి దర్శించారు. ఆత్మ జాలరిగా కీర్తిస్తున్నాను.
– శ్రీమతి ఈగంటి బ్యూలమ్మ 214

44. హీనమైన జాతిలో జన్మించి ప్రజలను మోసంతో డబ్బులు సంపాదించి వ్యసనాలపాలైన నన్ను క్రీస్తు వెలుగు చూపి వెదకి రక్షించారు. క్రీస్తుకు నమ్మకమైన దాసుడనై సేవిస్తున్నాను. – పాస్టర్ జాన్‌పాల్, ఖమ్మం 217

45. అగ్రకులంలో జన్మించి క్రైస్తవులను ద్వేషించాను సత్యాన్వేషణలో సత్యమైన క్రీస్తు సిలువ దర్శనము పొందాను. నా భార్యతో కలిసి క్రీస్తు కొరకు సేవకుడనై దేవునికిస్తున్నాను. – బ్రదర్ అబ్రాహామ్ గారు, నర్సీపట్నము 221

46. కేరళలో బాల్యం గడిపి, తండ్రి ప్రేమ లేక పేదగా జీవించిన నన్ను క్రీస్తు ప్రేమ విద్యనిచ్చి రక్షించి దుష్ట శక్తుల నుండి విడిపించింది. అంచెలంచెలుగా క్రీస్తు తన దర్శనాలు స్వరంతో గొప్ప విద్యనిచ్చి అనేక ప్రాంతాలలో గొప్పవానిగా నుంచి అనేకులకు ఉపకారిగా దీవించారు. సంపూర్ణ సేవకుడనయ్యాను.
– బ్రదర్ మోహన్ రెడ్డి 226

47. అగ్ర కులస్థురాలిగా క్రైస్తవులను ద్వేషించాను. వేదాల సారం గ్రహించి ఆచారాలు చేసాను. కష్టాలు, బాధలలో క్రీస్తు విశ్వాసుల ప్రేమను కనుగొనగా క్రీస్తును అంగీకరించాను. వాక్యంలో శక్తిని గ్రహించాను. గొప్ప ఆత్మజాలరిగా క్రీస్తును సేవిస్తున్నాను. – శ్రీమతి అంజమ్మ 232

48. మహిమగల క్రీస్తును తెలియని విగ్రహారాధికులముగా తాతగారు నాన్న అమ్మ తోబుట్టువులము వ్యర్థంగా జీవించాము. పూజారులుగా గ్రామముకు ఆరాధ్య దైవములుగా మారాము. క్రీస్తు స్నేహితుల ద్వారా మా జీవితాల్లో ప్రవేశించారు. అందరినీ రక్షించగా సంపూర్ణ సేవ చేయు ఆత్మజాలరులయ్యాము.
– పాస్టరు ప్రభు కుమార్, విశాఖపట్నం 237

49. క్రీస్తును ద్వేషించి విగ్రహాలను ఆరాధించాను. క్రీస్తు స్వస్థపర్చు దేవుడు జీవితాలను మార్చు దేవుడని మంచి దేవుడని నమ్మి సాక్షిగానున్నాను.
– బ్రదర్ సురేష్, మంగళగిరి 245

50. విగ్రహ పూజలో లీనమై క్రైస్తవుల పట్ల ద్వేషంతో ఉండే కుటుంబంలో జన్మించాను. పేదరికంలో చాలా బాధలు పడ్డాను. అన్న, అక్క క్రీస్తును నమ్మారు. అన్న సేవ చేస్తూ వాక్యం బోధించగా రక్షించబడి సేవ చేస్తున్నాను.
– పాస్టరు ఎలీషాగారు, పాలేరు, విశాఖపట్నం 247



ప్రభు క్రీస్తు సిలువ సాక్షులు

# ప్రభు క్రీస్తు సిలువ సాక్షులు - సాక్షుల పరిచయం

1. **డాక్టర్ సరళా ఎలీషా గారు, గుంటూరు : 9491478468**

ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరులో క్రైస్తవ వైద్యసంస్థ మగ్లర్ ఆస్పత్రిలో అధినేతగా సమర్ధవంతంగా గొప్ప డాక్టరుగా నిర్వహించారు. మంచి క్రైస్తవ కుటుంబములో జన్మించారు. మంచి విలువలతో ప్రసిద్ధిగాంచిన సి.యం.సి. వైద్య కళాశాలలో డాక్టరు కోర్సు పూర్తి చేసారు. క్రీస్తును రక్షకునిగా స్వీకరించి క్రీస్తుతో సాంగత్యానుభవాలు అనేకుల జీవితాలను ప్రభావితము చేసే ఘనసేవలందించారు. ఎన్నో ప్రశంసలతో పాటు అవార్డులందుకున్నారు. అవివాహితగా దేవుని అనేకుల ఆత్మల జాలరిగా, వైద్యచికిత్సల నందిస్తూ అనేకమంది నర్సులకు అంకితభావంతో వృత్తి చేయు మెళకువలను నేర్పేవారు. ఆస్పత్రి సూపరింటెండ్‌గా అతి విలువైన సేవల తన నంతరము ఉచిత వైద్య సేవ బైబిలు స్టడీ కార్యక్రమాలలో శేష జీవితం కొనసాగిస్తున్నారు.

2. **సిస్టర్ బ్యూలా గారు, మంగళగిరి : 8072350482, 7095323323**

పూజారుల వంశంలో జన్మించిన బ్యూలా గారికి మరొక పూజారిగారితో పెండ్లయింది. యిద్దరు బిడ్డలు కల్గారు. భర్త త్రాగుడుకు అలవాటయినందున భార్యపిల్లలను నిర్లక్ష్యంగా చూచేవాడు. ఆర్థికంగా యిబ్బంది వల్ల ఒక స్కూల్లో టీచరుగా చేరింది. ఒక పాస్టరుగారి భార్య తనతోటి టీచరు అయినందున క్రీస్తును గూర్చి పరిచయము చేసింది. బురకా వేసికొని చర్చికి వెళ్ళింది. క్రీస్తును నమ్మి ఎన్నో శ్రమలు భరించింది. వ్యాధుల్లో స్వస్థత పొంది క్రీస్తుకు సాక్షిగా మారింది.

3. **శ్రీ అనుపర్తి యోవేలు గారు, పెద్దకొత్తపల్లి : 8897208580**

ఒక మంచి క్రైస్తవ కుటుంబంలో జన్మించారు. హైస్కూల్ టీచరుగా పని చేసేవారు. యుక్త వయస్సులో స్నేహితుల ప్రభావం వల్ల నాస్తికుడయ్యాడు. క్రైస్తవ బోధకలును విమర్శించేవాడు. అనుకోనిరీతిగా ప్రార్థనా మీటింగుకు ఆహ్వానము వచ్చింది. అయిష్టంగానే వెళ్ళగా సందేశం విని క్రీస్తు వాక్యం ఆయనను తాకింది. ప్రార్థనా విధానము తెల్పి మాట్లాడే దేవుడని తెల్పినందిన ప్రార్థించగా క్రీస్తు వెలుగు తాకింది. ప్రభువు మాట్లాడుటకారంభించగా మారుమనస్సు పొంది క్రీస్తును



వెంబడించారు. ఎన్నో పరీక్షలు ఎదుర్కొని క్రీస్తును భక్తితో వెంబడించగా ముఖాముఖిగా మాట్లాడిన క్రీస్తు ఆయన ద్వారా అద్భుతాలు చేయగల్గారు. అకాల మరణము 2021లో అభిమానులను దుఃఖంలో ముంచేసింది.

4. **శ్రీమతి శారదా కృపాదానము గారు, పత్తిపాడు : 8074223518**

నామకార్థ క్రైస్తవుల కుటుంబంలో జన్మించారు. భయం ఉంది గాని భక్తి లేదు. ఆమె ఒక టీచరుగా పని చేస్తూ యోవేలు ఉపాధ్యాయునినే వివాహం చేసికొన్నారు. నాస్తికుడైన వివాహం చేసికొన్నారు. నాస్తికుడైన భర్తతో పిల్లలతో శ్రమలు పడ్డారు. ఒకసారి ఎల్.యి. ఎఫ్ మీటింగుకు వెళ్ళిన రోజు క్రీస్తును రక్షకునిగా స్వీకరించారు. వెలుగు రూపంలో క్రీస్తు దర్శించారు. స్వస్థతా వరమిచ్చి ప్రభువు దీవించారు. కారు యాక్సిడెంటు వల్ల ఆమె భర్త శ్రమలో అద్భుత స్వస్థత పొందారు. అనేకుల అవసరాల కొరకు ప్రార్థిస్తూ సేవ చేస్తున్నారు.

5. **శ్రీ డేవిడ్ రాజు గారు, కోటయ్యపేట : 9490196077**

విగ్రహారాధన చేయు కుటుంబంలో జన్మించారు. ఆర్థికంగా యిబ్బందులలో బాధతో నుండగా ఒక వృద్ధురాలు క్రీస్తును పరిచయం చేసింది. అద్భుత రక్షణ స్వీకరించగా అన్ని అవసరాలు క్రమంగా క్రీస్తు తీర్చారు. గతంలో దేవుడు కృపలో పేదస్థితిని మార్చి రక్షణ బాప్తీస్మం ద్వారా సంఘంలో ఆత్మీయంగా బలపడి అనేకుల ఆత్మల భారం కల్గినందున కొన్ని లక్షల ఖరీదుగ వ్యానులో కరపత్రాలు బైబిళ్ళు, మైక్రోసెట్‌లో వివిధ ప్రాంతాలు దర్శించి స్థానిక పాస్టర్లతో కలిసి మీటింగులు నిర్వహిస్తూ కోటయ్య మెస్ ద్వారా ఆర్థిక సహాయము పొంది క్రీస్తుకు సాక్షులుగా జీవిస్తున్నాము.

6. **శ్రీ షేక్ మక్బుల్ పాస్టరు గారు, రాజమండ్రి :**

ముస్లిం కుటుంబంలో జన్మించారు. ఆర్థికంగా చాలా యిబ్బందులుండేవి. అతని పేరుకు అర్థము అరబిక్ భాషలో నీవు ఆశించింది సృష్టికర్త అనుగ్రహిస్తాడు. కాఫీ కప్పులు కడిగి స్వల్ప ఆదాయము పొందేవాడు. తర్వాత షాపులో మెకానిక్ పనిలో చేరాడు. పాపాలకు బానిసగా వ్యాధిగ్రస్తుడయ్యాడు. క్రీస్తును కూడి ప్రార్థించి చూచాడు. ఆయనను తలంచగానే ఆ రాత్రి అద్భుత హస్తము గోడనుండి వచ్చి స్వస్థతనిచ్చింది. క్రీస్తు కొరకు సాక్షిగా పాస్టరుగా మారి దేవుని సేవిస్తున్నాడు.

7. **శ్రీ సత్యానందం గారు, హైదరాబాద్ : 6305787582**

అన్య కుటుంబములో జన్మించాడు. పొలము పని చేసేవారు. వెంకట రెడ్డి గారు ప్రభువును నమ్మి సాక్ష్యము చెప్పగా సత్యానందం గారు ఆయన తమ్ముడు క్రీస్తును నమ్మారు. సమీప గ్రామాలలో సువార్త బోధించి కలిసి ప్రార్థించుకొనేవారు. వీరి పశువులు వర్షం వచ్చిన వేళ దేవాలయంలో గుడిలో విగ్రహాలు పగులగొట్టిన నేరం మోపారు. ఊరి నుండి వెలి వేసారు. శ్రమలనెదుర్కొని క్రీస్తును వెంబడించగా శ్రీ మురళి కృష్ణ ప్రసాద్‌గారు చర్చినిర్మాణం చేసి సహకరించగా అన్యుల మధ్య ఆత్మజాలరులుగా క్రీస్తును ఘనంగా సేవిస్తూ ప్రభుని సేవిస్తున్నారు.

8. **డాక్టర్ లూక్ గారు, విశాఖపట్నం : 9440156155**

క్రీస్తును క్రైస్తవులు అనహ్యించుకొనే కుటుంబములో జన్మించారు. వేషధారణ జీవితంలో గడిపారు. అనారోగ్యం పాలై ఆస్పత్రి చేరారు. ఒక దైవజనుడు క్రీస్తును పరిచయం చేసారు. క్రీస్తును నమ్మారు. వారే బైబిలు బహుమానంగా యిచ్చారు. అది చదివి క్రీస్తే రక్షకుడని నమ్మారు. యింటివారు ఆయన విశ్వాసము అంగీకరించగా వెలి వేసారు. ఒక కుటుంబము ఆదరించి డాక్టరు కోర్సు చదివించగా క్రీస్తు నామంలో పని చేయునపుడు సంపూర్ణ సువార్తకు పిలువగా నేడు క్రీస్తు సేవలో నున్నారు.

9. **శ్రీమతి అన్నమ్మ గారు, పశ్చిమ గోదావరి : 8331888123**

క్రీస్తు తెలియని జాలరులుగా జీవించేవారు. పెద్ద కుటుంబం గనుక ఆర్థికంగా బాధలు పడేవారు. భర్త త్రాగుబోతు. బాల్యంలో తల్లి పనికి బాధించేది. భర్త దయ లేక బాధలో ఎవరో క్రీస్తును గూర్చి చెప్పగానే నమ్ముకొన్నది. నీటి బాప్తీస్మము తర్వాత భర్త చాల బాధించగా ప్రార్థించింది. భర్త రక్షణకై కన్నీరు కార్చింది. బాబు మరణం బాధించింది. మరొక బాబు భర్త రక్షింపబడగా సంఘము కాపరిగా ఉండి గ్రామంలో ప్రభుని సేవలో నున్నారు.

10. **శ్రీ శివశంకరు గారు(లాజరస్‌గారు), సీయోను మందిరం : 9440330993**

క్రీస్తు తెలియని జీవితం జీవించారు. దురభ్యాసాలకు బానిసగా రౌడీషీటరుగా నిలిచారు. అమాయకులను హింసించారు. యాసిడ్ శివగా పేరు వచ్చింది. జైలుపాలై వివిధ జైళ్ళకు తరలించి శిక్ష భరించు రోజుల్లో తోటి ఖైదీ క్రీస్తును గూర్చి తెల్పి ప్రార్థించి ప్రేమ చూపగా రక్షకుని నమ్మి మారుమనస్సు పొందారు. ఎంత పాపినైనా రక్షించగలరని దృఢంగా నమ్మి సాక్షిగా జీవించగా బెయిలు దొరకని స్థితిలో ప్రభువు దయ చూపగా విడుదల పొంది నేడు సంఘ కాపరిగా దేవుని సేవ చేయు భాగ్యం లభించింది. దేవునికే స్తుతి అంటారు.

11. **బ్రదరు ఇమ్మానుయేలు గారు : 9440711133**

భక్తి గల క్రైస్తవ కుటుంబములో జన్మించారు. చాల క్రమశిక్షణతో పెంచబడ్డారు. వాక్యం, ప్రార్థన సంఘారాధన క్రమము వారి యింటిలో జరిగేది. వేషధారణ జీవితం ఆరంభమైంది. వాక్యబోధలో వేషధారులు పరలోకంలో చేరదనే సత్యం ద్వారా క్రీస్తు వాక్యం తాకగా రక్షణ పొందారు. 1982లో బాప్తీస్మం పొందారు. డిగ్రీలో దేవుని వాగ్దానం పొందారు. హెబ్రోనులో 15 సంవత్సరాలు గడిపారు. అంకితభావముతో క్రీస్తును నమ్మిన విశ్వాసి నేషాతో వివాహం జరిగింది. యిద్దరూ విజయవాడాలో ఘనంగా దేవుని సేవిస్తున్నారు.

12. **శ్రీమతి నేషా గారు, : 9652033079**

నేషాగారి పేరు అర్థము ప్రియకుమారి. క్రీస్తు తెలియని హిందూ కుటుంబములో జన్మించారు.ద ఏవుళ్ళ పేర్లు పెట్టారు. భక్తి సినిమాలు చూచేవారు. నాన్న త్రాగుడు వ్యసనంతో వుండేవారు. నిజమైన దేవుడెవరనే ప్రశ్న ఉండేది. స్నేహితురాలితో ప్రార్థనా సమావేశాలలో పాల్గొని క్రీస్తును రక్షకునిగా స్వీకరించింది. బాప్తీస్మము తీసికొన్నది. ఆత్మ విలువ గ్రహించారు. ఆమె నిర్ణయంకై యింట్లో వ్యతిరేకత కల్గింది. అస్వస్థత సమయంలో తండ్రికై ప్రార్థించగా స్వస్థత పొందారు. క్రీస్తు కొన్ని నియమాలు చెప్పి సాక్షిగా స్థిరపరచి మంచి విశ్వాసితో వివాహము జరిగించి సేవ చేసే ధన్యతనిచ్చారు.

13. **శ్రీ పౌలు గారు, గుంటూరు : 9704058771**

హిందూ కుటుంబంలో జన్మించారు. బాల్యంలో అల్లరిగా నుండేవారు. రైసు మిల్లులో చిన్న ఉద్యోగిగా పని చేసారు. పెండ్లయిన తర్వాత భార్య క్రీస్తును నమ్మిన వ్యక్తి అని తెలిసి చాల మండిపడ్డాను. ఆమె బంధువుల ద్వారా క్రీస్తును నమ్ముకున్నది. చాల బాధించేవారు. చాల యిరుకులు ఇబ్బందులు వ్యాపారంలో ఎదుర్కొన్నారు. తర్వాత గుండె జబ్బు వచ్చింది. భార్య ప్రార్థనల వల్ల కోలుకొన్నాక సాక్ష్యం ద్వారా ఆయన కూడా క్రీస్తును నమ్మి సాక్షిగా జీవిస్తున్నారు.

14. **బ్రదర్ భవానీ శంకర్ గారు, విజయవాడ : 9908574706**

బాల్యంలో మంచి బాలుడిగానున్ననూ స్నేహితుల ప్రభావం వల్ల రౌడీగా వారు చెప్పినట్లు చేయగా దుర్మార్గుడిగా మారారు. కొన్ని వాదముల వల్ల హత్యాకేసులో నిందితుడై జైలుపాలయ్యారు. నాన్న మరణించారు. అల్లరిగా తిరిగేవారు. జైలులో అట్ట లేని బైబిలు చదివి క్రీస్తును అంగీకరించి విడుదల పొందగా సాక్షిగా జీవిస్తున్నారు.

15. **శ్రీమతి ఎలిజబెత్‌గారు, కాకినాడ : 9912993553, 9441688534**

హిందూ సాంప్రదాయాలు ఆచరించిన కుటుంబంలో లక్ష్మి పేరుతో జీవించాను. భర్త పేరు వీరమల్లు. జెకర్యాగా రక్షణ అందుకొని క్రొత్త పేర్లు, క్రొత్త జీవితం పొందారు. ఎలిజబెత్తుగారి అత్తగారి బాధలు బాధించేవి. భర్త యిల్లు వదలి తిరిగేవాడు. ఒంటరిగా పిల్లలతో కష్టపడి మిషన్ కుట్టి పెంచగల్గింది. హిందువుల పూజలు చదివే ఆమె క్రీస్తును కనుగొని విశ్వాసిగా మారి గొప్ప సాక్షిగా జీవిస్తుంది.

16. **శ్రీమతి శ్రావణి ఆర్యన్ జోసఫ్ గారు, విశాఖపట్నం : 7702290899**

హిందూ కుటుంబంలో జన్మించినాను. స్నేహితుల ప్రభావంతో క్రీస్తు పట్ల ఆసక్తితో చర్చికి వెళ్ళేది. తల్లిదండ్రులకు తెలియకుండా నీటి బాప్తీస్మం తీసుకొని, స్నేహితులతో కలిసి ప్రార్థించి ఆత్మీయంగా బలపడింది. స్వకీయులంతా చాల అసహ్యతతో బాధించారు. ప్రభువు దర్శనాలు చూపించేవారు. కాబోయే అత్తగార్ని దేవుడు చూపారు. కట్టుబట్టలతో సంఘకాపరి యింటికి చేరింది.ఆ దరించి ప్రేమించి ఘనంగా ఇంజనీరింగు చదివి సేవలోనున్న ఆమె కుమారునితో వివాహం జరిగించగా బాబు కల్గారు. సేవలో సహకరిస్తున్నది.

17. **శ్రీమతి శాంభవి (స్వరూప) : 978984343**

హిందూ సాంప్రదాయాలు పాటించే అగ్ర కులంలో జన్మించింది. రక్షణ పొందిన తర్వాత స్వరూపగా పేరు మారింది. ఇంజనీరింగు చదివింది. యింట్లో నెమ్మది లేదు. స్నేహితురాలి ప్రభావంతో క్రీస్తు ప్రేమను తెలిసికొని రక్షణ స్వీకరించింది. రహస్యంగానే నీటి బాప్తీస్మం తీసికొన్నది. అద్భుతంగా దైవ వాక్యం ద్వారా మాట్లాడేవారు. రాష్ట్రాలు, భాషలు వేరైన విశ్వాసితో వివాహము జరిగింది. యిద్దరు కలిసి ప్రభువును సేవిస్తున్నారు.



18. **శ్రీమతి సీయోను కుమారి గారు, విశాఖపట్నం : 7702290899**

దేవాలయంలో పూజలు చేసేవారు. అనారోగ్యము బాధించి కృంగిపోయిన రోజుల్లో యింటింటికి వచ్చి సువార్త బోధించిన కొందరి ప్రోత్సాహంతో క్రీస్తును నమ్మి ప్రార్థించారు. బ్రతుకుట దుర్లభమయింది. క్రీస్తును దర్శించి ముట్టి గొంతులో అస్వస్థత స్వస్థపరిచారు. స్థితి మార్చారు. కుమారుడు ఇంజనీరుగా పని చేస్తూ క్రీస్తు పిలుపునందుకొని అందరూ సేవలో లీనమై దేవుని ఘనపర్చుచున్నారు.

19. **శ్రీమతి అమృతారెడ్డి గారు : 6305734710**

భయంకరమైన విగ్రహారాధన చేయు కుటుంబములో జన్మించారు. బాల్యంలో భయంకర రోగంతో మరణించు స్థితిలో యింటి సమీపంగా నున్న క్రైస్తవులు ఆదరించి క్రీస్తును పరిచయం చేసారు. తర్వాత విద్యలో రాణించుట, క్రీస్తును వెంబడించుట క్రీస్తు సిలువ దర్శనము ద్వారా ఆధ్యాత్మిక మెళకువలతో క్రీస్తు ద్వారా రక్షణ బాప్తీస్మము పొందారు. భక్తి గల భర్తగారితో క్రీస్తు సేవలో లీనమై ఆత్మజాలరులుగా నున్నారు.

20. **శ్రీమతి జ్యోతిగారు : 7075121833**

అన్యచారాలు పాటించే కుటుంబములో జన్మించారు. నాగ దేవత ఆరాధ్యదైవము. ఆమెకు నత్తి ఉండేది. తల్లికి పెట్టి ప్రేమించేది. క్రీస్తు నమ్మిన వ్యక్తులతో గొప్ప ప్రేమ చూపారు. యింటిలో చాల వ్యతిరేకత వల్ల దుఃఖించేది. క్రీస్తు మెల్లని స్వరం విన్నది. జ్యోతి అనిపిలిచారు. ఆమె బాబాయి చనిపోవు స్థితిలో ప్రార్థించగా అద్భుత స్వస్థత లభించింది. ఆమె సాక్ష్యము ప్రార్థన వల్ల అనేకుల మధ్య క్రీస్తును .... ఆనందిస్తున్నారు.

21. **శ్రీ నతానియేలు రెడ్డి గారు, ద్వారపూడి : 6305734710**

హిందూ మతములో లీనమై హిందూ గ్రంథాల పఠనముపై శ్రద్ధ వహించేవారు. నిరాశ సమయంలో కుటుంబం అంతా మరణించదలిచారు. క్రీస్తు ప్రేమ పరిచయం కాగా దేవుళ్ళను వదలి క్రీస్తును నమ్మారు. నిజ దేవుడు క్రీస్తేనని నమ్మారు. రక్షణ బాప్తీస్మము వల్ల క్రైస్తవులుగా మారి అద్భుతంగా వాక్యము ద్వారా ప్రార్థనానుభవాల్లో స్థిరపడి సంపూర్ణ సువార్తలో సేవకులయ్యారు. దేవునిని ఘనపరుస్తున్నారు.

22. **శ్రీమతి సంధ్యా దేవిడ్ గారు, ద్వారపూడి : 9948167788**

భక్తి గల క్రైస్తవ కుటుంబములో జన్మించారు. బాల్యంలో రోగగ్రస్తురాలయింది. దైవజనులు దర్శించి ఆత్మీయంగా బలపర్చేవారు. అద్భుత స్వస్థత లభించింది. వివాహము జరిగింది. బిడ్డలు కలిగారు. కొంత కాలమయ్యాక మరలా వ్యాధి బాధించింది. ప్రార్థించగా ఆమెలో బలహీనతలన్ని దూరమయ్యాయి. అమెరికాలో ప్రవేశము అద్భుతాలు ఆరంభమయ్యాయి. ప్రవచనాలు నెరవేర్పు చూచారు. క్రొత్త యిల్లు దీవెనలు పొందారు. భక్తితో క్రీస్తును కుటుంబంగా విదేశాల్లో సేవిస్తున్నారు.

23. **శ్రీ తిమోతిగారు (అప్పలనాయుడు): 9441688534**

పూజలు చేసే కుటుంబంలో జన్మించారు. పొలము పని చేసేవారు. వారి నాన్న వ్యసనాలకు గురై బాధపడ్డారు. వాస్తు చూచుకొనేవారు. కలలో క్రీస్తు కన్పించి స్వస్థపర్చారు. రక్షణ స్థిరతతో అందరూ ఆనందించారు. ఇంజనీరింగు చదువుకున్నారు. పి. హెచ్.డి. సీటు దేవుడే ఆశ్చర్యంగా యిప్పించారు. ఏదైనా దేవునినే అడిగి తెలిసికోవాలని నేర్చారు. క్రీస్తులో రక్షణ బాప్తీస్మం పొంది క్రీస్తు సాక్షిగా నున్నారు.

24. **బ్రదర్ ఎలైజా హెూలీ స్పిరిట్ గారు, బోయనేర్గెస్ టీమ్ : 9704588818**

క్రీస్తు తెలియని హిందువుగా అతని పేరు మురళీధర్. క్రీస్తును నమ్మిన తర్వాత ఎలైజా హెూలీ స్పిరిట్‌గా పేరు మార్చుకున్నారు. స్నేహితుల ద్వారా అన్ని మతాల గూర్చిన అవగాహన ఉండేది. స్నేహితుల ద్వారా మందిరానికి వెళ్ళి క్రీస్తును ప్రేమించి రక్షణ పొందగా వాక్యధ్యానంలో ప్రార్థనలో నుండగా యింట్లో వ్యతిరేకత బాధించగా యిల్లు వదిలి దైవసేవకుని వద్ద తర్ఫీదు పొంది దైవసేవకునిగా జీవిస్తున్నారు.

25. **శ్రీ పాల్ విజయ్ గారు, కోయంబత్తూరు : 9500905903**

క్రైస్తవ కుటుంబంలో జన్మించారు. హెన్రీ అని పిలిచేవారు. బాల్యంలోని గుండె జబ్బు వల్ల ఆపరేషన్ జరిగి ప్రమాదస్థితికి చేరగా దైవసేవ చేయాలని తల్లిదండ్రులతో పాటు ఆయన నిర్ణయంలో వేదాంత విద్య చదివారు. దైవజనుల ప్రవచనాలను బట్టి ఏ స్థలంలో సేవ చేయాలో తెలిసికొని కోయంబత్తూరు చేరి



చాల శ్రమలు ఎదుర్కొని సేవలో కొనసాగారు. నేటికి ఎన్ని బాధలెదురైనా క్రీస్తు కొరకు శ్రమించుట మేలు అని తలంచి క్రీస్తు సాక్షిగా సేవ చేస్తున్నారు.

26. **శ్రీ శాంతారావు గారు, అమలాపురం :**

గోడపై వాక్యము వ్రాసిన భక్తుడు. బాల్యంలో క్రీస్తును అంగీకరించారు. దేవుని వాక్యము గోడలపై, స్థంభాలపై వ్రాయాలన్న పని దర్శనంలో దేవుడే చూపించారు. 1978లో బైబిలు ట్రయినింగు పూర్తి చేసారు. భారత దేశమంతా తిరిగారు. చాల వ్యతిరేకతలను, ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వివిధ రాష్ట్రాలలో వారి భాషను తెలుసుకొని వారి భాషలో వ్రాసేవారు. ఎంతగానో ప్రభుని ప్రేమించి యిటీవల ప్రభుని చేరారు. గుర్తింపు పొందే సేవ చేసారు.

27. **శ్రీ రామ మోహనరావు గారు, మైవిట్‌నెస్ టి.వి. : 9010446420**

హిందూ సాంప్రదాయాలు పాటించు గృహంలో జన్మించారు. తల్లిదండ్రులు పేదవారిగా నుండి పనిలో పెట్టగా శ్రమలలో జీవించారు. మద్రాసు వెళ్ళి డబ్బు సంపాదించదలచి త్రాగుడు నేర్చుకున్నారు. చెల్లెలు క్రీస్తును నమ్మి ఆత్మాభిషేకంతో క్రీస్తును వెంబడించింది. రాముగారి బలహీనతలకై చెల్లి ఉపవాసముండి ప్రార్థించేది. ప్రార్థనా ఫలితంగా ఒకసారి మందిరానికి వెళ్ళగా వాక్యం ద్వారా క్రీస్తును నమ్మారు. దర్శనాలు పొందారు. దేవుని స్వరము విన్నారు. చెల్లిని చంపాలన్న కోపం పోయి ఆమె ద్వారా క్రీస్తును నమ్మి క్రీస్తు సాక్షిగా జీవిస్తున్నారు.

28. **ఆచార్య మాసిలామణి గారు, పిఠాపురం :**

మంచి క్రైస్తవ కుటుంబంలో జన్మించారు. కర్నాటక ప్రాంతీయులు. అగ్ర కులంలో జన్మించారు. కెనేడియన్ బాప్టిస్టు సంఘంలో పని చేసారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు బాల్యం నుండే చిన్నగా కవితలు వ్రాసే అలవాటుండేది. బైబిలు కోర్సులు ఉన్నత విద్యనభ్యసించారు. భార్య విమలను వివాహమాడారు. మంచి రచయితగా గీతాలు వ్రాయు నేర్పుతో ప్రపంచ ప్రఖ్యాతి గడించారు. వారు తెలియని వారు లేరు. కారణజన్ముడై క్రీస్తును ప్రేమించారు.

29. **శ్రీమతి కె. బ్యూలా గారు : 8072350482, 70955323323**

అన్యురాలిగా నుండగా ఆమె పేరు దుర్గాదేవి. క్రైస్తవులు నిర్వహించే స్కూలులో

నుండి వారు పాడే పాటలు బైబిలు వాక్యాలు నేర్చుకొని వారితో ఆరాధనలపై యిష్టత చూపేవారు. ఆమె బర్త అకాల మరణం వల్ల ఆయన ఉద్యోగం బ్యూలా గారికిచ్చారు. యిద్దరు ఆడపిల్లలు విద్యావంతులయ్యారు. ఎన్నో కష్టాలు ఉద్యోగంలో ఎదుర్కొని బదిలీలు సమయంలో బిడ్డల సంరక్షణతో అనేక బాధలు పడ్డారు. ఆమె తమ్ముడు అకస్మాత్తుగా మరణించగా ఆయన భార్యతో కలిసి ప్రార్థించి అద్భుత దీవెనలు పొంది స్థిరపడగా పెద్ద కుమార్తె భర్త సేవలో నుండగా సహకరిస్తున్నారు.

30. **శ్రీమతి శారానాగేశ్వరి, నర్సాపూర్ / కాశ్మీర్ :**

డాక్టరు శారాగారి తల్లి ఉత్తమ ఇల్లాలు. దయ గలది. ఆధ్యాత్మిక విలువలతో శారాను పెంచారు. దాతృత్వం గలది. ఆమె డాక్టరు చదివి పేదలకు సేవ చేయదలచేది. స్నేహితుల సలహా మేరకు క్రీస్తును నమ్మి అంకితభావంతో వైద్య వృత్తిలో అలుపెరుగక అవివాహితగా నుంటూ కాశ్మీరులో స్థిరపడి మంచిగా నర్సులకు తర్ఫీతునిస్తూ అవార్డులు పొంది ఉత్తమ డాక్టరుగా ప్రభుని సేవిస్తున్నారు.

31. **శ్రీమతి ఎస్తేర్ ఐజక్ గారు, గుజరాత్ / విజయవాడ :**

విజయవాడ ప్రాంతంలో నామకార్థ కుటుంబములో జన్మించింది. తమిళుల భాష మాట్లాడే కుటుంబము. హెబ్రోను సంఘమునకు స్నేహితులు పరిచయము చేయగా కుటుంబమంతా ఆ మందిరానికి అలవాటయ్యారు. క్రీస్తులో రక్షణ స్థిరత పొంది ఆత్మీయంగా బలపడ్డారు. ఒకసారి పదవ తరగతి ఫెయిల్ అయింది కాని ప్రభువు దయతో నర్సింగ్ పూర్తి చేసిన తర్వాత గుజరాత్‌లో మిషనెరీగా వెళ్ళింది. దుష్ట శక్తుల ప్రభావము, రోగాలమయం గల ప్రజల మధ్య నిస్వార్థ స్వే చేస్తూ విశ్వాసి భర్తతో గణనీయ సేవ చేస్తుంది.

32. **బ్రదర్ శ్రీధర్ గారు, గుజరాత్ / ఆంధ్రప్రదేశ్ :**

హిందువులుగా నున్న వీరంతా క్రీస్తు సువార్త విని క్రీస్తును నమ్మారు. ఉద్యోగము చేస్తూ రక్షణ బాప్తీస్మము తర్వాత సమీప ప్రాంతాలలో తోటి విశ్వాసులతో సువార్త బోధ చేస్తూ క్రీస్తులో ఆనందించేవాడు. మత మార్పిడి నేరంతో ఆయనను బాధించేవారు. అసహనాలన్ని ఎదుర్కొని నమ్మకంగా క్రీస్తు సువార్తలో లీనమయ్యేవారు. యిర్మీయా వలె విలపించు ప్రవక్తగా క్రీస్తు సేవలో తృప్తిని



పొందుచూ అనేకులకు క్రీస్తు ప్రేమ పరిచయం చేస్తూ నమ్మకంగా సేవ కొనసాగిస్తున్నారు.

33. **శ్రీ గాబ్రియేలు గారు, రాజమండ్రి : 9931647515**

ఆంధ్ర ప్రదేశ్‌లో కుగ్రామంలో జన్మించాడు. మతనిష్ఠ గల కుటుంబంలో జన్మించాడు. స్నేహితుల ద్వారా క్రీస్తు సువార్త విని భక్తిగా క్రీస్తును నమ్మి బాప్తీస్మం తీసుకొని క్రీస్తును ప్రకటించే ఆశ కల్గి ఉండేవాడు. ఎవరైనా సేవ చేయువేళ సహకరించేవాడు. అనేక భక్తుల జీవితముల గూర్చి చదివే వాడు. వారి ప్రభావం వల్ల మిషనెరీగా ఉండాలని ఆశించాడు. దేవుడిచ్చిన దర్శనంలో చూపిన స్త్రీని పెండ్లాడాడు. ప్రాంతము కూడా తెలిపి నడిపించిన క్రీస్తును నమ్మి లెక్చరరుగా అందరి మన్ననలతో సేవ చేస్తూ దేవుని పిలుపు మేరకు సంపూర్ణ సేవలో శ్రమలు భరించారు. సిలువనెత్తుకొని సేవ కొనసాగిస్తూ సేవలో ఆనందిస్తున్నారు.

34. **డాక్టర్ రవి గారు, కేరళ / విజయవాడ :**

అగ్రకులంలో రవి జన్మించారు. పూజారుల వంశంలో జన్మించారు. నాస్తిక భావాలు నేర్చుకున్నారు. 18 పురాణాలన్నీ చదివేసారు. నిజ దేవుళ్ళను కనుక్కోవాలని తపనగా ఉండేది. క్రీస్తు దర్శనము కల్గింది. క్రీస్తు మాట్లాడారు. ఆనందంతో తల్లిదండ్రులకు తెల్పాడు. క్రీస్తులో రక్షణ బాప్తీస్మం ద్వారా నమ్మకంగా సేవలో లీనమయ్యాడు. క్రీస్తు వ్యతిరేకులు పెట్టు బాధలన్ని ఎదుర్కొని పేదల సంక్షేమంకై ఎన్నో పథకాల ద్వారా ఆయా కూటాల్లో క్రీస్తు ప్రేమను కనపర్చి ఆత్మల జాలరిగా సేవిస్తున్నారు.

35. **శ్రీ ఆనంద్ ప్రభుదాస్ గారు, జబల్‌పూర్ :**

కేరళ ప్రాంతమునకు చెందిన అగ్ర జాతిలో పూజారుల కుటుంబంలో జన్మించారు. క్రైస్తవులను ముస్లింలను కొట్టి హింసించేవారము. అతని తల్లి గర్భములో చాల వేదన చెందారు. ఒక క్రైస్తవ స్త్రీ పాలిచ్చి బ్రతికించింది. నాన్నగారు త్రాగేవారు. ఆస్పత్రిలో క్రీస్తు బోధలు .... నాన్నగారు ప్రభువును నమ్మారు. ప్రార్థన రాని ఆనంద్ ప్రార్థన నేర్చుకొని ప్రార్థించి క్రీస్తును నమ్మి సాక్షిగా మారారు.

36. **శ్రీమతి యోజనారెడ్డి గారు, గుంటూరు / బెంగుళూరు :**

హిందూ కుటుంబములో జన్మించింది. చర్చిలో స్నేహితులతో వెళ్ళగా క్వయిరు లీడరుగా నుండమన్నారు. ప్రవచనం ద్వారా ఆమెకు లండనులో గొప్ప భర్త లభిస్తాడని చెప్పారు. నేడు క్రీస్తును నమ్మి ఎవాంజిలిస్టుగా ప్రభువు కొరకు జీవిస్తున్నారు. అమెరికాలో ఆమె దేవుడు చూపిన భర్తను కనగొన్నారు. రెండు కుటుంబాల సమ్మతితో వివాహం జరిగింది. అద్భుత సేవ అద్భుత సాక్ష్యము ద్వారా క్రీస్తు వీరిద్దరి జీవితాల ద్వారా ఘనంగా ప్రభువును మహిమపర్చుచున్నారు.

37. **శ్రీమతి దానమ్మ గారు, కంచుమర్రు : 9701138935**

సామాన్య కుటుంబంలో జన్మించారు. విగ్రహాలు పూజించేవారు. క్రీస్తు ఎడల యిష్టత లేదు. పేద కుటుంబీకులుగ జీవిస్తున్నారు. భర్త బలహీనతతో సైమన్‌గారు ప్రార్థించగా స్వస్థత పొందలేదు గాని క్రీస్తును నమ్మారు. ఆయన మాటలు ప్రేమ సువార్త ఆకర్షించాయి. చాల అనారోగ్యము కష్టాలు ఎదురైనాయి. ప్రార్థన చేసికొని రక్షణ బాప్తీస్మము ద్వారా యింటివారంతా దేవుని నమ్మి ఊరురా తిరిగి సువార్త సహా ఆత్మజాలరిగ వరాలలో ....నున్నారు.

38. **శ్రీమతి సుజాత అల్లు గారు, కాకినాడ : 9010446420**

విగ్రహారాధన చేసే సుజాతగారు వీరభద్రుడినా ఆరాధించేవారు. ఆమె తల్లిదండ్రులు యింటి దగ్గర క్రైస్తవులు చెప్పిన సువార్త, కుష్టువారు రోడ్డుపై పాడు పాటల ద్వారా క్రీస్తును యిష్టపడి క్రైస్తవులయ్యారు. అత్తగారు కూడా క్రీస్తునే నమ్మారు. ఆమెకు క్రీస్తు యిష్టం లేదు గాని అత్తగారి ప్రార్థన సహనం, భర్త ప్రేమ భక్తి వల్ల క్రీస్తును నమ్మి రక్షణ బాప్తీస్మము పొంది యింటివారంతా క్రీస్తు అనుచరులుగా నేడు ఆనందంతో జీవిస్తున్నారు. దేవునికే మహిమ కల్గు గాక.

39. **శ్రీ మధుబాబు గారు, టెస్ట్‌మోనీ టి.వి.  : 9010446420**

విగ్రహారాధన కుటుంబంలోనే జన్మించారు. ఆయన తండ్రి కాళ్ళు నడవలేని స్థితికి చేరాయి. ఎందరో దేవుళ్ళను ఆశ్రయించారు. అమ్మ క్రీస్తును ఆశయించి స్వస్థత నొంది చెడు స్నేహాలు చేరాయి. ఒకసారి చర్చికి వెళ్ళగా గొప్ప శాంతి లభించింది. క్రీస్తును నమ్మారు. దేవుని స్వరం విను భాగ్యం కల్గింది. అన్యుల మధ్య రక్షణ పొంది సాక్ష్యం చెప్పారు. జీవితాలు మార్చుకొని క్రీస్తును సేవిస్తున్నారు.



40. **బ్రదర్ నాగేశ్వరరావు గారు, విశాఖపట్నం : 7702290899**

నాగేశ్వరరావు గారు నాల్గవ స్టేజీ కేన్సరు నుండి అద్భుత స్వస్థత గూర్చి వివరించారు. బాల్యంలో ప్రమాదాల నుండి అద్భుత రక్షణ లభించింది. క్రీస్తును నమ్మి క్రీస్తు రక్తము శక్తి గలదని అనే పదాన్ని ఉచ్చరించి అద్భుత స్వస్థత పొందారు. దర్శనాల ద్వారా క్రీస్తు మాట్లాడేవారు. సణుగులు లేకుండా క్రీస్తును వెంబడించి,ఆ శ్రయించి గొప్ప దీవెన పొందారు.

41. **బ్రదర్ వెంకట వరప్రసాద్ గారు, ప.గో. జిల్లా :**

బాల్యములో భక్తితో అన్య దేవతలను పూజించేవారు. నాన్నగారి కోపం ఎక్కువగుట వల్ల చాల బాధలు  భరించారు. క్రీస్తును తెలిసికొన్న తర్వాత దేవుని స్వరం విన్నారు. క్రీస్తును నమ్మినందున యింట్లో చాల వ్యతిరేకత అనుభవించారు. సేవ చేయాలన్న ప్రభువు పిలుపుకు లోబడ్డారు. సత్యాన్వేషణలో గాయాలు పొంది రక్షణనిచ్చిన క్రీస్తు కొరకు నమ్మకమైన సాక్షిగా జీవిస్తున్నారు.

42. **బ్రదర్ మురళి గారు, హైదరాబాద్ :**

ఆర్థిక ఇబ్బందులలో జీవించారు. ఎమ్. ఎ. చదివి ప్రైవేట్లు చెప్పేవారు. అన్యాచారాలు పాటించినను క్రైస్తవ స్నేహితుల పరిచయంతో క్రీస్తును నమ్మారు. భార్య వ్యతిరేకించి మరణించాలని స్వకీయుల బాధలు బాధించిననూ క్రీస్తు ప్రేమ ఆదరించి నిలబెట్టింది. ఎన్ని ఆటంకాలు ఎదురైనా క్రీస్తును సంఘాన్ని వదులుకోలేదు. క్రీస్తు కొరకు సాక్షిగా జీవిస్తున్నారు.

43. **శ్రీమతి బ్యూలమ్మ గారు, : 9848623863**

బ్యూలమ్మ గారు హిందూ మతములో నుండగా సంతానము లేక అవమానాలు పడగా ఏడ్చిన రోజుల్లో క్రీస్తును దర్శించి అభయమిచ్చి బిడ్డలనిచ్చారు. నింద తొలిగిందని కుమారుడు సతీష్‌గార్ని సేవకు సమర్పించారు. విలువైన సేవలలో సాక్ష్యాలు సేకరించి యూట్యూబు పరిచర్య సంఘ సేవలో లీనమై క్రీస్తును ఘనపర్చుచున్నారు.

44. **బ్రదర్ జాన్‌పాల్ గారు, ఖమ్మం : 7672001887**

చిలక జోస్యము చెప్పు జాతికి చెందినవారం. ఈ జాతివారు ఊరికి ఆవల గుడిసెలలో నివసించేవారు. దేవుడంటే యిష్టత లేనివారు. త్రాగుడు

అలవాటయింది. తాత కూడా సోదె చెప్పుట మోసాలు చేయుట పరిపాటి. తాత ప్రోత్సాహంతో మందు మాని బాగుపడాలంటే చర్చికి వెళ్ళాలన్నారు. అక్కడ ప్రవచనాత్మకంగా దేవుడు ప్రేమిస్తున్నాడని మాట వచ్చింది. రక్షణ పొంది బాప్తీస్మము తీసికొనగా అద్భుతాలు క్రీస్తు చూపించారు. క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నారు.

45. **బ్రదర్ అబ్రహాము గారు, నర్సీపట్నం :**

క్రీస్తు తెలియని రోజుల్లో వెంకటరామ కోటేశ్వరరావు బాల్యంలో హిందూ వేదాలతో పాటు గిడియన్ బైబిలులో మత్తయి 5వ అధ్యాయం చదివారు. ఆయన పెద్దమ్మ క్రీస్తును నమ్మారు. ఆమెతో ప్రార్థించుకొనుటకు వచ్చిన వారిని నిరుత్సాహపరచి స్వంత జోస్యం చెప్పేవారు. రోడ్డుపై స్థంభంపై శాంతరాముగారు దైవవాక్యం వ్రాసి యుండగా చదివారు. యోహాను 14:6 నేనే మార్గం, సత్యం, జీవమన్న మాట ద్వారా బైబిలులో ఏమున్నదో తెలిసికోదలిచారు. అనారోగ్యం రాగా భార్యను ఆయనను క్రీస్తు రక్షించారు. క్రీస్తు సజీవుడని నమ్మి వెంబడించి సేవిస్తున్నారు.

46. **బ్రదర్ మోహన్ రెడ్డి గారు, హైదరాబాద్ :**

తిరునల్వేలిలో జన్మించారు. చిన్న గ్రామంలో జీవిస్తూ జాతకాలు వ్రాసే స్వకీయుల మధ్య జీవించారు. నదిలో ఆయన తల్లి త్రోయగా దేవుడే రక్షించారు. ఆర్థిక యిబ్బందులుండేవి. ఎవరూ ఆదుకోలేదు. బాధలలో క్రీస్తును ఆశ్రయించారు. తల్లి విశ్వాసిగా తోడుండేది. భక్తి గల భార్య లభించింది. ఆమె యాజకుల వంశీయురాలు. ఆయన వివిధ ఉద్యోగాల్లో అద్భుత సహాయము అందుకొని అంచలంచెలుగా ఎదిగి ఎంతోమందికి ఎన్నోరీతిగా ఆదుకొని సహాయపడ్తున్నారు. క్రీస్తే దేవుడని ప్రకటిస్తున్నారు.

47. **శ్రీమతి అంజమ్మ గారు, మై విట్‌నెస్ టి.వి. : 9010446420**

అంజమ్మగారు అగ్రకులంలోనే జన్మించారు. వేదాలన్ని వివరంగా చదివారు. పాటలు రాములవారిపై పాడగా అందరూ మెచ్చుకొనేవారు. తల్లి మరణం తర్వాత పెద్ద కుమార్తెగా బాధ్యతలు చేపట్టారు. కుమార్తె క్రీస్తును నమ్మింది. ఆమెను బట్టి క్రీస్తు గూర్చి తెలిసికొన్నారు. ఆత్మ విలువ గ్రహించి మందిరమునకు వెళ్ళగా సజీవ క్రీస్తును నమ్మింది. కుమార్తె అనారోగ్యంను దేవుడే స్వస్థపర్చి



వివాహము జరిపించారు. అన్యజనుల మధ్య గొప్ప సాక్ష్యము చెప్పుచూ క్రీస్తును గూర్చి సువార్త బోధిస్తూ ఘనపర్చుచున్నారు.

48. **పాస్టర్ ప్రభు కుమార్ గారు, విశాఖపట్నం : 9059640708, 94930016196**

క్రీస్తు తెలియని రోజులలో వీరాంజనేయులు. మూఢ విశ్వాసులుగా పితరులు జీవించారు. తాతకు మంత్రశక్తులెన్నో ఉండేవి. తలక్రిందులుగా నిలచి తపస్సు చేసేవారు. బావిలో అరటి ఆకుపై వుండి మునిగేవారు కారట. హరికథలు చెప్పేవారు. ప్రభు కుమార్ అక్క క్రీస్తును నమ్మి యింటి వారికై ప్రార్థించింది. తాతను సజీవ సమాధి చేసారు. అంటే గృహంలో క్రీస్తు రక్షణనిచ్చి గొప్ప సేవకులుగా ప్రకటించువారిగా క్రీస్తు మార్చారు.

49. **బ్రదర్ సురేశ్‌గారు, మంగళగిరి : 8072350482**

పశ్చిమ గోదావరి జిల్లాలో చింతలపూడి అనే గ్రామంలో బాల్యం గడిపారు. క్రైస్తవులను అసహ్యించుకొని విమర్శించేవారు. పని చేసే స్థలంలో కొందరు క్రీస్తే నిజమైన దేవుడని సువార్త బోధించగా క్రీస్తును నమ్మాను. తుమ్ముల బాధతో అతని భార్య బాధ పడేది. చర్చికి వెళ్ళి ప్రార్థించగా అద్భుత స్వస్థత లభించింది. క్రీస్తును నమ్మి సాక్షిగా మారి దేవుని సేవిస్తున్నారు.

50. **పాస్టర్ ఎలీషా గారు, విశాఖపట్నం : 9391087457**

బాల్యంలో విపరీతమైన పూజలు మూఢనమ్మకాలతో నడిపారు. చదువుపై ఆసక్తి లేక డ్రామా కంపెనీలో చేరి కాలము వృధా చేసి, చెడు అలవాట్లకు లోనయ్యారు. బ్రాహ్మణ/డనని నటించి పూజారి పంచె కట్టారు. ఆయన అన్నయ్య క్రీస్తును నమ్మి దేవుని సేవ చేస్తూ తమ్ముడిని నమ్ముకోమని హెచ్చరించగా దైవజనులను చేరి రక్షణ పొంది, క్రీస్తు ప్రేమ గుర్తించి సేవలోనున్నారు.

## 1. క్రీస్తు కొరకు బ్రతుకుటలో గల గొప్ప ఆధిక్యతకై నా జీవితాన్ని అంకితం చేయగా వైద్యవృత్తిలో గొప్ప ప్రగతితో పాటు దీవెనలను పొంది వృద్ధాప్యంలో కూడా క్రీస్తును ప్రేమతో సేవించి ఘనపర్చుట భాగ్యమని స్తుతిస్తున్నాను.

డాక్టర్ సరళా ఎలీషా గారు
గుంటూరు
ఫోన్ : 9491478468

"నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును. నిన్ను విస్తరింపజేసెదను".
– హెబ్రీ 6:14

**అభినందన :**



గొప్ప ప్రశంసలకు యోగ్యురాలగు డాక్టర్ సరళా ఎలీషా గారు నేడు 93 సంవత్సరాల వయసులో క్రీస్తు సేవార్ధము అవిరామంగా అకుంఠిత దీక్షతో శ్రమించుట అనేక విశ్వాసులకు గొప్ప స్ఫూర్తినిస్తుంది. ఆమె ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు కుగ్లరు ఆస్పత్రిలో ఘనమైన సేవలను 35 సంవత్సరాలుగా అందజేసి అనేకుల జీవితాలలో మరుపురాని వ్యక్తిగా, ఆత్మ జాలరిగా, ప్రసిద్ధి చెందిన వైద్యురాలుగా రాణించారు. ఆమె అవివాహిత. క్రీస్తు సేవార్ధము తన జీవితాన్ని పౌలు వలే అంకితం చేసిన విశ్వాస వీరురాలు. హెచ్.ఐ.వి రోగుల పట్ల ప్రత్యేక ప్రేమ శ్రద్ధ చూపిన డాక్టరుగా నాటినుండి నేటి వరకు చికిత్సతోపాటు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు.

ఆమెకు క్రీస్తుతోగల అతి సన్నిహిత సాంగత్యం అనేకుల జీవితాన్ని ప్రభావితం చేస్తూ క్రీస్తు చెంతకు నడిపించుట ప్రశంసనీయం. తన జీవిత పయనంలో ఆమె చేసిన చికిత్సానుభవాలలో ఎన్నో అద్భుతాలను చవిచూచారు. ప్రముఖ క్రైస్తవ కళాశాలైన సి.ఎం.సి వెల్లూరులో డాక్టరు పట్టా పొందారు. అదే స్థలంలో పాల్ హారిసన్ అవార్డు గ్రహీతగా వన్నెకెక్కారు. సి.యం.ఎ.ఐ అవార్డు కూడా డి.డబ్ల్యు. మేటే గౌన్కర్ గారి పేరున అందుకొన్నారు. డాక్టర్ నేన్సీ దివాకర్ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టరుగారు అనేకులకు ఆశీర్వాదకరమైన సేవలను అందిస్తూ సికింద్రాబాద్‌లో నివసించేవారు.



యూని కార్పస్ హెల్త్ ఫౌండేషన్ వారు ప్రతి నవంబరులో నిర్వహించు వేడుకలో డాక్టర్ సరళ ఎలీషా గారు వారి పరిచర్య అనుభవాన్ని సాక్ష్యాన్ని వివరించారు.

**పరిచయము :**

ప్రభువు పేరట నన్ను గౌరవించి నాకు అవకాశమిచ్చిన మీకు నా కృతజ్ఞతలు. అనర్హురాలినైన నా జీవిత విశేషాలను గురించి చెప్పాలని కోరినందున నేను ప్రభువు మహిమార్థము చెప్పుటకాశిస్తునాను. నా బాల్య జీవితంలో భక్తి గల నా తల్లిదండ్రులు యేసును నాకు పరిచయం చేసారు. ఆ యేసు ప్రభువు దివినుండి భువికేతెంచి సర్వమానవాళి పాపపరిహారార్ధం మరణించి తిరిగి లేచారని, నన్ను కూడా రక్షించ సమర్థుడని తెలిపారు.

**క్రీస్తు భూలోకములో జన్మించక ముందు దేవదూత ఆయన జననము గూర్చి తెల్పుట:** తండ్రి యోసేపుతో "ఆమె ఒక కుమారుని కనును. తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అని పేరు పెట్టవలెను. "ఆ క్రీస్తు నా పాపములను క్షమిస్తాడని తెలుసుకున్నాను ఆ తర్వాత బైబిలును శ్రద్ధతో పఠించుటకు ఆరంభించి క్రీస్తు జీవనవిధానంలో ఆయన విలువైన సుబోధలు, ఆయన చేసిన అద్భుత స్వస్థతలన్ని జాగ్రత్తగా తెలుసుకొన్నాను. క్రీస్తు జీవించిన పరిశుద్ధ జీవితము, ఆయన త్యాగము నన్ను ఆకర్షించింది. ఆయన తన్నుతాను ప్రత్యక్షపరుచుకోసాగారు.నాతో ముచ్చటించే వారు, వాక్యము ద్వారా ఆయన సందేశాలను గ్రహించేదాన్ని.

**నేనెలా డాక్టరునయ్యాను ?**

మా నాన్నగారు ఎలీషాగారు ప్రధాన ఉపాధ్యాయునిగా నా తల్లి టీచరుగా పని చేసేవారు నాకొక అక్క, ఒక తమ్ముడు ఉండేవారు. మా అమ్మ నాన్న గార్లు టీచర్లు గనుక నాన్న టీచరుగా గాని లెక్చరరుగా చదవాలని కోరేవారు. నా అక్క టీచరుగా పనిచేసే వారు. బాల్యంలో 8 సంవత్సరాల వయసులో నేనొక అధ్యాయము చదవాలి, ఒక పాట నేర్చుకోవాలి అని రోజు నా తల్లి నాకు ఆదేశం చేసేవారు. చెట్టు క్రింద కూర్చొని నేర్చుకొనే సమయంలో తేలు కుట్టింది, వెంటనే చలితోవణికి పోసాగాను. నా తల్లి వెంటనే ఆసుపత్రికి తీసుకొనివెళ్ళారు. అక్కడ డాక్టరు నిర్లక్ష్యంగా ఉండుట గమనించిన నా తల్లి వెంటనే ప్రార్ధించింది " ప్రభువా ఈ బిడ్డ మెడికల్ డాక్టరుగా నీ సేవ చేయాలి. ఈ కనిపించే డాక్టరు వలే నిర్లక్ష్యంగా సేవ చేయరాదని ప్రార్ధించి

దీనంగా మొఱ పెట్టింది. ప్రభువు అద్భుత స్వస్థతనిచ్చారు. ఆ తర్వాత నా తల్లి నేను డాక్టర్ కోర్సు చదవాలని చాల ప్రోత్సహించారు నా కాలేజీ విద్య సమయంలో నాకు లెక్కలు గ్రూప్‌ను నిర్ణయించారు సైన్స్ గ్రూప్‌లో ఒక్క ఖాళీ ఉందని నేను తెలిసికొన్నాను. వెంటనే ధైర్యంగా ప్రిన్సిపాల్ గారి ఆఫీసు చేరాను, అప్పటిలో నా వయసు 15 సంవత్సరాలు ఆమె వెంటనే అంగీకరించారు. ఆ తదనంతరము సి.యం.సి వెల్లూరు కాలేజీలో మెడికల్ కోర్సులో చేరాను. నేను 1946 లో 17 సంవత్సరాల వయసులో ఉన్నాను. నేను ఆ కోర్సులో మూడవ సంవత్సరంలో నుండగా ఆస్ట్రేలియా దేశస్తురాలు ఒక మెడికల్ డాక్టరు గారు నన్ను సూటిగా ప్రశ్నించారు, “అమ్మ, సరళ! నీవు క్రీస్తును స్వంత రక్షనిగా స్వీకరించినావా? “అప్పటికి నేను ఆడవారికి విద్య కోర్స్‌లో చివరి బ్యాచ్‌లోనున్నాను. అందరి కంటే వయసులో చిన్నదానిని. నేను నా వ్యక్తి గత జీవితములో దేవునితో సన్నిహితంగానుంటు దేవునికై నా జీవితాన్ని సంపూర్ణంగా అర్పించు కున్నాను. 1950లో మార్చ్ నెలలో క్రీస్తు బిడ్డనయ్యాను నేను దేవుని యొద్ద ఒక నిబంధన చేసుకొన్నాను. డబ్బునుగాని, బంగారాన్ని గాని, ప్రేమించనని, బట్టలనుగాని, బాహ్యవిషయాలను మనస్కరించక నాలుగు విషయాలను త్యజించాలనుకున్నాను .

ఆంతర్యంలో పవిత్రత కోరుకొన్నాను, ఆ తర్వాత హౌస్ సర్జన్ కోర్స్ పూర్తి చేశాను. అమెరికాలో చిన్న పిల్లల డాక్టరుగా ఆహ్వానం అందుకున్నాను అది డెన్వర్ ప్రాంతము. ఒక సంవత్సరములో ఒక స్నేహితురాలిని పొందాను. లోకోలడోరాతో చేశాను. 24 గంటలో 1953 వ సంవత్సరంలో సుదీర్ఘప్రయాణం చేసి గుంటూరు కుగ్లర్ ఆసుపత్రి చేరాను. ఆ ఆసుపత్రి సూపరింటెండ్‌గా ఉద్యోగమిచ్చారు. నాకు చిన్న వయసు నాకు బంధువులెవరు లేరు. యూ.కెలో అమెరికాలోనే గాక అనేక విదేశాల నుండి ఉద్యోగం కొరకు ఆహ్వానాలు వచ్చినా దేవుని చిత్తంలో కుగ్లర్ ఆసుపత్రి వదిలి పెట్టవద్దని ప్రభువు చిత్తమైనదని గ్రహించాను ఆహ్వానాలని వదిలేసాను.

నా పరిచర్యలో ఆధిపత్యం వహించే విధి నిర్వహణలో ఎన్నో సమస్యలు అడ్డంకులు ఉండేవి. మా మధ్య బలమైన విశ్వాస బంధముండేది. ఎన్నో సార్లు నేను నా పనికి రాజీనామా చేయాలన్న తలంపు వచ్చేది. కానీ దేవుని స్వరం నాలో విన్పించగా, నీ పందెపురంగము ఓర్పుతో కొనసాగించి ముగించాలని హెచ్చరించేది. 1989 వరకు దేవునికి అవిధేయురాలుగా లేను నేను నా పని ఆరంభించిన రోజుల్లో



250 రూ జీతముతో నా ఉద్యోగమూ ఆరంభించాను. 36 సంవత్సరముల తర్వాత 5,400 రూ నాకు పెన్షన్ లేదు, గ్రాట్యుటి కూడా లేదు నేను 92 సంవత్సర వయసులో నున్నాను. అప్పటినుండి నేటి వరకు నాకేనాడు కొదువలేదు. నేను కోవిడ్ సమయంలో అనేకులకు అనగా 10 మంది కుటుంబీకులకు ఆహార పదార్థాలు అనేక సార్లు అందించ గలిగాను. విదేశాలకు పర్యటించాను, మలేషియా కూడా వెళ్ళాను. మిడిల్ ఈస్ట్ దేశాలు వెళ్లగలిగాను.

ఒక కాన్ఫరెన్స్ లో ఒక యువతిని కలిసాను. ఆమె చైనాలో నర్స్ పని చేసింది ఆమె రోజుకు 100 రోగులను దర్శించేది, నన్ను ఆహ్వానించింది. వెదురు బొంగులతో నిర్మించిన గృహములో ఉండేది. చిన్న పిల్లలు 10మంది జ్వరంతో ఉండేవారు. గర్భస్రావ రోగులను చూచేది. ఆమెకు దగ్గరుండి సహాయ పడేదాన్ని. 1992లో ప్రత్యేక డిగ్రీ ఆనరరీ ఆఫ్ హ్యూమానిటీతోపాటు వివిధ అవార్డులను అందుకున్నాను. నా సెలవు రోజుల్లో సహాయపడేదాన్ని. సి.యం.సి ఆస్పత్రిలో ప్రత్యేక గుర్తింపు అవార్డునిచ్చారు. ఈ డిగ్రీలు, అవార్డులపై ఆసక్తి లేదు గాని దేవుని చిత్తములో మనమేమైవున్నామో అది ముఖ్యమని తలంచేదాన్ని. విశ్వాసులైన యువకులు సదస్సుల పట్ల ఇ.యు.ఎస్.వి కార్యక్రమాలపై ఆసక్తి కనపర్చి సహకరించి హెచ్చరించేదానను. ఆయన పరిశుద్ధ సన్నిధిలో గడుపుటలో ఆనందించేదానిని. బలహీనులను ఆదరించి వారి కష్టసుఖాల్లో పాల్గొనుచు సహాయపడుటలో ఆనందించే దానిని.

అన్యులకు డయాబెటిస్, రక్తపోటు మొదలగు మూడు క్లినిక్‌ల ద్వారా వైద్య సహాయము అందిస్తూ ఉచితంగా పేదవారికి వైద్యం చేయుటకాసక్తి కల్గియున్నాను. అందరికి సువార్తనందిచుటకే ప్రాధాన్యత కలిగి బోధించేదానను. మంచి స్నేహితులు, విశ్వాసులు నాకు చేయూతనందించేవారు. వారానికి మూడుసార్లు బైబిలు స్టడీ తరగతులను నిర్వహించేవారము. నా స్వంత గృహము అవసరమగు సభ్యులకు ఆశ్రయస్థానంగా ఉండేది. స్వస్థతకొరకు వచ్చేవారు. మానసిక అధ్యాత్మిక రుగ్మతల నివారణకై వచ్చి చేరి ఊరట పొందుచున్నారు. 1989-1992 వరకు చిన్న గృహములో నివసిస్తూ ఉండేదాన్ని . నాకొకమంచి గృహము స్వంతముగా కావాలని ప్రభువుని ప్రార్థించగా రోజు బైబిలు ధ్యానంలో వాక్యము ద్వారా సూటిగా నాకు జవాబిచ్చారు.

**ఇంటి విషయములో నాకు అందిన వాక్యము**

నా కుమారీ నా మాట వినుము వేరొక పొలములో ఏరుటకు పోవద్దు దీనిని విడిచి పోవద్దు. రూతు 2:8

నేను నాతోటి విశ్వాసులకు చెప్పగా ఆనందించారు. ప్రార్ధనలో దేవునితో అతి సన్నిహిత సంబంధాన్ని ఆనందాన్ని, కల్గి ఉండేదానను. 1952 సంవత్సరం నుండి నా వారెవరు లేరు. నేనొకసారి రైలులో ఆసుపత్రి పని మీద ప్రయాణించే వేళలో చాలా అలసిపోయాను. నేను ఆగవలసిన స్టేషన్‌లో దిగనందుకు వెనుక బడ్డాను. ప్రభువా! ఎందుకీ పరిస్థితి కల్గిందని ప్రార్థించాను, నేను నిద్ర పోను అన్నారు. ఆపత్కాలంలో నమ్మదగిన సహాయకునిగా ఉండేవారు. నేను మనస్ఫూర్తిగా ఆరాధించే దానిని. దైవజనులు బోధలు వేదిక పైనుండి మాట్లాడగా సూటిగా నాతో ప్రభువే మాట్లాడిన అనుభవం పొందెదానను. నా అంతరంగంలో పరిశుద్దాత్మ భోద వినిపించి నడిపించేది.

ప్రభు రాత్రి భోజన సమయంలో క్రీస్తు శరీర రక్త పరిచర్యలో పాల్గొని పరమానంద భరితురాలనై దేవుని ఆరాధించేదానను. సిలువలో క్రీస్తు నాకొరకే తన రక్తమంతా ధారపోశారని దృఢముగా నమ్మి స్తుతించే దానను. ఆయన పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది. క్రీస్తు బిడ్డల సహవాసంలో క్రీస్తు ప్రేమను ఔన్నత్యము గూర్చి వివరించుకొనే వేళలో చాల సంతోషం తృప్తిని పొందేదానను. ఆయన దయ, కృప, నిరంతరముంటాయి అపజయము లేదు. కొన్నిసార్లు ప్రాణాపాయ పరిస్థితికి చేరిన సమయములో డాక్టర్లు ఇక జీవించనని తెలిపిన వేళలో క్రీస్తు స్వస్థపరచాడని నిరూపించుకొని నన్ను బ్రతికించారు.

“నిన్ను స్వస్తపరచు యెహోవాను నేనే” నిర్గమ 15:6 కొన్ని సార్లు ఆపరేషన్‌లో ఎన్నోసార్లు క్రీస్తు నాలో ఉండి జయకరంగా ఆపరేషన్లు నా ద్వారా జరిగించేవారు.

నేను కేవలము ఆయన వాడుకొనే సామాన్య పాత్రగానున్నానని తలంచి తగ్గింపుతో, నమ్మకంతో ప్రార్థనలలో నా వైద్య పరిచర్య కొనసాగించేదానను. చాలసార్లు నా దగ్గరకు వచ్చిన వ్యక్తులకు సువార్త భోధిస్తు నిత్య జీవము గూర్చి వివరించు వేళలో ఆత్మనింపుదల నాలో వుండుటను అనుభవించేదానను నేను పాపినైనను, దేనికి పనికిరాని వ్యక్తినైనను ఘనహీనమైన పాత్రలో మహదైశ్వర్యము నింపి వాడుకొనగల దేవుని అసాధారణశక్తిని నమ్మాను. ఆయన నన్ను తన నోటి బూరగా వాడుకొనుచున్నాడు. క్రీస్తు రక్తము ద్వారా పరిశుద్ధురాలినయ్యాను.

క్రీస్తు దర్శనము పొందాను. క్రీస్తు కలలో కనిపించి పెద్ద అక్షరాలు చూపించారు.

నా పేరు పెట్టబడిన నా జనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థనచేసి నన్ను



వెదకి తమ చెడుమార్గములను విడిచినయెడల, ఆకాశమునుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును. 2దిన 7:14

నా ఇల్లు బైబిలు తరగతులకు తెరువబడి యుండుటవల్ల ఏసమయమైన ఏ అవసరతల కన్నా ఎవరైనా స్వేచ్ఛగా ప్రవేశించు అనుకూలత కలిగించాను. నా ప్రతి అవసరతలు ఎంతో సవ్యంగా నా ప్రభువు తీర్చువాడైయున్నాడు. ఇంత ప్రేమ చూపించు ప్రభువు నకు ఏమి ఇవ్వగలను? రక్షణ పాత్ర చేత బుచ్చుకొని కృతజ్ఞత చెల్లిస్తాను. ఆయనే ఏకైక రక్షకుడు. ఆయన తప్ప వేరే దేవుడు మనకు లేదు. నా క్రీస్తు సహవాసాన్ని పునరుత్థాన శక్తిని ఎరిగిన విశ్వాసిగా జీవిస్తున్నాను.

అనేకులు క్రీస్తు సిలువకు శత్రువులుగా నడుచుకొనుచున్నారు, వీరిని గూర్చి మీతో అనేక పర్యాయములు చెప్పి యిప్పుడును ఏడ్చుచు చెప్పుచున్నాను.

**ఫిలి 3:18**

నేను దిన దినం చాల దగ్గరగా జీవిస్తూ ఆయన స్వరూపంలోకి రూపాంతరము చెందాలని ఆయన ప్రేమ వలయంలో నిలిచి ఉండాలన్నదే నా ప్రధాన వాంఛ అయివున్నది. దేవునికే స్తుతి మహిమ కల్గుగాక.

ఈ కాలంలో కోవిడ్ బాధితులెందరో శ్రమలో నుండుట గమనించాను. ఆరోజుల్లో ఆత్మీయంగా బలపరుచుటకు జూమ్ ద్వారా విలువైన సందేశాలు హైద్రాబాదు, ముంబాయి ప్రాంతం నుండి విని ఆత్మీయ మేలు పొందేవారము. క్రీస్తు కోరినట్లు అల్పులకు సహాయము చేస్తే దేవుడు ప్రతిఫలం ఇస్తాడని ఎంచి, 10 కుటుంబాలకు 10 సార్లు రేషన్ అందించేవారము. మందులు, చికిత్స అవసరమున్న వారికి ఇచ్చి సహాయపడేవారము. మెడికల్ మరియు మెంటల్ సమస్య ఉన్నవారికి డాక్టర్లు చేసే పరిచర్య ఉన్నతమైనది, ఉత్తమమైనది. డాక్టరులుగా పరిచర్య చేయువారికి ప్రభువునందు అభినందిస్తూ ప్రోత్సహిస్తున్నాను. క్రీస్తు జీవించు రోజులలో రోగుల యెడల దయకలిగి వారి పాపాలు ముందుగా క్షమించి వారి రోగాలను స్వస్థపరచే వాడు.

ఇకను పాపము చేయకుడి. పాపము రోగము కల్గిస్తుంది. ప్రతివారికి మానసిక ఆధ్యాత్మిక రోగాలకు చికిత్స అవసరము. ఆ క్రీస్తుకు కల్గిన మనసు ప్రతి రోగి పట్ల డాక్టర్లు కలిగివుండాలి. డాక్టర్లుగా మనము స్వస్థపరుచువారము కాదు, మనము చికిత్స మాత్రమే చేయగలము గాని స్వస్తతనిచ్చేది మన రక్షకుడు యేసేనని నమ్మాలి.

డాక్టర్లకు నేనిచ్చే చిన్న సలహా ఏమనగా భయంతో వచ్చు రోగులకు చిరునవ్వుతో ఆహ్వానమిచ్చి ధైర్యం తెలిపి ప్రేమ చూపాలి. బిడ్డలకు చిన్న స్పర్శతో ఆదరించాలి, వారికీ స్వేచ్ఛగా మాట్లాడగల చనువునిచ్చి వారి రోగ చరిత్ర ఓర్పుతో వినాలి. 601 చికిత్స వివరాల్లో ఉంటుంది పెద్దవివరాలు రాయరాదు. చేతి రాత సరిగా ఉండాలి. ఎక్కువ పరీక్షలు రాసి డబ్బుపరంగా ఆలోచించరాదు ఓర్పు కలిగిఉండాలి. నా జీవితం ఆదర్శవంతంగా జీవించు ధన్యతనిచ్చినందువల్ల క్రీస్తును నా జీవితాంతం సేవిస్తూ నిత్యత్వంలో నేను ప్రేమించు క్రీస్తును చేరు నిరీక్షణ కల్గియున్నాను. ఆమెన్ హల్లేలుయ.



## 2. పూజారుల వంశంలో జన్మించి వేదాల మధ్య జీవించినను సరియైన భర్త కానందున శ్రమల కొలిమిలో నలిగిన స్థితిలో తోటి విశ్వాసి క్రీస్తే గొప్ప రక్షకుడని పరిచయం చేయగా క్రీస్తు దర్శించి ఆదరించి నా జీవితాన్ని కాపాడారు ఆయనకే కృతజ్ఞతలు స్తుతి మహిమ కలుగుగాక.

సిస్టర్ బ్యులా
మంగళ గిరి / విజయవాడ
ఫోన్: 8072350482, 7095323323

**"ఇశ్రాయేలీయులారా యెహోవాను నమ్ముకొనుడి. ఆయన వారికి సహాయము వారికి కేడెము". – కీర్తనలు 115:9**

**పరిచయము :**

ప్రభువు నామములో అందరికి వందనములు. నేనొక పూజారుల వంశంలో జన్మించాను. మానాన్నగారు, బాబాయిలు, తమ్ముడు అందరూ పూజారి వృత్తిలోనే



ఉండేవారు. మా నాన్న గారు నా 15వ ఏటా ఒక పురోహితుడి తోనే వివాహము జరిగించారు. అత్తగారి కుటుంబీకులంతా పురోహితులు, నేను మడి, ఆచారాలు శ్లోకాలు నియమాలన్ని ఆచరించేదాన్ని. దేవాలయాల దర్శనాలు, నడుస్తూ ఉండుట పూజలన్ని చేస్తూ ఉండేదానను. ఒక సంవత్సరములోనే బాబు తర్వాత పాప పుట్టారు. 3 సంవత్సరాల తర్వాత త్రాగుడు వ్యసనానికి గురై చాల బాధ పెట్టేవారు పిల్లలను సరిగ్గా చూచేవారు కారు.

డబ్బులు సరిపోయేవికాదు. పిల్లలను స్కూలులో చేర్పించి చదివించే స్తోమత లేక పోయింది. కృష్ణలంక నవభారత్ స్కూల్లో పిల్లలకు ఒకరికి ఫీజు చెల్లిస్తే మరొకరికి ఉచితమన్నారు. నేను కూడా ఒక ఉపాధ్యాయినిగా చేరాను. నా స్కూల్లో క్రైస్తవ టీచరుండేవారు. ముసుగువేసి ప్రార్థించుట ఇష్టం ఉండేది కాదు. ఆమె ఒక పాస్టర్ గారి భార్య. ఎప్పుడు బైబిలు చేతిలో ఉండేది. ఖాళీ దొరికిన వెంటనే ప్రార్థనలో కాలము గడిపేవారు. హల్లెలూయా అంటూ ఉంటారని హేళన చేసేదాన్ని. నా స్వంత జీవితంలో నాభర్త త్రాగుడు విపరీతమవగా విడిచిపోదామని తలంచేదానను.

మాస్కూల్ టీచరు పాస్టరమ్మగార్కి కలలు వచ్చేవి, భావము కూడా తెలిపేవారు. నేను వినిపించు కొనేదానినికాదు. ఆమె చాల సార్లు సువార్త బోధించుచుండగా నా బాధలను బట్టి ఒకసారి అడిగాను "అమ్మ, మీరు దేవుడని చెప్పే యేసు నాతో మాట్లాడాలి. అప్పుడే నమ్ముతాను". ఒక నెల రోజులు షరతు పెట్టాను. బొట్టు మానివేసి విగ్రహారాధన మానివేసి ప్రార్ధించు అని తెలిపారు.

నన్ను చర్చికి ఆమె ఆహ్వానించగా ఎవరికీ తెలియక డొంక రోడ్డులో వస్తానని ఒక ముస్లిం బురఖా అడిగి వేసుకొని చర్చికి వెళ్ళాను. బలవంతంగా విన్నాను. కీర్తనలు 115లో విగ్రహాలు వినవు, చూడవు, మాట్లాడవనగానే ఆవేశంతో, కోపంతో ఇల్లుచేరి మా ఇంట్లో విగ్రహాలను ప్రశ్నించాను. ఎవరు మాట్లాడుట లేదని బాధకల్గింది. చివరి రోజు యేసు నాతో మాట్లాడాలని కోరాను ఒక దర్శనంలో చూచాను. అది ఒక సముద్రంలో రక్షణ ఓడ పెద్దది అంతస్తులుగా ఉంది. ప్రార్ధన చేయించుకొని ఓడ ఎక్కుతూ ఉండగా జారిపోతుండగా ఒక వ్యక్తి కన్పించి, దుడ్డుకర్రపట్టుకొని పైపైకి ఎక్కుమని నిచ్చెన ద్వారా పైకి ఎక్కించారు. చాల వెలుగుగల ప్రాంతంలో కూర్చున్నాను. "అమ్మ, నేనెవరో నీకు తెలుసా ? నీవెవరినైతే చూడగోరుచు ప్రార్ధించావో ఆ యేసును నేను అన్నారు. ప్రభువా, అని అప్రయత్నంగా కాళ్ళపై పడి నా పాపాలన్నీ ఒప్పుకొనసాగాను. అమ్మ నీకెంతో ఆస్తి ఉంది అన్నారు.

ఆస్తి పరలోకంలో నీ కొరకు ఉందమ్మా అని నా కుటుంబాన్ని కూడా చూపించారు ఒక పెద్ద గ్రంథం చూపి నా పేరు ఆయన  ఒడిలో కూర్చున బెట్టుకొని వ్రాయించారు. వెంటనే స్కూలుకి వెళ్ళి పాస్టరమ్మగారికి చెప్పగానే వెంటనే సంతోషంతో హల్లెలూయా అన్నారు. జీవగ్రంథంలో పేరున్న సంతోషంలో పిల్లలను దేవుని భయంతో సండేస్కూలులో క్రీస్తును గూర్చి నేర్పించి భక్తిలో పెంచసాగాను. మందిరానికి వెళ్తున్నానని చాలా బాధించే వారు. జుట్టుపట్టుకుని ఈడ్చి కర్రతో కొట్టి కడుపులో బాదేవారు. ఎంతో ఓర్పుతో స్తోత్రం అని చెప్తూ భరించే దానిని. పంచాయితీ పెట్టి నాకు విడాకులు ఇవ్వదలిచారు. ఇన్ని బాధలను భరిస్తూ చర్చికి వెళ్ళుట మానలేదు. అక్కడే రక్షణానుభవంతో నీటి బాప్తిస్మము తీసుకొన్నాను. చర్చిలో బొట్టు తీయలేదని రొట్టె ద్రాక్షరసం ఇవ్వక నిరాకరించారు దుఃఖపడ్డాను.

కలలో పాస్టరమ్మ గారి రూపంలో వచ్చి బంగారు పళ్లెంలో ద్రాక్షరసం వెండి



పళ్లెంలో రొట్టెనుంచి అందించారు. తాడేపల్లిలో చర్చికి వెళ్ళమ్మా ఏ ఆటంకాలుండవని హెచ్చరించారు. అక్కడ ఆత్మీయంగా బలపడసాగాను. ఇంట్లో శ్రమలు మాములుగా కొనసాగాయి మోకరించి ప్రార్ధించు వేళలో సైతాను కాళ్ళు విరిచి బాధించేది. యేసు రక్తం ధ్వనిస్తూ దర్శనం ద్వారా ప్రభువు బలపరిచి కాపాడి సిలువగుర్తు నుదుటిపై నుంచి ఉంగరము తొడిగి ఆదరించారు. నా భర్త  పిచ్చివాడయ్యాడు. ఎవరిని గుర్తు పట్టలేక నన్ను మాత్రమే గుర్తించేవారు. నేను ఫోనులో మాట్లాడితే ముఖంపై విసిరివేయగా ముక్కు చిట్లిపోయి రక్తం కారింది. ఆసుపత్రిలో కట్టు కటించుకొని అట్లే చర్చికి వెళ్ళాను. కాళ్ళు విరిచినపుడు కట్టుకట్టుకొని 3 నెలలుగా బాధ పడుతూ చర్చిమానలేదు.

ఆదివారం స్కూలు ప్రైవేటు ఉందని చెప్పేదాన్ని. బాబుకు 10వ తరగతిలో కామెర్ల రోగంతో ప్రాణాపాయం కల్గింది. డబ్బుండేది కాదు. ప్రార్ధన చేసేదాన్ని. బాబుతో ప్రభువు మాట్లాడారు. వెలుగు ప్రసరింపజేసి స్వస్థతనిచ్చారు. మార్కులు ఎలా వస్తాయని కన్నీటితో 3 రోజులు ఉపవాసముండగా 2 నెలలు స్కూల్ లేదు గాని మార్కుల షీటు చూపారు. స్కూలు సెకండ్ ర్యాంకు పాప స్కూలు మూడవ స్థానం వచ్చింది. పాపకు, బాబుకు అధికమైన మార్కులకై కొన్ని వేలు డబ్బులు ఇచ్చారు. నా భర్తకు 3 సార్లు గుండె జబ్బు వచ్చింది. తర్వాత పక్షవాతం వచ్చింది. కన్ను పోయింది. ఆ రోజంతా ప్రార్ధించాను. సంఘం ప్రార్ధించింది. వాగ్దానమిచ్చి నా భర్తకు సంపూర్ణ స్వస్థతనిచ్చారు. మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ వ్యాధులన్నీ దేవుడు తీసివేసాడు. ఆ వ్యాధితో ఒక అద్భుతం జరిగింది. మధ్యరాత్రివేళ 3 గంటలకు రోడ్డు పై బండికొట్టు వ్యక్తి దగ్గరలో ఉమా మహేశ్వరరావు గారనే గుండె డాక్టరు ఉన్నారమ్మ అని పంపారు. వెంటనే చేర్చుకొనగా బాగయ్యారు. కృతజ్ఞత చెప్పాలని బండి కొట్టు వ్యక్తికై వెదికాను. అక్కడ బండి కొట్టు గాని వ్యక్తిగాని లేరు. ఇది నిజము. ప్రభువే సహాయ పడ్డారు. పిల్లలకు వచ్చిన 100/100 లెక్కలలో ఉత్తీర్ణతను బట్టి పుస్తకాలు కాలేజీ చదువుటకు ఉచితంగా ఇచ్చారు. డిగ్రీలో కూడా అద్భుతరీతిగా సహాయపడ్డారు. విగ్రహారాధన నాభర్త మానివేశారు. నా పాపకు పరిశుద్ధ వివాహము చేయగలిగాను. 10వ తరగతిలో బాప్తిస్మము తీసుకొని బిడ్డలకు వివాహమెట్ల చేయగలవని బెదిరించి హేళన చేసిన స్వకీయులు స్నేహితులు మాట్లాడిననూ ధైర్యంగా ప్రార్ధించి నిలబడ్డాను.

బాబును పాస్టరుగారు ఆత్మీయంగా నడిపిస్తున్నారు. బిడ్డలు క్రీస్తు ప్రేమలో

సందేస్కూలు టీచర్లుగా బోధ చేస్తూ ఉన్నారు. ఎన్నో ఇరుకులు, ఇబ్బందులు అందరం ఎదుర్కొన్నాము. నా భర్త రక్షణ కొరకు, బాబు పరిశుద్ధ వివాహముకై ప్రార్థించండి. మీ ఇంటికి రాము, మీ బిడ్డల వివాహానికి రామన్నారు. “నీకు శ్రమలు వస్తాయి” ఈ మాటల ద్వారా నన్ను చాల ధైర్య పరిచారు.

ఆది 28:25 “నీతో చెప్పినది నెరవేర్చు వరకు నిన్ను విడువను” అని వాగ్దానమిచ్చారు. ఈ నా సాక్ష్యము చెప్పు ఆశయమేమనగా శ్రమలకు భయపడవద్దు. తల్లి దండ్రులు విడిచినా ప్రభువు చేరదీసి ఆదరించగలరు. దేవుని సన్నిధి విడువవద్దు. క్రీస్తు గొప్పదేవుడు. ఎవరు ఆయనకు విడిచి పెట్టరాదు. ఆయన కొరకు సాక్ష్యం చెప్పువారిగా ఉండాలి. నా శ్రమలలో తోడై ఉన్నత స్థితినిచ్చిన దేవుడు మీకు సదా తోడై యుండుగాక ఆమెన్.



## 3. నామకార్థ క్రైస్తవుడను, నాస్తికుడనై క్రీస్తుకు వ్యతిరేకినయ్యాను. నన్ను వెదకి రక్షించి ప్రియ మిత్రుడిగా ప్రియ సోదరుడిగా పిలిచి కలలు దర్శనాలు ప్రత్యక్షతలనిచ్చి దీవించిన క్రీస్తుకే స్తుతులు.

శ్రీ అనుపర్తి యోవేలుగారు
పెద్దకొత్తపల్లి
**ఫోన్ : 8897208580, 8074223518**

“క్రీస్తు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును”
**- 1యోహాను 1:7**

**పరిచయము :**



ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీకు శుభాభి వందనాలు. నా పేరు అనుపర్తి సుబ్బారావు. నేను హైస్కూలులో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఈమధ్యనే పదవి విరమణ గావించాను. ఈ సాక్ష్యం వివరించు మహదైశ్వర్యము బట్టి స్తుతులు చెల్లిస్తున్నాను. నా ఈ సాక్ష్యము అనేకులకు ఆశీర్వాదకరంగా ఉండాలని నా ఆకాంక్ష. అందరూ బైబిలు వాక్యానుసారంగా నున్నదని గమనించుకోవచ్చు. నేను క్రైస్తవ కుటుంబంలోనే జన్మించాను. బాల్యంలో బైబిలు గూర్చి తెలిసుకొని పాటలు పాడేవాడిని. క్రమంగా స్కూలులో చదివే రోజుల్లో అనుకోని రీతిగా నా వైఖరి మారి నాస్తికుడనయ్యాను.

క్రైస్తవ సమావేశాలకు వెళ్తే కేవలం విమర్శించుటకే వెళ్ళేవాడిని. హేతువాదిగా మారాను. నా తల్లిదండ్రులు ఉపాధ్యాయులుగా పని చేసారు. పట్టణములో నాస్తిక సభలకు వెళ్ళి దేవుడు లేడని వాదిస్తూ వుండే వాడిని. దేవుని దయ వల్ల ఉద్యోగరీత్యా ఒక గ్రామానికి వెళ్ళాను. దగ్గరగా ఒక క్రైస్తవ పాస్టరు గారు చర్చికి ఆహ్వానించేవారు. నేను వెళ్ళుటకు ఇష్టపడేవాడిని కాదు. ఒకసారి మరొక రిటైర్డ్ మాస్టరుగారితో నేను మాట్లాడే సమయంలో పాస్టర్ గారు వచ్చినపుడు ఆయనతో దేవుడు మాట్లాడతారు. తరుచుగా మాట్లాడతారని చెప్పారు. ఆయన క్రీస్తును నమ్మి ఉద్యోగమునకు రాజీనామా చేసి సంపూర్ణ సేవకు అంకితమయినట్లు తెలిపారు. ఎవరైనా వారిలో పాపాలని దేవుని ఎదుట ఒప్పుకున్నచో ప్రభువు స్వయంగా మాట్లాడగలరని చెప్పగా ఆశ్చర్యపడ్డాను. శ్రద్ధగా విన్నాను సరే చూద్దామని ఆ రోజునుండి ప్రార్థించుటకు ఆరంభించాను.

గతంలో నేను ప్రార్ధన చేసేవాడిని కాదు. నా భార్య క్రీస్తు నామములో ప్రార్ధించేది. నా ముగ్గురు బిడ్డలకు నాస్తికత్వాన్ని బోధించాలని నాస్తికులు నిర్వహించే స్కూలులోనే చేర్పించాను. కానీ దేవుని కృప నన్ను విడువలేదు. ప్రార్ధన చేయుటకు ఆరంభించాను. "ప్రభువా నాలో చాల లోపాలు వున్నాయి. మీకు కూడా తెలుసయ్యా అనగానే గొప్ప వెలుగు నన్ను తాకింది. ప్రభువు కన్పించారు. "నా కుమారుడా, నీ పాపాలన్నీ చూడు అని ఎదురుగా చూపారు. దాదాపు రెండు గంటలు చూపారు. అవన్నీ ఒప్పుకొని క్షమాపణ అడిగాను. నన్నేమి చేయమంటారు ప్రభువా ! అని ప్రశ్నించగా నీకు చాల శత్రువులున్నారు గనుక నీవు వారితో సమాధాన పడాలి అన్నారు. వారందరితో ఎట్లు సమాధానపడాలో సహాయము చేయండని అడిగాను వారందరితో సమాధాన పడ్డాను. నా హృదయంలో అనిర్వచనీయమైన నెమ్మది కల్గింది.

నన్ను మరి ఏమి చేయమంటారో తెలుపండి అని అడిగాను. నీవెవరి దగ్గర వస్తువులను తీసుకొన్నావో అవి తిరిగి ఇచ్చి వేయాలన్నారు. అవికూడా నాకు జ్ఞాపకము చేయండి అని తెలిపాను. నాకు చూపించిన ప్రతి బలహీనతను సరిచేశారు. నీవు నాకు ప్రియమైన బిడ్డవయ్యా అన్నారు. ఆతర్వాత నేను ప్రభువుతో ఏకాంతంగా ప్రార్ధించుట ఆరంభించాను. వాక్య పఠనము, ప్రార్ధన నాకెంతో ఇష్టంగా తోచింది. ఈరీతిగా ఆయన ప్రేమలో సాగిపోయాను. శత్రువైన సైతాను నాతో సంభాషణ చేయుటకు ఆరంభించాడు. ప్రభువును 40 రోజులు ఉపవాసం చేసిన రోజుల్లో శోధించింది. అట్లే నాతో ప్రభువు, సైతాను ఇద్దరు మాట్లాడసాగారు. ప్రభువుకు చెప్పాను. నేను మాట్లాడినప్పుడు నీ హృదయము కలవరము లేకుండా ఉంటుంది. నేను మాట్లాడినప్పుడు, సైతాను మాట్లాడినప్పుడు తేడా గమనించుకో అన్నారు. నా మాటకు వాక్యాధారముంటుంది సైతాను మాటలకూ ఉండదు.

నేనిచ్చు నీళ్లు త్రాగు వాడెప్పుడును దప్పిగొనడు నేను వానికిచ్చు నీళ్లు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటి బుగ్గగా ఉండునని ఆమెతో చెప్పెను.

ఆ స్త్రీ ఆయనను చూచి అయ్యా,నేను దప్పిగొనకుండునట్లును, చేదుకొనుట కింతదూరము రాకుండునట్లును ఆ నీళ్లు నాకు దయచేయుమని అడుగగా యోహాను 4:15

ప్రభువు నన్ను కడిగి శుద్ధి చేసి నన్ను తన ప్రియమైన బిడ్డవని చెప్పినందున మరింత ప్రేమతో ప్రభువును వెంబడించదలిచాను. సైతాను మాట్లాడినపుడు అర్ధం అయ్యేది కాదు. యేసు ప్రభువు దేవుని కుమారుడేనా అని అడగాలి. మత్తయి 4



అధ్యాయంలో ఉంది కదా. దేవుని ఆత్మ కానిదేదో దైవకుమారుడు కాదని తెల్పుతుంది. ఇదే గుర్తు అన్నారు. ఆ రీతిగా నిర్ధారణ చేసికోగల్గాను. వాక్యం ద్వారా రిఫరెన్స్ ఇచ్చేవారు. ఎక్కువ వాక్యాల ద్వారా సైతానును ఎదిరించాలి అన్నారు. ఒక రోజు ఒంటరిగా ప్రార్ధించుచుండగా ఇంతకాలము దేవుడే లేడన్నావు కదా ! మరలా దేవుడని వెంటాడుచున్నావెందుకు ? అని సైతాను ప్రశ్నించింది. ఈ లోకంలో చాలా అనుభవించవచ్చు అని సైతాను ప్రలోభ పెట్టసాగింది.

దానికి జవాబుగా క్రీస్తులో ఆనందంగా వున్నాను. ఆయనను వదిలి పెడితే సైతాను త్రిశూలము చేపట్టి గొప్ప భవనము ఇస్తానన్నాడు. పరలోకమిస్తావా అన్నాను. నన్ను వదులు అన్నాను. ఆ సైతాను ఏడ్చింది చివరకు మంత్రిగా చేస్తాను. నాకు అధికారముందన్నాడు. నేను ప్రభువు పాదాల వద్ద నిరుపేదగా బ్రతుకుతాను అనగానే సంబోధన మర్చి "నిన్ను చంపుతానురా" అన్నది. నా ప్రభువు లేక బ్రతకలేను అన్నాను. త్రిశూలము సైతాను ఊపగానే నా శరీరము బాధతో వణికింది. "ప్రభువా నన్ను రక్షించు" అని ప్రార్ధించాను భయపడవద్దు. నా కుమారుడా యోవేలూ అని పిలిచారు. గతంలో సుబ్బారావుగా నున్న నా పేరు ప్రభువు నోటితో చెప్పిన పేరును బట్టి యోవేలుగా మారాను.

రోజూ ప్రార్ధించే సమయంలో నీ బిడ్డలను తీసుకెళ్ళి చంపుతాను అన్నాడు. నేను లెక్క చేయలేదు జీవపుడంబం ద్వారా పట్టుకో దలచుచున్నది. ఎదురించు అని ప్రభువు తెల్పారు. 4వ రోజు ప్రార్ధించు సమయంలో నిన్ను చంపాలంటే వాడు అడ్డుగా వస్తున్నాడురా అని దుర్భాషలాడాడు. ప్రభువు నాకభయమిచ్చి సంపూర్ణ విడుదల ఇస్తున్నారు. సైతాను చాల భాధ పెడ్తూనేవున్నాడు. సర్వోన్నతుడు పరలోకం నుండి దిగివచ్చు సమయంలో సైతాను పారిపోయాడు. తాడు వచ్చి చుట్టుకొనగా సైతాను పడిపోయాడు. యోవేలూ! సైతాను తల చితక త్రొక్కమన్నారు. అతను చనిపోగా సైతాను తల చితికింది.

సమాధాన కర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును. మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడై యుండును గాక. రోమా 16:20

అనుభవమైన బైబిలు రెఫరెన్సులు ఇస్తానన్నారు. నేను భక్తిగా మారానని హేళన చేస్తూ దూరింది నా నొసటి మీద యోవేలు దయాళుడని ముద్రించారు.

దేవుడేమి చెప్పిననూ నా ఆత్మ దేవుని ఆత్మతో సంభాషించేది. నాకది అర్థమయ్యేది. సైతాను మాట ఆగింది, ప్రభువు నన్ను పరీక్షించేవాడు. యోవేలు నాకు నీబిడ్డనిస్తావా అన్నారు సరే అన్నాను. రెండు రోజులుగా గమనించగా నా బిడ్డ బ్రతికే వున్నారు. నీవు నా కుమార్తెను తీసుకో దలిచానన్నావు కదా! ప్రభువా, ఇంకా తీసికోలేదేమి? అని అడిగాను. "నా ప్రియమైన బిడ్డ యోవేలు, నేనెందుకు తీసుకుంటానయ్యా, నిన్ను కేవలము పరీక్షించాను" అన్నారు నేను దేవుని మాటలకేనాడు వ్యతిరేకించలేదు, ప్రశ్నించలేదు.

నీవు వాక్యం ధ్యానిస్తే దీనత్వం వస్తుంది లేదా గర్వము పని చేస్తుందన్నారు. ఆ రీతిగా తోడైయుండి అనేక విషయాలు తెలిపేవారు. నేనొక వ్యాపారం చేయాలనీ స్నేహితులు ప్రోత్సహించారు. అబద్దాలు అలవాటయ్యాయి. ప్రభువు నాతో "అనుకోని రీతిగా నీలో ధనాపేక్ష అనే సైతాను వెంటాడు చున్నదన్నారు కాబట్టి నీవు జయించాలి. ఆవ్యాపారమువదిలి పెట్టాలన్నారు. నీకు నష్టం రప్పించగలనన్నారు. నాకు చాలా నష్టం వచ్చింది ప్రభువా సరి చేయండనగా సమ్మతించారు. అపవాది నీపై తంత్రాలు ప్రయోగిస్తాడు ఆకాశమండలంలో దురాత్మలు అంధకార సంబందులు ఎదుర్కుంటారు. తెలియని అసూయ కలిగేది. నీకు ఫలానా దురాత్మ వెంటాడితే నజరేయుడైన యేసు నామంలో అసూయను జయించు అన్నారు. ఇతరులను చులకన చేసే అపవాదిని ప్రార్థన ద్వారా జయించాను. అనుమానమనే దురాత్మ వెంబడించింది.

అనుమానం కల్గించిన పిశాచీ నజరేయుడైన యేసునామమున నన్ను విడిచిపో అని గద్దించాను. మరొకసారి చెడ్డ తలంపుల ద్వారా సైతాను శోధించ నారంభించాడు. అనుమాన పిశాచిని ఎదురించాను. శరీర వాంఛ అనే చెడ్డ తలంపులన్నీ వచ్చేవి. అంధకార సంబంధివచ్చినప్పుడు పేరు చెప్పి నజరేయుడగు యేసు నామములో గద్దించాను. లోకాశలనే దురాత్మ నిన్ను శోధిస్తున్నాడు. అప్పుడు వాడి పేరు చెప్పికొనను అని జవాబివ్వమన్నాడు. ఎందరయితే ఆయన ఆత్మచే నడిపించబడుదురో వారంతా ఆయన కుమారులగుదురని వాక్యం సెలవిస్తోంది కదా! మారు మనస్సు పొందిన వాడు ప్రార్థించుచూ తృప్తి పరచాలని కోరిననూ దేవుని వాక్యం ధ్యానం చేస్తే దేవుని చిత్తము గ్రహించగలము ఏ సమస్యనైనా సాధించగలము.

ఆ అనుభవంలో దేవుని వాగ్దానాలనిస్తాడు. కుడివైపునకును ఎడమవైపునకును నీవు వ్యాపించెదవు నీ సంతానము అన్యజనముల దేశమును స్వాధీనపరచు కొనును పాడైన పట్టణములను నివాస స్థలములుగా చేయుదును. యెషయా 54:3



ఈ వాగ్దానములన్ని స్థిరపరిచాడు. సర్వోన్నతుడు ఆయన కృపలో నాతో యోవేలు, నాతో రా అని పిలుస్తారు. ఆ సమయంలో ఆత్మవశుడనయిపోతాను. పరలోకంలో జరిగే విషయాలన్నీ చూస్తే భూలోకంలో ఉండాలనే ఆశ తగ్గిపోయింది. కొన్ని విన్నపాలు చేయుటకు నన్ను పరలోకానికి పిలిచారు. అనేక విషయాలు చెప్పేవారు. ప్రభువు చెప్పింది గ్రహించగలరు. ఆయన ఆత్మ దేవునికిష్టం కావాలి దేవుని చిత్తంలో మన ఆత్మ దేవుని ఆత్మతో సంభాషిస్తుంది. లోపాలు సరి చేసి కోగలము. నా పక్షంగా గొప్ప వాగ్ధానాలనిచ్చి చాల సంతోష పెట్టేవారు.

పరలోకంలో ఆనందకరమైన అనుభవంలో భవనాలు చూపారు. ఫోను ద్వారా చాలమందికి వివరించే వాడిని. ఆత్మలో ప్రార్థిస్తే ఆయనే మనల్ని నడిపిస్తాడు. ఆయనను కీర్తించి ఘనపరుస్తాము. ఇంతవరకు ఆయన చేసిన మేలులకు కృతజ్ఞత తెలియజేస్తాము. నాతండ్రి, నావిమోచకుడా నా రక్షకుడా అని సంబోధిస్తాము వేయి నోళ్లతో స్తుతించగలము. ప్రపంచమంతటా జరిగే సేవను దీవించండి అనే ప్రార్థన వస్తుంది నీవు ఎన్నిక చేయబడిన ప్రజలు పరిపూర్ణులు గా కృప పొందునట్లు నీ కృప దయ చేయండి అని ప్రార్థన నడుస్తుంది. ఆయన ముందుగా ఎవరిని ఎరిగెనో వారిని నిర్ణయించెనని ఎవరిని ముందుగా పిలిచెనో మనలను నీతిమంతులుగా తీర్చెనో ఆయన మహిమ పర్చుకుంటాడు ప్రార్థన తగ్గి స్తుతి అధికముకాగలదు. మన ఆత్మ ఆయన ఆత్మలో ఏకమై మహిమలో కలిసిపోలేము.

మన ఆత్మ ఆయన ఆత్మలో ఐక్యమైనపుడు పరమగీతంలో సంబోధన ఆరంభము కాగలదు. ప్రాణేశ్వరి, ప్రాణప్రియుడా అనే మాటలు వస్తాయి. మీరు అడుగక మునుపే అనుగ్రహిస్తున్నానని చెప్పారు. ఎవరైనా ఏదైనా సమస్య గూర్చి ప్రార్థించమని కోరితే, "ఆ సమస్య తీరిపోవునుగాక" అని చెప్పగానే వెంటనే ఆ సమస్యకు జవాబు లభిస్తుంది. ఇదెట్లు సాధ్యము ప్రభువా అని అడిగాను "అయ్యా, కార్లు షెడ్డుకు వెళ్తే రిపేరు చేస్తారు గాని సాటిలైట్లు అక్కడికి పోనవసరత లేకనే కంప్యూటరు నొక్కితే సమస్యలు సాధ్యమగును గనుక నీవు నాఆత్మలో ఏకీభవించి ప్రార్థిస్తే నీవు అడిగిన ప్రతిది అనుగ్రహించబడును. ఒకసారి నీటి బాప్తిస్మమునుండి పరిశుద్ధాత్మ బాప్తిస్మము లోనికి వచ్చిన తర్వాత మత్తయి 3:11 ఆయన అగ్నితో బాప్తీస్మం తర్వాత నిన్ను సృజించినవాడు నీ భర్త అయివున్నాడు మెట్టు చేర్చ బడుదుము. అప్పుడు నా ప్రాణేశ్వరుడు, ప్రాణనాథ అనే మాట ప్రార్థనా మెట్టుగా మారిపోయి ఆయనతో నడుస్తాము. కొన్నిసార్లు, నాతో, నీవు నా ప్రియమైన సహోదరుడవు, నా ప్రియమైన

స్నేహితుడని పిలుస్తారు. ఎందుకయ్యా అలా పిలుస్తున్నావు అని అడిగినప్పుడు. "ఔనయ్యా, అబ్రాహాము నా స్నేహితుడని పిలిచి మాట్లాడాను కదా! నా ప్రార్థనలో నా ప్రాణ స్నేహితుడా అని పిలుపు కొన్నిసార్లు అన్నా అనేవాడిని. ఆయన నాతో, "నీవు నాకు సోదరుడవే అన్నారు."

రోమా 8:29 ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను.

ఆయనతో భూలోకంలో సర్వాధికారం ఇచ్చానన్నాడు. కలలో, దర్శనంలో ప్రత్యక్షత మూడు రీతులుగా ప్రభువు మాట్లాడగలరు. ప్రత్యక్షతలో ఈ కండ్లతోనే చూడగలము ఎమ్మాయి గ్రామము ఇద్దరితో మాట్లాడగా కండ్లు తెరువ బడ్డాయి కదా! నాతో ఒకసారి ప్రత్యక్షతలో పరలోకపు తాళంచెవి ఇచ్చారు. ఈ భూలోకములో ఏది విప్పగలవో పరలోకంలో అదే విప్పగలవని అట్టి అధికారమిస్తున్నాను. నా ప్రియమైన బిడ్డవని కుమారుడు, పరిశుద్ధాత్మ రెండు చెక్కిళ్ళపై ముద్దుపెట్టు కుంటారు. త్రిత్వం నన్ను ఆయనలో లీనమయిన రీతిని బట్టి బహుగా ప్రేమించుట స్పష్టంగా అనుభవించాను. సజీవుడు మనముందు నడుస్తాడు. పరలోకపు తాళపు చెవులు ఇస్తాడు. ప్రేమతో ఆదుకొని తోడుగా ఉంటాడు.

అపవాది ఎదిరించదలిస్తే ఎలా జయించగలను. "పరలోకం నుండి అగ్నిదిగి కాలిపోనుగాక అని ఎదిరించాలి. సర్వోన్నతుడు సింహాసనాసీనుడై మనము మహిమపర్చాలని చూసాడు. మన పక్షముగా యుద్ధం చేస్తాడు. తన స్వాస్థ్యముగా ఏర్పరుచుకుంటాడు. ఫలానా వ్యక్తులు కొరకు ప్రార్థించమని జ్ఞాపకం చేస్తారు. ఒకసారి ఒక పాప మరణించిందని ఏడుస్తూ రాత్రి 11గం. వేళ చెప్పగా ఆమె బ్రతుకుతుందని చెప్పు అని ప్రభువు చెప్పారు. రేపు బ్రతికి ఇడ్లీ అడుగుతుందని గుర్తు చెప్పారు. విశ్వాసంతో చెప్పాను రాత్రి చనిపోయిన పాప కళ్ళు తెరిచిందని ఫోను వచ్చింది ఉదయానే ఇడ్లీ అడిగిందట అద్భుతంగా 9 గం ప్రార్థించు అని అడుగుతూనే ఉంది.

అడుగగనే పొందియున్నామని నమ్మాలి. మన విశ్వాసమే లోకమును జయించిన విజయము. నిన్ను సృజియించిన వాడు నీకు భర్తయైయున్నాడు అనే మెట్టులోకి వెళ్తాము. అది పొందుకోవాలంటే ప్రార్థించండి ప్రార్థించగలను. సలహాలిస్తాను ప్రభువు చెప్పింది, నేను చేయుటకు ఇష్టపడతాను. ప్రార్థన అనగా "అందరిని ఆశీర్వదించండి.



ప్రతి బిడ్డకివ్వబడిన తలాంతులు వాడు ధన్యతనీయండి. అనేకులను విశ్వాసవీరులుగా సిద్ధపర్చండి. శ్రీయోవేలుగారు సెప్టెంబరు నెలలో 2020వ సంవత్సరము ప్రభువు పిలుపు నందుకొని మరణము పొందుట అనేకులను దుఃఖసాగరంలో ముంచింది. భార్యబిడ్డలు సేవను కొనసాగిస్తున్నారు. వీరితో ప్రభువు సూటిగా మాట్లాడు వరము పొందారు. ఫోన్ ద్వారా ప్రార్థించి మేలులు పొందగలరు.

**శ్రీ యోవేలుగారి జ్ఞాపకాలు, అనుభవాలు ఆణిముత్యాల కార్యక్రమము.**

దేవుడు మనతో మాట్లాడు విధానాల వివరణ, దేవుడు మానవులతో మాట్లాడు దేవుడు. ఆత్మలకు అవసరమగు మన్నా అందుకోవాలి. సర్వోన్నతుడైన ప్రభువు రక్షణపొందిన వారితో రకరకాలుగా మాట్లాడే దేవుడు.

1. మొదటిగా దేవదూతల ద్వారా మాట్లాడాడు అపో 10:3లో కొర్నేలితో మాట్లాడాడు.

2. ఫిలిప్పు నపుంసకుడిని కలుసుకోమని దూతద్వారా మానవునితో మాట్లాడగలడు.

3. కలల ద్వారా మాట్లాడగలడు. తల్లి మరియను చేర్చుకోమని యోసేపుతో జ్ఞానులతో దూత తెల్పింది.

4. వాక్యంద్వారా అబ్రాహాము ఆది 15లో మాట్లాడాడు.

వాగ్ధానాలు దేవుడిస్తాడు. కుడివైపునకును ఎడమవైపునకును నీవు వ్యాపించెదవు నీ సంతానము అన్యజనముల దేశమును స్వాధీనపరచు కొనును పాడైన పట్టణములను నివాస స్థలములుగా చేయును. యెష 54:3 చూడు అని తెల్పారు. వాగ్దానం చూచాను. నీ పాపాలు క్షమించాను. నీవు నాసొత్తు అని తెలిపారు.

5. దేవుడు దర్శనముల ద్వారా మాట్లాడగలరు. పేతురు అపో 10 అధ్యాయం నాలుగు మూలలు పట్టిన దుప్పటిలో కీటకాలు చూపాడు.

6. అననీయా సౌలు అనే వ్యక్తి కొరకు ప్రార్థించాలని చెప్పగా బలపర్చాడు.

7. ప్రార్థనలో కనిపించే దర్శనాలు. స్వరం ద్వారా మాట్లాడగలడు. తండ్రి స్వరం గంభీరమైనది. ఈయన నా ప్రియ కుమారుడని తెలిపారు. కుమారుని స్వరం మెల్లని స్వరము సౌలా సౌలా నీవేల నన్ను హింసిస్తున్నావు?

8. పేతురుతో మాట్లాడిన దేవుడు పరిశుద్ధ పర్చేది నిషిద్ధమనరాదన్నారు. ఈ స్వరం వినగల్గితే ధన్యులమే. ఆయన కృపలో గొప్ప భాగము.

9. ఆత్మ ద్వారా మాట్లాడగలరు. మన హృదయంలో నివసిస్తాడు. మనల్ని నడిపించుటకు అంగీకరించాలి. దానిని ప్రేరేపణ అంటాము. ప్రభువు ఆత్మ మనలో నివసిస్తూ నడిపించబడే అనుభవంలోకి రావాలి. తండ్రితో మాట్లాడినట్లు పరిశుద్ధాత్మతో ముచ్చటించాలి చక్కనిజవాబు పొందగలము. సమస్యలు ఎదురైతే తీసివేయమని అడగవద్దు గాని ఎదుర్కొనే శక్తినివ్వాలని అడగాలి. ఆత్మతో ప్రభువులో నడవాలి.

అపో 10:19లో దర్శనం గూర్చి ఆలోచించగా నీవు సందేహింపక వెళ్ళు అని ఆత్మ బోధించింది. ఎల్లప్పుడు ప్రతి విషయంలో నడిపిస్తాడు. ఆయనను ఆరాధించువారు ఆత్మతో, సత్యముతో ఆరాధించాలి. మనం ఏమి చేయాలి? ఏది చేయవద్దు? ఏ వాక్యం బోధించాలి అనేది ఆత్మలో తెలియజేస్తారు. మనం బూరగా ఉంటే ప్రతి విషయం దేవుడే చూచుకోగలడు. సర్వాధికారి మధ్యవర్తిగా మనలను విడిపించి విజ్ఞాపన చేయగా పరిశుద్ధాత్మ మనలను దర్శించగలదు. యోహాను 3:8 గాలివలె పరిశుద్ధాత్మ మనలో అభ్యాసం అయిపోతే ఒక్కొక్క మెట్టు ఎక్కలేని ఎత్తుకు తీసుకొని వెళ్తారు. క్రీస్తు పునరుత్థానానికై ప్రత్యక్షతలు చూపాడు. చివరిగా దైవ సేవకుల ద్వారా, ప్రవక్తల ద్వారా సందేశాలనిస్తారు. అనేక రీతులుగా మాటలాడుచు ప్రత్యక్షత ద్వారా మనోనేత్రాలతో చూడగలము. అబ్రాహాము ముగ్గురిని చూచాడు. ఇట్టి అనుభవాలు మనకందరికీ కలుగును ఆమెన్.



## 4. నామకార్థ క్రైస్తవ కుటుంబంలో నుండి పరలోక దర్శనాలు చూడగల్గి దేవుని మెల్లని సర్వం విని దేవుని చిత్తమును జరిగించు విశ్వాసిగా, ఆత్మల జాలరిగా నన్ను మార్చారు. కఠిన శోధనలు శారీరక బాధలలో కాపాడారు నా జీవితం దేవునికే అంకితము.

శ్రీమతి శారదా కృపాదానము
పత్తి పాడు
**ఫోను : 8074223518, 8897208580**

**"వారు ఆయన తట్టు చూడగా వారికి వెలుగుకల్గెను". – కీర్తనలు 34:5**

**పరిచయము :**

క్రీస్తునందు ప్రియమైన దేవుని బిడ్డలకు శుభాభివందనాలు. ఈ దినాల్లో సాక్ష్యాలు అవసరమని దేవునిని అడిగాను. నా సాక్ష్యం వివరించడానికి దేవుని ప్రార్థించాను. ప్రభువు మన మధ్య ఉన్నారు. ఈ సాక్ష్యం ద్వారా మేలులు పొందాలని ప్రార్థిస్తున్నాను. నేను ఒక క్రైస్తవ కుటుంబములో పుట్టాను. నా తల్లిదండ్రులు సేవకులుగా పని చేసేవారు నామకార్థ జీవితంలో భయము ఉండేది గాని భక్తిలేదు. అచారాలన్నీ చేయాలనే తపన నాలో ఉండేది. నేను కాథలిక్ కాలేజీలో చదివిన రోజుల్లో మేరీమాతను ఆరాధించే సమయంలో



నేను ఉపవాసముండి క్రీస్తు నామములో ప్రార్థించుట అలవాటు చేసుకున్నాను దేవుడెట్లుండును ఆయన శక్తి ఎట్టిదో తెలియదు. నాకు వివాహమయింది. నేను నా భర్త టీచర్లుగా ఉండేవారము. నేను దేవుని మందిరానికి వెళ్లాలనే ఆశవుండేది. నా భర్త హేతువాది. నా పిల్లలను కూడా హేతువాదంలో దేవుడులేడన్న భావంతో ఉండి పిల్లలను అదే దారిలో నడిపించే వారు. నేను మోకరిస్తే సహించలేక కళ్ళల్లో జండూ బామ్ పెట్టి బాధించేవారు. నాకులోతైన విశ్వాసం లేదు. ఒకసారి అన్నయ్య ఇంటికి మద్రాసు వెళ్లి వచ్చేసరికి మా వారిలో గొప్పమార్పు కల్గింది. ప్రార్థనవాక్యములో లీనమయ్యారు పరిశుద్ధాత్మ నన్ను తాకిందన్నారు. నా భర్త నేను గుంటూరులో ఒక ఉజ్జీవ సభకు వెళ్ళాము. అది లేమెన్స్ ఎవాంజలికల్ సహవాసం జాషువా డేనియల్ గారి మీటింగులో వర్షం వచ్చింది. నేను ఒక గుర్తు చూపమని వర్షం నాపై రారాదని ప్రార్థించగా చుట్టూ ప్రాంతమంతా తడిచింది గానీ నా తలపైనా ఒంటిపై తడితాకలేదు.

దేవుని శక్తిని గుర్తించి స్తుతించాను స్తోత్రం ప్రభువా అన్నాను. ఒక బ్యానరు నా ముందుంది అంతము వరకు నిలిస్తే రక్షింపబడుదువు అని వ్రాసి వుంది. లేచి నడువు ఆ చూరులో బైబిలు ఉంది తీసుకో అన్నారు చివరిలో చూరులో పాత బైబిలు ఉంది. తీసికొన్నాను. ఒంటరిగా ఉన్నాను.

యిర్మియా 52:32 అతనితో దయగా మాట్లాడి అతనితో కూడా బబులోను నుండు రాజుల సింహాసనము కంటే ఎత్తయిన సింహాసనము అతనికి నియమించెను.

నిజంగా దేవుడు దయగా మాట్లాడారు. వెంటనే ప్రభువు రక్షింపబడుటకు యిష్టపడితే అందరినీ క్షమాపణ అడుగు. నా పొరపాట్లన్నీ ప్రభువు జ్ఞాపకం చేసారు. యితరులను విమర్శిచేదానిని. గర్వముండేది. నా పుట్టింటివారు ఉన్నవారు విద్యావంతులన్న అతిశయము వుండేది. వెంటనే ప్రతి పాపము ఒప్పుకొన్నాను. తర్వాత స్కూల్లో ఉండగా వేయి దీపాల వెలుగు ఆవరించింది. వెంటనే అరిచాను. నేను పాపిని ప్రభువా అని అరిచాను. క్రిందకు పడిపోయాను. నన్ను ప్రభువు మూడుసార్లు కృపా అని పిలిచారు. నేను నా భర్త విశ్వాసాన్ని నమ్మనందున క్షమాపణ అడిగాను. నా తల్లిదండ్రులు అత్తమామలు నా స్థితిని చూచి చుట్టూ చేరారు. వారిని కూడా క్షమించమని అడిగాను. చెప్పశక్యము గాని ఆనందం నెమ్మది నాలో నిలిచిపోయాయి ప్రభువు నన్ను తన సేవ చేయాలని తెల్పారు. నేను నా భర్త మోకరించి చేతులు పట్టుకొని ప్రార్థించాను. ఆ గ్రామములో కఠినమైన అనుభవం ఎదుర్కొననై యున్నారని సూటిగా మాతో మాట్లాడారు. అక్కడ ఒకవ్యక్తి చనిపోయేస్థితిలో ఉన్నాడు. సేవకులెవరు రామన్నారు. వెంటనే దర్శనంలో బంతి మొక్క భూమిపై నుండి పీకి చూపించారు. ఆ వ్యాధి గ్రస్తునిలో పాపము వ్రేళ్లునినట్లు పాతుకుపోయి వుందని చూపించారు. తల్లి ఏడుస్తున్నది ఏకైక పుత్రుడు. నన్ను భర్తతో చేయిపట్టుకొని ప్రార్థించమన్నారు. నోటిలో నుండి నురగ ప్రవహిస్తూ అతి ప్రమాద కరమైన స్థితిలో నున్నాడు. నన్ను తన ఉచిత కృపచే స్వస్థత వరమును నాకు నా భర్తకిచ్చి ప్రభువును మహిమ పర్చాలని కోరి నన్ను తన సేవలో నుండుటకు వివరాలు చెప్పి నడిపించుట ఆశ్చర్యము కల్గించినది. సమయోచితంగా నాకు కల్గిన ఆలోచనను బట్టి ఒక కర్రను అడిగి అతని నోటిలో నున్న నురుగను అరికట్టుటకు ప్రయత్నించగా గ్లాసులో నీటిని తండ్రి కుమార పరిశుద్ధాత్మ ద్వారా ప్రార్థించి నోటిలో పోసాము. ఇద్దరము ఆయన సేవలో ప్రప్రథమంగా సేవలో ఘనపరుస్తూ చీకటి శక్తులపై జయమిచ్చారు. స్తుతించాము చీకటిని ఎదుర్కొని యేసు రక్తములో జయమని వదిలించాను. ప్రభువు చెప్పిన



రీతిగా రేపు లేచి సాక్ష్యము చెప్పగలవని చెప్పగా నేను రానన్నాడు. కాని దేవుడు అబద్ధమాడడు. ఆ మాట చెప్పిన ప్రభువు నాతో సాక్ష్యం చెప్పాలని బోధించారని ఇంటికి వచ్చి చెప్పాడు. గుంటూరు జిల్లాలో సేవలో ప్రవచన రూపంగా మాతో మాట్లాడి మా మొఱ్ఱ ఆలకించి జవాబిచ్చారు.

1 పేతురు 3:4 వాక్యానుసారంగా ప్రభువు నాతో మాట్లాడినా అలంకారాలన్నీ తగ్గించాలని చూపించారు. నాకివి అవసరంలేదని దేవునితో నిబంధన చేసుకొని నిరాడంబరంగా జీవించసాగాను. మా నాన్న స్వతంత్ర సమర యోధుడు గనుక సేవాదృక్పథంలో ఉంటూ, పేదలపట్ల చాల దయగా ఉండేవారము. దేవుడు దీవిస్తాడని నా తల్లిదండ్రులు నేర్పారు నాకు డాక్టర్లు స్నేహితులుండేవారు వారి ద్వారా వైద్య సహాయం పేదలకు అందించేవారము. నా బిడ్డలు కూడా లేని వారికీ పుస్తకాలు పెన్నులు ఇచ్చేవారు. నా పాప కాలేజీకి చేరింది. గుంటూరు ప్రయాణంలో భయంకరంగా మాకారును మరొక కారు ఢీ కొన్నది కారులో మంటలు రేగాయి. చనిపోయామని తలంచారు. కారు అద్దాలు పగుల కొట్టారని మా అక్క బావా అని చెప్పి ఇద్దరు ఆదరించి ఆసుపత్రికి చేర్చారు. మా శరీరాలు చిత్తుగా గాయపడ్డాయి.

చాల పెద్ద ప్రమాదమని నా బాబు బంధువులకు తెలియ చేసారు. రక్తం అవసరమన్నారు మాకు తెలిసిన సేవకులు ముందుకు వచ్చారు. దేవుడు బ్రతికిస్తానని వాగ్దానముందని అభయమిచ్చి ఘోరంగా ఏడుస్తున్న మా బిడ్డలను ధైర్యపరిచారు. చాల బాటిల్స్ రక్తం ఎక్కించాక తేరుకున్నాముగాని చేతులు కాళ్ళు విరిగిపోయాయి. కదలలేని స్థితికి చేరాము. చాల ఏడ్చాను. ప్రభువు స్వరంతో మాట్లాడారు.

పర్వతములు తొలగిపోయినను మెట్టలు తత్తరిల్లినను నా కృప నిన్ను విడిచిపోదు సమాధానవిషయమైన నా నిబంధన తొలగిపోదు అని నీయందు జాలిపడు యెహోవా సెలవిచ్చుచున్నాడు. యెషయా 54:10

చాల ధైర్యముగల వాగ్దానముతో మాట్లాడగా ఆలోచిస్తూ ఉండగా, తల్లి తన బిడ్డను మరచినా నేను మరువనని నిత్య సుఖ శాంతియే నీకు నా కౌగిలితో అనే పాట వినిపిస్తుంది రెండునెలలు మంచం మీద కదలక పండవలసి వచ్చింది. నా భర్తను చూడాలని కోరగా నలుగురు స్ట్రెచరు పై తీసుకొని వెళ్ళి చూపించగా ఇద్దరికి మాట రాలేదు. దైవజనులు బిడ్డలు కలిసి వృద్ధాప్యములో చేయు గొప్ప సేవ మా కిద్దరికీ చేసి ఆదరించారు.

నా యింటను నా ప్రాకారములలోను ఒక భాగ మును వారికిచ్చెదను కొడుకులు కూతుళ్లు అని యనిపించుకొనుటకంటె శ్రేష్ఠమైన పేరు వారికి పెట్టుచున్నాను కొట్టివేయబడని నిత్యమైన పేరు వారికి పెట్టుచున్నాను యెషయా 56:5

చక్కని వాగ్దానము ద్వారా నాకు అభయమిచ్చారు. దేవా, నా బిడ్డలు నీబిడ్డలు నా బిడ్డలు ఎల్లపుడూ నీసన్నిధిలోనే ఉండాలని ప్రార్ధించాను. ప్రభువా అని పిలవగానే వాక్యం ద్వారా ఆదరించేవారు.

ప్రయాసపడి గాలివానచేత కొట్టబడి ఆదరణలేక యున్నదానా, నేను నీలాంజనములతో నీ కట్టడమును కట్టుదును నీలములతో నీ పునాదులను వేయుదును. నీకోటకొమ్ములను సూర్యకాంతములతో సరిహద్దులు ఏర్పరచుదును నీ పిల్లలందరు ఉపదేశము పొందెదరు. యెషయా 54:11

నేను చేతితో తిన లేని స్థితి ఎవరో ఒకరు తినిపించేవారు. చివరకు 6 నెలలు మంచము పాలయ్యాము. నీ సన్నిధిలో మోకరించే కాళ్ళు, సేవచేసే కాళ్ళు కావాలని ప్రార్ధించగా స్వస్థతనిచ్చారు. ఆ రోజుల్లో నాకుమార్తె వివాహము చేశాను. ఆమె కొక బిడ్డ జన్మము సమయంలో ఆమెను దర్శించి ఇల్లు చేరగానే ఇల్లు కరెంటు తేడాతో కాలిపోయింది సమస్తము కోల్పోయాము. నేను స్పృహకోల్పోయాను, కట్టుబట్టలతో నున్నాము. కొద్ది రోజులలో సన్నిహితులంతా మా నిత్యావసరాలన్ని సమకూర్చి మరలా జీవన విధానంలో పొగొట్టుకున్న సమస్తము ప్రభువే వారి ద్వారా ప్రేమ కానుకల ద్వారా అందజేసి ఆదరించారు కష్టాలు సైతాను కల్గించి, మీరు సేవ చేస్తారా? అని బెదిరించి మాట్లాడేవాడు.

బంధువులు నా స్థితి చూచి, మా విశ్వాసం గొప్పది, ఆయనకు లోబడిన రీతిని బట్టి ఆశ్చర్యపడి స్వకీయులు సహవిశ్వాసులు అభినందించి దేవుని స్తుతించారు. నా దేవుడు సమస్తము దయ చేయు సర్వ శక్తిమంతుడని సాక్ష్యమిచ్చి నిబ్బరంగా శ్రమను ఎదుర్కొన్నాను. నాభర్త ప్రభువే ఇచ్చారు, ప్రభువే తీసికున్నారు. ఆయనకే మహిమ కల్గాలని అన్నారు. వాగ్దానములిచ్చి నెరవేర్చారు.

సామెతలు 28:1 "నీతిమంతులు సింహమువలె ధైర్యముగా నుందురు."

ప్రభువు ఎంత కఠినముగా శిక్షించి పరీక్షించినను ధైర్యంగా నిలబడ్డాము



విజేతలుగా నిలిచాము. గొప్ప ప్రమాదాలు ఎదుర్కొని ఆస్తిని కోల్పోగా, మరలా బండి మీద నుండి సైతాను పడగొట్టింది. 15 రోజులు రెస్టు అవసరమన్నారు. ప్రభువు ముఖాముఖిగా మాట్లాడేవారు.

నేనొక స్కూలుకు అడ్మినిస్ట్రేటరుగా ఉండేదానిని. దానిని బట్టి అతిశయముండేది. ఒకసారి స్టూవార్టుపురం మీటింగ్స్ కి వెళ్ళాను. నాకు కడుపులో నొప్పి కల్గింది. ప్రభువును ప్రార్ధించగా నేను నిన్ను స్వస్థపరచు దేవుడను అన్నారు. తెల్లవారి ఆపరేషన్ అన్నారు. ఆ రాత్రి నానమ్మగారి రూపంలో ఒక వ్యక్తి నా కడుపును తాకింది. నాకు పూర్తి స్వస్థత లభించింది మరొకసారి జలుబు చేయగా మాత్ర వేసుకొన్నాను. కానీ నేను పడిపోయాను. చనిపోయానని తలంచి సంఘస్థులంతా ఏడ్చారు. ఆమెకేమి కాదు అన్నారు. ఇంజెక్షను పని చేయలేదు. నా భర్త భారంతో ప్రార్ధించారు. 4 గంటల తర్వాత మెళుకువ వచ్చింది. యిర్మీయాలో వాగ్దానమిచ్చారు వచనంలో "నీవు గర్భము నుండి బయటపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని. వారికీ భయపడకుము నిన్ను విడిపించుటకు నేను నీకు తోడై యున్నాను.

పరలోక అందాల్ని ప్రభువు చూపారు. నా శరీరానికి చావు కావచ్చు ఆత్మకు చావులేదు. పరలోక దర్శనాలిచ్చారు. ఇక్కడే వుండిపోతాను ప్రభువా అని అడిగాను. వద్దమ్మా, నీవు భూలోకములో చాలా సేవ చేయాలి. అనేక జనాలకు ఆత్మీయ తల్లిగా ఉండాలన్నారు. వెంటనే నాకు స్పృహవచ్చింది. నా భర్త ఆత్రంగా శారదా అని పిలిచారు. మేము ఒక పల్లెటూరిలో ఉండేవారం అందరికి చాల వస్తువులున్నాయి మాకు కూడా ఉండాలికదా! అన్నాను వాక్యం ద్వారా మాట్లాడారు, అప్పట్లో కుటుంబమంతా ఫోటో తీసికొని అలంకరించింది ప్రభువు చూపించి ఐశ్వర్యం కంటే ఘనమైన ముగ్గురు బిడ్డలనిచ్చారు. తండ్రి కుమార పరిశుద్ధాత్మ సహాయముతోవారు వర్ధిల్లి నీకు ఖ్యాతినిస్తారు.

"ఐశ్వర్యము పొంద ప్రయాసపడకుము. నీకు అట్టి అభిప్రాయము కల్గినను దాని విడిచిపెట్టుము." సామెతలు 23:4

నీకు వస్తువులన్నీ అవసరమా? నాకేమి వద్దు అన్నాను. నేను అడుగకముందే కృపావరాలు యిచ్చారు. నన్ను కృపా అని పిలిచేవారు. మా తల్లిదండ్రులకు ముగ్గురు కుమారులు కల్గినపుడు కుమార్తెకై 40 రోజులు ఉపవాసముండి ప్రార్ధించారట, అందుకే

శారదా కృపాదానమని పేరు పెట్టుకున్నారు. కృపవల్ల కల్గిన ధనముగా జన్మించిన పేరు సార్ధకము చేసికోవాలని నేను ఎక్కువగా ప్రార్ధనలోనుండేదానిని. రెండు కాళ్ళు విరిగినపుడు కాళ్ళు ఇచ్చాడు. ఎన్నో వాగ్దానాలిచ్చాడు.

యిర్మీయా 9:20 "స్త్రీలారా, యెహోవా మాట వినుడి. మీరు చెవి యొగ్గి ఆయన నోటమాట అలకించుడి. మీ కుమార్తెలకు రోదనము చేయనేర్పుడి ఒకరికొకరు అంగలార్పు విద్య నేర్పుడి".

మా సంఘస్తులు ఐక్యతతో ఉంటున్నారు. ప్రార్ధనా పరులైయున్నారు. నా ఆడ పడుచులు బంధువులంతా ప్రార్ధనా పరులయ్యారు. నేనున్న స్థితిలో ఏమున్నా లేకున్నా నీ కొరకై బ్రతికించు. కష్టాలలో యాత్రలో నీకొరకే బ్రతికించు అని ప్రార్థిస్తూనే ఉన్నాను. ఎన్నో శ్రమలు, శారీరక బాధలు నష్టాలు ఎదురైనా ప్రభువు స్వరంతో మాట్లాడి బలపర్చుతూనే ఉన్నారు. నాజీవితాంతము నా పరివారమంతా క్రీస్తులో కొనసాగాలని నా జీవితాశయము. నా భర్తకు ఆత్మనిచ్చి, అనేక వరాలిచ్చారు. స్కూలు హెడ్‌మాస్టారుగా నుంటూ విరామ సమయములో కారులో ఇద్దరమూ సమీప గ్రామాలు దర్శించి వాక్యపరిచర్య ప్రవచనాల సేవలో కొనసాగు ధన్యతనిచ్చారు. ప్రభువు మహిమార్ధం జరిగే సేవకై ప్రార్థించండి ప్రభువు దీవెన మీకు తోడుగా ఉండుగాక. ఆమెన్.



## 5. కఠినమైన పేదరికంలో ఉండగా క్రీస్తు విశ్వాసి క్రీస్తు ప్రేమను పరిచయం చేసింది. ఆ గొప్ప ప్రేమతో మమ్ములను బ్రతికించగా అంచెలంచెలుగా ధన సమృద్ధితో దీవించిన యేసుకే మా ధనాన్ని వెచ్చించి సువార్త సేవలో నిలిచాము

**శ్రీ డేవిడ్ రాజు గారు**
**కోటయ్య మెస్, విజయవాడ**
**ఫోన్ : 9490196077**

**యెహోవాయే నా బలము, నా గానము. నిర్గమ 15:2**

**1. పరిచయం:**

ప్రభువునందు ప్రియమైన చదువరులకు శుభములు. క్రైస్తవ సమాజానికి పంచుకొను అరుదైన వేదిక ఆత్మీయులతో ముఖాముఖి కార్యక్రమము నిర్వహించువారు శ్రీ కె. రమేష్ బాబు, గాడ్స్ లవ్ మినిస్ట్రీస్ ద్వారా అనేకులకు ఉజ్జీవం రావాలనే ఆకాంక్షతో యూట్యూబ్ ద్వారా స్వీకరించి శ్రీ డేవిడ్ రాజు గారి సాక్ష్యమును ప్రచురించుటకు నిర్ణయించుకొన్నాము డేవిడ్ రాజు గారి వివరాలు ప్రశ్నలు జావాబుల రూపంలో సేకరించబడ్డాయి. వీరు విజయవాడలోని కోటయ్య మెస్‌ను నిర్వహించుచున్నారు. క్రీస్తు తెలియని కుటుంబంలో నుండి రక్షకుడైన క్రీస్తును అంగీకరించిన వారి సాక్ష్యం వివరాలు



**స్వీయ పరిచయం :**

ప్రభువు నామములో మీకు శుభములు ఒకపుడు అనేక ఒడిదుడుకులతో ఆదరణ లేని పరిస్థితులలో దిక్కు తోచని స్థితిలో అందరూ దూరమైన వేళలో ఒక వృద్ధురాలు క్రీస్తు ప్రేమను గురించి తెలిపింది. అమ్మగారు అనేక దేవుళ్ళను పూజించి విసిగిపోయి ఈ దేవుడిని నమ్మాలని ఆశించింది. అనేకులు మాకు దూరమైనపుడు క్రీస్తును ఎరిగిన వారు ఎంతగానో ప్రేమించి ఆదరించారు. ఆ ప్రేమలోనే కొనసాగుతున్నాము. క్రీస్తును నమ్మి అనేక కార్యక్రమాలలో పాల్గొనేవారము. ఇతరులతో స్నేహం చేసేవారము గానీ వారితో ఏకీభవించకుండా ప్రత్యేకంగా జీవిస్తున్నాము.

**సేవా కార్యక్రమాలు కొనసాగుట :**

ఒకపుడు ఆర్థికంగా అప్పులు, లోటులు దీన స్థితిలో ఉండేవారము. ఎన్నో

ప్రయత్నాలు చేసినా విఫలమయ్యాయి. ఎవ్వరు ఆదుకోలేదు. దేవుని కృపతో అరటి పండ్లు అమ్మడం, చిన్న హోటలు ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగాము. అరటి పండ్ల వ్యాపారంతో ఆరంభించిన వ్యాపారము నేడు కోట్ల సొమ్ము సేవ కొరకు వాడుతున్నాము. రామానుజం గారు 20 రూపాయల జీతం ఇచ్చేవారు. అమ్మ గారికి ఇచ్చినపుడు భోజనం తయారు చేసేది. నేడు కోటయ్య మెస్‌లో 30 – 40 మంది పనివారితో మెస్ నిర్వహిస్తున్నాము. నేడు మేము మెరుగైన స్థితిలో ఉన్నందున కష్టాలలో ఉన్నవారిని ఆదుకోవాలని మేము తెలిసికొనిన సత్య దేవుని గూర్చి సాక్ష్యమిస్తూ కొనసాగుచున్నాము. ఈ సేవలో తృప్తి ఆనందం ఉంది.

మా గతంలో ఇబ్బందిలో ఉన్నవారికి ప్రేమను పరిచయం చేయాలనే ఆశ తపన కలిగియున్నాము. దేవుని ప్రార్థించి దర్శనముతోనే ఉన్న సొమ్ము దేవుని సేవలో ఖర్చు పెట్టుటకు కొన్ని జిల్లాలు, రాష్ట్రాలు తిరిగాము. అనేకులు క్రీస్తును నమ్ముటకు దేవుడు మమ్ములను సాధనాలుగా వాడుకున్నాడు. మేము గతంలో ఆత్మీయంగా మేలులు పొందిన సంఘంలో మారుమనస్సు పొందు ప్రసంగాలు విని పశ్చాత్తాపంతో ప్రార్థించి రక్షణ బాప్తిస్మం ద్వారా సంఘ సభ్యులమై క్రమంగా దైవారాధనలో పాలుపొందుతూ క్రీస్తు గురించి వివరంగా తెలుసుకున్నాము. అదే అనుభవాలను కొత్తగా నమ్మిన వారికి పశ్చాత్తాప ప్రార్థన వివరాలు రక్షణ అనుభవం నీటి బాప్తీస్మం అనుభవాలు నేర్పిస్తున్నాము.

దేవుడే మమ్ములను ఒక సాధనంగా అనేకుల రక్షణ పొందుటకు కృప చూపారు. రమేష్ గారు చెప్పిన మాట విలువైనది.

దేవుని కొరకు ఖర్చు పెడదాము, దేవుని కొరకు ఖర్చయిపోదాము గతంలో మేము చాలా బాధలు పడ్డాము గనుక దేవుని కొరకు ఖర్చు పెట్టాలనియు, ఖర్చు అయిపోవుటకు కృషి చేయాలని ఆశించాము. ఈ ధనం, హోదా శాశ్వతం కాదు గానీ అక్కరకు రావు, శాశ్వతం కాదు అని నమ్మాను. పరలోకంలో బంగారు వీధులలో తిరిగే ధన్యత కోరాలి. పరలోకంలో ధనం కూడబెట్టాలనే ఆశ ఉంది. మేము వ్యాపారం చేస్తూ వచ్చిన ధనం ఆత్మల సంపాదన కొరకు ఖర్చు చేయాలని కోరుకుని ప్రయాస కొనసాగిస్తున్నాము. అండమాను నికోబార్ దీవులు, బెంగళూరు, కొన్ని రాష్ట్రాలు వెళ్ళాను. నేను నా కుమారుడు కలిసి 14 రాష్ట్రాలలో పర్యటించి సువార్తను ప్రకటించాము. స్థానిక సంఘాలలో మీటింగులు నిర్వహిస్తూ బైబిళ్ళు కరపత్రాలు పంచే పనిలో నిమగ్నమవుచున్నాము ఎపుడయితే దేవుని విశ్వసించామో అప్పటి నుండి బైబిళ్ళు, కరపత్రాలు పంచుట కొనసాగిస్తున్నాము. మారుమూల గ్రామాలలో



సువార్త చేయుటకు ఒక బస్సు కొన్నాము. దేవుని కృపలో 40 లక్షలు ఖర్చు చేసి ఒక బస్సు కొన్నాము. దానిలో స్టేబల్ల, లైటింగు పరికరాలు ఉంటాయి. దానిలో విశ్రాంతి గది ఉంటుంది. చాలా సువార్త సభలు నిర్వహించేవారము.

సేవకులకు అవసరాలకు ద్రవ్య సహాయము చేసేవారము. ఈ పరిచర్య ఎవరిపై ఆధారపడకుండా ఆ బస్సు ద్వారా మీటింగులు చక్కగా నిర్వహించి దేవుని ఘనపరుస్తూ కొత్త ఆత్మలను సంపాదించుటలో పని కల్గియున్నాము. నేటి వరకు కొనసాగిస్తున్న పని మాకెంతో ఆనందం కలిగిస్తుంది. సేవలో మేము పొందిన ప్రేమ చాలా గొప్పది. యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలుసుకొనుడని వాక్యంలో ఉంది కద అనేకులకు ఈ మాధుర్యం చూపించాలని నశిస్తున్న ఆత్మల పట్ల భారము కల్గియున్నాము. గతంలో మేము క్రీస్తును ఎరుగని వారంగా ఉండగా ఎన్నో బాధలు, అవమానాలు, ఆర్థిక ఇబ్బందులు పడ్డాము, క్రీస్తును ఎరిగిన తరువాత ఎంతగా దేవుడు దీవించారో వివరిస్తున్నాను. కొన్ని రాష్ట్రాలలో వారిని రక్షణలోకి నడిపిస్తున్నాము. కుటుంబ వ్యవస్థ సహకారం లేకపోతే ఈ పరిచర్య కొనసాగించలేను. నేను ఒక్క అడుగు వేస్తే నా కుమార్తె రెండు అడుగులు ముందుకు వేస్తుంది. మమ్ములను బట్టి మా కుమారుడు మూడు అడుగులు ముందుకు వేసేవాడు. అందరికీ భారముంది, నా బార్య బిడ్డలతో ఆత్మల భారము, ఐక్యత, ప్రేమ చాలా గొప్పది.

అందరూ కలిసి పని చేస్తే అద్భుత ఫలితాలు చూడగలము. ఐక్యత చాలా అవసరము, సహోదరులు ఐక్యత కలిగియుండుట మనోహరము. ఆ సంతోషం చాలా అనుభవం గలది. ఇంట్లో బంగారం ఉండేది, అది అమ్మి ఆ సొమ్ముతో మా స్వంత గ్రామం చల్లపల్లి వద్ద మే నెలలో మీటింగులు నిర్వహించి బంధువులను ఆహ్వానించాము. వెండి బంగారాలు అక్కరకు రావు గానీ నశించే ఆత్మలు మనకు అక్కరకు రాగలవు. క్రీస్తు సువార్తనిమిత్తము ప్రోత్సహించాము. మే నెల 9వ తేది 2006లో నిర్వహించాము. బంధువులలో కొందరు క్రీస్తును రక్షకునిగా అంగీకరించి రక్షించ బడ్డారు.

**మరణ సమయంలో అనుభవాలు :**

నేను ఆసుపత్రిలో మరణపు అంచులలో ఉండగా నా చుట్టు పక్కల వారు మరణం ఎదుర్కొను వేళలో నాకు నిరుత్సాహము రాలేదు. నా ప్రభువు మరణం ఓడించాడు కద అనే ధైర్యముతో ఉండేవాడిని. క్రీస్తును చూచి మృత్యువు గజగజ వణికిపోయింది. ఆ సమయంలో ప్రభువా బ్రతికితే నీ కొరకు జీవిస్తాను. లేదా చనిపోతే నీ దగ్గర ఉంటాను. అని ప్రార్థన చేశాను. చనిపోతానన్న దిగులు నాకు

లేదు గానీ బ్రతికినన్ని రోజులు రోషంగా జీవించాలని కోరుకున్నాను. బ్రతికినన్నాళ్ళు నమ్మకంగా జీవించాలన్నదే నా ధృఢ సంకల్పము. నా జీవితంలో లక్ష ఆత్మలు కావాలి ఆ కోరికతో మరణ పడకలో సవాలుతో కూడిన ప్రార్థన చేశాను. నాకు వైద్యం చేసిన డాక్టరు నాద్వారా రక్షణ పొందారు. 15 నిమిషాలలో మరణిస్తానని దేవునికి స్తోత్రం అని ధైర్యంగా ఉన్నాను. నేను బ్రతికి ఉండుట చూచి నాలో దేవుని పట్ల విశ్వాసాన్ని గుర్తించి నీ దేవుడు శక్తిమంతుడని నమ్మాడు. నా జీవితం గురించి నా కుటుంబం గురించి నేను ఆలోచించలేదు. ఆదరణ లేని స్థితిలో నుండి లేవనెత్తిన దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తాను. నేను చనిపోతే నా పిల్లలు భార్య ఏమైపోతారో అనే దిగులు నాకు లేదు.

ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు బంధువులకు సువార్త తెలిపాము. అనేక స్థలాలలో సేవ చేయాలి నశిస్తున్న ఆత్మలెక్కడున్నాయో వారికి సువార్త బోధించాలన్న తపన తీవ్రంగా నాలో ఉండేది. మా ద్వారా కొన్ని వందల మంది రక్షణానుభవం పొందారు. ఆఖరికి మామగారు తన కూతురునిచ్చి వివాహం చేయుటకు ముందుకు వచ్చారు. స్వంత బంధువుల దగ్గర మీటింగులు పెట్టించేవారము. కొన్ని వేల మందికి సువార్త బోధించాము. బిషప్ అజరయ్య గ్రౌండులో పెద్ద మీటింగులు పెట్టించేవారము రాజమండ్రి నుండి జాన్ వెస్లి గారిని పిలిచేవారము. కాకినాడ, శ్రీకాకుళం, ఒంగోలు మొదలగు ప్రాంతాలలో సువార్త చేసాము. ప్రతి సంవత్సరం విజయవాడలో బహిరంగ సభలు నిర్వహించుచున్నాము.

ఇంత ఖర్చుతో కూడిన మీటింగులు నిర్వహించుటకు ఉచితంగా డబ్బు సరిపోతుందా? పైనుండి వస్తుందా? అని ప్రశించేవారికి జవాబు ఏదనగా దేవుని సహాయం పైనుండి లభిస్తుంది. మా వ్యాపారం ద్వారా లభించినది మా సేవకు సరిపోతుంది. మా కోటయ్య మెస్‌లో భోజనంతో పాటు దేవుని మాటలు ఆకర్షణ కల్గి యుండుటను బట్టి ఆనందించుచున్నాము. మేము మా పరిచర్యలో మనుషుల వైపు చూడము. క్రీస్తువైపు చూస్తాము. చాలా మంది రక్షణ పొందిన మొదటి రోజుల్లో క్రీస్తు కొరకు మండేవారంగా జీవిస్తూ తర్వాత ఆత్మీయంగా వెనుదిరిగి చల్లారిన స్థితికి చేరుట గమనించేవాడిని. మనుషుల ద్వారా కొన్నిసార్లు వ్యతిరేకత ఎదురైనపుడు విసుగు కలిగినపుడు ఆర్థికమైన లోటు వలన కృంగుబాటు ఎదురయ్యేది. అయిననూ యుద్ధం యెహోవాదే. మనమాయనపై సంపూర్ణంగా ఆధారబడితే ఆ వ్యతిరేకత క్షయమవుతుంది. పూర్తిగా దేవుని మీద ఆధారపడుట నేర్చుకున్నాను. మనుషులపై



ఆధారపడితే అంగుళము కూడా కదలలేము. ప్రతి విమర్శ మనకు దీవెనగా మారుతుంది. దేవునిపై లక్ష్యపెట్టి యేసయ్యా నా కొండ, కోట, దుర్గము అని నమ్ముతాను. నా దర్శనం, నా గురి కేవలం యేసు ప్రభువు మాత్రమే. వెన్ను తట్టి నేటికి నడిపిస్తున్నాడు, దేవునికే మహిమ కలుగును గాక.

భవిష్యత్తులో క్రీస్తు కొరకు ఏమి చేయదలిచారని రమేష్ గారు నన్ను అడిగారు నేను బ్రతికితే క్రీస్తు కొరకు బ్రతుకుతాను. పౌలు చెప్పినట్లు రోషంగా బ్రతుకుతాను. బ్రతుకుట క్రీస్తే చావైతే లాభము. నీతిగానే జీవిస్తాము, దేవుని మహిమ కొరకే జీవిస్తాము. రానున్న దినాల్లో పరలోకం చేరు వరకు నమ్మకంగా జీవిస్తాము, నేను చివరిగా పాఠకులకు అందించే సందేశం దేవుని రక్తములో కడుగబడిన తరువాత పరిశుద్ధంగా జీవించడం నేర్చుకోవాలి. పరిశుద్ధంగా జీవిస్తే యధార్థత వస్తుంది. యధార్థంగా జీవిస్తే మనకు దేవుని బలం దొరుకుతుంది. గొప్ప జీవితం జీవించే సమర్థత పొందగలము. సేవకులైనా బలహీనులైనపుడు కృంగుబాటు ఎదురవుతుంది. దేనిని ఆశించక దేవుడిపై ఆధారపడితే విజయం మనదే. దావీదు, మోషే అద్భుతాలు చేశారు. లోకంవైపు చూస్తే నింద శ్రమలు తప్పవు, క్రీస్తు మనలో ఉంటే ఎవరు ఏమి చేయలేరు. మనజీవితంలో యేసు చాలును.

బ్రతుకుటకు డబ్బు కావాలి గానీ డబ్బే బ్రతుకు కాకూడదు. తలపై ఉండే అభిషేకాన్ని కాళ్ళ కిందకు నెట్టి కాళ్ళ కింద నొక్కి పట్టవలసిన డబ్బు తలపై ఉంచి గౌరవిస్తున్నారు. ఇది చాలా తప్పుడు అనుభవం అని చాలా బాధతో చింతిస్తూ చెప్తున్నాను. ధనము సమస్త కీడులకు మూలమని చెప్పారు. అభిషేకముంటే అద్భుతాలు చేయగలము. ఎంతకాలము బ్రతుకుతామో తెలియదు, పాపిష్టి డబ్బు కొరకు పరుగెత్తుట ఎందుకు? సేవ పరిచర్యలో డబ్బు అవసరమే ఎంత కావాలో అంతే దేవుడు ఇస్తాడు. అభిషేకం పొందుకోవాలి, అద్భుతాలు చూడాలి డబ్బు కావాలని కోరుకుంటే కృప దూరం అవుతుంది. దేవుని రాజ్యంలో మనలను చూచి ఆనందించే జీవితం జీవించాలి.

ఆత్మీయులైన మీతో ముఖాముఖిలో నా సాక్ష్యాన్ని మీకు వివరించిన రమేష్ గార్కి వందనాలు. నా జీవితాన్ని వెదకి రక్షించి ఆత్మల జాలరిగా మార్చి అనేక లక్షల మందికి సువార్త అందించే కృపనిచ్చి ఆయన కొరకు జీవించే ధన్యత కొరకు నిండు మనసుతో దేవుని స్తుతిస్తూ మనకందరికీ దేవుని దీవెన అందాలని నా దీన ప్రార్థన ఆమెన్.

# 6. క్రైస్తవులను ద్వేషించి ముస్లింగా జన్మించిన నన్ను నా ఆచారాలు నా భయంకర రక్త స్రావ రోగం నుండి నయం చేయలేదు. క్రీస్తు పేరు తలంచగానే అద్భుత వెలుగులో హస్తం చాచి రక్షించారు.

పాస్టర్ షేక్ మక్బుల్ గారు
రాజమండ్రి

**"యేసు నేనే మార్గం, సత్యం, జీవం" – యోహాను 14:6**

**1. పరిచయం :**

ప్రభువు నామములో అందరికి వందనాలు. ఈ సాక్ష్యం రాయుటకు అవకాశమిచ్చిన క్రీస్తుకు నా కృతజ్ఞతలు. సంతోషంతో దేవుని స్తుతిస్తున్నాను. నా పేరు షేక్ మక్బుల్ నా పేరు పలుకుట కష్టమయ్యేది మాస్టరు



గారు మబ్బులు అనేవాడు. నా పేరుకు అరబిక్ భాషలో అర్థం నీవు ఆశించినది సృష్టికర్త నీకు అనుగ్రహించును. సృష్టికర్త దగ్గరకు ఎవరైనా రావాలి అంటే డబ్బు, జబ్బు, లేదా శిక్ష వీటి వల్ల సృష్టికర్త దగ్గరకు రావడం పొరపాటు కాదు క్రీస్తును రక్షకునిగా అంగీకరించి 16 సంవత్సరాలు గడిచింది. నలుగురు అక్కలు ముగ్గురు అన్నదమ్ములు నాకన్నా పెద్ద ఇద్దరు అన్నలు ఇద్దరు అక్కలు ఉండేవారు. నేను అందరిలో చిన్నవాడిని. మేమున్న ప్రాంతము రాజమండ్రి మసీదు సెంటరు జాంపేట. మా తండ్రి నా బాల్యంలో చనిపోయాడు. ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాము. మా అన్న కాఫీ హోటల్‌లో కప్పులు కడిగితే రూపాయిన్నరతో అతనికి పెట్టిన ఇడ్లీలు దాచి మాకు పెట్టి ఆకలి తీర్చేవాడు. అమ్మ పచారీ కొట్టులో పప్పు, బియ్యం శుభ్రం చేసి కొంత సంపాదించేది. ఒక చిన్న తాటాకు ఇంట్లో అద్దెకు ఉండేవారము. వర్షం పడితే కారేది అక్కడ గిన్నెలు పెట్టి వర్షం ఆగిన తరువాత పడుకునేవారము ఇట్టి పరిస్థితుల్లో నా బాల్యం గడిచింది. నేను 1వ తరగతి చదివే రోజుల్లో నాన్న చనిపోయాడు. అన్న నేను సైకిల్ షాపులో మెకానిజం నేర్చుకున్నాము బంధువుల షాపులో కొంత కాలం పని చేసిన తరువాత రాజమండ్రిలో చిన్న బడ్డీలో పని స్వంతంగా ఆరంభించాక 100 రూపాయలు రోజుకి సంపాదించాను. చేతినిండా పని స్నేహితులు పరిచయమయ్యాక ఇపుడు తినకపోతే ఎపుడు, ఇపుడు తాగకపోతే



ఎపుడు అన్నట్లు స్నేహితుల సహవాసంతో చెడుఅలవాట్లు నేర్చుకున్నాను. ఆవారా కిళ్ళీలు కూడా త్రాగేవాడిని. భయంకర పాప జీవితం జీవిస్తూ ప్రతి శుక్రవారం నమాజ్‌కు వెళ్ళేవాడిని. రంజాన్ మాసంలో ఉపవాసముండేవాడిని. నోరు చూస్తే కంపు, బట్టలు చూస్తే సెంటు హృదయమంతా కంపుగా ఉండేది. ఇస్లాం అనగా మోక్షానికి మార్గం అని అర్థం. సత్య మార్గము అని అర్థం. ముసల్మాన్ అనగా విధేయుడు నడినెత్తి నుండి కాలు వరకు సృష్టికర్తకు లోబడువాడు. ఈ మతం క్రైస్తవుడుగా ఎలా మారావని అందరూ అడిగేవారు. పేరుకు మాత్రం నిజంగా విధేయుడనై ముసల్మాన్ అయ్యాను. సృష్టికర్త అయిన క్రీస్తును కనుగొన్నాను. నా జీవితాన్ని దేవునికి అర్పించాను. ఇస్లాంలో రెండు రకాలున్నాయి.

అగ్ని నిప్పులపై తాకేవారు, పీర్లుతో నిప్పుల మీద నడిస్తే భయం కాలేదు. నా భక్తి ఇస్లాం పట్ల పెరిగేది. లోకస్తునిగా జీవించాను. నా తప్పులు నా ఇంటి వారికి తెలియదు.

**క్రీస్తు నా వ్యాధిని స్వస్థపరచుట :**

నా పాపాలకు ఫలితంగా నేను భయంకరమైన వ్యాధికి గురయ్యాను. ఎవరికి చెప్పుకోలేక లోలోపల చాలా బాధపడ్డాను. నీరు రక్తము స్రవించేది. తెలియకనే రక్తముతో 4 డ్రాయర్లు తడిచిపోయేవి. 4 నెలలు బాధపడ్డాను నేను చాలా బలహీనమయ్యాను. నేను ముగ్గురు డాక్టర్లను సంప్రదించాను మందులు వాడాను అయినా వ్యాధి తగ్గుముఖం పట్టలేదు. దేవుని చిత్తం ద్వారా మహమ్మద్ ద్వారా పరలోకం చేరగలమని నమ్మకం. దేవా, నన్ను క్షమించు ఈ వ్యాధి నుండి నన్ను బాగు చేయి అని అల్లాకు ప్రార్థించాను. మధ్య రాత్రి నా మందులు షాపులో పెట్టి రహస్యంగా వాడి స్నానం చేసేవాడిని. మతం మార్పిడికి డబ్బులిస్తే బాప్తీస్మం తీసుకున్నాక క్రైస్తవ్యంలోనే ఉంటాడా అలా ఉండాలని రూల్ లేదు కద గతంలో నేను అలాగే భయపడ్డాను. క్రైస్తవ్యం తృణీకరించేవాడిని. నా తల్లి క్రైస్తవ్యం గురించి ఆలోచించరాదు బైబిలు ద్వారా మతం మారుస్తారు అని నాకు బోధించేది. క్రీస్తు ప్రభువా నీవు స్వస్థపరచగలవని ముట్టుకొని బాగుచేస్తావని విన్నాను. అది నిజమయితే నన్ను బాగు చేయి అని ప్రార్థన చేశాను. దగ్గరలో ఉన్న లూథరన్ చర్చికి వెళ్ళి ప్రార్థన చేసి 2 రూపాయలు కానుక ఇచ్చి ఇల్లు చేరాను.

## క్రీస్తు నన్ను దర్శించుట :

ఆ రాత్రి నేను 2 గంటల సమయంలో మా ఇంటిలో ఇనుప బీరువా పక్క తెల్లని గోడ నుండి రెండు హస్తాలు రక్తం కారుచుండగా నా దగ్గర తెల్లని వెలుగు చూచాను. మెల్లగా ఆ వెలుగు గోడలో కలిసిపోయింది. భయపడకు నీకు స్వస్థత లభిస్తుంది అన్నారు. నన్ను తాకి దేవుడు స్వస్థపరిచాడు

తెల్లావారిన తరువాత రక్తముకనబడలేదు. యూరిన్‌లో కూడా రక్తము రాలేదు క్రీస్తు స్వస్థపరిచాడని ధృఢంగా నమ్మాను. గొప్ప సంతోషంతో నా హృదయం నిండింది. నిజంగా క్రీస్తే సజీవుడు ఆయన హస్తాలు నన్ను ముట్టి స్వస్థత నిచ్చాయి అని దేవుని స్తుతించాను. పాత స్నేహితులతో సినిమాకు వెళ్ళదలిచాను వారు రానందున చర్చికి వెళ్ళాను. ప్రభువుపై ప్రేమ పెరిగింది. మా ఇంటికి సమీపంలో ఉన్న చర్చికి వెళ్ళేవాడిని. నా విశ్వాసం గురించి విని నన్ను చర్చికి ఆహ్వానించేవాడు. క్రమంగా చర్చికి వెళ్ళి పాపాలు ఒప్పుకొని మారుమనసు పొంది నీటి బాప్తీస్మం తీసుకున్నాను. నాకు సంపూర్ణ భక్తి రాలేదు. సినిమాలు చూచుట ఆపలేదు. నన్ను దర్శించుటకు లేమెన్స్ ఎవాంజలికల్ ఫెలోషిప్ వారు పరిచయమయ్యారు. వారు సూటీగా నాకు రక్షణ అనుభవం లేదన్నారు. నీ పాపాలు అన్ని విడిచిపెట్టు ఎవరి దగ్గర అన్యాయంగా తీసకున్నావో ఇచ్చేయ్ క్షమించలేని వారి దగ్గరకు వెళ్ళి క్షమించమని అడుగమన్నారు. నిర్మలమైన మనస్సాక్షి కల్గి ఉండుటకు బోధలు చేసేవారు. నా షాపుకు 50 రిపేరు వస్తే 150 రూపాయలు అదనంగా వేసేవాడిని. బండి రిపేరు చేయుటకు ఇయ్యగా దానిలో పెట్రోలు తీసేవాడిని. ఇంజనుకు ఆయిల్ వేయమని డబ్బులిస్తే వేసానని పాత ఆయిల్ నింపేవాడిని. సామాను కొనుటకు బిల్లు ఎక్కువగా వేయించేవాడిని. ఈ మోసాలు అన్ని ఒప్పుకొని క్షమాపణ కోరాను. మా షాపు దగ్గర స్కూలు గదులలోకి వెళ్ళి మౌనంగా ప్రార్థించుకునేవాడిని. నా జీవితం మారింది. మా అన్నకు నా విశ్వాసం గురించి చెప్పగా మా అన్నయ్య కొట్టాడు. అమ్మ నేను ఇంట్లో ఉండాలా వద్దా అని అడిగాను. నా తల్లి నిలబెట్టి మత పెద్ద నీవు మతం మారావని నిందించారట అవమానం కలిగింది మనకు ఈ మతం వద్దు అన్నారు. నేను క్రీస్తులో జీవిస్తూ మార్పు చెందుట స్నేహితులు గమనించారు. చర్చిలో మాటలు అందరు అడుగగా కన్నీటితో వివరించేవాడిని. ఒక శుక్రవారం స్నానం చేసి ఉపవాస ప్రార్థనలో కూర్చున్నాను మా తల్లి కూడా ఏకీభవించారు. నలుగురము క్రీస్తును వెంబడిస్తూ విశ్వాసంలో ముందుకు సాగిపోయినపుడు 300 మంది గల సంఘమునకు కాపరిగా నిలబెట్టారు. మా అన్న అతని భార్య కూడా



క్రీస్తును నమ్మారు. అమ్మకు, చెల్లికి అన్నకు బాప్తీస్మమిచ్చాను. పెద్దన్న భార్య బిడ్డలు నమ్మారు. మసీదు పెద్దలు ఇంటికి దొమ్మిగా వచ్చి మిమ్ములను మతం నుండి వెలివేస్తున్నామని చెప్పారు. వెలివేయుట అనగా ఏమిటి అని ఎదురు ప్రశ్న వేసాను. ఏ శుభ కార్యాలకు మీ ఇంటికి రాము అన్నారు. మా తిండి మేము తింటాము అని చెప్పాను. సలామలేకుం అనేవారు వంద మంది ఉంటే మాకు వందనాలు చెప్పేవారు 1000 మంది ఉన్నారని చెప్పాను. మేము భయపడము అన్నాను. మా మసీదులో సహోదరులందరు నేడు శక్తి గల సాక్షులుగా జీవిస్తున్నారు. మందిర ఆరాధనలో పాల్గొంటున్నారు. క్రీస్తును నమ్మిన నాకు నెమ్మది ఆదరణ దొరికింది. నేను ఏ విధమైన బైబిలు క్లాసులలో చదువలేదు. ప్రభువే దర్శనాల ద్వారా నాకు బోధ చేయగా పరిశుద్ధాత్మ ద్వారా సంఘంలో బోధ కొనసాగిస్తున్నాను. మెకానిక్ పని మాని దేవుని సేవలో కొనసాగుతున్నాను. గత 9 సంవత్సరాలుగా క్రీస్తు పరిచర్యలో ముందుకు సాగుతున్నాను. నేను విద్యావంతుడను కాదు, నాకు వివాహం జరిగింది. బాబు, పాపను దేవుడు బహుమానంగా ఇచ్చాడు. పాట పుస్తకముపై దేవుని హస్తాలు ముద్రించాను. కుటుంబమంతా క్రీస్తులో ఆనందిస్తున్నాము. ఖురాను, బైబిలు తేడా గురించి క్రీస్తు బోధ గురించి పుస్తకాలు వ్రాసాను. క్రీస్తు కొరకు గొప్ప సాక్షిగా జీవిస్తూ నా విశ్వాసం కాపాడుకుంటూ ముందుకు సాగుతున్నాను. నా కొరకు ప్రార్థన చేయండి.

## 7. క్రీస్తు తెలియని స్థితిలో ఒక విశ్వాసి క్రీస్తు గురించి తెలుపగా బలమైన విశ్వాసిగా శ్రమలలో ధైర్యం చూపాను. అనేక వరాలు తలాంతులతో ఆత్మల జాలరిగా జీవించిన క్రీస్తుకే నా కృతజ్ఞతలు

బ్రదర్ సత్యానందం గారు, హైదరాబాదు
ఫోన్ నం. 6305787582

**"గాఢాంధకారపు లోయలో సంచరించిననూ ఏ అపాయమునకు భయపడను నీవు నాకు తోడై యుందువు నీ దుడ్డుకర్రయు దండమును నన్ను ఆదరించును"**
**– కీర్తనలు 23:4**

### 1. పరిచయం:



ప్రభువు నామములో అందరికి వందనాలు నా సాక్ష్యం వివరించుటకు అవకాశమిచ్చిన క్రీస్తుకు నా కృతజ్ఞతలు నా పేరు సత్యానందం మురళీ కృష్ణ అయ్య గారికి దైవ మార్గం ద్వారా అవకాశం కలిగించినందుకు కృతజ్ఞతలు. మేము కోకనూరులో జీవిస్తుండగా కరువు వచ్చినందున నిజామాబాదు వెళ్ళాము. అక్కడ మేము వ్యాపారము చేయదలిచాము.

**క్రీస్తుతో పరిచయం :** పసుపు పంట లాభమని ఆ పంట పండించాము. మేమంతా అన్యులుగా జీవించి త్రాగుడు అలవాటుగా ఉండేది. ఇష్టానుసారంగా జీవించే రోజుల్లో వెంకట్ రెడ్డి అనే రక్షించబడిన వ్యక్తి సువార్త బోధిస్తూ మా దగ్గరకు వచ్చి యేసు ప్రభువు నిజమైన దేవుడు సజీవుడు పాపాలు తీసివేసి క్షమించి పరలోకం తీసుకెళ్తాడని వివరించాడు. ఆయన చెప్పే రీతి ఆయన చూపించే ప్రేమ ఆయన జీవితాన్ని గమనించిన తరువాత సువార్త విని నా తమ్ముడు దేవదాసు ఇద్దరము క్రీస్తును రక్షకునిగా అంగీకరించాము. మేము మా కుటుంబాలు విగ్రహాలను పూజించుట ఆపి వేసాము. క్రీస్తుకు ప్రార్థించుట తెలుసుకున్నాము.

క్రీస్తును నమ్మి విశ్వాసంలో బలపడిన తరువాత సమీపంలో 5 గ్రామాలలో 10 మంది కలిసి దేవుని ఆరాధించేవారము. చాలా ఆనందం కలిగించేది.

మాకు వ్యతిరేకత ఎదురగుట : మా ప్రాంతంలో గణపతి ఉత్సవాలు వచ్చాయి. నవ రాత్రులు పూజల పండుగలో నాన్న హార్మోనియం వాయిస్తే నేను తబలా వాయించేవాడిని. మేము లేనిదే వేడుక జరిగేది కాదు మా నాన్న ఒక్కడే వెళ్ళగా నీ



కుమారుడెక్కడ అని ఊరివారంతా అడిగేవారు. సత్య నారాయణగా ఉన్న నేను బాప్తీస్మం తరువాత పేరు మార్చుకున్నాను. నా బిడ్డ క్రైస్తవుడయ్యాడు ఈ వేడుకలలో పాలు పొందడు అని చెప్పాడు. చాలా సంవత్సరాలుగా మన దేవతలను ఆరాధించారని కోపం తెచ్చుకున్నారు. యేసే దేవుడా అని విసిగించి ప్రశ్నించారు. మేము విశ్వాసంలో స్థిరంగా ఉన్నందున వారితో రాజీ పడలేదు. మా ఊరిలో మూడు విగ్రహాలుండేవి, పెద్ద గుడులుండేవి భయంకరంగా ఉండేవి, చాలా పెద్దవి ఒకరోజు వర్షం వచ్చిన వేళ మా బంధువుల మేకలు ఆ గుడిలో దూరాయి ఆ జంతువులు ఎల్లమ్మ గుడిలో విగ్రహమును పొడిచాయి ఎల్లమ్మ ముక్కు విరిగింది. ఆ పూజారి గుడి దగ్గరకు వచ్చి చూచి ఆశ్చర్యపడి ఊరి వారందరికి చెప్పాడు. నాతో వాదించిన ముగ్గురు మాకు వ్యతిరేకులైరి గనుక వీరే క్రైస్తవులుగా మారి విగ్రహ పూజలు మానుకున్నారు. వీరే ఈ పనికి పూనుకొని ఉంటారని నమ్మి మాకు హాని చేయాలని ఊరంతా చాటింపు వేసి అందరిని సమకూర్చారు. దాదాపు వేయి మంది చేరి ఒరేయ్ ప్రార్థనలు పెట్టి యేసు గొప్ప అని చెప్పుకుంటున్నారు, ఇంగ్లీషు మతం తెచ్చి అందరిని మార్చేస్తున్నారని మీకు నష్టం చేస్తామనగానే మా బంధువులు భయపడి వారితో కలిసిపోయారు. భయపడి వారితో కలిసి బొట్టు పెట్టుకున్నారు. ఇక నేను నా తమ్ముడు క్రీస్తును విడనాడమని చెప్పగా ఒకరు దుర్గ దేవతకు మరొకరు ఎల్లమ్మకు బలి ఇస్తామని నిర్ణయించి నన్ను మా తమ్ముడిని తీసుకెళ్ళారు. ఊరంతా ఒక్కటయ్యారు, దేవుని కొరకు మరణించుటకు సిద్ధంగా ఉన్నాము. మా నాన్న వచ్చి నిన్ను వదిలేస్తారు దేవతకు మొక్కు అన్నారు. నేను నా తమ్ముడు మమ్ములను చంపినా పర్వాలేదు మేము రాజీపడము విగ్రహాలకు మొక్కము అని వాదించాము. కత్తులతో మాపైకి వచ్చినవారంతా ఆగిపోయారు.

### దేవుడు అద్భుతంగా మరణం నుండి తప్పించుట :

ఒక క్షణం ఆగండి అని ఆలోచించారు ఎందుకు బలి ఇస్తారు విగ్రహాలు సరి చేయడానికి 6000 రూపాయలు అడిగారు. ఊరి నుండి ఇద్దరిని వెళ్ల గొట్టారు. ఈ వ్యక్తుల మధ్య వద్దని ప్రభువు మాకు సహాయం చేసారు. అడవి ప్రాంతంలో బైబిలు కంజరతో ఒంటరి ప్రయాణంలో నక్సలైటు తిరిగే ప్రాంతం గనుక అన్నలని మమ్ములను తీసుకొని వెళ్ళి పోలీసు స్టేషనులో పెట్టారు. చివరకు దేవుని సేవకులమని గుర్తించి వదిలేసారు. ఒక దైవజనుడు మమ్ములను ఆదరించాడు. అక్కడ 10 దినాలు గడిపాము. సర్పంచు పెద్దల దగ్గరకు వెళ్ళి అమాయకులను ఎందుకు వెళ్ళగొట్టారు అని తిరిగి రమ్మని చెప్పాడంటా. మా వూరివారు కనబడి చెప్పారు కాని తిరిగి వెళ్ళక దేవుని సేవ కొనసాగించాము.

**కొత్త ప్రాంతాలలో సేవ చేయుట :**

దేవుడు మాకు తోడుగా ఉండి 500 ఆత్మలు క్రీస్తును నమ్మి సేవించు ధన్యత ఇచ్చి దీవించారు. ఆ ప్రాంతంలో 5 సంవత్సరాలుగా సేవ చేసాము. అక్కడ నుండి వెల్దుర్తి గ్రామంలో సేవ ఆరంభించగా 100 మంది జమకూడారు. టెంటు వేసి సేవ చేయగలిగాము. ఎవరైతే ద్వేషించారో సెమి క్రిష్టమస్‌కు వాక్యం బోధించుటకు ఆహ్వానించి గౌరవించారు.

అద్భుతాలు ఆరంభము : మేమున్న ప్రాంతంలో ఒకతని భార్యకు చేతబడి చేయుట వల్ల కళ్ళు కనబడక నోరు పడిపోయింది. ఆయన తీవ్రమైన దగ్గుతో బాధపడేవారు. ఉపవాసంతో ప్రార్థించగా వారికి స్వస్థత లభించింది. వారు సంఘంలో సేవ చేస్తున్నారు. మరొకరు చనిపోయే స్థితిలో దయ్యంచే పీడించబడిన స్త్రీ అతని బిడ్డ కొరకు ప్రార్థించమని అడిగాడు కళ్ళు మూసుకొని ఉన్నాడు, చలనం లేదు కొన ప్రాణంతో ఉన్నాడు తల్లి, చెల్లి చూడగా వేరే గదిలో కొన ప్రాణంతో పడి ఉన్నారు. 3 గంటల వేళ లేచి ఆకలిగా ఉందమ్మ అన్నాడు. దైవజనుడు ప్రొఫేసర్ ఎ.యం.డి.కె ప్రసాదు గారు చేయు పరిచర్య తెలుసుకొని స్థలము కనిపెట్టి 300 మంది కూర్చుండు మందిర నిర్మాణమునకు సహాయం చేయుట దేవుని కృపగా భావించి దేవుని స్తుతించాము. గతంలో టెంటులో ఉన్నపుడు గట్టిగా పాట పాడినా హిందువులు ఆటంకం కల్గించేవారు దైవ జనుని ప్రేరణతో సంఘం నిర్మించి సమీప గ్రామాలలో సేవ చేయుటకు ఆరంభించాము. వ్యతిరేకతలు వచ్చాయి నేను నా భార్య కలిసి ఉపవాసంతో ప్రార్థించాము. నన్ను బెదిరించిన ఇద్దరు బాధించగలరని భయపడగా నీవు సేవ చేసుకో నిన్ను బాధించము అన్నారు.

ఎలకలపల్లి గ్రామంలో రాజు అనే వ్యక్తిని చంపాలని మంత్రం వేసారంటా ఎన్నో ప్రాంతాలు తిరిగి వైద్యం చేయించారు. ఎంతో బాధ కలిగించారు చేతబడి ద్వారా ముళ్ళతో గుచ్చబడ్డాడు. కానీ ప్రార్థన చేయగా స్వస్థత పొందాడు మరొకరు బిడ్డకు చేతబడి చేయగా మా దగ్గరకు వచ్చారు ప్రార్థన ద్వారా మేలు కలిగింది. మా సేవలో గొప్ప ఆత్మీయ మేలులు పొందునట్లు ప్రార్థన ద్వారా విజయాలు పొందునట్లు మా జీవితాలలో గొప్ప ఆత్మీయ సంపద ఉజ్జీవం శక్తిని నిలిపి క్రీస్తే సజీవుడు అద్భుతాలు చేయువాడని ప్రజలు నమ్ముటకు సహాయం చేసారు. దేవునికే మహిమ కలుగును గాక. ఎవరైతే యేసు ప్రభువును నమ్ముతారో వారంతా సువార్త ప్రకటిస్తూ అద్భుత శక్తిని చూపగలరని నమ్మాను దేవుడు ఈ సాక్ష్యం దీవించును గాక. ఆమెన్.



## 8. ఈ జీవితంలో ఎంతో గొప్ప డాక్టరైనా ధనవంతులైనా దేవుని రాజ్యానికి వారసులగుటకు రక్షణ, సేవ అవసరమని క్రీస్తు నాకు నేర్పారు. క్రీస్తును ఎరుగని నన్ను రక్షించి ఆత్మల జాలరిగా మార్చారు

**డా॥ లూకా గారు, విశాఖపట్నం**
**ఫోన్ : 9440156155**

**"భూదిగంతముల వరకు నాకు సాక్షులై యుందురు". – అపో 1:8**

**1. పరిచయం:**



ప్రభువునందు ప్రియమైన చదువరులకు వందనములు ఆత్మీయుల ముఖాముఖిలో కార్యక్రమం నిర్వహించే రమేష్ గారు గాడ్స్ లవ్ మినిస్ట్రిలో పరిచర్య చేస్తున్న డాక్టర్ లూకా గారు విశ్వాస యాత్రను అందించగా సేకరించిన సాక్ష్యము క్రైస్తవ విశ్వాసుల జీవితాన్ని పురికొల్పు బాధ్యతగా చేయు పరిచర్య వారు క్రీస్తు ప్రేమను రుచి చూచిన అనుభవాలు తెల్పుతారు. ప్రతివారు స్వంత పనులు చేస్తుంటారు. మనం ప్రభువు కార్యాలు చేయాలి. అవసరంలో ఉన్న వారికి చేయూతనివ్వాలి. గొప్ప దృక్పథాలు గలవారిలో వీరు కొందరు. ప్రభువు కొరకు అడుగులు వేయుట అవసరం ఉచితంగా పొందిన రక్షణానుభవాన్ని ఉచితముగా ఇతరులతో పంచుకొను బాధ్యత ప్రతి విశ్వాసికి ఉన్నదని గుర్తించాలి. మన ప్రయాస ప్రభువునందు వ్యర్థం కాదు. ఈ పరిచర్యకు బహుమానం దేవుని దగ్గర ఉందని గ్రహించాలి

**బాల్యం :**

నాకు నా కుటుంబీకులకు యేసు ఎవరో తెలియదు, యేసు పేరు మాకు అసహ్యంగా తోచేది. ఎవరో వచ్చి క్రీస్తు గురించి వివరించేవారు మాకు కోపం వచ్చేది లెక్క చేసేవారము కాదు. ప్రభువును నమ్మిన విశ్వాసుల పట్ల నీచభావంతో జీవించేవారము. మా పరిధిలో మా విశ్వాసంలో సాంప్రదాయ హిందూ కుటుంబాలలోనే పెరిగాను. నేను బాల్యంలో నా బలహీనతలను బట్టి పైకి మంచివాడిగానే ఉండేవాడిని. అంతరంగము నాశనకరమైన గుంటగా ఉండేది. అది

తెరచిన సమాధిగా ఉండేది. మంచి కొంచెమైననూ లేదు. హానికరమైన ముష్కరమైన జీవితం జీవించేవాడిని. అందువల్ల నా ఆరోగ్యం నాకు దూరమయింది. నా ఊపిరితిత్తులు పాడై పోయాయి. డాక్టర్లు ఊపిరితిత్తులు పనికి రావు అన్నారు. ఆసుపత్రిలో 6 నెలలు ఉండవలసి వచ్చింది. అనేక పరీక్షలు చేసేవారు, ఆ సమయంలో దైవజనుడు దైవ గ్రంథం చేత పట్టుకొని కనిపించారు. క్రీస్తు ప్రేమను రుచి చూచిన విశ్వాసులు మౌనంగా ఉండలేరు. ఆ ప్రేమ తెలియని వారికి సువార్త ప్రకటించే పనిలో ఉంటారు. సమీపంలో ఉన్న రోగులను దర్శించి వారిని ఆదరించి క్రీస్తు గొప్ప దేవుడని, స్వస్థపరచువాడని చెప్పుచుండుట గమనించాను చివరకు నా దగ్గరకు వచ్చారు, బాబు నీ వ్యాధి నయం కాలేదని వ్యక్తపరుస్తున్నావు నేను గ్రహించాను నేను ఈ గ్రంథాన్ని పరిచయం చేస్తాను ఈ ప్రభువు లోక రక్షకుడు నీ బాధలను తీసివేయునట్లు నీ హృదయాన్ని ఆ ప్రభువుకు అప్పగించు నాయనా అని వినయంగా బ్రతిమిలాడి చెప్పాడు. నీ తప్పులన్నీ ఒప్పుకో నీ పాపాలన్నీ వదిలిపెట్టు ప్రతి పాపము నుండి పవిత్రులను చేసేది ఈ వాక్యం దేవుని ప్రేమ. నా పాపములనుండి నన్ను కడుగుము అని అడిగినచో తక్షణమే ఆ ప్రభువు నిన్ను శుద్ధీకరిస్తాడు అని తెలిపాడు. నీవు విడుదల పొందితే మంచి వ్యక్తిగా నిన్ను మార్చగలడు. తక్షణమే గొప్ప అనుభవం పొందగలవు ఆ ప్రభువు చెప్పినదేమనగా నేనే స్వస్థపరచువాడను, వైద్యులకు అసాధ్యము కానీ నాకు సాధ్యమే అని ప్రభువు తెలిపారు.

నన్ను క్షమించు అని దేవుని అడుగు వెండి బంగారాలు అవసరం లేదు నీవు పూర్తిగా స్వస్థత పొంది గంతులు వేస్తూ ఇంటికి వెళ్తావు అని తెల్పాడు. యేసును నమ్మి విడుదల పొందు అని చెప్పగా నేను లక్ష్య పెట్టలేదు. నీ కొరకు ప్రార్థన చేస్తాను అని ప్రార్థించగా ఆ సమయంలో దేవుని ఆత్మ నన్ను తాకింది. నాకు చాలా నెమ్మది కల్గింది, తక్షణమే మార్పును గమనించాను. నాకు బైబిలు ఇచ్చారు అది తెరచి చదువగా ఆణిముత్యాలు లాంటి వాక్యాలు నాకు కనిపించాయి. ఆ మాటలు చదువుతుండగా దివ్య అనుభూతితో నా హృదయం ఆనందించేది. జుంటితేనే ధారలకన్నా ఎక్కువ మధురానుభూతిని పొందాను. నిత్యము వాక్యం చదివేవాడిని. నేను ప్రభువుకు నా హృదయాన్ని సమర్పించాక పరమానందభరితునిగా జీవించసాగాను. ఒక రాత్రి నేనొక కల గన్నాను ఆ రోజు గొప్ప వెలుగు ఆ గది అంతా ఆవరించింది. దిగ్భ్రాంతి చెందాను.

నాకు వెంటనే మెలకువ వచ్చింది. ప్రభువా ఈ వెలుగునకు అర్థం ఏమిటి అని అడిగాను. నాతో దేవుడు మాట్లాడలేదు గానీ నాకు స్వస్థత పొందుటకు సూచన అని గమనించాను. ప్రభువు ఆ వెలుగులో నన్ను దర్శించారని అనుభూతిని పొందాను.



అప్పటి నుండి నడచుటకారంభించాను. దైవజనుడు చెప్పినట్లు గంతులు వేయుటకు ఆరంభించాను. యేసు నీకు కనిపించారా అని అడిగేవారు వారు ఏమి అడుగున్నారో అర్థమయ్యేది కాదు. అయితే నేను ఇంటికి వెళ్ళాను నా తల్లిదండ్రులతోను, నా కుటుంబ సభ్యులతోను నా అనుభవాన్ని పంచుకున్నపుడు అందరివలె నన్ను వారు అపహాస్యం చేసారు కించపర్చేవారు అయిననూ వారిని ఏమి అనకుండా మౌనం వహించాను. మా కుటింబీకులంతా పెద్ద ఉద్యోగంలో గొప్ప హోదా కల్గి ఉండేవారు. నన్ను నా భక్తిని సహించలేకపోయారు. ఇల్లు వదలి వెళ్ళాలి లేదా నా విశ్వాసాన్ని వదలిపెట్టాలని నిర్భంధపెట్టగా నేను కట్టు బట్టలతో నాకు విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడైన యేసు కావాలని యేసు వైపు చూచుచూ నా సొత్తు నా ప్రభువే నా గమ్యం నా రక్షకుడే నా క్రీస్తు అని నిర్ణయం తీసుకున్నాను నా స్వంత వారిని, ఇంటిని వదలి బయటికి వచ్చాను.

**విశ్వాసి జీవితంలో ఒంటరి ప్రయాణం :**

ప్రభువు నాతో ఉన్నాడన్నా ధైర్యంతో ఇల్లు వదలి వచ్చాను పరిశుద్ధాత్మ దేవుడు నాకు అభయాన్నిచ్చి ఆదరించాడు. భయపడకుము నేను నీకు తోడుగా ఉన్నాను దిగులుపడకుము నేను నీ దేవుడనైయున్నాను నీతియను నా దక్షిణ హస్తముతో నిన్ను ఆదుకొంటాను. నా తల్లిదండ్రులు నన్ను విడిచిననూ యెహోవా నన్ను చేరదీయును. ఎంతో గొప్ప అనుభూతితో వాక్యాలు నమ్మాను ఇక నా దారి యేమిటో నాకు తెలియలేదు. నా గురి నా నిరీక్షణ నాప్రభువే నా గమ్యం ఏమిటో తెలియదు, ప్రభువే నన్ను చేయి పట్టుకొని నడిపించాడు. నన్ను విడువక ఎడబాయక ప్రేమించువాడని నమ్మాను. ఆ నిరీక్షణతోనే విశాఖపట్నం వీధులలో తిరుగుటకారంభించాను. దిక్కులేని వాడిగా ఉండగా యేసయ్య నాకు దిక్కుగా మారారు. నాకు ఎవరు లేకపోయినా యేసయ్యా ఉన్నాడని ధైర్యం తెచ్చుకున్నాను. నన్ను తల్లిదండ్రులు వెలివేసినా నా తల్లిదండ్రి యేసయ్య అని నమ్మాను. నా కొరకు ఒక బ్రాహ్మణ కుటుంబమును సిద్ధపర్చారు. వారు ప్రభువును ఎరుగనివారే గానీ వారు నాకు వసతి భోజనం ఏర్పాటు చేశారు. ఎందుకు నాకు భోజనం పెట్టారని అడుగగా నా ప్రవర్తనా విధానం నచ్చి నన్ను ఆదరించి చాలా ప్రేమించారు. ఒక కుటుంబ సభ్యునిగా స్వీకరించారు శ్రద్ధగా చదివి డాక్టరు పట్టా పొందాను. నేను ఉన్నత విద్య చదువు గొప్ప భాగ్యమిచ్చారు. యం.బి.బి.యస్ చదివాను. దేవునికే స్తోత్రం ఆయన బిడ్డలు తలగా ఉండాలని కోరుకునేవాడు. కొన్ని లక్షలు విలువ గల మెడికల్ డిగ్రీ దేవుడిచ్చారు. దేవుని ఆశీర్వాదాలు, ఆయన ప్రేమ రుచి చూచాను. దేవునికే మహిమ కలుగును గాక.

**డాక్టరుగా నా పరిచర్య మరియు సేవ :**

నా డాక్టరు పరిచర్యలలో దేవుని వాగ్దానం నా పట్ల నెరవేరింది. విశాఖపట్నం అల్లిపురంలో రోజంతా వైద్య పరిచర్య కొనసాగించాను. మొదట వచ్చిన రోగిని చూడక ముందు దేవునికి అప్పగించేవాడిని నేను చేయు పనిలో మొదటి కేసు దేవుని సేవకునికి ఇచ్చేవాడిని. నేను సంపాదించిన దానిలో దేవునికి పదవ వంతు ఇచ్చేవాడిని. దేవుడు చెప్పింది చేసేవాడిని. నాకంటే పెద్ద డాక్టర్లు ప్రాక్టీసు ఉన్ననూ దేవుడు నాకు జ్ఞానమిచ్చి సంతోషపెట్టేవాడు. నేను కేవలం డిగ్రీ పూర్తి చేయగా అనేకులు రోగులు వచ్చేవారు. దైవజనుడు వచ్చి నాతో మాట్లాడి ప్రార్థనలో గడిపిన తరువాత దేవుడు నాతో మాట్లాడారు డాక్టరు దేవుడు మిమ్ములను సేవకు పిలుస్తున్నారు. మిమ్ములను సేవకునిగా పనిముట్టుగా వాడుకొనదలిచారు అని తెలిపారు. నేనెట్లు ప్రాక్టీసు వదలెయ్యాలి? నాకు డబ్బులు ఎక్కడి నుండి వస్తాయి? అని ఆలోచించాను. వెంటనే సేవకు రాలేదు. నాప్రాక్టీసు వేరే డాక్టరుకు అప్పగించి నా స్టెతస్కోప్ పక్కన పెట్టి నా బైబిలును చేత పట్టుకున్నాను. నా తోటి డాక్టర్లు చాలా విమర్శించారు నీకున్న మంచి ప్రాక్టీసు ఎలా వదలి వెళ్తావు అన్నారు. మన ధనం మన వెంట రాదు గానీ క్రియలు మన వెంట వస్తాయని బైబిలు సెలవిస్తుందని అన్నాను. నా పనిలో నమ్మకంగా ఉండేవాడిని ఆయన చెప్పిన పని చేసేవాడిని. నేను ముట్టిన రోగికి దేవుడు స్వస్థతనిచ్చేవాడు దానిని వదిలుకోవల్సి వచ్చింది. యేసు వైపు చూచుచూ ముందుకు వెళ్ళాలన్న తలంపుతో నా వైద్య వృత్తిని పూర్తిగా మానుకున్నాను. ఎవరి మాట వినక ప్రభువు మాట విన్నాను. 1984వ సంవత్సరము సెప్టెంబరు నెలలో విశాఖ మారుమూల గ్రామంలో సేవ ఆరంభించాను. అక్కడ పల్లెటూరు వారంతా ఏకమై వచ్చి నీవు ఎవరు ఎక్కడ నుండి వచ్చావు ఈ గోల మామధ్య కుదరదు అని బెదిరించారు. ఇక్కడ బోర్డులు స్టార్లు పెట్టరాదు అన్నారు. వారికి ఆత్మ ద్వారా జవాబివ్వగా వారు మౌనంగా వెళ్ళిపోయారు. బహిరంగ సభను ఆరంభించాము. పాటలు పాడుతూ వాయిద్యాలు వాయించగా ఆటంకం చేసి బెదిరించేవారు. మైకులో చెప్పాను ప్రభువు నామములో అవమానమైననూ, దూషణయైననూ, ఇబ్బందులెదురైననూ ఈ సేవ ఇక్కడి నుండి మారదు. దేవుడు సజీవుడు ఈ గ్రామాన్ని ప్రేమిస్తున్నాడని బయలుపర్చాను.

**క్రీస్తు పరిచర్యలో అనుభవాలు :**

మంచి డాక్టరు వృత్తి వదలి సాధారణ వ్యక్తిగా బైబిలు పట్టుకొని తిరుగ



సాగాను. సరైన గౌరవం ఉండేది కాదు. గొప్పగా సంపాదించిన రోజుల్లో కన్న బైబిలు పట్టుకొని తిరిగిన రోజుల్లో లభించే ఆనందం చెప్పనశక్యము కానిదని తెలుస్తున్నది. అనుదినం సువార్త ప్రకటిస్తూ దేవుని సంతోషం ప్రతిదినం అనుభవిస్తున్నాను. నేను సంపాదించిన డిగ్రీ డబ్బు ఈ ఆనందం ఇవ్వలేవు ఆయన పాద సన్నిధిలో ఆనందించాను. గతంలో డాక్టరుగా ఉన్నపుడు సుఖభోగాలున్నాయి నేడు వెండి బంగారాలు నా వెంట రావు గానీ నేడు ఆయన సేవలో ఎంతో ఆనందిస్తున్నాను. భూమి మీద ఈ నామములోనే మనం రక్షణ పొందాలి. ఒక దీనునిగా నన్ను సేవకు పిలిచి ఆయన సేవలో తృప్తినిస్తున్నాడు. నాకు లాభకరమైనవన్నీ వదులుకొని దేవుని వెంబడించాను నాకు కొంచమున్ననూ అది విలువైనదే. దేవునికి మహిమ కలుగును గాక. నేడు ఎన్నో వసతున్నాయి గతంలో కాలినడక వెళ్ళవలసి వచ్చేది. డొలక్ తీసుకొని వెళ్ళగా చూసి నవ్వుకునేవారు. ప్రభువు కొరకు అవమానమును లెక్క చేయలేదు. చాలా చేదు అనుభవాలు ఎదుర్కొన్నాను. ఆనాడు శక్తి వంచన లేకుండా సేవ కొనసాగించాను. నాటి నుండి నేటి వరకు రచయితగా గాయకునిగా కొనసాగాను. ఒక గ్రామంలో చాలా అవమానపర్చారు. పట్టుదలతో సేవ కొనసాగించాను. తరువాత గ్రామ పెద్దలు సమకూడి నాకు సన్మానం చేశారు. గొప్ప సాక్ష్యం చెప్పారు. ప్రతి దినం వాక్యం చెప్పినపుడు పోలీసు కేసు పెట్టాము కానీ ఉద్యోగంలేదు, ఇల్లు లేదు గానీ వాక్యం ద్వారా మేము మారి మాకు మంచి ఇల్లు, ఉద్యోగం సంపాదించుకున్నాము. మా స్థితిని దేవుడు మార్చాడు. ప్రభువు గొప్పవాడు దేవుడు గొప్ప కార్యాలు మాజీవితాలలో జరిగించాడని దేవుని మహిమ పర్చారు. అభ్యంతరాలు రాక మానవు యుద్ధం యెహోవాదే వారు తరువాత గ్రహించి నన్ను ప్రేమించసాగారు వెదజల్లిన సువార్త ఫలించింది. చేదును దివ్యమైన అనుభూతిగా మార్చారు. అధికారులను ఆహ్వానించి గ్రామ పెద్దలు కలిసి సన్మానం చేసారు. దేవుడు వారి మనో నేత్రాలు వెలిగించగా సత్యం గ్రహించారు.

ఊరివారంతా వారి తప్పులు ఒప్పుకున్నారు. రమణి గారి సమక్షంలో సన్మానం జరిగింది. అభ్యంతరాలు రాక మానవు ఎవని వలన వస్తాయో వానికి శ్రమ నేను వారిని ప్రేమించి వారి కొరకు ప్రార్థన చేసాను. నాప్రేమ ఫలించి ఆశీర్వాదం పొంది వర్ధిల్లాను. చేదు అనుభవాలున్నాయి. దేవుడు వాటిని మధురంగా మార్చాడు.

**ముగింపు :**

దేవుడు నన్ను మండే పొదగా మార్చారు. దేవుడు మనలను ఆయన బిడ్డలుగా

చేసుకున్నాడు. సిద్ధపరచివాడుకుంటున్నాడు. మన ఘనత కొరకు కాదు ఆయన వాక్యం కొరకు, సువార్త కొరకు దేవుని మహిమ కొరకు పనికి రావాలి. ఇది కడవరి గడియ ప్రతి వ్యక్తి గమ్యం తెలుసుకోవాలి. ఈ భక్తి చాలు మంచివాడిగా సేవలు చేస్తున్నామనే భ్రమలో ఉంటున్నారు. ఆ దైవ రాజ్యం మహిమ రాజ్యం యుగయుగములు అంతము లేని తాళం ఆయన దగ్గర ఉంది. ఆయనే రక్షించేవాడు నశించేవారికి సువార్త చెప్పి వారిని రక్షించాలి. మనకు అప్పగించిన పని వెళ్ళి సువార్తను ప్రకటించుట, దేవుని రాజ్యం కట్టాలన్న సందేశం స్వీకరించాలి. ఇది కడవరి కాలం నీ ఇరుగుపొరుగువారు నశించిపోతే నీవు నేను లెక్క అప్పచెప్పాలి. నీ ఇంటివారు నాశనమయితే బాధ్యుడవు నీవే సుమా?

నీ భర్త పిల్లల రక్షణ భారము నీ మీద ఉన్నది. కాలము లేదు కడవరి ఘడియ నీ హృదయం మండే దీపంలా ఉండాలి. నీవు మండుతూ అనేకులను మండించాలి. మంచి పనిముట్టుగా దేవుడు వాడుకునే పాత్రగా దేవుని రాజ్యానికి వారసులుగా అనేకులను సిద్ధపర్చాలి. అందరము కలిసి నమ్మకంగా దేవుని సేవ చేయాలి. మన వంతులో మనం నిలబడాలి. భళా నమ్మకమైన మంచి దాసుడా అని అనిపించుకోవాలి. నీవు నడుస్తూ అనేకులను నడిపించాలి. ఆయన రాజ్యమును భూమిమీద కట్టాలి. భారభరితమైన పనులు పూనుకొని ఆయన సేవ చేయాలి. ఎన్నో శ్రమలు అనుభవించి ప్రశంసలు పొందాలి. క్రీస్తు యేసుకు కల్గిన మనసు ప్రపంచానికి చాటి చెప్పాలి. సువార్త అందించాలి.

యేసును కలిగి జీవించాలి. ప్రభువును ఎరుగువారు బలం కలిగి గొప్ప కార్యాలు చేయాలి. ప్రభువు పని కొరకు ఆణిముత్యంలా నిలబడి ఆయన కొరకు పని చేయాలి. ఈ సాక్ష్యం చదివిన మీరంతా ప్రభువు కొరకు జీవించాలని నా దీన ప్రార్థన. వైద్య వృత్తిని వదిలి సౌకర్యాలు లేని రోజుల్లో నశించిపోతున్న ప్రజలకొరకు భారము మంట కల్గి జీవించగలిగిన సమర్పణ జీవితం జీవించాను గనుక మీరు మీ పరిధిలో మీ వంతు దేవుని సేవ చేయాలి.

దేవుని కొరకు ఖర్చు పెడదాం, దేవుని కొరకు ఖర్చయిపోదాం. క్రైస్తవ సమాజాన్ని ప్రోత్సహించిన రమేష్ గారికి నిండు కృతజ్ఞతలు. మీరంతా దేవుని సేవలో నిమగ్నం కావాలని ప్రార్థిస్తున్నాను, ఆమెన్ !



## 9. చదువులేని నాకు కుటుంబంలో చిన్న పనులు చేసుకొని కష్టాలు వ్యాధులలో క్రీస్తుతో పరిచయం కల్గి రక్షణ పొంది, దర్శనంలో సేవకురాలినై అనేకుల ఆత్మల జాలరిగా ఉన్నాను.

**శ్రీమతి అన్నమ్మ గారు**
**పశ్చిమ గోదావరి**
**ఫోన్ : 8331888123**

**"ఆయన దయ ఆయుష్కాలమంతా నిలుచును". – కీర్తనలు 30:5**

**1. పరిచయం:**

దైవజనుడు రెవ. గఫూర్ షేక్ గారు అన్నమ్మ గారిని ఇంటర్వ్యూ చేసిన నేపథ్యంలో సేకరించిన అద్భుత సాక్ష్యం

అందరికి ప్రభువు నామములో శుభములు. రెవ. గఫూర్ షేక్ గారు నన్ను కనుగొని నా జీవిత సాక్ష్యం మీకు తెలియజేస్తున్నందుకు ఆయనకు నా నిండు కృతజ్ఞతలు విగ్రహారాధన నుండి వెదకి రక్షించిన క్రీస్తుకు నా నిండు స్తుతి ఆరాధన. నేను భీమవరం దగ్గరలో చిన్న గ్రామంలో జీవించాను. మాది వ్యవసాయంతో పాటు చేపలు పట్టే వ్యాపారము. నాన్న పేరు రామారావు, అమ్మ పేరు పెద్దింట్లమ్మ, నా అసలు పేరు అప్పాయమ్మ,



**వ్యక్తిగతసాక్ష్యం:**

మేము 6 మంది సంతానము, నేను పెద్ద, ముగ్గురు ఆడపిల్లలము, ముగ్గురు మగ పిల్లలు గల అమ్మ నాన్న పోషణ కొరకు చాలా శ్రమపడేవారు. అన్యాచారాలు ఆచరించేవారము. నాన్న చేపలు పట్టేవారు, అమ్మ ఆ చేపలు అమ్మేది. నాన్న త్రాగుబోతుగా జీవించారు. మేము ఎవరము చదువుకోలేదు, కూలి పనులు చేసుకొని బ్రతికేవారము. నాన్న కుటుంబ బాధ్యతలు పట్టించు కునేవారు కాదు. ముగ్గురు ఆడ పిల్లలము పనులు చేసేవారము. 18వ యేట నాకు వివాహం చేసారు. నాన్న సంపాదించినది త్రాగేవారు. నేను బాల్యంలో స్టేషను మాస్టరు ఇంట్లో పని చేసి 8 రూపాయలు సంపాదించేదాన్ని కొన్ని సంవత్సరాలు పని చేసాను. తరువాత పొలం పనికి తీసుకొని వెళ్ళి పనికి కుదిర్చింది. నిజానికి చదువుకోవాలని ఆశపడేదాన్ని నేను

పని చేసిన యజమానురాలు నాకు చదువు నేర్పుటకు ప్రయత్నించింది. నేను కొనసాగించలేదు. ఒక రోజు చలిమంట కాచుకుంటుండగా అమ్మ నన్ను కాలితో తన్నింది. పిల్లలందరిని ఎత్తుకోవాలని చెప్పేది. నాకు ఆ పని తప్పేది కాదు, నాన్న మీద కోపం నా మీద చూపించగా నేను మంటలో పడిపోయాను గాయమయింది. మరొక సారి తెడ్డుతో కొట్టింది. చాలా శ్రమలు పడి బాల్యం గడిపాను. నరకం వంటి చిన్ననాటి జ్ఞాపకాలు మర్చిపోలేను. నాకు ప్రమాదకరమైన అనుభవం కలిగింది. మా తల్లి 3 రోజులకు ఒకసారి తల దువ్వేది. కాలువలో స్నానం చేస్తుండగా గేదె కొమ్ములో నా జడ ఇరుక్కుంది చాలా భయపడ్డాను దేవుని కృప వల్ల గేదె యజమాని వచ్చి రక్షించాడు.

**క్రీస్తును నమ్మిన అనుభవాలు :**

నా చిన్న పాటి జ్ఞానంతో దేవుళ్ళు ఎందుకు పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు పవిత్రంగా జీవించాలి కద అని ఆలోచించేదాన్ని పూజలు శ్రద్ధగా చేయాలని తోచలేదు. ఆ రోజుల్లో మా ఇంటికి ఒక క్రీస్తు భక్తుడు వచ్చాడు. క్రీస్తు మంచి దేవుడు నమ్ముకో అని చెప్పాడు. దగ్గర ఉన్న లూథరన్ చర్చికి వెళ్ళాను నాకేమి అర్థం కాలేదు, దేవుడు ఎవరు అనే ప్రశ్న నాలో ఉంది కానీ మంచి వాక్యం కావాలంటే పెంతెకోస్తు సంఘానికి వెళ్ళు అన్నాడు. ఆశ గల ప్రాణాన్ని తృప్తి పరిచే దేవుడు వాక్యం అనుభవం చేత రక్షణ పొందాను. నీటి బాప్తిస్మం తీసుకున్నాను. క్రమంగా చర్చికి ఒక్కదానిని వెళ్ళి ఆరాధించుకునేదానను.

ఆయన కృప నాతో ఉంది క్రీస్తును నమ్మిన తరువాత ఎవరూ అంగీకరించలేదు పిల్లలకు శ్యాంబాబు, మేరి బాబురావు పేరు పెట్టాను నా భర్త పేరు నారాయణ రక్షించబడ్డాక ఇమ్మానుయేలు గారు నాకు తోడుండే స్త్రీతో చర్చికి వెళ్తున్నానని నా భర్తకు చెప్పారు. ఆయన కోపంగా ఉండే రోజుల్లో నా స్వంత నాన్న నా భర్తను వదిలేయమన్నాడు అందరూ ఇష్టపడలేదు. నేను చర్చిలో ఉండగా నీ అభరణాలు తీసేయమని దేవుడు మాట్లాడాడు నా భర్త గొడవ చేస్తాడు ప్రభువా అని మాట్లాడాను ఆయన సంగతి నేను చేసుకుంటాను అన్నాడు పంచదార కార్డు నా భర్త నా చెల్లికి ఇచ్చాడు నా భర్త నన్ను వదిలి వెళ్ళిపోయాడు నా పెద్ద కుమారుని క్లాస్ లీడరుగా ఉంచారని 10వ తరగతి పరీక్షలు రాసిన చివరి రోజు బాగా కొట్టి బాధించారు. మా తల్లి నా దగ్గరే ఉండేది, చైనుతో కొట్టి బాధించారు. నా భర్త కేవలం 3 నెలలు వారి తల్లి ఇంట్లో ఉండి తిరిగి మమ్ములను చేరాడు. ఎపుడు వ్యతరేకత ఎదుర్కొన్నాను. మా



నాన్న వ్యతిరేకంగా ఉండేవాడు. చర్చికి వెళ్ళినందుకు నా భర్త దూరమయ్యాడు, మౌనం వహించాను. దేవుడు ప్రతి విషయము బయలుపరిచేవాడు. నన్ను చీకటి శక్తి వెంటాడేది నాకు పరిశుద్ధాత్మ శక్తి కావాలని 3 రోజులు ఉపవాసముండి ప్రార్థించాను, ఎందరో పనికి రాని వ్యక్తిగా ఎంచినా ప్రార్థన మానలేదు. నా తల్లి, తోబుట్టువులు, బంధువులు క్రీస్తును అంగీకరించారు. నా భర్త కొరకు ప్రార్థించేదానిని. నా భర్తకు ప్రార్థనల ఫలితంగా దర్శనం కలిగింది. గొర్రెల మందను చూపించి వాటి మేపాలని చూపారంటా. చర్చికి వచ్చి పాస్టరు గారితో చెప్పాడు. దేవుని సేవ చేయమని దేవుని నమ్ముకో అని ప్రార్థన చేశారు. ఆ రోజుల్లో అంతర్వేది పాలెంలో ఉజ్జీవ సభలకు వెళ్ళదలిచినపుడు సుందరమ్మగారు 20 రూపాయలు ఇచ్చి మీటింగులకు తీసుకొని వెళ్లగా నేను నా భర్త కలిసి వెళ్ళాము. అక్కడ నా భర్త రక్షణ పొందాడు. బాప్తిస్మం పొందిన తరువాత నా భర్త పేరు నారాయణ నుండి ఇమ్మానుయేలుగా మార్చారు. ఇంటరులో పెద్దబాబు ఒక్క సంవత్సరం చదివాడు ఆత్మీయ జీవితం కొనసాగుట లేదన్నాడు నా భర్తతో పాటు రక్షణ పొందాడు. చాలా భక్తితో పరిశుద్ధాత్మ నింపుదల కల్గినవాడై జీవించాడు. నాన్నను ఆత్మీయంగా బలపడాలని హెచ్చరించేవాడు. నాన్న అనాథగా పెరిగాడు ఆయనను ఏమి అనలేను కావాలంటే నేను వెళ్ళిపోతానన్నాడు. దేవుడే నన్ను ఆదుకున్నాడు దేవుని దయకు ఎంత కృతజ్ఞత చెప్పినా సరిపోదు. పెద్ద బాబుకు పచ్చ కామెర్లు వచ్చాయి ప్రార్థించగా తగ్గిపోయాయి. మా అమ్మాయికి ఉబ్బు కామెర్లు వచ్చాయి దేవుడు ఆమెను కూడా ప్రార్థన ద్వారా స్వస్థపరిచాడు. పొదుపుగా రెండు గ్లాసులు బియ్యం వండేదానిని. గంజి మధ్యాహ్నం తినేవారము. రాత్రి మాత్రం కూర వండేదాన్ని. పిల్లలకు అన్నం పెట్టి నేను గంజి తాగి ఆకలి తీర్చుకునే దానిని. ఆరు సంవత్సరాలు గంజి తాగి జీవించాను. నాకు దేవుని ఆదరణ ఎపుడు ఉండేది. నాకు ఉన్న లోటు ఎవరికి చెప్పుకోలేదు. ఎవరిని బియ్యం అడుగలేదు. నా తోబుట్టువులు రక్షింపబడుట నాకు సంతోషం నా దగ్గరకు వచ్చి ప్రార్థన చేయించుకునేవారు. నాకు పరమానందం కలిగేది.

**నా పరిచర్య అనుభవాలు :**

నాకు చదువుట రాదు బైబిలు చదివే అవకాశాలు లేవు. దేవుని సన్నిధిలో 8 అంకె చూపారు. నన్ను కొండపైకి తీసుకెళ్ళి వస్త్రము కప్పారు. అమ్మా, నీవు నా సేవ చేయాలి అన్నారు. నా గుండె ఆపరేషన్ చేసి క్రొత్త నిబంధన, పాత నిబంధన లోపల ఉంచి కుట్లు వేయుట నేను చూచాను ఏదైనా అంశం బోధించదలిస్తే ఉదాహరణకు

బోధించదలిస్తే స్త్రీలకు వాక్యం చెప్పే కృపను ఇచ్చాడు. జ్ఞానులను సిగ్గుపరచుటకు పెద్దబాబును బైబిలు కోచింగుకు పంపాను. హైదరాబాదులో పూర్తిచేసి వచ్చాడు. బోధకుడిగా జీవించి 33 1/2 సంవత్సరాల వయసులో మరణించాడు. నా పరిచర్య ఆరంభించాక 15 సంవత్సరాల తరువాత బాబును కొల్పోయాను. నా భర్త సమాదానంగా ఉండేవాడు కాదు. ప్రార్థనలో దేవుడు చెప్పింది చేసేదాన్ని. బాబు సేవ చేస్తాడని ఆశిస్తే నాకు దూరమయ్యాడని నిరాశపడ్డాను. పాప గృహిణిగా జీవించింది.

బాబు రావు కుమారుడు ఏలూరులో ఉండేవాడు, సేవ ఆరంభించే రోజుల్లో ఆ ప్రాంతంలో నాకు చేతబడి చేయించారు. నాకు నెలముందే ప్రభువు చూపాడు నేను కనిపెట్టాను, నీకేమి అపాయం రాదని ప్రభువు చెప్పారు. కుటుంబ సహకారం లేదు ఒంటికాలి ప్రయాణం చేశాను. చిన్నబాబు గ్యాస్ కంపెనీలో ఉద్యోగం చేసేవాడు. తరువాత పాస్టరుగా మారాడు. చేతబడి ద్వారా పిచ్చిగా మార్చారు. నేను అనేకులను ప్రభువు మార్గంలో నడిపిస్తున్నందుకు నా మీద కుట్రలు పన్నేవారు. నన్ను గౌరవించుట ఇతరులు సహించలేకపోయారు. యేసు రక్తము జయం అనగా అద్భుతాలు సంభవించేవి. మా ఇంటి ముందు ప్రార్థన ఆరంభించాము, ఆరాధన ఆరంభించాను. 40 మంది వరకు సమకూడి ప్రార్థనలో పాల్గొనేవారు.

సంఘ విస్తరణలో అనుభవాలు : ఏలూరులో ఉన్న అబ్రహాముగారు ప్రార్థనా సహాయం చేసేవారు. పాస్టర్ల మీటింగుకు భర్తతో పాటు వెళ్ళేదానను. పాస్టరు మాకు అండగా ఉన్నారు. బాప్తీస్మ క్రమము పాటించేవారము. నా నోటి నుండి రక్తము పడింది బాబు ఆసుపత్రిలో చేర్పించారు. మరణము తప్పదు గుండెలో మచ్చ ఉందన్నారు. నేను డాక్టరుగారితో ఒక రాత్రి నిద్ర కావాలి 3 నెలల నుండి నిద్ర లేదుఅన్నాను. ఆత్మను పొందాను, చిన్న బాబు వివాహం చేయాలని అడిగాను. దేవుడు నాకు సిలువలో కనిపించాడు. నేను నిన్ను బ్రతికిస్తాను నా శ్రమలలో నీవు పాలిభాగస్తురాలివి కావాలి అన్నారు. కల వచ్చిందని బాబుతో చెప్పాను. డాక్టర్లు 5 వేల యంఆర్లై తీశారు ఏమి లోపం లేదు, నాకు మరణం తప్పించి జీవమిచ్చారు. నేను మరణిస్తానని ఊరంతా తలంచారు. నాకొక ఇత్తడి తాళం, అమ్మాయిని చూపించారు. వివాహం జరిగింది చాలా ఆనందించాము. దేవునిలో బలంగా నిలబడేదాన్ని. సేవ విషయంలో కొన్ని ఒత్తిడిల వల్ల పరిస్థితులు విషమించగా ప్రభువు నీ చీకటి మధ్యాహ్నపు వెలుగుగా వర్ధిల్లుతుందని తెలిపారు. నా పెద్దబాబు చనిపోకముందు దర్శనంలో బిల్డింగు కూలిపోవుట చూచాను. ఒక స్థలం కొని



మందిరము కట్టాము. అక్కడ నేను నా భర్త ఉండేవారము నా పెద్దకుమారుడు భార్య బిడ్డలతో మా ఇంటిలోఉండేవారు మా దగ్గరకు వచ్చి చూచాడు. కొబ్బరి కాయలు అమ్మి వాళ్ళ నాన్నకు డబ్బులు ఇచ్చాడు. కూర తీసుకొని వచ్చాడు. జామకాయలు తెచ్చాడు. ఆ రాత్రి మా బాబుకు గుండెనొప్పి వచ్చింది. ఆసుపత్రిలో రెండు రోజులు ఉండి చనిపోయాడు. నా బాబు అంత్య క్రియలు తరువాత ఆదివారం ఆరాధన ఆపేస్తారని తలంచారు. చిన్నబాబు కలవర పడ్డాడు. నేనే ధైర్యంగా ప్రార్థించి ఏడవ రోజు జ్ఞాపకార్థ కూటము పెట్టాము. నా దగ్గర డబ్బులు ఉండేవి కాదు. 5 వేలు సంఘస్తుడు తెచ్చి ఇచ్చాడు. సేవ కొనసాగించాలని ప్రార్థించమని అడిగాను. నేను ప్రార్థించిన రీతిగా దేవుడు సఫలం చేసేవారు. మా సంఘంలో 300 మంది వచ్చేవారు. ఆరంభంలో 40 మంది ఉండేవారు. 15మంది విశ్వాసులము రాత్రంతా ప్రార్థించాము. శ్రమ దినమున కృంగిన యెడల చేతగానిదాని వగుదువు అన్నట్లు ధైర్యంగా మంచి చీర కట్టుకొని నిలబడ్డాను వచ్చిన సేవకులకు కానుకలు ఇచ్చి సేవ కొరకు ప్రార్థన చేయమని చెప్పాను. బాబరావుకు అబ్రహాముగారితో అభిషేకము చేయించి పాస్టరుగా మాతో సేవ కొనసాగిస్తున్నాడు. చిన్న బాబును ఆత్మల సేవ కొరకు వాడుకోవాలని కోరకున్నాను. పెద్దబాబు బాగా సేవ చేసేవాడు. మంచి మందిరం కొరకు 3 సంవత్సరాలు ప్రార్థన చేశాను. ఈ సేవ కొనసాగించాలని ధైర్యంగా ముందుకు సాగే సాహసమిచ్చి కొత్త మందిరములో సేవను ఘనంగా నడిపించగా బాబు ద్వారా దేవుడు సేవ చేయించుకుంటున్నాడు.

**ముగింపు మాటలు :**

నా సేవ ముందు గొప్ప విద్యావంతులు వాక్యం వినుట నాకెంతో సంతోషం. దేవుని స్తుతిస్తాను. పెద్ద బాబు భార్య బిడ్డల స్థితి చాలా బాధ కలిగించింది. పెద్దబాబు చిన్నబాబుతో పిల్లలను చూసుకోమని చెప్పాడు నా బాబు పిల్లలను చదివించి పెద్ద చేశాడు. ఒక బిడ్డకు మంచి సేవకునితో వివాహం చేశాడు. నా పెద్ద కుమారుడు తన కుమార్తె ప్రసన్న దేవుని సేవలో ఉండాలని కోరేవాడు వారి సేవ ఘనంగా ఉండాలని నా దీన ప్రార్థన. వారి వివాహం మేరీ గోమ్స్ గారు నిర్ణయించుట నాకు ఆనందం కలిగించింది. నాకు 6 మంది మనుమ సంతతి కలిగారు. సేవలో బోధకులుగా, గాయకులుగా ఉండాలని నాప్రగాఢ వాంఛ. విశ్వాస వీరులుగా ఉండాలని కోరుకుంటున్నాను భారత దేశ సేవకురాండ్రు నడుము కట్టుకొని దేవునిలో బలవంతులుగా ప్రార్థనా పరులుగా సిలువ వీరులుగా ఉండాలి. ఈ సాక్ష్యం విన్నవారు

ప్రార్థన చేయాలని కోరుకుంటున్నాము. దైవజనులు అన్ని విషయాలలో బలవంతులుగా మారి గొప్పగా సేవ చేసి మన ప్రాంతాలను భారత దేశాన్ని స్వంతం చేసుకోవాలని నా అంచలంచల విశ్వాసం. కన్నీటి ప్రార్థన, ఉపవాస ప్రార్థన వలన బలమైన విశ్వాసులుగా జీవించగలము. దేశవాసుల కొరకు ప్రార్థిస్తూనే ఉన్నాను. ఇదే నా అనుభవం ఈ సేవకులంతా గొప్ప సాక్షులుగా మంచి విశ్వాసులుగా మారి పోవుదురు గాక, అద్భుత కార్యాలు మన మధ్య జరుగును గాక.

**ప్రార్థన :** ప్రభువా సేవకులందరినీ దీవించండి, శక్తిమంతులుగా చేయండి, అబ్రహాములాగా దీవించబడాలి. ఇస్సాకు వలె దీవించబడాలి. యాకోబువలె ఫలించాలి. దేవుని సన్నిధిలో ఏలియావలె గొప్ప సేవ చేయాలి. మోషే, యెహోషువ వలె దీవించబడాలి. నీ సన్నిధి కాంతి వారిపై ఉండాలి. దెబోరా వంటి సేవకులు లేచెదరు గాక, ఎస్తేరు వంటి విజ్ఞాపన పరులుగ కావాలి. అందరూ దేవుని సేవలో బలమైన సాధనాలుగా వాడబడుదురు గాక. పరిశుద్ధాత్మ దేవుడు సదా మీతో ఉండు గాక. నాకు అవకాశమిచ్చిన గఫూర్ షేక్ గారు దీవెనలు పొందుదురు గాక. ఆమెన్ !



## 10. విగ్రహారాధన కుటుంబంలో జన్మించి చక్కగా చదువుకొను దినాల్లో చెడు స్నేహాల వల్ల యావజ్జీవ ఖైదీగా నుండగా క్రీస్తు దర్శించి క్రీస్తు ఖైదీగా మార్చి సేవకుడిగా నిలిపారు

శివశంకర్ (లాజరస్)
సీయోను మందిరము
ఫోన్ నెం. 9440330993

"నాకు మొఱ్ఱ పెట్టుము. నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేసెదను" – యిర్మీయా 33:3

**పరిచయం:**

ప్రియమైన నా సహోదరులు సహోదరీలకు ప్రభువైన క్రీస్తునందు వందనములు తెలియజేయుచున్నాము. ఈ జీవిత సాక్ష్యము కల్పితము కాదు.



విశాఖ పట్టణములో జరిగిన యధార్థ సంఘటన. 1998 ఆగస్టు 12లో ఆంధ్ర భూమి దిన పత్రికలో ప్రచురించారు. ఆయన జీవితం భయక్రాంతులను చేసి అమాయకులను హింసించిన రౌడీ షీటరు శివకు న్యాయస్థానము శిక్షలు విధించి, ఆయన ఆగడాలకు కళ్ళెం వేసింది. యిది వాస్తవము. లోయలో నుండి శిఖరాగ్రమునకు చేరిన వ్యక్తి. యధార్థ గాథ యాసిడ్ శివగా పిలువబడేవాడు. చెరనుండి విమోచన ద్వారా నేడు పాస్టరుగా సాక్షిగా జీవిస్తున్నారు. యిది అపూర్వ వాస్తవసంఘటన అక్షర రూపము. ఒక మామూలు వ్యక్తిని అసాధారణ శక్తిగా నిలిపి యింటి వారికి సమాజానికి మోయలేని భరించలేని దుర్భర జీవితాన్ని ఆశ్చర్యంగా మార్చి వేసిన జీవితంలో యేసు తనకు ప్రీతిపాత్రమైన వ్యక్తిగా మలచిన క్రీస్తుకు సాక్షిగా నుండుట క్రీస్తు అపార ప్రేమకు నిదర్శనము. ఒకపుడు భయంకరమైన నేరస్తుడిగా జీవించిన యాసిడ్ శివ నేడు క్రీస్తును రక్షకునిగా స్వీకరించి క్రీస్తు ఖైదీగా మారిన శివ శంకర్ గారి జీవిత సాక్ష్యము తన మాటల్లో –

**సాక్ష్య వివరణ:**

ప్రభువు నందు మీకు అందరకు శుభములు. నేడు సజీవంగా నా సాక్ష్యము వివరించుటకు నన్ను సజీవంగా ఉంచిన క్రీస్తుకు వందనాలు. విలాప 3:4 వాక్య

ఆధారంగా చేతులెత్తి స్తుతిస్తున్నాను. నా మొదటిసారి జైలు ప్రవేశము విశాఖపట్నం సెంట్రల్ జైలు. రెండవసారి తల్లిదండ్రులకు లోకానికి విరోధముగా జైలు ప్రవేశము. మూడవసారి నన్ను నేడు రక్షించిన రక్షకుని పై తిరుగుబాటు ద్వారా, విశ్వాస పరీక్షలో నెగ్గుటకు జైలు ప్రవేశము, నేను నన్ను ప్రేమించిన సంఘమును ద్వేషించినందున యీ రీతిగా నాల్గు సార్లు జైలు ప్రవేశము. నేడు అనేకులకు ఆదర్శంగా వున్నాను. నేడు క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. ఆయన నామంలో కృతజ్ఞతా స్తుతులు చెల్లించాలి. యిర్మియా 38:3 గూఢార్థములు బయలుపర్చు దేవుడు మనకై స్థలము సిద్ధపర్చి తీసుకొని వెళ్ళుదునని అభయమిచ్చారు. మత్త. 11:28 ప్రయాసపడి భారం మోసేవారిని రమ్మని పిలుస్తున్నారు. ఎంతకాలము బ్రతికామని కాదు గాని ఏ రీతిగా రోషంగా దేవుని కొరకు జీవించుట అవసరము. కృపా కనికరాలు తోడుగా ఉండుగాక. సమస్త ఘనత మహిమ సదా కాలము మనతో నుండును గాక.

దేవునికే స్తోత్రము. జీవితఖైదీ విమోచన చెరలో నుండి విడుదల పేర పుస్తకములో నా సాక్ష్యం వివరించాను. ఆసిడ్ శివ సజీవ సాక్ష్యం విశాఖలో సంచలనము కల్గించాను. దేవునిలో నా పేరు లాజరస్. చచ్చిన నా జీవితాన్ని బ్రతికించారు. 2011లో యావజ్జీవ శిక్షకు వెళ్ళాను. 80మందిలో క్రీస్తు బిడ్డగా సాక్ష్యమిచ్చిన 325మంది రౌడీలు విశాఖలో ఉన్నారు. గతంలో 8 పోలీసు స్టేషను వుండేవి. నా రికార్డు ఉంది. నా సవాలు ఏమనగా నామకార్థ క్రైస్తవులు నిజ క్రైస్తవులుగా బ్రతకాలని. చాలమందికి ఎవరినో ఒకరిని కొట్టాలనిపిస్తుంది. నన్ను కొట్టినా పర్వాలేదు. నా సాక్ష్యము పుస్తకములో వివరించాను. 30రూ. ఖరీదు గల పుస్తకములో ఏ వివరాలు అబద్ధాలు కాదు. నా ఫోను నంబరుంది. నాతో మాట్లాడవచ్చు. యథార్థమైనదని నమ్మితే క్రీస్తే గొప్ప రక్షకుడని నమ్మి స్తుతించి ఘనపర్చి సాక్షిగా నుండాలని నా ప్రార్థన. నా గత జీవితాన్ని గమనించిన తల్లిదండ్రులు, తోబుట్టువులంతా అసహ్యించుకొనేవారు. నన్ను అసహ్యించుకో లేని ఒక్క దేవుడున్నారు. ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు. ఎవరూ నా మనస్సునెవరూ మార్చలేనప్పటికినీ నన్ను మార్చినది ఈ పరిశుద్ధ గ్రంథము సాక్ష్యం చెప్పగలను. కొంత వాక్యం చెప్పి సాక్ష్యం వివరిస్తాను. తీతు. 1:5 "నేను నీకాజ్ఞాపించిన ప్రకారము లోపముగా నున్న వాటిని సరిదిద్దవలెను. మత్త. 28:20లో నేను ఏఏ విషయాలు ఆజ్ఞాపించితినో వాటిని గైకొనవలెనని బోధించాలి. కొన్ని గైకొనుచు కొన్ని గైకొనలేకపోతున్నారు. క్రీస్తు ప్రేమను ప్రకటించాడు.

మార్కు 16:15,16 – "సర్వలోకములో సువార్త ప్రకటించాలి. నమ్మకపోతే



శిక్ష ఉంటుంది. ఆయన చెప్పిన మాట చివరి ఆజ్ఞను మొదటి ఆజ్ఞగా చెప్పాలి. సువార్తలలో ఆయన ఎందుకు వచ్చారో ఏం చేశారో బోధిస్తుంది. ఎలా చనిపోయాడు. ఎలా పునరుత్థానం పొందు శక్తిని తెలియ జేస్తుంది. సౌలు పౌలుగా మారిన తర్వాత పూర్వము హింసకరుడను నేడు కృతజ్ఞత కల్గి యున్నాను. తన పరిచర్యకు పిలిచాడు. క్రీస్తు పాపులను రక్షించుటకై వచ్చాడన్న పౌలు, క్రీస్తు దాసుడన్నాడు.

క్రీస్తును నమ్మితే ఆయనతో జీవిస్తాము. క్రీస్తు ప్రేమ అందరికి చూపాలి. సువార్త ప్రకటించాలి. నేను వ్రాసిన పుస్తకము వ్రాసినది. పేరు మోసిన రౌడిగా ఆంజనేయులుపై ప్రయత్నం చేసారు. కొంతకాలం అస్వస్థతగా ఉండి అతని కుమార్తెను కిడ్నాప్ చేసారు. అరెస్ట్ చేసారు. రోడ్డుపై ఈడ్చుకు వెళ్ళి అరెస్టు చేసారు. ఈ రోజు నేను నా బ్రతుకు మార్చిన క్రీస్తును వేడుకొనుచున్నాను. 500రూపాయలు 5లక్షలు సొమ్ముకై కిరాయి హంతకులతో పాపాలు చేసాను. ఎవరైనా నన్ను రక్షించండని అడిగాక ఎవరూ నన్ను రక్షించుటకు ముందుకు రాలేదు. ఎవరైనా జాలి చూపరా అని ఏడ్చాను. పాప సముద్రంలో మునిగిపోవు సమయంలో క్రీస్తు చేయి చాచి లేవనెత్తారు. మేము హిందూ సాంప్రదాయంలోనే జన్మించాము. పూజలు చేసేవారము.

మా పని చేనేత వస్త్రాలు నేయుట మార్కండేయ గోత్రీకులము. శివ భక్తులము. జంధ్యము ఉండేది ప్రతి సోమ, శనివారం మడిగట్టికొని పూజలు చేసేది. నా తప్పులకై పోలీసువారు కనబడితే కాల్చివేయమని ఆర్డర్లు జారీ చేసారు. నేను దుర్మార్గుడనయితే రాజీవ్ గాంధిని చంపిన తీవ్రవాదులను 9 మందిని విశాఖ జైలులో నుంచగా వారు నన్ను కలిసినపుడు యేసే దేవుడని ఒప్పుకున్నారు. మా తండ్రి పేరు ప్రకాశరావు వి., తల్లి పేరు నాగరత్నము. మల్లేపల్లిలో మా నాన్న జీవించారు. నా తల్లి వూరు రాజమండ్రి. మా నాన్న బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయారు. ముగ్గురు అన్నదమ్ములలో చిన్నవాడుగా మా నాన్న ఉండేవారు. అన్న ఐ.వి.సి.లో పని చేసేవారు. టాంకు డ్రైవరుగా నుండేవారు. నాన్నను, అమ్మను నాన్న అన్నగారు విశాఖ పట్నం రమ్మని అక్కడ స్థిరపరచారు. కంపెనీ స్కూలు ప్రాంతంలో చిన్న యిల్లు నిర్మించుకున్నాము.

మా తల్లిదండ్రులకు 6మంది సంతానములో నుండగా తన అన్నయ్యపై ఆధారపడి జీవించుట కిష్టపడక మా నాన్న టాంకు డ్రైవరుగా ఉండేవాడు. నాన్న స్నేహితుల వల్ల త్రాగుడు అలవాటయిపోయి రాబడి యింట్లో యిచ్చేవారు కాదు. ఓనరు రాజేశ్వరరావు నా తల్లితో నా తండ్రి ఉద్యోగం తీసివేస్తాననగా నా తల్లి ఆయన కాళ్ళు పట్టుకొని పెద్ద కుటుంబము ఎలా బ్రతుకగలము? దయ చూపమనగా ఒక్క

అవకాశమిస్తాను. అదే లారీలో క్లీనరుగా పనిచేయమనండన్నాడు. యేసును నమ్మినవారు గాని నమ్మని వారు గాని త్రాగుడు చెల్లాచెదరు చేస్తుంది. నా తండ్రి పిల్లలను ప్రేమగా చూచేవాడు. నా తల్లి యింట్లో వ్యాపారం చేసి పోషించేది. అన్నయ్యలు పెయింటింగు పని చేసేవారు. 8మందికి యిల్లు సరిపోయేది కాదు. రోడ్డు పక్క పండుకొనే వారము. మేము పాలపేకట్టులు అమ్మేవారము. చాల స్వల్పంగా డబ్బు వుండేది. అక్కడ షాపు శుభ్రం చేస్తే డబ్బు యిచ్చేవారు. తల్లి పాచి పని చేసేది. తల్లి మిగిలిన అన్నం తెచ్చి యింటికి తెచ్చి ముద్ద పెట్టేది. తిని వచ్చానని అబద్ధాలాడి మంచినీరు త్రాగేది. బియ్యం నప్పు చేసికొని అన్నంలో కారం వేసి తినేవారము. అరటిపండ్లు పాడయినవి తెచ్చి తినేవారము. తల్లి ప్రేమ గొప్పది. పిల్లలకు వాంతి వస్తే రెండు చేతులు పట్టి ఆదుకొని పెంచు ప్రేమ గలది అన్ని ప్రేమలో స్వార్థం ఉంది. యేసు చూపిన ప్రేమలో స్వార్థం లేదు.

అపొ. 10:36లో యేసు అందరికి ప్రభువు. నేను 10వ తరగతి చదువుతుండగా బాగా చదువుకోవాలని ఉండేది. గతంలో టీ కూడా అలవాటు లేదు. పరీక్షలు వ్రాసాను గాని ప్రశ్నలకు టీచరుకు జవాబు చెప్పేవాడిని. టీచరు నా రిజల్టు కనిపెట్టగా నా నంబరు కనబడలేదు. నా పేపరు మార్చారేమోనన్నాను. ట్యూషన్ చెప్పిన టీచరు బాధపడ్డారు. అన్ని ఫెయిలు అయ్యాను. సోషలులో 40 మార్కులు వచ్చాయి. ఎలాగైనా పాస్ అవుతానన్నాను. స్లిపులు పెట్టి వ్రాసాను చదివి వ్రాయడమే సుళువు. చిన్న ఉద్యోగంలో పార్ట్‌టయిములో చేరాను. పదవ తరగతి తిరిగి వ్రాయ దలచాను. బాక్సింగ్ క్లబ్‌లో చేరాను. నేను వెళ్ళి పరీక్షలలో బూటులో స్లిప్పులు పెట్టి వెళ్ళి వ్రాయదలచాను. పదవ తరగతిలో పాస్ అయ్యాను. శివ చదువుతావా? అని ఆ బాక్సింగ్ యజమాని అడిగాడు. స్టేటులో బంగారు పతకం సంపాదించాను. నన్ను ఊరేగించారు. నా నడక మారింది. పుస్తకాల సంఖ్య మారింది. చాల గుర్తింపు పొందాను. నమస్కారము కూడా పెట్టారు. నేను కాలేజీలో ఒక అమ్మాయి ప్రేమలో పడ్డాను. పోటీలో బ్రాంజ్ మెడల్ వచ్చింది. ఆర్మీలో హవల్దార్ పోస్టు యిచ్చారు. నా తల్లిదండ్రులను పోషించాలని ఆశించాను. ఆర్మీలో ఉండగా ఆ అమ్మాయి ప్రేమకై తిరిగి విశాఖ వచ్చాను. కాలేజి 1992లో జాయిన్ అయ్యాను. నాకు రెడ్డి అనే స్నేహితుండేవాడు. మా ప్రిన్సిపాల్‌తో తిరుగుబాటు, ఆడపిల్లలపై అసభ్య ప్రవర్తన వల్ల గొడవలు జరిగాయి. చంద్రశేఖర్‌ను గట్టిరాడ్‌తో కొట్టగా ఆస్పత్రి పాలయ్యాడు. నిన్ను రౌడీలు చంపదలుస్తున్నారని ప్రిన్సిపాల్‌గారు పారిపోమన్నారు. చదువు సరిగా



సాగనందున పరీక్షలు వ్రాయలేక పోయాను. కొన్ని గొడవలలో డబ్బులిచ్చేవారు. నా జీవితం నాశనమవు తుందని అయ్యప్ప మాల వేయించారు. చాల గొడవల్లో పేరు పొందాను. నా పాపాలు క్షమించుట కార్యక్రమం చేయించారు. కిరాయి గొడవలు ఒప్పుకొనుట కారంభించాను. మంకీకేప్ వేసికొని కొందరిని చావగొట్టే వాడిని. వారిని చాల రకాలుగా బెదిరించేవాడిని.

నేను చాల కేసులలో చిక్కుకున్నాను. ఆ రోజున అమ్మ, నాన్నలను, తోబుట్టువులను అరెస్టు చేసారని తెలిసింది. గణేశ్ అనే స్నేహితునితో సినిమాకి వెళ్ళాను. గొడవల్లో ఒక విద్యావంతుడు మరణించాడు. చంద్రశేఖర్‌ని కర్రతో బాది గాయపర్చాను. అందరూ తిరుగుబాటు చేసారు. కాలేజీ సెలవలు ప్రకటించారు. చంద్రశేఖర్ 7 రోజులు కోమా నుండి తేరుకొని నన్ను చంపదలిచాడు. ఆ ఎదుటివారు అప్పటికే హత్యకేసులో నిందితులని తెలిసింది. ఆకుల ఆనందరావుకి కిరాయి యిచ్చి నన్ను చంపదలిచారని ప్రిన్సిపాల్ చెప్పినట్లు రాజమండ్రి పారిపోయాను. తర్వాత తర్వాత ప్రేమ వ్యవహారం వల్ల పరీక్షలు వ్రాయలేకపోయాను. ఆ రోజుల్లో రామకృష్ణారెడ్డి అప్పటికే రౌడీషీటరుగా నుండేవాడు. ప్రతినెల ఆర్థిక సహాయం చేస్తానని శివా గ్యాంగును పోషించేవారు.

అమ్మ, నాన్న పూజలలో దింపాలన్నారు. నాకు శాంతి లేదు. ఎన్నో కిరాయికి డబ్బులు తీసికొని చావగొట్టి బెదిరించేవాడిని. నాకు భయపడి ఎవరూ కంప్లైంటు యిచ్చేవారు కారు. పాత డైరీ ఫారంలో అన్నయ్యల దగ్గర నేను ప్రేమించిన అమ్మాయిని చూడాలని అక్కడికి వెళ్ళేవాడిని. 1994 ఫిబ్రవరిలో క్రికెట్ ఆడు స్థలంలో గొడవలు జరిగాయి. మేము ఒక క్లబులో చేరి యున్నాము. రెడ్డిపాల్లెం వాస్తవ్యులు కుటుంబంలో యవ్వనస్తులు శివ కారణమని నన్ను కొట్టాలని ప్రయత్నించారు. నేను అన్నయ్యల యింటికి వచ్చినపుడు ఆదివారము బస్సు దగ్గరనుండగా నాగూరు అనే స్నేహితుడు నీవు స్త్రీలతో అసభ్యంగా ప్రవర్తించావన్న నెపంతో నన్ను చంపదలిచారు. యిద్దరం ఒక బస్సుస్టాపుకు చేరాము. లంకా శ్రీను అదే మాట చెప్పాడు. నాకు తోడున్నారని ధైర్యంగా ఉన్నాను. ముగ్గురము వెళ్ళి వారిల్లు చేరాము.

జరగబోయే స్థితి నాకు తెలియదు. ఎవరో ఎదుర్కొంటున్నారని తెలిసికోలేదు. నాపై గునపము విసిరారు. నా స్నేహితులు పారిపోయారు. ఎం.బి.ఎ.చదివే కుర్రాడు 1994 ఫిబ్రవరి 20వ తారీకున రాగా నాకు భయంతో ఎడమ చేయితో, యిద్దరిని గాయపర్చాను. గొడవలు జరిగినపుడు గాయాలతో కూలిపోయాను. నేను బస్సు

ఎక్కి వేరే ప్రాంతంలో ఎల్లారెడ్డిని చేరాను. గతంలో గణేశ్ యింటికి వెళ్ళాము. ఆ గొడవలలో ఎం.బి.ఎ కుర్రాడు చనిపోయాడు. నన్ను నేరస్తునిగా అర్ధనగ్నంగా రోడ్డుపై ఈడ్చుకొని వెళ్ళారు. నన్ను 14 రోజులు విశాఖ పట్నంలో 6 సెక్షన్లల్లో నేరాలు మోపి జైలులో నుంచారు. ఆ రోజు సెంట్రల్ జైల్లో ఒక్కొక్కరికి గది యిచ్చారు. ఆకలితో వున్నాను. ఉదయాన్నే రామకృష్ణారెడ్డి కూడా నాతో జైలులోనే ఉన్నాడు.

ఈ రోజు ఆదివారం మంచి తిండి వస్తుందని ఆశించాము. ఈ రోజు మాంసంతో భోజనం వస్తుందని ఆశించాను. నా గదికి వెళ్ళి భోజనం పెట్టబోయేసరికి బూటుకాలు శబ్దం వినిపించింది. 80 మంది ఎదురుగా ఉన్నారు. రాధాకృష్ణరెడ్డిగారు మమ్ములను కొట్టాలని నాకు ఎక్కువ శిక్ష వేయండన్నారు. శివ కోసం ఎదురు చూస్తున్నానని నన్ను కనుగొనుటకు వెదికాడు. ఏం చేయదలచారో అది చేయండన్నాను. తీవ్రంగా కొట్టారు. ఫిబ్రవరి 27 తేది స్పృహ కోల్పోయాను. చర్మం చిట్లింది. తల్లిదండ్రులకు మంచి పేరు తేలేదు. ఆ రాత్రి మరణించాలని తలంచాను. ఊరికి మంచి పేరు కూడా తేలేనని కరంటువైరు కోసం వెదికాను. మరణవాంఛతోనే గడిపాను. ఉరివేసికుందామని తలంచాను.

యిర్మియా 1లో తల్లి గర్భంలో ఉండగా ఎరిగియున్న దేవుడు నన్ను చూచాడు. మరణము దూరమైంది. డాక్టర్లు వచ్చి ఇంజక్షను వేసారు. ఆ జైలులో శివ భక్తుడిగా సోమవారాలు 90సార్లు శివుని విగ్రహము ముందు తిరిగాను. నాకు నా బృందానికి బెయిల్ యివ్వరాదన్నారు. నా తల్లి స్కూలులో ఆయాగా ఉండి, అప్పు చేసి, లాయరు పేరును కనుగొని 30వేలు కట్టినా బెయిలు రాలేదు. ఏదీ ఫలించలేదు. ఒక్క సంవత్సరం గడిచింది. ఒక గది యిచ్చారు. ఖైదీలతో పని చేయించేవారు. పుస్తకాలు జైలులో ఉండగా చదువుకుంటూ వుండగా వేద వ్యాసుని పుస్తకము చదివాను. ఆదివారం క్రైస్తవులను ప్రార్థించకుండా అడ్డగించేవాడిని.

నేను మేస్త్రీగా ఉండేవాడిని. నా తల్లి నన్ను బెయిలు తేవాలని రాజకుమార్ లాయరును సంప్రతించింది. ఒకడు చనిపోయి మరొకరు ప్రాణాపాయములో నున్న పొరపాటులో ఉన్నాడు అని లాయరుతో అరచి గోలపెట్టి బ్రతిమిలాడింది. వెళ్ళిపో సాక్ష్యాధారాలు లేకుండా చూచుకో అన్నాడు రాజకుమార్గారు. ఎవరూ బెయిల్ యివ్వకపోయినా యేసు న్యాయాధిపతి చేయగలడని నా తల్లితో చెప్పారు. నా తల్లి వెళ్ళి విగ్రహాలన్ని పారవేసింది. యేసు మాట్లాడారు. మీ అన్నను బయటకు జైలునుండి తెప్పిస్తాడు అన్నది. క్రైస్తవులను బాధిస్తూనే ఉన్నాను. "అన్నా క్రైస్తవులను హింసించుట తగదు. దేవుడు నిన్ను పట్టుకుంటాడు. దేవుడు చెప్పాడని తెలియజేసాడు.



నా తల్లి క్రైస్తవ లాయరును నమ్మింది. అదేరాత్రి, నా కుమారుడా బైబిలు గ్రంథము తీసి చదువుము అని స్వరం స్పష్టంగా విన్నాను. కుడిప్రక్క తెల్లని వెలుగు, 10 సూర్యకాంతుల వెలుగు, అరచేయి అడ్డుపెట్టి చూచాను. నేను ఒక భూతమని తలంచాను. ఆ గ్రంథములో తెల్లని కాగితముపై నల్లని అక్షరాలు స్పష్టంగా చూచాను. అది బైబిలు వాక్యముగా గ్రహించాను.

మత్తయి 9:9-13 లో వ్రాయబడింది. క్రీస్తు మత్తయితో సేవకు పిలిచాక సుంకరితో పాపులతో నున్నాడని వ్రాయబడి యున్నది. 1995 ఫిబ్రవరి సమయంలో తెల్లవారి 4 గంటలయింది. నేనెపుడలా ఈ మాటలు వినలేదు. క్రైస్తవులు వున్నారు గనుక, ఖైదీలు లెక్క చూస్తారు. ఒక క్రైస్తవునితో మత్తయి ఉందా తీసికొనిరా, అన్నాను. ఎరుపు అట్ట పుస్తకాన్ని యిచ్చాడు. మత్తయిలో 9 అధ్యాయము చదివాను. ఆ రాత్రి జరిగినది చెప్పగా ఆయన క్రీస్తు అన్నాడు. మోకరించి ప్రార్థించుట నేర్పారు. నాకు తెలియకుండా తల్లి క్రీస్తును గూర్చి నాతో చెప్పదలిచింది.

యెష 65:1,2లో నేను ఎరుగనివారికి నేను దొరికానన్నారు. నా తల్లి సెలవులు లేవంది. ఒక అడ్రసు యిచ్చాను. నా కోసం సహాయము కోరాను. నా చదువు కొనసాగించాను. బి.ఎ. వరకు చదివాను. డ్యూటీలో నీవు చాల దుర్మార్గుడవు. కానీ క్రీస్తును నమ్మావు. చాల సంతోషము అన్నాడు. తగిన సమయంలో అమ్మ రాలేదు. ఆ సెంట్రీ మా అమ్మ యింటికి వెళ్ళగా అందరూ క్షేమమని చెప్పారట. అక్కడ 10వేలు అప్పు అడిగి తీసికొని హైదరాబాదు వెళ్ళి నేను యిచ్చిన అడ్రసు యిచ్చిన వారిని కలుసుకోవాలని ప్రయత్నించింది.

ఒక వ్యక్తి నిరంజన్ గారిని కలిసికోమని నా తల్లితో చెప్పాము. ఒక డ్రైవరు నీవు నా యింటికి రమ్మన్నాడు. నా డబ్బు తీసికోవాలని యోచించాడని చెప్పి వుంటాడని ప్రార్థించి లూకా2:8లో దేవదూతలు భయపడకుడని చెప్పినట్లు జ్ఞానులకు నక్షత్రం దారి చూపినట్లు తెల్లని బాలుడు కన్పించగా ఈ అడ్రసుకు తీసికొని వెళ్ళుచూ మాట్లాడాడట. ఆ బాలుడు 1995 ఏప్రిల్ 25వ తేదీ నీవు ఎక్కడ నుండి వస్తున్నావు అని ఒక గృహం దగ్గర ఆపి నీవు రా అన్నాడట. నీ పని సఫలమై నీ కొడుకు విడుదల అవుతాడని చెప్పాడట. ఆ బాలుడు చెప్పినట్లు కిటికీ తెరువబడింది. నిరంజన్ రెడ్డిగారు మాట్లాడారు. శివ తల్లివా అని చెప్పి ప్రశ్నించాడు. ఎవరూ తేలిగ్గా రాలేదు అని ప్రశ్నించగా ఒక బాలుడు చూపిచ్చాడు. అక్కడ ఏ బాలుడూ కనబడలేదు. రాత్రి 12గం. అయింది.

ఆయన 2వేలు తీసికొని 8వేలు తీసికొని వచ్చి నాతో చెప్పగా క్రీస్తు బాలుని రూపంగా సహాయపడ్డాడు. విశాఖపట్నంలో ఎవరూ శీనును అంగీకరించుట లేదు. 200కి.మీ దూరంగా ఉండాలని 2 వేల రూపాయలకు బెయిలు మంజూరు లభించింది. రాజమండ్రిలో పోలీసు స్టేషన్‌లో రోజూ సంతకం పెట్టేవాడిని. ఆదివారం చర్చికి వెళ్ళేవాడిని. తిరిగి విశాఖపట్నం తిరుగవచ్చునన్నారు. నాకు పాత రోత అలవాట్లు ఆరంభమయ్యాయి. నా జీవితంలో ఆంజనేయులు, ముగ్గురు అమ్మాయిలు 1996 జనవరి 26వ తేదీ వారింటికి వెళ్ళాను. భోజనం చేస్తూ వుండగా ఎల్.ఐ.సి. ఏజెంటు వెనుక కుమార్తె ఉంది. ఎవరూ అని అడిగారు. వెంటనే అమ్మాయి ఏడ్చింది. ఆంజనేయులు నాపై కేసు పెట్టారు.

నన్ను కాల్చి వేయమని ఆర్డరు యిచ్చారు. ఎవరూ ఆదుకోలేదు. మరొక కేసులో నన్ను యిరికించారు. నా కొరకు టి.విలో ప్రకటించారు. ప్రభువా నీవు చేసిన మేలు మరిచాను. నన్ను చెరసాలకు క్షేమంగా తీసికొని వెళ్ళమని ప్రార్థించాను. అక్బరుగారు నన్ను సమర్పిస్తానని వాగ్దానమిచ్చి నన్ను కారులో యవ్వనస్తుల మధ్య కూర్చోపెట్టారు. ఆపత్కాలంలో ప్రార్థించాను. కోర్టులో కూర్చున్నాను. శివను నేనే అన్నాను. నీవు ప్రక్కకు వెళ్ళు అన్నారు. ఆనంద్ అనే కానిస్టేబులుని చూచి కేక వేసాను. తిరిగి జైలు పాలయ్యాను. నా ముఖంపై ఉమ్మివేసి చనిపోవలసిందన్నారు. బైబిలు చదువుటకారంభించాను. మరలా ప్రభువు స్వరం విన్పించింది. 1996మేలో జైలులో బైబిలు చదివి ప్రార్థించేవాడిని. నాకు ఓటు హక్కుకై ప్రార్థించాను. నా దగ్గర ఉన్నపాటున నన్ను అధికారి పిలిచాడు. పరలోక ప్రార్థన చేసికున్నాను. సూపరింటెండెంట్ యింటికి వెళ్ళాను. నా చేతికి కవరు యిచ్చారు. నాపై అప్పటికే రెండు కేసులున్నాయి.

1996 మే నెలలో ఆ కవరు చూచాను. 858 ఖైదీలలో నాకు ఓటు హక్కు యిచ్చారు. అద్భుతంగా జరిగింది. వంకా శివకుమార్ అని నా పుస్తకము 42వ పేజీలో వ్రాసాను. యిది జరిగితే క్రీస్తుకు సాక్షిగా ఉంటానని వాగ్దానం చేసుకున్నాను. రామకృష్ణగారు యింతవరకు జైలులో ఓటు వేసిన వాడివి నీవే అన్నాడు. తండ్రి కూడా క్రీస్తును నమ్మాడు.

నా చెల్లి గర్భంలో శిశువు కదులుట లేదన్నారు. నా స్నేహితుడి భార్య బి.ఎస్.సి నర్స్ బిడ్డ లోపల చనిపోయింది మృత శిశువు వుందని తెలిసి అమ్మ ప్రార్థించింది. నా చెల్లికై ప్రార్థిస్తానన్నాను. అంతా ఆశ్చర్యపడ్డారు. ప్రభువా నీవు వైద్యుడవు. నీకు అసాధ్యము ఏదీ లేదు. దేవదూతలు కాన్పు చెయ్యాలని ప్రార్థించాను. ఆ నర్స్



క్రైస్తవురాలు. కేరళ సిస్టర్లు చూచినపుడు గర్భంలో బిడ్డ గంతులు వేసాడు. సునీలు దగ్గర మేకప్‌మేన్‌గా నా చెల్లి భర్త పనిచేసే వాడు. తల్లి బిడ్డ క్షేమముగా ఉన్నారు. భూమి ఆకాశమును తల్లక్రిందులు చేయువాడు మన దేవుడు.

2 కొరింథీ 5:17 – "ఎవడైన క్రీస్తులో ఉంటే వాడు నూతన సృష్టి. నేడు నాలో క్రీస్తు ఉన్నాడు. ఎంత పాపి అయినా క్రీస్తు ఉంటే నూతన సృష్టిగా మారగలరు. యిట్టి మార్పు క్రీస్తు యిచ్చారు. ఎందరో మారుమనస్సు పొందుచున్నారు. నా కేసు విచారణ ఆరంభమయింది. అందరూ చూస్తూ వుండగా మోకరించి క్షమించమని అడిగాను. కాలితో తన్నారు. యేసును నమ్మాను. ప్రాణభిక్ష పెట్టండి అని అడుగగా నా కొడుకు చనిపోతూ శివను వదిలిపెట్టవద్దు అన్నాడు అప్పలకొండగారు బోనులో నిలిచాడు. నేను ప్రార్థన చేస్తూనే ఉన్నాను. నా పేరులో టీము అంతా వున్నారు. నా కొడుకుని పొడిచిన వారు వీరిలో లేరన్నాడు. జడ్జి ఆశ్చర్యపడ్డాడు. 18–24 మందిలో 7మంది ఉన్నారు. అతనికి 8 కత్తిపోట్లు ఉన్నాయి. నీకు సిగ్గు లేదా భయపడ్డావా అన్నారు చిన్నబ్బాయికి 3 కత్తిపోట్లున్నాయి. నాకు తెలియదు ఎవరు పొడిచారో తెలియదు. మరుసటి రోజు నన్ను క్షమించిన వ్యక్తికి దేవుడే నోరు నొక్కి నన్ను రక్షించాడు. రాజీవ్‌గాంధీని చంపినవారు 1996 నవంబరు 26తేదీ వారి కొరకై ప్రార్థించాను. విశాఖలో వారితో ఉన్నాను. సెప్టెంబరులో కల వచ్చింది. 3సం. శిక్ష వస్తుందన్నాను. నీవు చెప్పిన విధంగా జరిగితే క్రీస్తును నమ్ముతామన్నారు. వారిలో ఒకడు నన్ను తిట్టారు. కన్నీరు కార్చాను, ప్రార్థించాను. నేను దూరంగా ఉండేవాడిని. వెంటనే ఆనందముతో కేకలు వేసారు. శివా, మీ దేవుడు గొప్పవాడు అన్నారు. నన్ను అభినందించారు. ఏ జైలులో యావజ్జీవ శిక్షలో ఉన్నానో అదే జైలులో సాక్ష్యము 121పేజీలో వ్రాసాను. అధికారులతో కూర్చొని సాక్ష్యం చెప్పాను. ఏ పూరి గుడిసెలో కష్టించి పని చేసానో 2005లో కొన్ని లక్షలు ఖర్చు పెట్టి 3 అంతస్తుల మందిరము దేవుడిచ్చాడు. యేసు గొప్ప దేవుడు. నమ్ముట నీ వలనైతే నమ్మువారికి సమస్తము సాధ్యమే.

నేను పెండ్లి చేసుకున్నాను. ముగ్గురు బిడ్డలు కలిగారు. పరవస్తు గారిని పిలిపించి సంఘం ఆరంభించాము. 80మందిలో 67మందికి బాప్తీస్మమిచ్చాను. గతంలో బాధపడిన ప్రజల మధ్య సేవ చేస్తూ సాగి పోతున్నాను. యేసే నిజరక్షకుడు. నా కొరకు ప్రార్థించండి. దేవుని కృప మీతో ఉండును గాక. ఆమేన్.

## 11. దైవ భక్తి గల తల్లిదండ్రుల పెంపకములో క్రీస్తును సేవించు మెళకువలను పొందినను క్రీస్తే దర్శించి సేవకు పిలిచి దీవించారు.

బ్రదర్ ఇమ్మానుయేలు
ఫోన్ : 94407 11133

**"నాకు మొఱపెట్టుము నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహించలేని గూఢమైన సంగతులను తెలియజేసెదను" – యిర్మియా 33:3**

**పరిచయం:**

ప్రభువు నామమునకు స్తుతి మహిమ కలుగును గాక.

నా పేరు ఇమ్మానుయేల్ జయరాజ్ భక్తి కలిగిన కుటుంబంలో జన్మించాను. మేము 6 మంది సంతానము మేము అందరము జన్మించక పూర్వమే నేను నా ఇంటివారు యెహోవాను సేవించెదమని నిబంధన చేసుకున్నారని



నా తల్లిదండ్రుల ద్వారా తెలిసింది. నిష్టతో భయభక్తులతో మమ్ములను పెంచారు. రోజు ఉదయం సాయంత్రం కుటుంబ ప్రార్థనలు జరిగేవి. కనీసం 3 పాటలు పాడుకునేవారము. నాన్నగారు వాక్యం చదివి చెప్పేవారు. అందరము ప్రార్థించిన తరువాత నాన్నగారు ఆఖరి ప్రార్థన చేసి ముగించేవారు. ప్రతి కూడికకు బైబిలు పఠనము ఉపవాస ప్రార్థనలు అందరము 8 మందిమి కలిసి జరుపుకునేవారము. మేము వెళ్ళు మందిరము దూరంగా ఉండేది. 3 కి.మీ నడిచేవారము. కొన్నిసార్లు జట్కా బండిలో వెళ్ళేవారము. తిరిగి రాగానే మరలా కుటుంబ ప్రార్థన ఉండేది. వ్యక్తిగత ప్రార్థన వాక్య క్రమము పాటించే వారము. మా ఇంటికి తరచూ దైవజనులు వస్తూండేవారు. వారు సామాన్యంగా అడిగే ప్రశ్నలేమనగా బాబు మీరు మారుమనసు పొందారా అని అడిగేవారు పొరపాటున లేదని చెప్తే కూర్చోబెట్టి బైబిలు పాఠాలు చెప్పేవారు. పొందాము అని చెప్తే ఎలా పొందావు అని అడిగేవారు. 2వ తరగతిలోనే రక్షణ పొందినందుకు తల్లిదండ్రులు అభినందించేవారు. వేశ్యలైనా దేవుని రాజ్యంలో ప్రవేశించవచ్చు గానీ వేషధారులు ప్రవేశించుట దుర్లభమని దైవజనుడు చెప్పాడు నా హృదయానికి తాకింది. శత్రువు నాకు పదే పదే గుర్తుకు చేయగా బాధ కలిగేది. కర్నూలు మందిరానికి వెళ్ళేవారము



అక్కడ దైవజనులు అందరిని మారుమనసు పొందారా అని అడిగేవారు. నా పక్కన యం.ఎ చదివిన వ్యక్తి కూర్చున్నాడు ఆయనను అడుగగా లేదన్నాడు. అరె నీకు సిగ్గు లేదా చిన్నవాడు చిన్నపుడే మారుమనసు పొందాడు అని చూచావా అన్నాడు. నా మనసులో గలిబిలి లేచింది. అందరికి అబద్ధం చెప్పి మోసం చేస్తున్నానన్న భావనతో నిద్ర లేని రాత్రులు గడిపాను. 1979 మే 3వ తేది 3 గంటల ప్రాంతంలో 8వ తరగతి చదువుతున్నాను నరకమే నా గతి అని తలంచగా గోడపై వాక్యం కనిపించింది.

ఇప్పుడైనను మీరు ఉపవాసముండి కన్నీరు విడుచుచు దుఃఖించుచు మనఃపూర్వకముగా తిరిగి నాయొద్దకు రండి. ఇదే యెహోవా వాక్కు

మీ దేవుడైన యెహోవా కరుణావాత్సల్యములుగల వాడును, శాంత మూర్తియు అత్యంత కృప గలవాడునై యుండి, తాను చేయనుద్దేశించిన కీడును చేయక పశ్చాత్తాప పడును గనుక మీ వస్త్రములను కాక మీ హృదయములను చింపుకొని ఆయనతట్టు తిరుగుడి. యోవేలు 2:12–14.

ఒకవేళ ఆయన మనస్సు త్రిప్పుకొని పశ్చాత్తాపపడి మీ దేవుడైన యెహోవాకు తగిన నైవేద్యమును పానార్పణమును మీకు దీవెనగా అనుగ్రహించును; అనుగ్రహింపడని యెవడు చెప్పగలడు?

నా ప్రశ్నలకు జవాబు లభించింది. అదే నా రక్షణ అనుభవ దినము 1982 సం॥లో హెబ్రోను యవ్వనస్థుల కూడికలో బాప్తిస్మం గురించి తెలిపారు. అది దేవుని సంకల్పమన్నారు. 1982లో బాప్తీస్మం పొంది సాక్ష్యమిచ్చాను.

నీవు కుడికి గానీ యెడమకు గానీ తొలగరాదు. యెహోషువ 1:7 ఇది వాగ్దానమా? ఆజ్ఞనా? అని ప్రశ్నించాను. మా తల్లిదండ్రులు పదవి విరమణ తరువాత సంపూర్ణంగా సేవ చేయు సమయంలో వారు ఎదుర్కొనే నిందలు అవమానాలు బాధలు అన్నీ వారితో సన్నిహితంగా ఉంటూ గమనించాను. ఇంటరులో మరలా అదే వాగ్దానం నాకు వచ్చింది. ఆ దినాల్లో గుంతకల్లులో నివసించేవారము. నా పేరు ఉద్యోగ ప్రయత్నాల్లో అనంతపురంలో నమోదు చేయవలసి వచ్చింది. ఆ రాత్రి మందిరంలో పండుకొనదలిచాను. నన్ను చూచి చాలా ఆనందంతో ఆహ్వానించి ఈ దినం సాక్ష్యమివ్వాలన్నారు.

యిర్మియా 6:16 మార్గములలో నిలిచి చూడుడి మీ ప్రాణములకు విశ్రాంతి

కలుగును నీ శ్రేష్టమైన వాగ్ధానంకై వందనాలు అని ప్రార్ధించి వారి తల్లిదండ్రులు తోబుట్టువులు పోవు మార్గంలో నడిపించమని ప్రార్ధించారు.

డిగ్రీలో మమ్ములను పిలిచినవాడు నమ్మదగినవాడు. ఆ వాగ్ధానం మరలా వచ్చింది. యిర్మియా 1:20 వారు నీపై యుద్ధం చేయుదురు గానీ విజయం పొందజాలరు.

5వ వచనంలో బాలుడను శక్తి చాలదని అనవద్దు. నిన్ను ఏర్పరచుకున్నాను అని చెప్పారు. డిగ్రీ ఆఖరి సంవత్సరం వేరే ప్రాంతంలో ఉండి చదువవలసి వచ్చింది. విద్యార్ధులు గ్రూపులుగా సేవ చేస్తూ అందరు కలిసి సంతోషించేవారు యాకోబు 3:1 మీలో అనేకులు బోధకులు కాకుండుడి. అని చెప్పాను.

నాకన్నా తెలివిగా బోధకుడిగా ఉండనవసరము లేదు. సాక్షిగా ఉండు అన్నాడు నీ నోరు బాగుగా తెరువు నింపుతానన్నారు కదా నేను బాలుడనవద్దు అని జ్ఞాపకం చేశారు. ఆరంభంలో సాక్ష్యం చెప్పుట తరువాత వాక్యం చెప్పుట నేర్పారు. బి.ఎ.లో 87% వచ్చింది. యం.ఎ ఎంట్రన్స్ రాశాను. నాన్న గారికి బదిలీ అయింది. మందమర్రి అడ్రస్ పోస్టుమెన్‌కు ఇచ్చాను. యంఎలో సీటు రాగా నేను హైదరాబాదు వెళ్ళాను. చేరవలసిన సమయం అయిపోయింది. బి.ఇడి కాలేజిలో సీటు వచ్చింది. తర్లుబాడులో చేరాను. ఇల్లు చేరాను. తర్లుబాడులో గుర్తింపు లేదన్నారు. దేవుడిలా అడ్డుపడితే సేవకు రావాలని ఆలోచన ఉందా? అనిపించింది. ఐ.టి.ఐలో చేరి ఉద్యోగం చేయాలని కోరాను. నేను బాగా ఆటలు ఆడేవాడిని. ఫాదరుతో మాట్లాడాను బోర్డు మెంబరుతో మాట్లాడతాను నీకు సీటువస్తుందన్నారు. సెలెక్ట్ అయ్యాను ఫీజు కట్టి సెలెక్టు కావాలి. స్నేహితుల ద్వారా డబ్బు పొంది గేటు లోపలకు పంపారు. నాకు చెప్పిన ఫాదర్ నీ సీటు వేరే వాళ్ళకు ఇచ్చామన్నారు. చాలా నిరుత్సాహపడ్డాను. వెంటనే నా వాగ్ధానం జ్ఞాపకం వచ్చింది.

కుడికి గానీ యెడమకు గానీ తొలగకుడి అనే మాటను బట్టి ఆలోచించాను. నా స్నేహితుడు కనిపించి నీకు ఉద్యోగం వచ్చిందన్నాడు గతంలో మెడికల్ రిప్రెజెంటివ్ పోస్టుకు అప్లై చేసి సహాయపడ్డాడు. నేను డిగ్రీ పూర్తి చేశాను మిగిలినవారు అర్హత కలిగి లేరు. లోపల ఉన్న అతను ముస్లిం మా ఇంటివారందరి గురించి అడిగాడు. మా ఇంటివారంతా క్రైస్తవులమే అని చెప్పాను. నీ కుటుంబీకులంతా ఆశీర్వదించబడినవారు అన్నాడు. వారు మంచి ఉద్యోగం ఎన్నుకున్నారు దేవుని సేవ



తక్కువ అనుకున్నావా? అని అడిగాడు. నేను లేచి వెళ్ళిపోదలిచాను. నీకంటె ముందు ఉన్నవారు ఉన్నారు అన్నాడు. 10 రోజులలో ఉత్తరం పంపుతాను అన్నాడు. ఇక్కడ కాదు వేరే ప్రాంతంలో రికమెండు చేస్తానన్నారు. మీరు నాకు ఉద్యోగం ఇవ్వాలనుకుంటే ఇవ్వండి వేరేది అవసరం లేదన్నాను. ఇంటికి వచ్చాను. దేవునికి ప్రార్ధన చేశాను. నేను దేవుని సేవ చేయుట నీ చిత్తమా అని అడిగాను.

నీవు నా సేవకుడవు నేను నిన్ను ఏర్పరచుకొని యున్నాను అన్నాడు.

నాకు బైబిలులో ఆ వాక్యం కనబడాలని ఆశించాను.

హగ్గయిలో నా సేవకుడవైన జెరుబ్బాబేలు నేను నిన్ను ఏర్పరచుకొని యున్నాను అని తెలిపాడు. 1989వ సంవత్సరంలో సంపూర్ణంగా సమర్పించుకున్నాను

నీవు నీ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠిత జనము, నీ దేవుడైన యెహోవా భూమిమీదనున్న సమస్త జనములకంటె నిన్ను ఎక్కువగా ఎంచి, నిన్ను తనకు స్వకీయజనముగా ఏర్పరచుకొనెను. ద్వితి 7:6

ఆ రోజు వాగ్ధానాలు నాతండ్రి సంఘంలో నేనే వ్రాయుట పరిపాటి. సేవ కొరకైన 7:6 వాగ్దానం నాకు వస్తే నేను నిన్ను వెంబడిస్తానని తీర్మానించు కున్నాను.

అన్ని వాగ్ధానాలు అందరు తీసుకున్నారు. నేను కోరిన వాక్యం రెండుసార్లు వ్రాయలేదు. దేవుని చిత్తంలో అదే కార్డు నా చేతికి చేరింది. దేవుని వాక్యం గ్రహించుటకు దేవుని సంకల్పమని నమ్మాను. కానీ నా అవసరతలు ఎవరు తీర్చగలరనే ఆలోచన ఉంది. నేను సంఘంలో వాయిద్యాలు వాయించేవాడిని 1990 జనవరిలో యవ్వనస్థుల కూడికకు యడ్వర్డ్ విలియమ్స్ గారు వచ్చారు. ఆయన రిబ్కా జీవితం వివరించాడు. రిబ్కా ఒక పరాయి మనిషితో ఎలా వెళ్తానన్నది. లాబాను ఎలియాజరు మాట్లాడు కొనుచుండగా విన్నది. నా యజమాని ధనవంతుడు పశు సంపద బంగారం కలిగినవాడు అతనికి ఒక్కడే కుమారుడు అని వివరిస్తాడు. పరలోకంలో తండ్రికి కుమారుడు ఉన్నాడు ఈ కుమారునితో వెళ్తావా అని ప్రశ్నించాడు. వెంటనే ఆఫీసు వద్ద చేరి చిన్న ప్రార్ధన చేసుకున్నాను. ఇమ్మానుయేలు అని పిలిచి నీవు మీ బావగారి సేవలో 15 రోజులు చేయమన్నారు. హెబ్రోనులో 15 సంవత్సరాలు గడిపాను. నన్ను నలుగగొట్టి సేవలో స్థిరపరిచారు. నా వివాహం ఆశ్చర్యకరంగా జరిగింది. నా

దగ్గర చిల్లిగవ్వ లేదు. ఫిబ్రవరిలో వివాహం కుదిరింది. నేను సేవ చేసే సంఘంలో వారికి ఆర్థిక స్థితి లేదు. నీవే పిలిచావు నీవే చేయాలన్నాను.

వివాహం ఘనంగా జరిగింది. ఖర్చులు పోగా 60 వేలు మిగిలాయి. ప్రభువు నా విషయంలో ఋజువు చేసుకున్నారు. బోధన్‌లో సరైన వసతులు లేవు తెలంగాణలో భజరంగ్ వాళ్ళ ప్రభావం ఎక్కువ. ఇంటింటి సువార్త చేశాము. చిన్న షెడ్ ఉండేది అది నిండిపోయింది. కూర్చునే స్థలం ఉండేది కాదు వారిని కూర్చోబెట్టడానికి మందిరం కొరకు ప్రార్థించాము.

జెకర్యా 8:15 ఈ కాలమున యెరూషలేమునకును యూదావారికిని మేలు చేయ నుద్దేశించుచున్నాను గనుక భయపడకుడి.

సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా సైన్యములకు అధిపతియగు యెహోవా మందిరమును కట్టుటకై దాని పునాదివేసిన దినమున ప్రవక్తల నోటపలుకబడిన మాటలు ఈ కాలమున వినువారలారా, ధైర్యము తెచ్చుకొనుడి.

మందిరమునకు పునాది వేసి ఆరంభించమని దేవుడే తెలిపారని తోచింది. 30×60 ప్లాను గీయించాను. 15 నుండి 20 లక్షలు కావాలి, పునాది రాయి వేసి భోజనాలు ఏర్పాటు చేయాలి.

నేను హెబ్రోను ఆఫీసులో పని చేయు వేళల్లో మేస్త్రీలుండేవారు. అతను మేస్త్రీగా మేము పనివారిగా పని చేసాము. 2 సంవత్సరాలలో చర్చి నిర్మాణం పూర్తయింది. దేవుని వాక్యం జ్ఞాపకమునకు వచ్చింది. నీ నోరు బాగా తెరువుము

నాకు మొఱ్ఱపెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను, నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును.

యిర్మియా 33:3

ఆ విధంగా మా అవసరాల లిస్టు రాసి అందరము ప్రార్థించేవారము.

స్లాబ్ వేయుటకు 3 లక్షల 50 వేలు అవసరమున్నది. మాకు సమీపంలో ఉన్న ఒక వ్యక్తి 13 లక్షలలో దశమ భాగం 1లక్ష 30 వేలు ఇచ్చాడు. ఇద్దరు నర్సులు 7, 8 లక్షలు రాగా దశమ భాగం ఇచ్చారు. ఎన్నడు దశమ భాగం ఇవ్వని వ్యక్తి ఒక లక్ష దశమ భాగం ఇచ్చాడు. లిఫ్ట్ మిషన్ చేసే వ్యక్తి వచ్చాడు నేను ఇస్తాను అన్నాడు.



ఒక వ్యక్తి 8500 ఇవ్వండి 30 మందికి భోజనం పెట్టాలన్నాడు సరే 6500 ఇవ్వండి అన్నాడు. రెండవ వ్యక్తి వచ్చి 5 వేల 500 లకు ఒప్పుకొని ఒక్క పూట భోజనం చాలన్నాడు. భోజనం పెట్టనవసరం లేకుండా దేవుడే సహాయం చేసారు. ఎన్నో పనులు చేసుకోవాలి. మంచి భోజనం ఇచ్చి తృప్తిపరిచాను. చివరకు 8 వేలు ఇవ్వగా చాలా కృతజ్ఞతతో నమస్కరించి వెళ్ళారు. ఇసుక విషయం అవసరం వచ్చింది. చర్చి పెద్దాయన సహకారంతో కలెక్టరు నుండి ఉత్తరాలు అందుకున్నాము. మాకు ట్రాక్టరు అవసరమయింది మా మందిరానికి వచ్చే వ్యక్తికి ట్రాక్టరు ఉంది. డీజిల్ పోయించి ట్రాక్టరు ఇచ్చాడు ఇసుక చాలా చవుక ధరకు వచ్చింది. మొత్తం 25 లక్షలు ఖర్చు అయింది. మందిరం బోధన్‌లో నిర్మించాము.

ఏ కలప ఉచితంగా కావాలంటే ఏమి అడుగగలము? టేకు కర్ర వాడాము అన్ని మంచి క్వాలిటీ కొనేవారము. ప్రతిచోట అద్భుతంగా మాకు సహాయం చేసారు. చర్చి ప్రతిష్ట సమయంలో ముఖ్యులు వచ్చారు. ఫిలిప్పుగారు అడిగారు. కడపకు నన్ను బదిలీ చేశారు. స్థలం కొరకు 4 వేలు వాడాము, 60 వేలకు పైగా దేవుడిచ్చారు. అక్కడ చర్చి నిర్మాణం తరువాత విజయవాడ బదిలీ చేశారు. ఆత్మీయమైన మందిరం కట్టబడు బాధ్యత మాకుంది. నా కుటుంబ జీవితంలో మంచి సహకారిగా మంచి విశ్వాసిని ప్రభువిచ్చారు. మొదటి కుమారుడు పుట్టినపుడు మా నాన్నగారు దేవునికి నిబంధన చేసిన రీతిగా బాబును సేవ కొరకు ప్రతిష్టించుకున్నాను. నాకొక కుమార్తె కావాలని అడిగాను. నా ప్రార్థన ఆలకించి కుమార్తెను ఇచ్చాడు. చెల్లి తలపై చేతులుంచి సేవ చేయాలని ప్రార్థించాడు. ఆశ్చర్యపడ్డాము. మరొక బాబును కూడా మాకిచ్చారు. మోషే అని పేరు పెట్టాము. మేము మా బిడ్డలు దేవుని సేవలో కొనసాగునట్లు మా కొరకు ప్రార్థన చేయండి.

దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్.

## 12. బయెర్షేబా సహవాసంలో విశ్వాసిగా స్థిరపరచి రక్షణ ద్వారా తన కుమార్తెగా స్వీకరించిన క్రీస్తుకు స్తుతి. ఆయన సేవలో స్థిరపరచి నోరు బాగుగా తెరచి నింపుతున్నారు.

**సిస్టర్ నేష కుమారి**
**ఫోన్ : 9652033079**

**"మీరెవరిని సేవింప కోరుకొనినను నేనును నాయింటివారును యెహోవాను సేవించెదము అనెను" – యెహోషువ 24:15**

**పరిచయం:**

ప్రభువు నామములో మీకు వందనములు.

ప్రభువు నన్ను రక్షించి విద్యార్థినిగా ప్రభువు నన్ను ఎలా వాడుకున్నారో తెలుపు సాక్ష్యము ఆత్మీయంగా బలపరచి ఇతరుల ఆత్మీయ అభివృద్ధి కొరకు నన్ను వాడుకోవాలని ప్రార్థిస్తూ ఆరంభిస్తున్నాను.



నా పేరు నేషా కుమారి అరవం పేరు. తెలుగులో ప్రియ కుమారి అని అర్థం. మా కుటుంబంలో 5 మంది సభ్యులం ఉండేవారము. వారి పేర్లు లక్ష్మి నారాయణ మూర్తి, షణ్ముక కుమార్, గణష్ బాబు, ఇలా దేవుళ్ళ పేర్లు ఉండేవి. నాకు నోరు తిరుగని పేర్లు పెట్టారని అడిగేదానిని. నా పేరు అర్థం నాకు తెలిసేది కాదు. హిందూ కుటుంబంలోనే జన్మించాను. ఆ పేరు బైబిలులో పేరని తెలిసింది. బాల్యంలో అమ్మ పూజలు చేసేవారు. నాకు దేవుడంటే భయం భక్తి ఉండేది. దేవుని కొరకు జీవించాలని ఆశించేదాన్ని. భక్తి సినిమాలు చూసేదాన్ని. దేవాలయాలు దర్శించుకునే దానిని. వినాయకుని గుడికి వెళ్ళి పూజించి బొట్టు విభూది పెట్టుకొని పుస్తకాల్లో దాచుకునేదాన్ని. స్కూలుకు వెళ్ళే దారిలో నవగ్రహాలకు ప్రదక్షిణ చేసేదాన్ని. దారిలో ఆ గడ్డి తెంపుకొని పుస్తకాల్లో దాచుకునేదాన్ని. మూఢనమ్మకాలుండేవి. పండగ సమయంలో నాన్న చుట్టు చేరి మూడు నామాలు పెట్టించుకొని చాలా ఆహ్లాదంగా గడిపేవారము. మేము రైల్వే కాలనీలో ఉండేవారము. పండుగ సమయాల్లో మంచి ఆహార పదార్థాలు తిని సినిమాకు వెళ్ళి ఆనందించేవారము. మాకు పెద్ద తోట ఉండేది. బంతి పూలు, మల్లెపూలు



ఉండేవి. దండలు కట్టి దేవాలయాల్లో అలంకరించేదాన్ని. పూజా సామాన్లు చింతపండుతో తోమి శుభ్రపరిచేదాన్ని. పసుపు కుంకుమ పెట్టి ముగ్గులు వేస్తూ ఆనందించేదాన్ని. తల స్నానాలు మంచి వస్త్రములతో దేవాలయం దర్శించేదాన్ని. నిజమైన సృష్టికర్త తెలియదు వినాయకుడు బ్రహ్మచారి చదువు ఐశ్వర్యం ఇచ్చువాడనే స్వార్థంతో ఉండేదాన్ని మనిషి కొంత కాలం జీవించిన తరువాత ఎక్కడికి వెళ్తాడు అనే ప్రశ్నలు నాలో ఉండేవి. నేను ఉన్నత స్థానంలో ఉండాలనే కోరికలు ఉండేవి. ఎవరితో ఎక్కువగా మాట్లాడేదాన్ని కాదు. నేష అంటే పిల్లి అని పేరు పెట్టారు. డిగ్రీ 2వ సంవత్సరం వరకు అలాగే ఉండేదాన్ని. మా నాన్నగారు పని చేస్తూ త్రాగుడు వ్యసనానికి బానిసయ్యారు. మా అక్క చాలా ఆనందంగా ఉండేది కానీ నా స్థితిని బట్టి చాలా బాధగా ఉండేది. అమ్మ ఎదురు ప్రశ్నించగా చాలా గొడవ పెట్టుకునేవారు. ఆ స్థితిలో నాకు వేదనగా ఉండేది. నాకు వేదనగా ఉండేది నాకు బాధలెందుకు? మరణిస్తే మంచిదని తోచేది. బాధలు అమ్మ తట్టుకోలేక పోయారు. చెన్నై దగ్గర పల్లెటూరు అమ్మమ్మ ఊరికి వెళ్ళేది. నాన్న తన ఉద్యోగం చూచుకునేవారు. అక్క తమ్ముళ్ళు నాన్న దగ్గరే ఉండేవారం. నాకు బాధ ఉన్నపుడు తోటలో పూలతో మాట్లాడేదాన్ని. చీమలను గమనించి వాటికి బియ్యం వేసేదాన్ని. 1986 జనవరి 1 తేది దేవాలయంలో విగ్రహాలను మొక్కుతూ దేవుడికి ప్రాణం లేదు నాతో మాట్లాడుట లేదని నన్ను ఓదార్చేది లేదని ఎవరూ ఏమి అడుగుట లేదని ఆలోచనలు లోపల చెలరేగాయి. గుండె తీసి గుండెను అమర్చే డాక్టర్లు ఉన్నారు. మనిషి చేసిన విగ్రహాలే గదా? మనలో విలువైన అవయవాలు ఎవరు సృష్టించారు. దేవతల విగ్రహాలు పగిలిపోతే వాటిని చెత్తలో పడేస్తారు ఇన్ని రోజులు ఎందుకు ఆలోచించలేదని తలంచాను. గతంలో ముస్లిం దేవాలయం కూడా దర్శించాను. ఇక మా దేవుళ్ళను పూజించదలచలేదు. చెక్క దేవుని చూసి మొక్కుతున్నాను. ఇక ఏన్నటికీ మొక్కనని నిర్ణయించుకున్నాను. అయితే దేవుడున్నాడు గనుక ఆయన ఎవరో సరిగ్గా తెలుసుకోవాలని తలంచాను. గుడికి వెళ్ళినపుడు తీర్థం తీసుకోలేదని స్నేహితులు అడిగారు. పటాలలో ఉన్న దేవతలు మాట్లాడలేవని గ్రహించాను. నాన్న వ్యసనాల కన్నా దేవతలు వ్యర్థమని బాధ కలిగింది.

ఈ ఆలోచనలతో రాత్రి నిద్రపట్టేది కాదు. నాన్న స్వతహాగా ప్రేమ గల వ్యక్తి. త్రాగుడు వ్యసనం గురించి బాధపడేవాడు కానీ మానలేకపోయేవాడు. నేను ఎక్కువగా స్నేహితులతో ఉండేదాన్ని కాదు చదువుకొని ప్రథమంగా ర్యాంకు రావాలని ఉండేది.

ఒక మంచి స్నేహితురాలితో స్నేహంగా మాట్లాడేదాన్ని. 1986 సంవత్సరం మార్చి నెలలో యశోద 7వ తరగతిలో మథర్ థెరిసా పాఠం చెప్పవా అని అడిగింది. ఆమె జీవితం నన్ను చాలా ప్రభావితం చేసింది. సమాజం పట్ల సేవ ఆసక్తి ఉండేది. నిజమైన దేవుడెవరు అనే ప్రశ్న నాలో మెదులుతూ ఉండేది. కరుణామయుడు క్రీస్తును నమ్మినందుకు అంత గొప్ప సేవ చేయగలిగిందని అర్థమయింది. మేము చదివిన స్కూలు క్రైస్తవ సంస్థ గనుక కరపత్రాలు గిడియన్ బైబిళ్ళు ఇచ్చేవారు. దారిలో ఒక వృద్ధుడు కలిసి ఇంగ్లీష్ బైబిలు చదవండి ఇంగ్లీష్ బాగా వస్తుందని చెప్పేవారు. క్రీస్తు ఇంగ్లీష్ వాళ్ళ దేవుడని నమ్మాను. క్రీస్తు కూడా ఒక దేవుడని తలంచాను. కొన్ని పాటలు చాలా ఇష్టముగా ఉండేవి. ఒక దినం రాత్రి నిద్ర రాలేదు, స్కూల్లో పరలోక ప్రార్థన నేర్పించారు. ఆ రాత్రి ఆ ప్రార్థన చేయసాగాను. ఆ సమయంలో చాలా నెమ్మది కలిగింది. చాలా ప్రశాంతత కల్గింది. నెమ్మది వలన ఉదయం గిడియన్ బైబిలు చదవాలనిపించింది. మంచి మాట వస్తే బాగుండు అని తలంచాను.

భూమిమీద మన గుడారమైన యీ నివాసము శిథిలమైపోయినను, చేతిపనికాక దేవునిచేత కట్ట బడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోకమందు మనకున్నదని యెరుగుదుము. 2 కొరింథీ 5:1

చాలా సార్లు అదే పేజి వచ్చేది. బాల్యంలో నాకు వచ్చిన కడుపు నొప్పి వల్ల తిరుపతి తీసుకుని వెళ్ళి మ్రొక్కుబడిగా తల నీలాలు ఇచ్చి పూజలు చేసేవారు. మా బంధువు శబరి వెళ్తే పూజలతో గడిపాము. కానీ బైబిలు వాక్యం నచ్చలేదు పక్కన పడేసి మర్చిపోయాను. ఇరుగు పొరుగు వారు సన్నిహితంగా ఉండేవారు. ఒక ఆంటీ మా దగ్గరకు వచ్చి పరలోకం నరకం గురించి పాటలు పాడేవారు. క్రైస్తవులను కలిసేదాన్ని కాదు గానీ నాకు మనసులో నెమ్మది లేనపుడు క్రైస్తవ స్నేహితురాలి దగ్గరకు వెళ్ళి క్రీస్తు గురించి చెప్పమని అడిగాను. ఆమె తన అనుభవాలు చెప్పింది. కోయంబత్తూరు వెళ్తున్నపుడు నన్ను రమ్మని పిలిచింది. స్నేహితులతో టూర్‌కు వెళ్తాను అని అడుగగా ఇంట్లో వారు అనుమతించారు. 1986 ఆగష్టులో మీటింగులు నిర్వహించారు. నేను వెళ్ళాను. చాలా బోరుగా ఉంది. అక్కడ బైబిలు పుస్తకాలు అమ్మే దగ్గరకు తీసుకు వెళ్ళింది. బైబిలు కొనుక్కో అన్నది నా దగ్గర డబ్బులు లేవు అన్నాను. ఇంతకు ముందు వృద్ధుడు ఇచ్చిన బైబిలు గుర్తుకు వచ్చింది. నీ ఆహారం నీళ్ళ మీద వేస్తే కొన్ని దినాల తరువాత అది కనిపిస్తుందన్న మాట ప్రకారం తిరిగి గుర్తుకు వచ్చాయి. ఆ షాపులో కార్డులు ఉన్నాయి కొత్త జీవితం అనే కార్డు తీసుకున్నాను. ఆ



దినం సెల్వ రాజు గారు ప్రసంగం చేస్తున్నారు. నా పేరు పలికాడు నాకు ఎవరు తెలియదు కదా అని ఆశ్చర్యపడ్డాను. యేసు ప్రభువు క్రైస్తవులకు దేవుడు అని తలస్తున్నావా కాదు అందరికి ప్రభువు అందరినీ సృష్టించినవాడు ఆయనే. నేషా కుమారి పేరు చెప్పారు ఏమి అడిగాను. క్రీస్తు సృష్టికర్త ఆయనకు అందరి పేర్లు తెలుసు అని తెలిపింది. నాకు చాలా దుఃఖం కలిగి ప్రార్థించాను పశ్చాత్తాపంతో క్షమాపణ అడిగాను. అపో 10:36 ఆయన అందరికి ప్రభువు ఆయన పక్షపాతి కాడు. నీతిగా నడిస్తే ఆయన ఆకర్షిస్తాడు. 1986 ఆగష్టు 16న క్రీస్తును అంగీకరించాను. గతంలో క్రైస్తవులంతా పాపులు అంటూ ఉంటారని అనుకునేదాన్ని సినిమాలు చూసేదాన్ని. చెడ్డ వ్యక్తులతో స్నేహం చేయరాదని చూపించారు. నా పాపాలన్ని చూపారు అన్ని ఒప్పుకుని తరువాత మారుమనసు పొందాను.

మార్కు 16:16 వాక్యం ద్వారా నమ్మి బాప్తీస్మం పొందినవాడు రక్షింప బడును ఆదివారం 16వ తేది క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాను. నా హృదయంలో అధిక సంతోషం కల్గింది. ఆ తరువాత రోజు 17వ తేది బాప్తీస్మం తీసుకున్నాను. ఉప్పొంగిన సంతోషంతో గడిపాను. ఒక చిన్న పాప ఎంగిలి విస్తరాకులో ఆహారం తినుట చూచాను. దేవుని ప్రేమ ఎరుగని వారెందరో మూగ విగ్రహాలను పూజిస్తున్నారనే బాధ కల్గింది. పరలోకంలో జీవించగలననే నిరీక్షణ నాలో కల్గింది. దేవుడు కొందరిని ఎందుకు పేదవారిగా ఉంచాడని తలంచాను. మా ఇంటి గురించి మర్చిపోయాను. యేసు గురించిన ధ్యానంలోనే ఉండిపోయాను. నా ఇంటి వారికి నా నమ్మకం గురించి తెలిస్తే ఎలా ఉంటుంది. నన్ను దూషించినా, శిక్షించినా పర్వాలేదనిపించింది. నా ప్రభువును వదిలిపెట్టలేను అని నిర్ణయించుకున్నాను. గతంలో క్రీస్తు ప్రేమను గుర్తించలేదు నేను క్రీస్తు గురించి ఆయన రాజ్యం గురించి అందరికి చెప్పాలని తలంచాను. ఎంతకాలం జీవించినా ఈ జీవితం అశాశ్వితం అని నమ్మాను. ప్రభువు కొరకు శాశ్వతమైన బహుమానం కొరకు జీవించుట మంచిదని తలంచాను. ఈ విధంగా ఆలోచించి అనేకులకు దేవుని గురించి చెప్పాలని నిర్ణయించుకున్నాను

ఆత్మ విలువ దేవుడు తెలియచేశాడు. అనాథల గురించి ఆలోచించి వారికి సువార్త చెప్పాలనుకున్నాను. బైబిలు రెండు డ్రస్సులు చాలు జీవించగలనని తలంచాను. ఆ తరువాత బైబిలు కొనాలని స్నేహితురాలు చెప్పింది నా దగ్గర డబ్బులు చాలా లేవు అయినా బైబిలు కొన్నాను. కోయంబత్తూరు నుండి రావడానికి 5 రూపాయలు

తక్కువయ్యాయి ఆకాశంవైపు కనులెత్తి ప్రార్థన చేయగా 5 రూపాయల నోటు కాళ్ళ దగ్గర ఉంది చాలా ఆశ్చర్యం కలిగింది.

నా ప్రతి అవసరత దేవుడు తీర్చగలడని నమ్మాను. ప్రతి అవసరత గురించి దేవునికి మొఱపెట్టి జవాబు పొందుతున్నాను అమ్మ నాన్నకు చెప్పుట మానివేసాను. నా ప్రభువు నమ్మదగినవాడని ప్రతి విషయం కొరకు దేవునిపై ఆధారపడ్డాను. గతంలో నోరు విప్పి మాట్లాడేదాన్ని కాదు కానీ ఇపుడు పాటలు పాడుతూ సువార్త చెప్పాలనిపిస్తుంది. టీ తాగే సమయంలో నాకిష్టమైన పాటలు వినిపించి శోధించాయి. ఆ పాటల పట్ల అసహ్యత కలిగింది. బొట్టు తీసివేస్తే ఇంటివారు ఆక్షేపిస్తారని కొంచెం భయపడ్డాను. ప్రభువు నన్ను ఎరుగనట్లే జీవిస్తావా? అని ప్రశ్నించారు. నేను క్రైస్తవురాలిగా జీవించాలని బొట్టు తీసివేయదలిచాను. ఒక తెల్ల చీర నా స్నేహితురాలిచ్చింది. అది కట్టుకొని ఇంటికి వెళ్ళగా అమ్మ చూచి ఆశ్చర్యపడింది. నీవే నీ స్వంత నిర్ణయం తీసుకున్నావు నాన్న కోపపడతారేమో నని బాధపడింది. గతంలో మాతల్లి బైబిలు చదువుట చూచి బైబిలు విసిరేసారంటా. ఆ రాత్రి అమ్మ చెప్పిన మాటకు చాలా కోపంతో రెచ్చి పోయారు. ఎంతో ప్రేమ చూపిన తండ్రి నాతో మాట్లాడుట మానివేసారు. తాగి ఇంటికి వచ్చి అరిచేవారు. నాకు అవమానం తెచ్చావు పోయి రైలు కింద పడి చావు అన్నారు. ఆ తరువాత రోజు రైలు పట్టాల పక్కన నడుస్తూ మరణించా లనిపించింది. దేవుడు నాతో మాట్లాడి గద్దించారు. దేవుని నమ్మిననాటి నుండి దినదినము ఆయన ప్రేమ రుచి చూచి ఉప్పొంగిపోయే ఆనందముండేది.

మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు కానీ దేవుని నోట నుండి వచ్చు మాట వలన బ్రతుకును అని నేర్చుకున్నాను.

నిర్గ 33:11 స్నేహితునితో మాట్లాడినట్లు దేవుడు మాట్లాడేవారు. దేవుని నిత్య సన్నిధి ఆయన ప్రభోదము నేను ఏది తలంచినా తగిన సలహా అంతరాత్మలో ఇస్తూ ఆదరించేవారు. ప్రతి ప్రార్థనకు జవాబు పొందాలని దేవునికి సన్నిహితంగా జీవించేదాన్ని. నన్ను రక్షించుటకు నీ చిత్తం తెలుపు దేవా అని ఆయన పాదాల దగ్గర కనిపెట్టేదాన్ని. నాకు ఆయుష్షు ఎందుకు ఇస్తున్నావు నీ దగ్గరకు రావాలని ఆశించేదాన్ని.

ద్వితి 7:6లో నిన్ను స్వకీయ జనంగా ఏర్పరచుకున్నాను అని అన్నారు. విగ్రహారాధన చేసే సమయంలో విదేశీయుల దేవుడు కేకలు పెడుతూ ఉంటారని విమర్శించేదాన్ని. అమ్మకు ఎవరో బాల్యంలో కరపత్రాలు ఇచ్చారట. ఆ పత్రికలో



నేష కుమారి అని వ్రాసి ఉందట నాకు ఆ పేరు పెట్టింది. మరలా ఆడపిల్ల పుట్టింది దిబ్బలో పడేయండి అని అన్నారంటా. దేవుడు ప్రియకుమారిగా నన్ను మార్చారు. నా పేరును బట్టి ఆనందించాను. నాలో ఉన్న శక్తి తలాంతులు ప్రభువు కొరకే అని నిర్ణయించుకున్నాను. నేను కాలేజిలో గడిపే సమయంలో మంచి స్నేహితులుండేవారు. అందరూ ఎలా మారిపోయావు అని అడిగేవారు. ఖాళీ సమయంలో ఒక రూములో బైబిలు గురించి వివరించేదాన్ని. వారి గురించి ప్రార్థన చేసేదాన్ని. నా మంచి స్నేహితురాలు పూజారి కుటుంబీకులు నేనంటే ఇష్టపడేవారు. మౌనంగా ఉండక ఏదో ఒక సువార్త వారికి వినిపించేదాన్ని. మా నాన్న కూడా క్రీస్తును గూర్చి తెలుసుకొంటే ఆయన కూడ మారవచ్చుననే ఆశ కలిగింది. బైబిలు చదువుతుండగా మంచి భోజన పదార్థాలు తిన్నంత తృప్తిగా ఉండేది. ఆత్మీయంగా బలంగా ఉండాలంటే వాక్యం వినాలని కోరేదాన్ని. డైరీలో మంచి మాటలు రాసుకొనగా కంఠత వచ్చేవి. మిషనరీ పుస్తకాలు చదివేదాన్ని. చాలా పుస్తకాలు కొని చదివి ఆత్మీయంగా బలపడేదాన్ని. దుప్పి నీటివాగుల కొరకు ఆశపడినట్లు నా ప్రాణం వాక్యం కొరకు ఆశపడేది. లోక జ్ఞానం కాదు నీ వాక్య జ్ఞానం చాలయ్యా అని ప్రార్థించేదాన్ని. మందిరం పట్ల చాలా ఇష్టత కలిగేది.

నా జీవిత కాలమంతా ఆయన మందిరములో నివసింపగోరుదును కీర్తన 27:4 అనే ఆశ ఉండేది.

నా సమీపంలో కొందరు మందిరానికి వెళ్ళేవారికంటే నేను ముందుగా వెళ్ళేదాన్ని మా కంటే నీవు చాలా చురుకు అమ్మా అనేవారు. వారిని కూడా గద్దించి మీటింగుకు సమయానికి రావాలని ప్రోత్సహించేదాన్ని. ఇంట్లో ఒక మూలన కూర్చొని వాక్యం చదివేదాన్ని భోజనం మీద మనసుండేది కాదు. మా అక్కకు వివాహమై పిల్లలుండేవారు. ఆంటీ అక్కడే ఉంటుందా అని అడిగేవారు. నాకు ఆత్మల పట్ల భారముండేది. క్రీస్తును నమ్మని వారి పేర్లు బంధువుల పేర్లు రాసుకొని వారికొరకు నరకానికి పోనివద్దని ప్రార్థించేదాన్ని. వాక్యంపట్ల ఆశ, ఆత్మల సంపాదన నాకు ఆసక్తిగా ఉండేది. నేను ఒక్క దానినే నమ్ముకున్నాను నేను మాత్రమే పరలోకానికి వెళ్తే ఏమి లాభం?

అపో 16:31 ఇంటి వారిని రక్షించండి ప్రభువా అని ఏడ్చేదాన్ని. యేసు ప్రభువు త్వరగా వస్తాడు మనం ఆయనను నమ్మి సిద్ధంగా ఉండాలని చెప్పగా నీవు మాత్రము వెళ్ళు పర్వాలేదు అనేవారు. ఉపవాస ప్రార్థన శక్తివంతమైనదని నమ్మాను. 10 రోజులు ఉపవాసముండుట మనోహరమైనదని సంతోషం పుట్టించుననని నమ్మాను.

సైన్యములకు అధిపతియగు యెహోవా ఆజ్ఞ ఇచ్చునదేమనగా నాలుగవ నెలలోని ఉపవాసము, అయిదవ నెలలోని ఉపవాసము, ఏడవ నెలలోని ఉపవాసము, పదియవ నెలలోని ఉపవాసము యూదా యింటివారికి సంతోషమును ఉత్సాహమును పుట్టించు మనోహరములైన పండుగలగును. కాబట్టి సత్యమును సమాధానమును ప్రియముగా ఎంచుడి. జెకర్యా 8:19

అనేక జనములును బలముగల జనులును యెరూషలేములో సైన్యములకు అధిపతియగు యెహోవాను వెదకుటకును, యెహోవాను శాంతిపరచుటకును వత్తురు. జెకర్యా 8:22

దేవుని పిచ్చి పట్టిందన్న వారంతా గౌరవంగా మాఇంటికి వచ్చేవారు. ఒక వ్యక్తి గుండె జబ్బుతో ఆసుపత్రికి వెళ్తుండగా నొప్పి ఎక్కువై మా ఇంటి దగ్గర ఆగారు నూనె రాసి విశ్వాసంతో ప్రార్థించాను. ఆయన గుండె నొప్పి తగ్గింది. నాన్న చూచి ఆశ్చర్యపడ్డారు. ఒక వ్యక్తి ఎల్లమ్మ గుడి దగ్గర మూర్ఛతో పడిపోయాడని చెప్పారు. నేను వెంటనే వెళ్ళి ప్రార్థించాను. చుట్టు జనాలున్నారు చాలా తల్లడిల్లిపోయిన వ్యక్తి లేచి కూర్చున్నాడు. ప్రార్థిస్తూ ఉండగా అద్భుతాలు జరుగుట ఆశ్చర్యం కలిగించేది. ఒక వ్యక్తికి కేన్సరు రెండు నెలలు మాత్రమే బ్రతుకుతాడు అన్నారు. ఆమె ప్రార్థన చేస్తుందని చెప్పుకొని నా దగ్గరకు తెచ్చారు. క్రీస్తును నమ్ముకో అని ప్రార్థించి పంపాను. వెంటనే గడ్డలుగా రక్త స్రావం జరిగింది. ఆ డాక్టరు దేవుడు బాగు చేశాడు అన్నారంతా. ఆ ఇంటివారు దేవుని నమ్మారు. 20 సంవత్సరాలు బ్రతికింది. మా ఇంటి వారికి నాగురించి తెలిసిపోయింది. నాన్న బైబిలు లాగి పడేయదలిచారు. డిగ్రీ పూర్తయింది. ఇల్లు విడిచి వెళ్ళిపోవాలనిపించింది. ఆ రాత్రి బైబిలు బాత్‌రూంలో దాచాను. నేను ఇంట్లో ఉండలేనని సూట్‌కేస్ తీసుకొని వెళ్ళే సమయంలో మా నాన్న చూచి షాకయ్యారు. నాన్న నన్ను క్షమించు నిన్ను ఏమి అనను ఆయనే సత్యదేవుడయితే మేము నమ్ముతాము అన్నాడు. నా తీర్మానం మానుకున్నాను. జరుగబోవు విషయాలు కలల ద్వారా, వాక్యం ద్వారా మాట్లాడేవారు. ప్రభువు జరుగబోవు విషయాలు చెప్పగా అన్నీ జరిగేవి. ఒకసారి ఒక పెద్దమ్మకు బాగాలేదని కలలో చూపించగా అది నెరవేరింది.

ద్వితి 28లో నిన్ను చూచి భయపడతారు అనే మాట ప్రకారం నన్ను చూచి భయపడేవారు. నాన్నకు రాడ్ తగిలి పుండు అయింది షుగరు వలన త్వరగా మానలేదు. గాయం మోకాలు మధ్యలో ఉండి బాధించేది. ఎముకను తాకుతుంది కాలు తీసేయాలన్నారు. మా నాన్న గాయం విషయం భారం కలిగి మా నాన్నను బాగు



చేయమని ప్రార్థించాను. నూనె రాసి ప్రార్థించాలని కోరాను. నన్ను మార్చివేయ దలిచావా అని చిరాకు పడినా నూనె రాసి ప్రార్థన చేయగా అద్భుతంగా ఆ గాయమంతా వారం రోజులలో మానిపోయింది. కొన్ని సంవత్సరాలుగా బాధపడిననూ ప్రార్థన వలన స్వస్థత ద్వారా వారిలో మార్పు కలిగింది. అమ్మ కూడా క్రీస్తును నమ్మి విగ్రహారాధన మానేసింది. అక్క బావ, తమ్ముళ్ళు అందరూ క్రీస్తే నిజ దేవుడని నమ్మారు. ప్రభువుని నమ్మితే ఇంటివారు రక్షణ పొందుతారన్న వాగ్దానం నెరవేరింది. నామాకార్థ క్రైస్తవులు ఆశ్యర్యపడేవారు. నామట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభం అని వ్రాసికొనేదాన్ని.

నన్ను ఘనపర్చువారిని నేను ఘనపర్చుదును. 1సమూ 2:30

దేవుని వాక్యానికే ప్రాధాన్యత ఇచ్చేదానిని. గలతీ 4 లో దినాలు మాసాలు చేయరాదని తలంచి నేను నా ఇంటివారును యెహోవాను సేవిస్తామనే మాట నెరవేరింది. నా వారందరికీ బైబిళ్ళు కొని ఇచ్చాను. ఈ దేవుళ్ళు కాదు విలువైనది ఇదే అని బహుమతిగా ఇచ్చాను. దేవునినే ఘనపర్చాలనే ఆశ ఉండేది.

ఫిలిప్పీ 3:14 క్రీస్తు ఉన్నత పిలుపుకొరకు గురి యొద్దకే పరుగెత్తుచున్నాను అనే మాట చాలా ఇష్టపడేదాన్ని. బహుగా ఫలించాలని కోరేదాన్ని. షీలా గుప్త ఆంటీని కలిసి ఆనందించేదాన్ని. కలలో చేపలు పడుతున్నట్లు చక్కటి ఫలాలు కనిపించేవి. ఒకసారి ఒక భక్తునితో సంప్రదించగా ఫలాలు ఆత్మలకు సాదృశ్యం ప్రభువు నిన్ను వాడుకుంటారమ్మా అని చెప్పాడు. తంజావూరు నుండి వాక్యం నాకిచ్చారు. నీవు దేవుని సేవ చేస్తావు దేవుడు నిన్ను వాడుకుంటాడమ్మా అన్నారు. యూనివర్సిటిలో యం.ఎ.లో చేరాను, తరగతి జరుగనపుడు బైబిలు స్టడీ ప్రార్థన చేసుకునేవారము. ఇది బైబిలు కాలేజిగా మారింది అనేవారు. హిందువులు కొందరు ప్రభువును నమ్మారు. ఒకరు నంద్యాలలో సేవ చేస్తున్నారు. అందరి రక్షణ కొరకు ప్రార్థన చేసేదాన్ని. పి.జి. తరువాత పిహెచ్‌డి చదువాలనే ఆశ ఉండేది. డాక్టరు పేరు ఉండాలని కోరిక ఉండేది. అపజయం అనేది ఉండేది కాదు మంచి మార్కులు వచ్చేవి.

యెషయా 46:10 నా ఆలోచన నిలుచును

1992లో ప్రభువు మాట్లాడారు. యోబు 12:9లో యెహోవా హస్తం ఈ

కార్యం చేసావు అని వ్రాసి ఉంది. గతంలో తక్కువ మార్కులు రాగా రివాల్యుయేషన్ చేయగా ఎక్కువ మార్కులు వచ్చాయి. ప్రభువే హెచ్చించారు.

యిర్మియా 1:5 పేరు పెట్టి పిలిచారు.

యెహె 1:4 దేవుడు ఏర్పరచుకున్నాడని నమ్మాను.

నేను పెద్ద ఆఫీసరుగా ఉండాలని నాన్న ఆశించేవారు. ఒక పాట వినిపించింది

నీవెటుపోతున్నావు అని విన్నాను. పరీక్ష రాసి వచ్చాను యవ్వనంలో ఆత్మీయంగా సహవాసంలో బలపరిచారు. యెషయా 61లో ఆత్మ వచ్చియున్నది దీనులకు సువార్త బోధించాలని నేర్పించారు. ఆకాశమందు నీవుండగా నాకేది అక్కర లేదని ఒప్పుకొని నీ చిత్తమే జరుగాలని అప్పగించుకున్నాను. పిహెచ్‌డి చేయడానికి మార్కుల మెమోలు అందలేదు. దేవుడే నా విద్యను ఆపేసారు.

నీవు భయపడకు మనుషుల దగ్గర నుండి తప్పిస్తాను అని వాగ్దాన మిచ్చారు. వివాహ సంబంధాలు ఒప్పుకొనక, ఉద్యోగ ప్రయత్నాలు చేయకపోవుట వల్ల తల్లిదండ్రులు చాలా బాధపడ్డారు.

ఆది 13 చివరి వచనంలో హెబ్రోనులో బలిపీఠం కట్టినట్లు ప్రభువు నాతో మాట్లాడారు. దేవుని పిలుపు ఉంది అని తల్లిదండ్రులకు చెప్పగా చాలా బాధ పడ్డారు. హెబ్రోనుకు వెళ్ళాను. అగస్టీన్ అంకులుగారు ఉన్నారు. యూత్ క్యాంపుకు వెళ్ళి అక్కడే ఉండిపోదలిచాను. సేవకు తరువాత రమ్మన్నారు నేను వెళ్ళలేదు అక్కడే ఉండిపోయాను. కుమారీ ధైర్యంగా ఉండు అని చెప్పేవారు. మంచి తీర్మానం చేసుకొని గదిలో ఉండమన్నారు. వివాహం విషయంలో నిషేదించిన రాయి తలకు మూలరాయి అయిందన్నట్లు జరిగింది. దైవ సేవకులు ఇమ్మానుయేలు జయరాజ్ గారితో వివాహం జరిగింది. నాన్న మరణించారు అమ్మ బాధలో ఉంది. దేవుని చిత్తంకు లోబడి నిజామాబాదుకు కడపకు నడిపించారు. అక్కడ నుండి విజయవాడకు నడిపించారు. బయెర్షెబా ప్రార్థనా మందిరం నడిపిస్తున్నాము. మా సేవ ద్వారా చాలా మంది దేవుని నమ్ముకున్నారు. ప్రభువు కొరకు ప్రత్యేకమైన జీవితం జీవిస్తున్నాము.

కీర్తన 45:7 ఆనందతైలముతో అభిషేకించువాడు

ప్రసంగీ 9 లో ఎల్లప్పుడు తెల్లని వస్త్రములు ధరించాలని తెలిపారు.

వివాహము ప్రభువే సిద్ధపర్చి నెరవేర్చారు.



కీర్తన 45:11 ఈ రాజు నీ ప్రభువు ఆయనను సంతోషపెట్టాలి.

ప్రతి విషయం దేవుని అడిగేదాన్ని. కన్నీటి జీవితాన్నే కోరుకున్నాను.

నేను గర్వించక అతిశయించకుండా ఉండడం నేర్చుకున్నాను.

విలాప 2:18 ప్రకారం కన్నీటి ప్రార్థన నేర్పించారు. అందరితో సమాధానం కలిగి జీవించాను. మారుమనసుకు తగిన ఫలాలు ఉండాలని కోరుకునేదాన్ని ఎవరూ తృణీకరించకుండా జీవించాలని కోరుకునేదాన్ని. మా కొరకు ప్రార్థన చేయండి. క్రీస్తు కొరకు నమ్మకంగా జీవించుకృపను ఇచ్చారు. ఒంగోలు, బెంగుళూరు అనేక ప్రాంతాలలో సువార్త కొరకు వాడుకుంటున్నారు. మరణ పర్యంతము సేవలో నమ్మకంగా ఉండగా భర్త ముగ్గురు పిల్లలు మిషనరీలుగా జీవించునట్లుగా ప్రార్థించండి.

ప్రభువు సన్నిధి మనతో ఉండును గాక. ఆమెన్

## 13. క్రీస్తును ద్వేషించిన నన్ను నా భార్య భక్తితో చేసిన 7 వారాల ఉపవాస ప్రార్థనలు నన్ను క్రీస్తులో రక్షణ భాగ్యము పొందు కృపనివ్వగా నేడు క్రీస్తు సాక్షిగా సేవిస్తున్నాను

బ్రదర్ పౌలు సి. హెచ్. (శ్రీ సుబ్బారెడ్డిగారు)
గుంటూరు ఆరాధనకర్త పరిచర్యలు
ఫోన్ : 9704058771

"నిశ్చయముగా ఆయన మన రోగములను భరించెను.
మన వ్యసనములను సహించెను" – యెషయా 53:4

**పరిచయం :**

ప్రభువును ప్రియరక్షకుడైన యేసు నామములో అందరికి వందనములు.

నా పేరు పాల్‌గా మారింది. గతంలో సుబ్బారెడ్డి. మేము నివసించిన గ్రామము ప్రకాశము జిల్లా పరుచూరు మండలం, గ్రామము కొత్తపల్లి గనక అక్కడే చదువుకొన్నాను. తర్వాత గుంటూరులో స్థిరపడ్డాము. బాల్యంలో చాల అల్లరిగా జీవించాను. చాల భయస్తుడిగా నేనుండే వాడిని. 10వ తరగతి వరకు చదివాను. గుంటూరు వచ్చాక రైస్ మిల్లులో ఉద్యోగము వచ్చింది. తర్వాత పెద్ద మిల్లుకు మార్చారు. టౌను జీవితంలో గుండాలుంటారని భయంతో జీవించేవాడిని. ఆ తర్వాత దగ్గరగా నున్న లింగంగుట్ట పాలెము అని పేరున్న ఊరిలో వివాహము చేసికొన్నాను. మా తల్లిదండ్రులు మా దేవుళ్ళకు మ్రొక్కుబడి చేసిన ప్రకారము మా పెళ్ళి బట్టలతోనే తిరుపతికి వెళ్ళాలన్నారు. నా భార్య బంధువులు క్రీస్తును నమ్మినందున నిరాకరించారు. ఆచారంగా వెళ్ళి వచ్చాక నా భార్య క్రీస్తును నమ్మి చర్చికి వెళ్ళేది. నాలో వ్యసనాలు త్రాగుడు ఆరంభమయ్యాయి. పనికి వెళ్ళునప్పుడు రాత్రి చాల ఆలస్యంగా వచ్చేవాడిని. ఆదివారం త్వరపడి వచ్చి నా భార్యను ఆటంకపర్చుదలచేవాడిని. నేను యింటికి వచ్చే సరికి ఆమె చర్చికి వెళ్ళిపోయేది. నేను చర్చికి వెళ్ళగా ఆ పాస్టరుగారు నన్ను దూరమున ఉండగానే గమనించి, "అమ్మా నీ భర్త సుబ్బారెడ్డిగారు వచ్చారు. వెళ్ళు నిన్ను బాధించగలరేమో"నని చెప్పి పంపించేవారు.





దైవసేవకులు మా యింటికి వచ్చి అపుడపుడు ప్రార్థించేవారు. నేనుండగా వారిని చూచి కోపపడే వాడిని. మీ క్రైస్తవ పాస్టర్లు క్లాసుగా అడుక్కొనే వారు అనేవాడిని. వాళ్ళందరూ చాల భయముతో వుండేవారు. నేను వున్నానో లేదోనని బయట నా వాహనాన్ని చూచి లోనికి వచ్చేది లేనిది గమనించి ప్రవర్తించేవారు. ఒకసారి అకస్మాత్తుగా యిల్లు చేరగా పాస్టరుగారు బల్లపై కూర్చున్నారు. భోజనము చేయు సమయంలో నా బిడ్డలిద్దరూ క్రింద చాపపై కూర్చుని భోజనం చేయుట చూచి ఆ పాస్టరుగారిని లేచి పొమ్మని అవమానించాను. పిల్లలంటే చాల ప్రేమగా ఉండేవాడిని. వారిని అప్పుడప్పుడు సండేస్కూలుకు తీసికొని వెళ్ళి బైబిలు కథలు వినిపించేది నాకిష్టముండేది కాదు. ఒకసారి చర్చిలో కానుక వేయాలని నా దగ్గర అడిగి యివ్వాలని తలంచగా చాల కోపం వచ్చింది. ఇంట్లో డబ్బులుంటాయిగాని నా దగ్గర డబ్బులు చర్చిలో వుంచి దీవెన పొందాలని ఆశించిన భార్యను కోపగించుకొని యింకొకసారి అడగవద్దన్నాను.

నాకు నా భార్య, బిడ్డలంటే చాల ప్రేమ. బయట త్రాగుడు వ్యసనము మానలేదు. భక్తి విషయాలు చాల సీరియస్‌గా ఉండేవాడిని. ఒకరోజు నా భార్య నొసటిపై బొట్టు లేదు. అది చూచి ఎగిరిపడ్డాను. బొట్టు లేకపోతే నేను భోజనము చెయ్యనన్నాను. నేను బాప్తీస్మం తీసికొన్నానన్నది. చర్చికి వెళ్ళుటకే అనుమతించని నేను ఎలా ఒప్పుకుంటానని తలంచావు అని చాల కోప పడ్డాను. బయట స్టోరులో బొట్టు బిళ్ళ కొనిచ్చి వెనుకగా పెట్టగా తీసివేసింది. నా భార్య చెల్లి, తల్లి దైవసేవ చేసేవారు. ప్రార్థించుకొనేవారు. ఉద్యోగరీత్యా చాల రోజులు క్యాంపులు వెళ్ళేవాడిని. త్రాగుడు ఎక్కువై ఎక్కడ బడితే అక్కడ పడిపోయే వాడిని. రోజూ నా భార్య శ్రద్ధగా నా కోసం ప్రార్థించేది. అర్ధరాత్రి వచ్చి యిల్లు చేరినా చాల ఓర్పుతో చేర్చుకొనేది. నా మార్పుకై ఉపవాస ప్రార్థనలు ఆరంభించింది. యిల్లు మారాక త్రాగుడు మానివేస్తాను అన్నాను. మానలేదు. మా యింటి దారిలో చర్చి ఉంది. నన్ను దింపమని నా భార్య అడిగింది. ఆ వాతావరణం నచ్చలేదు. ఇక ఎన్నడు తీసుకొని వెళ్ళమని అడగ వద్దన్నాను. ఎపుడు వెళ్ళినా ప్రార్థించుచునే ఉండేది.

7 వారాల ఉపవాసం తర్వాత చివరి రోజు భోజనాలు పెట్టించు కోవాలన్నారు. భోజనాలపట్ల ఆసక్తి చూపేవాణ్ణి. నా మరదలును సహాయానికి మా యింటికి రండని అడిగితే మీ ఆయన గొడవ చేసే వ్యక్తి గనుక మానుకో అన్నదట. ధైర్యంగా అందరినీ ఆహ్వానించింది. ఒకరాత్రి 1 గంటకు ప్రార్థించుచుండగా అన్నం పెట్టమని అడిగాను.

నాతో కిటికి దగ్గర తెల్ల బట్టలతో మాట్లాడసాగాడు. బయట ఎవరు లేరు. ఎవరో వచ్చి విసిగించా రన్నాను. నేను తెల్లవారి 5గంటలకే త్రాగుడు ఆరంభించేవాడిని. రెండు అడుగులు వేయలేకపోయాను. నేను కూడా స్నానం చేసి గది చివరగా కూర్చున్నాను. నా భార్య సాక్ష్యం చెప్పింది. అందరూ ఆనందించారు. ఆ రోజు నుండి వేరే ఆలోచన లేదు రోజు 6గంటలకు యిల్లు చేరి ప్రార్థనలకు ఏకీభవించసాగాను. ఆనందంగా యిల్లు చేరేవాడిని. నాలో క్రొత్త మార్పు జరిగింది. ఆదరణకర్త మినిస్ట్రీలో దేవుని పిలుపును బట్టి అన్నిరకాలుగా చాల దర్శనాలు చూపించుటకారంభించారు. ఆ మిల్లు పనిలో లాభాలు రప్పించాను. ఆ మిల్లులో అవసరాల్లో అప్పు తెచ్చి నడిపించి లాభాలు రప్పించాను. లాభాలలో 35వేలు వాటాలు యిచ్చారు. మిల్లు వాళ్ళకు తాళాలు యిచ్చి యిల్లు చేరాను. నావల్ల లబ్ది పొందిన గౌరవం నమ్మకంతో రమ్మన్నారు. దైవసన్నిధిలో ప్రార్థించాను. కమీషన్ పని చూపారు.

జూలై 2వతేదీ ఆదరణ మినిస్ట్రీ ఆరంభమైంది. 7వేలు ఎవరో యివ్వవలసి వచ్చి అందించారు. 7వేలు దైవసేవకు ఆ సొమ్ము అందించాను. టెంటులో ప్రార్థనకు సౌండు పనికై వినియోగించాము. ఒరిస్సా పనికై వెళ్ళగా ప్రతి ఒక్కరూ నన్ను అభిమానించేవారు. చివరి సంవత్సరం లాభములు చూపగలరని చెప్పాను. ఆ సంవత్సరం నా వ్యాపారము దీవించి 3 పూవులు 6 కాయలు 3 ప్రార్థనలు 6 ఆశీర్వాదాలుగా మారాయి. ఎందరో సేవకులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. అట్టివారికి లోటు రారాదు. సంతృప్తిగా సేవలో వుండాలని కోరాను. మందిరం అంతా కట్టాము. పౌలుగారని అందరూ పలకరిస్తూ నన్ను సంప్రతించేవారు. నా సంపాదన దేవుని కొరకే అని అవసరాల్లో అందరికీ పంచుట కిష్టపడేవాడిని. మందిరంలో తినుబండరాలు ముందుగా కొని యిచ్చేవాడిని. తర్వాత యింటికి తీసుకొని వెళ్ళేవాడిని. ఒరిస్సా ప్రాంతము ఉద్యోగములో ఉండగా ఒకరాత్రి రగ్గులమ్మే వారు వారి బండిల్ నా దగ్గర పెట్టుకొని పని చూచుకొనగా అదే సమయంలో మందిరములో విశ్వాసులు ఆ ప్రాంతంలో చాల చలిగా ఉందని మాట్లాడారు. వెంటనే రగ్గులన్ని కొని వారికి పంపాను. అందరూ ఆశ్చర్యపడ్డారు. ఎవరికేది అవసరమో అది నాకు ముందుగానే పరిశుద్ధాత్ముడు తెలియజేసి అందరి అవసరాలు తీర్చు ధన్యతనిచ్చారు. ఆ రోజు నా భార్య నా యింటిలో 7 వారాల ఉపవాస ప్రార్థన ఫలితంగా నాలో పశ్చాత్తాపం ద్వారా క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన రోజు నుండి ఈనాటి వరకు విశ్వాస జీవితాన్ని కొనసాగిస్తూనే ఉన్నాను. కలల ద్వారా దేవుడు చూపించేవాడు. నా బండ్లకు



నష్టం కల్గిందని తెలిసింది. 3 లారీలు మోపులు ఊడి పోయాయి. కట్టి పంపాము. రాత్రి కల వచ్చిన సమయము చూపి బలపర్చారు. ఆ తర్వాత రైతులకు విత్తనాలు కొరకు పెట్టుబడి పెట్టి అప్పు యిచ్చేవారు. రౌడీ ప్రాంతాలలో ధైర్యంగా నిలబడ్డాను. నా పేరు చెప్పుకొని వ్యాపారం చేసేవారు. నా పేరు చెప్తే వ్యాపారం జరిగింది. నా పై అసూయతో చేతబడి ప్రభావము నాపై పని చేసింది. వ్యాపారం కూలిపోయింది.

1 సంవత్సరం క్రితం గుండె నొప్పి వచ్చింది. ఆస్పత్రి వసతి లేదు. గుండెకు ఇంజక్షనిచ్చారు. రైతులకు తెలిసి వందలమంది వచ్చారు. ఇ.సి.జి. తీసారు. అర్జంటుగా విశాఖ తీసుకొని వెళ్ళాలన్నారు. నేను విని ఒంటరిగా ఏడ్చాను. నా భార్య బిడ్డలు, సేవకులంతా ఏమవుతారని దుఃఖపడ్డాను. అందరూ ప్రార్థించుట కారంభించారు. అపోలో ఆస్పత్రిలో విశాఖలో పరిస్థితి చాల ప్రమాదమని చేర్చుకోమన్నారు. నాకు ట్రీట్‌మెంట్ ఆరంభించండి. దేవుడు చూచుకుంటాడన్నాను. నిద్ర పట్టింది. కాస్త నెమ్మది వచ్చింది. ఇంటికి వచ్చిన తర్వాత మరొక డాక్టరును చేరాను. ఆస్పత్రిలో ఉంచి మందులిచ్చారు. వ్యాపారం కొరకు ఒరిస్సా వెళ్ళాలని వెళ్ళిపోయాను. చేతబడి ప్రభావము నన్ను కృంగదీసింది. ప్రభువు గుంటూరు వెళ్ళాలన్నారు. గుంటూరులో పరిచర్య సరిగ్గా కొనసాగలేదు. వ్యాపారము సరిలేదు. ఆ సంఘమునకు అడ్డంగా నున్నానా అని బాధ పడ్డాను. 50,60 లక్షలు రావలసి ఉండగా వ్యాపారం ఆపి వేసాను.

కొంత కోలుకున్నాక నాకొక భయంకర వ్యాధి ద్వారా తనవైపు త్రిప్పుకొనుటకై చర్మవ్యాధి సోకింది. మరణము తప్పదన్నారు. 3వ రోజు పౌలుగారు సేవలో ఉంటానని ఒప్పుకోవాలి అని అన్నది. దేవుని ఎదుట దర్శనం ద్వారా స్వస్థత లభిస్తుందని చూపారు. నేనున్న వార్డులో నున్న వారిని చూచి జీవితాంతం తగ్గదన్నారు. నెలకొకసారి వైద్య చికిత్స కావాలనేవారు 3నెలలు మందులు వాడాము. ఆ తర్వాత మందులు మానివేసాను. ఎన్.ఆర్.ఐ ఆస్పత్రిలో క్రమంగా రాలేదేమి అని శరీరమంతా డాక్టర్లతో పరీక్ష చేసి మీ దేవుడే మిమ్మును స్వస్థపర్చారన్నాడు. నేను ఆస్పత్రిలో నుండగానే భార్య మిగిలిన విశ్వాసులు ఎడతెగక ప్రార్థించారు. దాసరపాలెంలో ఒకరికి ఆపరేషన్ చేయించాను. నా రూపంలో అతనికి కలలో కన్పించి ప్రార్థించినట్లు చూచాడట. నాతో చెప్పగా ప్రభువు నీకు తప్పక స్వస్థతనిస్తా దన్నాను. కృతజ్ఞత కూడిక పెట్టుకున్నాడు. ఆ రోజు పూర్తిగా ఓపిక లేని స్థితిలో కన్పించాడు. మీరు వచ్చి ప్రార్థించండి అన్నాడు. చేతులు పెట్టి నూనె వ్రాసి ప్రార్థించాను. వెంటనే యేసు నామములో నా భార్య

నొప్పికై ప్రార్థించాను. యిద్దరికీ స్వస్థత లభించింది. చివరకు నా దగ్గర డబ్బు లేని స్థితికి వచ్చాను. తిరిగి అన్ని సమకూర్చి అవసరాలన్నీ తీరుస్తున్నారు. దేవుని బిడ్డగా నున్న తర్వాత ఎన్నోసార్లు పడిపోయిననూ ఆత్మీయంగా దిగజారిననూ తిరిగి నిలువబెట్టి మరింత ఆధ్యాత్మిక శక్తితో కాపాడగల రనుటకు నా జీవితమే సాక్ష్యము.

నన్ను నిలబెట్టి సేవలో వాడుకొనుచున్నాడు. నేను దేవునిలో నిలబడుటకు కారణమేమనగా రోజు 5గం. ఉదయము ఒక గంట ప్రార్థన గత సంవత్సరాలుగా స్వరం ద్వార అంశము చెప్పి ప్రార్థన అందుకుంటున్నారు. ఆశ్చర్యంగా నన్ను విశ్వాసంలో నిలబెట్టారు. నా అనుభవంలో ఉదయకాల ప్రార్థన ఆశీర్వాదకరమని విన్నవించు కుంటున్నాను. భయంకర స్థితిలో నా భార్య భక్తిని విమర్శించి సేవకులను దూషించాను. వ్యర్థ వ్యసనాలతో భార్యను విసిగించాను. కాని నా భార్య నమ్మిన దేవుని గొప్పతనాన్ని గ్రహించి విశ్వాసిగా మారి నేను సేవ చేయు ధన్యత కల్గించిన క్రీస్తుకే సదా ఘనత మహిమ కల్గుగాక. అందరూ ఆత్మీయతలో ముందుకు సాగాలని ప్రార్థన. ఆమేన్.



## 14. క్రీస్తు తెలియని స్థితిలో నుండి విశ్వాసిగా నా జీవితాన్ని మార్చిన క్రీస్తుకే నా స్తుతి కృతజ్ఞత చెల్లిస్తున్నాను. పేరు మోసిన రౌడీగా నున్న నన్ను క్రీస్తు ప్రేమతో రక్షించారు. క్రీస్తు క్షమ గొప్పదని తెల్పి సాక్ష్యమిస్తూ దేవుని ఘనపర్చుచున్నాను

బ్రదర్ భవానీ శంకర్, విజయవాడ
C/o. వాయిస్ ఆఫ్ పీస్
ఫోన్ : 9908574706

**"యెహోవా నా కాపరి. నాకు లేమి కలుగదు" – కీర్తన 23:1**

**పరిచయం:**

ప్రభువు నామములో మీకు వందనములు. నా బ్రతుకు పాపంతో నిండి వుండేది. పాపము వలన జీతం మరణము. క్రీస్తు త్యాగం మరణము వల్ల నేను రక్షింపబడి బ్రతికి ఉన్నాను. నా పేరు భవానీ శంకర్. నా అన్న పేరు సాంబశివరావు. నేను జీవించుటకు అర్హత లేనివాడనే. క్రీస్తు దయతో నన్ను రక్షించారు. నా పాపము అతిక్రమములను క్రీస్తు క్షమించారు. గతంలో విగ్రహారాధన చేసేవారము. విజయవాడలో గవర్నరుపేటలో పేరు మోసిన రౌడీలుండేవారు. వీరి ప్రభావము వల్ల వారు చెప్పినట్లు అనుచరులుగా తయారయ్యాను. చదువుపై



శ్రద్ధ లేనందున నా తల్లిదండ్రులు నన్ను గద్దించిననూ లోబడలేదు. యింటి నుండి పారిపోయేవాడిని. ఒకసారి నాన్న నన్ను పిలిచి నీవు చదువుకుంటావా లేదా అని అడిగితే నేను చదవను అన్నాను. చివరకు దౌర్జన్యంగా జీవిస్తూ సినిమా బ్లాక్ టికెట్లు అమ్ముతూ వంగవీటి రాధా రంగ అన్నదమ్ములు గొడవల్లో మమ్ములను ఎన్నుకొని పనులు కొన్ని అప్పగించారు. రౌడీలుగా మారితే జనాలు భయపడతారని ఎంచి పెద్దవారైన ఒకరిని కొట్టగా మరణించాడు. ఆరు నెలలుగా జైలులో ఉంచారు. ఎంతో గౌరవంగా చూచారు. మమ్ములను చూచి భయపడేవారు. యిదే వృత్తి చేస్తే ఏడు మర్డర్ కేసులలో ముద్దాయిగా ఉండేవాడిని. నాన్న మరణించాడు. ఎక్కువ దుఃఖపడలేదు. నన్ను గద్దించే వారిక లేరని తలంచాను. అప్పులు చేసి మామూళ్ళు తీసికొని వారిని బెదిరించి డబ్బులు వసూలు చేసికొనేవారము. అల్లరి చేస్తూ 5వేలు క్రమంగా యిచ్చేసేవారు. నాకు 17 సంవత్సరాలలో నిక్కర్లతో జైలు

పాలయ్యాను. నాకు 18వ ఏట గొప్ప రౌడీగా మారానని, అమ్మ పెండ్లి చేసింది. డబ్బులుండేవి. ఒకరోజు ఒకనిని కొట్టారు. పరువు తీసారు. ఏదో ఒకటి చెయ్యాలని అడిగారు. డబ్బులు లేనందున కాకాని దగ్గర ఒక గ్రామంలో ఒకనిని చంపాలని డబ్బులు తీసికొన్నారు. నేను సహకరించి కాపు కాసి వెంటాడి కొట్టాము. నేను గాయపర్చుట సినిమా వెలుగులో చంపుటకు సాక్ష్యాలు దొరికాయి. నన్ను పట్టుకొని జైలు పాలు చేసారు.సబ్ జైలుకు పంపారు. ఎవరో ఒకరు బెయిలిప్పించారు. విజయవాడ జైలులో తిరిగి పెట్టేసారు. గంజాయి త్రాగుట, పేకాట ఆడేవాడిని. 3 సంవత్సరాలుగా మరలా బెయిలు రానందున 3 సంవత్సరాలుగా ఉండిపోవలసి వచ్చింది. రోజూ సాయంత్రం 6 గంటలకు అన్ని మూసి పెడ్తారు. నా సెల్‌లో 5 మంది నివసించేవారము. ఆ సెల్‌లో అట్టలేని బైబిలు నా గదిలో కన్పించింది.

నా గదిలో ఒక వ్యక్తి యేసుక్రీస్తును ప్రార్థించుట చూచి కాలితో తన్ని బాధించాను. బైబిలు చూచి పారవేద్దామని తలంచాను. గతంలో ఒకరోజు కిళ్ళీ షాపు దగ్గర జైలు నుండి వచ్చి అక్కడ నిలబడగా నన్ను చంపదలిచారు. నా తల్లి చూచి కూలి పోయింది. అమ్మకు భయము కల్గి ఎవరో చెప్పితే క్రీస్తును ప్రార్థించిందట. గదంతా చీకటిగా ఉందట. ఆయుర్వేద మందుల పనిలో పని చేసింది. ఆపత్కాలములో మొక్కు పెట్టు ఆలకిస్తాడు. బాధలో యేసయ్యను ప్రార్థించుకో అని తోటి పనివారు చెప్పారు. నా చిన్నక్క భర్త అక్రమ సంబంధంతో బాధలలో ఆమె క్రీస్తును నమ్మింది. మేము ఆమెను గతంలో చాల బాధించి దూషించాము. కాని నాకు మరణము తప్పదని తల్లి దుఃఖముతో ప్రార్థించిందట. వెంటనే చీకటిలో నుండి గొప్ప వెలుగు కన్పించిందట. క్రీస్తు స్వరంతో మాట్లాడారట. “అమ్మా, నీకు నీ పిల్లలకు సదా రక్షణ నీకు తోడుంటుంది” అని చెప్పారట. గతంలో నా తల్లి దేవుళ్ళందరికీ శ్రద్ధగా పూజలు చేసేది. క్యాలెండరులో క్రీస్తు దేవుడు కాదని ద్వేషించిన నాకు క్రీస్తు కన్పించాడని తోటి వారికి చెప్పిందట.

అమెరికా వాళ్ల మతం పుచ్చుకున్నారా? వారు డబ్బులిస్తానన్నారా అని తిట్టేవాడిని. నా తల్లి తోటివారితో చర్చికెళ్ళి చాల ఆత్మీయంగా బలపడింది. నాకు అన్నము తెచ్చి యిస్తూ క్రీస్తు మాటలు తెల్పేది. నేను ఏముందో చూద్దామని విమర్శించాలని చదువుట కారంభించాను. మత్తయి సువార్త ఒకటవ అధ్యాయంలో వంశావళి తర్వాత క్రీస్తు జన్మదిన వివరాలు గ్రహించినపుడు యేసు పుడ్తాడు అతనే రక్షిస్తాడన్న మాట చదివాను. మా మత గ్రంథాలలో యిట్టి మాటలు చూడనే లేదని ఆశ్చర్యపడ్డాను. ప్రశాంతంగా



నిద్ర పట్టింది. అప్పటికే రౌడీలు నన్ను చంపాలని చూచిననూ నా బలము వల్ల కాదు దేవుని కాపుదల అమ్మ ప్రార్థనలు కాపాడాయి. బైబిలులో తప్పులు పట్టాలని చూడగా దేవుడే నన్ను పట్టుకున్నాడు. జడ్జి మారేవరకు కేసులు పొడిగించగా నేను ఎక్కువకాలము జైలులో ఉండవలసి వచ్చింది.

మత్తయి 11:28లో వాక్యము నన్ను ఆకర్షించింది. ప్రయాసపడి భారము మోయు సమస్త జనులారా నా యొద్దకు రండి అందరినీ ఆహ్వానిస్తున్న యేసు గొప్ప దేవుడే అనుకున్నాను. ఆ మాటల్లో నా రౌడీ షీటర్ స్థితిని కూడా పూర్తిగా తీసివేస్తాడా? నన్ను క్షమించి చేర్చుకొను ప్రేమ గల దేవుడా ! అని ఆలోచించాను. ఆసక్తితో వాక్యము ధ్యానం చేయుటకు ఆరంభించగా మరొక వాక్యం ఆకర్షించింది. గతంలో ప్రాణభయము, పోలీసు వారి నిఘా వుండేది. రౌడీషీటర్లు సంఖ్యలో ఏ వన్ పేరున్న వారిని ఎప్పుడైనా చంపవచ్చును. అట్టి లిస్టులోనున్నాను. ఎటు చూచినా శత్రువులే వుండేవారు. చాల వార్నింగులు వచ్చాయి. దేవుడే నన్ను కాపాడాడు.

మత్తయి 2:4లో పరిచారము చేయించుకొనుటకు కాదు అనేకులకు క్రయధనముగా తన ప్రాణమునర్పించుటకై వచ్చాడు. “నా తల్లి నీ కోసం మరణించాడని చెప్పేది. అంతేకాదు పరలోకమందు, భూమి యందు సర్వాధికారమివ్వబడిందని తెల్పారు. అద్భుతంగా రక్షణ పొంది క్రీస్తు సాక్షిగా జీవిస్తున్నాను. ఆమెన్.

## 15. విగ్రహారాధన జీవితము నుండి జీవము గల క్రీస్తును కనుగొన్నాను. అనేక కన్నీటి లోయలలో నుండి చేయి చాచి ఆదుకున్న రక్షకుని సదా సేవిస్తున్నాను

ఎలిజబెత్
పరిశుద్ధ ప్రార్థనా సహవాసము, కాకినాడ
ఫోన్ నెం. 9912993553, 9441688534

"నీవు అగ్ని మధ్యను నడుచునప్పుడు కాలిపోవు జ్వాలలు నిన్ను కాల్చవు"
– యెషయా 43:2

**పరిచయం:**



ప్రభువు నామములో అందరికి వందనాలు. నేడు సాక్ష్యము అందించు కృపనిచ్చిన దేవునికి కృతజ్ఞతలు. విగ్రహారాధన చేయు కుటుంబములో జన్మించాను. కాని అద్భుతరీతిగా బాధలలో ఆదుకున్న రక్షకుని స్వీకరించి 30 సంవత్సరాలు గడిచాయి. దేవుడనేక అనుభవాల నిచ్చారు. నా యిద్దరు బిడ్డలను దేవునిలో పెంచాను. ఒక పాప, బాబును పొందాను. నేను ఆత్మీయంగా బలపర్చబడిన సంఘము సంపూర్ణ సువార్త, జీవము గల సంఘముల దాని కాపరులు దానియేలు గారు మరియు విలియమ్స్ గారు నడిపిస్తారు.

దానియేలు గారు నేడు మరణించారు. గతంలో నా పేరు లక్ష్మి. రక్షణ పొంది నీటి బాప్తీస్మం తీసుకొన్న తర్వాత ఎలిజబెత్‌గా పేరు మారింది. నా బిడ్డలను బాల్యము నుండి సండే స్కూలులో బైబిలులో తర్ఫీదును పొందు రీతిగా నడిపించాను. నా భర్త పేరు వీరమల్లు, జెకర్యాగా మారింది. వీరిది శీతానగరము. అమ్మగారిది నర్సీపురము, ఆలమూరు మండలము. క్రీస్తును అసహ్యించుకొనేదాన్ని మా బంధువులామె క్రీస్తును నమ్మి శ్రమలపాలయిన స్థితిలో నేను దేవుని నమ్మలేదు. చాల పూజలు చేసేవారము. నాన్న భజనలు చేసేవారు. కార్తీక మాసంలో ఉపవాసాలు, మాంసాహారం తినకుండా ఉండేదాన్ని. రాత్రి నక్షత్రాలు చూచి భోజనం చేసేదాన్ని. ఒకసారి రాత్రి చుక్కలు లేనపుడు కఠిక ఉపవాసముండేదాన్ని. నేను అన్నం తినకుండా నిద్ర పోయాను.



తెల్లవారి చుక్క కనబడగానే ఏదైన త్రాగు అన్నారు. ఒకసారి నర్సిపూడిలో పీర్ల పండుగలో నిప్పు చుట్టూ తిరిగేవారు. అటుయిటు నడచుట గమనించేదాన్ని. అగ్నిలో దేవుడున్నాడేమోనని ఆలోచించి నేను అగ్నిగుండంలో నేను నడిచాను. గతంలో పిల్లలు లేరు. అత్తగారు, పుట్టింటి వారెరవరూ నమ్ముకోలేదు. చాల పూజలు చేసేదాన్ని భర్త మరలా వాళ్ళు సరికాగలవని 16వ ఏట వున్న వ్యక్తిని 11సంవత్సరాల వయస్సులో పెండ్లి చేశారు. చాలాకాలము పిల్లలు లేరు. నెలల తరబడి ఊర్లు తిరిగేవారు. అత్తగారు నన్ను ద్వేషిస్తూ చాల మాటలు పల్కుతూ అసహ్యించుకొని హింసల పాలయ్యాను. నాన్న నన్ను గుట్టుగా జీవించుకో అనేవారు. అన్నం తినబుద్ధి కాక బెంగతో తిన్నట్లు నటించేదాన్ని. ముద్ద పెట్టుకో మౌనంగా వుంటావేమి అని నన్ను కోప్పడుచూ అత్తగార్ని కోప్పడవద్దని హెచ్చరించేవారు. మాకు కరెంటు ఉండేది కాదు అని విమర్శిస్తూ ఉండేది.

చాలాకాలము పుట్టింటిలో గడుపుచు నా భర్త యింటికి వస్తే నెలకు 2రోజులు అత్తగారింట్లో గడిపేదాన్ని. పుట్టింటిలో ప్రక్కవారు కూడా నిందించేవారు. సంసారం లేదా? అనేవారు నాకు ఏదో మిషను నేర్చుకొని బ్రతకాలని అది నాన్న కొనిపెట్టారు. మిషనుతో అత్తగారింటికి వెళ్ళాను. కుంటి, గ్రుడ్డివారికి మిషను కావాలి గాని నీకెందుకని నిందించారు. యింట్లో ఉండనీయక వారిల్లు పెంకుటిల్లు ప్రక్క చిన్న తాటాకు పాక వేసి ప్రత్యేకించారు. ఒంటరి జీవితం, పిల్లలు లేరని నిందపడలేక బావిలో పడ్డాను. అనుకోని రీతిగా మామగారు చూచి బ్రతికించారు. మా నాన్నకు తెలిసి వచ్చి నన్ను తీసికొని వెళ్ళిపోయారు. మిషన్ కుట్టుకుంటూ గడిపే రోజుల్లో నా భర్త వచ్చి నాతో ఉన్నారు. వేరే యిల్లు అద్దెకు తీసుకుని యిద్దరము ఉండి జీవించాము.

ప్రైవేటులు చెప్పుచూ, మిషన్ ద్వారా సొమ్మును సంపాదించేదాన్ని. సరిగా నా భర్త యింటికి వచ్చేవారు కాదు. నాకు బాబు పుట్టాలని నా అక్క మొక్కుకున్నది. సెలవుల్లో పుట్టింటికి వెళ్ళాను. మాది తాటాకు యిల్లు కాలిపోయింది. ఏదీ అంటుకోలేదు. నా భర్త ఎటో వెళ్ళి 3 నెలలు రాలేదు. యిల్లు లేదు గనుక నాకాళి దేవుడు గొప్పయితే నాకు యిల్లు దక్కాలని పూజించాను. మిషను, మంచము తీసి భద్రపరిచారు. అప్పు చేసి యిల్లు కట్టించుకున్నాము. పిల్లలు చిన్నవారు. రూతమ్మగారు అనే క్రీస్తు విశ్వాసితో పరిచయమయింది. చాల భయంగా ఉండేది. క్రీస్తు గూర్చి రూతమ్మగారు చెప్పిననూ లక్ష్య పెట్టలేదు. నా భర్త వచ్చి కాస్త ప్రేమగా అన్నీ తెచ్చి యివ్వడం ఆరంభించారు గాని వ్యసనాల పాలయ్యింది మానలేదు.

పాప పుట్టింది. పాక వేసికొని ఉంటే యిల్లు యిస్తామన్నారు. నా భర్త నేను పాప జీవించే రోజుల్లో కార్తీక పురాణాలు నాకు వచ్చు గనుక నా దగ్గరకు బట్టలు కుట్టించుకొనుటకు వచ్చినపుడు ఈశ్వర పూజలు, త్రిమూర్తి కథలు, రామ దేవుని పూజలు, అన్ని పుస్తకములో చూచి పూవులు తెచ్చి ఏ దేవునికి ఏ పూలు యిష్టమో తెచ్చి పుస్తకము చదువు అని వారికి బ్రాహ్మణులకు తాంబూలము యిచ్చేవారు. భక్తితో జీవించాను. అందరికీ నేర్పేదానిని. 11 రకాల పిండివంటలు, శనగలు నానబెట్టి పంచుట కార్తీక మాసం ద్వాదశనియమాలు, దూది తెచ్చి వత్తు చేస్తూ పుస్తకాలు చదివి రాత్రంతా జాగారం చేసేవారము. నదీస్నానాలు పూజలలో కొనసాగేవారము. మా అత్తగారు ఆమె కుమార్తెను అల్లుడిని ప్రేమగా చూచేవారు. పిండివంటలు, కూరలు వండించి కష్టపడి పని చేసేదాన్ని.

నా భర్త ఒకసారి మంచం మీద నుండి క్రింద పడిపోయారు. ఎందరో చూచారు. మీరు త్రాగి బట్టలు సరిలేక పడిపోయారని అవమానంగా మాట్లాడారు. ఏ దేవుడూ మాట్లాడలేదు అని ఆలోచన వచ్చింది. మా పిల్లలు అపుడపుడు చర్చికి వెళ్ళేవారు. నా దేవుడంటే నాకిష్టము. బొట్టు గాజులు తీసి వేయాలా అని వాదించేదాన్ని. క్రీస్తును చివరికి సవాలు చేస్తూ, నా భర్త పరిపూర్ణంగా మారితే క్రీస్తునే నమ్ముతానని తలంచాను. రూతమ్మతో చర్చికి వెళ్ళగా మంచి పాటలు ఆకర్షించాయి. ఆఖరు దినాల్లో శ్రమలు వివరించారు. రూతమ్మ రోజు ప్రార్థన చేసికొనేవారు. వెళ్ళి వారితో కూర్చొని పాటలు పాడి ప్రార్థన చేయుట విన్నాను. చక్కగా అందరి కొరకు ప్రార్థన చేయుట ఆసక్తిగా ఉండేది. బైబిలు చదువుకో అన్నారు. 1పేతురు 4 అధ్యాయంలో దేవుని చిత్తానుసారంగా జీవించుటకు మనము మార్చుకోవాలని ఉంది. దేవుని వాక్యం ఆయుధంగా ధరించుకోవాలనుకుని చూపిన మాటలు నా హృదయాన్ని హత్తుకున్నాయి. క్రీస్తు ఎందుకు శిలువ మరణం పొందారని ఆలోచించగా దర్శనాల ద్వారా ఎన్నో ప్రశ్నలకు జవాబు తెలియజేసారు. యితర దేవుళ్ళు చనిపోయిన లేవ లేదు కద ! నెమ్మదిగా పూజలు క్రమంగా మానివేసాను. నాన్న గతంలో శ్లోకాలు నేర్పించారు గనుక అవి చదివాను. గనుక ప్రార్థనలో శ్లోకాలు వచ్చేసాయి. నాకు ప్రార్థన నేర్పమని అడిగిన నాపై వెలుగు ప్రకాశింప చేశారు. దర్శనంలో ఒక చెరువు, ప్రక్క కోడి నీళ్ళలో పడి చనిపోవుట చూచాను. నిద్రించుచున్న నీవు లెమ్ము అన్నారు.



ఈ క్రీస్తులో చరిత్ర ఉంది. గొప్ప దేవుడిని తెలిసికోలేక పోయాను. ఎందరో నశించి పోతున్నారు? క్రీస్తు దర్శించాడు. దేవుని వాక్యంలోని తెలిసిన విషయాలన్ని యిరుగు పొరుగువారికి చెప్పుటకారంభించాను. దేవునిలో రుచి తెలిసేక నమ్మాలి. నా విశ్వాసం బలపడితే నా భర్త మారాలని తలంచి ప్రార్థించాను. యింట్లో దేవుళ్ళ ఫోటోలన్నీ తీసేసాను. నా భర్తతో మనకు ఒకే దేవుడుండాలన్నాను. కాస్త శ్రమ కల్గింది. నా నాన్నగారితో చెప్పి నన్ను నిందించారు. ఏ దేవుడు మాట్లాడలేదు. క్రీస్తు నా భర్తను మార్చాలని పూజలు మానను. ఆయన వ్యసనాలు మారాలి. బాగు పడాలని ఈ దేవునిని ఆశ్రయించాను. నేను నా భర్తతో భరించిన బాధలు బట్టి మారాను. నీకు అవమానమయితే మీ యింటికి కూడా రానన్నాను.

నా తమ్ముడు నాతో మందిరానికి వచ్చేవాడు. 2 సంవత్సరాల చదువులో సగము అద్దె నీవు నేను పంచుకుందామన్నాడు. ఆ స్థలంలో దేవునిలో ఉండి మంచి సహవాసములో ఉండునట్లు సహాయం చేయండి అని ప్రార్థించాను. ఒక యింటిలో అద్దెకుండే వారము. ఆమె సాంబ్రాణి పొగ వేసేది. ఆ యింటి వారి పిల్లలతో నా పిల్లలను బాగా చదివించాలని కోరుకున్నాను. ఇంగ్లీషు మీడియం చదువు కావాలని కోరాను. వారికి ఫీజులు తట్టుకోలేక పోయాను. స్కూలు అధికారితో మాట్లాడి ఫీజులు తగ్గించాలని కోరుకున్నాను. వారిని చాల బ్రతిమిలాడేదానిని. పేదవారికి కోరికలు ఉండకూడదా? అని ప్రార్థించేదానిని. చదువులో పిల్లలు చాల శ్రద్ధగా ఉండేవారు. నా భర్త, యిరుగు పొరుగువారు నిరుత్సాహపర్చేవారు. మిషను కుట్టుకొని డబ్బు సంపాదించి ఫీజు కట్టేదాన్ని. సండేస్కూలు క్రమములో పెంచాను.

కొందరికి మిషన్ నేర్చుకొనేవారికి నేర్పించి డబ్బులు సంపాదించే దాన్ని ఒకసారి దగ్గరగానున్న యింటికి పోగా వచ్చి పాకలన్ని రెండవసారి అంటుకొని పోయి 360 పాకలు అంటుకున్నాయి. నా యింటికి మంటలు రాలేదు. ఆ యింట్లో సామాను బయటకు తెచ్చి భద్రపరిచారు. ఎవరిల్లు ఎక్కడుందో వెదకుకోవలసి వచ్చింది. తర్వాత చిన్న పాక కట్టుకున్నాము. ప్రభువా నాకొక యిల్లు యివ్వండయ్యా అని ప్రార్థించగా లోను ద్వార యిల్లు పొందాము. నా వద్ద 50రూ. ఉన్నవి. దేవుడికి చందా వేయాలని ప్రేరణ కలిగింది. దేవునికే యిచ్చేసాను. ఆ తర్వాత రోజు నా భర్త సరుకులన్నీ వేయి రూపాయలు విలువ గలవన్ని తెచ్చి యిచ్చారు. ఆ రీతిగా సహాయపడ్డారు. యెషయా 43లో వాగ్దానం బట్టి అగ్నిలో పడి దాటునపుడు జ్వాలలు కాల్చలేదు. దేవుడే రక్షించాడు.

నా కుమారునికి ఉద్యోగం వచ్చింది. కలలో మోజెస్ చౌదరిగారు కన్పించి నీకు సహాయపడే స్నేహితుల ద్వారా సహాయం లభిస్తుందని తెల్పారు. ఐగుప్తు ధనం కంటే దేవునిలో రెండింతల మేలు లభిస్తుందన్న వాగ్దానం యిచ్చారు. నాకు రెండు గృహాలు ప్రభువిచ్చారు. ఇచ్చేవారిగ చేసారు. తల ఎత్తువారిగా చేసారు. చాల దర్శనాల ద్వారా దేవుడు ఎన్నో ఆత్మీయ విషయాలు నేర్పారు. అల్లుడు అగస్టీనుగారు సాక్ష్యము చెప్పు అవకాశమిచ్చారు. అనేక ఆత్మల సంపాదనలో పరిచర్య ఫలింపచేసారు. 35 మందికి బాప్తీస్మములిప్పించాను. అనేక సంఘాలలో సాక్ష్యము వివరించే అవకాశాలు ప్రభువిచ్చి ఆయన నామమునకు మహిమ కల్గు ధన్యత నిచ్చారు. నా భర్త కూడా క్రీస్తు శక్తిని గ్రహించగల్గుచున్నారు. నేను ఎన్నో శ్రమలు భరించి క్రీస్తే గొప్ప రక్షకుడని రుచి చూచి మీకు చెప్పగల్గుచున్నాను. అందరము క్రీస్తు వారసులు కావాలని ప్రార్థన. ఆమెన్.



## 16. క్రీస్తు తెలియని హిందూ సాంప్రదాయాలతో పెరిగిననూ క్రీస్తు నన్ను వెదకారు స్నేహితుల ద్వారా మందిరములో చేరి రక్షణ పొంది సాక్షిగా జీవిస్తున్నాను

**శ్రీమతి శ్రావణి ఆర్యన్ జోసెఫ్**

**జె.ఎస్.ఎమ్ పరిచర్యలు, విశాఖపట్నం**

**ఫోన్ : 7702290899**

**"నేను నిన్ను విమోచించి యున్నాను. భయపడకుము. పేరు పెట్టి నిన్ను పిలిచి యున్నాను. నీవు నా సొత్తు" – యెషయా 43:1**

**పరిచయం :**

ప్రభువు నామములో అందరికీ వందనాలు. నాకీ అవకాశమిచ్చిన దేవునికి జె.ఎస్.ఎమ్ మినిస్ట్రీస్‌కి వందనాలు. నేనెలా దేవునిని తెలిసికో గల్గానో నా సాక్ష్యము వివరించాలని ఆశిస్తున్నాను. నేనొక హిందూ కుటుంబములోనే జన్మించాను. నా విద్యాభ్యాసము నర్సింగ్. నేను నర్సింగ్ కోర్సు ముందు అనగా 4 సంవత్సరాల క్రితం క్రీస్తు అనగా ఎవరో తెలియదు. నా స్నేహితుల ప్రోత్సాహంతో క్రైస్తవులారాధించే మందిరానికి వెళ్ళాను. అక్కడ వారు పాడిన పాటలు చాల ఆకర్షించాయి. వారితో పాటుగా ప్రార్థించుట తెలియదు. మౌనంగా ఉండరాదు అన్న వాక్యం విన్నాను.

నాకు ఎవరినీ ఏమి అడగాలని మనస్కరించేది కాదు. దేవునిని ప్రార్థించమని మందిరములో పెద్దలు ప్రోత్సహించగా ప్రభువా నాకు ప్రార్థన నేర్పండి అని అడిగాను. విశ్వాసంలో ఎదుగుచున్న రోజుల్లో నా గదిలోనున్న హిందూ స్నేహితులు నన్ను విమర్శించేవారు. మనకెందరో దేవుళ్ళు వున్నారు కద ఎందుకు క్రీస్తును కొలుస్తున్నావు? మౌనంగా ఉండేదాన్ని. క్రీస్తును యిష్టపడుచున్నందుకు నామకార్థ క్రైస్తవురాలివలె కేవలము ఆదివారం చర్చికి వెళ్తూ వస్తూ ఉండేదాన్ని. ఒక అక్క నన్ను పిలిచి బైబిలు స్టడీ వుంటుంది, నీవు కూడా పాల్గొనవచ్చునని సలహా యిచ్చింది. మేరిసిస్టరు నన్ను ఆరాధనకు తీసుకొని వెళ్ళింది. పరిశుద్ధత అనగా ఏమి? పాపమనగా ఏమి? వివరంగా తెల్పారు. బాప్తీస్మం తీసికోవాలన్నవారు పేరులు యివ్వమన్నారు. నేను మారు మనస్సు పొందునట్లు ఆరాధన సమయంలో తెలిసికొని దేవుని చెంత నా పాపాలు క్షమించమని అడిగి రక్షణ నిశ్చయత పొందాను. బాప్తీస్మం తీసికోగలవా అని అడిగినపుడు ప్రార్థించాను. ఉద్యోగంలో సెలవు లభించ లేదు కాని తర్వాత వెంటనే నీవు సెలవు

కావాలన్నావు కద అనగానే వెంటనే బాప్తీస్మమిచ్చు స్థలము చేరి నీటి బాప్తీస్మం తీసికొన్నాను. ఆ తర్వాత ఆ ఉద్యోగము మానుకొని దూరంగా ఉన్న ఆస్పత్రిలో చేరిపోయాను. అది చర్చికి దూరంగానే ఉండేది. మేము ముగ్గురు స్నేహితులము కలిసి ప్రార్థించే వారం. నా కుటుంబీకులకు నా విశ్వాసము గూర్చి తెలిసింది. పెండ్లి ప్రయత్నాలు చేస్తున్న నా తల్లిదండ్రులు ఉద్యోగం మాన్పించి యింటికి తీసికొని వెళ్ళారు.

మా అమ్మగార్కి అనారోగ్యంగా ఉందని అబద్దాలు చెప్పి నన్ను హాస్టలు నుండి విశ్వాసం నుండి తప్పించాలని చాల ప్రయత్నించారు. నేను ఏడ్చి ప్రార్థించాను. సహవాసం లేకపోతే క్రీస్తుకు దూరం కాగలనని చాల బాధ భయం ఆవరించాయి. నామకార్దంగా భక్తి నమ్మకము క్రీస్తుపట్ల ఉన్నదని తలంచారు. గాని నాలో గాఢంగా నాటుకున్న దృఢ విశ్వాసం క్రీస్తు పట్ల స్థిరంగా ఉన్నదని గ్రహించుకోలేక అమ్మ, నాన్న చాల కలవరపడ్డారు. నేను దారిలోనే ఏడుస్తూనే ఉన్నాను. ఆ రాత్రంతా కన్నీటితో ప్రార్థించాను. ఆ రాత్రి వాగ్దానం చేసారు. నీకు విరోధముగా వాజ్యమాడువారు ప్రక్కకు తొలగిపోతారన్న మాట ఆధారంగా ఆ ఉదయాన్నే మా తల్లిదండ్రుల దగ్గరకు బయలుదేరాను. విశ్వాసుల మాటలు అవునంటే అవును కాదంటే కాదన్నట్లు ఉ ండాలి. ప్రభువా, నీ కొరకే జీవించాలి అని ప్రార్థించాను. పూజలు చేయమని అడిగితే వద్దన్నానని తమ్ముడు, అమ్మ బాగా కొట్టారు. చెప్పుతో కొట్టారు. యేడుస్తూనే థాంక్యూ యేసు అనుకొన్నాను. నేను తిన్నానా లేదా పట్టించుకోలేదు. బ్రతుకుట క్రీస్తే అనిపించింది. చనిపోవుట నీకిష్టమైతే నన్ను సిద్ధపర్చు అని ప్రార్థించాను. బైబిలులన్ని పడవేసారు. పుస్తకాల్లో బైబిలు దాచి 14 రోజుల్లో బైబిలు పూర్తి చేసాను. 3 రోజుల్లో క్రొత్త నిబంధన చదివేసాను. నేనంటే ఎంతో యిష్టపడ్డ నా అమ్మ, నాన్న, తమ్ముడు చాల అసహ్యించుకున్నారు. దేవుడు నా జీవితంలో నేర్చుకొనే గొప్ప అనుభవాలిచ్చారు. బైబిలు దూరమైనపుడు దాని విలువ అర్థము కాగలదు. దేవునికి యిష్టంగా ఉండాలని కోరే దానిని.

నాకొక సారి దర్శనములో ఒక వ్యక్తిని చూచాను. పేరు తెలిసికొన్నాను. ప్రార్థన చేసి వాక్యం ద్వారా తెలియాలి అని ప్రార్థించాను. నమ్ముట నీవలనైతే సమస్తమూ సాధ్యమగును అనే మాట నమ్మాను. దేవుడు చెప్పిన వ్యక్తిని వివాహం చేసికొన్నాను. మతాలు తేడా కాదు మార్గమే. విగ్రహారాధన తీవ్రంగా చేసేదాన్ని. అన్య జనులలో వెలుగుగా ఉంచదలిచారు. నీవు ప్రేమించావా? అని అడిగారు ఏడుస్తూ ప్రార్థించేదాన్ని. టి.వి. కూడా కట్టేసే వారు. 10 నెలలు మనస్సులోనే ధ్యానిస్తూ స్తుతిస్తూ ఉండగా



చాల విషయాల్లో ఆటంకము కల్గించేవారు. జోసెఫ్‌గారి వివరాలు చెప్పాను. కావలసిన డబ్బు, బంగారము యిస్తాను. వదులుకో అన్నారు. ప్రార్థన చేసికొని విశ్వాసంతో ఎదురు చూచాను.

క్రైస్తవులంతా భక్తిగా ఉండుట లేదు. జీవితం వేరు భక్తి వేరు అన్నారు. ఎవరి తీర్పు వారిదే అన్నాను. మేము పెండ్లి చేయమన్నారు. నన్ను యింట్లో నుండి పంపివేసారు. ఎన్ని గంటలు ఏడ్చినా చూస్తూ ఉండే వారు ప్రభువా కట్టుబట్టలతో బయటకు వెళ్ళిపోతానని తలంచి దేవునికై నిలబడ్డాను. నాకు తగిన ఆదరణ యిచ్చేవారు వివాహము కొరకు ప్రార్థించాము. జోసెఫ్ అమ్మగార్కి ప్రభువు చూపించారని తిట్టారు. కట్నం తీసుకోక ఘనంగా ఖర్చు పెట్టుకొని చాల ఘనంగా పెండ్లి చేసారు. మనుష్యులపై ఆధారపడ రాదని నేర్పారు. ఏదీ తక్కువ లేక అన్ని విషయాల్లో స్వంత బిడ్డగా ప్రేమించే అత్త మామలు నన్ను ప్రేమిస్తున్నారు. దేవునికే వందనాలు. నేను, నా భర్త వాక్యానుసారమైన పరిచర్య కొరకు ప్రార్థించండి.

మా అత్తగార్కి నన్ను చూపించి దర్శనంలో స్థిరపర్చారు. దేవునిలో వున్న వ్యక్తి చాలు ప్రభువా అని ప్రార్థించుట దేవుడు నా అభ్యర్థన గౌరవించారు. మా పెండ్లి పెద్దలు నిర్ణయించింది కాదు దేవుడు నిర్ణయించి చేసారు. వాక్యానుసారంగా ఉండి సేవలో సహకరించే భార్యకై నా భర్త ప్రార్థించారు. 5సం. నా భర్త పెండ్లికై ప్రార్థించారు. నా అత్త గారికి కేన్సరు బాగు చేసారు. నా యింటికి వచ్చే అమ్మాయి కావాలని నా భర్త ప్రార్థించారట.

ప్రార్థన ద్వారా దేవుని హస్తము గొప్ప కార్యాలు చేయగలదు. మా పరిచర్యకు జె.ఎస్.ఎమ్ ప్రార్థనా విజ్ఞాపన చేసే వారున్నారు. ఘనమైన వివాహం జనవరి 2021 6వ తేదీ జరిగింది. మా కొరకు ప్రార్థించండి. మా సేవ దేవుని మహిమార్థం వుండునట్లు ప్రార్థించండి. ఆమెన్.

## 17. భాషలు వేరు కులాలు, మతాలు విభిన్నములు గాని క్రీస్తు అందరికి ప్రభువని తెలిసికొని నిర్భయంగా క్రీస్తును అంగీకరించి కుటుంబముతో క్రీస్తునే సేవిస్తున్నాము

శ్రీమతి స్వరూప శాంభవి
ఫోన్ : 9789840343

**"నిన్ను విడువను, ఎడబాయను. నిబ్బరము కల్గి ధైర్యముగా నుండుము"**
**– యెహోషువా 1:6**

**పరిచయం:**



దేవునికి స్తోత్రము. ప్రభువైన యేసుక్రీస్తు నామములో అందరికి శుభములు. నా జన్మదిన సందర్భములో ఈ అద్భుత సమయంలో నా సాక్ష్యమును పంచుకొనే తరుణానికై స్తుతులు. నా సాక్ష్యము ఆయన మహిమార్థము అనేకులకు ఆశీర్వాదకరంగా ఉండాలని నా దీన ప్రార్థన. నాలుగు అంశాలుగా నా సాక్ష్యాన్ని వివరించదలిచాను.

1. నేనెలా రక్షింపబడ్డాను?

2. యవ్వనకాలంలో రక్షింపబడిన తర్వాత ఏ రీతిగా వాడబడ్డాను?

3. నా విశ్వాసానికి తగిన భర్తను ఏ రీతిగా పొందాను?

4. కుటుంబ జీవితంలో ఎదుర్కొన్న శోధనలు ఉపవాసం ద్వారా జవాబు పొందుట.

బాల్యంలో నా తల్లిదండ్రులు నాకు పెట్టిన పేరు, శాంభవి. సాధారణ హైందవ కుటుంబములో జన్మించాను. నా తల్లిదండ్రులతో నా బాల్య కాలమంతా తమిళనాడులో గడిపాము. ఆ తర్వాత తమిళనాడునుండి ఆంధ్ర ప్రదేశ్‌లోని రాజమండ్రి చేరాము. మేమంతా చాల నిష్టతో పూజలు చేసేవారము. వారానికి మూడుసార్లు ఉపవాసం చేస్తూ పూజలు చేసేవారము. వేడుకలలో విగ్రహాలకు పసుపు, కుంకుమ పూసేవారం. ఎన్ని పూజలు చేసిననూ, కోరిన నెమ్మది, సమాధానం మాలో ఉండేది కాదు. మేమంతా స్కూలు పెట్టి నడిపించగా ఎంతో పెట్టుబడి రహస్యంగా తెచ్చి పెట్టిననూ



కలిసి రాలేదు. నేను చాలా శ్రద్ధగా చదివేదానిని. ఇంజనీరింగులో ప్రవేశం కల్గింది. ఆర్థికంగా చాలా దిగజారిపోగా నాలో చాలా వేదనగా నుండేది. నాలో వేదన వల్ల శ్రద్ధగా చదువు సాగనందున నాకు చాల తక్కువ మార్కులు వచ్చాయి. చాల నిరుత్సాహం ఆవరించింది. ఈ బాధలన్ని దేవుని చేరుటకేనని తెలియలేదు. ఆ రోజుల్లో నేను చదువుకొనే రోజుల్లో క్రొత్తగా పద్మజ అనే అమ్మాయి రెండవ సంవత్సరము కోర్సులో చేరింది. నాతో చాల ప్రేమగా మాట్లాడేది. క్రీస్తును నమ్మిన విశ్వాసి గనుక క్రీస్తు గూర్చి నాతో చాల వివరంగా చెప్తూచూ వుండేది. నాకు యితర దేవుళ్ళ గూర్చి వినుట కిష్టం వుండేది కాదు. క్రిస్‌మస్ ఆరాధనలు చాల సందడిగా వుంటాయని నన్ను రమ్మని ఆహ్వానించింది. బలవంతం చేయగా వెళ్ళాను. ఆరాధనలో చక్కని పాటలు, మంచి మాటలు నన్ను చాల ఆకర్షించాయి. అందరు ప్రార్థించుట గమనించి నేను కూడా అనుకరించి ప్రార్థించాను. యేసు ఒక దైవమని నమ్మినందున ప్రార్థనలలో పాల్గొనుటను బట్టి, నేను కూడా ప్రార్థించుకొనుట వల్ల నా మనస్సు భారము తగ్గిన భావన కల్గింది.

తర్వాత సంవత్సరములో పద్మజ తిరిగి నన్ను చర్చికి రమ్మని పదే పదే కోరింది. మొదటి రెండు వారాలు ఆమె కోరిందని వెళ్ళిననూ మూడవ వారం నా యిష్టతతో చర్చికి వెళ్ళుటకారంభించాను. ఎంతో నెమ్మది, ప్రశాంతత, సమాధానము నాకా మందిరములో లభించింది. నాకు సరిగా ప్రార్థించుట గానీ, వాక్యము చదువు పద్ధతి గాని సరిగా తెలియదు. ఒక్కొసారి ఆరాధనలో దైవజనుడు తెల్పిన వాక్యాలన్నీ చాల ఆదరించేవి. యెషయా 66:13లో ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను నిన్ను ఆదరించెదను. ఎంతో గొప్ప అద్భుత వాక్యంగా తోచింది. గొప్ప ధైర్యము కల్గి ప్రార్థన చేయుటకు ఆరంభించాను. నాకొక బైబిలు యిచ్చి, క్యాలండరులో నున్న వాక్యాలు చదువుట నేర్పించారు. ఏ రోజు వాక్యం ఆ రోజు చదువుటకారంభించేదాన్ని. చదువుపట్ల శ్రద్ధ కల్గింది. తరగతి పరీక్షలలో మంచి మార్కులు పొందగల్గాను. మందిరానికి క్రమము తప్పకుండా వెళ్ళేదాన్ని.

దేవుని ఆశీర్వాదం నాపైనుండగా తరగతిలో ప్రథమ స్థానము పొందాను. దేవుని యందలి భయభక్తులు జ్ఞానమునకాధారమని తెలిసికొన్నాను. నాలోనున్న పిరికితనము బలహీనతలు ఒంటరితనం వల్ల దిగులు అన్ని క్రమంగా సమసి పోయాయి. ప్రతి విషయంలో దేవునిపై ఆధారపడుట నేర్చుకున్నాను. ఏ విషయంలోనైనా పొరపాటులో పడిన వెంటనే పశ్చాత్తాప పడి సరిచేసికొని క్షమాపణ అడిగి నెమ్మది

పొందేదానను. సెలవులు యిచ్చినపుడు నా తల్లిదండ్రుల ఊరు వెళ్ళాను. నాలో కల్గిన క్రొత్త విశ్వాసం గూర్చి వారికి తెల్పాను. యింట్లో క్రమంగా చేసే విగ్రహారాధన చేయమని బలవంతం చేసారు. నేను చేయను. అది పాపం అన్నాను. తల్లిదండ్రులు చాల కోపపడ్డారు. కానీ నా విశ్వాసమును వదులుకోలేదు. క్రీస్తును వెంబడించుటకే యిష్టపడ్డాను.

నా కొరకు సంఘములో విశ్వాసులు కూడా క్రమంగా ప్రార్థించేవారు. మా ప్రార్థనల ఫలితంగా క్యాంపస్ ఇంటర్వ్యూలో నేను సెలెక్ట్ అయ్యాను. యింకా ఇంజనీరింగు చివరి సంవత్సరము పూర్తి కాలేదు. ఆ సమయములో నీటి బాప్తీస్మము గూర్చి ప్రసంగాలు విన్నాను. పశ్చాత్తాప ప్రార్థనద్వారా నా బలహీనతలన్ని ఒప్పుకొని క్రీస్తు రక్తంలో కడుగబడిన అనుభవంతో నమ్మి బాప్తీస్మం పొందితే రక్షింపబడుదురన్న వాక్యము ఆధారంగా నేను నీటి బాప్తీస్మం తీసికొన్నాను. నా తల్లితో కూడా నా నమ్మకాన్ని తెల్పాను. తర్వాత అద్భుత రీతిగా నాకు చెన్నైలో ఉద్యోగము లభించింది. స్థానికంగా నున్న సహవాసాన్ని వదులుకోవాలంటే చాల బాధ కల్గింది. ఎవరు నాకు క్రొత్త ప్రాంతంలో దైవ సహవాసాన్ని అందించగలరు? ఎవరు తోడుగా నుంటారో అర్థం కాలేదు. ఎంతో భారంతో సమయోచిత సహాయముకై భారంతో ప్రార్థించి కనిపెట్టాను.

మరలా ప్రభువు వాక్యం ద్వారా నాతో మాట్లాడారు. ఆత్మీయంగా పోషించిన దైవజనులను విడిచి పెట్టుటకు చాల బాధపడ్డాను. యెహోషువా 1:5,6. నిన్ను విడువను, ఎడబాయను. ధైర్యంగా ఉండాలని ప్రభువు తెల్పారు. అంతేకాదు బైబిలు వాక్యాధారంగా యోహాను 14:14 నా నామమున ఏది అడిగినను ఇస్తానన్నారు. యీ వాక్యాలన్నీ బలపర్చాయి. ప్రసిద్ధిగాంచిన కల్వరి మినిస్ట్రీస్ జయపాల్‌గారు మద్రాసులో నిర్వహించే సహవాసానికి నన్ను పరిచయం చేసారు. నేనున్న హాస్టలులో అందరూ క్రొత్తవారుండేవారు. ఒక్కదాన్నే ఆదివారం సహవాసం కొరకు జయపాల్ గారు నిర్వహిస్తున్న మందిరానికి వెళ్ళేదాన్ని. ప్రతి శుక్రవారం నిర్వహించే ఉపవాస ప్రార్థనలకు కూడా వెళ్ళేదాన్ని. మందిర పరిచర్యలో ఏదైనా పని చేయాలన్న ఆశ కల్గి యున్నాను. సంతోషపెట్టుటకై జయపాల్ అయ్యగారు బుక్స్ స్టోర్ నిర్వహణ పని శని, ఆదివారల్లో నిర్వహించాలని తెలియజేసారు.

యెష. 49:3,6 వాక్య భాగాల ద్వారా నన్ను బలపర్చారు. నా సేవకుడవు గనుక నీలో నేను మహిమ పర్చుకుంటాను. అన్య జనులకు వెలుగై యుంటావని



వాగ్దానము చేసారు. దేవునికి సాక్షిగా నుండాలన్న ఆశ కల్గింది. కీర్తనలు 17:15. నీతిగలవాడనై నీ ముఖ దర్శనము చేసెదను. నా ఆశను తీర్చుకొందును. ఒకరోజు ఆరాధనలో నా పేరు శాంభవి బదులుగా స్వరూప అని దైవజనుడు మార్చారు. ప్రభువు సేవ చేయాలని ప్రోత్సహించారు. అద్భుతరీతిగా ప్రభువే నా ఆశలన్నీ తీర్చారు. సెలవు దొరికిననూ నా స్వంత తల్లిదండ్రులను చూడాలన్న ఆశ ఉండేది కాదు. దేవుని సేవలో ఏకీభవించాలన్న తపనతో పని చేసాను. పాస్టరమ్మ గారు కూడా నాకెన్నో మెళకువలను నేర్పించారు. వివాహము కొరకై నా తల్లిదండ్రులు ఆలోచించేవారు. క్రీస్తును నమ్మిన వ్యక్తి నాకు కావాలన్నాను.

వివాహము పట్ల నీ ప్రత్యేక చిత్తము చూపించండని దేవునిని కోరాను. "ప్రభువా నీ సేవయందు ఆసక్తి కల్గిన వ్యక్తిని చూపించండి" అని ప్రార్థించాను. గొప్ప స్టేటస్‌గాని ఉద్యోగం గాని కోరలేదు. కొన్ని రోజుల తర్వాత ప్రభువు ఎన్నో వాగ్దానాలనిచ్చి బలపర్చారు.

ద్వితీయో 31:6 – "నీ ముందర నడుచువాడు యెహోవా, ఆయన నీకు తోడై యుండును. ఆయన నిన్ను విడువడు, ఎడబాయడు. భయపడకు, విస్మయమొందకు". అనేక వాక్యాలతో ధైర్యపరచారు.

కీర్తనలు 13:8 – "యెహోవా నా పక్షమున కార్యము సఫలము చేయును. యెహోవా కృప నిరంతరముండును. నీ చేతి కార్యములను విడిచిపెట్టకుము". మా సంఘములో పరిచయమయిన ఒక ఆత్మీయ తల్లిగారు హిందూ సాంప్రదాయాల నుండి విడుదల పొంది తల్లిదండ్రులు సమ్మతించకపోయిన ధైర్యముగా విశ్వాసం కాపాడుకొను వ్యక్తిని పరిచయం చేశారు..

ఆత్మీయ తల్లిగారి పరిచయమును బట్టి ఆయన ఆశయము మేరకు శ్రీనివాసులు గారు తగిన వరుడని ఎంచి పరిచయము చేసారు. రూతు 2:12. "యెహోవా నీకు ప్రతిఫలమిచ్చును. సంపూర్ణ బహుమతినిచ్చు" నన్న వాగ్దానాన్ని నమ్మాను.

హెబ్రీ 6:14,15 – "నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును. నిశ్చయముగ నేను నిన్ను విస్తరింతును". అబ్రహాము ఆ మాట నమ్మి అతడు ఓర్పుతో సహించి ఆ వాగ్దాన ఫలము పొందెను. నా ఆలోచనా సరళి నా తల్లిదండ్రులకు అంతుపట్టలేదు. భాషలు వేరు. రాష్ట్రాలు వేరు. కులాలు వేరు, ఆచారాలు వేరు. క్రీస్తులో యీ

తేడాలేమి ఉండవని యిద్దరమూ నమ్మాము. ప్రభువు మా యిద్దరికి ఇచ్చిన వాగ్దానమేమనగా కీర్తన 118:23.

యిది యెహోవా వలన కలిగినది. అది మన కన్నులకు ఆశ్చర్యము. ఇది యెహోవా ఏర్పాటు చేసిన దినము. దీనియందు మనము ఉత్సహించి సంతోషించెదము. విశ్వాసుల సమక్షంలో పరిశుద్ధ వివాహము జరిగింది. ఆత్మలో ఐక్యతలో కొనసాగుతున్నాము. విశ్వాస జీవితంలో శోధనలెన్నో ఎదుర్కొన్నాము. దేవుని తట్టు చూడగా విడిపించగలరనే నమ్మకంతో సాగిపోయాము.

విశ్వాసాన్ని పరీక్షించుటకై కొన్ని పరీక్షలు ఎదుర్కొనుట తప్పలేదు. దేవునికి అసాధ్యమైనదేమి లేదు. 2014లో మొదటి పాపను పొందాము. ఉద్యోగాలు చేసిననూ జీతాలు సరిగ్గా పొందలేనందున ఆర్థికంగా చాల యిబ్బందులు ఎదుర్కొన్నాము.మా యిద్దరి హృదయాల్లో నెమ్మది కరువయింది. ఉపవాసముండి ప్రార్థించగా జూలై 31వ తారీఖులోపుగానే ఉద్యోగము వచ్చు కృపనీయమని గోజాడి ప్రార్థించగా, మా ప్రార్థనల ఫలితంగా దేవుడు క్రొత్త ఉద్యోగము దయ చేయగా కృతజ్ఞతతో స్తుతించాము. 2017వ సంవత్సరములో రెండవ పాప పుట్టింది. చెన్నై వదిలి బెంగుళూరు చేరాము. దేవుని సేవ చేయాలన్న ఆశతో కనిపెట్టాము. అనేక వాగ్దానాల ద్వారా మా విశ్వాస జీవితాన్ని బలపర్చారు. యెషయా గ్రంథములో నీ గుడారముల త్రాళ్ళను పొడుగు చేయుము. కుడి ఎడమలకు వ్యాపించెదవు. ధైర్యము పొందగా మరొక వాక్య భాగంతో మాట్లాడారు. జెకర్యా 2:5. "దానిచుట్టూ అగ్ని ప్రాకారముగా ఉందును.

జకర్యా 3:7 – "నా మార్గములలో నడుచుచు, నేను నీకప్పగించిన దానిని భద్రముగా గైకొనిన యెడల నీవు నా మందిరము మీద అధికారివై నా ఆవరణములను కాపాడువాడవగుదువు మరియు ఇక్కడ నిలువబడు వారికి కలిగినట్లు నా సన్నిధిని నిలుచు భాగ్యము నీకిత్తును". యిట్టి రీతిగా మా యిద్దరి జీవితాలను నడిపిస్తూ గొప్ప కృప చూపుచున్నారు. మా సంపూర్ణ సేవా భారంకై ప్రార్థించండి. ఆమెన్.



## 18. దేవుడు నన్ను మరణము నుండి తప్పించగలడా అని దుఃఖములో నుండగా విశ్వాసులిద్దరు క్రీస్తు చెంతకు నడిపించగా క్రీస్తు దర్శించి స్వస్థత యిచ్చారు

**శ్రీమతి సీయోను కుమారి**
J.S.M. Ministries, జె.ఎస్.ఎమ్. మినిస్ట్రీ, విశాఖపట్నము
**ఫోన్ : 7702290899**

**"నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే" – నిర్గమ 15:26**

**పరిచయం:**

దేవుని నామమునకు వందనములు. నా పేరు సీయోను కుమారి. దేవుడు నా పట్ల చూపిన ప్రేమ ద్వారా అద్భుత స్వస్థతా సాక్ష్యం మీకు వివరించాలని ఆశిస్తున్నాను. 1999 సంవత్సరములో భయంకర బాధ ఎదుర్కొన్నాను. నేను మా అత్తగారు భర్త కుటుంబీకులం అంతా భయంకరమైన విగ్రహారాధన చేసేవారము. ప్రతి దేవుడిని కొలిచేవారం. అయ్యప్పను కొలిచేవారం. ప్రతి దేవాలయంలో పూజలు క్రమంగా చేసే వారము. మేము చాల ధనవంతులు అని పేరు పొందిన రీతిగా కారు, లారీ, బంగారము సమృద్ధిగా ఉన్న జీవితాన్ని గడిపాము. కారు యాక్సిడెంటు వల్ల నష్టంతో పాటు లారీ పోయింది. క్రమంగా ఆస్తి అంతా పోగొట్టుకొని



అతి పేద స్థితికి చేరాము. దీనస్థితికి చేరాము. నాకిద్దరు కుమారులు కల్గారు. పెద్ద బాబుకు 4 సంవత్సరముల వయస్సు. చిన్నబాబుకు 6 నెలలు వున్నపుడు నాకు అనారోగ్యం కల్గింది. మేమున్న పరిస్థితులలో బంధువులు స్నేహితులు ఎవరూ నా దగ్గరకు రాలేదు. అనాథలుగా కాలము గడిపాము.

మెడ క్రింద గడ్డ వచ్చి దానికి రంధ్రము పడింది. వైద్యానికి డబ్బు లేదు. విశాఖలో కె.జి. హెచ్ ఆస్పత్రిలో చూపించాము. ఆ గాయములో రక్తము చీము ధారగా కారుతూ ఉండేది. వైద్యులు పరీక్ష చేసి గుండెలో కేన్సరు వుంది చీము ప్రక్కటెముకలలో రంధ్రములు ఏర్పడి చీము రూపంలో కారిపోతుందమ్మా అన్నారు. రెండవ అభిప్రాయంగా అమెరికన్ ఆస్పత్రిలో కూడా చూపించాము. ఆ ఆస్పత్రి వారు చీము రక్తము స్పెసిమన్‌ను హైదరాబాదు పంపి పరీక్ష చేయించారు. వైద్య

పరీక్షల ఫలితాలు తెల్పారు. రెండు స్థలాలలో చెప్పిన రిపోర్ట్ అన్ని ఒకే ఫలితాలు తెల్పాయి. కేన్సరు వ్యాధి అన్నారు. ఎముకల మూలుగు చీముగా వస్తుందని ఆపరేషను చేయిస్తే నాలుగు లేదా 5 లక్షల సొమ్ము కావాలి. అయిననూ జీవించగలదనే నమ్మకం లేదన్నారు. మా బాధలలో ఓదార్పునిచ్చిన వారే లేకపోయారు. అందరూ విడిచిపెట్టారు. నాకు రక్త సంబంధులు చాల మంది వున్ననూ మాకు ఒక్క పూట భోజనం పెట్టుటకు ముందుకు రాలేదు. బ్రతుకుట దుర్భరమని తెలిసాక చాల వేదనతో కుమిలి పోయాను. ఏ దిక్కు తోచలేదు. చిన్న బిడ్డలకు తల్లి లేకపోతే ఎలా జీవిస్తారనే బాధతో చాల దిగులుపడి ఏడ్చేదానను. ఎన్నో పూజలు చేసాము. ఏ దేవతలన్నా మాట్లాడగలరా అని ఏడ్చాను.

నేను బ్రతికి పేరు సంపాదించాలన్న ఆశ లేదు గాని, నా బిడ్డలు అనాధలు అయిపోతారన్న వేదన వెంబడించేది. గతంలో ఆస్తి వున్నప్పుడు అందరూ వస్తూ పోతూ వుండే వారంతా నా బిడ్డలను చూడగలరా? కనీసం నేను బ్రతకాలి. అమ్మా అని పిలిస్తే నేనున్నాను బాబు అని చెప్పుటకైనా నేను బ్రతకాలని చాల ఆశ పడ్డాను. ఎన్నో కష్టాలు బాధలు తట్టుకొని బ్రతుక గల్గుట అద్భుతమే. మాకు సమీపములో ఒక అనాధ ఆశ్రమము ఉండేది. పెద్దబాబు బట్టలన్నీ సర్ది వాడిని అక్కడపెట్టి వాడి పోషణ అందరి అనాధలతో జరిగిపోతుందని ఆశించి అక్కడ పని చేస్తున్న మాస్టరుగారిని సంప్రదించాను. “అమ్మా, తల్లి, తండ్రి లేనివారినే చేర్చుకోగలము అన్నారు. నేనెలాగు చనిపోతాను తల్లి లేదని వ్రాసికొని తీసికొండి అన్నాను. ఒప్పుకోలేదు.

**2. మొదటిగా క్రీస్తును పరిచయము చేసిన విశ్వాసులు కలిశారు :**

ఒకరోజు యింటింటికీ కరపత్రాలను పంచి పెట్టుచూ క్రీస్తు రక్షకుడు సజీవుడు, మాట్లాడే దేవుడు నమ్మండి. అందరికీ ప్రభువు అని బోధిస్తూ ప్రార్థిస్తూ కరపత్రాలు పంచి పెట్టు యిద్దరు క్రైస్తవ విశ్వాసులు నా యింటికి వచ్చారు. అప్పటికే పుట్టెడు దుఃఖములో కుమిలి ఏడ్చే స్థితిలోనున్నాను. ఆ పత్రిక అందుకుని ప్రక్కన పెట్టాను. నా జీవితమే ఎక్కువ బాధగా తోచింది. వారు మరలా వెనక్కివచ్చి అక్కా, ఎందుకేడుస్తున్నావు? అని అడిగారు. నా పరిస్థితి చెప్పాను. డాక్టర్ల రిపోర్టు చూడండి. కొన్ని నెలలలో మరణించగలవని డాక్టరు చెప్పారు. నా బిడ్డలకు తల్లి లేకుండా పోతుందని ఏడుస్తున్నానని తెల్పాను.

వారిద్దరూ ఎంతో ప్రేమతో మాట్లాడి క్రీస్తు ప్రభువు మాట్లాడే దేవుడు.



స్వస్థపర్చేవాడు. నీవు ప్రార్థిస్తే నీతో మాట్లాడి తగిన జవాబునిస్తారని చెప్పి, మూడు ఆదివారాలు చర్చికి వెళ్ళి ప్రార్థించుకో, ప్రభువా, నీవు మాట్లాడే దేవుడవు, బాధలో ఆదుకొనే దేవుడవు, స్వస్థపరచే దేవుడవు అని యిద్దరు విశ్వాసులు చెప్పారు. నన్ను బ్రతికించు, నాతో మాట్లాడు. నిన్నే నమ్ముతాను”. యీ రీతిగా ప్రార్థించుకో అని చెప్పి ప్రయత్నించి చూడక్కా అన్నారు. ఏ దేవుడూ మాట్లాడలేదు కదా, నమ్మకంగా క్రీస్తు గూర్చి చెప్పారు కదా ! ప్రయత్నించి చూస్తానని నిర్ణయించుకున్నాను. ఆదివారం మరలా వారిద్దరూ వచ్చారు. నన్ను చర్చికి తీసుకొని వెళ్ళారు. నీ ఏడ్పు మందిరములో దేవుని దగ్గర ఏడ్వమన్నారు. తప్పక వెళ్తానని తలంచినపుడు ఆ యిద్దరు తమ్ముళ్ళు నన్ను మందిరానికి తీసుకొని వెళ్ళారు. చప్పట్లు కొట్టి ఆరాధించుట చూచాను. “ప్రభువా నా బిడ్డలకు తల్లిగా ఉంచు, 2,3 ఆదివారాలు క్రమంగా వెళ్ళాను. 3వ ఆదివారం వెళ్ళాను. నీవు నన్ను జ్ఞాపకం చేసికో అని చాల ఏడ్చి ప్రార్థించి యిల్లు చేరాను. ఆహారం తినలేక పోయేదాన్ని. గొంతు దగ్గర రంధ్రం దగ్గర చేయి పట్టుకొని జావగా చేసికొని నోటిలో పోసికొనే దాన్ని. టీ యిష్టమయినా త్రాగితే రంధ్రం గుండా కారిపోయేది. చాల నీర్సముగా మారాను.

ఆదివారము మధ్యాహ్నము మరలా ఏదైనా నాతో మాట్లాడు. రెండు మాటల్లో ఒక జవాబు కావాలి. నేను బ్రతుకుతానా లేదా? చెప్పండి ప్రభువా అని ఏడ్చాను. గొప్ప స్వరం వినిపించింది. కాస్త భయపడ్డాను. ఏమి వింతైన స్వరం అని ఆశ్చర్యపడే సమయంలో నిర్గమ 15:25 “కుమారీ నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే” అని వినిపించింది. ఆ స్వరంలో మాట కాగితంపై వ్రాసేసాను. నేను మూడు వారాలుగా వెళ్ళిన చర్చికి వెళ్ళి పాస్టరుగారితో ఆ స్వరం వివరాలు తెల్పాను. నాకు గుండెల్లో దడ వచ్చిందన్నాను. నీవు చనిపోవమ్మా, నీవు బ్రతుకుతావు. దేవుడు చెప్తున్నాడని అభయమిచ్చారు. నేనిక క్రీస్తునే నమ్ముతానని భర్తతో అత్తగారితో చెప్పాను. నేను చెప్పిన మాట నా భర్త నాతో నీ దేవుడే నా దేవుడు అన్నారు. యిద్దరమూ చర్చికి వెళ్తూ నమ్ముకున్నాము.

దేవా, యిరుగు పొరుగువారు పుండు తగ్గలేదు. యేసును నమ్మావు అంటున్నారయ్యా, పుండు మాన్పండి. మాట్లాడండి. నిందలు భరించ లేనన్నాను. 9 రోజులు ఉపవాసం ఉండు. నా శక్తి బలము యిస్తానన్నారు. 8 రోజులు ఉపవాసం ఉన్నాను. 9వ రోజు వచ్చింది. నీ ఆత్మ నన్ను వదిలి ఉండాలి. నేను అప్పుడే బ్రతుకగలను. నన్ను బ్రతికించి జీవమిస్తావు. నేను నా మోకాళ్ళ నుండి లేవను

జవాబివ్వాలని ఏడ్చాను. ఆ రాత్రి ప్రభువు దర్శనమిచ్చారు. ఆకాశము సునామి వలె కన్పించింది. ఆకాశము నాలుగు దిక్కులుగా విడిపోగా మధ్యలో దిగి వచ్చారు. సిలువపై రక్తం కారుచూ కన్పించి ఆ బొటన వ్రేలితో నా గాయపు రంధ్రము ముట్టారు. నా గాయము తగ్గించి నీ దగ్గరకు తీసికో అని ఏడ్చాను.

రోజూ గొంతు వద్ద గాయమునకు గుడ్డలు కట్టేదాన్ని. రాత్రంతా చీము రక్తం కారేది. ఆ రోజు తీయగానే రెండు పురుగులు కన్పించాయి. నేనింకా బ్రతుకగలనా? చనిపోతే పురుగులు పడతాయంటారే. నేను యింత పాపాత్మురాలినా? అని ఏడ్చాను. వెంటనే గుడ్డలు తీయగా రంధ్రం లేదు. ఆ చేయి తాకిన మేర ఆ రంధ్రము స్థానంలో చర్మం రంగు బ్రౌన్ రంగుగా ఉంటుంది. యేసు నన్ను స్వస్థపర్చాడు. నా స్థితిగతి మార్చాడు. బిడ్డలను మంచి స్కూళ్ళల్లో చదివించాడు. ఇంజనీర్లు అయ్యారు. వారి ద్వారా పోయిన సొమ్ము సంపాదించుకొని దేవుని సేవ చేయిస్తానని తలంచాను. 2014లో దేవుడు దర్శించాడు. నా సేవకునిగా ఉండు. మన తలంపులు వేరు. దేవుని తలంపులు వేరు. దేవుడు దర్శించి, నేనే నీ బిడ్డను చదివించాను. 1 సంవత్సరం 6నెలలో సేవలో చేరాలన్నారు. నాతోనే సూటిగా మాట్లాడారు. ఎవరు చెప్పినా విననేమో ! నా కుమారునికి చాల ఉద్యోగాలు వచ్చాయి. చాల ప్రాంతాలలో నుండి కాల్స్ వచ్చాయి. చాల జీతమిస్తానన్నారు. సేవ చేయకపోతే శిక్ష వస్తుందని భయపడ్డాను. పెద్దబాబు ఆర్యన్ జోసఫ్ ఆయా ప్రాంతాలలో వాక్య పరిచర్య చేస్తున్నాడు. పిలిచిన దేవుడు నమ్మదగిన వాడు అని జవాబిస్తూ భక్తిగా జీవిస్తున్నాడు. నా భర్త జాన్ గారు గార్డుగా సెక్యూరిటీలో పని చేస్తున్నారు. ఎన్నో యాక్సిడెంట్లు సంభవించినా ఎముకలు విరిగినా స్వస్థతనిచ్చి బలంగా క్రీస్తును నమ్ముకున్నారు.

దేవుడు నా స్థితిగతులు మార్చాడు. పెద్ద బాబు బైబిలు ట్రయినింగు రెండు సంవత్సరాలు చదివి ఇంజనీరుగా పని మానుకొని దైవసేవలో సంపూర్ణ సమర్పణ చేసికున్నాడు. రెండవబాబు జోనతాను ఇంజనీరుగా ఉద్యోగిగా నున్నాడు. భయంకర యాక్సిడెంటులో మరణం తప్పించిన దేవుడు సజీవుడు. నేడు కరోనా ఎందరినో చంపేస్తుంది. నేను చనిపోతానన్నారు. కాని సజీవుడు మాట్లాడి బ్రతికించాడు. నన్ను నా కుటుంబాన్ని రక్షించాడు. మీరంతా ఏ సమస్యలో ఉన్నా దేవుని నమ్మండి. దేవుడు గొప్ప దేవుడు. మంచి దేవుడు. ఆయన ప్రేమను నమ్మండి,సేవించండి. మా కుటుంబముకై ప్రార్థించండి. అందరినీ ప్రభువు దీవించు గాక. ఆమెన్.



## 19. విగ్రహారాధన నుండి నన్ను నా కుటుంబాన్ని రక్షించి స్వస్థతనిచ్చి దైవ సేవకు పిలిచి సాక్షిగా నిలిపిన క్రీస్తుకు స్తుతి మహిమ కలుగును గాక

**శ్రీమతి అమృత రెడ్డి**
**ఫోన్ : 6305734710**

**"వారు ఆయన తట్టు చూడగా వారికి వెలుగు కలిగెను" – కీర్తన 34:5**

**1. పరిచయం:**



దేవుని నామమునకు మహిమ కలుగును గాక. మరణం నుండి జీవంలోకి దాటించిన దేవునికి స్తుతులు, ఆయన నా జీవితంలో చేసిన అద్భుత కార్యములు ముఖ్యంగా రక్షణ అనుభవం గురించి మీతో వివరించాలని ఆశిస్తున్నాను.

దానియేలు 4:2 ద్వారా అద్భుతమైన ఆశ్చర్య కార్యములు దేవుడు నా పట్ల జరిగించారు. ఆయన రాజ్య వ్యాప్తి కొరకు శక్తివంతమైన భక్తి చేయాలని వేదన నా హృదయంలో ప్రభువే పుట్టించారు. నాలో రగులించిన ఆత్మీయ జ్వాలను మీలో రగించాలనే నా ఆపేక్ష అయి ఉన్నది. సాధారణంగా ప్రతి స్త్రీ జీవితం ఒక కొవ్వొత్తి వంటిది ప్రతి దినము ఆమె తన ప్రేమ అనే కొవ్వొత్తిని వెలిగిస్తుంది. ఒక వ్యక్తి ఆత్మీయంగా కాంతివంతంగా వెలగాలంటే దేవుని చేతనే వెలిగింపబడాలి. మలినము వంటి శరీరానుసారమైన మనసు కరిగిపోతూ ఉండాలి. కొవ్వొత్తిని వెలిగిస్తే తాను వెలుగునిస్తూ కరిగిపోతుంది. ఒక కొవ్వొత్తి వెలిగితే చాలు అది అనేక కొవ్వొత్తులను వెలిగిస్తుంది.

ఒక కొవ్వొత్తి మరొక కొవ్వొత్తిని వెలిగిస్తూ పోతే లక్షల కొవ్వొత్తులు వెలిగించబడతాయి. లెక్కించలేని కాంతి లభిస్తుంది. ఎవరిని కరుణించెదనో వానిని కరుణించెదను, ఎవరి యెడల జాలి చూపుదునో వారి యెడల దయ చూపుదును. ఇది కరుణించు దేవుని వలననే సాధ్యము.

రోమా 9:15లో వాక్యం నాపట్ల నెరవేరింది. దేవుని బాధలు అపనిందల ఊబి అనుభవాలు బాగా తెలుసు. దేవుడు మనలను సంరక్షించుటకు తన చేయి చాపి ఉంచుతాడు. ఓడిపోవు ఘట్టముండదు. స్తుతి, మహిమ,ఘనత దేవునికే చెందును గాక. ఆమెన్

నా జీవిత సాక్ష్యం వివరిస్తాను ఆసక్తితో చదువాలని కోరుతున్నాను. నా పేరు

అమృత, రాయవరం గ్రామం, వెదురుపాక మండలమునకు చెందిన వ్యక్తిని. నా తల్లిదండ్రులకు నేను మూడవ సంతానము. నా తల్లిదండ్రులు భయంకరమైన విగ్రహారాధన చేసేవారు. మా తండ్రి స్థానికులకు రక్షరేకు లందించుట క్రమంగా పూజలు చేయుట వల్ల చాలా గొప్ప గురువుగా గౌరవించేవారు. దూర ప్రాంతాల నుండి వచ్చి మా నాన్నగారిచ్చే విభూది పూజ వస్తువులు తీసుకొని భక్తి శ్రద్ధలతో గౌరవించేవారు. ఇంటి నిండా విగ్రహారాధనకు చెందిన వస్తువులు ఉండేవి. విగ్రహ పూజలలో లీనమై  కాలం గడిపేవారం. నా బాల్యంలో నా కాళ్ళు చేతులు సన్నగా ఉండేవి. పెద్ద కడుపు ఉండేది. ఆయాసము ఉండేది, మరణమునకు దగ్గర ఉన్నానని అనుకునేదాన్ని ఆ బలహీనతను మా నాన్న బాగు చేయలేకపోయారు. చాలా ఆసుపత్రులు వెళ్ళాము. మీ పాప ఒక్కతే ఉన్నదా అని అడుగగా ఇంకా ఇద్దరు పాపలు ఉన్నారని చెప్పగా ఈ పాప బ్రతకడం కష్టం ఆశ వదులుకోమని చేప్పేవారు. నిరాశ నిస్పృహతో కుమిలిపోయే రోజుల్లో కరుణ గల దేవుడు యేసు మమ్ములను వెంటాడి కనిపెడుతున్నాడన్న విషయం మేము తెలుసుకోలేకపోయాము. మేము క్రీస్తును ఆరాధించకపోయినా ఇంతగా ప్రేమించుటకు మేము ఎంతటివారము.

నేను పిండముగా ఉండగా నీ కన్నులు నన్ను చూచెను  నియమించ బడిన దినములు రాకముందే నా దినములన్ని లిఖితములాయెను. నా తల్లి గర్భములోనే దేవుడు నన్ను ఎరిగియున్నాడని తరువాత స్పష్టముగా తెలుసుకున్నాను. బలహీనంగా ఉన్న నన్ను అక్కకు అప్పగించి పని చేసుకునే సమయంలో ఇంటి ఓనరు మీ చెల్లి నా అరుగు మీద ఉండగా చనిపోతే ఎలా అని చెప్పి పంపారు. అక్క వీధి చివర ఉన్న మాస్టారు గారి ఇంటికి తీసుకొని వెళ్ళింది. ఆ మాస్టరు గారు ప్రభువును నమ్ముకొని ఆరాధించేవారు. కుటుంబ ప్రార్థనలు చేసుకునేవారు. పిల్లలకు పాటలు ఇష్టమని పాడేవారు. మాకెంతో ఇష్టంగా ఉండేది. మమ్ములను చూచి నా కోసం ప్రార్థన చేస్తామన్నారు. ప్రతి రోజు రమ్మని పిలిచేవారు. క్రీస్తు ప్రేమను కనబరిచేవారు. నాకోసం ప్రార్థించిన రెండు రోజులకే నాలో మార్పు కలిగింది.  చావు కళ నుండి జీవకళ వచ్చిందని మా తల్లి గుర్తించింది. గతంలో ఏడుస్తూ ఆహారం తీసుకునే నేను ఏడుపు మాని ఆహారం తిన్నాను. మేము మాస్టరు గారి దగ్గరకు వెళ్ళి ప్రార్థన చేయించుకొనుట ద్వారా మార్పు కలిగిందని గుర్తించింది. మా అమ్మకు యేసయ్య మీద నమ్మకం కలిగింది. క్రమంగా నా యెముకలలో జీవం పోసుకొనుట ఆరంభమైనది. నాకు సంపూర్ణ స్వస్థత లభించింది.

ఆ రీతిగా క్రీస్తు రోగులకు వైద్యుడని జీవమిచ్చే జీవదాత అని నమ్మాను. పరిశుద్ధ బైబిలు ఆధారంగా నమ్మాను. నన్ను బట్టి నా కుటుంబమంతా క్రీస్తును



నమ్మారు. ఎన్నో అవరోధాలు, కట్టుబాట్లు, వ్యతిరేకతలను భరించి మేము ప్రభువునే ఆరాధిస్తామని నిర్ణయించుకున్నాము. క్రీస్తులో ఎదుగుటకు ఆరంభించాము. క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాము. మారుమనసు బాప్తీస్మం ద్వారా క్రీస్తుకు వారసులమయ్యాము. లాజరును బ్రతికించడం దేవుని మహిమ కొరకే అని నమ్మాము. సినిమాలు, షికార్లు మానుకున్నాము చాలా పరిశుద్ధంగా జీవించసాగాము. హైస్కూల్లో అనపర్తిలో ఉండగా లీడరుగా నియమించారు. అప్పటి నుండి నాలో బలమైన కోరిక కలిగింది. క్రీస్తు గురించి తోటి విధ్యార్థులకు చెప్పాలని ఉండేది. టీచరు క్లాసుకు రాని సమయంలో నా రక్షణ గురించి క్రీస్తు ఔన్నత్యం గురించి వివరించేదాన్ని. చిన్న పిల్లలు చాలా ఆసక్తిగా వినేవారు. హైస్కూలు 10వ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత పొందాను. రోజు ప్రార్థన చేసుకునేదాన్ని లేకపోతే మనసు సరిగా ఉండేది కాదు. ఒకసారి క్రీస్తు సిలువ దర్శనాన్ని స్పష్టంగా చూచాను. చేతులలో, కాళ్ళలో రక్త ధారలు చూచాక తెలియని ఆనందం పెల్లుబికింది. అమలాపురంలో ఉజ్జీవ సభలకు మాతల్లి నన్ను తీసుకొని వెళ్ళింది. వేల మంది పాటలు పాడుతూ దేవునిని స్తుతించుట చూచి చాలా ఆనందించాను. మా ముందున్న వరుసలో ఒక స్త్రీ మాతో ఈ పాప ప్రభువు కొరకు బలమైన సేవ చేయగలదని చెప్పారు. అయితే నాలో సేవ చేసే తలంపు లేదు, మా తల్లి ఆ మాటలు నమ్మక స్వంత తలంపులు చెప్తున్నది అని తలంచింది. నన్ను ఉన్నత చదువు చదివించి డాక్టరుగా అనేకులకు సేవ చేయాలని కోరుకునేది.

దేవుడు నా తలంపులు మీ తలంపుల వంటివి కాదని సెలవిచ్చారు. దేవుడు చెప్పినట్లు నేను పాస్టరు గారిని వివాహం చేసుకున్నాను. ప్రభువు సంకల్పం నెరవేర్చారు. దేవుని తలంపు నెరవేరునట్లు ప్రార్థనాపరుడు, అన్ని విషయాల్లో నన్ను అర్థం చేసుకునే భర్త, ప్రేమించే వ్యక్తిగా, నా జీవితంలోకి వచ్చుట దేవుని చిత్తమని సంతోషించి దేవుని ఘనపరిచాను. ఇద్దరము కలిసి సేవలో పాల్గొంటున్నాము. 1997వ సంవత్సరంలో చిన్న పాప పుట్టినపుడు నాకు ఊపిరి అందేది కాదు వైద్య పరీక్షలు చేయించగా ముక్కులో కాయలు గడ్డలుగా ఏర్పడ్డాయి. ఆపరేషన్ అవసరమన్నారు. నేను నా భర్త కలిసి కన్నీటితో ప్రార్థన చేసాము. తరువాత పరీక్షలు చేయగా గడ్డలు కరిగిపోయాయి ఆపరేషన్ అవసరం లేదన్నారు. ఈ అద్భుత స్వస్థతను బట్టి దేవుని స్తుతించాము. డాక్టర్లు చేయలేనిది నా దేవుడు చేయగలడని నమ్మి స్తుతించి దేవుని సేవలో ముందుకు సాగుచున్నాము. బైబిలు గ్రంథములో విషయాలు తెలుసుకొని అందరితో పంచుకోవాలనే ఆశ ఉండేది. దేవుడు దానిని నెరవేర్చాడు. ఆమెన్.

## ౨౦. విగ్రహారాధన కుటుంబంలో జన్మించగా నా బలహీనతలో ఆదుకున్నక్రైస్తవుల ప్రేమతో విశ్వాసి నయ్యాను, కుటుంబం వెలి వేసినను ప్రార్థించి జ్యోతినై రక్షించి సాక్షినయ్యాను.

**శ్రీమతి జ్యోతి**
**ఫోన్ : 7075121833**

**"క్రీస్తును గూర్చిన సాక్ష్యము మీలో బయలుపర్చబడినందున ఈ సమస్త జ్ఞానములో ఐశ్వర్యవంతులైతిరి" – 1 కొరింథీ 1:5,6**

**పరిచయం :**

దేవుని నామములో అందరికి వందనములు

నేను హైందవ కుటుంబలో జన్మించాను. నా పేరు జ్యోతి. విగ్రహారాధనలో పెరిగాము. యేసును గూర్చి మాకెవరు తెలుపలేదు. బాల్యం నుండి క్రీస్తును ఎరుగనివారము. నేను మచిలీపట్నం సమీపంలో చిన్న గ్రామంలో జన్మించాను. మా నాన్న గారికి 6 మంది సోదరులున్నారు. అందరూ ఉమ్మడి కుటుంబంలో జీవిస్తూ ఉండేవారం, మా కుల దేవత నాగ దేవత అందరికి నా అనే పేరు మీద నాగలక్ష్మీ, నారాయణ అనే పేర్లు పెట్టేవారు. నా అసలు పేరు జ్యోతి కాదు. క్రైస్తవులను సహించేవారు కాదు నాకు మాటలు సరిగా రాలేదు. చాలా నత్తి ఉండేది. నా మాట తీరు చూచి చాలా ఏడిపించేవారు. దానితో పాటు చెవిలో రసి కారేది.

ఈ రెండు లోపాల వల్ల నేను చాలా దు:ఖపడేదాన్ని. 10వ తరగతి వరకు నాకు స్నేహితులుండేవారు కాదు. నా దగ్గర కూడ కూర్చునేవారు కాదు. చెవిలో దూది పెట్టుకొని వెనుక బెంచిలో కూర్చునేదాన్ని, మా తల్లి అవధులు లేని ప్రేమతో, షరతులులేని ప్రేమతో నన్ను ఆదరించేది. ఎన్నో ఆసుపత్రులలో చికిత్స చేయించినా మార్పు రాలేదు. స్వస్థత లేదు, పదవ తరగతి ప్రైవేటులో చదివేదాన్ని. క్రైస్తవ వ్యక్తులలో క్రీస్తు ప్రేమను చూచాను. నాకు పాఠాలు చెప్పే అక్క నన్ను ప్రేమించి నా చెవిలో రసి కడిగి తుడిచేది. ఎందుకంత ప్రేమిస్తున్నారని అడిగాను.

అమ్మా నీవు నా ప్రేమ చూచి ఆశ్చర్యపడుతున్నావు, అయితే నేను నమ్మిన క్రీస్తు ప్రేమ గొప్పది. అది వింటే చాలా ఆశ్చర్యపడతావని క్రీస్తు సువార్త చెప్పారు. క్రీస్తు ప్రేమ పట్ల ఆసక్తిగా క్రీస్తు పట్ల ఇష్టతను పెంచుకొని చర్చికి వెళ్ళుటకు



ఆరంభించాను. అమ్మకు చెప్పగా ఇష్టం కలుగలేదు. కుటుంబ సభ్యులు బాధిస్తారని నా తల్లి చాలా భయపడింది. ఒక నెల ఎవరికి తెలియకుండా చర్చికి వెళ్ళినను చివరకు అందరూ గ్రహించారు. మాలో ఎవరైనా తప్పు చేస్తే మధ్యలో నిలబెట్టి అందరూ నిలదీసేవారు. వారంతా నన్ను ప్రశ్నించసాగారు నత్తి వల్ల మాటలు రాలేదు. మన కులం కాదు, మతం కాదు ఎందుకిలా చేస్తున్నావు చర్చికి వెళ్ళుట మన కుటుంబానికి నచ్చదని నీకు తెలుసు కద? అని గద్దించారు. నేను ఏడ్చుకుంటూ ఇంటిలోనికి వెళ్ళాను, మీరు నమ్మకపోయినా నేను మాత్రం క్రీస్తును నమ్ముతానన్నాను. మరొకసారి పిలిచి నీకు చాలా పొగరు అని నిందించారు. బెల్టు తీసుకొని కొట్టి చచ్చినా బాధపడ మన్నారు. తల్లి నన్ను పట్టుకొని చాలా ఏడ్చింది. నా శరీరములో వాతలున్నాయి.

చర్చికి వెళ్ళి పాస్టరు గారికి నా దెబ్బలు చూపాను, వారు నాతోపాటు దు:ఖించారు, అమ్మా, నీవు దేవుని ప్రణాళికలో ఉన్నావు, జగత్తు పునాది వేయబడకముందే నీవు ఆయన చిత్తంలో ఉన్నావు అని అన్నారు. నేను యేసు ప్రభువును వదిలిపెట్టాలని ఒక గదిలో బంధించారు. మా అమ్మ యేసును నమ్మినందున ఈ బాధలు చూడలేకపోతున్నాను కిటికి గుండా పలుకరించి యేసును వదులుకో అని చెప్పగా నా యేసును వదులుకోనని చెప్పాను. ఆ గది అంతా చీకటి అయిపోయింది. ఆ రాత్రి అమ్మ లేకుండా గదిలో ప్రార్థన చేశాను. ప్రభువా నాకు భయంగా ఉంది మీరు రండి అని ప్రార్థించగా ఆ గదిలో చిన్న వెలుతురు ఆవరించింది. నాకు భయము పోయింది బాగా నిద్రపోయాను. మా అమ్మ కిటికి నుండి పిలిచినా నేను లేవలేదు.

మా తల్లి బాబాయిని పిలిచి గది తలుపులు తాళాలు తీశారు, నన్ను లేపడానికి ప్రయత్నిస్తున్న అమ్మను బాబాయి తిడుతూనే ఉన్నారు. యేసు క్రీస్తు కొరకు చనిపోవడానికి సిద్ధపడింది అని చెప్పగా అది చావదు మనల్ని చంపుతుంది అన్నారు. చెంప మీద గట్టిగా కొట్టగా నీరసంగా ఉన్నందున క్రింద పడిపోయాను. నా బంధువులందరికీ వార్నింగు ఇచ్చారు. ఎవరు నాతో మాట్లాడకూడదని చెప్పారు. మా తల్లి, ఇద్దరు సోదరులు సంవత్సరం పైగా మాట్లాడలేదు, వేడుకలలో నన్ను త్రోసివేసేవారు. ఎపుడు దేవుని ప్రేమ తెలుసుకుంటారోనని ప్రార్థన చేసేదాన్ని, నా ఇంటికి దగ్గరలో చర్చికి వెళ్ళి ప్రార్థన చేయాలని ఆశించాను. నాకు పేరు మార్చమని చెప్పాను ప్రార్థన చేసి చెప్తాను అన్నారు నా ఇంటివారు మారాక బాప్తీస్మం తీసుకుంటానని చెప్పాను. అందరి

రక్షణ కొరకు ప్రార్థించాను. ఆ రాత్రి నా ప్రియమైన దేవుడు తన మధురమైన స్వరంతో పిలిచారు. అమ్మా జ్యోతి అని పిలిచారు. నాకు మనుషులెవరు పేరు పెట్టలేదు మూడవ సారి జ్యోతి అని పిలిచారు. నిన్ను నేను అనేకులకు వెలుగుగా ఉండునట్లు దీవిస్తాను అన్నారు. యిర్మియా 1:4 బైబిలులో తీసి చదువుకో అన్నారు. బైబిలు గురించి అవగాహన లేదు, బైబిలు చదివే అనుభవం లేదు దేవుని మాట మెల్లనిదిగా మధురమైనది, తలస్తే ఉప్పొంగిపోయాను.

నాకయితే ఎవరు కనబడలేదు స్వరం విన్నాను అని పాస్టరు గారితో చెప్పాను. పాస్టరుగారు వెంటనే హల్లెలూయా అని గట్టిగా అరిచారు. నీవు ఎంతో ధన్యురాలవు ఎవరు వినని స్వరము నీవు విన్నావు. నీవు చాలా అదృష్ట వంతురాలివి, దేవుడే నీకు పేరు పెట్టాడు అన్నారు. యిర్మియావలె నిన్ను ఏర్పరచుకున్నారని తెలిపారు. నాకొక పెద్ద బైబిలు ఇచ్చారు, నా కుటుంబ రక్షణ కొరకు చాలా ఏడ్చి ప్రార్థన చేసేదాన్ని, నేను పరలోకం చేరాకా నా కన్నీరు దాస్తానన్నారు అది నేను చూడాలనే కోరిక ఉందన్నా, నన్ను బాధించిన బాబాయి తీవ్రమైన వ్యాధి కలిగి ఆసుపత్రి పాలయ్యారు. నాకు ఈ విషయం మా తల్లి చెప్పింది. అమ్మ నన్ను ప్రార్థన చేయమని చెప్పింది. 2 సంవత్సరాల తరువాత మాట్లాడింది, చాలా ఆనందపడ్డాను బాబాయి ఒక వారంలో చనిపోతారని చెప్పింది. నేను నమ్మిన దేవుడు బ్రతికిస్తారని చెప్పాను, వెంటనే బాబాయిని చర్చికి తీసుకొని వెళ్ళి నెల రోజులు ప్రార్థించగా స్వస్థత లభించింది, ఆ కుటుంబమంతా క్రీస్తును నమ్ముటకు కారణం బాబాయికి స్వస్థత లభించడం.

డాక్టర్లు ఒక వారంలో చనిపోతాడన్నారు, వారు ఆశ్చర్యపడు రీతిగా అద్భుత స్వస్థత ద్వారా ఇద్దరు బాబాయిలు దేవుని పరిచర్యలో ఉన్నారు. నా తమ్ముడు వాయిద్యాలు వాయిస్తున్నాడు. మా బంధువుల పిల్లలు పాటలు పాడుతూ వాయిద్యాలు వాయిస్తూ దేవుని ఘనపరుస్తున్నారు. మేము విజయవాడలో ఫిలదెల్ఫియ సంఘంలో స్థిరపడ్డాము. మా బాబాయిలు మచిలీపట్నంలో సేవ చేస్తున్నారు. నా దెబ్బలు నిందలు గాయాలు సహించుటను బట్టి నా ప్రార్థన కన్నీటిని బట్టి అనేక మందికి వెలుగుగా నన్ను మార్చారు. వెలివేయబడిన నన్ను ప్రత్యేకంగా ప్రేమిస్తున్నారు. నాకున్న నత్తి వల్ల నా మాటలు వినలేరు గనుక నత్తిని తీసేమని ప్రార్థించాను క్రీస్తును ప్రార్థించిన తరువాత చెవిలో చీము కారుట ఆగి అద్భుత స్వస్థత పొందాను.

నేడు నా సంఘంలో యవనస్థులు నాతో స్నేహం చేయుటకాశిస్తున్నారు నా సాక్ష్యం విని ఆశీర్వదించబడుతున్నారు. ఉదయం 4 గం. నుండి 6 గం వరకు



యవనస్థుల కొరకు ప్రార్థిస్తున్నాము. గుంటూరులో మీటింగు పెట్టాము జయకరంగా జరిగాయి, ఒక సోదరి బియస్సి నర్సుతో కలిసి సేవ చేస్తున్నాను దేవుని కొరకు ఎక్కువగా సేవ చేయాలనే ఆశయం ప్రభువే గొప్ప అవకాశాలనిచ్చి నడిపిస్తున్నారు. మా స్వకీయులు బాధించి నిందించినప్పుడు పాస్టరు గారు ఎంతో ఆదరించి ప్రేమతో ఆత్మీయంగా నడిపించగా దేవుడే జ్యోతి అని పేరు పెట్టారు. చీకటిలో ఉన్న నా కుటుంబానికి వెలుగునిచ్చే జ్యోతిగా నన్ను నిలిపారు. నేను నమ్మిన క్రీస్తు గొప్ప దేవుడు సజీవుడు యవ్వనంలోనే క్రీస్తును నమ్మి అందరూ క్రీస్తును వెంబడించాలని నా ప్రార్థన. ఆమెన్.

## 21. నిజ దేవుడు క్రీస్తేనని గ్రహించినందున క్రీస్తు దర్శనము మెల్లని స్వరం విని క్రీస్తు సేవకు అంకితం చేసుకొని విగ్రహారాధన తగదని చెప్తూ నిజదేవుని సేవిస్తున్నాను.

శ్రీ నతనియేలు రెడ్డి,
ద్వారపుడి

**“యేసు క్రీస్తు అందరికి ప్రభువు” – అ.కా. 10:36**

**1. పరిచయం:**

దేవుని నామమునకు మహిమ కలుగును గాక



ప్రియమైన చదువరులకు శుభములు, దైవ జ్ఞానము లేదా దివ్య జ్ఞానము ఒక దేవాలయానికి గానీ, ఒక మతానికి గానీ సంబంధించినది కాదు. ఈ జ్ఞానము అంతు లేని ఆకాశము, అంతు లేని అగాధము వంటిది.

జీవవాక్యమును గూర్చినది, ఆదినుండి ఏది యుండెనో, మేమేది వింటిమో, కన్నులార ఏది చూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేనిని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచున్నాము 1యోహాను 1:1

నేను భారతీయుడనైనందున భారతీయ గ్రంధాలు గౌరవించి ఎంతో భక్తి శ్రద్ధలతో హిందూ సాంప్రదాయాలను గౌరవిస్తూ మనశ్శాంతి పొందాలని ఆశించాను. కానీ నా ఆశలన్నీ నిరాశగా మారాయి. బ్రతుకు భారమయింది చాలా కృంగిపోయాను, దైవధ్యానం చేస్తూ దేవునికి ఇష్టంగా జీవిస్తున్నానని భావించేవాడిని. అట్టి నిరాశ సమయంలో కుటుంబమంతా మరణించాలని తలంచాము. ఆ సందర్భంలో దేవుని మాటలు ఊరట కల్గించాయి, ప్రభువు కృప ఆకర్షించింది, ఆయన గురించి వినే అవకాశం కల్గింది. దేవుని మాట వలన మరణకరమైన తలంపులన్నీ తొలగిపోయాయి. క్రీస్తే నిజ దేవుడని రక్షకుడని అంగీకరించాము.

చావునకై పట్టబడినవారిని నీవు తప్పించుము నాశమునందు పడుటకు జోగుచున్న వారిని నీవు రక్షింపవా? సామెతలు 24:11

ఈ సత్య సువార్త తెలియక ఎందరో అసహాయ స్థితిలో ఉంటున్నారు. వారిని



రక్షింపవలెనన్న బాధ్యత మా మీద ఉన్నదన్న భారము కల్గి ఉన్నాము నా సాక్ష్యము విపులంగా వివరించాలని ఆశిస్తున్నాను.

**సాక్ష్య పరిచయము :**

నా పేరు తాడి వెంకట్ రెడ్డి తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి మండలము, కొప్పవరం గ్రామంలో జన్మించాను. నా తల్లిదండ్రులకు నేను రెండవ సంతానము నాకు ఒక అక్క ఒక తమ్ముడు ఉన్నారు. మేము సనాతన ధర్మాలు ఆచరించే సంప్రాదాయ కుటుంబంలో జీవిస్తూ మాకు ముక్కోటి దేవతలున్నారని నమ్మేవారము. దశావతారాలు నమ్ముతూ భక్తి శ్రద్ధలతో పూజలు క్రమంగా చేస్తూ గడిపేవారము. పురాణ కథలు, బుర్ర కథలు దైవిక సంబంధ కథలు భక్తి సినిమాలు ఇష్టపడేవాడిని. ఈ రీతిగా నా జీవితాన్ని కొనసాగించాను. మా అక్కకు 5వ నెలలో మూర్ఛ రోగం ఆరంభమయింది. ముక్కులో, చెవిలో చీము ప్రవహించేది. రాత్రి వేళల్లో నిద్రపోయేది కాదు. చుట్టు పక్కల వారంతా విసుగుగా విమర్శించేవారు. మా అక్క పెద్దగా అయినా ఆ రోగము పోలేదు అక్క పరుగెత్తి వెళ్ళినపుడు తెచ్చుకునేవారము. యేసు క్రీస్తు గురించి ఎవరు చెప్పినా మేము మా కులం కాదు మాకు సంబంధించిన దేవుడు కాదని నిరాకరించాము. చాలా ఆసుపత్రులు తిరిగాము, ఆర్థికంగా చాలా డబ్బులు ఖర్చు పెట్టాము. సహనం కొల్పోయాము, ఆదరణ లేక సమస్యలు చుట్టు ముట్టాయి, ఈ స్థితిలో ధాన ధర్మాలు, వ్రతాలు, పూజలు, ప్రత్యేక భజనలు మరెన్నో సాంప్రదాయ నియమాలు ఆచరించాము. మా అక్కకు స్వస్థత రాలేదు. ఒకరోజు మా నాన్న గారు రాయవరం వెళ్ళగా మా మేనమామ గారు నిజమైన దేవుడు యేసు ప్రభువు అని తెలిపాడు. మందులకు రాని స్వస్థత క్రీస్తు ప్రభువు ఇచ్చారని తెలిపి సమీపంలో ప్రార్థనా కూటమికి తీసుకొని వెళ్ళారు. ముందుగా దేవుని మాటలు ఆలకించు, నీకు ఇష్టమయితే అంగీకరించు లేనిచో నీ ప్రయత్నం నీవు చూచుకో అన్నారు.

“నన్ను వెదకని వారికి నేను దొరికితిని” ఈ వాక్యం ప్రకారం నిజంగానే మేము క్రీస్తును వెదకలేదు గానీ శాంతి సమాధానం కొరకు నియమ నిష్టలు ఆచరించిన మాకు నిరాశలో ఏ దేవుడయితేనేమి చివరిగా యేసు ప్రభువు మందిరము దర్శించాలనుకున్నాము. కుటుంబమంతా అదే నిర్ణయానికి ఏకీభవించాము. ఇక మా జీవితాల్లో నూతన అధ్యాయము తెరువబడింది. యేసు ప్రభువును ద్వేషించే మాకు, ఎవరు చెప్పినా వినిపించుకోని మేము చివరకు ప్రభువును సేవించుటకు నిర్ణయించుకున్నాము. ఈ ప్రయత్నంలో మా సాంప్రదాయాలు కుటుంబ పరిస్థితులన్నీ

గుర్తుంచుకొని వెంబడించ దలిచాము. మా స్వకీయులు, స్నేహితులు హేళన చేస్తారని సంశయించాము దేవుని సన్నిధికి వెళ్ళుటకు నిర్ణయించుకొనగా సంఘస్తులంతా చాలా ప్రేమను కనబరిచారు. అప్పటి నుండి మాకు చాలా ధైర్యము కలిగింది. ఎంతో శాంతి ప్రశాంతత కల్గి నెమ్మది పొందాము. మా తల్లిదండ్రులు మూడు నెలల్లో క్రీస్తును రక్షకునిగా స్వీకరించి బాప్తిస్మ అనుభవం పొందారు. అప్పటిలో నేను ఇంటరులో ప్రవేశించాను. నా హృదయంలో అనేక రకాల ప్రశ్నలుండేవి మా పాస్టరు గారు యేసు దాసు గారితో కలిసి మాట్లాడినపుడు ముక్కోటి దేవతలున్నారు కదా, దశావతారాలున్నాయి కదా క్రీస్తే ఏకైక దేవుడని ఎలా చెప్తున్నారండి అని అడిగాను వారు మరణించారు ఈ దినం లేరు అని సమాధానమిచ్చారు. ఆయన చాలా ప్రేమతో వేదాలున్నాయి కదా మనకు ప్రామాణిక గ్రంథాలలో సామ వేదం ఇతర గ్రంథాలలో శ్లోకం తెలిపారు. ప్రజాపతి అయిన దేవుడు మానవుల పాప పరిహారార్థం భూలోకంలో అవతరించి యజ్ఞమై మన కొరకు ప్రాయశ్చిత్తము చేయబడాలి, మనకు మోక్షం కావాలంటే పరమాత్ముడు భూమిపై అవతరించి ఆయన కార్చిన రక్తము ద్వారా పాపవిముక్తిగావించాలి. పరిశుద్ధునిగా జీవించి మరణించినవారు ఎవరైనా ఉన్నారా అని అడిగారు. ఆ దినాలల్లో బండి శ్రీనివాస్‌గారు మంచి సత్ బ్రాహ్మణులు వ్రాసిన గ్రంథములో ఆ కుమారుడెవరు? అనే పుస్తకమిచ్చి చదువుకోమన్నారు. నా మనసులోని ప్రశ్నలకు నా అన్వేషణకు జవాబు లభించింది.

యేసును నమ్మితే నా జన్మ, కర్మ పాపముల నుండి విడుదల పొందగలనని నమ్మాను. ఒక దినం కన్నీటితో ప్రార్థించినపుడు ఆశ్చర్యకరమైన అనుభవం కలిగింది. దేవుని సన్నిధిలో నా పొరపాట్లు పాపాలన్ని సినిమాలాగ దేవుడు చూపించారు. నా దోషాలు ఒప్పుకొని పశ్చాత్తాపంతో ప్రార్థించాను.

మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును. 1యోహాను 1:9

అయితే పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొనవలెనని వారితో చెప్పెను. మార్కు 2:10

క్రీస్తు నన్ను క్షమించి చెప్పనశక్యముకానీ శాంతితో ఆనందంతో నన్ను నింపారు. అప్పటి నుండి ఆయన గురించి సాక్ష్యమివ్వాలని ఆశ కల్గి ఉన్నాను దేవుని కృప వల్ల



కొన్ని దర్శనాలు చూడగలిగాను. దేవుని మెల్లని స్వరం విను భాగ్యము పొందాను. ఆయన వాక్యంలో గొప్ప వాగ్ధానాలన్నీ స్వతంత్రించు కున్నాను. అనుదినం వాక్య ధ్యానం ప్రార్థనలో గడిపేవాడిని. ప్రతి ఆదివారం క్రమంగా మందిరానికి వెళ్ళేవాడిని. కానీ నా హృదయంలో ఒక ఆలోచన ఉండేది బాప్తీస్మం తీసుకోలేదు 2 సంవత్సరాలు గడిచాయి. డిగ్రీలో చేరాను తరువాత మార్కు 16:16 ప్రకారం నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మని వానికి శిక్ష విధింపబడును.

వెంటనే పశ్చాత్తాపపడి బాప్తిస్మ అనుభవం కోరి కన్నీటితో ఒప్పుకొని నాకు బాప్తీస్మం కావాలని అడిగాను. ప్రభువు బాప్తిస్మ అనుభవం ఇచ్చారు. ప్రభువుతో నడచుట ఆయన సన్నిధిలో వాక్య ధ్యానం చేస్తూ పరిశుద్ధాత్మను పొంది కృపావరాలను స్వీకరించాను. మందిరానికి 15 కీ.మీ ప్రయాణించి రాత్రి మందిరంలోనే గడిపి కొన్ని గంటలు మోకాళ్లపై గడిపేవాడిని. ఆ సమయంలో క్రీస్తు ప్రేమను ఆనందంతో అనుభవించేవాడిని. ఆ మహిమలో గొప్ప సాధు సుందర్ సింగువలె జీవించాలని కోరేవాడిని. నా రక్షకుడు సహాయకుడని నమ్మి దేవుని స్వరం వినేవాడిని. గొప్ప సాక్షిగా నిలిపి ధైర్యం ఇచ్చారు. దేవుని మహిమ పర్చే జీవితం జీవించాలని తీవ్ర తపనతో జీవించే వాడిని. నేను ఒక ఉద్యోగం చేస్తూ దేవుని మందిరంలో పని చేయాలని తలంచేవాడిని పౌలు వలె బ్రతుకుట క్రీస్తే చావైతే లాభము అని తలంచేవాడిని. బ్రతుకుతాను గాని సేవ చేయనని తలంచేవాడిని. ప్రభువు నాతో మాట్లాడాడు నా కుమారుడా నీవు నా సేవ చేయాలి, నా సేవ కొరకు ప్రతిష్టించుకోవాలని సూటిగా తెలిపారు. నేను సేవ చేయను గానీ సేవకు పూర్తి సహకారం ఇస్తానని తలంచాను. నా ఆలోచనలు తారుమారయ్యాయి నేను దేవునికి మహిమకరంగా చేయగలనా? అందరూ సేవకు సహకరిస్తారా అని ఆలోచించాను. ఆది 6:3 ద్వారా మాట్లాడారు నా ఆత్మ ఎల్లపుడు నరులతో వాదించదు అన్నారు. నేను ఒంటరిగా ఉన్నాను నాకు వివాహమయితే భార్య బిడ్డలను ఎలా పోషించాలని అడిగాను, దేవుడు జవాబిచ్చాడు

మత్తయి 6లో నేను మీతో చెప్పునదేమనగా ఏమి తిందుమో యేమి త్రాగుదుమో అని మీ ప్రాణమును గూర్చియైనను, ఏమి ధరించుకొందుమో అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుడి. ఆకాశపక్షులను చూడుడి, అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు, అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు, మీరు వాటికంటె బహు శ్రేష్టులు కారా?

ప్రభువు మాటను ధిక్కరించలేక చివరకు ప్రభువు పని చేయదలిచాను. ఈ విధంగా నా తల్లిదండ్రులు నా వివాహం గురించి ఆలోచించేవారు. ప్రార్ధనా పరురాలైన విశ్వాసిని భార్యగా పెద్దలు నిర్ణయించినారు. 1993 జనవరి 7వ తేది పరిశుద్ధ వివాహం జరిగింది. అనేకుల పరిశుద్ధుల ప్రార్థనల ద్వారా ఘనంగా ఆశీర్వాదకరంగా జరిగింది. ప్రభువు సేవ చేయాలని నా స్వకీయులతో సంప్రదించాను. నా కుటుంబంలో వారంతా భయపడ్డారు అభ్యంతరపడ్డారు. దైవజనులు కూడా ప్రార్థించారు, దైవ సేవ చేయుటకు ఇద్దరము సమర్పించు కొనుట దేవుని చిత్తంలో ఆయన ప్రేరేపణ వలన సాధ్యమని నమ్మారు. ఆటంకపర్చక దేవుడే నిలబెట్టి వాడుకుంటారని నమ్మారు. మాకు మద్దతునిచ్చి ప్రోత్సహించారు. తరువాత 1994 అక్టోబరు 16వ తేది ద్వారపుడిలో మందిరం ఆరాధనా ఆరంభమయింది. 1995 ఫిబ్రవరిలో కొందరి దైవజనుల చేత సంపూర్ణ సేవకు అభిషేకించబడిన దీవెనకరమగు సేవ ఆరంభమయినది.

కొన్ని సంవత్సరాలుగా తాటి ఆకుల పాకలో నివసిస్తూ రకరకాల సమస్యలను ఎదుర్కొన్నాము. దేవుడే మమ్ములను ఆదరించి నడిపించారు. ఇశ్రాయేలీయులను అరణ్యములో పోషించిన దేవుడే మాకు పోషకుడయ్యాడు. ఆశ్రయం, ఆదరణ, కోటగా కొండగా ఉన్నారు. ఒక రోజు మా ఇంటి చుట్టు అగ్ని ప్రాకారము ఉన్నట్లు చూపారు.

జెకర్యా 2:5 ప్రకారం ప్రభువు వాగ్దానం నెరవేర్చారు, ప్రతి దినం దేవునివైపు చూస్తూ సైకిలుపై ప్రయాణం చేస్తూ ద్వార పూడి పరిసర ప్రాంతాలలో పర్యటిస్తూ సువార్త ప్రకటిస్తూ సాగిపోయాము. ఆత్మల జాలరిగా సేవ కొనసాగించాను. సంఘము విస్తరించసాగింది. కొన్ని ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నాము. ప్రేమించేవారే ద్వేషించసాగారు, ఎన్నో సార్లు కృంగి నిరాశకు గురికాగ యోసేపుకు తోడైయున్నట్లు నాకు తోడుగా ఉండి నడిపించారు.

మాకు ఇద్దరు కుమార్తెలను ప్రభువు ఇచ్చారు, బిడ్డల చదువుల కొరకు ఆర్థిక సహాయము కొరకు చాలా శ్రమలనెదుర్కొన్నాము. 500 ఫీజు కొరకు ప్రార్థన చేయసాగాము. అదే రోజు అన్యుడు మా ప్రార్థనలు కోరి వచ్చి ప్రార్థన ముగించాక 500 రూపాయలు కానుకగా ఇచ్చాడు. దేవుని స్తుతించాము.

కీర్తన 34:10 సింహపు పిల్లలు లేమి గలవై యుండవచ్చు యెహోవాను నమ్మినవారికి ఏ మేలు కొదువ యుండదు. దేవుడు అనేక సార్లు అద్భుతంగా



సహాయపడ్డారు. ఆ రోజుల్లో అద్దె ఇంటిలో ఉండేవారము. 2002 ఎప్రిల్ 8వ తేదిన మందిరము ఇల్లు నిర్మాణములో దేవుడు సహాయపడ్డారు. మందిరములో కొరతలన్నీ తీరాయి, దర్శనము నెరవేరింది. నమ్మకస్తులైన విశ్వాసులను సమకూర్చి ప్రభువు పనిలో కొనసాగు కృపనిచ్చారు. నేను నా భార్య స్కూటరు మీద వెళ్తుండగా ప్రమాదమునెదుర్కొన్నాము. దూతలను కావలి యుంచి రక్షించగా ఏ అపాయము జరుగలేదు. 1988లో నలుగురితో ఆరంభించిన పరిచర్య విస్తరించింది. సామర్లకోటలో సంఘ స్థాపన చేశాము ఈ విధంగా మా పరిచర్య విస్తరించింది. ఒక్కోసారి కారు ప్రమాదములో కూడా తప్పించబడతాము. మరణము నుండి తప్పించుట యెహోవా వశము. ఉపవాస ప్రార్థనలో దేవుని స్తుతించాము. ఆశ్చర్యకరంగా శ్రమలో నుండి తప్పించి నడిపించారు. శ్రమ నొందుట వల్ల దేవుని కట్టడలను నేర్చుకోగలిగాము మా సేవలో అనేక అనుభవాల ద్వారా విలువైన పాఠాలు నేర్పించారు. ద్వారపుడి, సామర్లకోటలో సేవ ఘనంగా కొనసాగుటకు దేవుని అద్భుత హస్తము తోడుగా ఉంది. మమ్ములను ఆదుకొని నడిపిస్తున్నాడు. నా కుమార్తె ఉన్నత విద్య చదివిన తరువాత విశ్వాసితో ఘనంగా వివాహం జరిపించాము. మాకు సేవలో సహకరించుట దేవుని మహా కృపగా భావిస్తున్నాము. సి.ఆర్. రెడ్డి గారు నా అల్లుడిగా వాక్య పరిచర్యలో పాల్గొనుట దేవుని సంకల్పము, నా సేవకై ప్రార్థించండి. ఆమెన్.

## 22. క్రైస్తవ జీవితములో తల్లి ప్రార్థన విశ్వాసుల హెచ్చరికలు నా జీవితంలో ప్రతి అనుభవంలో కొండంత శక్తినిచ్చి ఉన్నత స్థానంలో నిలబెట్టగా క్రీస్తును కుటుంబంలోనే సేవించు కృప పొందాను.

**శ్రీమతి సంధ్యా దేవిడ్, ద్వారపూడి**

**"యెహోవానగు నేనే సమస్తమును జరిగించువాడను" – యెషయా 44:24**

**1. పరిచయం :**

దేవుని నామమునకు స్తుతి స్తోత్రములు కలుగును గాక



దేవుడిచ్చిన విలువైన అవకాశమును బట్టి నా సాక్ష్యము వివరించుటకు దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను.

చిన్ననాటి నుండి దేవుని భక్తిలో పెంచుటకు మా తల్లిదండ్రులు చాలా శ్రద్ధ తీసుకొని ప్రోత్సహించారు. నేడు ఫిలదెల్ఫియ సంఘములో సభ్యులుగా ఉండుటను బట్టి సంతోషిస్తున్నాను. ప్రసాదంపాడులో ఇల్లు కట్టుకొనుటను బట్టి ఈ సంఘంలో సభ్యులమయ్యాము. సండే స్కూలులో చురుగ్గా పాల్గొనేవారము గతంలో బాల్యంలో కురియన్ పాస్టరుగారు లీలమ్మ గారి ద్వారా చాలా ఆశీర్వదించబడ్డాము, వారి ప్రార్థనల సహాకారం ద్వారా దేవునిలో నిలిచామని చెప్పగలను.

నేను 7వ తరగతిలో ఉండగా చాలా రోగగ్రస్తురాలినయ్యాను. ఆయాసము ఎక్కువై స్కూలు మానేయగా మా తల్లితో పాటు ఆత్మీయ తల్లి ప్రతి దినం నన్ను దర్శించి ఆదరించి ధైర్యపరచి ప్రార్థించేవారు. నా స్వస్థతకై తోడ్పడినందున మరణపడక నుండి దేవుడు లేవనెత్తారు. తరువాత 7 దినములు ఉపవాసం ద్వారా ప్రార్థించమని తెలిపి నాతో కూడా ఉపవాసంలో ఏకీభవించారు. యవ్వన కాలములో యవ్వనస్థుల ప్రార్థనలో బలపర్చారు. ఎన్నో ఆత్మీయ మెలకువలను నేర్పారు. దేవునిలో అత్యధికంగా శ్రద్ధ తీసుకొని బలపర్చిన సంఘము ద్వారా ప్రేమతో పెంచి ఆధ్యాత్మిక విలువలనిచ్చిన నా తల్లిదండ్రుల వల్ల నేను ఉన్నత స్థితిలో ఉండి దేవుని స్తుతిస్తున్నాను. సంఘంలో మారుమనసు పొంది నీటి బాప్తిస్మము తీసుకున్నాను. ఆధ్యాత్మికంగా పూర్తిగా బలపడి సిద్ధపడి యోగ్యంగా బాప్తిస్మం తీసుకున్నాను. విశ్వాసిగా స్థిరపడ్డాను గానీ దేవునిలో వాడబడుట గూర్చిన అవగాహన లేదు. వాక్యం చదువుకొని ప్రార్థించుకునేవారము.



దైవజనులు మాఇంటికి వస్తూండేవారు ఆశీర్వాదాలు ఇస్తూ సూటిగా ప్రశ్నించేవారు. పెద్ద పాప ఈ దినం ఏ వాక్యం చదివావు? వాక్యం చదవని రోజు సిగ్గుపడవల్సి వస్తుందని ప్రతి దినం శ్రద్ధతో వాక్యం చదివేవారము. రోజు 5 అధ్యాయాలు చదవాలని ఆత్మీయ తల్లి హెచ్చరించింది ఆ విధంగా చదివేవారము.

వివాహ అనుభవం: నా జీవితము వివాహ వ్యవస్థలో స్థిరపడుటకు ప్రత్యేక ప్రార్థనలు కావాలని తెల్లవారుజామున 3 గంటల సమయంలో రోజూ ప్రార్థన చేయమన్నారు. ఎవరు దేవుని చిత్తములో ఉన్నారో వారే ఇంటికి వచ్చునట్లు ప్రార్థించమన్నారు. అపుడే భవిషత్తులో కుటుంబాలు నిలుస్తాయి అన్నారు. నా తండ్రి మరణించిననూ నా భాగస్వాములను సిద్ధపర్చుట దేవుని కృప. నేను మూడు విషయాలలో దేవుని నడిపింపుని వివరించాలని ఆశిస్తున్నాను.

1. దేవుని మాటలకు విధేయత చూపినపుడు దేవుడు ఆశీర్వదించగలడు. 2. నేను నా భర్త పిల్లల జీవితంలో అద్భుతంగా దేవుడు నడిపించిన విధానము తెలుపుటకు ఆశిస్తున్నాను. 3. ఆత్మీయంగా ఎదిగి పరిచర్య చేయాలి.

భర్త 2001లో యం.సి.ఎ కాలేజిలో లెక్చరరుగా పని చేసేవారు. నా భర్త క్రైస్తవుడే గానీ రక్షణ అనుభవం లేదు. ఘనతకు ముందు విధేయత కావాలి. నా భర్త రక్షణ కొరకు ప్రార్థన చేసాము. స్వంత ఆలోచనలకు అవకాశంఇవ్వలేదు. నా ఆత్మీయ తల్లి నడిపింపుతో నా భర్త లోబడి రక్షణానుభవంలోకి నడిపించగా బాప్తీస్మం 2003 లో తీసుకున్నారు. 3 రోజుల ఉపవాస ఫలితం వల్ల జరిగింది. ఉద్యోగం విషయము మంచి దీవెనను అందించారు. నా భర్త బాప్తీస్మం తరువాత 5 రోజుల్లో ఇంటర్వ్యూకు వెళ్ళారు ఆయనకు నచ్చిన ఉద్యోగము దేవుడు ప్రసాదించారు. విధేయతతో నా భర్త లోబడ్డారు పాత సిటీలో 6 నెలలు ఉన్నాము.

**అస్వస్థత ఎదుర్కొనుట :** ఆ రోజుల్లో తెలియన వ్యాధి నన్ను బాధించింది. వీపు నొప్పి, అరికాలులో మంట, పిరికితనం నాలో ఆవరించింది. నాకొక పాప కలిగింది. ఆమె స్కూలుకు వెళ్ళిన తరువాత చాలా బాధపడేదాన్ని. సాతాను నాలో విపరీతమైన పిరికితనం కల్గించింది. నా భర్త ఆఫీసుకు వెళ్ళె ముందు ప్రార్థన చేసి పంపుట పరిపాటి, నీ భర్త క్షేమంగా ఇల్లు చేరుకుంటాడని భావిస్తున్నావా? అని బాధించేది. నీ భర్త బండి ప్రమాదానికి గురి కావచ్చు అనే మాట కలచివేసింది. నా వ్యాధి కొరకు ఎన్నో మందులు వాడాను తిరిగి మాతల్లి ఏలూరులో ఉండగా అక్కడికి వెళ్ళాను. సోదరుడు శ్రీకాంత్ ప్రార్థనల ద్వారా బలమిచ్చారు. పరిశుద్ధుల సహవాసంలో ప్రార్థన వాక్యంలో ధైర్యపడ్డాను.

ఒక వృద్ధ విశ్వాసి భయపడవద్దని ప్రార్థన ద్వారా నీ బలహీనత పిరికితనం పోతుంది అని ప్రార్థించారు. మరొక పాస్టరు గారు ప్రార్థించగా కాకి వంటి స్వభావము పోవుట చూచాను. నాలో ఉన్న బలహీనత, పిరికితనం పోయాయి.

వివాహం తరువాత దూర ప్రాంతం వెళ్ళుటకు భయపడిన నన్ను అమెరికా వెళ్ళకముందు హైదరాబాదు తరువాత ఢిల్లీ వెళ్ళాము. అక్కడ గృహ కూడికలకు హాజరయ్యేవారము. 2006 ఉపవాస ప్రార్థన సమయంలో ఒక యవ్వనస్థుడు వాక్యం బోధిస్తూ మధ్యలో ఆపి నాపై నా భర్తపై చేతులుంచి 9 నెలల్లో మీరు అమెరికాలో ప్రవేశించుటకు మార్గము దేవుడు తెరుస్తున్నారని తెలిపారు. 2012వ సంవత్సరములో నీవు పుట్టి పెరుగని దేశంలో నీకొక గృహమిస్తాడని తెలిపారు. మేము ఆప్రాంతానికి వెళ్ళే తలంపులలో లేము. మేము ఊహించలేదు దేవుని కృపలో చెప్పినట్లు ఆయన నెరవేర్చారు.

నేనే నా సేవకుని మాట రూఢిపరచువాడను నా దూతల ఆలోచన నెరవేర్చువాడను యెరూషలేము నివాసస్థలమగుననియు యూదా నగరులనుగూర్చి అవి కట్టబడుననియు నేను ఆజ్ఞ ఇచ్చియున్నాను, దాని పాడైన స్థలములను బాగుచేయువాడను నేనే. యెషయా 44:26

నీ దాసుని ద్వారా పలికించిన మాట ద్వారా విశ్వాసం కలిగించిన కార్యములు ఘనమైనవి. 2007 ఎప్రిల్‌లో 9 నెలల తరువాత నా భర్త స్నేహితుడు డేవిడ్ నీ సర్టిఫికేట్‌లు పంపు నేను నీ కొరకు ఉద్యోగం ప్రయత్నిస్తాను అన్నాడు. సర్టిఫికేట్లు పంపాము 90 వేల అప్లికేషన్లలో లాటరీ పెట్టారు. ఆ ఫీజు ఆయనే కట్టారు. నా భర్త పేరు సెలెక్ట్ అయింది. అది కేవలం దేవుని సేవకుని నోటి మాట ద్వారా నెరవేరింది. మా తల్లి ఇంటికి పిల్లలతో వచ్చి ఏలూరులో ఉండగా మరలా అనారోగ్యం పాలయ్యాను. నా జీవితంలో పొరపాటులో ఉన్నదేమోనని ప్రార్థన చేసాను. నీవు మీ అత్తగారి ఇంటిలో ఉండాలని తోటి విశ్వాసి ద్వారా తెలిపారు. వినయంతో మోకరించి ప్రార్థించగానే దైవజనుల మాటకు లోబడితే ఆశీర్వాదమిస్తారని వెంటనే అత్తగారింటికి వెళ్ళాను. కింద ఇంట్లోఉన్న యవ్వనస్తురాలికి సువార్త బోధించగా మీ వల్ల చాలా మేలులు పొందామని కృతజ్ఞత తెలిపింది. ఇదే అనుభవం నాతో ప్రార్థించిన విశ్వాసి తెలిపింది. ప్రభువా నీ కొరకు ఎట్టి పరిచర్య చేయాలని ప్రార్థన చేయగా అపుడే పాస్టరుగారు సండేస్కూలు నిర్వహించమని తెలిపారు. ఆ పనిలో నిమగ్నమయ్యాను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను.



**అమెరికా ప్రవేశము :**

దైవజనుని ప్రవచనం ఆధారంగా 9 నెలల్లో అమెరికా చేరాము. మేమున్న ప్రదేశంలో బాపిస్టు సంఘాలు, ఎవాంజలికల్ సంఘాలు తక్కువగా ఉంటాయి మార్మోన్ ప్రజలు వారి నమ్మకాలు పాటిస్తారు. నన్ను సంధ్య అని పిలువలేక గ్రేస్ అని పిలిచేవారు. మా ద్వారా బైబిలు స్టడీ ఒక అంశం తీసుకొని ఆరంభించాము. ఉదయం అల్పాహారం ఇచ్చేవారు. మాగీ అనే వృద్ధురాలు నేనే మీ తల్లిని అనుకో అని ధైర్యం చెప్పింది. బైబిలు స్టడిలో ఒక అంశం తీసుకొని ధ్యానించేవారము. ప్రార్థనకు ప్రాధాన్యత ఇవ్వాలని బోధించాను. 2010 నుండి ఉపవాస ప్రార్థన ఆరంభించాము. 18 నెలల తరువాత నాలుగు కుటుంబాలు చెదరిపోయాయి. మేము ఒంటరివారమయ్యాము. ప్రతి నెల మొదటి శనివారము మా కుటుంబం 2 సంవత్సరాలు ప్రార్థించిన తరువాత 2014లో 7 కుటుంబాలను దేవుడు సమకూర్చారు. దేవుని స్తుతించాము. జూమ్‌లో ప్రార్థనలు కొనసాగించేవారము. నా భర్త సోదరునికి బిడ్డలు లేనందున బాగా ప్రార్థన చేశాము. 2011లో ఒక కుమార్తెనిచ్చి దేవుని ఘనపర్చే కృపనిచ్చారు. 2010లో గ్రీన్ కార్డు కొరకు అప్లై చేశాము దైవజనునితో ప్రార్థన చేయించుకున్నాము. 2021 ఫిబ్రవరిలో గ్రీన్ కార్డు పొందాము. దైవజనుడు ప్రవచనాత్మకంగా తెలిపి సంతకం చేస్తారన్నది నెరవేరింది.

**మాకుమార్తె విద్యలో సహాయం పొందుట :**

9, 12 తరగతులు ఒకే దగ్గర చదివితే ఒక ఫారం పూర్తి చేయగా సరైన సొమ్ము చెల్లించే అవకాశం కల్గింది. 21 సంవత్సరంలోపు ఈ అనుభవం మా పాప పొందింది. ఆమెకు గ్రీన్ కార్డు ఇచ్చారు. ప్రతి బుధవారం బిడ్డల కొరకు ప్రార్థించమన్నారు. వారి భవిష్యత్తులో ఏది ఆటంకం రాకుండా ప్రార్థిస్తున్నాము. నా ఉద్యోగం విషయంలో కుట్టి అనే మామ్మగారు నాకొక కుర్చీ ఉందని తెలిపారు. చాలా కాలము ఇంటిలోనే ఉన్నాను. నాకు కూడా 2014లో పని చేసే అవకాశం కల్గింది. టీచరుగా కొంత కాలము మాత్రమే పని చేశాను. దేవునికి సమయం ఇవ్వాలని ఇంటిలోనే ఉన్నాను. నా భర్త నాతో పని చేయవచ్చు కదా అని హెచ్చరించారు. 2018వ సంవత్సరం సోమవారం ప్రార్థించగా నా భర్త ద్వారా మంగళవారం జాబు ఆఫర్ వచ్చింది. కోవిడ్ 2020 మార్చి వరకు మాత్రమే పని చేశాను. ఇంట్లో ఉండి చేసే ఉద్యోగము ఆశించాను, నా భర్త ఉద్యోగం కొరకు అప్లై చేయగా నాకొక కవరు వచ్చింది, ఇంట్లో ఉండి చేసే పని ఇచ్చారు. దేవుని రాజ్యం నీతిని వెదకినచో దేవుడు

మనకవసరమైనవి ఇస్తారు. ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము ఎలా జీవించాలో ప్రభువు నేర్పారు. ఆత్మీయంగా బలపడుటకు రోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ప్రార్థన చేయాలని ఆత్మీయ తల్లి తెలిపారు.

ఆమెరికాలో యువత ఎన్నో ఒత్తిడిల మధ్య నలిగిపోయేవారు పిల్లలకై ప్రార్థన చేసేదాన్ని. ఒకసారి కుక్కలో క్యాన్సరు వచ్చింది. 5 రోజులలో మరణిస్తుందని డాక్టరు చెప్పారు అది నా బిడ్డలకు చాలా ఇష్టము కానీ అది మర్సీ కిల్లింగ్ వలన మరణించింది. 2012లో ఒక గృహం కొన్నాము పాస్టరు గారు మా ఇంటికి వచ్చి ప్రార్థన చేసారు. కుక్క దూరం అవగా నాకు ఎలర్జి పోయింది. మూడు గంటల ప్రార్థన చేసేదాన్ని.

**కొత్త ఇల్లు పొందుట :**

ఒక దినం పాస్టరుగారు ప్రార్థన చేసి కొత్త ఇల్లు కొంటారని ప్రార్థన చేసారు 2019 ఉద్యోగం చేయు సమయంలో నా భర్త ఆఫీసుకు వెళ్ళే దారిలో ఒక ఇల్లు ఇప్పించండి అని ప్రార్థన చేశాను. నా ఆపీసుకు 10 నిమిషాలు నా భర్త ఆఫీసుకు 3 నిమిషాల దూరంలో దేవుడు మంచి గృహం దయచేసారు. పాస్టరు గారు వచ్చి ప్రార్థన చేసి మీ ఇల్లును దేవుడు బేతేలుగా మారుస్తాడని ప్రవచనం ఇచ్చారు. చివరిగా మా ఇంటి నంబరు తారుమారు చేశారు. 6666 అని ఇచ్చారు ఈ నంబరు వద్దని ప్రార్థన చేసాము ముందు నిరాకరించారు గానీ తరువాత 10 నంబర్లు మార్చాలన్నారు 3 రోజులు ఉపవాసంతో ప్రార్థన చేశాము డెవిల్ నంబరు అని బాధపడ్డాము అధికారులను సంప్రదించగా 6659 నంబరు ఇచ్చారు. మీకు చేయాలనిపించిందని దయ చూపారు. దేవుడు ప్రతి పరిస్థితిలో దయతో కాపాడుతూ వచ్చారు. తెలుగు సహవాసంలో పెద్దగా నా భర్తను నిలిపారు. సేవకుల మాటకు లోబడి ప్రార్థన ద్వారా అద్భుతాలు చవిచూచాము. అన్ని విషయాల్లో మా కుటుంబాన్ని దేవుడు వర్ధిల్ల చేశాడు.దేవుడు మాకు తోడుగా ఉన్నారు. ఆయన మహిమకు పాత్రులుగా నిలబెట్టారు. తల్లి ప్రార్థన వల్ల మేము దీవించబడ్డాము. నా తల్లికి సంఘస్తులు తోడుగా ఉన్నారని సంతోషిస్తున్నాము. ప్రతి విషయంలో దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. ఆమెన్.



## 23. కడు దీన స్థితిలోనున్న నా బాల్యము నేను నా కుటుంబము నమ్మిన క్రీస్తు ద్వారా ప్రార్థనా ఫలితంగా గొప్ప స్థితిలో ఉంచి క్రీస్తు సాక్షిగా మలిచారు

**శ్రీ తిమోతి (అప్పల నాయుడు)**

**ఫోన్ : 9441688534**

**"కొండల తట్టు నా కన్నులెత్తుచున్నాను నాకు సహాయము ఎక్కడ నుండి వచ్చును? యెహోవా వలననే నాకు సహాయము కలుగును". – కీర్తనలు 121:1-2**

**1. పరిచయం:**

ప్రభువు నామములో అందరికి వందనములు. నా పేరు తిమోతి. మాది శ్రీకాకుళము ప్రాంతంలో ఒక గ్రామం మా తాతగారికి 6 మంది సంతానములో రెండవవాడు నాన్న గారికి మేము 5 మంది సంతానము నాన్నగారి పేరు అబ్రహాము గారు నలుగురు సోదరులలో చిన్నవాడిని. ఒక సోదరి ఉంది. మేము హిందూ కుటుంబమునకు చెందినవారము. ఆయన రాజకీయాలలో పెద్దగా ఉంటూ వ్యవసాయము చేసుకునేవారము. పూజలన్నీ బాగా చేసేవారము. మా నాన్న బీడీలు, సిగరెట్లు త్రాగేవారు. అన్నం ఎపుడు తింటారో తెలియదు. ఆయన చాలా కోపం ఉండేది. తల్లి, సోదరి భయపడేవారు. నాన్నకు గుండెలో రంధ్రాలు ఏర్పడ్డాయి. ఈ వ్యాధిపోవాలంటే సిగరెట్టు మానాలి, సమయానికి భోజనం చేయాలన్నారు. అవి మానలేనని నాన్న చెప్పేవారు. నాన్న సోదె చెప్పేవారిని పిలిచినపుడు పూజలు చేయించారు ఈ ఇల్లు మారి వేరే ఇంటికి వెళ్ళాలని చెప్పారు. తరువాత రోజు ఇల్లు ఖాళీ చేసాము. ఒకరోజు యేసు ప్రభువు కలలోకి వచ్చారు. ఆసుపత్రిలో థియేటర్ ఉండి ఆపరేషన్ చేశారు. గుండె సర్జరీ జరిగాక నిద్ర నుండి లేచిపోయారు. రక్తమేది అని చూడగా కల గనుక రక్తం లేదు కల అని గ్రహించారు. ఉదయం 4 గంటలకు క్యాంపుకు వెళ్తారా అని అమ్మ అక్క అడిగారు. రాత్రి కలలో యేసు ప్రభువు ఆపరేషన్ చేయగా గుండె భారం తొలగిపోయిందన్నారు. ఆ దినం చాలా ఆరోగ్యంగా మారాడు. సిగరేట్లు మానేశాడు. మరుసటి రోజు పక్క వీధిలో చర్చి ఆరంభించు వేడుక సమయంలో మా నాన్న అమ్మ సోదరి సంఘ ఆరాధనలో పాల్గొన్నారు. విగ్రహారాధన మానుకున్నారు. ఈ విధంగా మా కుటుంబంలో రక్షణ కార్యం ఆరంభమయింది.

**ఇంటివారంతా క్రీస్తును అంగీకరించుట :**

నేను ఆ రోజుల్లో 8వ తరగతిలో ఉండేవాడిని, స్కూలుకు అలవాటుగా వెళ్ళి

ఆటలు ఆడుకునేవాడిని. చదువుపై ఆసక్తి లేదు. 10వ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయ్యాను. బలవంతంగా చదివాను చదువుపై ఆసక్తి లేదు. 10వ తరగతి కొనసాగించాను. కాలేజి ఉండదు గనుక ఆటలు ఆడుకోవచ్చని గ్రహించాను. మా ఇద్దరు అన్నయ్యలు హైదరాబాదులో పని చేసేవారు. వారు పని చేస్తున్న కంపనీలో చిన్న పని చేస్తూ గడిపేవాడిని. అంతలో మా వదిన పరీక్ష ఫీజు కట్టి ప్రైవేటు చెప్పించింది, ఆమె బాధ్యత తీసుకున్నది. మా తల్లిదండ్రులు నా చదువు కొరకు శ్రద్ధగా ప్రార్థన చేసేవారు. సంఘమంతా ప్రార్థన చేయుట వల్ల 10వ తరగతి పాసయ్యాను. అదే కంపనీలో 2 సంవత్సరాలు పని చేసాక చదువుకున్న వారు చేసే పని, చదువు లేని వారు చేసే పని చూసి చదవాలనే కోరిక కలిగింది. అన్నింటికి దేవుని దయ, మనుషుల దయ కావాలని తలంచేవాడిని. డిప్లోమా ప్రవేశ పరీక్ష కొరకు ఫీజు కట్టి పని చేసుకుంటూ పుస్తకాలు సంపాదించి చదివేవాడిని. మా తల్లిదండ్రుల ప్రార్థన నా ప్రగతికి ఆరంభమయింది. దేవుని కృప కొరకు ప్రార్థించాను. కెమికల్ ఇంజనీరింగు చదవాలని మంచి ర్యాంకు రావాలని ప్రార్థించాను. 5000 లోపు ర్యాంకు రావాలని దేవుని అడిగాను. పరీక్ష రాశాను రిజల్టు వచ్చింది. 5 వేల లోపు ర్యాంకు వచ్చింది. దేవుడు కెమికల్ ఇంజనీరింగులో చేరు కృపను ఇచ్చారు. పాస్టరు గారు భక్తిగా ఉంటూ మమ్ములను ఆత్మీయంగా చాలా బలపరిచారు. దైవ సహవాసంలో కొనసాగాము. డిప్లోమా ముగించాను. ఇంజనీరింగు చదవాలనే ఆశ ఉండేది. రామాంతపూర్‌లో కాలేజి ఉండేది. ఇంజనీరింగు కాలేజి బస్సులు వెళ్ళేటపుడు రోజు గమనించేవాడిని బి.టెక్ లో చేరాలనే ఆశ కలిగింది. చాలా కాలము అనగా రెండు సంవత్సరాలు గడిచాయి. శ్రద్ధగా ప్రవేశానికి కృషి చేసి ఎంట్రెన్స్ కొరకు పరీక్ష రాశాను. ఉత్తీర్ణుడనయ్యాను బి.టెక్ కోర్సు కౌన్సిలింగుకు వెళ్లవల్సి వచ్చింది. మొదటి దశలో రానందున వేరే కాలేజికి వెళ్ళగా మీరు కోరిన కోర్సు లేదన్నారు. మరుసటి దినం ఉదయం 5 గంటలకు వెళ్ళాము. అప్పటికీ ఎవరు ఆఫీసుకు రాలేదు. మమ్ములను పిలిచి నర్సాపూర్‌లో ఉన్నవి నలుగురికి సీటు లభించగా చదివి బిటెక్ పూర్తి చేశాను. యం.టెక్ చేయాలనిపించింది. అక్కడే కోర్సు ముగించాను. దేవుడు నా పట్ల అపార కృప చూపించారు. చదువు పట్ల ఆసక్తి లేని నాకు ఇంత గొప్ప చదువు చదివే ధన్యతనిచ్చి ప్రేమించిన దేవునికి ఎంతో వినయంతో కృతజ్ఞత చెల్లించాను. అడిగినదెల్లా ప్రార్థన ద్వారా పొందాను. ఎందరో కన్నీటి ప్రార్థనల ఫలితంగా ప్రగతి సాధించాను. మరలా పిహెచ్‌డి చేయాలన్న ఆశ కలిగింది. చదువుకోవాలన్న తపన తీరలేదు సులభం కాదనిపించింది.



పిహెచ్‌డి కొరకు హైదరాబాదు కాలేజిలో అప్లై చేశాను. అక్కడ వారికి కావాల్సింది ఒక్కరికే ఉంది. నాతో పాటు నలుగురు ఉన్నారు. ఆశ్చర్యంగా దేవుడు ఒక్క సీటు నాకు ఇప్పించారు. అది పూర్తి చేసి అందరి మన్ననలు పొందాను. విజేతగా తగిన సమయంలో ముగించుకోగలిగాను. ప్రతి స్టేజిలో అంచెలంచెలుగా నన్ను ప్రగతి పథంలో నడిపించి అత్యున్నత విద్యా శిఖరాన్ని చేరు ధన్యతనిచ్చిన నా క్రీస్తుకు మహిమ కలుగును గాక. నేను చదివిన కాలేజిలోనే ప్రొఫెసరుగా పని చేయుచున్నాను. పాస్టరు గారు నా కొరకు చాలా ప్రార్థన చేసేవారు. కన్న తల్లిదండ్రుల, సంఘం యొక్క ప్రార్థన ఫలించింది. ఏది అడిగినా ఆయన మహిమ కొరకు అడగాలి దేవుడు దయచేస్తాడు. గతంలో చదువుపై ఆసక్తి లేని నన్ను విద్యార్థులకు స్ఫూర్తినిచ్చి విద్యనందించే కృపనిచ్చిన దేవునికే కృతజ్ఞత చెల్లిస్తున్నాను.

**పాస్టరుగారి అభిప్రాయము :**

నేను నామిత్రుడు కాలేజి ర్యాగింగులో అప్పలనాయుడు అనే వ్యక్తి సన్నగా ఉండేవాడు హల్లెలూయా స్తుతి మహిమ అనే పాట పాడినపుడు ఎవరు ఎక్కడో ఉన్న నేను గమనించి మరొక క్రైస్తవుడు లభించాడని సంతోషించాను. నేను కాలేజికి దగ్గరలో ఒక గది తీసుకొని ఉండేవాడిని నాతో పాటు స్నేహితులు రాజశేఖర్, చందూ ఉండేవారు నేను వారి ఇంటికి వెళ్ళేవాడిని. కేజి బియ్యం తీసుకువచ్చి అన్నంలో నీళ్ళు వేసుకొని తినేవాడు సన్నగా ఉండేవాడు పుస్తకాలుండేవి కాదు. కఠిక పేదరికంలో ఉండి బిటెక్ చదివాడు. అంత పేదరికంలో యవ్వనంలో గొప్ప క్రీస్తు విశ్వాసిగా జీవిస్తూ పిహెచ్‌డి చదివి ప్రొఫెసరుగా నిలిచాడు. దేవుడిమీద ఆధారపడిన రీతిని బట్టియే దేవుడే గొప్ప సాక్ష్యమును దీవించును గాక.

క్రీస్తు తెలియని విగ్రహారాధన కుటుంబంలో జీవించి అనారోగ్యం నుండి తండ్రిని క్రీస్తు రక్షించగా స్వస్థతనిచ్చినందుకు విశ్వాసులుగా జీవిస్తూ తల్లిదండ్రుల కన్నీటి ప్రార్థనల వల్ల కఠిన పేదరికంలో చెడు వ్యసనాలకు దూరంగా ఆదర్శ యువకుడిగా అంచెలంచెలుగా విద్య నభ్యసించి ఉన్నత స్థాయికి చేరిన అప్పల నాయుడు నేడు పౌలు హెచ్చరించి విశ్వాసిగా నిలిపిన తిమోతి అనే పేరుతో మంచి విశ్వాసిగా అనేక యువకులకు ఆధ్యాత్మికంగా స్ఫూర్తినిస్తున్న తిమోతి సాక్ష్యము నేటి యువతకు మేల్కొలుపు కావాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

## 24. క్రీస్తే సజీవుడుగా నా జీవితంలో నిరూపించుకొని ఉన్నత విద్య కన్నా సేవించుట భాగ్యమని ఆత్మల సంపాదన నేర్పిన క్రీస్తుకే స్తుతి కలుగును గాక

బ్రదర్ ఎలైజా హెూలి స్పిరిట్, బోయనేర్గెస్ టీమ్
ఫోన్ నం. : **9704588818**

**"ఎండిన చెట్టు విక సించునట్లును చేయువాడననియు భూమియందుండు సకలమైన చెట్లకు తెలియబడును. యెహెూవానగు నేను ఈ మాట సెలవిచ్చితిని, నేనే దాని నెరవేర్చెదను". – యెహెజ్కేలు 17:24**

### 1. పరిచయం:



ప్రభువు నామమునకు స్తోత్రము కలుగును గాక. దేవుని ప్రేరణతో సాక్ష్యము మీతో వివరించు భాగ్యముకై దేవుని స్తుతిస్తున్నాను. 1990 అక్టోబరు 7వ తేది జన్మించాను. తల్లి గర్భములో ఉండగానే నేను నిన్ను నిరూపించాను అన్న దేవుని వాగ్ధానమును బట్టి నన్ను సేవకు పిలిచారని నమ్మిక. మా తల్లిదండ్రులకు ఇద్దరము సంతానము నేను మా అక్క. అక్కకు వివాహమై హైదరాబాదులో స్థిరపడ్డారు. వారికి ఇద్దరు సంతానము వారు ఉద్యోగాలు చేస్తున్నారు. నా పేరు మురళీధర్. క్రీస్తును విశ్వసించాక నా పేరు ఎలైజా హెూలి స్పిరిట్‌గా మారింది. మా నాన్నగారు గవర్నమెంట్ ఉద్యోగిగా ఫుడ్ కార్పొరేషన్‌లో పని చేశారు. తణుకులో ఉండగా యల్.కె. జి చదివాను. తరువాత నాన్నగారికి హైదరాబాదు బదిలీ అయినందున అక్కడికి చేరాము. 7వ తరగతి వరకు హైదరాబాదులోనే చదువుకున్నాను తెలుగు సరిగ్గా రాదు. హిందీ చదువుట వ్రాయుట బాగా తెలుసు. అన్ని మతాల పట్ల గౌరవము ఉండేది. స్నేహితుల ద్వారా అన్ని మతాల గురించి అవగాహన ఉండేది. మా కుటుంబంలో అన్ని దేవుళ్ళతో పాటు క్రీస్తు ఒక దేవుడని నమ్మేవారు. జాతకాలు, వాస్తులు నమ్మేవారము. మార్కెటు దగ్గర కాథలిక్ చర్చికి వెళ్ళి కొవ్వొత్తి వెలిగించి కానుకలు వేసేవారము. హిందూ దేవాలయాలలో పూజలో పాల్గొని ఎగిరి గంట కొట్టేవాడిని. చర్చిలో వాక్యం వినుట ఒకసారి సంభవించింది. చిన్నప్పటి నుండి దేవునికి చిన్న ప్రార్ధన చేసుకునేవాడిని. పరీక్షలు పెట్టకుండా చూడండి, హెూమ్ వర్కు చూడకుండా చేయండి దేవా అని ప్రార్థించేవాడిని. మా అక్క నేను



కలిసి స్కూలుకు వెళ్ళేవారము. దైవిక సినిమాలు ఇష్టంగా చూసేవాడిని. కాషాయ వస్త్రాలను ధరించే సాధువులను గౌరవించేవాడిని. అన్నింటిలో దేవుడున్నాడని బాగా నమ్మేవాడిని. గుడిచుట్టు ప్రదక్షణలు చేసేవాడిని. 8వతరగతి నుండి పాలకొల్లులో చదువుకున్నాను. లూథరను చర్చికి వెళ్ళుట అలవాటు చేసుకున్నాను. క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. సినిమాలు కూడా చూసేవాడిని కానీ చర్చికి సకాలానికి వెళ్ళేవాడిని. సినిమాలు చూచుట మాని భక్తితో జీవించసాగాను, బాప్తీస్మం తీసుకోదలిచాను. ఇంట్లో సమ్మతించ లేదు. మా బంధువులు యల్.ఇ.యఫ్ చర్చికి ఆహ్వానించారు. నా యవ్వన జీవితంలో పరిశుద్ధంగా జీవించాలని నిర్ణయించుకున్నాను. నాకు శోధనలు మామూలుగా ఎదురయ్యేవి. ఇక పాపం చేయకుండా పరిశుద్ధంగా జీవించాలని ప్రార్థించేవాడిని. అమ్మమ్మగారి ఇంటికి వెళ్ళినపుడు యవనస్థులు సిగరేట్ త్రాగుచుండగా నేను అడిగి ఒకటి త్రాగాను, చాలా అశాంతికి గురయ్యాను. దేవుడు నాకు కనిసించాలని ప్రార్ధన చేసుకునేవాడిని. త్రిత్వం గురించి తెలుసుకోవాలనే తపన కలిగింది. నేను ఇంటరు చదివే రోజుల్లో ఒకరి ఇంట్లో సంపూర్ణ రాత్రి ప్రార్ధన నిర్వహించగా నన్ను ఆహ్వానించారు. నేను కూడా వారితో ఏకీభవించగా పరిశుద్ధాత్మ వరాలకై ప్రార్థించుట కారంభించారు. నాకు కూడా ఆ వరాలు కావాలని దేవుని అడిగాను. నేను పరిశుద్ధాత్మను పొందిన తరువాత కొర్నేలి వలె బాప్తీస్మం పొందాను. అన్య భాషలు మాట్లాడసాగాను. బైబిలు చదువుట ఆరంభించాను. నా సందేహాలను గురించి పెద్దలను అడిగాను. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ దేవుడు ఒక్కరే అని చెప్పారు. ఒక వృద్ధురాలిని అడుగగా నీవే బైబిలు చదువుకో దేవుడు బయలు పరుస్తాడు అని అన్నది. మా ఇంటి పక్కన పాల్ రాజ్ అంకుల్ గారు నా ప్రశ్నలకు సమాధానాలు చెప్పేవారు. దేవుడు కనిపించాలని ప్రార్థించాను ఆ రోజు కోటి సూర్యుల కాంతితో గది నిండింది. ఒక వ్యక్తి ఆకారం కనిపించింది. నావైపు ఒక్కొక్క అడుగు సమీపించగా తల నొక్కుకొని మెదడు ఊగసాగింది. ప్రభువా నన్ను సమీపించకు నా దగ్గరకు వస్తే నేను మరణిస్తాను అని తెలుపగా దర్శనం ఆగింది. యేసు నిజ దేవుడని బలంగా నమ్మాను. దేవుడు శక్తిమంతుడని గ్రహించాను. నాకు కొన్ని కలలు వచ్చేవి రెండవ రాకడ దృశ్యాలు కనిపించేవి. మురళీధర్ అనే పేరుతో పిలుపు వినిపించింది. ఆకాశం నుండి వెలుగు కనిపించి స్వరం వినిపించింది. కలలో ప్రభువా నేను నీ సేవ చేస్తాను అని ప్రార్థించేవాడిని. కలలో దైవజనులు నన్ను అభిషేకించుట చూచాను. ఒకసారి టైఫాయిడ్ వచ్చినపుడు ఊపిరి ఆడలేదు చాలా భయపడ్డాను ఆటోలో ఆసుపత్రికి తీసుకొని వెళ్ళారు. అపుడు నాకు జ్ఞాపకం వచ్చింది. నేను చనిపోతే పరలోకం వెళ్తాను. గానీ నేను ప్రభువు కొరకు ఏమీ చేయలేదని బాధపడ్డాను. నాకు ఫిట్స్

వచ్చాయి, వాంతులు తీవ్రమై సిరీయస్ అయింది. 5 రోజులు ఐ.సి.యు లో ఉన్నాను. 15 రోజులు ఆసుపత్రిలో ఉన్నాను. ఆ తరువాత ఇంజనీరింగు పూర్తి చేసాను. నా తీర్మానాలు మర్చిపోయాను. నేను చేసిన తప్పుగా భావించాను. నా ఇంటి పరిస్థితి మారింది. అప్పులు వడ్డీల బాధ ఎక్కువైంది. అశాంతిగా ఉండేవారము. అప్పు ఇచ్చిన వాళ్ళు నన్ను బాధించేవారు. మరణిస్తే మంచిది అనిపించేది. నక్సలైట్సులో చేరాలనే ఆలోచనలు వచ్చేవి. 2009 అక్టోబరు 18లో బాప్తీస్మం తీసుకున్నాను మా బంధువు డేవిడ్ రాజు గారు సేవలో ఉండగా నన్ను వారి ఇంటిలో చేర్చుకున్నారు. నన్ను అభిషేకించమని దేవుడు వారితో చెప్పాడంట చేతబడి ప్రభావం నాపై ఉన్నదని తెలిపారు నాకొరకు ప్రార్థన చేశారు. నన్ను అభిషేకించాలనుకున్నారు. 2010 మార్చి నెలలో 20 మంది పాస్టర్లు నన్ను సేవ కొరకు అభిషేకించారు. నా జీవితం మారింది, నాలో బలహీనత పోయింది. దేవుని కృప వల్ల వాక్యం చదివినపుడు బాగా అర్థమయింది. వేదిక ఎక్కి సాక్ష్యం చెప్పుట కొనసాగించాను. యవ్వనస్థుల మీటింగుకు ఆహ్వానించేవారు, దీపిక అక్కగారు ఫోను చేసి ఆహ్వానించేవారు. కిశోర్ అబ్రహం గారి సందేశాల ద్వారా ఆత్మీయంగా భక్తిలో ఎదిగాను. నేను కూడ సందేశాలు చెప్పేవాడిని. దేవుడు నన్ను పిలవాలి అని తలంచేవాడిని. దేవుని సేవ ఎలా చేయాలని ఒక భక్తుని సందేశాలు బాగా వినేవాడిని. ఆత్మీయంగా బలపడాలి, నాయకుని సలహాలు తీసుకోవాలని తలంచాను. నా స్నేహితుడు జీవగారితో సంప్రదించేవాడిని. నా బంధువుతో కలిసి రాజమండ్రి దహించు అగ్ని థామస్ గారి మీటింగులకు వెళ్ళాను. 50 రోజులు మీటింగుల ద్వారా ప్రార్థనలో గడిపాను. ఆఖరి రోజు ప్రభువు నాతో మాట్లాడారు. నాకు సూచన కావాలని దేవుని అడిగాను. ఏ దైవజనుని కింద సేవ చేయాలో తెలుపండి అని ప్రార్థించాను. థామస్ గారు ప్రవచనం చెప్పారు నిన్ను దేవుడు వాడుకుంటాడు బాబు అన్నారు. ఇంటిలో ఆర్థిక ఇబ్బందులుండేవి. ఉద్యోగములో చేరాను అన్ని వసతులు కల్పించారు. మంచి జీవితం జీవించసాగాను. ఇంటర్‌నెట్ ఫ్రీగా ఉండేది. కింగ్స్ టెంపుల్‌కి వెళ్ళేవాడిని నా జీతం 12 వేలు. పని తక్కువ ఉండేది. సుఖంగా జీవించసాగాను. 2014 జనవరి 24 తేదిన నీవు దేవుని సేవ చేయాలని దైవజనుడు పిలిచారు. ఆలోచించి మోకరించి ప్రార్థించాను నీ చిత్తము బయలుపరచు దేవా అడిగాను.

యెహెజ్కేలు 17:24 ఆధారంగా దేవుడు సమస్తము మార్పు చేయగలడని తెలిపాడు. యెహోవానగు నేను ఘనమైన చెట్టును నీచమైనదిగాను, నీచమైన చెట్టును ఘనమైనదిగాను చేయువాడను అని సెలవిచ్చారు. ఇది దేవుని నుండి వచ్చిందని నమ్మాను. దేవుని కొరకు ఉద్యోగం మానేస్తానని స్నేహితునితో తెలిపాను మరలా



గిద్యోను వలె సూచన అడిగాను. మోటరు సైకిలు మాత్రమే తడవాలి అని అడిగాను చుట్టు తడిగా ఉంది మోటరు సైకిలు తడువలేదు.

టి.విలో సందేశాలు వినేవాడిని. భాషల వరం గురించి పుస్తకములు చదివేవాడిని. భాషల వరం పొందాను. 2013లో నా పేరు ఎలైజా హొలిస్పిరిట్ గా మార్చారు. పరిశుద్ధాత్మ పనివాడని అలా ఉంచాను. 2014 నుండి 2021 వరకు సేవలోనే ఉన్నాను. దేవునిపై ఆధారపడి జీవిస్తున్నాను. జయపాల్‌గారి మీటింగులో సహాయపడ్డాను. నా స్నేహితుడు చెన్నై రమ్మన్నాడు. దేవుని చిత్తం తెలియదు ప్రార్థన చేస్తూ రైల్వే స్టేషను వెళ్ళాను. ఎక్కడికి వెళ్ళాలి అని ప్రార్థన చేసాను. అక్క వాళ్ళు హైదరాబాదులో కనిపెడుతున్నారు. వెంటనే మద్రాస్ బయలు దేరాను. అక్క, బావకు, తల్లిదండ్రులకు సందేశం పంపాను. నేను దేవుని సేవకు వెళ్తున్నాను వేరే పని చేయను అని తెలిపాను. 2014 జూలై 3 వ తేది మద్రాస్ వెళ్ళాను. చర్చిలో ఉండమన్నారు. శుక్రవారం ప్రార్థనలో కలిసాను. ఆదివారం కలుద్దామన్నారు. అమ్మ బాధపడుతుందని అక్క సందేశం పంపింది. అక్కతో బాగానే ఉన్నానని తెలిపాను. నాన్న మరణించాడనే వార్త వినగా కలవరపడ్డాను. నన్ను భయపెట్టాలని అబద్ధమాడారు. నేను మంచి దైవజనునితో ఉన్నానని తెలిపాను. సంతోషించారు. 3 సంవత్సరాలు సహాయం చేస్తూ తర్ఫీదు పొందాను.

2017లో తిరిగి వచ్చేసాను. ఆధ్యాత్మిక విషయాలు నేర్చుకున్నాను. చర్చి ఆరంభించమని ప్రోత్సహించారు. వ్యకిగతంగా అనేక ప్రాంతాలకు వెళ్ళి సువార్త చేయగా దేవుడు వాడుకుంటున్నాడు. దైవజనులు వివాహం చేసుకోమన్నారు. సంఘం ఆరంభించాలని ప్రార్థించాను. పెద్దలతో సంప్రదించగా ప్రార్థించమన్నారు. ఒక దైవజనుని కుమార్తెతో వివాహం 2019 సెప్టెంబరులో 18వ తేదిన ఘనంగా జరిగింది. కొన్ని ప్రవచనాలు నెరవేరాయి. కట్నం తీసుకోలేదు దేవుడు నాకు ఏది తక్కువ చేయలేదు. నేను నా భార్య ఇంటిలో చర్చి ఆరంభించాను. జీసస్ క్రైస్ట్ వాయిస్ చర్చి అనే పేరు పెట్టాను. నూతన ఆత్మలను సంపాదించాలి. సువార్త బోధించాలనే భారంతో కొనసాగుతున్నాను. యూట్యూబ్ ద్వారా సేవ చేస్తున్నాను. ఏ సమర్థతలేని నన్ను దేవుడు వాడుకుంటున్నాడని నమ్మాను. 7 సంవత్సరాలుగా సేవలో ఎదుగుతూ విశ్వాసంతో ముందుకు సాగిపోతున్నాను. క్రీస్తును మహిమ పరుస్తున్నాము. మా సేవ కొరకు ప్రార్థించండి. ఆమెన్.

## 25. భక్తి గల క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. బాల్యంలో గుండె ఆపరేషన్ ద్వారా కోమాలో నుండి ప్రభువు బ్రతికించారు. వేదాంత విద్యను నేర్చుకొని క్రీస్తు సేవ చేస్తూ ఆత్మల జాలరిగా నిలబెట్టారు.

బ్రదర్ పాల్ విజయ్
కోయంబత్తూరు
ఫోన్ నం. : **9500905903**

**"భూదిగంతముల వరకు నాకు సాక్షులై యుందురు". – అపో 1:8**

**1. పరిచయం :**

ప్రభువు నామములో మీకు శుభములు. నా సాక్ష్యం పరిచయం చేయుటకు ధన్యతనిచ్చిన దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. నా పేరు పాల్ విజయ్ కానీ అందరూ హెన్రీ అని పిలుస్తారు. విజయవాడలో నా విధ్యాభ్యాసం కొనసాగింది. కాలేజి కూడా పూర్తి చేశాను. చిన్న వయసులో ఓపెన్ హార్ట్ సర్జరీ ద్వారా చాలా ప్రమాదకరమైన స్థితికి చేరాను. చాలా నెలలు కోమాలో ఉన్నాను. మంచంపై చాలా కాలము బ్రతికిననూ దేవుడు నన్ను అద్భుతంగా స్వస్థతపరచి బ్రతికించారు. దైవ సేవకు అంకితమై దేవుని సేవ చేయడానికి వేదాంత విద్యను అభ్యసించాను. మరనాథ బైబిలు కాలేజీలో చెన్నైలో పూర్తి చేశాను. కేరళలో నున్న రీచ్ అవుట్ సెమినరీలో బి.టిహెచ్, యంటిహెచ్ పూర్తి చేసాను. నాకు భక్తి గల తల్లిదండ్రులను దేవుడు ఇచ్చాడు. అక్క కూడ ఉన్నది. భక్తిలో పెంచుటను బట్టి నేను దైవ సేవకు ప్రేరేపించబడ్డాను. దేవుని మహిమ కొరకు జీవిస్తున్నాను.



పరిచర్య చేయుటకు కోయంబత్తూరులో స్థిరపడుట : నేను బైబిలు కాలేజిలో చదివే రోజుల్లో దేవుడు చెప్పిన చోటుకు వెళ్ళి పరిచర్యను ఆరంభించాలని కోరాను. దేవుని చిత్తంలో నన్ను తీసుకొని వెళ్ళు అని యెషయా వలె ప్రార్థన చేసాను. ఎక్కువ ఏకాంత ప్రార్థనలో కాలం గడిపేవాడిని. ఒక రోజు ప్రార్థన చేస్తుండగా దర్శనమిచ్చారు. ఆ దర్శనములో ఒక స్థలము గురించి ఒక పదము చూపించారు. ఒక ఊరి పేరు చెప్పమని అడిగాను. అది ప్రత్యేక భాషలో ఉంది. నిద్ర మత్తులో ఉండి ఉదయం లేచి రాసుకుందామనుకున్నాను. మర్చి పోయాను. చాలా రోజులుగా వేదన చెందాను,



దేవుడిచ్చిన అవకాశాన్ని వదులుకున్నానని బాధపడ్డాను. మరలా రెండవ అవకాశం కొరకు ఉపవాసం ఉండి ప్రార్థన చేసాను. నా స్నేహితుడు మురుగేష్ అనే వ్యక్తిని కలిసాను. ఆ ఇంట్లో ప్రార్థించి పడుకున్నాను. ఆ రాత్రి స్వరం విన్నాను. సరదాగా ఊటీ కోయంబత్తూరు చూడాలని వచ్చాను ప్రభువు చెప్పిన సందేశం స్వరం ద్వారా విన్నాను. ఈ ప్రాంతం కొరకు ప్రార్థించు, ఈ ప్రాంత ప్రజలకొరకు ప్రార్థించు అనే మాటలు మర్చిపోలేకపోయాను. గతంలో ఫిలదెల్ఫియా ఎ.జి. చర్చిలో ఉండగా ఒక దైవజనుడు నాపై చేయి ఉంచి నీవు ఒక స్థలం కొరకు ప్రార్థించాలి ఆ స్థలం దగ్గరకు నిన్ను పంపుతాడు అని ప్రవచనం తెలిపారు. బాబు నీకు స్థలం చూపించారు కదా నీవు వెళ్ళాలని చెప్పారు. తల్లిదండ్రులు అక్క కోయంబత్తూరు ప్రాంతానికి పంపుటకు ఇష్టపడలేదు గానీ దేవుని చిత్తమని తెల్పి ఒప్పించాను. వారు భక్తి గలవారు గనుక నా కోరిక మన్నించి సహకరించారు. ఒక గది తీసుకొని అంచెలంచెలుగా శ్రమపడి గడిపాను. ఆ గది చాలా అసౌకర్యంగా ఉండేది. డబ్బు సరిపోయేది కాదు మరొక గది చూపించారు. పరిచర్య కొరకు స్థలము వెదికాను. మణి అనే సోదరుని ద్వారా ఆనంద్ గారు పరిచయమయ్యారు. జీవానందం గారి స్థలములో కొద్ది రోజులు ఆరాధన చేయుటకు ఆరంభించారు. తమిళం ఆరాధన జరిగిన తరువాత తెలుగులో ఆరాధన చేసుకోవచ్చు అన్నారు. రెవ. జాకబ్ జాన్ గారి ప్రార్థనల ద్వారా సేవను ప్రారంభించాను. ప్రతి ఆదివారం 200 కుర్చీలుండేవి. ఎవరికి నేను తెలియదు. 3 నెలల వరకు ఎవరు ఉండేవారు కాదు. ప్రభువుకు ప్రార్థన చేసేవాడిని. మా నాన్నగారి నుండి ఫోను వచ్చింది. అమ్మకు ఆపరేషన్ చేయాలి నీవు రావాలన్నారు నేను విజయవాడ వెళ్ళాలని తయారు అయ్యాను. ప్రభువు నాతో మాట్లాడారు మీ అమ్మ ఆరోగ్యం కావాలా? ఆత్మలు కావాలా? ఏదో ఒకటి కోరుకో అన్నారు. నీవు ఇక్కడ ఉండు ఆత్మలనిస్తాను మాటను గౌరవించి అమ్మను దేవుడు స్వస్థపరచగలడని ప్రభువా ! నీవు కావాలి, నీ కొరకు ఆత్మలు సంపాదించాలని ఉండిపోయాను. తరువాత ఫోను వచ్చింది. నేను తెలుగు పరిచర్య ఆరంభించానని తెలుసుకొని 30 మంది ఉన్న వారి దగ్గరకు తీసుకొని వెళ్ళాడు. వెంటనే వాక్యం చెప్పాను. మరొక స్థలంలో 70 కుటుంబాలున్నాయి అని తెలిపి నన్ను పరిచయం చేసారు. అక్కడక్కడ వాక్యం చెప్పినా నేను ఉన్న మందిరానికి ఎవరు రాలేదని దేవునికి ప్రార్థన చేయగా ఇద్దరు వ్యక్తులు వచ్చారు. శ్రీకాంత్, హేమంత్ ద్వారా 10 మంది కుటుంబాలు వచ్చాయి. ఏదైనా సంస్థలో చేరితే ఆర్థికంగా స్థిరపడగలవు అన్నారు. సరిగ్గా ఒక సంవత్సరం తరువాత ఆర్థికంగా దేవుడు దీవించారు. మంచి మందిరాన్ని సంఘస్తులను

ఇచ్చారు. మంచి వాహనం, మంచి గృహమిచ్చారు. దేవుని గురించి తెలియని వారికి సువార్త అందాలి, సంఘంలో చేర్చబడాలనే నా గురి. సంఘంలో స్థిరపడినవారు మా దగ్గరకు రావాలని ఆశించలేదు. సంఘంలో చాలా మంది కొత్తగా ప్రభువును నమ్ముకున్నవారే, సేవ రెండు ప్రాంతాలలో కొనసాగిస్తున్నాను. త్వరలో పాలకొల్లులో సంఘం స్థాపించాలనే కోరిక ఉంది. నా పరిచర్య ప్రభువు మహిమార్థం కొనసాగాలని నా కొరకు ప్రార్థించండి. బాల్యంలో అనారోగ్యానికి చేరువైన నన్ను కాపాడి రక్షించి క్రీస్తు కొరకు సేవ చేయాలన్న ఆశను అద్భుతంగా ప్రభువే నెరవేర్చి కొనసాగిస్తున్నారు. ప్రార్థన ద్వారా విజయము పొందగలము. అందరూ విభిన్న సలహాలిచ్చేవారు నేను ప్రభువుతో సంప్రదించాను నీవు సంస్థలో చేరితే ఒక సంవత్సరం సంతోషంగా ఉంటావు తరువాత దుఃఖము కల్గుతుంది అని సూచించారు. మొదటి సంవత్సరం దేవునిపై ఆధారపడితే తరువాత నెమ్మది పొందగలవు అన్నారు. మొదటి సంవత్సరం చాలా చేదు అనుభవాలనెదుర్కొన్నాను. 11 సార్లు ఆసుపత్రిలో చేరాను. సరైన ఆహారం లేక చిక్కిపోయాను. సంఘం లేదు ప్రభువు చాలా పరీక్షించారు. ఆ తరువాత ఆస్పత్రిలో సిస్టరు నాకు పరిచర్య చేసేవారు, నా తల్లిదండ్రులకు నేనేమి చెప్పేవాడిని కాదు. వారిని బాధపెట్టలేదు నేనే బాధపడేవాడిని. దేవుని సమయం కొరకు ఎదురు చూచాను ప్రార్థన చేసాను. దేవునికే స్తుతి మహిమ కలుగును గాక. ఆమెన్.



## 26. క్రీస్తు ద్వారా రక్షింపబడి దేవుని సేవలోభారత దేశం అంతటా సంచరించి గోడలపై వాక్యం వ్రాసి సువార్త చాటి చెప్పిన గొప్ప దైవజనుడు

శ్రీ ముంగండ శాంతారావు
అమలాపురం

**"ఆకాశంలో దేవదూతలు దేవుని వాక్యములు రాయడం చూశాడు" –**

**1. పరిచయం :**



ప్రభువు నామములో వందనాలు, పేరు ముంగండ శాంతారావు, జన్మస్థలము తూర్పుగోదావరి జిల్లాలోని, అమలాపురం తాలూకా, తుమ్మలపల్లి గ్రామం ఆయన తల్లిదండ్రులు ముంగండ నరసయ్య, మాణిక్యమ్మ దంపతులు" జననము 1956 అయి ఉండవచ్చు

7 సంవత్సరాల వయసులో రక్షణానుభవము పొందారు ఆయన పొందుకున్న దైవదర్శనం ఆకాశంలో దేవదూతలు దేవుని వాక్యములు రాయటం చూశారు

**వ్యక్తిగతసాక్ష్యం:–**

ముంగండ శాంతారావు గారు తూర్పుగోదావరి జిల్లాలోని అమలాపురం తాలూకా, తుమ్మలపల్లి గ్రామంలోని సంఘ సభ్యులైన ముంగండ నరసయ్య, మాణిక్యమ్మ దంపతులకు 1956వ సంవత్సరంలో 5వ సంతానంగా జన్మించారు. వీరు మొత్తం ఏడుగురు సంతానం. ఈయన చిన్ననాటి నుండి సండేస్కూల్ కు వెళుతూ దేవుని గురించి తెలుసుకుని ఏడు సంవత్సరాల వయసులోనే క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. అయితే ఒకరోజు ఈయన దైవదర్శనం చూశారు. ఆకాశంలో దేవదూతలు దేవుని వాక్యములు రాయటాన్ని దర్శన రూపములో చూశారు.

1972 లో పదవతరగతి చదువుతున్నప్పుడు తన తరగతి గదిలో దేవుని వెలుగును కూడా చూశాడు. 1975లో మన్నా బైబిల్ ఇనిస్టిట్యూట్ లో బైబిల్ ట్రైనింగ్ పొందుతున్న సమయంలో పురుషోత్తం చౌదరి గారి జీవిత చరిత్రలో జరిగిన సంఘటన ద్వారా సువార్తను గ్రహించి ఆయన జీవితము ద్వారా దేవుని యొక్క సేవ చేయాలని స్ఫూర్తి పొందాడు. ఆ విధంగా శాంతారావు గారు సేవకు సమర్పించుకుని తాను

పొందిన దర్శనము ప్రకారము అందరూ దేవుని వాక్యము చదివి క్రీస్తును గుర్తించేటట్లుగా గోడల మీద, స్తంభాల మీద దేవుని వాక్యాలు రాయాలని తీర్మానించుకున్నాడు. మొదటిగా తాను ఉన్న ఊరిలో, బంధువుల ఊరిలో, ఎక్కడికి వెళ్ళినా రంగు డబ్బాలు కొనుక్కుని గోడల మీద, స్తంభాల మీద దేవుని వాక్యాలు రాయటం మొదలు పెట్టాడు. 1978లో బైబిల్ ట్రైనింగ్ పూర్తయిన తర్వాత మచిలీపట్నం వెళ్లి "ఫుల్ గాస్పల్ చర్చ్ ఆఫ్ ఇండియా" వారి సంస్థలో సేవకునిగా చేరాడు. అతనిని దివిసీమ అనే పట్టణంలో నాగాయలంక అనే గ్రామంలో అతన్ని సేవకునిగా, సంఘ కాపరిగా వేశారు. దివిసీమ అంటే అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు ప్రాంతాలను కలిపి దివిసీమ అంటారు. ఈ ప్రాంతాలను ఆధారం చేసుకుని చుట్టుపక్కల గ్రామాలలో తిరిగి దేవుని సువార్తను ప్రకటిస్తూ, ప్రతి గ్రామంలో వాక్యాలు రాయడం పూర్తిచేశాడు. ఆ విధంగా మొత్తం రాష్ట్రమంతా తిరగాలని తీర్మానం చేసుకున్నాడు. అయితే భోజనము, నివాసము గురించి తాను ఆలోచించలేదు. కేవలము దేవునిపై విశ్వాసం ఉంచి ముందుకు సాగారు.

అలా దేవుని వాక్యము రాస్తూ పలు ప్రాంతాలు తిరిగి కనీసం పడుకోవటానికి నివాసం లేక ఒక ఊరిలో ఒక పాస్టర్ గారిని ఒక రాత్రి నిద్రపోవడానికి చోటిమ్మని అడిగినప్పుడు నీవు ఎవరో నాకు తెలియదు వెళ్ళిపో అని ఆ పాస్టర్ గారు అనగా ఆ గ్రామంలోని స్కూల్ వరండాలో పడుకొని తిండి లేక ఆకలికి బాధపడుతూ ఉదయం లేచి మరలా తాను వాక్యాలు రాయడానికి యధావిధిగా వెళ్లారు. ఇలా సైకిల్ మీదే తిరిగేవారు. కృష్ణ, గుంటూరు జిల్లాలో వాక్యాలు వ్రాయడానికి తిరుగుతూ చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ జిల్లాలలో పూర్తయిన తర్వాత ఆయన ప్రకాశం జిల్లాలో దేవుని వాక్యాలు వ్రాయటం మొదలుపెట్టారు. వాక్యము రాయటం మొదలు పెట్టేటప్పుడు ఆయన దేవునికి ప్రార్థన చేశాడు. ఎందుకంటే తను ఎంతో ఆకలితో అలమటిస్తున్నాడు. తను చేసిన ప్రార్థన ఏమిటంటే ప్రభువా నేను ఆకలికి అలమటించిపోతున్నాను దయచేసి నాకు కావలసిన ఆహారము నాకు పంపించు అని ప్రార్థన చేసి గోడ మీద వాక్యం రాస్తూ ఉండగా ఒక సహోదరి అతని దగ్గరికి వచ్చి అతన్ని పలకరించి, అతని పరామర్శించి, తాను చేసే పనిని బట్టి సంతోషించి, తన ఇంటికి ఆహ్వానించి అతనికి భోజనము పెట్టి పంపించింది. ఆ విధంగా ఆయన ప్రతిరోజు వాక్యాలు రాయటం మొదలుపెట్టే ముందు తనకు కావలసిన ఆహారం కోసం, అదే విధంగా రంగులు కోసం ప్రార్థన చేసేవాడు. ప్రార్థన చేసి మొదలు పెట్టిన ప్రతిసారి అతనికి కావలసిన ఆహారమును, అలాగే రంగులకు కావలసిన డబ్బులు దేవుడు ఎవరో ఒకరి ద్వారా పంపించేవాడు. అలా అతనికి కావలసిన



ఆహారము, టిఫిను, బసచేయడానికి స్థలము, రంగు డబ్బాలు దేవుడే ఎవరో ఒకరి ద్వారా సిద్ధపరిచేవాడు. ఈ విధంగా తన పరిచర్యకు దేవుడే సహాయం చేశాడు. "ఆ తర్వాత ఆయన కడప వెళ్లారు. "కడపలో పలు పట్టణాలు తిరిగి వాక్యములు రాస్తున్నప్పుడు ఒక సహోదరుడు చూసి సంతోషించి ఆయన దగ్గరకు వెళ్ళి ఆయనను పరామర్శించి తాను చేస్తున్న గవర్నమెంటు ఉద్యోగంలో నెలలో సంపాదించే జీతంలో కొంత భాగము పరిచర్యకు దాచిపెట్టిన డబ్బును మీకు ఇవ్వమని ప్రభువు నన్ను ప్రేరేపిస్తున్నాడు అని చెప్పి ఆ డబ్బును శాంతారావు గారికి ఇచ్చారు. ఆ డబ్బు ద్వారా అనేక ప్రాంతాల్లో ఆయన దేవుని వాక్యాలను వ్రాసారు. ఈ విధంగా అనేక ప్రాంతాల్లో దేవుడు ఎన్నో రకాలుగా ఆయనకు సేవలు సహాయం అందించారు. బట్టలు లేని సమయంలో ఆయనకి దేవుడే నూతన వస్త్రాలను సిద్ధపరచేవాడు. ఆ విధంగా దేవుని సహాయముతో ఆంధ్రప్రదేశ్ అంత సైకిల్ మీద తిరిగి దేవుని వాక్యాలు వ్రాయడము చేశాడు.

ఆంధ్ర రాష్ట్రం పూర్తయిన తర్వాత మహారాష్ట్ర వెళ్లి దేవుని వాక్యాలు రాయాలని తీర్మానం చేసుకున్నారు. కానీ ఎన్నో వ్యతిరేకతలు ఆయనకు ఎదురయ్యాయి. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మహారాష్ట్ర నలుమూలలా సంచరిస్తూ దేవుని వాక్యములు వ్రాసారు. అయితే ఒక న్యూస్ పేపర్ ద్వారా ఇతనికి ఏర్పడిన వ్యతిరేకత ఏమిటంటే ఎవరైతే గోడల మీద రాసిన వాక్యాలను వ్రాసారో వారు వచ్చి చెరిపివేయాలి లేకపోతే ఆతనిని జైలులో వేస్తాము అనే న్యూస్ ప్రకటనను బట్టి అతను ఆ రాష్ట్రాన్ని విడిచిపెట్టి మధ్యప్రదేశ్, భూపాల్ రాష్ట్రాలు వెళ్ళారు. అలా ఒక్కొక్క రాష్ట్రంలో ఉన్న ముఖ్య పట్టణాలు తిరిగి దేవుని వాక్యాలు రాయాలని తీర్మానం చేసుకున్నారు. అలా ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్, గుజరాత్, గోవా, దద్రహవేలి, కర్నాటక, ఒరిస్సా, పశ్చిమబెంగాల్, పంజాబ్, జమ్మూ – కాశ్మీర్, అస్సాం, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, మేఘాలయ, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రలన్ని పూర్తి చేయటానికి దేవుడు ఎంతగానో అతనికి సహాయం చేశాడు. ప్రతి రాష్ట్రంలోనికి వెళ్లినప్పుడు వారి భాషలో వాక్యమును పేపరుపై వ్రాయమని, దానిని నెమ్మదిగా చదవమని, దానికి పైన తెలుగులో అక్షరాలు రాసుకుని దానికి లిపిని అలవాటు చేసుకుని వాక్యాలు రాయడం మొదలుపెట్టేవాడు. అలా తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఇంకా మిగిలిన భాషల్లో వాక్యాలు రాశాడు, కుళాయిల పైన, బ్రిడ్జిల పైన, కరెంటు స్తంభాల పైన, గవర్నమెంట్ బిల్డింగుల పైన వాక్యాలు రాయటం మొదలు పెట్టి చివరికి ఇండియా మొత్తం పూర్తి చేశారు. గవర్నమెంట్ బిల్డింగులపై దేవుని వాక్యాలు రాయటం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. మత ప్రచారం చేస్తున్నాడని తనపై కేసులు పెట్టారు.

ఇలా వ్యతిరేకతలు ఏర్పడుతున్నాయని తాను ఒక షర్టు కుట్టించు కున్నాడు. షర్ట్ కి ముందు, వెనుక దేవుని వాక్యములు వ్రాసుకొని బయటికి వెళ్ళేటప్పుడు అదే షర్ట్ ధరించి వెళ్ళేవాడు. అలాగే హర్యానాలో వాక్యాలు రాస్తున్నప్పుడు కొంతమంది యువకులు సైకిళ్లతో అతనిని త్రొక్కించారు. ఎంతో అనారోగ్యానికి గురయ్యాడు కానీ ప్రభువు ఆయనకు ఎంతో సహాయం చేసి బలపరిచాడు. ఈ విధంగా ఎన్నో రాష్ట్రాల్లో, ఎన్నో శ్రమలు ఎదుర్కొని దేవుని కొరకు నిలబడ్డాడు. వాక్యాలు రాసుకుంటూ దేశమంతా తిరిగాడు. బీహార్ రాష్ట్రములో ఎన్నో అవరోధాలు ఎదుర్కొని మద్రాసు పట్టణానికి చేరుకున్నాడు. అక్కడ దేవుని వాక్యాలు రాయడం మొదలుపెట్టి మద్రాస్ పట్టణమంతా తిరుగుతున్నప్పుడు ఇతనికి ఆహారం ఉండేది కాదు. ఆహారము లేక అతని ఆరోగ్యం కూడా పాడయింది. అయితే అతను రాసిన వాక్యాలు చూసి తమిళభాష వారు మాట్లాడుకోవడం ఒక తెలుగు క్రైస్తవ నర్సు ఆలకించి ఆయనను చూడటానికి వెళ్లి అతనిని పరామర్శించింది. అలాగే అతను అనారోగ్యంతో ఉండటం గుర్తించి అతనికి వైద్యం, మందులు అందించింది. రెండు రోజులకు ఒకసారి ఆహారం పంపించేది. అదే ఆహారము ఆయన తినేవాడు. వేరే ఆహారం ఏమి ఆయనకు ఉండేది కాదు. అతని దగ్గర డబ్బులు కూడా లేని సమయాలలో అతని ప్రయాణాలకు, అతని ఖర్చులకు, అతని తిండికి దేవుడు ఎవరో ఒకరి ద్వారా డబ్బులు పంపించేవారు. ఆ విధంగా ప్రభువులో ఎన్నో శ్రమలు, కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ ప్రభువు అతనికి సహాయం చేశాడు. కొన్నిసార్లు భోజనంలేని సమయాల్లో రెండు బంగాళదుంపలు కొనుక్కొని వాటిని ఉడకబెట్టుకొని తినేవాడు. అయినప్పటికీ మద్రాసు పట్టణం అంతా తిరిగి దేవుని వాక్యమును గోడలమీద వ్రాయడం మానలేదు. ఆ విధంగా ప్రభువు సేవలో ఎంతో ప్రయాసపడి వాక్యములు రాస్తూ ఇండియా దేశం మొత్తం తిరిగారు. తాను చనిపోయే ముందు వరకు కూడా దేవుని వాక్యాలు గోడలపై వ్రాసే పనిలోనే ముందుకు కొనసాగారు. అలా ఆయన ప్రభువు సన్నిధికి చేరుకున్నాడు...

ఈ భక్తుడి జీవిత చరిత్ర చదివిన ప్రియ సహోదర సహోదరి మనకి అన్ని వున్నా నిజ దేవునికి ఏమి చేస్తున్నామో ఈ క్షణమే ఈ సమయంలో ఆలోచించుకో...

దేవుని కొరకు మన సమయం, ధనం ఖర్చు చేద్దాం, మన జీవితం దేవుని చేతిలో పెట్టి ఆయన కొరకు కరిగిపోదాము.

దేవుడు మీ కుటుంబాలను తన పరిచర్య కొరకు వాడుకొనును గాక. ఆమెన్!



## 27. క్రీస్తును ద్వేషిస్తూ క్రైస్తవులను దూషిస్తూ జీవించిన నన్ను క్రీస్తు క్షమించి ప్రేమించి సేవకు పిలిచారు. క్రీస్తే నా గొప్ప రక్షకుడు.

బ్రదర్ రామమోహన రావు, మైవిట్నెస్ టి.వి.
ఫోన్ నం. : 9010446420

**"నిమిషమాత్రము నేను నిన్ను విసర్జించితిని గొప్ప వాత్సల్యముతో నిన్ను సమకూర్చెదను". – యెషయా 54:7**

### 1. పరిచయం :

ప్రభువు నామములో అందరికి శుభములు. నా పేరు రామమోహన్ రావు గానీ అందరు రాము అని పిలిచేవారు మాఇంటిపేరు కేసరపురి. 



నాన్న అమ్మ గారు సవర సామర్ల కోట ప్రాంతంలో ఉండేవారు. నన్ను కరణం చేయాలని కోరేవారు. కూలి పని చేసి మమ్ములను పోషించేవారు. 25 సంవత్సరాల క్రితం మద్రాసులో పని చేసేవాడిని. కంపనీలో రిగ్గర్‌గా పని చేసేవాడిని. చాలా గొడవలలో ప్రవేశించేవాడిని. నాన్న కర్ణాటకలో చేర్పించాడు. నన్ను బాగు చేయాలని శ్రమించి మరణించారు. కర్నాటకలోనే మరణించాడు. దుర్గాదేవి పూజలో పెంచారు. విగ్రహారాధన మందార పుష్పాలతో పూజ చేసేవారు. ఒక అక్క ముగ్గురు చెల్లెల్లు ఉండేవారు. మద్రాస్ వెళ్ళాను. స్నేహితులు ఆహ్వానించారు ఒక సంవత్సరం పని చేసి త్రాగేవాడిని. నీవు ఆంధ్రా వెళ్ళిపో అన్నారు. నా ఇంటికి చేరగానే ఒక మాట వ్రాయబడింది. యథార్థవంతులకు చీకటిలో వెలుగు పుట్టును. నా చెల్లి ప్రభువును నమ్మింది. ఇది మన మతము కాదని ఇష్టం ఉండేది కాదు. తాగుడు నిషాలో ఉన్నాను ఎవరు రాశారు అని అడిగాను మా చెల్లి నేను రాసాను అన్నది. ఇది మనం ఆశ్రయించరాదన్నాను. మా చెల్లి అప్పటికే ఆత్మాభిషేకం పొందింది. చాలా వాదించాను. క్రీస్తు శక్తిమంతుడు నా చెల్లి అనార్యోగంతో ఉండగా ప్రభువు స్వస్థపరిచాడు. చెల్లి స్నేహితురాలు క్రీస్తును పరిచయం చేసింది. నడుము నొప్పితో బాధపడి క్రీస్తును నమ్మగా స్వస్థత పొంది ప్రభువునే సేవిస్తుంది. గుమ్మం మీద మాట చెరిపాను. నా హృదయంలో రాసింది చెరుపలేవు అన్నది చెల్లి మెడ నొక్కి కింద పడేసాను. చచ్చినట్లు కింద పడింది. రెండు నెలలు దూరంగా పారిపోయాను. మా తల్లి ఆప్యాయంగా మరలా ఆహ్వానించింది. నీ మతం నీది నా మతం నాది అన్నాను. చెల్లి స్నేహితులు వచ్చేవారు మంచి మాటలు చెప్పేవారు. ఏ మీటింగుకు పిలిచినా ఇది నాది కాదు

అని వెళ్ళేవాడిని కాదు. అమెరికా మతం క్రీస్తు మతం అని తలంచేవాడిని. వివాహమయింది. నా భార్యను ఇంటికి తీసుకు వచ్చాను. రోజు గొడవలు జరిగేవి. మా మామ నా భార్యను తీసుకెళ్ళారు. మా ఇంటికి పంపను అన్నారు. వస్తావా చస్తావా అన్నాను. నాతో వచ్చేసింది. మా తల్లి బైబిలు వాక్యాలు ఇచ్చి చదువుకోమన్నది. తల్లి మీద ప్రేమ ఉండేది. నా మాటలు వినని యెడల నీ పిల్లలను దూరం చేస్తానని మాటలు చదివాను. నా పిల్లలు ఆ దినం కనబడలేదు. పిల్లలు తాతగారి ఇంటికి వెళ్ళారు. చాలా త్రాగుబోతుగా మారాను. ఆ తరువాత ప్రార్థనలో ఏకీభవించుట ఆరంభించాను. నా చెల్లి నా కొరకు ఉపవాసముండి ప్రార్థించింది. ప్రభువా నా ప్రాణం తీసుకో లేదా అన్న జీవితం మార్చండి అని మొఱ పెట్టింది. నా హృదయం నన్ను గద్దించసాగింది. ఎంత కఠినంగా ఉన్నానో ఆలోచించాను. మా చెల్లి ఆరాధించే మందిరానికి వెళ్ళాను. మెల్లని స్వరముతో నా కొరకు ప్రార్థిస్తుండగా నా కళ్ళ వెంబడి నీరు కారింది. ఎన్నో దేవతలను పూజించినా నాలో మందు అలవాటు ఎవరు మార్చలేపోయారు. ఎందరో ప్రయత్నించారు. నేనే మార్గం జీవం అన్నారు. నేనే సర్వశక్తిమంతుడను అన్నారు. నన్ను మార్చగలవా ప్రభువా అని చిన్న ప్రార్థన చేసాను. ఆ క్షణంలో నాకు దర్శనం కలిగింది. మహ సముద్రంలో కొట్టుకొని పోతున్నాను నన్ను రక్షించండి అన్నాను. నా దగ్గరకు తెల్లని హస్తము వచ్చి నన్ను పడవలోకి తీసుకువచ్చింది. ఆ దినం నుండి త్రాగాలనే ఆశ పోయింది. నాకు ఒక స్వరం వినిపించింది. నేను నిన్ను ఏర్పరచుకున్నాను నీవు అపవిత్రపరచుకోరాదు. మేము పూర్తిగా రక్షించబడితేనే బాప్తీస్మం ఇస్తారు. ప్రభువును పూర్తిగా నమ్మాను. ప్రతి చెడు అలవాటు మానుకున్నాను. క్రీస్తు నా కొరకు మరణించాడని నమ్మాను. క్రీస్తును నమ్మి ఆయన ప్రేమలో కొనసాగుతున్నాను. క్రీస్తు పరిచర్య కొరకు దేవుడు నన్ను పిలిచాడు. నేను మారిన జీవితంలో క్రీస్తు పరిచారకుడిగా జీవిస్తున్నాను. నా చెల్లి నమ్మిన దేవుడు ఆమె ప్రార్థన ద్వారా నన్ను రక్షణలోకి నడిపించాడు. క్రీస్తును ద్వేషించి చెల్లిని చంపాలని చూచిననూ ద్వేషించిననూ కోపంతో బాధించిననూ ప్రేమ చూపి నన్ను క్రీస్తు బిడ్డగా మార్చాలని ప్రార్థించింది. ఆమె నమ్మిన క్రీస్తు ప్రేమ చాలా గొప్పది. పరలోకం చేరుటకు క్రీస్తే మార్గమని చాలా చోట్ల ప్రకటిస్తున్నాను. క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నాను.

ప్రియ చదువరీ, క్రీస్తును గురించి విన్నపుడు క్రీస్తు మాటకు లోబడి క్రీస్తును రక్షకునిగా అంగీకరించి క్రీస్తు అందించే నిత్య జీవాన్ని స్వీకరించాలని మీకు మనవి చేస్తున్నాను. అందరము క్రీస్తును నమ్మి పరలోకం చేరాలని ప్రార్థన చేస్తున్నాను. దేవుడు మిమ్ములను దీవించి నడిపించును గాక. ఆమెన్.



## 28. మాసిలామణి గారి జీవితచరిత్ర

**శ్రీ మాసిలామణి**

**పిఠాపురం, తూర్పు గోదావరి**

**"భూదిగంతముల వరకు నాకు సాక్షులై యుందురు". – అపో 1:8**

**1. పరిచయం:**

పూర్తిపేరు:– చూడామణి శ్రీ మాసిలామణి (ఏబెల్ బోయనెర్గెస్ మాసిలామణి)



తల్లిదండ్రులు:– గెర్షోం పాల్, శారమ్మ దంపతులు

జన్మస్థలం:– తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం మండలం

జననం:– 1914 నవంబర్ 30

భార్యపేరు:– విమలమ్

**వ్యక్తిగతసాక్ష్యం:–**

ఆధునిక భక్తకవి చూడామణి శ్రీ మాసిలామణి 1914 వ సంవత్సరం నవంబరు 30 వ తేదీన పిఠాపురంలో జన్మించారు. ఆయన పూర్తిపేరు ఏబెల్ బోయనెర్గెస్ మాసిలామణి. ఈయన తల్లిదండ్రులు గెర్షోం పాల్, శారమ్మలు. వీరు కర్నాటక ప్రాంతానికి చెందిన వారు. తాతగారు నిష్టగలిగిన విశ్వబ్రాహ్మణ నేపథ్యానికి చెందినవారు. తరువాత క్రీస్తునంగీకరించి సువార్తికునిగా పనిచేశారు. ఎప్పుడో ఆంధ్రప్రదేశ్ లో స్థిరపడ్డారు. మాసిలామణి గారి తండ్రి పిఠాపురంలో కెనెడియన్ బాప్టిస్టు వైద్యశాలలో కాంపౌండరుగా పనిచేసేవారు. తల్లి ఉపాధ్యాయురాలు. చిన్న చిన్న పాటలు రాసి పిల్లలకు నేర్పించేది. మాసిలామణి గారి భక్త జీవితం మీద తల్లి, తాతగార్ల ప్రభావం చాలా ఉండేది.

మాసిలామణి గారు చిన్నతనంలోనే హార్మోనియం నేర్చుకొని, తొమ్మిదవ తరగతి చదువుతున్నప్పుడే నాటకరంగంలో ప్రవేశించారు. కాకినాడ బైబిలు సెమినరీలో వేదాంత విద్యను అభ్యసించారు. అక్కడ వేదాంత కళాశాల అధ్యాపకులుగా ఉన్న చెట్టి భానుమూర్తి గారి పరిచయంతో, తల్లిగారి నుండి సంక్రమించిన కవితా ప్రభావంతో, అన్నిటికి మించి దేవుడిచ్చిన రచనావరంతో పాటలు రాయడం ప్రారంభించారు.

1938 లో రామచంద్రాపురంలో బాప్టిస్టు సంఘ గురువుగా పనిచేసారు. 1945 లో విమలమ్మ గారిని వివాహమాడారు. తరువాత సిరంపూరులో బ్యాచలర్ ఆఫ్ డివినిటి పట్టానీ, 1950 లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఎమ్. ఏ. పట్టానీ, 1953 లో మాస్టర్ ఆఫ్ థియాలజీ (M.Th) పట్టాను పొందారు. 1954-1958 వరకు కాకినాడలో కెనెడియన్ బాప్టిస్టు సెమినరీ ప్రధానాచార్యులుగా (Head of the department) పనిచేశారు. 1963-69 వరకు ఆంధ్రప్రదేశ్ సొసైటీకి కార్యదర్శిగా (secretary) పనిచేశారు. 1973 లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పి. హెచ్.డి. పట్టా పొందారు. 1974 లో కెనడాలోని మెక్ మాస్టర్ విశ్వవిద్యాలయం మాసిలామణి గారి సేవలను గుర్తించి గౌరవ "డాక్టర్ ఆఫ్ డివినిటి" (Honorary Doctorate) డాక్టరేట్‌ను ప్రసాదించారు. "ఏషియా బాప్టిస్టు ఫెలోషిప్"కు అధ్యక్షులుగా అనేక సంవత్సరాలు పనిచేసారు. ఆయన "బిల్లీగ్రెహం అఫ్ ద ఈస్ట్" గా పేరొందారు.

మాసిలామణి గారు కేవలం కీర్తనాకారుడే కాకుండా మంచి రచయిత కూడా. ఈయన "రవి" అనే క్రైస్తవ మాసపత్రికకు సంపాదకుడిగా పనిచేశారు. "గృహజ్యోతి" అనే మాసపత్రికను స్థాపించారు. తరువాత "కాపరి" అనే పత్రికను స్వంతగా నడిపి క్రైస్తవ పత్రికా ప్రపంచంలో సంచలనం తేవడానికి ప్రయత్నించారు. ఈయన రాసిన "ప్రతిఫలం" అనే నవల ఆంధ్ర క్రైస్తవ సభ వారి గుర్తింపును పొందింది.

మాసిలామణిగారు సంగీత సాహిత్య ప్రియులు, మంచి వక్త. జాతీయ అంతర్జాతీయ సువార్తికుడిగా ప్రసిద్ధిపొందారు. బైబిలు గ్రంథానికి చక్కగా వ్యాఖ్యానం చెప్పి అశేష ప్రజానీకాన్ని క్రీస్తుమార్గంలో నడిపించారు.

క్రైస్తవ సాహిత్యానికి వీరు చేసిన కృషి మరువలేనిది. విజయవాడలో ప్రతియేటా జరిగే ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ వార్షిక మహాసభల్లో దాదాపు రెండు దశాబ్దాలుగా వాక్యపరిచర్య చేయడమే కాక, ఈ సభలకు ప్రతి సంవత్సరం "ధ్యేయగేయాల"ను రాసేవారు. వీరి రచనా జీవితాన్ని ప్రభావితం చేసినవారిలో ముఖ్యులు పురుషోత్తం చౌదరి, పులిపాక జగన్నాథం, గొల్లపల్లి నతానియేల్ గార్లు.

వీరి మొట్టమొదటి రచన 1936 లో వచ్చిన "నమో క్రీస్తునాథ". "నిన్ను గొలిచెద రా రా నా యేసన్న", "నీ దర్శనమునకే యేసు నీ దరి చేరితిని" అనే పాటలు తాను రామచంద్రపురంలో గురువుగా పనిచేస్తున్నప్పుడు వెలువడ్డాయి.



**"రండి సువార్త సునాదముతో రంజిలు సిలువ నినాదముతో**
**తంబుర సితార నాదముతో ప్రభుయేసు దయానిధి సన్నిధికి"**

అనే కీర్తన తెలుగు క్రైస్తవులకందరికి కంఠోపాఠం. ఈ గీతాన్ని తన జ్యేష్ట కుమార్తెగా భావించేవారట. ఈ పాటలో ఆయన వేదాంత విలువలు కలిగిన పదాల్ని ఎన్నుకున్నారు. యేసుస్వామి విశిష్టత, ఆయన బిరుదుల ప్రాధాన్యం వర్ణించడమేకాక జీవితానికి సర్వస్వం యేసే అని స్పష్టం చేశాడు. అలాగే మరోపాట "హేప్రభు యేసు హేప్రభు యేసు" లో పతితులు దేవుని సుతులు అనే ప్రయోగం వ్యభిచారంలో పట్టబడిన స్త్రీని యేసుక్రీస్తు క్షమించిన విధానాన్ని చాటుతుంది. ఎండిన మొక్కల్ని తొలకరిజల్లు ఏవిధంగా చిగురింప జేస్తుందో అలాగే అంధకారమయమైన ఆధ్యాత్మిక జీవితంలో యేసుప్రభువు వెలుగు జీవాన్ని నింపుతాడని వివరించాడు.

తెలుగుక్రైస్తవులందరినోటా ధ్వనించే అతిప్రీతికరమైన గీతం "నడిపించు నానావ". "దోనెను లోపలకు నడిపి చేపలు పట్టడానికి మీ వలలు వేయుడి" అని యేసుప్రభువు సీమోనుకు చెప్పినప్పుడు సీమోను "ఏలినవాడా, రాత్రి అంతయు మేము ప్రయాసపడినా లాభంలేకపోయింది, అయినా నీ మాట చొప్పున ప్రయత్నిస్తాను" అని వలలు వేసి విస్తారమైన చేపలతో నిండిన వలలను చూసి విస్మయమొందుతాడు. ఆ సన్నివేశం ఆధారంగా ఈ కీర్తనని రాశాడు. ఈ కీర్తనలోని ఆయన ఊహ అమోఘమైంది. తన ప్రయత్నం ఫలించక పోవడానికి కారణాల్ని ఈ విధంగా వర్ణించి, చివరకు పాటింతు నీమాట అని కృతనిశ్చయానికి వస్తాడు.

**"ప్రభుమార్గము విడిచితిని ప్రార్థించుట మానితిని**
**ప్రభువాక్యము వదలితిని పరమార్థము మరచితిని**
**ప్రపంచనటనలలో ప్రావీణ్యమును బొంది**
**ఫలహీనుడనై యిపుడు పాటింతు నీ మాట"**

మాసిలామణిగారి కీర్తనలన్నీ సిలువే కేంద్రంగా ఉంటాయి. ప్రతికీర్తన సందేశాత్మకమే. అనుభవ పూర్వకంగా రాసిన ఈ కీర్తనలన్నీ ఆధ్యాత్మిక భావాలతో నిండి ఆత్మీయభావాన్ని కల్గిస్తాయి. ప్రతిపాట ఒక ఆణిముత్యంగా ఆంధ్రక్రైస్తవలోకంలో అలరారుతుంది. ఇలాంటి సద్భక్తుల్ని మనకు అనుగ్రహించిన దేవుని మనం స్తుతింపబద్ధులమై ఉన్నాము.

ఈయన రాసిన పాటల్లో ముఖ్యమైనవి:

"జయహే, జయహే, జయహే, జయహే జయ జయ దేవసుతా, జయ జయ విజయసుతా"

"నడిపించు నానావ నడిసంద్రమున దేవ"
"రండి సువార్త సునాదముతో రంజిలు సిలువ నినాదముతో"
"కరుణారసభరితా యెహోవా యేసావతారా ప్రభో"
"దేవుని వారసులం ప్రేమనివాసులం"
"అందాల తార అరుదెంచె నాకై అంబర వీధిలో"
"పరిమళ సుమములు పూసెను"
"భాసిల్లెను సిలువలో"
"హేప్రభు యేసు హేప్రభు యేసు"
"ప్రభుప్రేమ తొలిపిలుపు హృదయంలో ప్రతిధ్వనించె"
"కరుణాపీఠముచేరరే దేవుని కృపా స్థలిని జేరరే"
"జీవాహారము రమ్ము చిరజీవాన్నము నిచ్చి"
"దేవా వెంబడించితి నీనామమున్ జీవితేశ్వరా నాజీవితాశ నీవే"
"దేవుని నీతి ప్రతాపం భువి యేసుని సిల్వ ప్రభావం"
"సంతోషింపరే ప్రియులారా యేసుని చెంత"

ఈ విధంగా ఈయన క్రీస్తును ప్రకటించడమే కాకుండా తన రచన ద్వారా పాటలు రాసి అనేకులను క్రీస్తులోనికి నడిపించారు.



## 29. క్రీస్తు తెలియని అన్య జనాంగములో జన్మించి శ్రమలో నుండగా సోదరి ప్రోత్సహించగా క్రీస్తులో గొప్పతనాన్ని రుచి చూచి తెలిసికో గల్గాను. కన్నీటి ప్రార్ధనల ద్వారా విశ్వాసంతో అద్భుతాలు పొంది నేడు సాక్షిగాజీవిస్తున్నాను.

శ్రీమతి.కె.బ్యూలా
పాస్టర్ మహేష్
ఆర్.ఎస్.జె.సి. మినిస్ట్రీస్
ఫోన్ : 8072350482, 7095323323,

"కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును". – ఫిలి 4:19

**పరిచయము :**



ప్రభువు నామములో వందనాలు. నా పేరు దుర్గాదేవి. అన్యుల కుటుంబంలో జన్మించాను. నా తల్లిదండ్రుల పేర్లు సూర్య నారాయణ గారు మరియు రుక్మిణి దేవి గారు. మేము నలుగురము జన్మించాము. ఒక తమ్ముడు నాగరాజు, ఇతరు చెల్లెళ్లు జయనాగలక్ష్మి, ఉమాకృష్ణవేణి. నేను బాల్యంలో క్రైస్తవులు నిర్వహించే పాఠశాలలో చదివే రోజుల్లో బైబిలు వాక్య బోధన, ప్రార్ధనలన్నీ నిర్వహించే వారము. యేసయ్య క్రైస్తవ దేవుడని తెలుసు. నా తల్లిదండ్రులు సాయిబాబాను పూజించేవారు. నేను కూడా వారితో ఏకీభవించి పూజలు చేసేదానిని. నా తల్లికి నలుగురు తమ్ముళ్ళుండే వారు. చిన్న తమ్ముడగు మామయ్యతో వివాహం చేసారు ఇద్దరు కుమార్తెలు కలిగారు. కానీ, నా జీవితం విషాదంతో ముగిసింది.

నా భర్త కేవలము 8 సంవత్సరాలు మాత్రమే జీవించారు. ఆకస్మిక గుండె పోటు వల్ల మరణించారు చిన్న బిడ్డల తల్లిగా విధవరాలినయ్యాను. విగ్రహారాధన అధికం చేసాను. నా తల్లిదండ్రులు ఆర్ధిక స్థితి సరిగ్గాలేక ఒక బిడ్డను వారి వద్ద ఉంచగా చిన్న పాపను పెంచుకున్నాను. నా భర్త ఉద్యోగం కోర్టులో పని ఇచ్చారు. పెద్దమ్మాయిని నా తల్లిదండ్రులు బి.టెక్ చదివించారు. నా చిన్న కుమార్తెను బి.ఎస్.సి నర్సింగ్ చదివించాను. చిన్న వయసులో ఆయా ఊర్లు బదిలీ చేస్తూ ఉద్యోగ పరంగా

చాల శోధనలు, బాధలు, ఇబ్బందులు, అవమానాలెన్నో ఎదుర్కొని బాధ్యతగా నా పని చేస్తూ ఇల్లుచక్క పెట్టుకొనేదాన్ని. క్రీస్తు గురించి అవగాహనా లేదు. నా ఉద్యోగము క్లాస్ ఫోర్‌గా మంగళ గిరి కోర్టులో చేశాను. కోర్ట్ డ్యూటీలు వేసేవారు చాల నడక వల్ల మక్కలు తిరిగి పోయాయి. నడవలేక కాలు నొప్పులతో కూలి పోయేదాన్ని. నా తమ్ముడు సహాయంతో విజయవాడ ఆస్పత్రిలో ట్రీట్‌మెంట్ చేయించుకో దలిచాను. చాల బాధలో నా పనికొనసాగిస్తూ ఉండేదాన్ని.

నా పెద్ద పాప బాగా కష్టపడి చదివినందువల్ల మూడవ సంవత్సరము ఇంజినీరింగు చదువులో క్యాంపస్ సెలక్షన్ లో ఎన్నుకో బడింది. నా తర్వాత చెల్లి తన స్నేహితుల ద్వారా క్రీస్తును రక్షకునిగా అంగీకరించి మంచి విశ్వాసిగా నాకు తన రక్షణానుభవంతో పాటు సువార్త తెల్పి నన్ను క్రీస్తును నమ్ముకొనాలని జోరీగలాగా విసిగిస్తున్నావని చిరాకుపడిననూ ఆమె అవిరామంగా నన్ను వెన్నంటే క్రీస్తు మాటలు బోధించుట ఆపలేదు. అదే మంచి విశ్వాసి ప్రతి చోట సాక్షిగా ఉండుట గొప్పగుణాన్ని దేవుడు ప్రశంసిస్తాడు. ఆమె బంధువర్గాన్ని తన భక్తితో ప్రభావితం చేసింది. టీవిలో సాక్షాలను క్రీస్తు సందేశాలను వినాలని చాలా ప్రోత్సహించింది. ఆమె పోరు పడలేక ప్రయత్నించుచూ టీవిలో యేసు పిలుచుచున్నాడు ప్రోగ్రాములను వీక్షించ సాగాను. వినుట వలన విశ్వాసము కల్గునన్న మాట ద్వారా మెల్లగా నాలో క్రీస్తు పట్ల అభిమానం ఆరంభమయింది. క్రీస్తు గొప్పదేవుడు క్రమంగా తెలిసికొని, తెలిసి తెలియని రీతిగా ప్రార్ధన నేర్చుకొని ఎన్నో మేలులు పొందసాగాను.

నా తమ్ముడు నా పట్ల చాల ప్రేమతో ఉండేవాడు. తన 18వ ఏటనుండి అయ్యప్ప మాల క్రమంగా వేస్తూ దేవాలయాలు దర్శించేవాడు. రెండుసార్లు అయ్యప్ప మాలా సమయంలో ప్రమాదాలను ఎదుర్కొన్నాడు. మూడవసారి ఒక కార్తీక మాసంలో రోడ్డు ప్రమాదంలో నా తమ్ముడు అకాల మరణం పాలయ్యాడు. చిన్నవయసులో నా భర్త మరణము, చిన్న వయసులో భార్య బిడ్డలకు తమ్ముడు దూరమగుట నా తల్లిదండ్రులకు నా బిడ్డలకు అండ, ఆధారం దూరమైనది. నా జీవితకాలమంతా భర్త దూరమైనాడు, నా తమ్ముడు లేడని, నన్ను నా పిల్లలను ఆదరించువారెవరని తమ్ముడు భార్య, అమ్మానాన్న అందరమూ క్రీస్తును నమ్మి క్రీస్తులో జీవించుటకు ఆరంభించినాము. నేను, నా మరదలు క్రీస్తు పాదాలనే పట్టుకొని ప్రార్ధించేవారము. ఎన్నో రకాల



ఇబ్బందులలో, కష్టం నుండి విడిపించారు, నా పాప రూప మద్రాసులో ఉద్యోగంలో చేరింది. చిన్నమ్మాయి కూడా మంచి ఉద్యోగంలో చేరింది కేవలము ప్రార్ధనద్వారా బిడ్డల విద్యలలో ఉద్యోగాలలో క్రీస్తు చేయిపట్టి నడిపించి విజయమిచ్చారు.

నా ఇద్దరు బిడ్డలకు ఎలాంటి భర్తలు వస్తారో వారు ప్రేమగా చూడగలరోలేదో, నాకు తెలియదు విధవరాలిని, వీరి భవిష్యత్తు ఏమగునో అని అనేక రాత్రులు మోకరించి కన్నీటితో ప్రార్థించేదానిని. నా ప్రతి ప్రార్ధనలకు జవాబుగా ఎంతో అద్భుత కార్యాలు నా జీవితంలో జరిగించారు ప్రభువు చిత్తములో ఆశ్చర్య రీతిగా నా ఇద్దరు కుమార్తెలకు విద్యావంతులు, విశ్వాసులు భర్తలుగా ప్రభువు ప్రసాదించారు. ఉన్నతమైన ఆదర్శాలు మంచి కుటుంబీకులను ఏరికోరి నా కొరకు సిద్ధపరిచారు. నా కన్నీటి ప్రార్ధనలు ఆలకించిన నా ప్రియ రక్షకుడు మంచి జవాబునిచ్చారు. నా కుమార్తెల భర్తలతోపాటు, అత్తామామ గార్లు ఆడపడుచులు ప్రేమ గలవారై మంచి మనుషులను చేర్చారు. నా తల్లి దండ్రులు పూజలు చేసేవారు కార్తీక మాసం మాపట్ల శాపంగా నాభర్త, తమ్ముడు, తాత, అదే నెలలో మరణించారు. క్రీస్తును నమ్మక ఆ ఆత్మలను దేవుడు రక్షించాడు.

నా భర్త మరణించగా వచ్చిన సొమ్ముద్వారా చిన్న పెంకుటిల్లును కొనుక్కోగల్గాను. పాత ఇల్లు కారసాగింది. “అమ్మా, నా ఇంటిని నీవు కడితే నీఇల్లు నేను కట్టగలను” అని వాగ్దానమిచ్చారు. నేను నమ్మకంగా రోజుకు మూడుసార్లు ప్రార్థిస్తూ అనేకులకై విజ్ఞాపన ప్రార్ధనలు చేస్తూ ప్రతి చోట సాక్షిగా జీవిస్తూ నాకున్న చిన్న ఉద్యోగాన్ని అతి శ్రద్ధతో నిర్వహిస్తూ, క్రీస్తును గూర్చి సువార్త చెప్పుచు క్రీస్తు కోరినట్లు జీవించగా నాకు మంచి ఇల్లు కట్టుకొను భాగ్యమిచ్చి సంతోషపెట్టారు. నా ప్రతి ప్రార్ధనలకు తగిన జవాబును పొందగల విశ్వాసాన్ని నా ప్రభువిచ్చారు. కన్నీటి ప్రార్ధన నాకలవాటయింది. వెనువెంట జవాబు పొందేదాన్ని. నా కాళ్లు రెండూ అధిక నడక వలన బాగా అరిగిపోయాయి. చాల వేదన, నరకాన్ని అనుభవించాను. వృద్ధులు బాగా నడిచి వెళ్లగలుగు చుండగా రక్షణ ఇచ్చి ఆశ్చర్య కార్యాలు చేసిన నీవు నా కాళ్ళు బాగు చేయలేరా అని చాల ఏడ్చేదాన్ని.

కాలు మోకాలు చిప్పలు లాగించి మార్పిడి చేయుటకు మోచిప్పలు ఎడమకాలికి గుంటూరులో చేయించు కొన్నాను. నెలన్నర సెలవులు చాలలేదు. బస్సు ఎక్కలేని స్థితిలో బాధ పడిననూ క్రమంగా రెండు మోకాళ్ళలో స్వస్థత నిచ్చినందున నడువగల్గు

చున్నాను నా జీవితంలో నేను కన్నీటితో ఏ ప్రార్థన చేసినను ప్రతి ఫలమిచ్చి దీవించారు. దేవునికి అసాధ్యమేదైనా కలదా అన్నారు. విద్యావంతులుగా నా కుమార్తెలను దీవించారు. మంచి వివాహాలు చేయించారు. మంచి గృహమునిచ్చారు. కాలు ఆపరేషన్లలో పూర్తి స్వస్థతనిచ్చారు. నా వృద్ధ తల్లిదండ్రులు 80వ ఏటా 70పైగా వయసున్నవారు క్రీస్తును నమ్మినందున నీటి బాప్తిస్మం తీసుకొన్న ఫలితంగా వారు నేటికీ చాల ఆరోగ్యంగా, ఆనందంగా సమాధానంతో జీవిస్తున్నారు. మన పూర్వకంగా చేయు ప్రతి ప్రార్థన ఆలకించు సజీవుడు, సర్వాధికారి, పాపుల మొఱను ఆలకించువాడు, తన విలువైన రక్తాన్ని చిందించి మన పాపాల కొరకు తన పరిశుద్ధ రక్తం ద్వారా విమోచించి అద్భుతంగా మా జీవితాలను తీర్చిదిద్దారు పలు అద్భుతమైన ఆశీర్వాదాలతో నన్ను నా బిడ్డలను దీవించారు.

నా జీవితం ఆయన చేసిన ఉపకారాలకు కృతజ్ఞత చెల్లించుట నా విధి. నా పెద్ద అల్లుడు ఏరోనాటిక్ ఇంజినీరుగా పి.హెచ్.డి. పొందిన విద్యావంతుడైనను గోల్డ్ మెడల్ పొందినను, క్రీస్తుసేవ పిలుపు నందుకొని 3 సంవత్సరాలుగా మంగళగిరిలో మందిరాన్ని నిర్మించి సేవను కొనసాగిస్తున్నారు. జీవపు వెలుగు ప్రేయర్ హాలు, మంగళగిరిలో స్థిరపడ్డారు. 2009లో తమ్ముడు మరణము 2010లో అందరము బాప్తీస్మం తీసుకొన్నాము. శ్రద్ధగా క్రీస్తులో స్థిరులుగా విశ్వాస యాత్ర కొనసాగిస్తున్నాము. మరణకరమైన ప్రమాదాలలో రక్షించారు రైలు పట్టాలపై ఒకరు పడినను దేవదూతలు ఎత్తి పట్టుకొనగా రక్షించారు. మరొకసారి ఆటో తిరగబడింది. ఏ గాయం కలుగలేదు. వ్యాధులు, కష్టాల నుండి విడిపించారు. కరోనా వచ్చినప్పుడు, ఎందరో మరణించగా నన్ను సజీవంగా నిలిపారు. నా శేష జీవితంలో ఉన్నంత కాలము దేవుని చిత్తంలో కొనసాగించాలని కనిపెడుతున్నాను ఈ అనుభవాలకై స్తుతిస్తూ ఒక గంట పైగా ప్రార్థనలో గడుపుచు దానియేలు వలె ప్రార్థించగా దేవుడు చాలా నెమ్మదినిస్తున్నారు. శాంతి సమాధానము నిచ్చారు. దశమ భాగము క్రమము తప్పలేదు. లోటు రాలేదు. నా జీవితంలో ప్రార్థనకు ప్రాముఖ్యత నిచ్చాను. దేవుడు నా సాక్ష్యం చదివిన వారిని దీవించు గాక. మా కుటుంబం కొరకు ప్రార్థించండి. ఆమెన్.



## 30. హిందూ సంప్రదాయంలో గడిపిన నన్ను క్రీస్తు సేవలో మెడికల్ మిషనరీగా ఆత్మ జాలరిగా మార్చుటకు ప్రభువు నా స్నేహితురాల్ని వాడుకున్నారు. నా తల్లి దర్శనాలు నాకు స్ఫూర్తినిచ్చాయి కాశ్మీరులో గణనీయ సేవ చేసినందుకు క్రీస్తుకు మహిమ కల్గుగాక.

డాక్టరు శారానాగేశ్వరి, నర్సాపూర్/ కాశ్మీర్
మిషనేరి మెడికల్ ఫీల్డ్

"నేను వారి దోషముల విషయమై దయగలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొననని ప్రభువు సెలవిచ్చుచున్నాడు". – హెబ్రీ **8:12**

**పరిచయము :**

ప్రభువునామములో మీకు వందనములు. ప్రభువిచ్చిన అవకాశంకై దేవునికే స్తుతులు, నేను ఒక హిందూ కుటుంబములో జన్మించాను. నా తల్లికి కూడా క్రీస్తు ఎవరో తెలియదు. బాల్యము నుండి నా తల్లికి దాతృత్వం అనే లక్షణముండేది. చాల పూజలు చేసినను, ఎవరు నిజమైన దేవుడు? ఎవరు నన్ను స్వర్గం తీసికొని వెళ్తారు? చాల దేవుళ్ళున్నారని తలంచేవారు. ఎవరేమి చెప్పినా అనగా 100 కొబ్బరి కాయలు కొట్టమంటే కొట్టేవారట. పండ్లుకొని పేదలకు దానం చేసేవారు. ఒకసారి అమ్మకు అపెండిసైటిస్ అను కడుపు నొప్పి తీవ్రమై రాజమండ్రి ఆసుపత్రిలో చేరింది.

**క్రీస్తు గూర్చి మొదటిగా విన్నారు.**

రాజమండ్రి మిషన్ ఆసుపత్రిలో డిసెంబర్ 25 రోజు 60 సంవత్సరాల వయసులో డాక్టరు సుశీలగార్కి ప్రభువు రాధా గారి దగ్గర ప్రార్థించు అని చెప్పారట ఆపరేషన్ జరిగింది. డాక్టరు సుశీల గారి ద్వారా క్రీస్తు సువార్త గురించి తెలిసింది. ఆరోజుల్లో అమ్మ డాక్టరు సుశీలగారి వలె మిషనరీ డాక్టర్ కావాలని కోరుకొన్నదట. హిందువులుగా వుంటూ ప్రార్థించేవారము. లత అనే స్నేహితురాలు నేను డాక్టర్ కోర్స్ చేసే సమయంలో పరిచయం కల్గింది. అమ్మ కోరికగా నాకు డాక్టరు కోర్సులో మంచి స్నేహితులు లభించాలని, నా జీవితం సంతోషంగా జరిగిపోవాలని కోరుకునేది. ప్రార్ధన చేయడం అమ్మకు నాకు సరిగ్గా తెలియదు. అయితే నా స్నేహితురాలుగా లత పరిచయం అయిన మొదటి రోజు క్రీస్తు సువార్త తెల్పి రక్షణ అవసరత కూడా

వివరించిందట. నాకైతే లోకాశలలో ఉంటూ, సినిమాలు చూడాలని ఆశ ఉండేది. హిందీపాటలు చాల ఇష్టం ఉండేది ఎలా మానుకోగలనని తలంచాను.

నా స్నేహితురాలు లేమెన్స్ ఎవాంజలికల్ ఫెలోషిప్‌లో నుంటూ మద్రాసులో రిట్రీట్ అనగా ప్రార్ధనా సమావేశాలు జరుగుచుండగా, నేను డాక్టర్ కోర్స్ చివరి సంవత్సరములో మద్రాసు వెళ్లి హాజరైయ్యాను. ఒక పాస్టర్‌గారు నన్ను ప్రార్ధించగలవా? మారుమనస్సు పొందావా? అని ప్రశ్నించారు. నాకేమి తెలియలేదుగాని, నేను యేసుక్రీస్తు నామంలో ఏదడిగినా నాకు దయ చేస్తున్నారండి అని వినయంగా జవాబిచ్చాను. అయితే నీవు బిచ్చగత్తె వన్న మాట అన్నారు. కుమార్తెగా లేవన్నారు. ఆ తర్వాత కర్నూలు మెడికల్ కాలేజీకి తిరిగి వచ్చాను. గురి గమ్యం లేని జీవితంలో నాలో ఆ పాస్టర్ గారి ప్రశ్న ద్వారా ప్రార్ధించాలన్న కోరిక కల్గింది. నా రూములో స్నేహితులంతా సినిమాకు వెళ్లగా ఒంటరిగా నా గదిలో నుండి దుఃఖంతో నాకు గుర్తున్న పాపాలన్నీ దేవుని దగ్గర ఒప్పుకున్నాను. నాకు ఏడ్పు అనగా ఏమో తెలియదు. మా నాన్నగారు ఫారెస్టు ఆఫీసరుగా పని చేయగా, లంచాల సొమ్ముతో చాలా ధనికులుగా ఉండేవారు.

నాకు కాలేజీకి కారు ఇచ్చి గారాబంగా ప్రేమగా చూచేవారు. ప్రభువు నేనొక వేషధారినని గుర్తింప చేసారు. నా చెల్లి ఎడల అసూయతో ప్రేమ హీనంగా ప్రవర్తించేదానను. స్నేహితులతో గొడవలు, అపవిత్రమైన చూపులు మొదటిసారిగా ప్రార్ధనాత్మతో ప్రార్ధించాను. పశ్చాత్తాపంతో నా పాపాలన్నీ ఒప్పుకున్నాను. గొప్పభారం తీరిపోగా, నాకొక వాగ్దానము కావాలని ప్రభువును కోరాను.

హెబ్రీ 8:12 నేను వారి దోషముల విషయమై దయ గలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొననని ప్రభువు సెలవిచ్చుచున్నాడు.

ఈ వాక్యం ద్వారా ప్రభువు మాట్లాడారు. ఒకసారి దొరికిన పుస్తకాన్ని ఎవరిదో తెలియక స్వంతం చేసికొన్నాను. ఆసుపత్రిలో మందులు తెచ్చేదానిని. నా చెల్లిని క్షమాపణ అడిగాను. అమ్మ దగ్గర దొంగతనంగా తీసిన డబ్బులు గూర్చి, స్నేహితులతో చెప్పిన అబద్దాలు తప్పులన్నీ క్షమాపణ అడిగి సరి చేసికోగల్గాను. ప్రభువా నీ స్వరము వినిపించండి అని ప్రార్ధించాను. "మనోహర స్థలములలో నీకు పాలు ప్రాప్తించెను" ఈ స్వరం ఆ రాత్రి వినగల్గాను, నా తలంపులలో చెడిన స్థితి చూపారు.

లోతైన పశ్చాత్తాపమిచ్చారు. నర్సాపూర్ ఆసుపత్రిలో పని చేస్తూ డి.జి.ఓ



కోర్సు చేశాను. నేను బజారుకు వెళ్ళినపుడు, ప్రయాణాలు చేసే దారుల్లో, ఆసుపత్రిలో నర్సులకు, వైద్యము చేయించుకొనుటకు విచ్చేసిన రోగులకు సువార్త బోధించుచు కొందరిని మీటింగుకు స్వయంగా తీసుకొని వెళ్ళి గొప్ప దైవజనుల వాక్కు విను అవకాశాన్ని కల్గించి, వారిని ప్రార్ధించమని కోరి, వారికి ప్రార్ధన నేర్పించుచు బైబిళ్ళు కరపత్రాలు పంచేదాన్ని. నేను బోధించకపోతే వారు నరకము చేరుదురన్న బాధ తపన, మంట నాలో రగిలేది. సువార్త ప్రకటింపని యెడల అయ్యో నాకు శ్రమ అన్న పౌలు భారం నాలో ఉండేది. ఒకసారి ఒక క్రొత్త అమ్మాయికి నా సాక్ష్యాన్ని తెల్పాను. ఆ అమ్మాయి నర్సు చాల తప్పులు చేసి డబ్బు సేకరించి దానిని తెల్పగా, తిరిగి ఆ డబ్బు ఇచ్చేసి సరి చేసుకోవాలని తెలిపాను. సమ్మతించింది.

రెండు సార్లు గవర్నమెంట్ జాబు నిరాకరించాను. దేవుని చిత్తము దేవునిని అడిగాను ఐగుప్తు వెళ్ళవద్దు అన్నారు. నా చిత్తము కాదు ఈ పని నీకు కాదన్నారు. ఎల్ యి. ఫ్. అధికారి జాషువా దానియేలు గారు నాకు కాశ్మీరులో ఒక నెల ఉద్యోగం చేయగలవా అని అడిగారు. ప్రార్ధించాను 1996లో ఆ ప్రాంతం వస్తున్నట్లు 100 సంవత్సరాలు ఉన్న మిషన్ ఆసుపత్రిలో పని చేయాలన్నారు. 1989 నుండి 1997 వరకు సంఘ విద్రోహుల చర్యల ప్రభావం వల్ల మామూలు కేసు 75 మందికి, 3 సిజేరియన్లు, మత్తు మందు నేనే ఇచ్చుకుంటూ సేవ చేసాను. నేను జీతం తీసుకోకుండా నాడబ్బు జీతం లేని వారికీ అందించాను. ఒక రాత్రి దర్శనంలో 100 గొర్రెలు వున్నాయి చిన్న గొర్రెను చేతిలో ఉంచుకొని చిన్న మందా భయపడకు అన్నాడు.

లూకా 12:32 చిన్న మందా భయపడకుడి, మీకు రాజ్యము అనుగ్ర హించుటకు మీ తండ్రికి ఇష్టమైయున్నది

కాశ్మీరులో తిరిగి పని చేయుట దేవుని చిత్తమా కాదా అని ప్రార్ధించసాగాను. నా తల్లి నాన్న గారితో చాలా బాధలు అనుభవించేవారు. మొదటి క్రైస్తవ విశ్వాసి. రాబోవు విషయాలన్నీ చెప్పి ప్రభువు ప్రోత్సహించేవారు. శిధిలమైన పట్టణము బాగు చేసెదను అన్యులను బాగుచేసెదనన్నమాట ప్రభువు స్పష్టంగా నా కొరకు తెలిపారట. నాన్నగారు లంచాలను తీసుకొనుటను బట్టి ఉద్యోగం పోయింది. అన్యులు పరిచారకులు అవుతారు. నా ఉద్యోగం గూర్చి అమ్మకు తెలిపారు. 2 తిమోతి 4 అధ్యాయము చివరిభాగంలో 17వ వచనములో అన్యజనులకు సువార్త సంపూర్ణముగా ప్రకంటించాలని సూటిగా వాక్యం ద్వారా తెలిపారు. నేను నర్సాపురం ఆసుపత్రికి

రిజైన్ ఇచ్చాను. అధికారులు సమ్మతించకపోయినా దేవుని చిత్తమని బ్రతిమిలాడి ఒప్పించాను. 1997లో పూర్తిగా కాశ్మీరు చేరాను.

అనేక రాష్ట్రాలనుండి నర్సులు, డాక్టర్లు, ట్యూటర్సు అందరూ మా ప్రాంతం చేరారు. జి.ఎన్.ఎమ్ & ఎ.ఎన్ ఎమ్ కోర్సులపై అందరికి నమ్మకము పని బాగా నేర్పించగలమనే నమ్మకం కల్గింది. అందరికి వాక్యం బోధిస్తున్నాము క్రమంగా ప్రార్ధనలు జరుగుతున్నాయి నా కుమారుడు డాక్టరు కోర్సు ముగించి నా పనికి సహకరిస్తూన్నాడు. ఇంకను డాక్టర్లు అవసరమైయున్నది. శ్రీనగర్‌కు 5. కిమీ దూరంలో వున్నాము. ఈ ప్రాంతంలో 25 సంవత్సరాల అనుభవంలో ఎన్నో అద్భుతాలు జరిగిస్తూ దేవుడు నాకు తోడుగా ఉండేవారు. నర్సాపురం ఆసుపత్రి అధికారులు తిరిగి రమ్మని అడిగేవారు. కానీ కాశ్మీరులో ప్రజలకు రోగులకు సువార్త, వైద్యం చాలా అవసరమని గ్రహించాను.

కొందరు గవర్నమెంటు వారితో రాజీపడే మనస్సు గల వారుంటారు. ఎన్నో పోరాటాలలో మాపై దాడి చేయుటకు చాలా ప్రయత్నించేవారు. క్రైస్తవులు గుంపుగా వున్నామని దాడి చేయుటకు ప్రయత్నంచి అరిచి మేముపారి పోవాలని ప్రయత్నించేవారు. మిమ్ములను చంపదలిచేవారని రహస్య ఫోనులు వచ్చాయి. మా అధికారి మద్రాసు నుండి విశ్వాసంలో నిలిచి ఉండాలని 2008లో తెలిపారు. 2010లో అమెరికాలో అలజడి వాళ్ళ ఆ కోపము మాపై చూపుచు స్కూలును కాల్చి వేసారు. మా దగ్గరకు కూడా వచ్చారు. 20 మందిమి కలిసి నా క్వార్టరులో ప్రార్ధించాము, మా గేటును చేరారు మాకేమి నష్టం రానీయకని మా పాపాలన్నీ ఒప్పుకున్నాము. సగం రాళ్ళూ వేశారు.

గుఱ్ఱపు బండి నడిపించే వ్యక్తి గట్టిగా అరిచాడట, వారు దూరం నుండి వచ్చి మనకు మేలు చేస్తున్నారు కదా! హాని చేయకండి అని అరికట్టాడు. అతని కుమార్తెకు నర్సింగు కోర్సు ఉచితంగా ఇచ్చి కృతజ్ఞత చూపాము. క్రిస్మస్ జరిపేవారము. పశువుల పాకను పెట్టి క్రీస్తు కథ చెప్పేవారము. వార్డులో 5 లేక 6లో క్రిస్మస్, పంజాబీ క్రిస్మస్ జరిగిస్తాము. కనీసం పని చేయుటకు వచ్చిన వారంతా 200 మంది ఆరాధనకు వచ్చేవారు. మిలట్రీ క్యాంపు దగ్గర ఒక గంట పిల్లలు పాటలు, సాక్ష్యం, పాటలలో చక్కని ఆరాధన జరుపుచు రోజు అద్భుతాలు చవి చూస్తున్నాము. అమ్మ నాకు చాల అండగా ఉంటూ గొప్పగా ప్రభువు చెప్పిన మాటలు చెప్పేవారు.



సరియైన పునాదితో పశ్చాత్తాప పడితే ప్రభువు కృప చూపుతారు. థామస్ వాట్సన్ గారు వ్రాసిన పుస్తకంలో పశ్చాత్తాప పడుతూ ఎందరో భక్తులు మరణించారట, చెడు రక్తాన్ని శుద్ధీకరించేది రోజువారీగా పశ్చాత్తాప పడాలంట. చింతపడుట, విచారించుట, అనుమానించుట పాపము. దేవుని పట్టణానికి పంట గుమ్మము పశ్చాత్తాపము వంటిదట. అయితే మన పాప చిత్తం తొలగించుకోవాలి. దేవునికి సమీపించేకొలది చాల పశ్చాత్తాప పడాలి. చీకటి నుండి వెలుగు చూచే సమయంలో మన అయోగ్యత అర్ధం కాగలదు. లోతైన పునాది నాకు చాల ఇష్టము. ఆమె మాటలు చాల బాగుంటాయి.

ఆ స్త్రీ తన కుండ విడిచిపెట్టి ఊరిలోనికి వెళ్లి మీరు వచ్చి, నేను చేసిన వన్నియు నాతో చెప్పిన మనుష్యుని చూడుడి. ఈయన క్రీస్తుకాడా అని ఆ ఊరివారితో చెప్పగా వారు ఊరిలోనుండి బయలుదేరి ఆయనయొద్దకు వచ్చుచుండిరి. యోహాను 4:29.

నా చెడ్డ బ్రతుకు గూర్చి అంత చెప్పాడు, అని చెప్పింది. ఆ గ్రామమంతా వచ్చారు. నాకెందుకు క్రొత్త వ్యక్తికి ఎందుకు చెప్పాలి అనుకోలేదు. బాగా చెప్పావు కరెక్టుగా చెప్పావని క్రీస్తు ప్రశంసించాడు. చిన్న ప్రార్ధన కాదు. ప్రార్ధన ఊపిరి కావాలి పనిలో ఉన్నా ఆయనతో సంభాషిస్తూ ఉండాలి ఆమె ఒక మిషనేరి అయింది. మీకు తెలియనిదే ఆయన ఆహారం అన్నాడు. ఎన్నో ఆత్మలనందించి, ఆహారము అందించి సంతోష పెట్టింది. మనము సువార్త అనేకులకు చెప్పే బాధ్యత ఉంది. నాకొక వాక్యం బాగా గుర్తుంది.

అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు. 1 పేతురు 2:9 వాక్యం నా తల్లికి ప్రభువుచూపారు.

మా అమ్మకు చర్చి కూడా తెలియదు. ఆ వాక్యం గోడ మీద వ్రాసి ఉందట. ఆ వాక్యం కంఠతా వచ్చే వరకు గోడ పక్కన నిలిచి ఉందట. వాక్యం తెలియని వ్యక్తికి ప్రభువు నేర్పుట ఆశ్చర్య కరము. దేవుని రాజ్యాన్ని, నీతిని వెదికితే అన్ని ఇస్తారు. నా జీవితం పట్ల ఒక ఉద్దేశము ఉందని తలంచేదానిని. దేవుడు గొప్ప పని ఇచ్చారు.

విమానం ఎక్కితే ఎయిర్ హోస్టెస్‌కు కూడా కరపత్రమిచ్చేదాన్ని. నా ప్రక్క వారికి క్రీస్తును పరిచయం చేసాక మరలా ఎవరిని పంపుతారు? అని అడిగి సేవచేసేదాన్ని.

మనల్ని మనము తగ్గించుకొని పశ్చాత్తాపపడి ప్రతిష్ఠించుకొని ప్రతి చోట సాక్షులుగా జీవించండి. సువార్త బోధించి నశించు ఆత్మల పట్ల భారం కల్గి ఉండండి. నా జీవితంలో అన్యుల కుటుంబంలో బాల్యం గడిపి, లంఛగొండిగా నుండి ధనికుడైన తండ్రి మా తల్లిని బాధించుట చూస్తూ మంచి చదువు చదివే రోజుల్లో స్నేహితులు నాకు గొప్ప రక్షకుని పరిచయం చేయగా నేను నా తల్లి ఆయనను ప్రేమించి దర్శనాలు పొంది, వాక్యము ద్వారా నడిపింపును స్వీకరించి ఊహించలేని ఉత్తమ సేవ క్రీస్తు కొరకు చేయు భాగ్యం పొందాను. ఈ క్రీస్తు అద్భుతాలు చేయు రక్షకుడు. మీరు కూడా క్రీస్తు పరిచర్యలో సువార్త బోధిస్తూ అనేకులను రక్షణలోకి నిత్యత్వంకు చేర్చు పని చేయాలని ప్రార్థిస్తున్నాను ఆమెన్.



## 31. ఎన్నిక లేని నా జీవితంలో నాలో క్రీస్తు కొరకు మిషనరీగా నుండాలన్న కోరిక కల్గించారు. క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన నాటి నుండి క్రీస్తు సువార్త ప్రకటించు భారమిచ్చారు, నర్స్‌గా ఆరంభించి గొప్ప పదవిలో గొప్ప రీతిగా దేవుని మహిమ పర్చుచున్నాను.

**శ్రీమతి ఎస్తేర్ ఐజక్**
**మెడికల్ మిషనేరి**
**గుజరాత్/ విజయవాడ.**

**“ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము”. – ప్రక 3:20**

**పరిచయము :**

ప్రభువు దివ్య నామములో మీకు శుభములు. నేను ఒక క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. నాపేరు ఎస్తేరు. నామకార్థ క్రైస్తవులుగా ఉండేవారము ఐదుమంది సభ్యులు గల కుటుంబము ఆదివారాలు చర్చికి వెళ్లేవారము. ఆదివారం ఒక కంఠతా వాక్యాన్ని నేర్చుకోవాలని నిర్బంధము చేసేవారు. నేను చాల అల్లరిగా ఉండేదాన్ని. ఎక్కువ తిరుగుతూ ఆడుతూ గడిపేదాన్ని. అన్నయ్య ఇ.యు.ఎస్.ఐ సంస్థ ద్వారా రక్షణ పొందాడు. ఆయన భక్తిని మాకు ప్రభావితం చేసాడు. లూథరన్ చర్చికి వెళ్లేవారము. మేము అరవము మాట్లాడే తమిళ కుటుంబికులము. స్నేహితుల ద్వారా హెబ్రోనుకు సంబంధించి కర్మెలు చర్చిలో చక్కని సందేశాలు ఆకర్షించాయి.



అన్నయ్య యూత్ మీటింగుకు ప్రోత్సహించాడు. ఒకసారి యూత్ రిట్రీట్‌కు వెళ్ళాము నాన్నగారు సెంట్రల్ గవర్నమెటులో ఉద్యోగిగా చేసేవాడు. మేము విజయవాడలో స్థిరపడ్డాము. ఒకసారి యూత్ మీటింగు సమయంలో ఒక వాక్యం ద్వారా ప్రభువు నాతో మాట్లాడారు.

ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ

అతడును భోజనము చేయుదుము. ప్రకటన 3:20. సహవాసం కోరాడని నా హృదయాన్ని దేవుని కొరకు తెరవాలని ప్రభువు స్వరం నేను విన్నాను. ఆవాక్యముక్రైలోబడి క్రీస్తుకి నన్ను నేను సమర్పించు కున్నాను. ఆ మందిరమునకు క్రమంగా వెళ్లేదాన్ని, ప్రభువు సేవ చేయాలన్న ఆశ కల్గింది. ఎలా సేవ చేయగలనో తెలియలేదు. హెబ్రోను నుండి వచ్చి బోధించేవారు. శనివారం వేళలో యూత్ మీటింగ్‌లో డాక్టర్ చదువుచు జీవితాన్ని దేవునికి సమర్పించుకొనిన రీతి నన్ను ప్రభావితం చేసింది. అదే ఆశతో ఉండేదాన్ని. నేను 10 వ తరగతిలో ఫెయిల్ అయ్యాను. ప్రభువా నీ చిత్తమేమి? అని ప్రార్ధించాను. నాన్నగారు మరలా వ్రాయి అన్నారు. పదవ తరగతి పాసయ్యాను. ఇంటరులో చేరాను. నర్సింగ్ చేస్తావా అని నాన్నగారు అడిగారు. సరే నన్నాను.

దేవుని పిలుపు ఉంది. అన్న ఆర్గనైజేషన్ పేర్లు పెట్టి ప్రార్ధించు అన్నారు. ఐ.యి.ఎమ్ సేవకులు వచ్చి బోధ చేసేవారు. థియోడోర్ విలియమ్స్ గారి ఉత్తరము ద్వారా నా సేవకు ఒక మార్గం లభించింది.

యిర్మీయాలో ఇదే దారి అని వాగ్దానమిచ్చారు. నేను 1989లో పని చేస్తూ ఉండగానే నా ఉద్యోగము రిజైన్ చేయగా దక్షిణ గుజరాత్‌లో మెడికల్ మిషనరీగా నన్నుంచారు. ఆ ప్రాంతంలో టి.బి. రోగులు, కుష్టు రోగులు ఉండేవారు. 1989 డిసెంబర్ 15వ తేదీన సేవ ఆరంభించాను దుష్ట శక్తులను పూజించేవారు మాంత్రిక శక్తి ప్రభావం ఎక్కువగా ఉండేది. అప్పటినుండి దేవుడు నన్ను బాగా వాడుకున్నారు. నా వివాహము అక్కడ సేవకుని ద్వారా సిద్ద పరిచారు. మా ప్రాంతంలో 300 మంది కొట్టుటకు దాడి చేసారు. నేను నా భర్త 10 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలోనే ఉండి సేవ చేసాము. మా ఇంటి ఓనరుతో సంప్రదించగా మాకు ఏ ఆపద రాదని తెల్పి ధైర్యం చెప్పారు. పని చేయువారిని ఆటంకం చేసారు.

గుంటూరు కుగ్లర్స్‌లో డాక్టరు సరళా ఎలీషా గారు భక్తిగల మెడికల్ డాక్టరుగా నుండేవారు, సీటుంది వెంటనే చేరమన్నారు, వెంటనే చేరాను. భక్తి గల వాతావరణ ముండేది, సీనియర్స్ బాధించేవారు. నేను డాక్టరు సరళా గార్కి చెప్పి సరిచేయించాను. నాన్న గారు నేను హాస్టలులో ఉండుటకు బాధపడేవారు. ప్రతివారం వచ్చి ధైర్య పరిచేవారు. అక్కడ విశ్వాసులు నన్ను ఆత్మీయంగా బల పర్చేవారు. బి.ఎస్.సి నర్సింగు చేయమన్నారు. రాయవెల్లూరులో చేరాను. నేను సేవ చేయాలి, సువార్త బోధించాలని కోరగా అట్టి కృపనిచ్చారు. నేను 5 సంవత్సరాల తర్వాత సీనియరుగా ప్రయత్నిచాను. దగ్గరలో సేవకు బయట గ్రామాలకు వెళ్లి సేవ చేయుటకు ఆశపడి దేవుని చిత్తము



తెలుసుకోసాగాను. ప్రార్ధనలో ఎదిగాను. నా కొదువలు దేవుడు తీర్చారు. నేను ఆయన స్వరూపం లోకి మారాలని ప్రయాసపడేదాన్ని. కోత విస్తారము, పని వారు కొద్దిగా ఉన్నారనే భారముండేది. 1987లో అన్నయ్య ఆత్మీయంగా బలపడిన సంస్థలో చేరమన్నారు.

ఆ ప్రాంతము వదిలి పొమ్మన్నారు. 1999లో చాలా హింస ఎదుర్కొన్నాము. ఒక క్రిస్మస్ రాత్రి శ్రమను ఎదుర్కొన్నాము. సింహపు బోనులో నున్న స్థితిలో దానియేలు ధైర్యంగా ఉన్నట్లు నా నోట ప్రభువు తగిన మాటలనుంచి అభయమిచ్చారు. కొందరు సమీపంలో నున్న చర్చిలన్నీ పగలగొట్టి నష్టపరిచారు. నేను నా భర్త పిల్లలము ప్రార్ధించి ఒక జీపులో ఒక టౌన్ వెళ్ళాము. అక్కడ అందరము కలిసి ప్రాంతములో 28 సంఘాలు స్థిరపడగా విశ్వాసులు ప్రభువును నమ్మి సంఖ్య అధికమగుచు ఘనమైన సేవ జరుగుతుంది. నన్ను హెల్త్ కేర్ సెక్రెటరీగా ఉంచారు. అనేక డాక్టర్లకు సలహానిచ్చి భద్రతగా గొప్ప పనులు నిర్వహిస్తూ మిషనరీలకు సలహాలిస్తూ గొప్ప జ్ఞానంలో నన్ను సమర్ధవంతంగా నడిపిస్తున్నారు. నా భర్త సమీప రాష్ట్రాలలో సేవ చేస్తున్నారు. రాజస్థాన్‌లో ఒక భాషలో బైబిలు తర్జుమా చేసారు. అది అంకితం చేస్తున్నారు. ఒక తెగకు బైబిలు అందబడుట గొప్ప సేవ జరుగుతుంది. నన్ను రక్షించి సేవలో వాడుకుంటున్నారు. క్రీస్తుకే కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. ఆమెన్.

## 32. క్రీస్తును నమ్మని కుటుంబంలో జన్మించాను పెంతెకోస్తు వారి బోధలు మాకుటుంబాన్ని ప్రభావితం చేయగా నమ్మి నేను సేవకై సమర్పించుకొని ఉన్నత ఉద్యోగం వదిలి ఆత్మ జాలరిగా మిషనేరిగా ఉన్నాను. క్రీస్తు నా ప్రభువు.

బ్రదర్ శ్రీధర్ గారు
మిషనేరి, గుజరాత్ / ఆంధ్రప్రదేశ్.

**"ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము". – ప్రక 3:20**

**పరిచయము :**

ప్రభువునామములో మీకు శుభములు. నేను మెడికల్ మిషనేరిగా ప్రభువునన్ను స్థిరపరచిన అనుభవ సాక్షాన్ని వివరించు కృపనిచ్చిన దేవునికి నా కృతజ్ఞతలు. దేవుని సేవకు పిలిచిన పిలుపులో శ్రమలను ఎదుర్కొని పోరాడిన స్థితిని వివరించు అవకాశమును బట్టి స్తుతిస్తున్నాను. మిషనేరి అనే పదమునకు సరియైన అర్ధము ఏదనగా ఒక ప్రాంతము నుండి దూర ప్రాంతాలకు వెళ్లి సోషల్ వర్క్ చేస్తూ సువార్త ప్రకటించుట. క్రీస్తు ఒక మిషనేరిగా లోకానికి వచ్చారని నమ్ముచూ స్తుతిస్తున్నాను. 1986 సంవత్సరములో గుజరాత్‌లో చిన్నాన్నగారి వద్ద చదువుకున్నాను.



మా నాన్న గారు ఆర్మీలో రిటైర్ అయ్యాక మా కుటుంబమంతా ఉద్యోగాలలో స్థిరపడ్డాము. ఇండియన్ పెంతుకోస్తువారు సువార్త ప్రకటించగా హిందువులుగా నున్న మేము సువార్త విని రక్షణ పొందాము. కె.వి. అబ్రాహాము గారు మమ్మూలను ఆత్మీయంగా నడిపించారు. నా గూర్చి ప్రవచనం చెప్పారు. "శ్రీధర్ మంచి విశ్వాసి, అతను నా సేవకునిగా పని చేయాలని" చెప్పారు. అన్ని స్టేట్స్ లోనున్న విశ్వాసులంతా కన్వెన్షన్ పెట్టుకొని నిర్వహిస్తారు గుజరాత్‌లో గాంధీ గ్రామంలో మీటింగులు చర్చి వద్ద కూడికల్లో నేను విశ్వాసిగా సాక్షిగా ఉండేవాడిని. అక్కడ కూడా మావలె సేవ చేయాలని ప్రవచించి, నూనె వ్రాసి మిషనేరిగా పని చేయాలనీ ఆజ్ఞాపించారు. నేను ఉద్యోగిగా మంచి సంస్థలో వారంలో ఐదు రోజులు పని చేస్తే శని ఆదివారాలు సేవ శ్రద్ధగా చేసేవాడిని.



నేనున్న ప్రాంతానికి 200 కిమీ దూరంలో సేవ అప్పగించారు. శుక్రవారం రాత్రి వెళ్లి వారికి సువార్త చెప్పి సోమవారం పని చేసుకొనేవాడిని. ఒక సారి దైవజనుడు మా ప్రాంతం వచ్చి "నీవు గుజరాత్ రావడము నా ప్రణాళిక గనుక నీవు సంపూర్ణ సేవలో నా కొరకు శ్రమించాలి" అని ప్రవచనం తెల్పారు. నా కైతే చాల పెద్ద కంపెనీ రాయితీలు చాలా విలువైనవి గనుక అది వదులు కోవాలని ప్రవచనము ఆధారంగా నాకు బదిలీ అయిన సమయంలో నీవు నేను ఈ ప్రాంతాల్లో సేవ చేయాలనీ విభిన్న దైవజనుల ద్వారా తెలిపారు బాగా ప్రార్ధించాను. నా తల్లి దండ్రులను, భార్యను, స్నేహితులతో సంప్రదించలేదు. మా యజమాని నా ఉద్యోగం వదులు కొనుటకు సమ్మతించలేదు. అందరూ వ్యతిరేకించారు.

ఉద్యోగం చేస్తూ సేవ కొనసాగించు అన్నారు. ఉపవాసముండి ప్రార్ధించాను. తెలుగు ప్రాంతం కాదు. స్వంత ఇల్లు గాని, ఆస్థిగాని లేదు. ఇతరులకు సేవ చేయాలి, ఇతరులను ఆశించరాదనేది నా ఆశయము అపోస్తులుడైన పౌలు, ఎంతో అనుభవంతో ఎవరిపై ఆధార పడలేదు. దేవునిని అడుగగా అద్భుతంగా మార్గము తెరిచారు. అక్కడ మిషనేరిలకు కూడా ఆత్మీయంగా ఆర్ధికంగా సహాయపడుచు అనేక రీతులుగా సహాయపడుటకు ప్రభువు నన్ను వాడుకుంటున్నారు. మండే గుండెతో చేసిన సేవ ఫలితాలు అద్భుతంగా ఉంటాయి. వెంటనే ఆత్మలు లభించుట, సేవలో గొప్ప విజయాలను 2013 లో నా వ్యాపారం కూడా కట్టిపెట్టి సంపూర్ణ సేవలో పాల్గొన్నాను. క్రొత్త గ్రామాలు 200 కి.మి. దూరము స్వంత బండి ద్వారా ప్రయాణించవలసి వచ్చేది.

ప్రభువు నాకు ప్రయాణ సౌకర్యంగా కారునిచ్చారు. మా చిన్నాయన ఆఫీసరు గనుక నా సేవ గ్రామాలలో సేవ చేస్తున్నందున నన్ను చంపాలని క్రైస్తవుల మతమార్పిడి నేరంతో సువార్త నిరోధక శక్తుల దాడి గూర్చి తెలిపారు. ప్రాణభయం కల్గించారు. ఈలోపు కరోనా బారిని తప్పించు కొనుటకు సేవ మందకొడిగా సాగింది. ఏది ఏమైనా నేనొక సువార్తికునిగా నాతోటి వారికి తెలియజేయునదేమనగా ఆయన సేవపట్ల భారంకల్గి ప్రార్థిస్తూ జయ జీవితమిచ్చి హృదయవాంఛలు తీర్చు గొప్ప దేవుడు. నేను యిర్మీయా వలే కన్నీటితో వేడుకున్నానని నాకు ధైర్యం ఆనందం తృప్తినిచ్చి దీవించారు. క్రీస్తు సేవ పట్ల తపనతో ప్రత్యేక గురి కల్గిన సేవ చేయాలనీ ఆకాంక్షతో ఉండేవాడిని. ప్రాణభయాలనుండి దేవుడు తప్పించారు. నా ఈ సాక్ష్యం ద్వారా అనేకులు బలపర్చబడి దేవుని మహిమ మార్గంలో కొనసాగు కృపకై ప్రార్థించండి. ఆమెన్.

## 33. క్రీస్తు తెలియని కుటుంబంలో జన్మించాను. స్వరం విని సమర్పించుకొని సేవ చేయుటకు కృపనిచ్చారు. నా సేవలో దర్శనాలు వాక్యం ద్వారా క్రీస్తు నడిపించారు. దేవుడు నన్ను పిలిచి పాత్రుడిగా దర్శనంగల పరిచర్యని క్రీస్తు దీవించారు.

బ్రదర్ ఎం. గాబ్రియేలు, మిషనరి
రాజమండ్రి
ఫోన్ : 9937647515

"తన సిలువను ఎత్తుకొని నన్ను వెంబడించనివాడు నాకు పాత్రుడు కాదు".
**- మత్తయి 10:38**

**పరిచయము :**

క్రీస్తు నామములో మీకు శుభములు. దేవుడునాకిచ్చిన ఉన్నత సాక్ష్యం పంచుకొను ధన్యతకై దేవునికి స్తుతులు 1978 వ సంవత్సరంలో రాజమండ్రి దగ్గర పాటేరు అనే కుగ్రామంలో జన్మించాను. స్నేహితుల ద్వారా క్రీస్తును రక్షకునిగా స్వీకరించాను. మతనిష్టగల హిందూ కుటుంబంలో జన్మించాను. నా తల్లి దండ్రులు ఉగ్రులై నా కుమారుడు చనిపోయాడని ఎంచి నా దినం చేసారు. నన్ను విడిచి పెట్టారు. క్రొత్త జన్మ అనుభవంలో నన్ను నడిపించిన దైవ జనునితో కలిసి సేవలో పాల్గొనేవాడిని. ఎవరు వెళ్ళని స్థలాలలో సాక్షిగా ఉండాలని ప్రార్ధించేవాడిని.



అనేక భక్తుల జీవిత చరిత్రల ప్రభావంతో దూర ప్రాంతాలలో మిషనెరీగా సేవ చేయదలిచాను. మాది పేదకుటుంబము కూలిపని చేసి చదివించారు. పి.జి చదివి లెక్చరరుగా చేరాను. పలుప్రాంతాలలో పాస్టర్‌గారితో సేవలో పాల్గొనే వాడిని. మా పాస్టర్ గారికి సేవలో పూర్తిగా సహకరించి పరిచర్య చేసేవాడిని. ఆ అనుభవం నేడు నాసేవలో ఉపయోగపడుచున్నది. నన్ను ఒక కుమారునిగా దత్తత చేసికోదలచిన పాస్టరుగారి ప్రేమ గ్రహించాను. నాకు అక్క, చెల్లి ఉన్నారు గాని పాస్టరుగారి ఇంట్లోనే గడిపేవాడిని. నా బంధువులకు పరిచయాలు తక్కువ. నేను ప్రభువు పిలుపును అందుకొని ఒరిస్సాలో సేవకు అప్పగించుకొన్నాను. రాజమండ్రిలో లెక్చరరుగా, సేవకునిగా ప్రార్ధనలో ఉండేవాడిని. ఆయన ప్రార్ధన ప్రవర్తన ఆదర్శంగా ఉండేది.



ఆయన భక్తి, ప్రార్ధన, ప్రవర్తన ఆయన నడిపింపు నన్ను ప్రభావితం చేసింది. మేము 34 మందిలో 14 మంది ఆయా ప్రాంతాలలో సేవలో మిషనరీలుగా నిలిచాము. రాత్రిం బగళ్ళు ప్రార్ధనలో ఉండగా కొండలు ఎక్కుచున్నట్లు, శ్రమలు దెబ్బలు అనుభవిస్తున్న దర్శనాలు పొందేవాడిని. నా సత్ప్రవర్తనను బట్టి నా తల్లి క్రీస్తును నమ్మింది. క్రమంగా నాన్నగారు కూడా క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. హడ్సన్ టేలర్, డేవిడ్ లివింగ్‌స్టన్, జాన్ నాక్స్, బిల్లీ గ్రహాం సాధు సుందరసింగ్ చరిత్రలు ఇష్టంగా ఉండేవి. నేను 13 సంవత్సరాల వయసులోనే రక్షింపబడ్డాను. సంగీత పరిచర్య పట్ల ఆసక్తితో ఉంటూ, ఆడియో రికార్డింగ్‌తో సహా పాస్టరుగారికి సహాయపడే వాడిని. నాలో దేవుని పట్ల ఆసక్తిని బట్టి కుమార్తెలు గల పాస్టర్ నన్ను స్వంత కుమారునిగా భావించేవారు.

దేవుని సేవకు 2004లోనే ఆంధ్రను విడిచి ఒరిస్సాలో నేటివరకు సేవలో కొనసాగుచున్నాను. గతంలో ఉద్యోగిగా నాలుగు సంఘాలలో పరిచర్య చేసేవాడిని. పాస్టరుగారి దీనత్వం నన్ను ఆకర్షించేది. ఆయన ప్రార్ధనలను బట్టి నేడు శరీరాశ, నేత్రాశ, జీవపుడంబం విడనాడి పవిత్ర జీవితం ఆశించి కొనసాగు ధన్యతనిచ్చింది. ఒంటరి ప్రార్ధనా బలము నాకు భారమైన సేవలో జయమిచ్చింది. గతంలో ధవిళేశ్వరంలో వాక్య పరిచర్య చేయు సమయంలో ఒక స్త్రీ అభినందించి ఎక్కడ సేవ చేస్తున్నావు? నీ స్థిరవాసము సంఘమేది అని అడిగింది. కలలో ఒక స్త్రీని చూపారు. ఆమెతో ఒక స్త్రీని చూపి ఆమె నా భార్య కాగలదన్నారు. రాయగడ అనే పేరు వినిపించింది. ఆ ఊరిలో సేవ చేయదలిచారని తెలిసింది. నా పేరు ప్రక్క డిగ్రీలో తేడా ఉంది జీతం తగ్గింది. పేరు సరి చేసికొనదలిచాను. ప్రయాణము దారిలో రాయగడ అనే పేరుంది.

గతంలో సేవను గూర్చిన కలలన్ని కన్పించేవి. నేను నా కుటుంబానికి ఆదరణ గా ఉండాలని, కారు కొనుక్కోవాలని ఆశించేవాడిని. కానీ రాయగడ ఒరిస్సాలో ఉందనియు అక్కడ బలిపీఠము కట్టాలని దేవుని చిత్తమని గ్రహించాను. గతంలో ఎంతో ఆసక్తితో లెక్చరరుగా పని చేసేవాడిని. విద్యార్థులు ఇష్టపడేవారు. నాకు కలలో చూపిన స్త్రీని చూపినట్లు వివాహమయింది. చాలా కలలు వచ్చినవి నెరవేరేవి. ఎన్నో విషయాలు సంఘపరంగా చూపించే వారు. నా భార్యతో నేను రాయగడ దర్శనము వేధించింది. అందరూ వ్యతిరేకించారు. దూరంగా సేవకు వెళ్లి బాధలు పడలేవన్నారు. ఉపవాసముండి ఎప్పుడు వెళ్ళాలి అని ప్రార్ధించాను. 10 రోజులు ఉపవాసం

వుండదలిచాను పాస్టరుగారికి ఇష్టం కలుగలేదు. నా పరిచర్య నీకిస్తానన్నారు. నాకు ప్రార్థనకు సరియైన అనుకూలత కలుగలేదు.

1995 నవంబర్ 1 నుండి ఉపవాసమున్నాను దేవుని స్వరం విన్నాను. ప్రభువా నేను సేవకుడినా ? విశ్వాసినా అని అడిగాను. "యాకోబు, నువ్వు నా సేవకుడివి అనే వాక్యం ద్వారా స్థిరపరిచారు. ఏదో ఒక రోజు నేను సేవకుడినని స్థిరపడి వెళ్లి సేవ చేయాలనీ నాలో నేను ప్రార్థించుకున్నాను. పెండ్లి చూపులు పదేపదే వెళ్ళుట కిష్టంలేదు. పాస్టర్‌గారితో అమ్మానాన్న ఒక అమ్మాయిని చూచి రమ్మన్నాను. ఒకరినే చూచి ఆమెనే చేసుకోగలనన్నాను. నాకు కలలో చూపిన స్త్రీగా ప్రభువు స్థిరపర్చారు. ఒకసారి హిందూ న్యూస్ పేపరుకు జర్నలిస్టుగా ఉండే సేవకై లాడ్జిలో ప్రార్థించు చున్నారని తెలిసి ఆయనతో కలిసి 10 రోజులు ప్రార్థించాను. 2004లో ఒరిస్సా వెళ్తావని ప్రభువు చూపినట్లు నిశ్చయత తో ప్రార్థనాపూర్వకంగా ఒరిస్సా భార్యతో వెళ్ళిపోయాను.

నా అత్త మామలు నా ఉద్యోగం లెక్చరరుగా అల్లుడుగా అంగీకరించారు. సేవ మాటేమి అని కేసు పెట్టి బాధించారు. నా భార్య నాతో సహకరించి ఉన్న పాటున అన్ని వదులుకోని స్వల్పధనముతో బయలుదేరి చాలా కష్టాలు అనుభవించాము. మాకు భాష రాదు. నా అన్నవాళ్లు లేరు చెప్పులు కొనలేని స్థితి పేదరికం అనుభవించాము. నా భార్య గర్భవతిగా నుండగా తన బిడ్డ తాను మరణస్థితిగా మారుతుందనే భయం కల్గి యున్నానన్నది. అదుక్కొని అయినా భోజనం తెండి అని ఏడ్చింది. దేవుని ప్రార్థించాను. 14 గంటలు ప్రార్థించాను. అడ్డుకోలేనన్నాను. ఏ ఆధారము లేని వారామయ్యాము. బట్టలు దులిపి వేయగా ఒక్కరూపాయి దొరికింది. గంజి అన్నం పెట్టాను. ఇలాంటి బాధలు ఎదుర్కొన్నాను. మొదటి బిడ్డ పుట్టగానే నా భార్య అనారోగ్యముతో బాధపడింది. నా భార్య నాబిడ్డ స్థితి చూచి తిరిగి వెళ్లిపోదలచాను. 17 మంది దశమ భాగాలు పంపుతామని మర్చిపోయారు.

తెలుగు వారున్న ప్రాంతంలో ప్రార్థన ప్రారంభించాను. అక్కడ కనబడితే చంపుతామని బెదిరించారు. ప్రార్థన ద్వారా అవకాశమిస్తే ఈ దుస్థితి ఏమి అని ప్రార్థించాను. నన్ను బెదిరించిన వ్యక్తి మరణించగా అందరూ భయపడి నన్ను అంగీకరించారు. ఇల్లు లభించింది. యాకోబు ఒంటరిగా కట్టతో యొర్దాను దాటినట్లు నేను ఖాళీగా బైబిలు చాపతో వచ్చాను బిడ్డలను, సంఘాలను ఇచ్చారు. 2014 సంవత్సరంలో ఆంధ్రాలో కొన్ని జిల్లాలో టీ.వీ పరిచర్యనిచ్చారు. కొందరికి నా ఫోన్



నంబర్లు ప్రభువే చూపించగా నాకు కానుక పంపేవారు. దేవుడే 2013 సంవత్సరంలో ఉదయారాధన మాసపత్రికకై ప్రార్థించాను. ఉప్మా నెల రోజులుగా తిన్న దీన స్థితి ఉండేది. కంప్యూటర్ పని నాకు రాదు. నేర్చుకున్నాను ప్రాణ భయంతో ఉండేవారం. కంప్యూటర్ పార్టులు ఒక్కొకటి కొని 13 నెలలకు కంప్యూటర్ అందుకొని పని కొనసాగించాను. దేవునికే మహిమ కలుగు గాక.

ఒక రోజు కంప్యూటరు పనిలో కరెంట్ పోయింది. ఒక దూర ప్రాంతంలో వాక్య పరిచర్యకై నిర్ణయించాను. ఇల్లు అంత కాలిపోయింది చర్చికి సంబంధించిన వస్తువులు అన్ని 2013లో అక్టోబర్లో జరిగినది. అన్ని కోల్పోయాము. నా భార్య చాలా బాధ పడుతుంది. పిల్లలు చిన్నవారు ఆడుకుంటున్న స్థితి చూచి బాధపడ్డారు. నా భార్యను బిడ్డలను ఒకఇంటిలో పెట్టి సేవకు వెళ్లి పోయాను. ప్రభువా నీవే సందేశమివ్వాలని ప్రార్థించాను. కొండ ఎక్కే స్థితిలో బండి వెనుక ఎవరో కూర్చున్నారు. ఆ రాత్రి తేడాగా భావించి ప్రార్థించాను. ఆవ్యక్తి నా భుజముపై చేయి వేసాడు. ఈ ఏకాంత స్థితిలో సహాయపడమని యేసురక్తమే జయమన్నాను. షకినా మేఘము ఆవరించింది. ఇప్పటివరకు నీవు నన్ను నమ్మావు. నేను నిన్ను నమ్ముతున్నానన్న స్వరం విన్పించింది అనేక ప్రాంతాలలో పరిచర్య విజయవంతంగా కొనసాగుటకు 11 జిల్లాల్లో సభలు నిర్వహించగల్గాను.

ఆ సేవలో 8 మంది మిషనరీలయ్యారు. విశ్వాసులతో సేవలో నా నడిపింపులో ఎందరో బలపడ్డారు. ప్రార్థనద్వారా చిన్న స్థలము కొన్నాము. 18 లక్షల విలువగల స్థలము కొనుటకు దేవుడే కృప చూపారు. సేవ, సంఘము పరిచర్యలో కొనసాగాము. ఆ స్థలమును ఒక రౌడీ ఆక్రమించాడు. ప్రాణ భయం కల్గింది. 30 సంవత్సరాలు సేవలో మందిరం నిర్మాణం చేయుటకు ఏ విశ్వాసి అడుగు పెట్టని స్థలము చుట్టూ గోడలు కట్టాము. జీవితములో మా సంపదనంతా మంచాలు అమ్మి 2016లో భోజనం లేకుండా సేకరించిన స్థలము రౌడీ పరమయింది. మా కలలన్ని కరిగి పోవు సమయంలో రౌడీ 7 లక్షలు ఇస్తే స్థలమిస్తామన్నాడు. చాల వ్యతిరేకతలు ఎదుర్కొన్నాము 3 లక్షలిచ్చి ఆ స్థలం స్వాధీనం చేసికొన్నాము. మందిరం వద్ద ఇల్లు నిర్మించాలన్నారు.

నేడు 40 లక్షల విలువగా మారింది. నేడు మరి కొన్ని సంఘాలు నిర్మించాము మత్తయి 10:37 "తల్లినైన కుమారునైనా దూరం చేయకపోయినా పరిచర్యలో

ఆనందముందని తెలుసుకున్నాము. మొదటి క్రైస్తవ వివాహం జరిగించాము. మా పిల్లలను అనాధలన్నారు. తెలుగు, ఒరియా, హిందీ, ఇంగ్లీషు భాషలలో నాల్గు భాషలలో సేవ కొనసాగిస్తున్నాము నా తల్లి చాలా ఏడ్చింది. సేవపట్ల దూరమైయ్యామని వారి భాధ. దేవుడు వారికి దీర్ఘాయుష్షు ఇచ్చారు. దేవునికే మహిమకల్గు గాక, పాస్టరమ్మగారు ప్రార్థించి పంపారు. వారి బిడ్డలను నేను పెంచాను నేటికీ గతంలో పాస్టర్‌గారి కుటుంబం పట్ల అత్యధిక వాత్సల్యం కల్గి ఉన్నాను సేవ అనగా అరిగిపోవాలి, సుఖ దు:ఖాలు మనసులో ఉంచు కోరాదు. మిషనేరి పానార్పణముగా సమర్పించుకోవాలి. మా కుటుంబములో సమర్పణ ఉంది. దేవునికి పాత్రులుగా ఉంటూ సిలువనెత్తుకొని పాత్రులుగా కావాలి, నా సాక్ష్యం మీకు ఆదర్శం కావాలి, మాకై ప్రార్థించండి. ఆమెన్.



## 34. గొప్ప వంశంలో జన్మించి ఉన్నత విద్య డాక్టరు కోర్స్ ముగించగా సత్యాన్వేషణలో క్రీస్తు దర్శనంపొంది గొప్పసేవకు క్రీస్తు పిలువగా గొప్పగా సేవించి ఘన పరుచుచున్నాను.

**డాక్టరు వి. రవి, విజయవాడ / కేరళ**

**"పర్వతములు తొలగిపోయిననూ మెట్టలు తత్తరిల్లిననూ నా కృప నిన్ను విడిచిపోదు". – యెషయా 54:10**

**పరిచయము :**

ప్రభువు నామములో మీకు శుభములు. దేవుని మహాకృప వల్ల క్రీస్తును నమ్మిన విశ్వాసిని. మాది విజయవాడ గాని వరంగల్‌లో స్థిరపడ్డాము. నేను ఆర్.ఎస్.ఎస్ స్కూల్లో విద్యాభ్యాసము చేసాను. మేము పూజారుల వంశంలో జన్మించాము. అగ్రకులాచారాలలో గడిపాము. క్రీస్తు పట్ల సద్భావము లేని స్థితిలో నేను నాన్న తీవ్రంగా అయిష్టపడే వారము. సరస్వతి శిశుమందిరములో నాస్తిక భావాలూ నేర్పేవారు. క్రైస్తవులు స్నేహితులు లేరు. నేను మెడికల్ కాలేజీలో చదివే రోజులలో కూడా క్రైస్తవులతో ఉండరాదని నా భావం. మానాన్న గారి ఉద్దేశ్యం కూడా అదే భావంతో ఉండేవారు.



నాన్న గారు అన్నయ్య నేను పార్కుకు వెళ్లి ఉదయానే 1గంట యోగ చేసే వారం. మా బంధువులంతా పూజారి పనులు చేయగా అగ్రకులంలో జన్మించిన గర్వం మాలో ఉండేది. 18 పురాణాలన్నీ క్షుణ్ణంగా చదివాను. ఉపనిషత్తులు చదివాను. 10వ తరతికి చేరేసరికి పాపపు తలంపులు చూపులు క్రియలు ఆరంభమయ్యాయి. ఒక వైపు నిజదేవుని కనుగొనే సత్యాన్వేషణ ఆరంభమైంది ధ్యానానికి సంబంధించిన చదువు ఆరంభించాను. శరీర కోరికలకు విడుదల పొందలేదు. పుస్తక శాలలో బైబులు వాక్యాలున్న ఒక యోగి జీవిత చరిత్ర చదివాను. నా స్నేహితునితో క్రీస్తును ఎట్లు నమ్మగలవని వాదించాను. క్రైస్తవ జీవితం పవిత్ర జీవితము ఇస్తుంది. నేను సవాలు చేశాను సరిగ్గా ఒక సంవత్సరములో ఎట్టైనా నిజదేవునిని అన్వేషించి నీకు కనబర్చగలనని క్రైస్తవ విశ్వాసి నా స్నేహితునితో చెప్పాను.

నా చదువు డాక్టరుగా మూడవ సంవత్సరంలో ప్రవేశించాను. ప్రతి రాత్రి 2 లేదా 3 గంటలు మెలుకువగా నుండి దేవునిని కనుగొనదలిచాను నా స్నేహితుడు

నన్ను ప్రశ్నించాడు. నీలో పవిత్రమగు ఆలోచనలు కల్గాయా అని అడిగాడు. అదే రోజుల్లో గ్రేహం స్టెయిన్స్‌గారు చిన్న బిడ్డలతో ఒరిస్సాలో కాల్చబడుట వార్త విని ఏడ్చాను. ఎందుకిట్లు జరిగింది, అదృశ్య దేవునికి ప్రార్థించాను. నిన్ను నీవు కనపర్చుకో, నాకు ఒత్తిడి భరించరానిదిగా ఉందని తలంచుకున్నాను. సరిగా ఉదయము 3 గం॥ సమయంలో ఒక మెల్లని స్వరం విన్పించింది. నాకు జంధ్యముండేది. బాబు, నీకున్న జంధ్యం తీసి వేస్తే నేను నీతో మాట్లాడగలనన్నారు. వెంటనే నా గదికి వచ్చి లైటు వేసికొని ఒక మూలా కూర్చున్నాను నీవెవరివో నాకు తెల్పు నాపై ఏ దుష్టశక్తి ప్రభావము రానీయకు అన్నాను. గతంలో ఎవరితో నన్నా మాట్లాడివుంటే నాతో కూడా మాట్లాడు. పక్షపాతిగా కాక ఉదారతతో మాట్లాడు ప్రభు అన్నాను.

నా స్నేహితుడు ఒక గ్రామానికి నన్ను తీసుకొని వెళ్ళాడు. ఒక చెట్టు కింద కూర్చొని 3 రోజులుగా ప్రార్థిస్తూ, నీవెవరివో నాకు తెలపండి అని అడిగాను. రెండవరోజు దేవుని ఆత్మ బలంగా నాపై ఆవరించింది నేను పాపిని. నా పాపం నీకు నాకు మధ్య రానీయకండి అని 14 గంటలు భారంతో దుఃఖంతో పశ్చాత్తాపపడ్డాను. ఆ తర్వాత నా ఆత్మ పరలోకానికి కొనిపోబడింది. ప్రభు యేసు క్రీస్తు దివ్యదర్శనము కల్గింది. హల్లేలూయ క్రీస్తు చేతులలో గాయాలు చూపారు. క్రీస్తు సజీవుడని గ్రహించాను. నా కొరకై ఈ చేతులలో గాయాలు భరించానన్నారు. ఆ రోజు నుండి నా ఆలోచన దృక్పథం మారింది. పరమానందభరితుడనై నా తల్లిదండ్రులతో చెప్పాను. యేసును చూచానన్న సత్యము వారు గ్రహించుకోలేకపోయారు. మెంటల్‌గా నేను కలవరములో నున్నాను. ఏదో షాక్ ట్రీట్మెంట్ జరిగిందని నమ్మారు. ఎం.ఇ.ఎఫ్‌లో సేవకునిగా నిశ్చయించు కొన్నాను.

20 నుండి 25 రోజుల్లో మార్పు వచ్చిందని నమ్మారు. ప్రభువు తన సేవకు పిలిచారు. కాశ్మీరులో సేవచేయుటకు నిర్ణయించుకున్నాను. ప్రతి రోజు దేవుని చిత్తము గ్రహించుటకై ప్రార్థించేవాడిని. చెడు తలంపులు తీసివేసి పరిశుద్ధత కొరకు ప్రార్థించాను. వాచ్‌మెన్ గారి పుస్తకము చదివాను. నా జీవితంలో చాలా మార్పులు తెచ్చారు. ఆయన స్వరం విన్పించేది. నార్మల్ క్రిస్టియన్ లైఫ్ పుస్తకము చదువు అవకాశం కల్గింది. ఒక రోజు నిద్రలో దూత కన్పించి, నీలో క్రీస్తు జీవిస్తున్నాడు. నీజీవితం మారింది అని తెల్పింది చెడు ఆలోచనల నుండి విడిపించారు. నా పై విరోధముగా దుష్ప్రచారంగా వ్యతి రేకులయ్యారు చాలా ఏడ్చి ప్రార్థించాను. నాతో నీవు నడవాలంటే నీవు వారిని పూర్తిగా క్షమించాలని తెల్పారు. వారి బలహీనతలు, సమస్యలతో సహా అతి కష్టముగా ప్రార్థించి ఆయన చెప్పినట్లుగా క్షమించగల్గాను.



మూడు రోజులలో ఒక ఉత్తరము వచ్చింది మరణము తప్పదని విరోధులు బెదిరించగా ప్రార్థించాను 3 రోజులు కాశ్మీరులో ఉండే కృపనిచ్చారు. ఆ తర్వాత ప్రభువు కేరళ వెళ్లమన్నారు. ఒక చర్చికి పాస్టరుగా నియమించారు. సభ్యులను మిషనరీలుగా తీర్పునిచ్చి పంపేవారము. మేము మా కుటుంబంతో వెస్ట్ బెంగాల్‌లో సేవ ఆరంభించాము. ఐదు గ్రామాలలో సేవ ఆరంభించాము మెడికల్ సేవ కూడా కొనసాగించాను 700 నుండి 800మంది కోవిడ్ రోగులకు వైద్యం చేస్తూ 1000 మందికి రేషన్ అందిస్తూ రోగుల బంధువులను నెల రోజులు పోషించాము, దేవుడే వనరులు పంపించేవారు స్థానిక పాస్టర్లు చదువు సరిలేనందున వ్యవసాయంతో సహాయపడ్డాము వారి డబ్బులతో సేవ చేయాలని ఆధారపడి బ్రతుకరాదని నేర్పించాము. పందుల పెంపకము ప్రోత్సహించి ఆర్థికంగా సహాయపడ్డాము.

దేవుడు చూపిన దిశలో బైబిలు స్కూలు లీడర్షిప్ ట్రైనింగు ఆరంభించాము. దేవుని స్వరం వినుట దేవుని చిత్తము తెలుసుకొనుటకు మేలుకోవాలని నేర్పించాము. చాలామంది పాస్టర్లు మాకు నేర్పించండి అన్నారు. 50మందికి నేర్పించి సహాయ పడుచున్నాను ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్నాము. కేరళలో నెలకు 2 1/2 లక్షల నెలకు జీతము వదులుకొని నేడు 8రోజులు ఎన్నో పనులు చేస్తూ వ్యవసాయం చేస్తూ కోళ్లు పెంచుతూ పని చేసి సొమ్ము పొందుట నేర్పించాము. చాలా అద్భుతాలు చేసి చూపించారు. నా అకౌంటులో 30 వేలు పూర్తిగా ఒక విశ్వాసికి వెహికిల్ కొనుటకు సహాయపడ్డాను. నా దగ్గర సొమ్ము లేనపుడు ఎవరికో ప్రేరణ ఇచ్చి డబ్బు జమచేస్తూ అద్భుతం చేసారు. ఎంతోమందికి ఎన్నో అవసరతలున్నాయి ఆదివాసి వారికి డబ్బు ఉండేది కాదు. వైద్య చికిత్సకు చాలా డబ్బు చెల్లించ వలసివచ్చేది.

వైద్య పరీక్షలకై 300రూ డబ్బులుండినా వారినుండి తీసికొని పెద్ద వారికి తక్కువ సొమ్ము తీసికొని వైద్యం చేస్తున్నాను. నేపాల్ బార్డరు ప్రాంతంలో చెప్పలేని వ్యభిచార పాపం జరుగుట గమనించాను. పిల్లలను అమ్మివేసేవారు మేము పని చేస్తూ ఆడపిల్లలను రక్షించి తిరిగి వారి హృదయాలు కృంగివుండగా కౌన్సలింగ్ ఇచ్చి ప్రార్థించి ఆదరిస్తాము. చాలామంది డ్రగ్స్ త్రాగేవారు, 600 మంది డ్రగ్స్ నుండి విడుదల పొంది సరియగు జీవితాన్ని స్థిరపర్చు పరిచర్య చేయగల్గుతున్నాము. ప్రతి సభలో విశ్వాసి సేవలో మిషనరీగా ఆత్మీయ జాలరి కావాలని నేర్పుచున్నాము. ఈ సాక్ష్యం ద్వారా మీరు. మమ్ములను దర్శించి అవసరాలు గుర్తించి ప్రేరణ ఇస్తే సేవకు రావచ్చు. ప్రభువు మమ్ములను దీవించునట్లు ప్రార్థించండి. ఆమెన్.

## 35. అయ్యర్ కుటుంబంలో పూజారి కుటుంబంలో జన్మించి క్రైస్తవులను హింసించిన నన్ను క్రీస్తు రక్షించి ఆత్మల జాలరిగా నిలబెట్టి మహిమ పొందుచున్నారు.

బ్రదర్ ఆనంద్ ప్రభుదాస్ గారు
హెబ్రోను విశ్వాసి, జబల్‌పూర్

**“నీ భారము యెహోవామీద మోపుము”. – కీర్తనలు 22:8**

**పరిచయము :**

ప్రభువు దయ అందరికి ఉండుగాక. నా ఈ సాక్ష్యం ప్రచురించు అవకాశమిచ్చిన దేవునికే కృతజ్ఞతలు.మేము కేరళా ప్రాంతమునకు చెందిన పూజారి వంశంలో అయ్యర్ కోవకు చెందిన వారము. బాల్యము నుండి తక్కువ కులస్థులని క్రైస్తవులను, ముస్లింవారిని కొట్టి హింసించే వారము. నా చేతులతో ఎన్నో పాపాలు చేశాను. తెలుగు వ్యక్తిని కాను. అవసరము లేని బిడ్డను యోహాను 5:31 నన్ను గురించి నేను సాక్ష్యం చెప్పిన యెడల నా సాక్ష్యము సత్యము కాదు. మా పూర్వీకులు దేవాలయాలలో పూజారిపని చేస్తూ ఉండేవారు. 1947లో సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగిగా ముంబయి చేరాము. తాతగారు హొటలు నిర్వహించేవారు. నలుగురు తర్వాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అమ్మ చేయించుకున్నారు. మా పెద్ద అన్నయ్యకు వ్యాధి వల్ల మరణం సంభవించింది.



కామెర్ల వ్యాధి వల్ల అన్నయ్య చనిపోయారు. చాల వేదనలో నుండేవారము. ఆపరేషన్ అపజయం కారణంగా మరలా తల్లి గర్భవతి అయినందున బలహీన స్థితిలో భార్యను రక్షించమనగా ఏడవ నెలలో 5వ బిడ్డగా అక్కరలేని బిడ్డగా ఆపరేషన్ ద్వారా పూర్తిగా రూపం ఏర్పడనందున ఇంక్యుబేటర్లో రెండు నెలలుంచారు. బ్రతికినను అంగవైకల్యము సంభవించునన్నారు. తెలియని రీతిగా దేవుడు నన్ను గుర్తుంచు కొన్నారు బ్రతికించారు. తల్లిలో పాలు లేనందున మరొక తల్లి వద్ద పాలు పట్టించేవారు. తల్లులు దాతలై నన్ను పోషించారు. నాకు ఇద్దరు అక్కలు ఇప్పటికి క్రీస్తును నమ్మలేదు. క్రైస్తవురాలి పాలు త్రాగి క్రీస్తును నమ్మాను. ఆ తల్లి నా కొరకు ప్రార్ధించుచు నా రక్షణకై ప్రార్ధించి ఉండవచ్చునని నేను తలంచేవాడిని. అద్భుతంగా దేవుడు బ్రతికించారు. బ్రహ్మచారిగా పూజలు చేయు వ్యక్తిగా ప్రతిష్టించి జంధ్యము వేయించారు. మంచి



వ్యక్తిగా జీవించాలని అందరూ కోరగా నేను అంతగా చెడు జీవితం జీవించసాగాను. నేను 7వ తరగతి నుండి 10 వ తరగతి వచ్చే సరికి ముంబాయి సంస్కృతి ద్వారా సిగిరెట్లు త్రాగుడు అలవాటయింది.

అంటరానివారిని బాధించుచు వారితో స్నేహము చేయక కులమును బట్టి స్నేహంగా గడిపేవారము. పూజలు బాగా చేసేవాడిని. నేను ఇంటింటికి వెళ్లి మంత్రాలు చెప్పగా పెద్దలంతా మాకు నమస్కరించి బహుమతులిచ్చేవారు. గర్వం అధికమైంది అయ్యవార్లంతా అతి జ్ఞానంతో ఉండేవారు, నేను అపజయం పాలయ్యాను. నా యింటివారంతా విద్యావంతులుగా ఉండేవారు. నేను మారాలని చాల ప్రయత్నించారు. మేమంతా శివ సేనలో సభ్యులుగా నుండగా అంటరానివారు అంబేద్కర్ పార్టీలో ఉండేవారు. గురువులు మాకు చెడు నేర్పేవారు. హిందువులు మన దేశంలో ఉండాలని కోరేవారము. గిద్యోను సంస్థవారు బైబిలు పరమైన కరపత్రాలు బైబిళ్లు పంచగా అవి చింపివేసే వారము. బ్రిటీషువారు క్రైస్తవులు దేశాన్ని దోచుకున్నారని దురభిమాన భావన ఉండేది. పోలీసువారు మమ్ములను శిక్షకు గురి చేయరు ఎందువలన అంటే శివసేవ అంటే చాలా భయపడేవారు. మహారాష్ట్రలో శివాజీకి చెందినవారంగా భావించేవారం.

చివరకు ఇంటరు పాసయ్యాను. డాక్టరు చదివిన తాతగారి వలెనే నన్ను డాక్టరు చేయాలని నాన్న చాలా ఆశించారు. డాక్టరు కోర్సుకు చేరాలంటే స్థలముండాలి అది తప్పు పద్ధతిలో నాన్న సీటు తెప్పించదలచిననూ కుదరలేదు. కనీసం ఇంజినీరు కాలేజీలో చేర్పించారు. ఇంటినుండి దూరమయ్యాను. నాన్న చాల కోపిష్టిగా ఉండేవారు. మా నాన్న ప్రేమించి సరిచేయదలచి గద్దించేవారు అని ఆ రోజుల్లో గ్రహించలేదు. ఇంజినీరింగ్ ఒక సంవత్సరం పరవాలేదు, 1991లో రెండవ సంవత్సరంలో ఫెయిల్ అయ్యాను. డబ్బులకై నాన్నను విసిగించేవాడిని బ్లాక్లిస్టు బిడ్డగా పిలిచేవారు. నాన్న కారు ప్రయాణంలో ప్రమాదానికి గురైయ్యారు. తలకు దెబ్బ తగిలి రక్తము కారింది. 1991 నవంబర్ లో తలలో రక్తం గడ్డ కట్టింది. ఆ రోజుల్లో రాజకీయంగా కొందరితో చేరి హింస కొనసాగించాను. ఆ రోజుల్లో నాన్నకు అనారోగ్యం కారణాన అమ్మ నన్ను పిలిపించింది. నాన్న చనిపోతే ఆస్తిని నా వాటా పొందగలనని ఆలోచించాను.

25 లక్షల ఆస్తి లభించగలదని ఆశించేవాడిని. రాత్రి వేళ త్రాగి నాన్న దగ్గర ఉంటూ మందులు కొని తెచ్చేవాడిని. నాన్న రాత్రివేళ అరిచేవారు. ఆనంద్ నన్ను

రక్షించు అనేవారు. నాన్న నరకానికి వెళ్లగలడని తలంచేవాడిని. మానవుడు చనిపోతే ఎక్కడికి వెళ్తాడు? అనే సత్యాన్వేషణ గూర్చి ఆలోచిస్తూ మా మతగ్రంధాలన్నీ చదివి సరియైన మార్గం ఏమై యుంటుందో చదువుటకు ఆరంభించాను. ఉపవాసముండి ఉపనిషత్తులలో ప్రార్ధన చదవగా ఒక ఒడ్డునుండి మరొక మార్గమునకు చేర్చగలడని చదివాను. గురువుగారికి ఉత్తరము వ్రాసి సత్యము వివరించమన్నాను. మురుగన్, సుబ్రమణ్యస్వామి అని ఫలాని ప్రాంతము వెళ్లమన్నారు. అక్కడ అత్తయ్య ఉండేవారు. అక్కడ పెద్ద హోటలు ఉండేది. ఆనంద భవన్ వెళ్లి ఉచితంగా ఉంటూ పూజలు చేసేవారము. బ్రహ్మచారులే వెళ్ళవలసిన షరతు ఉంది.

నా దురలవాట్లకు అందరిని కొట్టేవాడిని. అమ్మ డబ్బు ఇచ్చింది గనుక కొట్టేవాడిని కాదు. చాల త్రాగుడుకు అలవాటయ్యాను. నాన్న కోమాలో ఉంటూ చాల బలహీనస్థితికి చేరాడు. నాన్న చనిపోతే నరకమే గతి అని భయపడేవాడిని. నాకు శత్రువులుండేవారు. నాన్న ఆసుపత్రిలో ఉండగా బల్లపై ఒక క్రైస్తవుల కరపత్రము కన్పించింది. అంటరాని వారిదని చించి పడవేసాను. ఆ తరువాత నాలో మత్తు పోయిన తర్వాత ఆ కాగితాన్ని సరి చేసి చదివాను క్రీస్తు పుట్టుక, జీవితం గురించి వివరించారు. "నీవు నిజముగా క్రీస్తును విశ్వసిస్తే నరకము నుండి విడిపించగలరు" అన్న మాటను చదివాను. నేను అగ్రజాతీయుడను చర్చికి వెళ్లరాదని తలంచాను. మరొక రోజు రోడ్డుపై బ్యానర్ చూచాను జీవ జలముల కూటము అని వ్రాయబడింది నాకు వెళ్లాలని ఎవరో అదృశ్య శక్తి నడిపించింది.

నా అంగీపై పులి బొమ్మ ఉండేది. ఆ మీటింగుకు వెళ్లగా పాటలుపాడు ప్రజలను చూచాను. ఏ బొమ్మలేదు. నీవు దేవుని స్వరము ఈ రోజువింటే నీ హృదయాన్ని కఠిన పరుచుకోవద్దు. ఆయనను అంగీకరించు అని వ్రాయబడింది ఆ బోధకుడు మూడు మాటలు చెప్పాడు. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు అని చెప్పి యోహాను 3:16లో వాక్యము వివరించాడు. యేసు నీ పాపముల నిమిత్తము సిలువ శ్రమలు సహించి నిన్ను రక్షించాడు. ఆయన రక్తము ద్వారా పాపక్షమాపణ లభిస్తుంది అని చాల విషయాలు వివరించారు. యేసును అంగీకరించి పాపక్షమాపణ ఇప్పుడే పొందగలవని స్పష్టంగా చెప్పగా నమ్మి దుఃఖంతో ప్రార్ధించాను. నా రుద్రాక్షమాలలు, జంధ్యము, సిగరెట్టు అన్నీ పడవేసాను. 1992లో చెప్పశక్యము గాని గొప్ప ఆనందంలో పరవశం పొందాను. ఇదే మారు మనస్సు అనుభవం అన్నారు. నేను క్రీస్తు బిడ్డగా మారాను.

**క్రీస్తుతో నూతన జీవితము :**

అద్భుతమైన శాంతి సమాధానమును పొందినరోజు నేను మరువలేను. పాపం



పట్ల అసహ్యత కల్గినరోజు, స్వేచ్ఛను పొందిన ఆ దినము 2 ఏప్రిల్ 1992 రోజు నా రక్షణ దినము. నాన్న కోమాలోనుండగా నెహేమ్యా దానియేలు గ్రంధం చదివినపుడు దేవుడు పితరుల పాపములన్ని ఒప్పుకోమ్మన్నారు. దైవజనుడు నేర్పినట్లు ప్రార్ధన రాని నేను ప్రార్ధించాను. 23 రోజులకు మా నాన్న మరణించారు. ఆ తర్వాత 6 నెలలుగా విభిన్న సంఘటనలు దర్శించాను కాస్త కలవరం చెందాను, విశ్వవాణి ఫ్యామిలి రేడియో, కొన్ని రేడియో ప్రోగ్రాముల ద్వారా దైవవాక్య సందేశాలను ఆసక్తితో వినుటద్వారా ఆత్మీయ విజ్ఞానాన్ని పొందాను, వీటి గూర్చి నేటికి కృతజ్ఞతతో ప్రార్ధిస్తూనే ఉన్నాను. గుంటూరులో నా సీనియర్ సలోమి అక్కయ్య నన్ను హెబ్రోను సహవాసమునకు నడిపించింది. నేను ఆటోరిక్షా నడుపుతూ అవసరాలు తీర్చుకుంటూ కరపత్రాలు పంచుతూ ఉండేవాడిని అశోకాశర్మ, సలోమక్క హెబ్రోను సహవాసంలో చాల విశ్వాసంతో జీవించారు.

ఆ తర్వాత నీటి బాప్తీస్మముకై సిద్ధపడ్డాను నవంబరు 1992లో పరిచయం అయిన సలోమి నాకు ఆత్మీయ సోదరిగా నడిపించింది. సత్యమైన వాక్య బోధన గ్రహించగల్గాను. 1993లో 29 మే నెలలో బాప్తిస్మం తీసుకున్నాను. గోఖలే అన్న విశ్వనాథ్ అనంత నారాయణ శర్మ, ఆనంద అయ్యర్ పేరును బాప్తిస్మంలో ఆనంద్ ప్రభుదాస్ పేర్చిచ్చారు. నేను ఫెయిల్ అయిన తరగతులలో ఉత్తీర్ణత పొందాను. యూత్‌క్యాంపులోనే క్రొత్త అనుభవం తలపై చేయివుంచి ప్రార్ధించారు. నీవు నన్ను ప్రేమిస్తే నీవు నన్ను సేవించాలి అని బైబిలు చదివి గంటల కొద్దీ ప్రార్ధించుటకు ఇష్టపడేవాడిని. మాకు ఆవులుండేవి. ఆవు మూత్రాన్ని తీర్ధమువలె త్రాగి తలపై వేసికొనేవాడిని. మేమున్న మందిరము పైన బొంగులు, తడికలు వేసి నేల పేడతో అలుకుటకు నేను ఇష్టపడేవాడిని. 1996లో కాలేజీలో ప్రథమస్థానం పొందాను. జూనియర్ లెక్చరరుగా పని చేయుచుండగా ప్రభువు నన్ను రెండు పడవలపై కాళ్ళు పెట్టరాదు నీవు డబ్బు సంపాదిస్తూ సేవచేయుట కాదు. నీవు నాకు కావాలని భక్తసింగుగారి సాక్ష్యం ద్వారా నాతో సూటిగా మాట్లాడారు.

**1997 జనవరిలో ప్రభువు వాగ్దానము :**

కీర్తనలు 37:34 వచనము ద్వారా మాట్లాడారు "నిశ్చయముగా నిన్ను పోషిస్తానన్నారు బాప్తిస్మంలో యోహాను 8:29 వాగ్దానమిచ్చారు.

నీవు నా దృష్టికి ప్రియుడవైనందున ఘనుడవైతివి నేను నిన్ను ప్రేమించు

చున్నాను గనుక నీకు ప్రతిగా మనుష్యులను అప్పగించుచున్నాను నీ ప్రాణము నకు ప్రతిగా జనములను అప్పగించు చున్నాను. యెషయా 43:4

దేవుని సేవకు పూర్తిగా సమర్పించుకున్నాను వాక్యం చదివి ప్రార్థించాను 2అధ్యాయము 3సార్లు చదివాను దావీదు దేవునిని సంప్రదించిన రీతిని బట్టి హెబ్రోను వెళ్ళుము అన్న ఆజ్ఞను నమ్మి నేను హెబ్రోను వెళ్ళాను. అక్కడ ప్రముఖ దైవజనుడు కోషిగారు వాక్య పరిచర్య చేయుట విన్నాను. ఆయన వాక్యం సూటిగా నన్ను తాకింది. మత్తయి 11:29 అని చెప్పగా మీటింగు తర్వాత ఆయన కలిసి సంప్రదించి హెచ్చరికలు స్వీకరించాను.

కీర్తన 22:8లో పై వారికీ విధేయత చూపమని తెల్పారు 4 రోజులు హెబ్రోనులో గడిపాను. లూకా 19:34 ఆ గాడిదపిల్లను విప్పుచుండగా దాని యజమానులు మీరు గాడిద పిల్లను ఎందుకు విప్పుచున్నారని వారి నడిగిరి. అందుకు వారు ఇది ప్రభువునకు కావలసియున్నదనిరి. తరువాత వారు యేసునొద్దకు దానిని తోలుకొని వచ్చి, ఆ గాడిదపిల్ల మీద తమ బట్టలువేసి, యేసును దానిమీద ఎక్కించిరి.

అపో 9:15 అందుకు ప్రభువు నీవు వెళ్లుము, అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమై యున్నాడు

యోబు 23:12 ఆయన పెదవుల ఆజ్ఞను నేను విడిచి తిరుగలేదు. ఆయన నోటి మాట నా స్వాభిప్రాయం కంటే ఎక్కువగా ఎంచితిని. ప్రభువిచ్చిన వాక్యాలు దైవ జనునితో చెప్పగా నీవు వెనక్కు వెళ్ళు అన్నారు. నిజానికి కట్టు బట్టలతో వచ్చాను. డబ్బులు లేవు. ఒక సోదరుడు టికెట్టు కొనిపెట్టాడు మాయింటిలో ఉంటూ సమీప ప్రాంతాలలో ఒక నెలరోజులుగా సువార్త సేవలో లీనమయ్యాను. ఆ తర్వాత మీటింగులున్నాయని తెలిసి తిరిగి హెబ్రోను చేరాను. నేను పోస్టుకార్డు వ్రాసాను. నా కోసం ప్రార్థించండని తెల్పాను. దానియేలు గారి ఇంటిలోనే గడిపాను. గతంలో నా గదిలో గడిపిన పరిచయం ఉంది. నెహెమ్యా అంకులుగారు ఏలీయా గూర్చి బైబిలు స్టడీలో చెప్పారు. తిరిగి అగస్టీన్ గారు మరలా ప్రార్థించారు.

ఆత్మల భారము, సేవా భారము, సంఘ భారము గూర్చి భారంతో ప్రార్థించారు. 1997 ఫిబ్రవరి నుండి హెబ్రోనులో గొప్ప తర్ఫీదునిచ్చారు. బొగ్గుగా లోనికి వచ్చాను. వజ్రమువలె మెరుగుపెట్టి సిద్ధపర్చారు. ఎందరో దైవజనులు గొప్పగా ప్రార్థన నేర్పారు.



ఆఫీసులో ప్రవేశమివ్వలేదు. గర్వించిన స్థితిలో తగ్గింపు నేర్పారు. 1998లో అబ్రాహాముతో కలిసి సేవ చేసాను. ఆటోఛార్జి లేదు, సైకిలులో మూడు బస్తాల కూరగాయలు మోయవలసి వచ్చేది. అలసట తెలియలేదు ఉదయం మొదలు రాత్రి 10 గం॥ వరకు పని చేసాక 12 గంటల రాత్రి వేళా భక్త సింగ్ గారి గది సున్నం వేయాలనే వారు. లోబడుటకు 7వ నంబరు సభ్యులకు పరీక్షా సమయం అద్భుతంగా సువార్తతో కొనసాఇఁతీంచాను. ఇంజనీరు మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడనైన నేను ఎన్నో హీనమైన పరిచర్యలు చేస్తూ ఓర్పు నేర్చుకున్నాను.

1998 జనవరి 31వ తేదీ అగస్టీను అంకులు మరిద్దరు దైవజనులు నన్ను పిలిచి చాల విషయాలు ప్రశ్నించారు. నిన్ను ఒక సంవత్సరము చాలా శ్రద్ధగా పరీక్షించాము. రేపటి నుండి భక్త సింగ్ గారి పరిచర్యలో ఉండాలని పని ఇచ్చి ముగ్గురు ప్రార్థించారు. ఆరోజు నుండి దేవుని చిత్తంలో అద్భుతమైన మలుపు నిచ్చారు. సాక్ష్యము విషయములో ప్రార్థన విషయంలో చక్కని తర్ఫీదునిచ్చారు. ఆత్మీయమైన మెలుకువలనిచ్చారు. నాచేతులు గతంలో దేవుని బిడ్డలను కొట్టిన చేతులు, బైబిలు చింపివేసిన, క్రైస్తవులను బాధించిన చేతులు కేవలము పాపపు చేతులు, అయితే ఏరీతిగా అంత గొప్ప భక్తుని తాకగల అర్హతలేని వాడినని చాల భయపడి ప్రార్థించేవాడిని. అయినను ప్రభువే నడిపించారు.

ప్రభువా నాచేతులు శుద్ధి చేయమని 1998 నుండి 2000 సం॥ వరకు ముగ్గురము సేవ చేసిన తరువాత బెంగుళూరు సేవకై 2002లో ముగ్గురు తలపై చేతులుంచి ప్రార్థించారు. బెంగుళూరు నుండి మంగళూరు పంపారు. హెబ్రోనులో క్రిస్టఫర్ అంకుల్, ఫిలిప్ అంకుల్, అగస్టీను అంకుల్ ప్రార్థించారు. నాకు సంపత్ కుమారుని తోడుగా యిచ్చారు. 2003 మార్చిలో ఎస్తేరు అనే విశ్వాసితో హెబ్రోనులో వివాహం జరిగించారు. ఇద్దరు బిడ్డలనిచ్చారు. పెద్దబాబు హనోకు ఇంటరు పూర్తిచేసి ఇంజినీరింగ్ కోర్సుకై ఆశిస్తున్నాడు. చిన్నబాబు 7వ తరగతి చదువుచున్నాడు మధ్య ప్రదేశ్‌లో గొప్ప కూడికలు భక్త సింగు గారు నిర్వహించేవారు. జబల్‌పూర్‌లో గొప్ప పరిచర్య జరిగింది. నేను సేవలో జైలు పాలయ్యాను దేవుని పని జరగాలి ఆయన కొరకై సాక్షిగా సువార్త పని కొరకు ప్రార్థించండి. నా తల్లి సోదరీమణుల రక్షణకై ప్రార్థించండి. నా సాక్ష్యము మీకు స్ఫూర్తినివ్వాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

## 36. హిందూ సంప్రదాయాలు పాటిస్తూ బాల్యం గడిపినను తల్లి విశ్వాసి గనుక దైవజనుల ప్రవచనాల నెరవేర్పుతో గొప్ప విశ్వాసిగా క్రీస్తు నన్ను మార్చారు. అనేక విదేశాలలో సాక్షిగా నిలిపారు. యోగ్యుడైన విశ్వాసి భర్తతో క్రీస్తును సేవిస్తున్నాను.

**శ్రీమతి యోజనా రెడ్డి**
**గుంటూరు**

**"భూదిగంతముల వరకు నాకు సాక్షులై యుందురు". – అపో 1:8**

యోజనా రెడ్డి ఒక హిందూ కుటుంబంలో జన్మించింది. ఆశ్చర్యరీతిగా క్రీస్తు ఆమెను కనుగొని సంఘంలో క్వయర్ లీడర్‌గా నుంచారు. కాలేజీ లో లీడర్‌గా ఎన్నో కార్యక్రమాలు చేపట్టగా అసూయతో ఆమెను చర్చిలో అవమానపరిచారు. ప్రవచనాత్మకంగా ఆమె గొప్ప సాక్షిగా విదేశాలలో ఉంటుందని పాస్టరు ప్రవచించారు. అందరి నిరాదరణ ద్వారా ఆమెరికాలో ఉన్నత విద్యకై ఒంటరిగా ప్రయాణమై వెళ్ళగా దేవుడు తోడుగా ఉండి ఉన్నతంగా దీవించి ప్రవచనం ద్వారా లండన్‌లో యువకుడు ఆమెను తీసుకొని లండన్ వెళ్తాడని వివాహం ద్వారా ఘనమైన ఆత్మీయ అభిషేకంతో ఇద్దరు కలిసి సేవ చేస్తూ అనేకుల జీవితాల్లో ఉజ్జీవ జ్వాలలు రగిలిస్తున్నారు. భర్త జోసెఫ్ కొంకి గారికి గొప్ప సాక్ష్య జీవితముంది గొప్పరీతిగా వీరిని కల్పిన క్రీస్తు స్తుతి పాత్రుడు. వీరిసాక్ష్యాలు ఎందరినో మేల్కొల్పబడ్డాయి.



నేడు యోజన యునైటెడ్ కింగ్‌డమ్ ప్రాంతంలో చైర్ విమెన్‌గా ఉన్నారు. భర్త జోసెఫ్ కొంకి అంతర్జాతీయంగా ఉజ్జీవంతో సాక్షిగా ఆయా దేశాలలో సేవ చేయుచున్నారు. యోజన గొప్ప ఎవాంజలిస్టుగా ఆరాధన నడిపే ప్రేమికురాలిగా గీతరచయితగా నున్నారు. అతి తెలివైన యోజన రెండు మాస్టర్ డిగ్రీలు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలైంది క్లినికల్ సైకాలజీలో ఉత్తమ స్థానంతో పాటు వివాహము కుటుంబ సమస్యలకు థెరపీనిచ్చు డిగ్రీ పొందింది. అమెరికాలో లాస్ ఏంజెల్స్‌లో గల విశ్వవిద్యాలయంలో ప్రతిభ సాధించి భర్త జోసెఫ్‌తో పాటు సేవిస్తూ రేడియో, టీవీలలో, రక్షణ టీవీ, విజన్ టీవీ అన్ని దేశాలలో ఆమె పాటలు సుపరిచితురాలు నీకే నా ఆరాధన, వందనము, హిందీ, తెలుగులో గీతాలు రచించింది. భర్త జోసెఫ్ గొప్ప



ఆత్మాభిషేకము గల విశ్వాసి. ప్రభువు చిత్తంలో వారిని కలిపి అద్భుత సేవలను అందుకొను దేవునికే మహిమ కల్గును గాక.

**పరిచయము :**

ప్రభువు నామములో అందరికి శుభము లు. నేను హిందూ సంప్రదాయాలను గౌరవించే కుటుంబంలో జన్మించాను. నేను 15 సంవత్సరాలుగా పూజలు చేస్తూనే నా జీవితాన్ని కొనసాగించాను. నా తల్లిదండ్రులకు ప్రథమ సంతానము గా ధనమునకు చిహ్నమైన లక్ష్మి పుట్టిందని ప్రేమించేవారు. పండుగ సమయంలో మరింత శ్రద్ధగా పూజలు చేసేదానిని. నాన్నగారు చాల శ్రద్ధగా పూజలు చేస్తూ పుణ్యక్షేత్రాలకు తీసుకొని వెళ్లేవారు. నా తల్లి రహస్య క్రైస్తవురాలిగా నుంటూ నేను పుట్టక మునుపే క్రీస్తును నమ్మిన విశ్వాసిగా నాకు క్రీస్తును గూర్చి సువార్త చెప్పినను నేను నమ్మలేదు. హిందూ మతం గొప్పదని నమ్మాను.

నా విద్యాభ్యాసము నిమిత్తము క్రైస్తవ బోర్డింగు స్కూలులో ప్రవేశించాను. ఆ హాస్టల్లో ఎవరు నొసట బొట్టు పెట్టుకోరాదని, విగ్రహ పూజ నిషేధించేవారు. ప్రతి ఉదయము ప్రార్థనలలో పాల్గొనుట, పాటలు ఆరాధనలతో ఏకీభ వించవలసి వచ్చింది. ఒక సారి నా గది తాళం పోగొట్టుకున్నాను అది చాలా అవసరం గనుక అపుడు క్రీస్తును అడిగి చూద్దాం అన్న ఆలోచన కల్గింది "ప్రభువా, నీవే నిజమైన దేవుడవైతే నాకు ఆ తాళము చెవి దొరికే రీతిగా అనుగ్రహమివ్వండి అని మోకరించి ప్రార్థించాను. వెంటనే అద్భుతంగా ఒక అమ్మాయి తాళం చేతిలో పట్టుకొని వచ్చి యోజన, ఇది నీ తాళం చెవియేనా అని ప్రశ్నించింది. వెంటనే ఆకాశం వైపు తల ఎత్తి దేవుని స్తుతించాను. ఆ యేసు సమీపంగా ఉండి నా ప్రార్థన విన్నాడని నమ్మాను. దేవుడే మనకు సహాయం చేయుటకు సమీపించగలడు కూడా అని అర్థం చేసుకొన్నాను.

నేను 8 వ తరగతిలో స్కూలు విద్యార్థినులలో విహారయాత్ర కొడైకెనాల్ వెళ్లి కొన్ని రోజులు గడిపాము. మా ప్రాంతమంతా సునామి వల్ల మునిగిపోయినది. దేవుడు రక్షించగలడు దేవుడు మనతో ఆరంభించిన కార్యాన్ని ముగింపువరకు కొనసాగిస్తాడు.

**కాలేజి జీవితము :**

కాలేజి చదువులకై 15 కాలేజీలకు దరఖాస్తులు పంపాను ఒక క్రైస్తవ కళాశాలలో ప్రవేశము లభించింది. నీవు అక్కడ చదివినను క్రైస్తవులు చేయు ప్రార్థనలకు ఆచారాలకు

లొంగరాదన్నారు. నేను వెంటనే "డాడీ క్రైస్తవులన్న, వారి వేషధారణ జీవితమన్నా నాకు చాలా అసహ్యము అన్నాను. వారంతా చెప్పేది ఒక్కటైతే చేసేది మరొకటి అన్నాను. అనుకోని రీతిగా కాలేజీలో జాగ్రత్తగా గమనిస్తూ నా నమ్మకాన్ని కాపాడుకోగల్గాను. నాలో బాల్యం నుండి నాయకత్వ లక్షణాలుండుటనుబట్టి నన్ను తరగతి లీడరుగా ఎనుకొన్నారు.

ఒక సారి మూడు రోజుల మీటింగ్ జరిగింది. మొదట రెండు రోజులు ఆ కార్యక్రమాలు ఎక్కువ పాటలు, బోధలు చర్చనీయాంశాలు ఉండు ననిష్టపడలేదు గాని చివరిగా మూడవ రోజు నేను తప్పించుకోవాలని ఆ హాలులో కుర్చీల వెనుకగా దాక్కున్నాను. నామీదగా నీడ కన్పించగా మా ప్రిన్సిపాల్ గారు నీవు ముందుగా ఉండాలి కదా అన్నారు. సరిగ్గా 3 నిమిషాల ముందుగా నేను అసంకల్పితంగా మోకరిల్లాను. గతంలో నేనెపుడిలా చేయలేదు. ఉన్నతమైన ఇంటిలో పెరిగాను. నేను కన్నీరు కార్చుట కారంభించాను. ఆ క్షణంలో పొగల్లో నుండి ఒక ఆకారము కదులుచు కన్పించింది. నాకది ఊహ అని తలంచాను. చిరునవ్వుతో ఆ వ్యక్తి నా వైపు చూచారు. గతంలో నేను ఆరాధించిన విగ్రహాలలో ఒకరు మాత్రం కాదు. ఆయన యేసు క్రీస్తని గుర్తించాను నేను ఆయన కావాలని కోరలేదు ఆయననే నన్ను కోరుకున్నారు ఆయనే నన్ను వెదకి కనుగొన్నారు.

గతంలో వేలకొలది శక్తి లేని విగ్రహాలను పూజించి విసిగిపోయాను. సెలవులలో నేను ఇల్లు చేరాను. వంట గది వద్ద అన్నీ విగ్రహాలుంటాయి. నా గది మాత్రమే ఖాళీగా ఉంటుంది. నేనిక్కడ ఉండి ప్రార్ధన చేసినను నాన్న నన్ను కనిపెట్టేస్తారు గనక నేను రెస్టు రూమ్ వెళ్ళాను మోకరించాను ప్రార్ధించాను " ప్రభువా, నేనీ స్థితిలో ఏమి చేయుటకు తోచదు నేనేమయిపోతానో తెలియదు. నాకు తెలిసినదంత నేను నీకు పూర్తిగా సమర్పించుకోగలను. నా జీవితాన్ని నీవు తీసుకొని, నేనేమి చేయాలో నాకు తెలియజేయుము. నీచిత్తంలో నడిపించండి అని దీనంగా ప్రార్ధించాను మానాన్నను ఎదుర్కొనుటకు భయపడ్డాను. అమ్మతో నా నమ్మకాన్ని చెప్పగా, నా ప్రభువు నన్ను దర్శించారు అని చెప్పి నీవు చూపిన దేవునిని నేను కనుగొన్నానని తెల్పిన వెంటనే అమ్మ పరమానంద భరితురాలయింది.

ఒక రోజు నేను కాలేజీలో నుండగా నా తల్లి శుక్రవారం వేళ ప్రార్ధనా కూటమి ఉంది తప్పక క్లాసు పూర్తిచేసుకొని రా అని ఆహ్వానించింది. నేను వెళ్లే సరికి చాల ఆలస్యం అయినందున వెనుకగా కూర్చొన్నాను ప్రవచనాత్మక సందేశము



పొందుట. ఆ రోజు ఆత్మాభిషేకము గల దైవ జనుడు రోగులకై ప్రత్యేక ప్రార్ధనలు చేయసాగాడు. అయన నన్ను సమీపించి నా కళ్ళలోకి చూస్తూ "అమ్మ నీ కొరకు ప్రార్ధన చేయాలంటే ఏదైనా ప్రధానాంశమున్నదా? అని ప్రశ్నించారు. నా కేమి తెలియదన్నాను. "అమ్మ నీవు అభిషేకాన్ని పొందుకున్నావు. నీవు ఊహించని స్థలాల వద్దకు దేవుడు నిన్ను భవిష్యత్తులో తీసుకొని వెళ్లగలడు. నీ గొంతులో విస్ఫోట శక్తి ఉంటుంది. నీవు పాట పాడితే చనిపోయిన వారు లేస్తారు. నీ సేవలో ఎన్నో విడుదలలు సంభవిస్తాయి. నాకేమి అర్ధం కాలేదు. అభిషేకం అనగానే మా తల్లికి అర్ధమయింది.

నా గురించిన మాటలు నా తల్లి విని చాల సంతోషించింది. తర్వాత ఆదివారం కూడా నా తల్లి నన్ను చర్చికి రమ్మని తెల్పింది. ఒక ఆదివారం మాత్రమే మా నాన్న ఇంట్లో ఉండే రోజు. ఆయనకు తెలియక నేనెట్లా వెళ్లగలనో అర్ధం కాలేదు. వెంటనే రెస్ట్ రూముకు వెళ్ళి ఒంటరిగా మోకరించాను. నాకు చర్చికి వెళ్లాలని ఉంది. ఏరీతిగా డాడీకి కోపం రాకుండా వెళ్లగలనో దారి చూపండి. అని ప్రార్ధించాను. ఫ్రెండ్ ఇంటికిగాని, ఏదైనా దేవాలయమునకు గాని వెళ్తానని చెప్పి చర్చికి వెళ్ళుటకు నిర్ణయించుకున్నాను. నేను రక్షింపబడిన మొదటి ఆదివారం చర్చిలో అదే పాస్టర్ గారు నన్ను సమీపించారు.దేవుడు నిన్ను గూర్చి ఒక మాట చెప్పారమ్మ. నీవు పాటలు పాడి పదిమందిలో కలిసి కోయర్‌లో నుండమన్నారని తెల్పగా నా తల్లి ఆనందించింది. నాకు పాటలు రావు కదా.

ఇంగ్లీష్ అక్షరములో ఓవెల్స్ 5 ఉంటాయి. వీటిని పలుకుచు క్వయిర్లో నిలిచాను. మరల పాస్టర్ నన్ను కలిసి మాట్లాడారు. నన్ను ఆరాధన నడిపించాలన్నారు నాకు పాట పాడుట రాదు. 200 మందిని ఆరాధనకు నడిపించుటనాకు సాధ్యమా? భయపడ్డాను నా మైక్రోఫోన్ ఆపివేసాను. నేనేమిచేయలేనని తప్పించుకున్నాను జనాలు పెరిగారు. పాస్టర్ గారు మరల పిలిచి "అమ్మ యోజనా, నీకు చాల శ్రమలు సంభవించబోతున్నాయి అన్నారు. నేను అప్పటికి 15 సంవత్సరాల వయసులో నా కంటే పెద్దవారిని నడిపించుటను బట్టి అసూయతో చాల విమర్శించారు. పాస్టర్ గారు ఎన్ని విమర్శలు వచ్చినా నీ స్టేజి నుండి విడిచి వెళ్ళకు అని కూడా చెప్పారు వెంటనే నాపై వ్యతిరేకత ఆరంభమయి ఎందరో క్రైస్తవులుండగా ఒక హిందూ అమ్మాయి ఎలా నిలుస్తుంది? అన్నారు. నాకెక్కడ ఆదరణ లభించలేదు.

నా తండ్రి తల్లి కూడా ఆదరించలేని రీతిగా బాధలో నుండగా దైవ వాక్యం నన్ను ధైర్యపరచింది. దేవుని వాక్యం శక్తి గలది.

ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నాయొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగ జేతును. మత్తయి 11:28

దేవుడు వ్యక్తిగతంగా అందించిన అభిషేకానుభవం ఇతరులెవరూ గ్రహించలేక పోవచ్చును. నిన్ను సమర్థించక పోవచ్చును, ప్రోత్సహించలేరని అర్థం చేసుకోవాలి. నీకు నీవే భుజం తట్టుకొని ధైర్యంగా నిలబడాలి. నీ స్వంత పద్ధతిలో ధైర్యంగా ఉండాలి. పరులెవరు ఆదరించనపుడే, అందరూ తృణీకరించినపుడే నాలో అపార శక్తితో ఎదుర్కునే మొండి ధైర్యము కేవలము దేవుని నుండి మాత్రమే పొందగలము. నాకు బైబిలు జ్ఞానం లేదు, పాటలు రావు చర్చి వారెవరైనా నాకు నేర్పాలి కదా! వారి సహాయము పొందనాశించాను.

ప్రతి ఆదివారం చాల విమర్శలు ఎదురయ్యాయి కాలేజి బృందము అపహాస్యాలు బాధించాయి ఇవన్నీ ఎదుర్కొనుటకు ఎక్కడ నుండి సహాయం లేదు. చిన్న విషయంలో దేవుని నుండి బలము పొందుకోగలిగినచో అదే కొండంత ధైర్యము నిస్తుంది.

**కొత్త అనుభవం ద్వారా నాన్నతో విశ్వాసం పంచుకొనుట :**

ఒక క్రొత్త సంవత్సరము రోజు మా నాన్న హిందూ దేవాలయానికి నన్ను తీసుకొని వెళ్ళి పూజచేయించేవారు. ఆ దేవత అనుగ్రహము ఆ సంవత్సరమంతా వెంబడించాలని ఆశించేవారు. ఆ దర్శనమునకు నాన్న వెనుక నేను నిలబడ్డాను. నా వెనుక నున్న వ్యక్తి నన్ను చూచి, ఈ అమ్మాయి క్రైస్తవుల గుడిలో పాటలు పాడుతుంది కదా, ఈ విగ్రహాల మధ్య నిలిచిందేమిటి అని ప్రశ్నించుట విన్నాను చాల బాధ సిగ్గుతో తలవంచాను. నాన్నకు భయపడి వచ్చాను. దేవునికి అవమానం తెస్తున్నానని భావించాను. ఇక ధైర్యంగా నా విశ్వాసము గూర్చి నాన్నతో చెప్పాలి అని నిర్ణయించుకున్నాను.

నేను నమ్మిన దేవునిని అవమానపరుచుట కిష్టపడక మరలా ఒంటరిగా ప్రార్థించాను. "ప్రభూ, నేను ధైర్యంగా నిన్ను నమ్ముచున్నాననియు, ఇక ఎన్నటికి విగ్రహాల జోలికి పోనని చెప్పాలని ఉంది. నాకంతటి ధైర్యమియండి. సరియైన మాటలు ఇవ్వండి అని ఉపవాసంతో సిద్ధపడ్డాను, వెంటనే ధైర్యంగా చెప్పేసి నిలబడ్డాను, లోపల ప్రార్థిస్తూనే ఉన్నాను. సరే నిన్ను నా కుమార్తెగా స్వీకరిస్తాను అని తలంచవద్దు నీవు నా కుమార్తెవు కానేరవు. నీ సోదరుని ప్రభావం చేయకన్నారు. నా మనసులో



ఆనందం కల్గింది. పరిశుద్ధాత్మ నాకు స్వేచ్ఛ నిచ్చింది. నేను కాలేజి లీడర్‌గా ఉండేదాని. నా కాలేజికి వచ్చిన వారు ప్రముఖులు నా తలాంతును గుర్తించారు.

టీవీ ఆర్టిస్టులను,సినిమా ప్రముఖులను ఇంటర్వ్యూ చేయు భాద్యత నాకప్పగించారు మా ప్రిన్సిపాల్ గారు నన్ను అడిగారు. కాదనలేకపోయాను. నన్ను చూచి చర్చి సభ్యులలో ఒకరు పాస్టర్‌తో చెప్పారు. అది తప్పు అని తలంచి వెంటనే నేను చర్చిలో క్వయరులో లీడరుగా నుండగా నాపై అసూయతో నన్ను ఆ వేదిక నుండి దించాలని వివిధ రీతులుగా ప్రయత్నించారు. నేను చాలా ధైర్యంగా నిలిచాను. నన్ను ఇంటర్వ్యూ చేయు సమయంలో వీడియో తీసి పాస్టరుకు చూపించారు. ఆ తర్వాత రోజు ఫోన్ వచ్చింది ఆరాధన చేయు నా స్థానంలో మరొకరిని సిద్ధపరిచారు. నేనేమి చేయలేక థాంక్యూ చెప్పి నిష్క్రమించాను. నా జీవితం మరొక మలుపు తిరిగింది. ఆ రోజు బైబిలు తెరిచి ఉంది. రోజు బైబిలు చదువుకొనే నేను గుండెల నిండా బాధతో ప్రార్థించాను. ప్రభువా నేను నిన్ను రక్షింపమని అడిగానా, ఆరాధన లీడరుగా ఉంటానని అడిగానా? ఎందుకీ శ్రమలు ?

నీ సన్నిధికి చేరాను. నాపై చెడ్డ మాటలు పలికి నన్ను త్రోసి వేశారు. కారణమేమి? గతంలో "నీవు నేను చెప్పేవరకు స్టేజి వదలకు అన్న ప్రవచనం దీనిని బట్టి పాస్టరుకు ఉత్తరము వ్రాసాను. పెద్దల మాటలను బట్టి వద్దన్నను తిరిగి రమ్మన్నారు. నేను తోలు బొమ్మను కాను రానన్నాను. ఒకవేళ నేను పెండ్లి చేసుకొనుటకు ఆశించిన వారెందరో వచ్చారు. నాపై చెడు చెప్పగా వెను తిరిగారు. ఆ మాటలన్నీ విన్నాను. నాకు పెండ్లవుతుందా. అప్పటికి నాన్న నన్ను తృణీకరించారు. నాలో కృంగిపోయాను.

**నేను ఆత్మీయంగా దిగజారుట :**

ఆ తరువాత బైబిలు చదువుట ఆపాను. సహవాసం కోల్పోయాను. వెంటనే సైతాను నాపై ఆధిపత్యము వహించింది. నా జీవాన్ని తీసేసింది. నాకెట్టి భర్త కావాలో అని వ్రాసికొన్నాను వాట్సాప్ ద్వారా తెలియ జేసాను.

నాతో గతంలో చదివిన వ్యక్తి 7వ తరగతి చదివిన అబ్బాయి గురించి తెలియక పోయినా 7 రోజులలో పెండ్లి చేసుకుంటానన్నాడు. అన్నీ అబద్ధాలు చెప్పి నన్ను నమ్మించాడు. నేను అతనిని చూడలేదు బలహీనస్థితిలో అతనిని పొరపాటుగా నమ్మాను. యువతకు సలహా ఇదే ఇట్టి పొరపాట్లు చేయరాదు. 21 రోజులలో చూచుటకవకాశం కల్గింది. గతంలో నాన్న, చర్చి వెళ్ళవద్దని నన్ను తృణీకరించుటవల్ల

నేను ఊబిలో దిగిపోయాను. నన్ను చాలా నిర్బంధించుటకారంభించారు. సరిగ్గా మాట్లాడకపోతే నన్ను బాధించాడు. విదేశాల్లో ఉన్నానన్నాడు. బ్లాక్ మెయిల్ చేయసాగాడు. సరిగ్గా మాట్లాడకపోతే ఆత్మహత్య చేసుకోగలనని బెదిరించేవాడు.

నేను తల్లి దగ్గర చూచిన ఫొటోలో మొత్తం అబద్ధమే అన్ని వ్యతిరేకంగా ఉన్నాయి. ఇండియాలో అమ్మాయిలు స్వేచ్ఛగా మాట్లాడతాము. హిందూ వరుడు విగ్రహారాధన చేసే వ్యక్తిని పెండ్లి చేసుకోవాలన్నారు. నేను అతనికి ఫోను చేశాను ఏడ్చాను పెండ్లి చేసుకోనని భయపడి అబద్దాలు చెప్పానన్నాడు. నా హృదయములో కృంగిపోయాను. నేను అప్పటికే హయ్యర్ డిగ్రీ చేస్తున్నాను. రిసెర్చి పని ముగించ వలసి ఉండగా సౌమ్య అనే స్నేహితురాలితో నా రీసెర్చ్ ప్రోగ్రాములో నుండగా అర్జెంటుగా మాట్లాడాలన్నాడు. బెదిరించాడు. నేనా, నీ గ్రేడ్స్ అవసరమా అన్నాడు మధ్యరాత్రి వేళ నా స్నేహితురాల్ని పంపివేయుమన్నాడు. నేను మాట్లాడలేనన్నాను. అమానుష రీతిగా ప్రవర్తిస్తూ నేను ఆత్మ హత్య చేసుకొని నీవే కారణమని వ్రాస్తానన్నాడు. భయంతో ఏడ్చాను.

నాకు నా జీవితం వ్యర్ధమనిపించింది సౌమ్యతో చెప్పాను. నాకు చివరి రోజన్నాను. ఆమె చివరగా నా వస్త్రాలు గమనించి సౌమ్య నాతో ఒక మాట మాట్లాడలేదు. నా దగరకు వచ్చి నాతో మాట్లాడుటకు భయపడింది. నీకేమయింది గతంలో ఉన్న యోజనా లాగా లేవు. నీదేవుడేడి? నీ దేవునికి నీ జీవితమిచ్చి నీవు సేవ చేసావు కదా! నీ తల్లిదండ్రులు, స్నేహాలు వదిలి ఒక ఫూల్ కోసం మరణిస్తావా? అవివేకివి కావద్దు అమే మాట్లాడుతూ నన్ను పట్టుకొని ఊపేసింది నీవు యేసు అని పిలువు అని బలవంతం చేసింది. నీవు నీ విలువైన జీవితాన్ని సంతోషంగా స్వీకరించు ఆనందించు, వెంటనే యేసు అని అరిచాను ప్రార్ధించాను నీవే నన్ను రక్షించగలవు. నన్ను క్షమించు సహాయపడు అన్నాను నా స్నేహితురాలు సౌమ్య నా చేయి పట్టుకొన్నది. ఆ ప్రభువు దయవల్ల గతం లో శక్తి బలము నాలో నిండుకొన్నది.

నాకొక ఫోన్ వచ్చింది ఎక్కడున్నావు ప్రార్ధనకు వెళ్తున్నానన్నాను. నేను నీకు లెక్క చెప్పనవసరము లేదన్నాను.నేను ప్రార్ధనకు వెళ్ళాను ఎవరిని పట్టించుకోలేదు. 7 నెలలు యేసుకు దూరమయ్యాను. ఎంతో తపనతో దేవుని సన్నిధికి చేరాను. మరల ప్రవచనాత్మకంగా చెడు స్నేహంలో నలిగిపోతున్నావన్నారు ఇంటికి వెళ్ళగానే ఆ అబ్బాయి తల్లిదండ్రులు ఇంటికి వచ్చారు. నేను పూర్తిగా మౌనంగా బాధించి చేసిన భయంకర సంఘటలన్ని వివరించి ఇక వద్దన్నాను. ఎవరేమి తలచిన లెక్క



చేయను ధైర్యంగా నో అని చెప్పుట ధర్మము దేవుడు మనలో ఉంటే చాలు. నా పరిస్థితిలో ఇండియాలో నుండి విదేశాలకు వెళ్ళాలని ఆలోచించాను. అమెరికాలో ఇండియా నుండి ప్రవేశ పరీక్ష లేకుండా ప్రముఖ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయు అవకాశం దేవుడిచ్చారు.

**అమెరికా ప్రవేశం :** అమెరికాలో నాకెవరూ తెలియదు. విమానము దిగాను. దేవుడు నాలో ఉన్నాడు. నీచిత్తములో నీవు వెళ్ళమన్న స్థలానికి వెళ్తాను ప్రభువా అని తలచి కారు తీసుకొని ఒక హెూటల్లో చేరి దగ్గరున్న చర్చికి ఆదివారం వెళ్లగా, 7 నెలల తరువాత మరల చర్చిలోకి ప్రవేశించాను. చాల ఆనందించాను. మనసారా ఆరాధించాను. గతంలో వేదికపై ఉండి నా సర్వీసు ఇచ్చాను. కానీ ఇక్కడ కళ్ళు మూసుకొని దేవునికి కృతజ్ఞత తెలిపాను. ఎక్కడ ఆరాధిస్తున్నది కాదు ఎలా ఆరాధిస్తున్నావో అది ప్రాముఖ్యము. దేవునితో సంబంధము, అభిషేకము ద్వారా దేవుని తాజా ప్రేమను పొందాను.

**క్రొత్త జీవితము ఆరంభము :**

చాల క్రొత్త ప్రాంతాల నుండి ఆహ్వానాలు పొందాను. గతంలో ప్రపంచంలో నలుమూలలకు దేవుడు పంపుతాడు నీలో శక్తి ఉంది. అన్నీ భాషలలో పాటలు వ్రాయగల్గాను. సోషల్ మీడియాలో పాడిన పాటలు చాల ప్రసిద్ధి పొందాయి.

నీకే నా ఆరాధన నీకే నా ఆలాపన వందనం ప్రభు యేసునకే వందనమే పరిశుద్ధునికే వందనం దేవునికే ఇస్తాను. నా స్వంత పాట వ్రాసాను. నా సాక్ష్యం తీర్చే పాట రాసాను. తెలుగు ఆరాధన గొప్ప ప్రాంతాలలో ప్రదర్శించ గలిగాను. గతంలో నను వేదిక నుండి తొలగించారు. అమెరికాలో గొప్ప స్థలాల్లో ఘనత గుర్తింపు. నా తండ్రి చేతిలో నిబంధన చేసినా రీతి దీవించారు. నీకు దేవుని అభిషేకముంటే ఎవరు తాకలేరు. క్లినిక్‌లో సైకాలజిస్టుగా 97శాతం విజేతనయ్యాను 2018 లో గొప్ప వ్యక్తితో నా వివాహము దేవుడే జరిపించారు. ఎన్నో దేశాలు తిరిగి సాక్ష్యమిస్తూ నీవెవరివైన పాస్టర్‌వైన దేవునికే నీవు ఇవ్వడం ఆరంభిస్తే దేవుడు గొప్ప స్థితిలో నుంచి దీవిస్తారు.

నీవే ముందుగా దేవుని జీవాహారాన్ని భుజించి ఇతరులకు అందించు. ఫేస్ బుక్‌లో పెట్టిన విషయాలు నన్ను ప్రముఖ వ్యక్తిగా మార్చాయి. నా స్వరాన్ని అద్భుతంగా దీవించారు. విభిన్న ప్రాంతాల్లో సాక్షిగా జీవించాను. దేవునికే మహిమ కలగాలని

చక్కని గీతాన్నీ వ్రాసాను. నా ఒంటరి ప్రయాణంలో సహాయము చేసిన నా యేసుకు అభివందనం అని వ్రాసాను ఇండియన్ తెలుగు ఆరాధనలో నేను ఒకదాన్ని పాల్గొన్నాను. ఈ లోకం వేరు చేసిన దేవుని నిబంధన అనే భావంతో వ్రాసాను. జోసెఫ్ రాజు కొంకితో వివాహం జరిగింది. గొప్ప ప్రేమగల అత్త మామల్నిచ్చారు. లూయిరాజ్ అనే బాబునిచ్చారు. దేవుని సేవిస్తూ అనేకులకు ఆశీర్వాదకరంగా మార్చారు. నా జీవిత గాధ, నా అనుభవాలు ఎందరికో స్ఫూర్తినిస్తున్నాయి. ప్రోత్సహిస్తున్నాయి హిందువుగా పుట్టినను నన్ను వెదికి రక్షించి అవమానాల గుండా నడిపించి ప్రత్యేకించి మంచి జీవితాన్నిచ్చారు.

నా జీవితము మీకు ఆత్మీయమేలునివ్వాలని ప్రార్థిస్తూన్నాను. ఆమెన్

నా జీవితంలో నా ఇంట్లో నుండగా ఒక విశ్వాసి నా గూర్చి ప్రవచనము తెల్పింది. క్రీస్తును నమ్మిన విశ్వాసి లండన్ నుండి వచ్చి కోరి వివాహము చేసుకోగలనన్నది. నేను నమ్మలేదు శారావలె నవ్వాను. ఒక ఫోను వచ్చింది నా తల్లి నమ్మింది. అమెరికాలో మాస్టర్ చదువుతుండగా ఫిబ్రవరి వాలంటైన్ రోజు యవ్వనస్తులు గులాబీలు పంచుకొనుచుండగా నా కొరకు ఒక వ్యక్తిని చూపమని ప్రార్ధించాను ఫేస్‌బుక్‌లో సువార్త బోధించే వ్యక్తిగా పరిచయమయ్యారు. అభినందించాను. కృతజ్ఞత తెలిపారు. ఆరాధన చేస్తూ ఫోటో లు పంపారు ఇద్దరమూ ఒక చర్చిలో ఆరాధించు అవకాశము కల్గింది. ఆయన సాక్ష్యం తెలిపారు. ఫోనులో మాట్లాడగల్గాము పరిశు ద్ధాత్మ ద్వారా నీకు అతనే భర్త అన్నారు. స్వరంతో స్థిరపర్చారు. అతను కూడా పెండ్లి విషయం ప్రార్ధించాడు ఇద్దరికి దేవుడు బయలుపర్చారు దేవుని ఉద్ధేశ్యం తెలుసుకోవాలి అతను అమెరికాలో ఉండగా ఒక వారంలో వీసా వస్తే దేవుని చిత్తమని ప్రార్ధించాను. నా పట్ల ప్రవచనం నెరవేరింది. దేవుని ప్రేమించే వ్యక్తిని వివాహం చేసుకుంటే ఆ వివాహం ఆనందంగా మారుతుంది.

**జోసెఫ్ కొంకి, భర్త గారి సాక్ష్యము :**

లండన్‌లో ఉండి సేవార్థం ఇండియా వచ్చారు. నేను ప్రార్ధించానన్నారు.

**వారి మాటల్లో వివరణ :**

ప్రభువు నాతో చెప్పారు ప్రజలు దేవుని ప్రేమించే రీతిగా మార్చమన్నారు. నా వయస్సు 20 సంవత్సరాలు మాత్రమే మా నాన్నగారి పక్షంగా వంశపారంపర్య శాపాలున్నాయి. మొదటి బిడ్డ మరణిస్తారన్నారు. తాతల సోదరులకు మొదటి బిడ్డ



మరణించారు. మరణాల పరంపరగా ఉండేది. నా తల్లి గర్భవతి గా నుండగా నీకొక కొడుకు పుడతాడని చెప్పగా నా తల్లి చర్చిలో నిబంధన చేసుకొన్నది. నేను పుట్టి బ్రతికాను. మూడు తరాలతో అద్భుత బిడ్డగా పుట్టాను దేవునికే స్తుతి స్తోత్రము.

నీ దేవుడు నీ సమస్తం కంటే గొప్పవాడు చనిపోయిన వారిని లేపిన దేవుడు నిన్ను ఆదుకోగలరు. హైద్రాబాదులో జన్మించాను. మా కుటుంబమంతా లండన్లో స్థిరపడ్డాము. అక్కడే నా విద్యాభ్యాసం జరిగింది. 13వ సంవత్సరంలో హిప్పి సంగీతంకు ఆకర్షించబడ్డాను. డబ్బు ఎలా వస్తుంది. మనుషులనెలా చంపాలి అని వినేవాడిని. నా వయసు 15 వచ్చే సరికి వారివలె వస్త్రధారణతో ఉండేవాడిని. నేను లోకాశలతో నిండిపోయాను. అన్నీ సమృద్ధిగా ఉంటే గర్వం ఉండేది ఎవరి మాట వినేవాడిని కాదు అన్ని తెలిసిన వాడినని తలంచాను. నేను క్రైస్తవ కుటుంబంలో పుట్టాను అందరిని మోసం చేస్తూ జీవించాను నా తల్లిదండ్రులు నన్ను దేవునికి సమర్పించారని గ్రహించలేదు ఒక రోజు క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నాను.

ఒక అందమైన అమ్మాయి ఆరాధించుట చూచాను. నంబరు అడిగి తీసుకున్నాను. మాట్లాడుటలో నేర్పరిని. జనవరి 1 తారీకు ఆమెతో మాట్లాడాను. ఆమె క్రీస్తు తో పరిచయం చేసింది. గతంలో నేను ఎన్నడూ వినలేదు. క్రైస్తవం గూర్చిన వివరాలెన్నడు వినలేదు. నాకు చాల ఆసక్తి కల్గి జాగ్రత్తగా విని నమ్మాను. ఆమె నాకిష్టము గనుక ఆమె మాటలు వినాలనిపించింది. ఆమె బైబిలు వివరిస్తూ ప్రార్ధించుట నేర్పింది. ఆరాధిస్తున్న ఆ అమ్మాయిని చూస్తే విభిన్నంగా ఉండేది. డిసెంబర్ 25 నుండి జనవరి 1వ తేదీ ఆమె క్రీస్తును రక్షకునిగా అంగీకరించగా ఆమె మారింది. వేషధారణగా బ్రతికాను. ఆమెను ఆకర్షించుకోవాలని నటించాను. ఒక రోజు దర్శనాన్ని చూచాను. పరలోకం తెరువబడింది సింహాసనంలో ఉన్నాను. సూర్యునికన్నా 10 రేట్లు వెలుగులో ఒక వ్యక్తిని చూచాను.

సూర్యుని వెలుగు చూడలేము కదా ఆయన నన్ను సమీపించారు. ఆయన ఆకృతి చూడగా గాయాలు కన్పించాయి చేతులో గాయాల్ని బట్టి క్రీస్తు అని గుర్తించాను. నా తల జ్ఞానంతో తెలుసుకోగల్గాను. "నా కుమారుడా జోసెప్ నీకేమి కావాలి ?" నీవు పాపివి అనలేదు. దేవా అన్నాను ఎందరో దైవజనులను అడగవచ్చు నన్నెందుకు అడుగుచున్నావు ? దేవుని నుండి ఏదైనా కావాలంటే కొన్ని రోజులు ఉపవాసం ఉండి బిచ్చగాడిగా అడగలి కదా ఆయనే నన్ను అడుగుతున్నారేమి? నా చేతులో ఆదివారం బైబిలుండేది. 3 సార్లు క్రీస్తు నన్ను ప్రశ్నించారు. నేనింకా నిద్రలోనే ఉన్నాను. నాకు

కారు గాని డబ్బు గాని అడిగితే నాకు ఇచ్చేవారు. నేనేమి అడగలేదు. కానీ 3 విషయాలు ఆయనను అడిగాను.

నాకు నిన్ను ప్రేమించే హృదయం ఇవ్వండి, క్రొత్త హృదయం ఇవ్వండి నా హృదయమంతటితో ప్రేమించాలి. రెండోవదిగా నా మనస్సు నా సమస్తం నివ్వాలని ఉంది. సంపూర్ణ సమర్పణగా నీకివ్వాలి. మూడవదిగా పౌలువలె సేవ చేయాలి వెంటనే క్రీస్తు అది సమాప్తమయిందన్నారు. కల్వరిలో చెప్పిన మాట చెప్పారు.

Info@josephkonki.org www.josephkonki.org

నేను దేవుడు నాకై ఏర్పరచిన నా భార్య యోజనాను బట్టి దేవునిని స్తుతిస్తాను ఇద్దరమూ అనేక దేశాలలో అనేకుల మధ్య మంచి పాటలు సాక్షంతో దేవుని ఘనపర్చు చున్నాము. నా భార్య గీతరచయిత పాడగలదు. నా అభిషేక ప్రార్ధనలు స్వస్థత ఉజ్జీవమునిస్తున్నాయి యేసయ్యకే వేలాది స్తోత్రాలయ్యా సంతోషంతో పాడెదా కోట్లాది స్తోత్రాలు. ఆమెన్.





## 37. చదువు రాదు ఆస్తి లేదు, ఒంటరిగా బిడ్డను పోషిస్తూ బాధలో ఉండగా క్రీస్తును ప్రేమించే విశ్వాసుల సువార్త ద్వారా నేను క్రీస్తును నమ్మి సువార్త చేస్తూ దేవుని స్తుతిస్తు ఘనపరున్నాను.

**శ్రీమతి దానమ్మ, కంచుమర్రు**
**ఫోన్ నం. : 9701138935**

**“యెహోవా, ఇంతగా నీవు నన్ను హెచ్చించుటకు నేనెంతటివాడను, నా కుటుంబం ఏపాటిది? నీ ఆశీర్వాదం నొంది నా కుటుంబం నిత్యం ఆశీర్వదించబడును గాక”. – 2 సమూ 7:18**



యేసు ప్రభువు దివ్య నామములో మీకు వందనములు నా పేరు దానమ్మ నిరుపేదగా నా జీవితం కొనసాగించాను దేవుని నమ్మని రోజులలో హిందువుగానే జీవించాను. యేసు ప్రభువు గురించి మాకు తెలియదు. నాకు ప్రభువు అంటే ఇష్టముండేది కాదు. పూజలు చేయడానికి ఆసక్తి చూపలేదు. నా తల్లిదండ్రులు కూడా పేదవారే వ్యవసాయం చేసే వ్యక్తితో వివాహం జరిపించారు. ఇద్దరము కూలీ పని చేసేవారము. నా భర్తకు చాలా నీరసం వచ్చి బాధపడేవారు. స్నేహితులు క్రీస్తును నమ్ముకో అని తెలిపారు. క్రైస్తవులు ఆరాధించే మందిరానికి నడిపించారు. ముక్కామల సైమన్ గారు పాస్టరుగా ఉండేవారు. ఆయన యేసు నామంలో నూనె రాసి ప్రార్ధన చేసారు. ఆ తరువాత ఒక సంవత్సరం ఆరోగ్యంగా ఉన్నారు. మారుమనసు పొందుట సరిగా అర్ధం కాకపోయినా అందరు బాప్తిస్మం తీసుకుంటుండగా నేను తీసుకున్నాను. భర్త బాగుపడతారు అన్నారు గానీ నీరసంతోనే మరణించారు. అప్పటికీ నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఒక బాబు, ఇద్దరు అమ్మాయిలతో చాలా బాధపడ్డాను. ముగ్గురు పసి బిడ్డలు తినడానికి ఏమీ లేని స్థితిలో ఉండగా చర్చి పాస్టరు గారు మమ్ములను ఆదుకొని కడుపునింపేవారు. యేసు ప్రభువు బిడ్డలలో జాలి ప్రేమ, కనికరం చూచాను. కట్టుకొనుటకు రెండే చీరలు ఉండేవి. సంఘస్థులను అడిగి నా అవసరాలు తీర్చేవారు. వారు చూపిన ప్రేమకు మా ఊరి నుండి ముక్కామల చర్చికి వెళ్ళి ఆరాధనలో పాలు పొందేదాన్ని. నా కొడుకును పాలేరుగా ఆసామి వద్ద పని చేయుటకు అప్పగించాను. పని చేసే సమయంలో ఒక కూలీ నా కొడుకు చేతిపై గడ్డపలుగు వేయగా చాలా గాయపడ్డాడు. మూడు నెలలు ఆసుపత్రిలో ఉండి చికిత్స చేయించుకున్నాడు. సంఘంలో కొందరు డబ్బు సహాయం చేసారు. అందరి ప్రార్ధనల వల్ల కోలుకొని ఇల్లు చేరాడు. ప్రభువా

మాకే ఎందుకు కష్టాలు ని 7 రోజులు ఉపవాసముండి ప్రార్థించాను. నేను చదువుకోలేదు. వినుట వలన విశ్వాసం కలుగును అన్న మాటను బట్టి దేవుని మాటలు శ్రద్ధగా ఆలకించి అదే తలంచుకొని వాక్యం గుండెలో దాచుకునేదానను. బైబిలు కథలు వారి జీవితాలన్ని తెలుసుకునే దాన్ని గవ్వల పాలెం నుండి వెళ్ళి ముక్కామల మందిరంలో ఆత్మీయ పాఠాలు నేర్చుకున్నాను. నాకు సేవ చేసే పిలుపు లేదు.

నేను రక్త స్రావ రోగం వల్ల నీరసమయ్యాను ఎవరికీ చెప్పుకోలేక చాలా ఏడ్చి ప్రార్ధన చేసాను. దేవుడు నన్ను ప్రేమించి దయ చూపి దర్శనంలో కనిపించి మాట్లాడారు. దీనా భయపడవద్దు అని చెప్పి ముగ్గురు డాక్టర్లను వెంట తెచ్చారు. యేసు ప్రభువు చేయి నా కడుపుపై ఉంచారు. ఆపరేషన్ కలలో చేసారు. అయ్యా నేను నీ సేవ చేస్తాను పొలం పని మానుకుంటాను అని తీర్మానం చేసుకున్నాను. నాకు ప్రార్థనా అనుభవంతో పరిశుద్ధాత్మను ఇచ్చారు. భాషల వరం కూడా ఇచ్చారు. ఏమి చదువురాని నాకు ప్రవచనాలు చెప్పు వరం ఇచ్చారు. నన్ను చూచి చాలా హేళన చేసేవారు. సువార్తకు వెళ్ళి క్రీస్తు గురించి సాక్ష్యమిచ్చేదాన్ని. ఇల్లు గడువనందున పొలం పనికి వెళ్ళి డబ్బు సంపాదించేదాన్ని బియ్యం సరుకులు కొనేదాన్ని. నా చిన్న బిడ్డ పాలు తాగేది. ఒక రోజు అన్నం వండుచు ఉండగా అన్నం ఎగిరి పాప మీద పడగా కాలింది. చాలా దు:ఖపడి పశ్చాత్తాపంతో దేవుని దగ్గర ఒప్పుకున్నాను. ప్రభువా నీ సేవ చేస్తాను మరలా కూలీ పనికి వెళ్ళను క్షమించు నేను నీ గురించి నేర్చుకున్న సత్యాలు ప్రతి ఊరు తిరిగి ప్రకటిస్తాను. నా సువార్త సేవలో కొందరు కానుకలు ఇచ్చేవారు. దానితో ఇల్లు గడిపేదాన్ని. చాలా కష్టాలు వచ్చేవి. సైమన్ పాస్టరుగారు ఆర్థికంగా, తండ్రివలె ఆర్థికంగా, ఆత్మీయంగా ఆదుకొని సహాయం చేసేవారు. నన్ను ఎగతాళి చేసి హీనంగా చూచేవారిని పాస్టరుగారు గద్దించేవారు. దేవునిచే ఎన్నుకోబడ్డ ఆమెను మనం తృణీకరించరాదు. అలా చేస్తే తృణీకరించబడిన రాయి తలకు మూలరాయి అవుతుంది. అందరి కంటే ఆమెను హెచ్చించి దేవుని సేవలో వాడుకుంటారని నమ్మండి అని చేప్పేవారు. నన్ను కంచుమర్రు వెళ్ళమన్నాడు అక్కడే నివసించి సేవ చేస్తున్నాను. దేవుడు ఇల్లు దయచేసారు. పాపకు వివాహం చేసాను. నా అల్లుడు విజయ్ మంచి విశ్వాసి. వారితో అనేక గ్రామాలు వెళ్ళి సువార్త చాటాము. కొందరిని సమకూర్చి పాటలు పాడి ప్రవచనాలు బోధించేదాన్ని సేవ ఫలించింది. ఏమి రాని నన్ను సేవలో ఉంచారు. మా కొరకు సేవ పరిచర్య కొరకు ప్రార్థించండి. దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్.



## 38. హిందూ మతంలో జన్మించిననూ నా తల్లిదండ్రులు క్రీస్తు శక్తిని కనుగొను పరిస్థితులు ప్రభువే సమకూర్చారు. నన్ను క్రీస్తు సేవకై ప్రతిష్ఠించారు. దైవ పిలుపు ద్వారా సేవలో స్థిరపరచగా ఆత్మజాలరిగా రెండు సంఘాలను నడిపించి దేవుని సేవిస్తున్నాను

అల్లు సుజాత గారు
ఎలికెపాడు, షారోను పొలము మినిస్ట్రీస్ ప్రెసిడెంట్
ఫోన్ : 9705555724

"శక్తిచేతనైనను బలము చేతనైనను కాక నా ఆత్మ చేతనే ఇది జరుగును"
– జెకర్యా 4:6

**పరిచయం:**



ప్రభువునందు ప్రియ పాఠకులకు యేసుక్రీస్తు నామంలో శుభములు తెలియజేస్తూ, ఈ సం. 2015న ఈ విధముగా "షారోను పొలము" సంఘంలో దేవుడు చేసిన అదు&భత కార్యములను పంచుకోవడానికి ఈ కలుగును గాక ! మొదటిగా మా నాన్నగారయిన అల్లు ప్రకాశరావు గారు 1951సం. జూనస 10వ తారీఖున క్రిష్ణాజిల్లా తిరువూరు అనే ప్రాంతంలో అల్లు తిరుపతయ్యా అల్లు అపరాంజమ్మ గార్లకు పుట్టిన మొదటి కుమారుడు ఆ దినాలలో చదువుకుని తన మేనమామ అయిన పేరుమాళ్ళ రాములుగారి కుమార్తె అయిన పెరుమాళ్ళ సరస్వతి అనే హైందవ సాంప్రదాయం కలిగిన ఆమెను వివాహం చేసుకున్నారు. మొదటి నుండి మా తాతగారు తిరుపతయ్యగారు మెల్రిటీ సేవకునిగా పనిచేశారు.

తెలిసినప్పటికీ పరిపూర్ణంగా క్రీస్తు బిడ్డగా జీవించాక అన్యుల కార్యక్రమాలలో విరివిగా ఉంటూ ప్రభువుకు దూరంగా జీవిస్తూనే వుండేవారు. కాలక్రమేణ మా నాన్నగారు ప్రకాశరావుగారికి వివాహమయిన అనంతరం FCI సంస్థలో ఒక ఉద్యోగం లభించింది. అమ్మగారు సరస్వతి అన్యురాలుగా క్రీస్తు ప్రేమను ఎరుగకుండా వుండి విగ్రహాలను ఆమె ఆరాధించేవారు. ఇలా వుండగా కొన్ని సంవత్సరాల తర్వాత ఉద్యోగ బదిలీ రావలసిన అవసరం వచ్చింది.

మా కుటుంబంలో మేము ముగ్గురు సంతానం మొదటి కుమార్తెను సుజాత అనే నాకు ఒక తమ్ముడ, రాజేష్, చెల్లి సుకన్య. అప్పటికి సుజాత అను నేను కొన్ని నెలల పాపను ఈ ప్రాంతానికి వచ్చి కొంచెం క్రీస్తు ప్రేమలో నడవడం ప్రారంభించిన పూర్తిగా క్రీస్తు బిడ్డలుగా వీరు కాలేకపోయారు. తర్వాత ఈ కుటుంబానికి జ్యేష్ఠ కుమార్తైనైన నాకు 5సం.ల వయస్సులో నాకు పోలియో వచ్చి రెండు కాళ్ళు పడిపోయి ఏ వైద్యులు నాకు కాళ్ళు రావు అని చెప్పినప్పుడు ఇటు అన్యరాలుగా అటు సగం క్రీస్తులో కొనసాగే దిక్కుతోచని స్థితిలో అనేకమందిచేత నా తల్లిదండ్రులు ఏమి చేయాలో తోచని స్థితిలో అనేక మంది విగ్రహారాధనకు ప్రోత్సాహపరచబడి ఎన్నో ఇబ్బందులలో మునుపు నా తల్లిగారయిన సరస్వతిగారిని ప్రభువు ఒక చక్కని ఆలోచనతో పలు ఏసుప్రభువు నామంలో ప్రార్థిస్తే నా కుమార్తె నడుస్తుంది. ఆలోచన కలిగి ఒకరాత్రి ప్రభువా నీవు నిజమైన దేవుడవైతే నా కుమారుడు రెండు కాళ్ళు రావాలి. మా కుటుంబంలో మేము అంతా "ముత్యాలను, భక్తులము అయిన నీవు నిజమయిన దేవుడవని నిన్ను ప్రార్థిస్తున్నాను అని నా తల్లిగారు యేసుప్రభువుకు ప్రార్థించినపుడు ఆ రాత్రి ఆమె ప్రార్థన విన్న ప్రభువు ఆమెతో దర్శనరూపంలో ఆ రాత్రే దర్శించి నీ కుమారి వారం రోజులలో నడుస్తుంది. నీ ప్రార్థన నేను విన్నాను అని ప్రభువు ఆమెతో మాట్లాడి వైద్యుల వలన కాని నా వ్యాధిని యేసు స్వస్థపరచి డాక్టర్స్ తీయించిన ఎక్స్‌రే, స్కేనింగ్‌ను దేవుడు తారుమారు చేసి వారం రోజులలో నన్ను నడిపించారు. ఈ విధముగా ప్రభువు మా కుటుంబమును ప్రేమిస్తున్నారు అన్న విషయం నా తల్లిదండ్రులకు అర్థమయి ఆ తరువాత నుండి ఎక్కువగా మందిరానికి వెళ్ళడం ప్రభువును ఆరాధించడం చేసేవారు గాని పూర్తిగా వారు ప్రభువులో వారి పాపములను ఒప్పుకోలేదు. వీరి ఆత్మీయ సహవాసం CSI సంఘ దైవసేవకులలో ఎక్కువగా ఉంటూ ఆ మందిరానికి వెళ్ళేవారు. కొంత కాలమయిన తరువాత ఆ మందిరంలో జరిగే ఉపవాస ప్రార్థనలలో మా తల్లిగారు ప్రభువు తమ స్వంత రక్షకునిగా అంగీకరించారు. అక్కడే పరిశుద్ధాత్మను పొందుకున్నారు. ఆ తరువాత మా నాన్నగారయిన ప్రకాశరావుగారు భయంకరమయిన త్రాగుడులో వుండి ఒక రోజు త్రాగి రిక్షాలో వస్తూవుండగా రిక్షా అతని మీద కాళ్ళు పెట్టి అతనిని భయంకరముగా తిడుతున్నప్పుడు అతను నాన్నగారిని రైలుపట్టాలమీద పడుకోబెట్టి వెళ్ళిపోయాడు. ఆ తరువాత ట్రైన్ వచ్చే సమయంలో నాన్నగారితో పనిచేసే ఒక ఉద్యోగి అటువైపుగా వెళ్తు నాన్నగారిని రక్షించాడు. ఇలా ఆ రాత్రి చనిపోవలసిన నాన్నగారు, ప్రభువు కృప వలన బ్రతికి బయటపడ్డారు. ఇలాంటి త్రాగుడువున్న నాన్నగారిని 1990సం॥ ప్రభువు



దర్శనం ద్వారా మాదు ఇక్కడ అన్యుల మధ్యలో నీవు సేవచేయాలి అని చెప్పినప్పుడు దేవుని దర్శనానికి లోబడి క్రీస్తును స్వంత రక్షకుడుగా అంగీకరించి 1990సం॥ దర్శనం ద్వారా ఎనికేపాడు గ్రామంలో పరిచర్య ప్రారంభించారు. పరిచర్య ప్రారంభించి ఎంతో ఘననీయమయిన సేవచేసి ఏర్పరచబడిన పరిచర్యకు ప్రభువు కృపను బట్టి "షారోను పొలము" సంఘము అనే పేరున పరిచర్య నడిపిస్తూ ఎన్నో ఆత్మలను సంపాదించారు. ఆ పరిచర్యను దైవజనులు రెవ. ఎల్. క్లారెన్స్ శాస్త్రిగారు నాన్నగారిని ఎన్నో విధములుగా బలపరచారు. అనేకమంది అన్యజనులు ప్రభువును స్వంత రక్షకునిగా వీరి పరిచర్య ద్వారా నడుపబడ్డారు. కొంతకాలానికి పూర్తి పరిచర్య నిమిత్తం ఉద్యోగమునకు రాజీనామ చేసి ఎన్ని కష్టాల మధ్య సేవ చేసి దేవుని కొరకు ఎంతో ఆస్తిని ఖర్చుచేఏసి 2009సం॥ జనవరి 2వ తేదీన ప్రభువు పిలుపు నందుకుని ప్రభువు సన్నిధికి చేరారు. ప్రభువు దర్శనాలను బట్టి ఈ పరిచర్య అంతటితో ఆగిపోక దేవుని దర్శనభాగ్యం ఆయన కుమార్తె అయిన అల్లు సుజాత అనే నాకు అనుగ్రహించారు. 5సం॥లోనే కాళ్ళు పోయి కుంటితనములో వున్న నన్ను ప్రభువు ఎంతగానో బలపరచి ఆయన పరిచర్యను కొనసాగించడానికి నిందలలో కష్టాలలో, కన్నీళ్ళతో ఉన్నప్పుడు నేను వున్నాను అని ప్రభు నాకు చేసిన వాగ్దానం జెకర్యా 4:6 ద్వారా ప్రభువు నన్ను బలపరచి సంఘాన్ని నడిపించడానికి ఎంతో ప్రోత్సాహాన్ని అనుగ్రహించారు. అంతేకాదు 2009 ఆగస్టు 9వ తేదీన దేవుని అద్భుత దర్శనం చొప్పున గొల్లపూడి ప్రాంతంలో కూడా పరిచర్య చేయడానికి ప్రభువు నన్ను ప్రేరేపించి ఈ విధముగా దేవుని సేవా ఒక బలహీనమైన నా ద్వారా బలవంతుడైన దేవుని కృప నిలిచి ఆయన పని జరిగిస్తూ ఎన్నో ఆత్మలకు మేలు కలిగించే ఒక సాధనంగా నన్ను నిలువబెట్టిన ఆ పరిశుద్ధాత్మ దేవునికే మహిమ కల్గును గాక ! ఈ విధముగా షారోను పొలము సంఘము ద్వారా దేవుడు ఎన్నో అద్భుతములు చేయుచున్నాడు. ఎన్నో భయంకరమయిన వ్యాధుల నుండి అనేకమందిని స్వస్థపరచుచున్నాడు. ప్రభువు ఘననామానికి మహిమ కలుగును గాక !

ప్రభువు సంఘముల కొరకు నా తల్లి (మేరిమ్మ) గారి కొరకు తమ్ముడు (రాజేష్) కొరకు ముఖ్యముగా ప్రభువు సేవలో నేను నమ్మకముగా ఉండునట్లుగా నా కొరకు ప్రార్థించండి. అనేక ప్రాంతములలో సువార్త ప్రకటించడానికి భారము కలిగి వున్నాము. సువార్తకు ఒక వ్యాన్ అవసరం. వ్యాన్ కొరకు ప్రార్థించండి. మేము మీ కొరకు ప్రార్థిస్తాము. ప్రస్తుతం ఇప్పుడు అద్దె ఆటోలో పరిచర్య జరిగిస్తున్నాము. కష్టంగా

వుంది గనుక దేవుడు ప్రేరేపిస్తే ఆటోగాని వ్యానుని గాని కొనుటకు సహకరించగలరు.

పరిచర్య ఆటంకాలు తద్వారా ఆశీర్వాదాలు :

2009 సం॥ నాన్నగారు చనిపోయిన తరువాత ఈ పరిచర్య విషయంలో భయపడ్డాను. మా నాన్నగారికి 1990సం॥ ఇచ్చిన దర్శనం ఫిబ్రవరి 17,18,19,20 నాలుగు దినాలు ఈ గ్రామంలో సువార్త ప్రకటించమని దర్శనం ద్వారా తెలియజేశారు. అప్పటి నుండి 2009 జనవరి 2న ప్రభువు పిలుపు ద్వారా మా నాన్నగారు మరణించారు. ఆ సంవత్సరం చాలా భయపడ్డాను. జనవరి నెల ఆఖరీలో 29,30,31 ఉపవాస ప్రార్థన చేసి దేవుని యెదుట ఈ సమస్య పెట్టి ప్రభువా మీరే ఏదో ఒకటి చేసి ఈ సంవత్సరంసభలు జరపాలని ప్రభువుతో మాట్లాడాను. ఆ మరుసటి రోజులో ప్రభువు నన్నెంతగానో బలపరచి సంఘంలో మాట్లాడవలసినదిగా తెలియజేశారు. ఆ సంవత్సరమే ప్రతి కుటుంబం 2000రూ.లు ఇచ్చి 2009సం॥ సభలు ఎంతో ఆశ్చర్యకరంగా ప్రభువు ప్రతి ఒక్కరిని ప్రోత్సాహపరచి సభలు జరిగించారు. అలాగే 2009 ఆగస్టు 9న ప్రారంభించిన గొల్లపూడి పరిచర్యలో దేవుడు ఎన్నో గొప్ప కార్యాలు చేశారు. మార్చి నెల ఆఖరీలో ఉపవాస ప్రార్థనలు జరుగుచుండగా మే 22,23,24 దినాలలో సువార్త పోస్టర్స్ వేయించాము. మే 15వ తారీకున లైల తుఫాను ప్రారంభమయింది. ఒక పోస్టర్స్ కూడా గోడమీద అంటించలేదు. 21 వరకు ఆ తుఫాను ఆ నెలలో అందరి మీటింగ్స్ పోస్టన్ చేశారు. మా సంఘస్తులు ఎంతో భయపడి ఇప్పటికి 7 రోజులు అయిన తుఫాను తగ్గడం లేదు. ఈ దినాలు దేవుడు చూయిస్తే ఇలా ఎందుకు జరుగుతుంది అని ఎంతో మంది మాట్లాడారు. కాని నేను భయపడలేదు. ఆ రాత్రి అంతా ప్రభువు సన్నిధిలో 21 రాత్రి ప్రార్థిస్తూ ప్రభువా తెల్లవారితే మీటింగ్ కార్యము మీరే చేయండి అని ప్రభువును వేడుకున్నాను. ఆ రాత్రంత పంచడ వర్షం అయిన తెల్లవారితే వాతావరణమంతా మారిపోయి మంచి ఎండను ప్రసాదించారు. ఆ మూడు రోజులు గొల్లపూడి గ్రామమంత ఆశ్చర్యపోయే కార్యాలు ప్రభువు జరిపించారు. సభలు జయకరంగా జరిపించాడు. అంతేకాకుండా ఎనికేపాడులో ఇప్పటి వరకు అనగా 25సం.లు సభలు జరగడానికి ప్రభువు ప్రతి సంవత్సరములు ఎన్నో అద్భుతాలు చేస్తూ వసుత్నున్నారు. ఎందరో ఈ పరిచర్యలకు ఆటంకాలు కలిగించాలి అనుకున్నారు. కాని దేవుని ఆత్మతో నడిపించబడే ఈ సంఘాలను చెదరగొట్టే శక్తి ఎవ్వరికి లేకుండా ఇప్పటి వరకు ప్రభువు కృప చూపారు. 2013సం. గొల్లపూడి మీటింగ్స్ 2వ దినము రాత్రి మీటింగ్స్ అయిపోయిన తరువాత



దైవజనుల దయాకర్‌గారు అమ్మగారు ఇద్దరు పిల్లలు, నేను ఆటోలో వస్తూవుండగా బ్రేక్ ఫెయిల్ అయ్యింది. మేమంతా చనిపోయేవారము కాని ప్రభువు కృప ఆటోతో వుంది. దానంతట అదే ఆగిపోయింది. ఇలా పరిచర్యలో ఎన్నో శోధనలు, కష్టాల మధ్యలో ఇరుకులు శత్రువుల మధ్యలో ప్రభువు మాతో వుండి నడిపిస్తున్నారు. ఇటీవల 2014 నవంబర్ గొల్లపూడిలో మందిరంలేక రెండు నెలలు రోడ్డుమీద టెంట్ క్రింద ఆరాధన జరిపే వాళ్ళము. ఆ సమయంలలో యడవల్లి బాబురావు గారిని శాంతమ్మను దేవుడు ప్రేరేపించి వాళ్ళ ఇంటిముందు వున్న వాళ్ళ స్థలంలో మందిరం కట్టించి ప్రార్థనకు ఏ లోటు లేకుండా ప్రభువు వారిని ప్రేరేపించాడు. అందుకు దేవునికే మహిమ కలుగును గాక ! ఇలా ఎనికెపాడులో గొల్లపూడిలో పరిచర్యలు జరుగుతు వున్నాయంటే మొదటి దేవుని కృప అలాగే సంఘ బిడ్డల ప్రోత్సాహం మరియు ఇతరులు అనేకమంది మా పరిచర్యను అభిమానించే వారు ఇలా 25వ వార్షికం వరకు ఎనికేపాడు పరిచర్య జరుగుతుందంటే కేవలం దేవుడు ఇచ్చిన ఆదరణే అని చెప్పగలను. దేవునికి ఎంతగానో స్తోత్రాలు తెలియజేస్తున్నాను. ఇలా ఎన్నో ఆటంకాల మధ్యలో దేవుడు ఈ పరిచర్యను దీవిస్తూ వున్నారు. దేవునికి స్తోత్రం ! ఆమెన్ !

## 39. క్రీస్తు శక్తి గొప్పది అని ప్రక్కింటి ఆంటీగారు క్రీస్తును పరిచయం చేసారు. నాన్న కాళ్ళునొప్పికి స్వస్థత లభించగా అందరము క్రీస్తును నమ్మి వెంబడించి సాక్షులుగా జీవిస్తున్నాము. క్రీస్తు సజీవుడు. ప్రేమ గల దేవుడు

**పాస్టర్ మధుబాబు**

C/o. శ్రీ భాను ప్రకాష్‌గారు, మై టెస్టిమోనీ టివి., ఫోన్ : **9010446420**

**"నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే" – నిర్గమ 15:26**

**పరిచయం:**



ప్రభు యేసు నామములో మీకు వందనములు. మేము విగ్రహారాధన శ్రద్ధగా చేసేవారము. మాకు బంధువులు ఎక్కువ. అమ్మ చాల నిష్టగా పూజలు చేసేవారు. వేదాలు చదవాలనేవారు చిన్న పిల్లలు 5 మందిమి జీవించే రోజుల్లో నా తండ్రికి అనారోగ్యం వల్ల కాళ్ళు విపరీతంగా నొప్పి వల్ల నడవలేని స్థితి కల్గింది. ఎందరో వైద్యులను సంప్రతించాము. అనేక రకాల పూజలు చేసాము. అనేక దేవాలయాలను దర్శించాము. స్వస్థత రాలేదు. చేతబడి ప్రభావమన్నారు. మా యింటికి సమీపంలో ఒక ఆంటీగారు మా అమ్మను వదిన అని, నాన్నను అన్నయ్య అని పిలిచేది. క్రీస్తును నమ్మితే స్వస్థత అని తెలిసినవారు చెప్పారని తెల్పింది. అమ్మ ఆమె మాటలు నమ్మింది. స్వస్థత ముఖ్యమని తలంచి క్రీస్తును నమ్మిన వారిని కలిసింది. క్రీస్తుని నమ్మి చూడాలని అమ్మ ఆశించింది. నేను భజనలు చేస్తూ నాన్నను బాగు చేయమని ప్రతి దేవతను అడిగేవాడిని. ఒక్కసారి క్రీస్తును నమ్మి చూద్దామని తలంచాము. దొంగచాటుగా మందిరానికి వెళ్ళాము. క్రీస్తు బాగు చేస్తే ఆయనను నమ్ముదామన్నాను. ఆ మందిరములో వారిని బాగా తిట్టేది. ముఖం చెల్లక మందిరానికి వెళ్ళలేదు. సిగ్గు తప్పి అవసరాన్ని బట్టి కొన్ని వారాలు వెళ్ళగానే వెలుగు కాళ్ళలోకి దిగిందట క్రీస్తు గొప్ప వెలుగు నాన్న కాలు తాకి స్వస్థత పొందారు. క్రీస్తే దేవుడు. సహాయం చేసాడని క్రీస్తును అమ్మ, నాన్న నమ్మారు. 7వ తరగతి చదివిన అమ్మ బైబిలు చదివి ఆ సత్యాలన్ని బోధించసాగింది.

నేను అప్పటికే చాల త్రాగుడు వల్ల హీనస్థితికి చేరి, నా తోటి వారికి నేర్పేవాడిని.



నా తల్లి భారంతో ప్రార్థించేవారు. ఒక దురాత్మ నన్ను పట్టి బాధించేది. నన్ను పట్టుకోలేక పోయేవారు. నాకు పదిహేడు సంవత్సరాల వయస్సులో బాధ పడ్డాను. నేను అక్కగారింట్లో ఉండగా దీపపు బుడ్డిలో కిరసనాయిలు నాపై పోసికొని అగ్గిపుల్ల వెలిగించదలిచాను. దురాత్మ ఆత్మహత్యకు ప్రోత్సహించేది. నేను కష్టపడి సంపాదించ దలిచాను. మా గ్రామదేవతకు జాతర్లు జరిపేవారము. ఆ సమయంలో రికార్డు డాన్సు జరిగించేవారము. అబ్బాయిలను డాన్సు చేయిస్తూ త్రాగుచున్నవారి బదులు నేను డాన్సులు వేయుట, త్రాగుడు, సిగరెట్లుకు బానిసనయ్యాను. యీ రీతిగా కొనసాగించిన రోజులో మంగళ హారతి యిచ్చే సమయంలో నేను గుడిలో పండుకున్నాను. నాకొక మెల్లని స్వరం విన్పించింది. అమ్మ బాగా ప్రార్థన చేసేవారు. ఒకసారి ఊరేగింపు సమయంలో డాన్సు వేసేవాడిని. అక్కడే చర్చి ఉండేది. అమ్మ లోపల ఉండి చాల బాధపడేది. రోజామణిగా పేరు మార్చుకున్నది. బాప్తీస్మం తీసికొని నాగమణి పేరు మారింది. ఎందుకో అమ్మ కోసం చర్చిలోనికి వెళ్ళాను. మందిరం చేరగానే మనస్సులో శాంతి నెలకొన్నది. ఎంతో ఆశ్చర్యకరమైన తగ్గింపు పశ్చాత్తాపం కల్గి అదే రోజు రక్షణానుభవం పొందాను. చాల యిష్టంగా మందిరము ఆరాధనలలో పాల్గొనేవాడిని. తోటివారంతా చాల హేళన చేసారు. మీ నాన్న కాలు కోసం క్రీస్తును నమ్మారు. నీకేమయింది? అన్నారు. అప్పటికే వివాహమయింది. బిడ్డలు కల్గారు. వ్యాపారము పనులలో సొమ్ము లభించింది. దేవుని స్వరం తరచుగా వినబడింది. ఆయన నా సేవ చేయాలని సూటిగా ఆకాశం నుండి స్వరం విన్పించింది. మా ప్రాంతంలో మాత్రం సేవ చేయరాదు వేరే ప్రాంతం చేస్తానన్నాను. ఆ రోజుల్లో యిద్దరు మా ఊరివారు మరణించారు. మా ఊరి వారి రక్షణభారం నాపై ఉందని ఆలోచించి ప్రార్థించగా నేనున్న స్థలంలోనే సేవ చేయాలని మూడుసార్లు స్వరంతో చెప్పారు. నేను పని చేయు యజమానిని కలిసి ఉద్యోగం మాని దేవుని సేవ ఎలా చేస్తావని అన్నారు. నా మనస్సు చాల గద్దిస్తూనే వుంది. అప్పులు దేవుడే విడిపించాడు. మేలులు చేసిన దేవునిని సేవించదలచాను. దేవుని సేవకు తప్పదని ఆదే గ్రామంలో నేను చెడు స్నేహితుల మధ్య నేనే సాక్ష్యము చెప్పుటకారంభించాను. ఏ వేదికలో డాన్సు వేసిన స్థలంలోనే నేను క్రీస్తే దేవుడని సాక్షమిచ్చుచుండగా నేడు మూడు స్థలాలలో సంఘం నడిపిస్తూ అనేకులకు ఆత్మజాలరిగా నున్నాను. నా బిడ్డలు గొప్పగా చదువుకొని స్థిరపడ్డారు. ప్రభువు జీవితాలను మార్చువాడు నా జీవితం పూర్తిగా అకస్మాత్తుగా మారి క్రీస్తు బలమైన సాక్షిగా మార్చారు. నాగబాబు మధుబాబుగా క్రీస్తును సేవిస్తున్నాను. నాకై ప్రార్థించండి. ఆమెన్.

## 40. అన్యుడనైన నేను క్రైస్తవుల ప్రేమకు ఆకర్షించబడ్డాను. అనేక అనారోగ్యము ప్రాణాపాయములో దేవుడే కాపాడారు. ఇంజనీరింగు చదివి ఉద్యోగిగా నుండగా రక్తపు కేన్సరు ఆఖరి స్టేజిలో క్రీస్తు అద్భుత సాక్షిగా నిలిపి దీవించారు.

బ్రదర్ పొట్లూరు నాగేశ్వరరావు, J.S.M. మినిస్ట్రీస్,
(శ్రీ ఆర్యన్ జోసఫ్) విశాఖపట్నం, ఫోన్ : 7702290899

"వాడు నడచుచు దేవుని స్తుతించుట ప్రజలందరు చూచి విస్మయములో నిండి పరవశులైరి" – అపొ.కా. 3:10,11

**పరిచయం :**

ప్రభువు గొప్ప నామములో మీకు శుభములు. నా పేరు నాగేశ్వరరావు. నాకీ జె. ఎస్. ఎమ్. వారి ద్వారా యీ సాక్ష్యాన్ని వివరించుటకు అవకాశమిచ్చిన గొప్ప విశ్వాసి ఆత్మజ్ఞాలరి అయిన సతీష్‌గారికి నా నిండు కృతజ్ఞతలు. నా జీవితంలో నాల్గవ స్టేజీ కేన్సర్ నుండి అద్భుత స్వస్థతనిచ్చిన క్రీస్తు ఆశ్చర్యకరుడు. నాకు గొప్ప స్వస్థతనిచ్చారు. నేను ఒక ఇంజనీరు ఉద్యోగిగా నున్నాను. నన్నీరోజు సాక్షిగా నుంచిన క్రీస్తుకీ కృతజ్ఞత, కార్నర్ స్టోన్ సంఘస్తులకు నా వందనాలు. నేను అగ్రకులంలో హిందూ కుటుంబములో జన్మించాను. నాకు అక్క, అన్నయ్య వున్నారు. బాల్యంలో నా ముఖంలో గడ్డ వచ్చింది. అది తగ్గింది గాని తల్లిదండ్రులు అందోళన చెందారు. నేను అక్క, అన్న 2వ తరగతిలో బస్సు ఎక్కి యిల్లు చేరాలని బస్సు దిగి పరుగెత్తాను. వెనకగా 100మైళ్ళ వేగముతో వస్తున్న జీపు నిలబడిన నన్ను గ్రుద్దింది. ఎగిరి పడిపోయాను. నా తలపై జీపు పడింది. చనిపోయానని తలంచారు. ఒకరు నా నాడి ఉందని గుర్తించగా ఆస్పత్రిలో చేర్చారు. తల పగిలింది. 7 రోజులు కోమాలో ఉన్నాను. ఆపరేషన్ చేసారు. 6 లేదా 7 సంవత్సరాల వయస్సుండేది. 2 నెలల తర్వాత యిల్లు చేరాను. తలలో విపరీతంగా నొప్పి వల్ల మంచము క్రిందకు దొర్లి బాధలో కొట్టుకొనే వాడిని. కాస్త కోలుకున్నాక మరొక స్కూలుకు ప్రమాదంలో క్రింద బడి కళ్ళు కనబడకుండా అంధుడనయ్యాను. ఆస్పత్రిలో చికిత్స చేసారు. విశ్రాంతినిచ్చిన తర్వాత కళ్లు కన్పించాయి. చాల ఆనందించాను.

మా ప్రాంతంలో ఖాదర్ ఖాన్ అనే ముస్లిము వ్యక్తి క్రీస్తును నమ్మి విశ్వాసిగా



సంఘము నడిపిస్తూ వుండేవారు. 'జోసెఫ్ ఖాన్‌గారిగా పేరు మారింది. 2000 సంవత్సరంలో నాల్గవ తరగతిలో నాన్నగారి స్నేహితుడుగా మా పాస్టరు గారు సంఘానికి ఆహ్వానించారు. వారి యింటికి తరచుగా వెళ్ళేవాడిని. నాకు బాల్యం నుండి ఆ ఆరాధన చాల నచ్చినందున సండేస్కూలుకు వెళ్ళి వాక్యాలు, పాటలు నేర్చుకున్నాను. నా తల్లిదండ్రులు నా విశ్వాసాన్ని వ్యతిరేకించి నాకు తెలిసిన వ్యక్తి నేను నమ్మిన నమ్మకం చెప్పగా నా తల్లిదండ్రులు ప్రతి ఆదివారం చాల బాధించేవారు. ఎవరో నా మీద అన్నమీద చాడీలు చెప్పగా నేను శ్రమపడ్డాను. ముఖ్యంగా నన్ను హీనజాతివాడిగా మానసికంగా వెలివేసినట్లు అంటరానివాడిగా యింట్లో చూచేవారు.

అదే ట్రీట్‌మెంట్‌తోనే ఇంజనీరింగు చదివి ఉద్యోగములో చేరాను. అనుకోని రీతిగా బరువు 10రోజుల్లో 10కేజీలు తగ్గిపోయాయి. జ్వరం వచ్చింది. చికిత్సలో రక్తములో ఇన్‌ఫెక్షన్ ఉందన్నారు. మందు యిచ్చారు. అప్పట్లో కరోనా తీవ్రతతో లాక్‌డౌన్ వచ్చింది. నాన్న నన్ను మందులకై డాక్టరు దగ్గరకు పంపగా సమయము లేదన్నారు. గాజువాకలో ఒక ఆస్పత్రిలో చేరి వారికి రిపోర్టులు చూపించాము. నాకు కేన్సరు వుందని ప్రత్యేకమైన పేరు చెప్పారు. ఒక గడ్డ ఉండగా బయాప్సీ తీసారు. దేవునిపై ఆధారపడి, నీవు తప్ప ఎవరూ నాకు అండ లేరని తలంచి ఆయనపై అనుకొని బ్రతికితే దేవుడు విడువక ప్రేమించగలడు. జ్వరం, నీర్సం తగ్గలేదు. సెలైన్ బాటిల్స్ 5 ఎక్కించిననూ ఒక గంట నిబలడేవాడిని. నేను అంత బాధలోనూ వాక్యము చదువుట ప్రార్థించుట మానలేదు. మా సంఘకాపరి, విశ్వాసులు నా పట్ల అపరిమితమైన ప్రేమ చూపి, కన్నీటితో ఉపవాసముండి ప్రార్థించి ఆదరించేవారు. దేవా, నాకే ఎందుకింత శ్రమ, బాధ అని నేనేనాడు దేవునిని ప్రశ్నించలేదు. వినయంతో శ్రమను భరించేవాడిని. నాకు గడ్డను ఆపరేషన్ చేసి రిపోర్టుకై ముంబాయి పంపగా అది చూచాక కరోనా వల్ల దగ్గరకు రావద్దు గాని వాట్సప్ చేసాము. నీవు వెంటనే మహాత్మాగాంధీ కేన్సర్ ఆస్పత్రికి వెళ్ళాలని సలహా యిచ్చారు. నాకేమయింది? అని ప్రశ్నించాను. నా స్నేహితులు డాక్టర్లు వెంటనే ట్రీట్‌మెంట్ మంచిదన్నారు. పాస్టరు గారు సంఘసభ్యులు నాతోటి ఉద్యోగస్తులు భారంతో ప్రార్థించి సహకారము అందించారు.

నాకు మందు నీరు చేదైనదిచ్చి పెట్ స్కాను తీసారు. నాల్గవ స్టేజీ కేన్సరు గనుక మీరు సంతకం పెట్టినచో చికిత్స చేస్తాము 90% జీవితం శూన్యం, ముదిరి పోయింది. కీమో తట్టుకోలేకపోవచ్చు. నా యింటిలో నేను మాత్రమే ప్రభువుని నమ్మాను. నేను నిన్ను ప్రశ్నించలేను గాని నీ చిత్తమయితే నన్ను నీవు తీసికో ప్రభువా

అని దీనంగా కన్నీటితో ప్రార్థించేవాడిని. రాత్రివేళ నిద్ర పట్టేది కాదు. మొదటి కీమో తర్వాత నాలుగు కీమోల తర్వాత పెట్ స్కేనులో ఏమీ మార్పు లేదన్నారు. 8 కీమోలు తర్వాత పరీక్షలో మార్పు లేదు. 10వ కీమో తర్వాత కొంచెము అభివృద్ధి కన్పించింది. చేతులు ఎత్తలేని స్థితిలో కష్టంగా ఎత్తిపట్టి, నా పూర్వీకుల శాప ఫలితాలు గాని, నా పాపాలు గానీ క్షమించి నీ చిత్తము నెరవేర్చండి అని ప్రార్థించాను. నా ట్రీట్‌మెంట్ ఆరంభము నుండి కూడ యేసురక్తమే జయము అనే నినాదాన్ని కొన్ని లక్షలసార్లు ఉచ్ఛరించేవాడిని. ఆ మాటకు విస్పోట శక్తి ఉందని నా స్వస్థత సాక్ష్యము కాగలదు. 12వ కీమో పూర్తయింది. రిజల్టు వినడానికి భయపడ్డాను. కాని ప్రార్థించి కనిపెట్టాను. దేవునిపై పూర్తిగా ఆధారపడ్డాను. చికిత్స తర్వాత డాక్టరు రిపోర్టు చూచి, నీవేనా నాగేశ్వరరావు అని ప్రశ్నించి, నా కేసులో వివరాలన్ని చూచి అమ్మో అని అరిచాడు. నీ దేవుడు గొప్పవాడు బాబు అన్నారు. నీకు పూర్తి స్వస్థత వచ్చింది. నీకు చివరి స్టేజీలో చాల పెద్ద ట్యూమరుంది. చిన్న ట్యూమర్ల పాకిపోతాయి. యివన్నీ ఏ రీతిగా మాయమయ్యాయో అర్థం కాలేదు. స్కేను చేసిన వారిని పిలిచి ప్రశ్నించారు. నాతోటి కేన్సరు వాళ్ళు ప్రతి నెల వచ్చి చెక్ చేసికొనేవారు. నాకా అవసరత రాలేదు.

వెంటనే పాస్టరుగారికి వివరంగా ఆనందంతో చెప్పి దేవుని స్తుతించాను. ఎన్నో వందలమంది ప్రార్థించారు.

### నా వ్యాధికి గల కారణం ప్రభువు దర్శనం ద్వారా తెలిపారు

ఒకరాత్రి " ఇదిగో దేవా నా జీవితము ఆపాదమస్తకం నీకంకితం" పాట వింటూ వుండగా ఒక సాధువుగారు కన్పించి చర్చిలో బురదలో రాళ్ళు తెచ్చి చేర్చుట చూచాను. ఆ వ్యక్తిని నేనే, ఆ రాయి చర్చిలో వ్యక్తులు ఆ రాయిపై చర్చి సభ్యుల ముఖాలు కన్పిస్తున్నాయి. నీ రాయి చూపనా అన్నారు. నా రాయి అతి సుందరంగా చెక్కబడి ఉంది. ఆ ప్రభువు నాతో "నేను చిన్నప్పుడు నుండి పడిన ప్రతి శ్రమను చూపారు. క్యాన్సరు గూర్చి చాల బాధపడ్డాను కద చేతి నరాలకు కీమో ప్రతి 14 రోజులకు పెట్టిన బాధ చాల భయంకరంగా ఉండేది. పాస్టరు గారి అబ్బాయి జాన్ అన్నయ్య రోజు నా దగ్గరకు వచ్చి యూరిన్‌కి వెళ్ళే సమయంలో కీమో ఆపరాదు. అది అయ్యాక పట్టుకొని నన్ను రెస్ట్ రూముకి తీసికెళ్ళి ఆదుకున్నాడు. 2018లో నా పుట్టినరోజు కేక్ కోసినపుడు ఆ రాత్రి దర్శనం వచ్చింది. ఒక ఎర్ర పుస్తకంలో ఫోటోలో క్రీస్తు వాడిన వస్త్రపు ముక్క చూచాను. పాస్టరుగారితో చెప్పగా శ్రమలు వుంటాయేమో అన్నారు. ఆ తర్వాత నాలుగవ స్టేజికి 2020కి చేరాను. నీవు నీ శ్రమలో తోడుగా



వుంటే నీ కొరకు సాక్షిగా ఉంటాను. క్రీస్తు చూపిన రాళ్ళు దొర్లిపోతున్నాయి. సరియైన భక్తిలేని రాళ్ళుగా చెక్కుటకు లోబడువారిగా ఉన్నారని చూపి, నేను అంగీకరించగా చెక్కానన్నారు. దేవుడు నాకు వాగ్దానాలని చేశారు. కీర్త. 94:19 "నా అంతరంగములో వేదనలు హెచ్చుగా నీ కృప నన్ను ఆదరించిందన్నారు. నాకయితే 5 లేదా 6 లక్షల ఖర్చు కాగలదు. ఎందరో ఆర్థికంగా ఆదుకున్నారు. సహాయపడిన ప్రతి వ్యక్తికి వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను. నా అనుభవంలో క్రీస్తు చిత్తానికి లోబడినప్పుడే అద్భుతాలు చూడగలము. నేను నమ్మిన క్రీస్తు సజీవుడు. అద్భుత శక్తి గలవాడు. క్రీస్తులో జయము నిశ్చయంగా లభిస్తుందని నేను అనుభవం ద్వారా చెప్పగలను. నా తల్లి నన్ను హీనంగా చూచి వెలి వేసిననూ క్రీస్తును ప్రేమించుటకు వెనుతిరుగలేదు. శ్రమలు ఓర్చుకున్నాను. బాల్యంలో మరణం నుండి చాలసార్లు తప్పించిన క్రీస్తు స్తుతిపాత్రుడు. క్రీస్తుకే మహిమ కల్గుగాక ఆమెన్.

## 41. క్రీస్తు తెలియని కుటుంబములో జన్మించాను. క్రీస్తు అనుచరులను విపరీతంగా ద్వేషించే తల్లిదండ్రులు నేను సత్యాన్వేషణలో క్రీస్తును నమ్మినందున నేను అసహ్యింపబడినను క్రీస్తును వెంబడించి ఆత్మజాలరిగా నున్నాను.

బ్రదర్ పెంకల వెంకట సత్యవరప్రసాద్,
C/o క్రీస్తు విజయము బ్యాలా మినిస్ట్రీస్, చెరుకువాడ, ప.గో.జిల్లా

"శ్రమ దినమున నీవు కృంగిన యెడల నీవు చేతకాని వాడవగుదువు"
**– సామెతలు 24:10**

**పరిచయం:**

క్రీస్తు ప్రభుని నామములో మీకు నా శుభములు. నా పేరు పెంకుల వెంకట సత్య వరప్రసాద్. మా స్వగ్రామము ఆంధ్రప్రదేశ్‌లో భీమవరం సమీపాన చెరుకువాడ గ్రామము. హిందూ కుటుంబములో జన్మించాను. ఆ భక్తిలో పెంచారు. నేను పుట్టింది ఒంగోలు జిల్లాలో కందుకూరి గ్రామము. మా నాన్న హైదరాబాదులో హైకోర్టులో ఉద్యోగం చేసారు. యిద్దరు అక్కలు ఒక చెల్లి. నా తల్లి అనేక పురాణ కార్యక్రమాలకు తీసికొని వెళ్ళేది. శ్రద్ధగా వినేవాడిని. ప్రత్యేక గదిలో ఉదయాన్నే పూజల్లో పాల్గొనేవాడిని. ప్రతి సంవత్సరము తిరుపతి వెళ్ళి తలనీలాలు యిస్తూ, కంచి, మధుర పుణ్య క్షేత్రాలు దర్శించాను. దేవుడున్నాడు, ప్రతి విషయం చూస్తాడని నమ్మేవాడిని. మా నాన్న గారికి చాల కోపము ఉండేది. అమ్మకు డయాబిటీస్ వ్యాధి ఉండేది. నాన్న కోపంలో తేడా వస్తే ఏ వస్తువైనా విసిరి వేసేవారు. నేను చాల మొద్దుగా ఉండేవాడిని. పరీక్షలో ఒకసారి ఆన్సర్ పేపరు యింటికి తెచ్చి ప్రశ్న పేపరు టీచరుకిచ్చాను. యింట్లో అన్నం మెతుకులు పడినందున నన్ను నాన్న కొట్టారు. 24 గంటలు నాకు మాట రాలేదు. అంత కోపంగా వుండేవారు. క్రైస్తవ్యం మన మతం కాదు. బ్రిటిష్ వారు తెచ్చి పెట్టిందనే భావముండేది. బడి, గుడి మాత్రమే తెలుసు. సిటీ తెలియదు. 1975లో కోర్టు మెజిస్ట్రేట్‌గా నాన్నకు ప్రమోషన్ వచ్చింది. కడపలో గదిలో ఉండి పదవతరగతి చదివాను. గుంటూరు, గుడివాడలో పి.యు.సి. బి.యస్సీ భీమవరంలో చదివాను. ఆ ప్రాంతంలో సినిమాలు చెడు పుస్తకాలు చదువసాగాను. భావోద్రేకాలలో చాల చెడు వుండేది. చెడు చూపు వుండేది. సినిమాలు బాగా చూచేవాడిని. శరీరాశ



నేత్రాశ జీవపు డంబము నాలో ఉండేది. ప్రతి శనివారం దేవాలయాల్ని దర్శించేవాడిని. నాలో చెడు మారేది కాదు. ఎవరు నన్ను రక్షించగలరనే కేక ఉండేది. మరణభయం చుట్టుకొనేది. కొంతసేపు చదివినా మంచి మార్కులు వచ్చేవి. మా మేనత్తగారు ప్రభువును నమ్మింది. ప్రభువు సేవ చేసే తమిళ సేవకుని దగ్గరకు తీసికొని వెళ్ళింది. అన్ని నదులు సముద్రంలో కలుస్తాయని అన్నాను. బైబిలులో వాక్యం చూపారు.

ప్రకటన 21:7 "పిరికివారు, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధికులును అబద్ధికులందరు అగ్ని గంధకములలో మండు గుండములో పాలు పొందుదురు". ఈ వాక్యం చూపారు. పుణ్య క్షేత్రాలకు వెళ్ళు వారంతా 90% హిందువులంతా నరకానికి వెళ్తారా? అన్నాను. ఔనన్నారు. చాల వాదించాను. ఆయన వద్ద శక్తి ఉందని చూచాను. యాజక వంశంలో ఉండి ప్రార్థిస్తే అద్భుతాలు జరిగేవి. అందరికీ ఒక రాత్రి, ఒక సూర్యుడు, ఒకే రంగు, రక్తముండునని ఒకే దేవుడున్నాడని, దేవునిని తెలుసుకోదలిస్తే అయితే అది ఏ దేవుడు అని సృష్టిని చేసిన దేవా! నీ పేరేమి? నాకు తెలియజేయి. నా గదిలో ఒక స్నేహితుడుండేవాడు. అతని వద్ద యాత్రికుని ప్రయాణము అనే బుక్ ఉంది. దాని అట్టపై ఒకతని వీపుపై మూట ఉంటుంది. సత్యవేద గ్రంథం అతని వద్ద ఉంది. నన్నెవరు విడిపిస్తారు? అన్నాడు. ఆ ప్రయాణికుడొక క్రైస్తవుడు. నా దోషములు మోయలేని బరువుంది. దుష్టులకు నెమ్మది లేదు అని వుంది. అతనిని పిచ్చివాడనుకుంటున్నారు. తీర్పు వుంది శిక్ష ఉంది. ఏడుస్తున్నాడు.

అంతలో ఒక సువార్తికుడి కన్పించాడు. దూరాన వెలుగు కన్పించిన వైపు చూపాడు. ఆ వెలుగే బైబిలు గ్రంథము. భారం పోతుంది గనుక ఆ దారి వెళ్ళమన్నాడు. ఇరుకు మార్గంలో వెళ్ళగా పెద్ద సిలువ కన్పించింది. క్రీస్తు సిలువలో వ్రేలాడుట చూడగానే యాత్రికుని భారం దొర్లిపోయింది. నేనొక పాపినని గ్రహించాను. నీతిమంతులను కాదు పాపులనే పిలువవచ్చానన్నారు. కృష్ణుడు దుష్ట శిక్షణ అన్నారు. క్రీస్తులో ప్రేమ, శక్తి ఉంది, నవ్వాలనిపించింది. నాలో సిగ్గు కల్గింది. ప్రజలు నావాళ్ళు ఏమంటారో? సినిమాలు మానగలనా? అనే సందేహాలు వచ్చాయి. సైతాను భయపెట్టే మోసం చేసి క్రీస్తును నమ్మకుండా చేసాడు. డబ్బు, చదువు, అన్ని వున్నాయి. నాలో ఏదో కొదువ వుంది. ఆ పుస్తకము చదివితే క్రైస్తవుడనయిపోతానా? నా కొరతల గల జీవితంలో చనిపోతే బాగుండును అని తలంచాను. 1979 నవంబరు నెలలో ప్రార్థించాను.

దేవుడెవరు? నన్ను రక్షించవచ్చు కద! ఆకాశంలో సిలువలో రక్తం కారుట చూచాను. క్రైస్తవుల దేవుడు సిలువలో చంపేసారా? చాల చర్చి ప్రాంతాల్లో సిలువను చూచేవాడిని. ఆ క్షణంలో ఒక స్వరం విన్పించింది. యేసే నిజమైన దేవుడు. ఆ క్రీస్తు తన మాటల్లో అందరి పాప పరిహారార్ధము సిలువలో మరణించానన్నారు. యాత్రికుడి సిలువ వద్ద పాపాలన్నీ పరిహరింపబడ్డాయి. చిన్న ప్రార్థన చేసాను. "యేసుప్రభువా నేను పాపిని". ఆ దినం నా గర్వం తీసివేసికొని వినయంతో అపవిత్రుడనని ఒప్పుకున్నాను. రక్తంతో కడిగారు. గొప్ప బరువు దిగిపోయింది. తెలియని శక్తి నాలో ఆవరించింది. ఇకను పాపము చేయకు అన్నారు. పాపంపై విడుదల యిచ్చారు. అన్ని అలవాటుల నుండి విడుదలనిచ్చాడు. చర్చికి వెళ్ళి పాస్టరుగారిని క్రొత్త నిబంధన అడిగి చదువుట కారంభించాను. తేనెకంటె మధురంగా ఉండేది. జక్కయ్య జీవితం చదువగానే నా పాపాలు తెలిసి అన్ని జ్ఞాపకం చేయగా అన్ని చెల్లించాను. మనుష్యులతో క్షమాపణ అడిగాను. సరిచేసికొన్నాను. నా విగ్రహాలన్నీ పెట్టెలో పెట్టేసాను. నిజము తెలిసికున్నాక భయం తగ్గింది. విగ్రహాలన్నీ పడవేసాను. నా భక్తి గూర్చి అందరికీ ఎందుకు చెప్పాలి? అని ఆలోచించాను. మత్త. 10లో అన్ని విషయాలు గ్రహించాను. మనుష్యుల ముందు క్రీస్తును గూర్చి ఒప్పుకోవాలని తెలిసింది. నా పరిస్థితి అమ్మ నాన్నకు తెలిసి చాల బాధ పడ్డారు. అమ్మ ఏడ్చింది. కారు మాట్లాడి తిరుపతి తీసికొని వెళ్ళారు. అక్కడ సాగిలపడమన్నారు. తలనీలాలిచ్చాను. ప్రతిరోజు ప్రయాణాలు డిగ్రీ చివరి సంవత్సరం చదివాను. విగ్రహాల ముందు క్రీస్తునే ప్రార్థించాను.

ఒక దైవజనునితో పరిచయముతో డేవిడ్ రాజుగారు చెప్పిన మాటల్లో అనేక శ్రమలు అనుభవించి పరలోక రాజ్యం చేరాలని పౌలు నేర్పుచున్నాడని తెల్పారు. గొర్రెపిల్ల రక్తంలో కడుగుకొన్నవారు శ్రమలు అనుభవించినవారు యింటివారే వ్యతిరేకిస్తారు జాగ్రత్త అన్నారు. వాక్యం బోధించారు. ప్రభువే ధైర్యమిచ్చారు. నేనిక విగ్రహారాధన చేయను అని తల్లి దండ్రులకు చెప్పాను. చాటుగా ప్రార్థించుట, చాటుగా వాక్యం చదువుకొనేవాడిని. దారిలో వాక్యం రహస్యంగా చదువుకున్నాను. సహవాసంలో బలపర్చారు. పాత స్నేహితులంతా ఆశ్చర్యపడి మత పిచ్చివాడయ్యాడని హేళన చేసారు. ప్రభువు నన్ను రక్షించారు. నాలో శాంతినిచ్చారన్నాను. క్రీస్తు కనబడ్డారు, మాట్లాడారని చెప్పాను. తర్వాత బాప్తీస్మం గూర్చి ఆలోచించాను. మారుమనస్సు తర్వాత 1980 అక్టోబరులో నీటి బాప్తీస్మము ద్వారా దైవప్రసాదని పేరు మార్చారు.

బాప్తీస్మ అనుభవంలో ప్రభువే ఆ దైవ జనునికి నా పేరు చెప్పారు. మా నాన్న



తనకు చెప్పలేదని చాల కోపముతో అరిచారు. నాన్నగారు సత్తనపల్లి వచ్చారు. ఎమ్.ఎ ప్రవేటుగా చదివాను. పూర్తి చేయలేక పోయాను. బ్యాంకు పరీక్షలు వంటివి చాల పరీక్షలు వ్రాసినా విజయం లేదు. రాత్రివేళ చీకటి శక్తులు వెంబడించేవి. చిన్న ఉద్యోగం కోసం, నా విడుదలకై ప్రార్థించమని. విశ్వాసులను కోరాను. భక్తసింగు గారి సహవాసం ఆరంభమయింది. అరవిందంగారు విజయవాడ బెంజమీను గారు ప్రసంగించేవారు. స్వచ్ఛమైన వాక్య బోధలో ఆత్మీయంగా ఎదిగాను. నాన్నకు గుండె బలహీనమయినందున నన్ను వేధించుట మానివేసారు. 1982లో పత్రికలో వ్రాసిన విషయాలు భక్తసింగుగారు సేవా ప్రారంభంలో నేను నీ చిత్తము చేస్తానని ప్రమాణం చేయగా, అద్భుతాలు చేస్తానని ప్రభువు చెప్పారు. వెంటనే ప్రభువా నీ చిత్తము చుట్టూ 1982 డిసెంబరు నెలలో మరొక ఆత్మీయ మలుపునిచ్చారు. ఉదయాన్నే మా నాన్న ప్రశ్నించారు. నీ గూర్చి చెప్పారు. ఇక్కడ వద్దన్నారు. చిన్నాన్న దగ్గర 8 నెలలు చిన్న పని చేసాను. స్వేచ్ఛగా ఆరాధనలలో పాల్గొన్నాను. భక్తసింగుగారి పుస్తకాలు చదువుట చాల యిష్టమయింది. తలక్రాఫ్టు వేయుటకు వెళ్ళనా అని అడిగితే మూడుసార్లు వద్దన్నారట. మరొకసారి యిపుడు వెళ్ళు అన్నారట. ఫ్రీగా తలక్రాఫ్ట్ సమయంలో క్రీస్తు సువార్త బోధించగా రక్షణ పొందగా క్రాఫ్ట్ వేయు వ్యక్తితో అక్కడే మోకరించి ప్రార్థించారట. ఈ అనుభవాలు నాకు స్ఫూర్తినిచ్చాయి. ప్రార్థన పెంచాను. 1983 జూన్ నెలలో స్వరం విన్నాను. లేచి బైబిలు చదువు. గలతీ 1:15 చదువు అని విన్పించింది అన్నాను.

సువార్తకు ప్రత్యేకిస్తున్నానన్న మాట ద్వారా సేవకు ప్రభువు పిలుస్తున్నారని గ్రహించాను. నాకు అనుభవం లేదు. నా సన్నిహితుడు ప్రభువు నిన్ను సేవకు పిలుస్తున్నాడన్నారు. మా నాన్నకు మెట్టుపల్లికి బదిలీ అయింది. నాన్నకు ఆరోగ్యం మార్పు వచ్చింది. మా నాన్న రహస్య క్రైస్తవుడిగా ఉండు లేనిచో నా యింటిలో వద్దన్నారు. ఆదివారం చర్చికి వెళ్ళి రహస్యంగా జీవిస్తానన్నాను. వద్దన్నారు. అమ్మ ద్వారా అడిగించారు. తలకొరివి పెట్టుట కుమారుని బాధ్యత ఉంది. నీవు చేయగలవా? లేదా అని ప్రశ్నించింది. బైబిలులో లేనిది నేను చేయనన్నాను. నీవు నాకు పనికి రావు. పున్నామ నరకం తప్పించుకొనుటకు కుమారుడు కావాలి ఆ కుమారుడు క్రీస్తు ఆయన ద్వారా నరకం నుండి విముక్తి అన్నాను. నేను వాకింగ్‌కి వెళ్ళి ఒక యింటిలో ఉండి ప్రార్థించుకొనేవాడిని. భక్తసింగ్ గారికి ఉత్తరం వ్రాసాను. ప్రసాద్‌గారు పీటరుగారి ద్వారా వచ్చింది. ఆ టెలిగ్రాములో ఉద్యోగం వచ్చింది. కాగితంపై వ్రాసి యిచ్చాను.

ఆస్తిలో హక్కులేదని వ్రాసి యిమ్మన్నారు. వ్రాసి యిచ్చాను. నాకు ఆస్తి అవసరం లేదు. ఎవరినైనా దత్తత తీసికోవచ్చు. క్రీస్తు సిలువ మోయుటకు సిగ్గు పడలేదు. నేను క్రీస్తు కొరకు పని చేయుటకు సిగ్గు పడనని చెప్పాను. కాగితం చదివి నీవు చచ్చిన వాడితో సమానమన్నారు. నీ ముఖం చూపవద్దన్నారు. అమ్మ, తొమ్మిదినెలలు మోసి పెంచాను. కనబడే దేవుళ్ళము మేమే కద! అందరి సోదరీల వివాహాలు అయిపోయాయి. ఆశలన్ని నా మీదే ఉన్నాయి. యిక్కడే వుండు అని చాల ఏడ్చింది.

నీ తల్లి కన్నీరు గొప్పదా, (క్రీస్తు కార్చిన) రక్తం, నా రక్తం గొప్పదా అని స్వరం విన్పించింది. నన్ను పెంచింది శరీరానికే గాని ఆత్మకై శ్రమించారు. ఆయన సృష్టికర్త, రక్షణకర్త అన్నాను. క్రీస్తుకు రెండు రెట్లు అధికారము వుందన్నాను. ఆమె కన్నీరు ఆగింది. 1983 సెప్టెంబరు 24న యిల్లు విడిచి బయటకు వచ్చాను. ప్రభువు ఆదరించారు. విశ్వాసి నన్ను తన యింట్లో చేర్చుకున్నారు. ఒక నెల రోజులు ఉద్యోగం చేసాను. ప్రభువు మాట్లాడేవారు. ఫరోవలె తండ్రి హృదయం కఠినం చేసారు. నా సేవ చేయాలని నా కోరిక అన్నారు. నాకు జ్ఞానం లేదు. పిరికివాడిని అన్నాను. మోషేకిచ్చిన వాగ్దానం నేను నెరవేర్చుదునని స్వరంతో మాట్లాడారు. ఆయన సన్నిధి నాలో వున్నది. 1984లో గోదావరిఖనిలో 8 నెలల తర్ఫీదు పొందాను. నన్ను సేవలో తొలగించాలని సైతాను చాల శోధనలు కల్గించాడు. చిన్నాన్న కలిసి తన ఆస్తి అంతా యిస్తాను. సేవ మానుకొని రమ్మన్నారు. నేను ఒప్పుకోలేదు. అనేక పాఠాలు నేర్పారు. వినయము తగ్గింపు నేర్చుకున్నాను. అక్కడివారు పిలిస్తే వెళ్ళి బలపడగలనన్నారు. బెంజమెన్‌గారు వచ్చారు. నేను సాక్ష్యం చెప్పాను. నన్ను హెబ్రోనులో సాక్ష్యం చెప్పమన్నారు. అక్కడ 1984లో హెబ్రోనులో ఉంచి అనేక పాఠాలు నేర్పారు. ఒంటరిగా వుండలేక పోయేవాడిని. చాల మార్పులు జరిగాయి. చెప్పుల దగ్గర పరిచర్య, సున్నం కొట్టే పని యిచ్చారు. హెబ్రోనులో నుండగా కల వచ్చింది. యిది దేవుని చిత్తం కాదు. ఆ రోజే ఉత్తరం అందింది. ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది వెళ్ళు అన్నారు. ప్రభువు వద్దని తప్పించారు. చదువుకొనుట నా చిత్తం కాదు. ఉద్యోగిగా అది వదులుకొని సేవకై రావడము ధన్యత అన్నారు.

హిందూ ఆచారంలో కుమారుని ప్రాముఖ్యత ఏమి? నీ అభిప్రాయం ఏమి? వారికి నరక శిక్ష వస్తే దేవుడు పక్షపాతి అవుతాడు. నేను హిందువుడను కాని క్రైస్తవుడనయ్యాను. సేవకు వచ్చాక ఉద్యోగం లభించింది. అది నా సాక్ష్యంకు ఆధారమయింది. మీర్జాలగూడా పంపారు. సత్యనాధంగారితో 18 నెలలు పని చేసాను.



ఖమ్మం జిల్లా భద్రాచలం సమీపాన కొండ ప్రాంతంలో సేవ చేయుటకు దేవుడు సిద్ధపరిచారు. ఒక వూరు నుండి మరొక వూరు వెళ్ళాలంటే 7 గంటలు పట్టేది. ఒకసారి నక్సలైట్లు ఎదురయ్యారు. ఎవరెదురైనా చంపేస్తామన్నారు. చంపితే పరలోకం వెళ్ళగలమన్నారు. నన్ను నమ్మలేదు.

ఖమ్మము నుండి తిరుపతికి బదిలీ చేసారు. చుట్టు ప్రక్క గ్రామాల్లో యవ్వనస్తుల మధ్య సేవ కొనసాగించాను. ప్రభువు చాల తోడుగా ఉండి నా సేవను ప్రోత్సహిస్తున్నారు. ఏ కులమైన, మతమైన యేసుక్రీస్తు అందరికీ ప్రభువు. ఒక జాతి ఒక ప్రాంతం కొరకు క్రీస్తు రాలేదు. అందరినీ ఆహ్వానిస్తున్నారు. నేనే మార్గము సత్యము, జీవము అని బోధిస్తున్నారు. మేకలు రక్తం వలన పాప పరిహారము పొందము. క్రీస్తు రక్తము వలనే. క్రీస్తు మరణించి తిరిగి లేచారు. క్రీస్తు గొప్ప రక్షకుడు. నా సత్యాన్వేషణలో గాయాలు పొందిన క్రీస్తు దర్శనం నా జీవితాన్ని మార్చింది. స్వకీయులను వదిలి క్రీస్తును వెంబడిస్తూ అనేక మందికి క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నాను. ప్రతి ఒక్కరము సాక్షులమే. అట్టి కృప చదువరులందరికీ దేవుడు అనుగ్రహించు గాక. కనబడి మాట్లాడు అని ప్రార్థించండి. ఆమెన్.

## 42. అన్య జనుల కుటుంబములో జన్మించాను. నాన్న త్రాగుబోతుగా అమ్మ అన్యాయపు సొమ్ము ఆశించే బలహీనతలు తట్టుకోలేక యిల్లు వదలి ప్రవేట్లు చెప్పి జీవించాను. ప్రవేటు చెప్పే విద్యార్థుల తండ్రి క్రీస్తును పరిచయం చేయగా క్రీస్తు బిడ్డనై సేవలో లీనమయి ఆనందిస్తున్నాను

బ్రదర్ మురళి, ఎమ్. ఎ.
**హైదరాబాదు, ఎవాంజిలిస్టు**

"మనము దీన దశలో నున్నప్పుడు ఆయన మనలను జ్ఞాపకము చేసికొనెను"
**– కీర్తనలు 136:23**

**పరిచయం:**

ప్రభువు నామములో మీకు వందనాలు. నా స్వీయ సాక్షము వివరించు ధన్యతకై దేవునికి స్తుతులు. నా పేరు మురళి. ఎమ్. ఎ. చదివాను. అందరికీ ప్రవేట్లు చెప్పేవాడిని. అన్ని భాషల వారికి అన్ని పార్టీల బిడ్డలకు ఇంగ్లీషులో ప్రవేట్లు చెప్పి బ్రతికేవాడిని. యింటికి పెద్దవాడిని. యిద్దరు చెల్లెళ్ళు, తమ్ముడున్నారు. నాన్నకు త్రాగుడు అలవాటుండేది. అమ్మ వడ్డీ వ్యాపారి. చీట్లు వేస్తూ, వస్తువులు తాకట్టులో స్వంతం చేస్తూ అరాజకంగా జీవించే జీవనాన్ని సహించలేక యిల్లు వదిలి వెళ్ళి ప్రవేట్లు అనే వృత్తిలో జీవించసాగాను. ఆ శాపం మాపై రారాదని యిల్లు వదిలి వేసాను. మిగిలిన బిడ్డలకు తన డబ్బులిచ్చేది. అన్ని పండుగలకు స్టూడెంట్స్ నాకు బట్టలు కుట్టించేవారు. విహార యాత్రలకు తీసికు వెళ్ళేవారు. నాకు పెండ్లి అయింది. ఒక బాబు కల్గాడు. నాకు యిల్లు కట్టిపెట్టి పోషిస్తామన్నారు.

క్రైస్తవ కుటుంబంతో నాకు పరిచయము కల్గింది. మెదక్ చర్చికి రమ్మని ఆహ్వానించారు. ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఆ చర్చిలో మూడుసార్లు నా పట్ల ప్రవచనము చెప్తూ దేవుని సేవ చేస్తానన్నారు. నేను హిందూ ధర్మాల్ని ఆచరించే వాడిని. అయ్యప్ప మాల వేసికొన్నాను. మా కులము చాకలి అయిన ఆ పని చేయలేదు. నా తల్లిదండ్రుల ప్రేమ, తోబుట్టువుల ప్రేమ లేదు. నా తల్లిదండ్రులు వచ్చి నన్ను పిలచి నాకొక ఉద్యోగం యివ్వదలిచారు. త్రాగుడుకు దూరంగా ఉండేవాడిని. నా తమ్ముడు పెద్ద యిల్లు తనకే కావలన్నాడు. యిష్టమున్న చిన్న కొడుకుకు ఆస్తి యివ్వదలచింది. చెల్లి భర్త స్వార్థపరులు. వారంతా తిని త్రాగేవారు. వస్తూ గుండె



జబ్బుతో చెల్లి భర్త చనిపోయాడు. నాకు ఆస్తి ఏమి యివ్వవా? అని అడిగాను. నాకు ఏమి యివ్వలేదు. చెల్లెళ్ళు వున్న యిల్లు స్వంతం చేసికోదలిచారు. నేను ప్రయాణం చేయుచుండగా ఒక సిలువ నాకు సమీపిస్తూ కన్పించింది. పాస్టరుగారు కన్పించి ప్రభువు నిన్ను వాడుకుంటాడేమో అన్నారు. చర్చికి రావాలా అని అడిగాను. రమ్మన్నారు. చర్చికి వెళ్ళుట ఆరంభించాను. మా వారంతా క్రీస్తును నమ్ముట కిష్టపడలేదు. అత్తగారు కుటుంబం వారు కూడా విమర్శించారు. వెలి వేస్తానన్నారు. నా భార్యను కూడా విడదీసి తీసికెళ్ళండన్నాను. నా భార్య చర్చికి రానంది. పుట్టింటి వారు భోజనంలో కారం పులుపు వేసి బాధించేది. నెలకు సరిపడే సరుకు నష్టం చేసేది. నేను కొట్టింది కన్పించేది. దొంగ ఏడ్పులు మనుష్యుల సానుభూతి పొందేది. నేను చర్చికి వెళ్ళుట కిష్టం లేక నా భార్య బంధువులు చాల వ్యతిరేకించారు. నాకు విదేశంలో ప్రవేశం కల్గించినచో దేవుడిని మర్చిపోతాడని తలంచారు.

నా అత్తగారు చాల దూషించింది. చర్చికి వెళ్ళవద్దని నా భార్యను నిర్బంధించింది. నా భార్య వాకిలి ఊడుస్తూ రాయి గ్రుచ్చుకొని గాయమయింది. కాలు తీసివేయాలన్నారు. ఉపవాసముండి ప్రార్థించాను. ఆపరేషన్ లేకుండా దేవుడు స్వస్థపరిచారు. ఆడవారికి చాల తెలివితేటలుంటాయి. నా భార్యను ఆమె తల్లి తీసికొని వెళ్తానంది. మందులు కొని యిచ్చి వచ్చాను. నా భార్య అత్తగారు యిల్లు తాళం పెట్టి వేరే ఊరు వెళ్ళి దూరం చేసారు. నేను ప్రార్థనలో ఉండగా ప్రభువు తన సేవ చేయాలని నేను రక్షణ పొంది బాప్తీస్మం ద్వారా క్రీస్తు రక్తంచే కడుగబడి సిలువ శక్తిలో జీవించుచు నుండగా ప్రవచనం ద్వారా సేవ చేయాలని ప్రోత్సాహం అధికమయింది. నా తమ్ముడు తన యింటి అద్దెలు తీసికొని విలాసంగా గడుపుచున్నాడు. నా తల్లికి నా యెడల ప్రేమ లేదు. మా తాత నా పేర కొంత ఆస్తి వ్రాయగా నా తమ్ముడు చెల్లెళ్ళు సంతకాలు పెట్టాలి గనుక లక్ష లంచం అడిగారు. నా తల్లి మనస్సు మారాలని ప్రార్థించాను.

కొంత డబ్బు చెల్లించి ఆ డబ్బు ప్రభువు సమకూర్చారు. తండ్రి లేదు. అమ్మ ఎడల జాలి పడ్డాను. అమ్మను పలుకరించి ఆదరించాను. అమ్మ బంగారము డబ్బు నేను తీసికోదలచానని నిందించారు. అమ్మ ఒకసారి చాల ఏడ్చింది. తమ్ముడుకి అనారోగ్యంగా ఉందని నన్ను అమ్మను తీసికొని ఆస్పత్రికి వెళ్ళాము. కామెర్లు ముదిరి పోయాయి. నేను పాస్టరుగారిని తీసికొని ప్రార్థన చేయించాను. ప్రభువు తమ్ముడు మరణిస్తాడని చూపించారు. నా తమ్ముడు మరణములో తలకొరివి చేయాలన్నారు. నేను చేయనన్నాను. నా దేవుడు యిట్టి ఆచారాలు చేయనివ్వరు అన్నాను. ఆస్తి ఉన్న

మా తమ్ముడు సుఖపడలేదు. నా తమ్ముడి భార్యలో ధనగర్వం తగ్గిపోయింది. అన్ని బలాల కన్నా దైవ బలము గొప్పది. క్రీస్తు ప్రేమ గొప్పది. నా భార్య, బాబు, అమ్మ నన్ను సమీపించారు.

నా భార్య షుగరు వ్యాధితో చనిపోయింది. నాకు బాబున్నాడు. నేను తిన్నానా లేదా అని ఆలోచించక, నన్ను చర్చి వదిలి రమ్మని బెదిరించింది. నేను క్రీస్తును వదులుకోనన్నాను. నాకు సరియైన బుద్ధిగల భార్య కాదు. నాశనమయింది. నా కుమారుడిని నా భార్య అక్క చేరదీసింది. నీ పిల్లలను నీవు చూచుకో. నా బాబును నేను చూచుకుంటానన్నాను. నా బాబు నా దగ్గరకు వచ్చి డిగ్రీ చదువుకుంటానన్నాడు. మనకు మంచి జరుగక పోవుటకు కారణము మన బలహీనతలని గ్రహించాలి. దేవుడు నాకేమి చేస్తాడో కాదు నీవు దేవునికి ఏమి చేస్తున్నావో ఆలోచించు. నేను క్రీస్తు నామంలో సేవ చేస్తూ పాటలు పాడుచూ ఆరాధిస్తూ ఆత్మ జాలరిగా జీవిస్తున్నాను. నా రాబడిలో దశమ భాగము ప్రభువుకిస్తాను. ప్రతి సంపాదనలో కొంత దేవునికి ప్రేమతో యిస్తూ ఆనందిస్తున్నాను. అడ్డులన్నీ తొలగించాడు. నా చెల్లి అమ్మను చూచుకుంటానని తీసికొని వెళ్ళి ఆమె నగలన్నీ కాజేసింది. నా మెడలో నగలు చిన్నమ్మాయికి యిచ్చాను. నీకు భార్య, పిల్లలు లేరు కద నీకెందుకు? నలుగురికి యివ్వాలి, న్యాయం కద అంది. అన్ని యిచ్చేసానన్నది. నేనే భోజనం పంపి తల్లిని ఆదరించేవాడిని తల్లికి ఓర్పుతో పరిచర్య చేసాను. క్రీస్తు ప్రేమను చూపాను.

నా పట్ల ప్రభువు ఎన్నో ఉపకారాలు చేసినందుకు కృతజ్ఞతతో సేవిస్తూనే ఉన్నాను. స్వంత అమ్మ, సోదరీలంతా స్వార్థపరులుగా ఉండగా, తమ్ముడు ద్రోహం చేసి మరణించాడు. క్రీస్తు నన్ను ప్రేమించి ఆదుకున్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చిన ఎన్ని విమర్శలు వచ్చిన నా క్రీస్తును సంఘాన్ని వదులుకోలేదు. ఆ క్రీస్తు నా అవసరాలు తీర్చారు. భర్తకు సేవ చేయకుండా తన తల్లిని నమ్మి నా భార్య నష్టపడి మరణించగా దేవుడు నాకు తోడుగా ఉండి దీవించారు. దేవునికే స్తోత్రము. ఆమెన్.



## 43. ఎండిపోయిన నా జీవితాన్ని పచ్చదనంతో చిగురింపజేసి గొడ్రాలిగా అవమానింపబడిన నన్ను తల్లిగా దీవించారు. మరణము నుండి రక్షించారు. స్వరంతో మాట్లాడి దర్శించారు. ఆత్మ జాలరిగా కీర్తిస్తున్నాను

**శ్రీమతి ఈగంటి బ్యాలమ్మ, C/o. బ్రదర్ సతీష్ పాల్**
**ఫోన్: 91 9848623863**

**"గొడ్రాలా, పిల్లలు కననిదానా జయకీర్తననెత్తి ఆనందపడుము" – యెషయా 54:1**

**పరిచయం:**

దేవుని ప్రశస్తమైన నామమునకు మహిమ కలుగును గాక. మీ అందరకు యేసు నామములో శుభాభివందనములు. అమ్మ అనేది ఒక కమ్మని మాట. అమ్మ అని పిలిపించుకోవాలని ప్రతి స్త్రీ కోరుకుంటుంది. నా పేరు బ్యాలమ్మ చాగంటి. నా తల్లిదండ్రులది గొల్లపాలెము. నా తండ్రిపేరు సుబ్బారావుగారు. నా తల్లి పేరు సత్యవతి. వారికి పదిమంది సంతానములో నేను నాల్గవ కుమార్తెను. నాకు యుక్త వయస్సులో వివాహము జరిగించారు.



చాలాకాలము వరకు సంతానము లేని స్థితిలో అమ్మను కావాలని చాల కోరుకొనేదానను. నన్ను స్వజనులంతా చాల హీనంగా చూస్తూ నాకు చాల బాధ కల్గించేవారు.

నాకు మరణించాలన్న బాధ కల్గేది. నాకన్న చిన్నవారికి నా చెల్లెలికి బిడ్డలు కలిగినందున అవమానాలపాలయ్యాను. పిల్లలు లేరన్న బాధ నన్ను చాల కృంగదీసేది. నా స్వంత వారి బిడ్డలను గాని తెలిసిన వారి బిడ్డలను గాని ఉయ్యాలలో నుండి నా చేతులలోనికి తీసికొనదలచినపుడు నన్ను నివారించి, త్రోసివేసి, నీవు ముట్టుకోరాదు, గొడ్రాలివన్న తృణీకారభావంతో ముట్టుకొననీయలేనందున ఏడ్చేదానను. బిడ్డలు లేకపోతే యింత వేదన, శాపంగా బాధపడాలా? అని యోచించేదానను. చిన్నచూపు చూడబడినపుడు నేను దేవుని సన్నిధిలో కన్నీరుకార్చి ప్రార్థిస్తూ బిడ్డలనీయాలని ప్రార్థన ద్వారా ఆయనపై ఆధారపడుట ఆరంభించాను. ఒకరోజు చాల అవమానము

అనుభవించి ప్రార్థించి నిద్రపోగా ఒక దర్శనాన్ని చూచాను. కిటికీలో గుండా ఒక ఆకారాన్ని చూచాను. ఎవరు మీరు? అని అడిగాను. నేను సర్వవ్యాప్తిని, నీదేవుడను అన్నారు.

మా దేవుడు మీరు కాదన్నాను. నేను సర్వవ్యాపిని అన్నారు. అందరి దేవుళ్ళతో పాటు క్రీస్తు పటము సంపాదించి ఆరాధించుటకు ఆరంభించాను. ఆ తర్వాత ప్రత్యేకంగా యేసుప్రభువునే ఆరాధించాలని తెలియజేస్తూ నాకు మరలా కనబడి నీకు సమాధానము కలుగు గాక అని పలికారు. నేను తప్ప వేరే దేవుడు లేరని చెప్పారు. ఆ తర్వాత ప్రభువు నా గర్భము తెరిచారు. గర్భవతినయ్యాక మంచి బాబును పొందాను. తర్వాత పాపనిచ్చారు. పాపకు అతిమూత్ర వ్యాధి, కోరింతదగ్గుతో మూడు సంవత్సరాలుగా స్వస్థత రాలేదు. చాల బలహీనమై బిడ్డ చిక్కిశల్యమయింది. జీర్ణశక్తి తగ్గిపోయింది. ఒక తెలిసిన డాక్టరు గారి దగ్గరకు తీసికొని వెళ్ళగా ఒక మందు సీసా యిచ్చి, నీ బిడ్డ యిక బ్రతకదని చెప్పారు. నేను మిషను కుట్టేదాన్ని. నేను ఏడుస్తూ అన్ని పనులు ఆపేసాను. అప్పులపాలయ్యాము. యిద్దరము చనిపోదామని తీర్మానము చేసికొన్నాను. ఒక స్త్రీ కలిస్తే ఏదో మాటలు చెప్పి ఓదార్చింది.

నా తల్లి కూడా చాల ఆదరించి ధైర్యము చెప్పింది. పాప మరణ స్థితికి చేరింది. అమ్మతో నేను వెళ్ళిపోతానని చెప్పగా నాకు తెలిసిన చెల్లి క్రీస్తుకు ప్రత్యేక స్థానమిచ్చి నా బిడ్డకు స్వస్థతనీయుడని బిడ్డను ప్రభువుకు అప్పగించు అని హెచ్చరించింది. నా తల్లి క్రీస్తును నమ్మనందున నిరుత్సాహపర్చింది. "నేనెన్నో అద్భుతాలు చేస్తారని" చెప్పిన విశ్వాసి మాటలు మారుమ్రోగుచుండగా నేను చనిపోతే ఆత్మహత్యతో పాటు పాపను చంపి హత్య ఎట్లు చేయగలను? అని ఒక నిర్ణయానికి వచ్చాను. బట్టలు తీసికొని తిరిగి నా యింటికి బయలుదేరాను. మానసికంగా ఒత్తిడిలోనున్నానని తల్లి బాధపడింది. నా దగ్గరకి ప్రార్థించే యిద్దరు వ్యక్తులు వచ్చి వారి మందిరానికి ఆహ్వానించారు. నీ బిడ్డకు స్వస్థత లభిస్తుంది నమ్మండని ఆ విశ్వాసులు చెప్పారు. అగ్రకులస్తులు ముదునూరులో స్వస్థత శాలకు వెళ్ళుచుండగా నేను కూడా వెళ్ళిపోవాలి.

క్రైస్తవులు మోకరించి ప్రార్థించుట గాన మందిర ఆరాధన విధానము తెలియదు. మొదటిసారిగా వెళ్ళిన మందిరములో నా పాపభారముతో నిండిన కుండ పగిలి కారిన నీరు వలె కన్నీరు ప్రవహించగా పశ్చాత్తాపంతో ప్రార్థించాను. చాల నెమ్మది పొందాను. నా బిడ్డను బ్రతికిస్తే వారిచ్చిన ప్రార్థన నూనె వ్రాస్తూ ప్రార్థించి, నమ్మకమైన



సాక్షిగా జీవిస్తానని ప్రమాణం చేసికొన్నాను. విశ్వాసంతో కన్నీరు విడిచి ప్రార్థించగా నెమ్మదిగా ఆరోగ్యవంతురాలయింది. ప్రభువు బిడ్డలు దర్శించేవారు. దేవుని ప్రణాళిక ప్రకారము ప్రభువు నన్ను సేవ చేయమని తెల్పారు. సేవా పిలుపు ఆధారంగా మరణించదలచిన నన్ను బ్రతికించుట మాత్రమే కాదు. మరణస్థితికి చేరిన నా బిడ్డను ఆయన రక్తధారల శక్తితో బ్రతికించారు.

క్రీస్తు కొరకు నమ్మిన నమ్మకమైన సాక్షిగా యింటింటికీ వెళ్ళుచూ, నా సాక్ష్యముతో పాటుగా సువార్తను బోధించుచూ ప్రభువుకిచ్చిన మాటను పాటిస్తూ క్రీస్తును మహిమ పర్చుచున్నాను. మరొకసారి దర్శనమిచ్చి ప్రభువని ఒప్పుకొనని స్థలములలో సేవ చేయాలని తెల్పారు. నా భర్తకు తెల్పాను. ముందు ఒప్పుకొనలేదు. ఎవరో ఒకరు మిషను కుట్టుకుంటూ వచ్చే స్త్రీలతో క్రీస్తును గూర్చి చెప్పుచుండగా వందలాది మంది రక్షణ పొందు ధన్యతనిచ్చారు. స్వరంతో మాట్లాడు దేవుడు ఆయన దర్శనాలిస్తూ నా బిడ్డను దైవ సేవకునిగా ప్రభువు పనిలోనుంటున్నారు. గొప్ప అద్భుతాలను కళ్ళారా చూస్తున్నాను. నన్ను గొడ్రాలని నిందించిన వారు నేడు వారునన్ను ప్రార్థించమని అడుగుచున్నారు. దుఃఖభరితులను ఆదరించువాడు. ఎందరో అమ్మా అని పిలుస్తారు. నా కుమారుడు సేవ సఫలము చేస్తున్నారు. ఎడారిలో సెలయేరుగా ఆత్మీయ సమృద్ధినిస్తున్నారు. దేవుడు మిమ్ములను దీవించు గాక ఆమెన్.

## 44. హీనమైన జాతిలో జన్మించి ప్రజలను మోసంతో డబ్బులు సంపాదించి వ్యసనాలపాలైన నన్ను క్రీస్తు వెలుగు చూపి వెదకి రక్షించారు. క్రీస్తుకు నమ్మకమైన దాసుడనై సేవిస్తున్నాను.

పాస్టర్ జాన్‌పాల్, ఖమ్మం
C/o. ఎలీషా ఏలియా సీయోను నాదము
ఫోన్ : 7672001887

**"నిన్ను అన్యజనులకు వెలుగుగా వుంచియున్నాను" – అపో.కా. 13:47**

**పరిచయం :**

ప్రభువు నామములో మీకు వందనాలు. పరిచయం చేసిన ఎలీషాగార్కి వందనములు. చిలకజోస్యం చెప్పే జాతికి జంగాల వంశములో జన్మించాను. నా పేరు జాన్ పాల్.పి, చెన్నూరు గ్రామము, కల్లూరి మండలము గార్ల భయ్యారం అనే గ్రామములో సేవ చేస్తున్నాము. ఎక్కువగా మా జాతివారు ఊరు బయట చిన్న గుడిసెలు వేసికొని వుంటాము. మేము ఎక్కువగా విగ్రహారాధన చేసేవారము. రక్షణ పొందిన వారిలో తక్కువసంఖ్య గలవారు మా కులస్తులుగా ఉన్నారు. దేవుడంటే యిష్టం లేదు. క్రీస్తు తక్కువ వాళ్ళ దేవుడు. యితర దేశాల దేవుడని తలంచేవాడిని.



బ్రతుకుట చేతకాక ఈ మతం తీసికొన్నారని భ్రమపడేవాడిని. చిలక జ్యోతిష్కులు పంచాంగాలు చెప్పేవారము. వాస్తులు, శాస్త్రాలు చూచి అనేకులను మోసం చేసి బ్రతికేవారము. మేము చేసే పనులన్నీ నమ్ముచున్న రోజుల్లో అది తప్పు అని తెలియజేయుటకు 2001లో ప్రభువు నన్ను రక్షించాడు. దేవునిపై విశ్వాసం లేక లోకస్తులతో కలిపి పోయిన నామకార్థ క్రైస్తవులు లేకపోలేదు. నా తల్లికి యిద్దరు కుమారులు, యిద్దరు కుమార్తెలు జన్మించారు. మా కులంలో 5 లేక 7 తరగతులు వరకు చదివేవారుంటారు. ఆషామాషీగా 5వ తరగతి చదివాను. నాకు తెలుగే సరిగ్గా రాదు. అమ్మ చనిపోయింది. నేను పెద్ద కుమారుడను గనుక చిన్న వయస్సులో వివాహాలు చేసేసి వారికి వస్తువులిచ్చి కుటుంబ భారం భరించాలని అప్పగించేస్తారు చిలక జాతకమెలా వచ్చింది? సత్యమున్నదా?



18 సంవత్సరాల వయస్సులో రామచిలుక పచ్చగా వుంటుంది. చెట్ల తొర్రలలో సంపాదించే వారము. కొంత పెద్దదయ్యే వరకు పెంచేవారం. రాముడు, వినాయకుడు మొదలు బొమ్మల పటాలు చీట్ల పేకలతో 100 కార్డులు తయారు చేసేవారము. కొంత జ్ఞానము వచ్చాక చిలక నోటిలో పెట్టేవారము. నెలరోజులు తర్ఫీదు యిచ్చేవారం. కార్డు తీయుటలో చిలక నేర్పరి అయింది. కాషాయి వస్త్రాలతో దండలు వేసికొని బొట్టులు పెట్టుకొని జరిగేవి, జరగబోవునవి చెప్పుతానని అరుస్తూ వీధులన్నీ తిరిగేవాడిని. ఉన్న దోషాలకు పంచాంగము చెప్తానేవారము. జాతకము చెప్పేవారి జాతకాలు సరి లేకపోగా కూటి కొరకే కోటి విద్యలన్నట్లు చెలామణి అయ్యాము. జాతకానికి కూర్చున్న వారిని పేరు అడిగేవాడిని. ప్రజలు అమాయకులుగా కొందరున్నారు. ప్రాణాన్ని రక్షించుకొనువారు పోగొట్టుకుంటారు. వెంకటేశ్వర్లు పేరున్న కార్డు చిలకను తీయమంటాను. నా సైగలను బట్టి కార్డు తీసి తీసికొని రెండు రూపాయలు యిమ్మని చెప్పి అది సత్యమని అభిమానిగా మారిపోతాడు. గవ్వలు తీసి చరిత్రంతా చదివే వాడిని. నీ జీవితంలో అంటేది అంటుట లేదు. ముట్టుట ముట్టుట లేదు. సంతోషం లేదు. చికాకులు చిక్కులున్నాయి. శాంతి లేదనగానె అట్లే ఉన్నాననేవాడు. గుండెల్లో భయం కల్గించేవాడిని. అతనిని మోసము చేస్తూ లేని విషయాలు కల్పించి చెప్పేవాడిని. దానికి పరిష్కారము తెలుసా అనేవాడికి నేనొక హీరోగా మారేవాడిని. చిక్కులు పోయి శాంతి కావాలంటే నీ కుటుంబము పాలు పొంగినట్లు వుండాలంటే నీకు బాగు చెయ్యాలని చెప్పగానే, కొన్ని సామాగ్రి కావాలని చెప్పేవాడిని. ఇరవై వేలు కావాలి అనేవాడిని. నల్లకోడిపెట్ట అడిగేవాడిని. కోడి తప్పదనే వాడిని. 10వేలు ప్రాణభయంతో యిచ్చేవాడు. కోడి కోసి రక్తంతో బొట్టు పెట్టేవాడిని. ఈ రీతిగా అమాయకులను మోసం చేసి డబ్బులు సంపాదించే వాడిని. చాలమందిని నష్టపెట్టాను. త్రాగుడుకు బానిసయ్యాను. 4 లేక 5 సీసాల త్రాగుడు త్రాగేవాడిని. తాత, నాన్న, నేను కలిసి ముగ్గురము మోసగాళ్ళుగా బ్రతికి, త్రాగినందున మరణము సమీపించాను. నా తల్లి నన్ను మార్చాలని ఎన్నో ప్రయత్నాలు చేసింది. పసరు పోయించి త్రాళ్ళు కట్టించింది. యివన్ని బ్రతుకుటకే గాని బాగు చేయుటకు కాదు. యిల్లు కూడా చేరక బయట దెబ్బలు తిని బాధ పడ్డాను. పెళ్ళి చేస్తే మారతాడని నా తల్లిదండ్రులు తలంచారు.

ఎవరికైనా సంతోషము కావాలంటే దేవునికే సాధ్యము. ఆయన సన్నిధిలోనే నిజమైన నెమ్మది ఆనందం క్రీస్తులోనే లభిస్తుంది. స్వార్ధలాభము కోసం పెండ్లి

కావాలన్నాను. పెండ్లి చేయుటకు త్రాగుడు మానాలంది. సరే అన్నాను. 20 రోజుల్లో పెండ్లి కావాలన్నాను. మీ అబ్బాయికి చెడు అలవాట్లున్నాయా అని అడిగారు. ఏ అలవాటు లేదన్నారు. తెల్ల అమ్మాయిని చేసికొంటానని తెల్పింది. పెద్దలంతా త్రాగుట చూచి బాధపడ్డాను. త్రాగుట ఆరంభించాను. నా భార్యను కొట్టి బాధించేవాడిని. 2 నెలల తర్వాత భార్యను పుట్టింటివారు తీసికొని వెళ్ళిపోయారు. దీనితో బాగా త్రాగేవాడిని. మా వాళ్ళు నా ప్రవర్తన పట్ల విసిగిపోయి నా వస్తువులన్ని నాపై విసిరివేసి చనిపో అన్నారు. ఆ రోజు 3గంటల వేళలో బయట రోడ్డుపై పండుకున్నాను. ఎవరి యింటికి వారు వెళ్ళిపోయారు. నాపైకి వెలుగు నాపై దిగింది. ఒక్క సెకనులో వెలుగు పోయి వర్షం ఆగింది. తెల్లవారి లేవగానే సిగరెట్టు త్రాగేవాడిని. నీవు మరణిస్తే ఎక్కడికి వెళ్తావు? నీ బ్రతుకు మార్చుకో అన్న మాటలు విన్పించాయి. ఆలోచనలో పడ్డాను మా తాతకై లైను కట్టేవారు. సోదె చెప్పేవాడు. నేను త్రాగుడు ఆపివేసాను. దిగులు పడసాగాను. వెలుగు దయ్యం వల్లనని గ్రహించి తాతతో తాయత్తు కట్టించుకోదలిచాను. ఈ జాతకాలు మనిషిని బ్రతికించలేవని చెప్పాడు.

మాతాత నిన్ను మార్చగలిగినవాడు దేవుడొక్కడే చర్చికి వెళ్ళమన్నాడు. ఈ జాతకాలు అబద్ధమన్నాడు. చర్చికి వెళ్ళసాగాను. అపో. 16:16 “పూతోను దయ్యము పట్టినదై యజమానులకు లాభము తెచ్చుచుండెను. అది పౌలును వెంబడించి ఈ మనుష్యులు సర్వోన్నతుడైన దేవుని దాసులు. వీరు మీకు రక్షణ మార్గం ప్రచురించుచురై యున్నారని కేకలు వేసెను”. సర్వోన్నతుడైన దేవుని దాసుడన్నది” ఒకని మార్గం సరిగా కన్పిస్తుంది. చివరకు మరణమునకు దారి తీస్తుంది. యేసే నిజమైన దేవుడు సాక్ష్యము చెప్పింది. ఆ దయ్యం పట్టిన పూతోను, నా బ్రతుకులో భయంతో పాస్టరమ్మగారిని చేరి సంప్రతించగా, యేసు నిన్ను ప్రేమించి వెంబడిస్తున్నాడని ఆమె ప్రవచనాత్మకంగా తెల్పింది. 2001 నుండి 2003 వరకు ఆత్మీయంగా బలపడి పశ్చాత్తాపపడి క్రీస్తును రక్షకునిగా స్వీకరించాను. నా భార్య గురించి పాస్టరుగారు అడిగారు. నా భార్య సోదరులు చంపుతారని చెప్పగా నేను మారిన వ్యక్తిగా ప్రార్థన చేసి పంపుతాను అని 120రూ డబ్బు బట్టలు యిచ్చాడు. నులకతాడుతో బెల్టు కట్టుకున్నాను.

అత్తగారిల్లు చేరాను. నీకు విశ్వాసముందా? నీటి బాప్తీస్మము అనుభవంలో వున్నావు. ధైర్యంగా వెళ్ళు అని పాస్టరుగారు ప్రార్థించి పంపారు. నా బావమరుదులను తప్పించమని ప్రార్థించుకున్నాను. నీకు భర్త ఎందుకే అని మంగళసూత్రం పొయ్యిలో



వేసేసింది. మా మామగారు మోసం చేసి పోతురాజు కథలు చెప్పేవాడు. యిదివరకు అల్లుడు కాదు, యేసును నమ్మిన అల్లుడిని అన్నాను. నీవు పో అని మామయ్య అస్యహించుకున్నాడు. నా భార్య గుడిసెలో నుండి ఏడుస్తుంది. నా భార్యకు నా ప్రార్థన ద్వారా మారు మనస్సు యిచ్చినందున నా భర్తతో వెళ్తానన్నది. మందు పెట్టావు యేసు మందు పెట్టావన్నారు. నా బిడ్డను పంపుతానన్నారు. నా భార్యను తీసికొని చొక్కా కొనిచ్చారు. ప్యాంటు కొని యిచ్చారు. భార్య నా దగ్గరకు వచ్చింది. 19 సంవత్సరాలుగా నాతో ఉంటుంది.

నా భార్య ఒక్క సంవత్సరము నా మార్పు గమనించి ఆమె నీ దేవుడే నా దేవుడని క్రీస్తును నమ్మి బాప్తీస్మం తీసికొన్నది. ప్రభువు కృప వల్ల యిద్దరము క్రీస్తులో బలపడి పల్లెటూరు చేరి ఒక్క వృద్ధురాలితో సేవ ఆరంభించాను. గతంలో వాస్తులు చెప్పువాడిని నిరాకారంగా నున్న భూమిని నివాసయోగ్యంగా మార్చాడు. నేను ఆరాధించే దేవుడు అరణ్యంలో మన్నాను కురిపించిన గొప్ప దేవుడు. మోషే ప్రార్థించగా బండలో నుండి నీరు రప్పించిన దేవుడే నా దేవుడు. చెడుతనం విడిచి మార్గం మార్చుకోవాలి. నీ మనస్సు మార్చుకో. బ్రతుకు మార్చుకో. శాపాలు కొట్టివేయగల వాడు. త్రాగుబోతులను వ్యభిచారులను మార్చు దేవుడు నా రక్షకుడు. కొన్ని సందర్భాలలో నూతిని త్రవ్వు సమయంలో ప్రార్థించగా అద్భుతంగా నీరు పడింది. అద్భుతము చేసారు. నా ప్రార్థన బలపర్చారు. నీ దేహమునకు దీపం కన్నే. మనస్సు మార్చుకో సోదరీ, సోదరా. ప్రభువు దీవించు గాక. ఆమెన్.

# 45. అగ్రకులంలో జన్మించి క్రైస్తవులను ద్వేషించాను సత్యాన్వేషణలో సత్యమైన క్రీస్తు సిలువ దర్శనము పొందాను. నా భార్యతో కలిసి క్రీస్తు కొరకు సేవకుడనై దేవునికిస్తున్నాను


బ్రదర్ అబ్రాహామ్ గారు
(వెంకట రామకోటేశ్వరరావుగారు)
తండ్రి సన్నిధి మినిస్ట్రీస్, నర్సీపట్నము


**"నేనే మార్గమును సత్యమును జీవమునై యున్నాను" - యోహాను 14:6**

**పరిచయం:**

ప్రభువు ఘనమైన నామములో మీకు నా శుభాకాంక్షలు. యేసుపైనను ఆయన అనుచరులైన విశ్వాసులపై మిషనెరీలపై ఆరోపణలు చేస్తూ, క్రైస్తవులను నామరూపాలు లేకుండా చేయదలచిన నేను క్రీస్తుకు సాక్షిగా మారిన నా జీవిత సాక్ష్యము వివరించగలను. నా పేరు వెంకట రామకోటేశ్వరరావు. నేను దేవుడు లేడన్న కమ్యూనిస్టు భావాలతో కొంత కాలము గడిపాను, తర్వాత విగ్రహాలు కూడా పూజించాను. నా నాన్నగారి పేరు పూర్ణచంద్రరావుగారు, తల్లి సుబ్బలక్ష్మి. వేదాలు నేర్చుకోవలసిన యాజకుల అగ్రకులంలో జన్మించి, శ్లోకాలు దండకాలు నేర్చుకున్నాను. ఇంటరు చదివే రోజుల్లో దేవుడు లేడన్నట్లు గడిపాను.



డిగ్రీ పూర్తి చేసి ఉన్నాను. అదే రోజుల్లో నాన్న మరణించారు. పి.జి.లో సీట్ సిద్ధంగా ఉంది. అన్ని వేదాలతోపాటు నా పదిహేనవ ఏట గిడియన్ బైబిలులో మత్తయి సువార్తలో 5వ అధ్యాయము మాత్రమే చదివాను. రెండు వాక్యాలు మాత్రమే నేర్చుకున్నాను. అడుగుడి మీకివ్వబడును. రెండవ మాట ప్రయాసపడి భారము మోయువారికి విశ్రాంతినిస్తాను. యీ మాటలాధారంగా వాదించేవాడిని. క్రీస్తు గురించి తెలిసికొనుటకు ప్రయత్నించలేదు. నా తోబుట్టువులు చిన్నవారు. నా బాధ్యతలు పెరిగాయి. నా ఉద్యోగానికి ఆటంకాలు వచ్చాయి. మా లెక్చరరు గారిని చేరి, "సర్, నాకు దేవుడు కావాలండీ" అన్న మాటలకు దేవుడే లేడన్న వాడికి యీ మాటలా? అని చెప్తూ శిరిడి సాయిబాబాను అందరూ ఎక్కువ కొలుస్తున్నారు, నీ యిష్టమన్నారు. అంతేకాదు నీవొక జిల్లా కలెక్టరుగా పైకి వస్తావని తలిస్తే బిల్లు కలెక్టరుగానైనా



నిలబడతావా అన్నారు. ఇక జాతకాలు చూపించుకోదలచాను. ఒక పురోహితుడిని సమీపించాను. ఆయన నా వివరాలు విసిరికొట్టి దరిద్ర జాతకము అన్నాడు. మరొక్క జాతకాలు చెప్పు సోమయాజులుగారి దగ్గరకు వివరాలు తీసికొని వెళ్ళాను. "బాబూ, నీ జాతకము బాగుంది. నీకు దీర్ఘాయుష్షు ఉంటుంది. నీ భార్య నల్లగా వుంటుంది, నీకంటె ఎక్కువ చదువుకున్న అమ్మాయి దక్కుతుందని తెలిపాడు. నిజానికి నాకు మేనత్త కుమార్తె మంచి రంగు గల అమ్మాయితో నిశ్చిత్తార్థము జరిగింది. నాకొక ఉద్యోగము లభించింది. నేనే 1998వ సంవత్సరము వరకు స్వయంగా జ్యోతిష్యము నేర్చుకున్నాను. జాతకాలు వాస్తు వివరాలు చెప్పాను. గాని నిజం కాదని అర్థమయింది. తమ్ముడు వింతగా ప్రవర్తించేవాడు. దయ్యాలతో నుండేవాడా అనిపించేది. కాని బైబిలులో వాక్యాలు వల్లించేవాడు. గతంలో నేను బాబా కావాలని ప్రయత్నించాను. సిద్ధేశ్వర విద్య సాధన చేసాను. కొన్ని అద్భుతాలు చేస్తూ మనుష్యులను ఆశ్చర్యపరిచే వాడిని కొన్ని శక్తులు వచ్చాయి. మా తమ్ముడు బైబిలు తెచ్చి వాటి సందేశాలు చెప్పేవాడు. నాకిష్టం లేక బావిలో బైబిలు పడవేసాను. తర్వాత విశాఖలో పని చేస్తూ గొప్పవాడిని కావాలి అనుకున్నాను. ఒకసారి దర్శనంలో బంగారు రంగు స్త్రీ కన్పించింది. పరీక్షించింది. హస్తం వచ్చింది. నా పేరు కోటేశ్వర బాబానని మారిపోగలనని భ్రమపడ్డాను. ఆ చేయి నా జుట్టు పట్టుకొన్నది. నాకు అసహనమయింది. అది పరీక్షించి రక్తం త్రాగుతుందన్నాడు. నీకు యీ శక్తి ఫలిస్తే నేననుసరించదలచానన్నాడు. అతనికి 70 సంవత్సరాలుపైగా ఉన్నాయి. దొంగశక్తుల నుండి క్రీస్తే కాపాడారు. ఆ రోజుల్లో చీపురుపల్లిలో నుండే వారము. ఒక మీటింగుకు నక్సలైట్లు వచ్చారు. నన్ను తీసుకొని వెళ్ళదలిచారు. నేను లోబడి వెళ్ళేవాడినే కానీ జగత్పునాది వేయడబకమునుపే నన్ను క్రీస్తు ఎన్నుకున్నారు గనుక చాల అనుభవాల నుండి క్రీస్తే తప్పించారు.

నాకు యేసు తెలియదు గాని క్రీస్తుకు నేను తెలుసునని తర్వాత గ్రహించాను. ఒకసారి అత్తగారింటికి వెళ్ళాను. క్రీస్తు సిలువపై విప్పారిత నేత్రాలతో దీనంగా చూచుట కన్పించింది. మా పెద్దమ్మ క్రీస్తును నమ్మింది. మా పరువు తీసావని కోపగించు కున్నాను. మరలా క్రీస్తు నన్ను రక్తసిక్త దేహంతో చిన్న అంగవస్త్రముతో దర్శనమిచ్చారు. నేను పెద్దమ్మతో మరలా చెప్పగా, "బాబూ, నిన్ను క్రీస్తు పిలుస్తున్నారురా" అన్నది. క్రీస్తు బలమైన శక్తిగల దేవుడని తెల్పింది. నేను వారింటిలో వుండి బొట్లు విభూతితో జాతకాలు చెప్పుటకారంభించాను. ఒక వ్యక్తి వచ్చి సముద్రపు జాలరి నా పెద్దమ్మతో ప్రార్థన చేయించుకొనుటకు వచ్చాడు. నేను మంత్రం వేసాక చేపలు పడ్డాయి.

వారందరినీ సంఘంలో సమకూర్చగా సౌలువలె పాదు చేస్తున్నావన్నది. సౌలు ఎవరు? అని కించపర్చాను.

ఒకరోజు పెద్దమ్మ యింట్లో ప్రార్థనా సమావేశం ఏర్పడగా నేను నా పద్ధతిలో జపం చెప్పుకొనుట కారంభించాను. అన్ని బొట్లు పెట్టుకొని వున్నాను. విభూతి వ్రాసాను. యేసుదేవుడు కాడని కథలు చెప్పి విశ్వాసులను దిగజార్చసాగాను. క్రైస్తవ విశ్వాసులంతా శ్రావ్యంగా పాటలు ఉజ్జీవంతో పాడారు, వాక్యపరిచర్య కొనసాగుతూనే ఉండే ఆ సమయంలో నాకొక దర్శనం కల్గింది. దానికి ముందు గతంలో ఒక దయ్యం నా గదిలోకి వచ్చింది. ఆ రాత్రికి వెళ్ళిపోయింది. నాకు కన్పించేది. మెట్లు దిగుచుండగా తెల్లని చేయి లాగింది. పచ్చి కొబ్బరిబొండాము నాపై పడకుండా చేయి లాగింది. చెట్టు నుండి ఎట్లు పడింది? నీ దయ్యం పడవేసింది అన్నాడు. నీ గురువు నిన్ను తప్పించిందేమో ! అన్నాడు. నా ప్రభువే నన్ను తప్పించాడు. నేను పుట్టాను పాపం చేస్తే కుక్కలా పుట్టానా? ఎన్ని గ్రంథాలు చదివాను. నా సత్యాన్వేషణలో నాకొక శ్లోకము జ్ఞాపకం వచ్చింది. నా జీవితంలో ఒక ప్రశ్న వుండేది. కార్తీక పురాణంలో కథాధారంగా యీ జన్మలో పాపం చేసినచో ఏదో జంతువుగా మరో జన్మలో పుట్టగలమనే నమ్ముతారు. జన్మం లేకుండా పరలోకం కావాలి. సత్యమే భగవంతుడు. సత్యము వలననే సత్యమే లోకంలో ధర్మమును ప్రతిష్ఠిస్తుంది. సత్యం ద్వారా తప్ప పరమపథం లేదు. నేను పూజించిన దేవుళ్ళందరిలో సత్యమును కనుగొనలేకపోయాను. ఒకరోజు రోడ్డుపై నడుస్తున్న నాకు శాంతారామ్‌గారు ఎలక్ట్రిక్ స్తంభంపై వ్రాసిన బైబిలు వాక్యమును చూచాను.

యోహాను 14:6 “నేనే మార్గమును, సత్యమును జీవమునై యున్నాను. నా ద్వారా తప్ప ఎవరూ తండ్రి యొద్దకు రాలేడు”. నా బాల్యంలో బైబిలులో ఏముంది? అని ప్రశ్నించగా పాత నిబంధన సత్యము, క్రొత్త నిబంధన అసత్యమని నా తల్లి చెప్పిందని నమ్మలేదు. ఉదయము వుద్యోగ ధర్మము పాటిస్తూ మధ్యాహ్నము జాతకాలు చెప్పేవాడిని. నా తల్లి బైబిలు చదివానంది. జ్యోతిష్య ఆలయం పెట్టాను. నేను ఏదో చెప్పాను. విబూతితో దొంగ జాతకాలు చెప్పినపుడు డబ్బులిచ్చి మంచి ముహూర్తము చెప్పేవారు. వాస్తు, జాతకము సైతాను శాస్త్రము గనుక నమ్మరాదు. నా తల్లికి కేన్సరు వచ్చింది. 10రోజుల్లో మరణం తప్పదన్నారు. నాకు దిక్కెవరు? మరణవాంఛ కల్గింది. నన్నెవరు విడిపించగలరని బాధపడు సమయములో మెల్లని స్వరం విన్పించింది. నేను ఎన్నో సంవత్సరాలుగా పూజలు చేసాను. ఫలితం లేదు. ఆకాశము నుండి



మెల్లని స్వరం విన్పించింది. రక్షకుడైన యేసును నమ్ము. ఆ స్వరంకు లోబడ్డాను. ప్రభువా నీవు నిజంగా దేవుడవైతే నాకు మనశ్శాంతిని ప్రసాదిస్తే నిన్నే నిరంతరము సేవిస్తానని ప్రమాణం చేసాను. మీ నమ్మకం గూర్చి వెంటనే ఎవరికీ తెలుపకండి. ప్రార్థించుకోమని విశ్వాసి తెల్పారు. అంతలో సాల్మన్ రాజు గారు, వరప్రసాద్ గారు పరిచయమయ్యారు. నా భార్య స్కూలు టీచరుగారితో మాట్లాడింది. చర్చికి ఆహ్వానించారు. 1999లో ఫిబ్రవరిలో భక్తసింగ్ సహవాసములో నర్సిపట్నంలో మొదటిసారిగ వెళ్లాము. దేవుని సన్నిధిని సంపూర్ణంగా అనుభవించాము. వారు పాడిన పాట చాల అర్థవంతంగా ఉంది. హానికరుడను హింసకుడనగు నన్ను క్షమించావు. ఎంత ప్రేమ ! ఎంత కరుణ నీది యేసయ్యా అని పాడారు. ఆ మాటలు నా కొరకేనని నమ్మాను. ఒక బైబిలుస్టడీలో సందేశములో యోహా. 3:3,5 మాటలతో నా చిరకాల వాంఛ నెరవేరింది. “నీ కోసమే మరణం పొందాను” అన్న సత్యం నమ్మాను. ప్రతి పాపం నుండి విడుదల పొందగలను పాపిని క్షమించుమని ప్రార్థించాను. ప్రతి పాపము జ్ఞాపకం చేసారు.

మీ నమ్మకం గూర్చి వెంటనే ఎవరికీ తెలుపకండి. ప్రార్థించుకోమని విశ్వాసి తెల్పారు. అంతలో సాల్మన్‌రాజుగారు, వరప్రసాద్ గారు పరిచయమయ్యారు. నా భార్య స్కూలు టీచరుగారితో మాట్లాడింది. చర్చికి ఆహ్వానించారు. 1999 ఫిబ్రవరిలో భక్తసింగ్ సహవాసములో నర్సిపట్నంలో మొదటిసారిగా వెళ్లాము. దేవుని సన్నిధిని సంపూర్ణంగా అనుభవించారు. వారు పాడిన పాట చాల అర్థవంతంగా ఉంది. హానికరుడను హింసకుడనగు నన్ను క్షమించావు. ఎంత ప్రేమ ! ఎంత కరుణ నీది యేసయ్యా అని పాడారు. ఆ మాటలు నా కొరకేనని నమ్మాను. ఒక బైబిలు స్టడీలో సందేశములో యోహా. 3:3,5 మాటలతో నా చిరకాలవాంఛ నెరవేరింది. “నీ కోసమే మరణం పొందాను అన్న సత్యం నమ్మాను. ప్రతి పాపం నుండి విడుదల పొందగలను? పాపిని క్షమించుమని ప్రార్థించాను. ప్రతి పాపం జ్ఞాపకం చేసారు. నా పాపాలన్నీ ఒప్పుకున్నాను. పరమానందభరితుడనయ్యాను. నా భార్యకు చెప్పాను. నీ సంగతేమి? అన్నాను. ఆ రాత్రి నా భార్య మారింది.

1 కొరింథీ 2:14 “నేను మిమ్మును కోరుకుంటున్నానని వుంది. ఒరియా భాషలో బైబిలు ఉంది. ఆమె గతంలో క్రీస్తును నమ్మాలన్న కోరిక ఉండేది. నేను చనిపోతే నీతోపాటు పరలోకం చేరగలనని నా భార్య తెల్పింది. ఒకేరాత్రి యిద్దరినీ రక్షించారు. యిద్దరమూ కలిసి ప్రార్థించుకున్నాము.

లూకా 15:7 ఒక పాపి రక్షింపబడితే పరలోకంలో దూతలు ఆనందిస్తా రన్నారు. 1999 ఏప్రిల్‌లో నీటి బాప్తీస్మం పొందాము. పాత పేరు నాగేశ్వరి, నీటి బాప్తీస్మం తర్వాత శారాగా నా భార్య పేరు మారింది. నా చెల్లి కూడా మారింది.

యెషయా 48:15 "నేనే రప్పించాను నా మాట ఆలకించుడి" అని వుంది. నా చెల్లి భర్త త్రాగుబోతు. అతనిని దేవుడు సిద్ధపర్చాడు. విచిత్ర వివాహం జరిగింది. చట్టపద్ధతిగా లేదు. 1999 సెప్టెంబరు 25 వివాహము తర్వాత ఒక నెల తర్వాత చెల్లి భర్త క్రీస్తును నమ్మాడు. నా పేరు అబ్రహాముగా మార్చారు. మరొక చెల్లి కూడా మారింది. అలవాట్లన్ని మారిపోయాయి. నా సేవకు రమ్మని ప్రభువు పిలిచారు. శ్రమలు వచ్చాయి.

లూకా 12:47 "తన యజమాని చిత్తము నెరవేర్చనిచో శ్రమ అని గ్రహించాను. నా చెల్లి వివాహ సమయంలో ఎలక్షన్ డ్యూటీ వేసారు. సెలవు లేదు. నన్ను రిజర్వులో వేయించు అని ప్రార్థించాను. నా పేరు రిజర్వులో ఉంది. నా దేవుడు గొప్పవాడు. 9 మందికి డ్యూటీ వేసారు. నాకు రిజర్వు పెట్టి వుంది. నన్ను క్రైస్తవులలో కలిసిపోయావని విమర్శించారు. ఒకసారి పక్షవాతం వచ్చింది. కాళ్ళు వాపులు వచ్చాయి. యేసు నిన్న, నేడు ఒకేరీతిగా ఉండేవాడు. అన్న వాక్యము విన్పించింది. ఎండవేళ ప్రార్థించగా మేఘం ఆవరించింది. నేను అడిగినందున మేఘమిస్తే గుర్తు చూపమన్నాను. దేవుని విశ్వాస్యత ప్రేమతో మేఘం ద్వారా నిరూపించుకున్నారు. నాగారంలో సేవ చేసాను. నాకు రెండుసార్లు గుండె జబ్బు వచ్చింది. ఒక ప్రక్క నా గుండె నల్లపడింది. ఆపరేషన్ చేయాలన్నారు. రెండవసారి మరలా గుండెజబ్బు వచ్చింది. కారులో పెద్దచేతులు నన్ను విడిచిపెట్టలేదు. మూడవసారి ఒక పల్లెటూరిలో నుండగా చాల నొప్పి వచ్చింది. ప్రభువా అనే ఓపిక లేదు. అద్భుతంగా వేడి తాకింది. తర్వాత స్వస్థత పొందాను. మా అమ్మాయి ఉద్యోగం చేస్తుంది. క్రీస్తు సేవలో ఆనందిస్తున్నాను. మాకై ప్రార్థించండి. ఆమెన్.



## 46. కేరళలో బాల్యం గడిపి, తండ్రి ప్రేమ లేక పేదగా జీవించిన నన్ను క్రీస్తు ప్రేమ విద్యనిచ్చి రక్షించి దుష్ట శక్తుల నుండి విడిపించింది. అంచెలంచెలుగా క్రీస్తు తన దర్శనాలు స్వరంతో గొప్ప విద్యనిచ్చి అనేక ప్రాంతాలలో గొప్పవానిగా నుంచి అనేకులకు ఉపకారిగా దీవించారు. సంపూర్ణ సేవకుడనయ్యాను

బ్రదర్ మోహన్ రెడ్డి,
నా కథలో కథానాయకుడు సీరీస్‌లో సేకరణ గేట్‌వే ఆఫ్ ఇండియా

**"బుద్ధిమంతులైతే ఆకాశమండలములోని జ్యోతులను పోలిన వారై ప్రకాశించెదరు"**
**– దానియేలు 12:3**

**పరిచయం:**



ప్రభువు నామములో మీకు నా వందనములు. ఈ సాక్ష్యము వివరించు అవకాశముకై దేవునిని స్తుతిస్తున్నాను. నా పేరు మోహన్‌రెడ్డి. నా భార్య పేరు విజయలక్ష్మి. నాకొకే ఒక కుమార్తె. యింటరు చదువుచున్నది. హైదరాబాద్‌లో సేవ చేస్తున్నాను. తిరునల్వేలీలో ఒక చిన్న గ్రామంలో జన్మించాను. నాకు తల్లిదండ్రులున్నారు. నాకు తమ్ముడున్నాడు. నా తాత ఒక మాంత్రికుడు. జాతకాలు వ్రాస్తారు. మా నాన్న హొటల్సులో వంట పనివాడిగా వుండేవారు. నేను 5వ తరగతిలో నుండగా త్రాగుబోతుగానున్న నాన్న యిల్లు విడిచి వెళ్ళిపోయారు.

నా తల్లి మమ్ములను పోషించలేక అందరము కలసి ఆత్మహత్య చేసికొన దలచినది. కేరళలో నదులు ఎక్కువ ఉండేవి. నన్ను నదిలో త్రోసివేయ దలచినపుడు నీరు చాల తీవ్రంగా ప్రవహించే వేళలో ఎవరో నన్ను వెనుక వుండి రక్షించారు. ఆ రీతిగా అందరము మరణముకు బలి కాకుండా రక్షింపబడ్డాము. తిరిగి తమిళనాడుకు చేరాము. మాంత్రిక కుటుంబము నుండి వచ్చినందున ఆ ప్రభావము నా తల్లిపై దురాత్మలు పని చేసాయి. పరిస్థితులు సరిలేదు. మా బంధువులు చేయి అందించలేదు. అమ్మకు ఆరోగ్యము సరిగా వుండేది కాదు. మీ జాతకాలు సరిలేవు. పుట్టిన బిడ్డ సరియైన సమయంలో దుష్ట జాతకంలో పుట్టాడు. ఈ రీతిగా చాల విమర్శలు వచ్చేవి. నాన్న తిరిగి రాలేదు. అమ్మకు దయ్యముల ప్రభావం వల్ల వింత ప్రవర్తన

ఉండేది. నేను పెద్ద కొడుకుగా నున్నాను. మరొక తమ్ముడుతో అంతా కలిసి బాధలు పడ్డాము.

నేను బాల్యంలో కిరాణా షాపులో పని చేస్తూ చదువుకొనేవాడిని. మా బంధువులలో అత్తయ్య అని పిలిచే ఆమె ఒక క్రైస్తవ సోదరిని మా యింటికి పంపి ప్రార్థన చేయించి నా తల్లిని బాగు చేయవచ్చునని తలంచింది. అది దేవుని చిత్తము గనుక ఆమె ప్రార్థించగానే నా తల్లిలో సైతాను ప్రభావము తీవ్రంగా ఉందని గ్రహించాము. ఆ దురాత్మల ప్రభావము అనే సమస్య గూర్చి చెప్పి, 12 సంవత్సరాల తర్వాత మీ తండ్రి తిరిగి వస్తాడన్నది ఆ క్షణంలో వింత సమాధానము వచ్చింది. ప్రతి మంగళవారం ప్రార్థనకు ఆహ్వానించారు. మేము వెళ్ళాము. నా తల్లి కూడా ప్రార్థించుట నేర్చుకొన్నది. సైతాను మాట్లాడి గతమంతా జరిగిన సంఘటనలు చెప్పగా ఆశ్చర్యపడ్డాము. నన్ను కూడా ఆ సైతాను పూజలు చేయమన్నది. లేకపోతే మరణం తప్పదన్నది. గతంలో నా తల్లి బలంతో నలుగురు మగవారిని త్రోసే బలంతో ఉండేది.

నా తల్లి యిల్లు వదిలి నీరు లేని బావిలో పడేది. ఆత్మహత్యా ప్రయత్నం చేసేది. ఆ ప్రార్థించిన తల్లి ప్రార్థించి నీరు యిచ్చి యేసు రక్తము జయమని చెప్పి నీరు జల్లగానే నెమ్మది పొందేది. సత్యము తెలిసిననూ అమ్మలోబడలేదు. నిరంతరం క్రీస్తులో నిలకడగా లేదు. లోకానికి భయపడింది. అనామకులంతా చాల ప్రేమ చూపగా నేను 7వ తరగతిలో క్రీస్తును నమ్మి బాప్తీస్మం తీసికొన్నాను. అమ్మ కూడా తర్వాత నమ్మింది. ఏ వ్యక్తి బలవంత పెట్టలేదు. క్రీస్తు ప్రేమ నన్ను, మమ్ములను నడిపించింది. నా తాత వ్రాసిన జాతకంలో ఏ రాశిలో పుట్టానో, నా జన్మ అనారోగ్యమని వ్రాసి ఉంది. అమ్మ బాగా మంచి కుటుంబములో పెరిగింది. నా చదువు కొనసాగాలని క్రైస్తవ బృందము ప్రార్థించి అనాథ ఆశ్రమంలో చేరు అవకాశం లభించింది.

నేను నా తమ్ముళ్ళు యిద్దరూ అనాథశరణాలయంలో నా చదువు కొనసాగింది. క్రైస్తవ సంస్థలో మనస్ఫూర్తిగా వారి ప్రేమ వల్ల ఉచితంగా చదువు లభించింది. నాకు కావలసినది నాకు క్రీస్తే యిచ్చారు. సండేస్కూలు, వి.బి.యస్ పరిచర్యలు ఆరంభించాను. కరపత్రికలు పంచుటలో ఏకీభవించాను. క్రైస్తవ సంస్థ నన్ను ఆదరించింది. నేను 13 సంవత్సరాలుగా చదివి ఎమ్.ఫిల్ వరకు విద్యాభ్యాసం చేసాను. ఆ తర్వాత ఆ సంస్థను వదలి పెట్టాను. గుంటూరులో ఒక సంస్థ ఉండగా చిన్న సహాయం చేసేవాడిని. ఆ సంస్థలో కౌన్సెల్ మెంబర్‌గా డైరెక్టరు చేసారు. నేను ఓల్డు స్టూడెంట్‌గా కొన్ని వేల



మంది సభ్యులు గల సంస్థలను దర్శించి ఆదరిస్తూ, చిన్న సహాయాలు చేస్తున్నాను. అనాథ బిడ్డగా నున్న నేను డైరెక్టరుగా నుండి సేవ చేస్తూనే ఉన్నాను. ఉత్తర ప్రదేశ్, అరుణాచల ప్రదేశ్, ఆంధ్ర, కర్ణాటకలో పని చేసాను. అమెరికాలో ఒక సంస్థకు నేను డొనేషన్ పంపగల స్థితిని దేవుడిచ్చాడు. దేవుని కొరకు ఏదైనా చేయాలనే తపనతో నా పని కొనసాగిస్తున్నాను. 6 రాష్ట్రాలలో 50వేల మంది చదివి ఉపయోగకరమైన స్థితిలో నున్నారు. అనాథలకి అద్భుత స్థావరము ఎమ్.ఎస్.సి. జుయాలజీలో చదివి ఎమ్.ఫిల్ చేసాను. విదేశాలు తిరిగాను. ఉద్యోగ ప్రయత్నాలు చేసాను. చిన్న చిన్న పనులు చేసేవాడిని. నేను పెండ్లి చేసికొన్న తర్వాత నేను మంచి ఉద్యోగినయ్యాను. నాన్న 12సం. వాగ్దానం బట్టి తిరిగి వచ్చారు. దేవుని మహిమపర్చాలని ప్రయత్నించనందున ఉద్యోగం సరిలేదు. ఒక తల్లి ప్రవచనం ప్రకారము పెండ్లి తర్వాత నీవు సెటిల్ కాగలవన్నారు. ఉద్యోగం లేకుండా పెండ్లి ఎలా చేసికోగలను. రక్షణ పొందితే చాలని కోరిన భార్య లభించింది. అది దేవుని చిత్తమని స్తుతించాను.

విభిన్న డినామినేషన్ల మధ్య విశ్వాస జీవితం నడిచింది. టీచరుగా మూడున్నర సంవత్సరాలు పని చేసాను. ప్రభువు ఆత్మాభిషేకము నాకు లభించింది. నాకు ఆత్మీయంగా ఎలా బలపడాలో ట్రయినింగు తీసికోగల్గాను. నేను ఉద్యోగములో చాల నేర్చుకొన్నాను. క్రొత్త జీవితం, పాప జన్మము ద్వారా దీవించాడు. ఒక్కొక్క సమయంలో ఒక్కొక్కరు పరిచయం అయినట్లు పౌలుకు, అననీయ, బర్నబాస్ యీ రీతిగా విభిన్న విశ్వాసులతో పరిచయం వలె నాకు చాల మంది విశ్వాసులు దొరికారు. నా తమ్ముడు విదేశాల్లో పని చేసేవాడు. ఒక ప్రవక్త ద్వారా నాకు గొప్ప ప్రవచనం తెల్పారు. నా భార్యకు ప్రమోషన్ వస్తుందని ప్రవచించారు. నేను హైదరాబాదు తీసికొని వెళ్తానని ప్రవచనం తెల్పారు.

నా భార్య యాజకుల కుటుంబము మంచి స్థితిపరులు. నాకు సరియైన కుటుంబము కాదు గాని దేవుడే సమకూర్చారు. ముందుగా రక్షింపబడిన వ్యక్తులకై నా భార్య వెదికింది. అత్తగారు స్థిర విశ్వాసి చదువుంది. రక్షణ ఉంది అని ఆ తల్లి నా భార్యను ఒప్పించింది. పెండ్లి సమయంలో మొదటిగా క్రైస్తవ వివాహము గనుక ఒక చిన్న సంఘంలో ఒక శుక్రవారం వివాహము నిర్ణయించాము. చాల విమర్శించారు. చాలమందిని ఆహ్వానించాను గాని, ఆశ్చర్యంగా మూడు వందల బంధువులతో ఘనంగా వివాహం జరిగింది. మా నాన్న త్రాగుడు, మా మామగారు సబర్మయి శిష్యుడు. నా భార్య అత్తగారు, నేను నా తల్లి చాల మంచి విశ్వాసులముగా నిలిచాము.

నాకు స్కూల్లో 3 నెలల తర్వాత పెండ్లయిన వెంటనే ఉద్యోగము లభించింది. నా భార్యకు ఉన్నత ఉద్యోగం లభించింది. నేను హైదరాబాదు చేరాను. అక్కడ క్రొత్త భాష, మంచి చర్చి లభించింది. దేవుడు అన్ని విషయాల్లో సమకూర్చారు. సమర్పించుకొని హైదరాబాదులో ఒక్క సంవత్సరము కనిపెట్టుట సంభవించింది. సాఫ్ట్‌వేరులో కోర్సు నేర్చుకున్నాను. 21 రోజులు ఉపవాసం ఉండి ప్రార్థించగానే వెంటనే ఉద్యోగం లభించింది. నన్ను హైదరాబాదులో సరిగ్గా స్థిరపరుస్తానని స్వరంతో మాట్లాడి సంతోషపెట్టారు. ఆ ఒక్క సంవత్సరం ఓర్పుతో కనిపెట్టుటకు పునాదిగా నిలిచింది. అవమానాల మధ్య ఒంటరినై చాల దుఃఖంలో ప్రార్థించగా వాగ్దానము నెరవేరుస్తానని ప్రభువు చాల బలపర్చారు.

అన్ని సందర్భాలలో దేవుడే నన్ను నడిపించాడు. కంప్యూటరు నేర్చుకొని ధైర్యంగా ఉండాలని తోడుగా ఉన్నారు. 34 సంవత్సరాలలో సాఫ్ట్‌వేర్ ప్రపంచములో 6 సంవత్సరాలు చేసాను. దేవుడే నేర్పించి ఉద్యోగం యిప్పించారు. దేవునికి అసాధ్యమైనదేమీ లేదని నిరూపించారు. దేవుని మాటకు లోబడితే చాల ఆశీర్వాదకరంగా దీవించారు. నా భార్యకు 25సం॥ పని చేయవచ్చునని సిద్ధపర్చారు. ప్రతి దినం కంపెనీలో పని చేసిన తర్వాత కొన్ని కుటుంబాలతో ప్రార్థించి ముందుకు వెళ్ళేవాడిని మిషనెరీగా సంఘంలో, వ్యక్తిగతంగా పరిచర్య, గెస్టు స్పీకర్లని పిలిచి సేవను ప్రోత్సాహించు కృపనిచ్చారు. నా పని పూర్తిగా మానివేయవలెనన్నారు. ప్రభువుతో మరలా ఉపవాసం ద్వారా ప్రార్థించి దేవుని చిత్తం గ్రహించదలిచాను.

నన్ను సంపూర్ణ పరిచర్య చేయాలనే ప్రభువు తెల్పారు. మరలా మరొక సంవత్సరం ఒంటరిగా నిలిచి ప్రార్థించేవాడిని. ఎస్తేరు 1వ అధ్యాయం చదవమన్నారు. 6 నెలలు మరొక సిద్ధపాటుతో దేవుడే నడిపించాడు. నేను దేవుని చిత్తం సరిగా గ్రహించ లేకపోయాను. నేను 7 సంవత్సరాలుగా సంపూర్ణ సేవలో కొనసాగుచున్నాను. నా జీవితంలో ప్రతి 7 సంవత్సరాలకు క్రొత్త స్థాయిలో 3సార్లు నన్ను విశ్వాసిగా స్థిరపర్చారు. సువార్త బోధించుటలో చాల గొప్పగా నెట్‌వర్క్ స్థిరపర్చి మంచి సేవకునిగా స్థిరపడి పెంతెకోస్తు సంఘంలో ఆత్మలో తీవ్రంగా ఆత్మాభిషేకం వరాలతో సేవ కొనసాగిస్తున్నాను. 19సంవత్సరాలుగా పరిశుద్ధాత్మ బాప్తీస్మం తెలియదు. ఆత్మీయ వరాలు ఫలాల పరిచయం లేదు కాని ప్రభువిచ్చిన ఆత్మాభిషేకం ద్వారా తగ్గింపు, కోపం పోగొట్టుకొనుట, బానిసత్వం నుండి విడుదలకై ప్రార్థన, ఎలా మాట్లాడాలి, ఎలా సేవ చేయాలో చాల నేర్పించారు. నన్ను పిలిచిన దేవుడు నమ్మదగిన దేవుడు. ఎవరు తృణీకరించిన



ఫరవాలేదు. దేవుడు ఏం చెప్పితే అది చేయాలని సంపూర్తిగా నేర్చుకున్నాను. 3 సంవత్సరాలుగా నీకు సంఘముందా? పరిచర్య ఏమని ప్రశ్నించగా, నీవు ఏమి జవాబు చెప్పాలని ప్రభువు మాట్లాడేవారు. గాస్పెల్ ఎయిడింగ్ సొసైటీ అని పేరు చెప్పి నిలబెట్టారు.

2013 ఆగస్టు నుండి సంపూర్ణ సేవలో సంస్థ పేరున సహకారిగా అనేకులకు ఉపకారిగా ఉన్నాను. విధవరాళ్ళకు, అనాధలకు సహాయము చేస్తున్నాను. మానసికంగా నలిగిపోయిన వారికి సలహాలిచ్చి ప్రార్థించుట సహాయపడుట, ఆర్థిక సహాయము చేయగల్గుచున్నాను.

ప్రతి విశ్వాసి ప్రభువు పిలుపును తెలిసికోవాలి, విశ్వాసం వినయం కావాలి. దేవుని చిత్తం స్వరం ద్వారా, వాక్యం ద్వారా స్పష్టంగా చూపుతారు గనుక ఓర్పుతో స్థిరంగా కనిపెట్టాలి. మేలులన్ని రుచి చూపిస్తే ఆయనే నేర్పించి నడిపిస్తారు. అదే నా స్వీయ అనుభవము. దేవుడు సర్వశక్తిమంతుడు. నా స్వంత వెబ్‌సైట్ తయారు చేసాను. నేపాలీలో నాలుగు సంవత్సరాలుగా పని చేసాను. అనేక ప్రాంతాలలో దేవుడు నన్ను సేవకై గొప్పగా నడిపిస్తున్నారు. మహిమపై మహిమనిచ్చి నాకు ఆత్మాభిషేకంతో దీవించారు. నాకే విధమైన గతం లేదు. నేడు హైదరాబాదులో స్థిరపరిచారు. దేవుడు క్రొత్త పని యిస్తే చేయుటకు సంసిద్ధంగా ఉన్నాను. నా పట్ల ఆయన ఏమి చేయదలుస్తాడో కనిపెట్టి ఆయన నిర్ణయించింది ఏదో అదే శ్రేష్టము గనుక నన్ను బలపర్చువాని యందే సమస్తము చేయగలను. నా సంపాదనలో 10% స్వయంగా వాడుకొని, 90% అంతా దేవుని పరిచర్యకై వాడుచున్నాను. ఎక్కడికి వెళ్ళాలో, చర్చి నిర్మాణంలో కౌన్సిలింగ్ విషయాలన్నీ స్పష్టంగా ప్రార్థించి ముందుకు వెళ్తాను.

దేవుడే నాకు యజమాని. ఒకసారి సింగపూర్‌లో పరిచర్యకై ఆహ్వానించారు. దేవుడు నిరాకరించారు. మరొకరిని పరిచయం చేయమన్నారు. నన్ను నేపాల్ వెళ్ళమన్నారు. చాల యిబ్బందుల నెదుర్కొన్నాను. ఎక్కడికి ప్రభువు పంపిస్తే అక్కడికి వెళ్ళాలని నిర్ణయించుకున్నాను. ఒక మాస పత్రిక ఆరంభించాను. ఆ పత్రిక ద్వారా చాలమందికి ఉపయోగపడే ఆర్టికల్స్ వ్రాయగల్గాను. ఏ దేశం గూర్చి ప్రార్థించవలసినా చరిత్ర టీచరుగా సిద్ధపర్చారు. ఏ అనుభవం నిరుపయోగము కాలేదు. ప్రతి అనుభవాన్ని ప్రభువు సిద్ధపర్చి నడిపించి దేవుని దగ్గర ముందే సంప్రదించుట నేర్చుకున్నాను.

దేవుడు ఎందరో మధ్య నన్ను ఎన్నుకున్నారు, వాడుకుంటున్నారు. పెండ్లికి

ముందు మారుమనస్సు పొందిన వారు లభించలేదు. పాస్టర్లు, స్నేహితులు, విశ్వాసులు ప్రార్థించి క్షేమకరమైన వివాహంకై సిద్ధపరిచారు. శోధన సమయంలో జ్ఞానంలో నడిచే కృపనిచ్చారు. దేవుడు అద్భుతంగా కృపతో కాపాడారు. నా భార్యతో నా విశ్వాసంలో పోరాడలేదు.

యిద్దరము ప్రభువుని ప్రేమిస్తున్నాము. ప్రతి ఏడు సంవత్సరాలకు యిల్లు మారవలసి వచ్చిన కొత్త విశ్వాసులను కలిసేవారము. ఎన్నో ఆటంకాలు, పరీక్షలు, నిరుత్సాహాలు చూచాక విధేయత విశ్వాసముంటే యింతగా దీవించగలరని అనేకులు మా గురించి సాక్ష్యమిస్తున్నారు. నా కథలో నేనే కథానాయకుడనని నాకీ అవకాశమిచ్చిన ప్రభువుకే నా స్తుతి ఆరాధన. దేవుడు మిమ్మును దీవించు గాక. ఆమెన్.



## 47. అగ్ర కులస్థురాలిగా క్రైస్తవులను ద్వేషించాను. వేదాల సారం గ్రహించి ఆచారాలు చేసాను. కష్టాలు, బాధలలో క్రీస్తు విశ్వాసుల ప్రేమను కనుగొనగా క్రీస్తును అంగీకరించాను. వాక్యంలో శక్తిని గ్రహించాను. గొప్ప ఆత్మజాలరిగా క్రీస్తును సేవిస్తున్నాను.

**శ్రీమతి అంజమ్మ (శ్రీమతి పరంజ్యోతి)**
**శ్రీ భానుప్రకాశ్, మై విట్నెస్ టి.వి.**
**ఫోన్ : 9010446420**

**"నేనే మార్గము, సత్యము, జీవమునై యున్నాను" – యోహాను 14:6**

**పరిచయం:**

ప్రభువు కృప అందరితోనుండు గాక. అద్భుతంగా నా జీవితంలో నన్ను క్రైస్తవ విశ్వాసములోనికి మార్చిన కృపకై దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. నా పేరు అంజమ్మ మా నాన్నగార్కి నలుగురు సంతానములో నేను పెద్ద దానిని. అద్దంకి దగ్గర గ్రామము. అగ్ర కులంలో జన్మించాము. పూజలు, కార్యక్రమాలు చేస్తూ వారిచ్చే ధాన్యమును బట్టి పోషణ జరిగేది. పనులు చేసేవారు. హైందవ సాంప్రదాయాలతో అదే ఆచారాలన్నీ ఆచరించేవారము. మాకు జొన్న, రాగి పంటలు పండేవి. రేపల్లె రైలు పేటలో స్థిరపడ్డాము. పూజలు తీవ్రంగా చేసాము.



ప్రతిరోజూ దీపారాధన, నైవేద్యములు పెడ్తూ రెండు పూటలూ స్నానం చేసి వేదాలు వల్లిస్తూ నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తూ దీపారాధన చేసేవారు. తల్లిదండ్రుల భక్తిని బట్టి మేము అనుకరించేవారము. నేను నాల్గవ తరగతి చదివే రోజులో రాములవారి చరిత్రలో ఘట్టాలన్నీ పాటలు పాడేది. 12 సంవత్సరాల వయస్సులో అమ్మజ్ఞానము, నిక్కచ్చిగల మనస్తత్వము గాత్రము చాల అభినందనీయాలు. నా తల్లికి వ్యాధి వల్ల నేను చదువు మానివేసాను. ఏ రోజుకా రోజు వస్తువులు తెచ్చుకొని వంట చేసేదాన్ని. అమ్మ 1969వ సంవత్సరంలో చనిపోయింది. ఆమె మరణము ద్వారా నాకు యింటి బాధ్యతలు ఎక్కువయ్యాయి. అమ్మ మరణము ద్వారా చనిపోయిన వారు ఎక్కడికి వెళ్తారు? అనే ప్రశ్న ఉదయించింది.

గ్రంథాల ఆధారంగా పునర్జన్మ వివరాలు వేదాలలో చదివాను. ఆ జన్మల భయం కల్గేది.

నా చిన్న చెల్లి అమ్మ ఏదీ అని ప్రశ్నించగా బాధపడేదాన్ని. ఆకాశంవైపు చూస్తూ ఆ సృష్టి ఎలా కల్గింది? అని ఆలోచించేదాన్ని. మరణించవలసి వస్తే పుట్టించుట ఎందుకు? అని ఆలోచిస్తూ కాకివలె అమ్మ వచ్చిందా అనే భ్రమలో అన్నం ముద్దలు పెట్టేదాన్ని. 1971వ సంవత్సరములో నాకు వివాహము జరిగింది. యిద్దరమ్మాయిలు అబ్బాయి కల్గారు. మంచి భర్త లభించాడు. రామాయణం, భారతం బాగాచదివేదాన్ని. నాకు తెలివిఎక్కువనే అతిశయం వుండేది. నాకు తెలిసిన వేదాల సారాంశము నలుగురితో చెప్పాలనే ఆశ ఉండేది. నా తోటికోడలిని యింటిలో వుంచి నేను రామాయణ గ్రంథాలు నలుగురికి వివరాలు చెప్పేదాన్ని. పనికి వెళ్తూ పని చేసే వారికి వేదాల వివరణ చెప్పేదాన్ని. రాముని విలువిద్య గూర్చి సందర్భాలు వివరించే వేళలో అకస్మాత్తుగా మా యేసుక్రీస్తు మాత్రమే గొప్ప దేవుడని తెల్పింది.

ఆయనలో గొప్ప ఏముంది? సిలువ నుండి దిగి మహిమ చూపవచ్చు కదా! ఆ రీతిగా అసహాయుడెట్లున్నాడు తలంచేదాన్ని. ఆ ఆలోచనలలో నుండగా సమస్యలెన్నో ఆరంభమయ్యాయి. పెద్దమ్మాయికి వివాహము చేయదలిచాను. మామగారు మరణించారు. అంత్యక్రియల తతంగాల సందర్భంలో ఒక యోగి మాటలను బట్టి వివాహము చేయదలచిన అమ్మాయికి దోషముందనియు, పూజలు చేయాలన్నాడు. దత్తాత్రేయ మంత్రం చెప్పారు. యింతలో నా కుమార్తెకు అనారోగ్యం వల్ల క్షీణించగా డాక్టర్ క్షయవ్యాధి ఉందని 6నెలలు మందులు వాడాలన్నారు. మా అత్తగారు క్షయతోనె మరణించింది. టి.బి. భయంకర వ్యాధి. అట్టి వ్యాధినే యింటికి సోకరాదని పరిశుభ్రత పాటించేదాన్ని. వివాహం చేయదలిచే రోజుల్లో ఈ భయంకర వ్యాధి ఎట్లు పర్యవసానంనకు దారి తీస్తుందోనని భయపడ్డాను.

నేను చాల దిగులుతో పడక చేరాను. ఈ వ్యాధి తిరగబెట్టితే ఆమె గతి ఏమి? అనే ఆలోచనలలో దు:ఖపడే రోజుల్లో జానకమ్మగారు నాతో "మీ మామగారు చనిపోయిన తర్వాత పూజలు ఆపలేదేమి? అని ప్రశ్నించారు. పెండ్లి చేయాలని ఆలోచించాను. ఆ రీతిగా కృంగిపోయి బాధలో నుండగా పండ్లు అమ్ముకొనే ఒక స్త్రీ వచ్చి "అంజమ్మా నీ బిడ్డ కోసం ఉపవాసముండి ప్రార్థిస్తున్నామని" తెలిపింది. మేము హిందూ విశ్వాసంలో "సర్వేజన సుఖినోభవంతు" అని దీవిస్తాము గాని యీ రీతిగా యితరుల భారాలు భరించి ఉపవాసం చేసే పరిస్థితి ఏనాడు చూడలేదు, వినలేదు.



మేము పూజలు మానివేసాము గనుక నా కుమార్తె క్రైస్తవుల ఆరాధనలకు వెళ్ళుట కారంభించింది. మూడు నెలల తర్వాత బాప్తీస్మము తీసికోదలిచాను అని చెప్పింది. నా స్నేహితులంతా బాప్తీస్మం తీసికోదలిచారన్నది. నా కుమార్తె ఎదురు మాట్లాడింది. ఈ నమ్మకంలో ఉంటే పూలు పెట్టుకోరు అలంకరణలు చేయరని నా బాధ. నా కుమార్తె మార్పు వల్ల నాకు ఆసక్తి కల్గి ఆమె నమ్మిన బైబిలు సత్యమేమిటో తెలిసికోవాలన్న కాంక్ష కల్గింది. నాకు చదువు తక్కువయినా మా వేదాంతాలు చదువుటలో చురుగ్గా వుంటూ చాల జ్ఞానంగా భాషా జ్ఞానాన్ని పెంపొందించుకున్న ఆసక్తితో బైబిలులో క్రొత్త నిబంధన గ్రంథం నా కుమార్తె దగ్గర తీసికొని చదువుట కారంభించాను. వంశావళి తర్వాత క్రీస్తు కన్యకకు జన్మించు విధానాలన్నీ వివరంగా చదివి ఆశ్చర్యపడ్డాను. మరియ ఒక యాజకుని కుమార్తె క్రీస్తు జన్మ అతి పవిత్రమైనది అని గ్రహించాను. దైవకృపచే గర్భం ధరించిందన్న సత్యం కుంతి చరిత్ర తలంచాను. అయిననూ మరియ ఆశ్చర్యం కనపర్చుట వివరాలన్నీ దైవ నిర్ణయమని నమ్మాను. క్రీస్తు బోధలు 5వ అధ్యాయంలో వివరాలు సిద్ధాంతాలన్నీ ఈలాగు బోధించాడన్న మాటలన్నీ చదివాను. ధన్యతలు వాటి వివరాలు చాల ఆకర్షణీయంగా వున్నాయి.

జ్ఞానయుగం అనే శ్లోకంలో ఆత్మకు మరణం లేదు. కామక్రోధములు జయించిన వారికే పరలోకము లభిస్తుంది. వ్యర్థుడా అనరాదు. సహోదరునిపై విరోధమని తోస్తే బలిపీఠము వద్ద బలి ఆపి సరిచేసికోవాలన్న గొప్ప సత్యం నన్ను చాల కదిలించింది. అర్థవంతంగా నా పఠనము కొనసాగించాను. ప్రతి మాటను అనుభవంతో అన్వయించుకోసాగాను. అర్పణ సమర్పించాలన్న సత్యం గురించి నాలో పాప పశ్చాత్తాపం ఆరంభమయింది. నా వల్ల కాదు. యివన్నీ జయించలేననిపించింది. గొప్ప మాటలని తోచింది. దయ ప్రేమ గల తత్వం క్రీస్తులో ఉందని నమ్మాను. నా లోపాలన్నీ నాకర్థం అవుతున్నాయి. ఒకరోజు నా కుమార్తె దర్శించే మందిరమునకు వెళ్ళి చివరిగా కూర్చుని వినసాగాను. నా బంధువులతో సమాధానపడదలంచిననూ, వారికి కూడా ఆ మనస్సు రావాలి కద! నా కుమార్తె వివాహము జరిపించాను. వ్యాధి పోయింది. అలంకరణలు పర్వాలేదని దైవజనుడు తెల్పాడు. నేడు ఆమెకు బిడ్డలు కల్గారు. వారు వివాహానికి సిద్ధమయ్యారు.

బైబిలు ప్రారంభించిన దినము 1993 మార్చి 7వ తేదీ బాప్తీస్మం తీసికో దలిచాను. ఆశీర్వాదం అనే పాస్టరుగారు గతంలో పూజలు చేస్తూ పులులను మంత్రశక్తితో లోపరచుకొనే శక్తి గలవాడు. క్రీస్తును నమ్మి దైవసేవకుడిగా మారాడు. ఆయన

నాకు ఎన్నో మంచి విధానాలు బోధించాడు. ఆయన మాటలు నచ్చాయి. మార్కు సువార్తలో, అసూయ, ద్వేషము, అహంభావం, మొదలగు 13 దుర్గుణాలు నీలో నుండి బయలుదేరుతున్నాయని వ్రాయబడింది. ఆ వాక్యం సూటిగా నా హృదయాన్ని తాకింది. నాలో అన్ని బలహీనతలు నా హృదయములో వున్నాయని నేను బాగ గ్రహించాను. నాకు విడుదల కావాలని మౌనంగా రోదిస్తూ ప్రార్థించసాగాను. వెంటనే నాలో చీకటి తొలగిపోయింది. నాలో మబ్బు తొలిగిపోయింది. జీవం గల దేవుడు నాతో మాట్లాడసాగాడు. విమర్శతో చదువుచున్న బైబిలు నన్ను మార్చుటకారంభించింది. వెంటనే బైబిలును గుండెలకు హత్తుకున్నాను.

"ప్రభువా, నేను నిన్ను విడిచిపెట్టను. నా స్వంత శక్తితో నా స్వనీతితో అతిశయించిన స్థితి చాలు. నీవు నాకు కావాలి. నీ మాట వల్లనే మేలు లభిస్తుంది. నీ మాట వల్ల బ్రతుకుతాను" అని ప్రార్థించాను. వెంటనే అత్యానందభరితురాలనై పరవశమొందాను. మొత్తము బైబిలు చదవాలని ఆది కాండం నుండి చదువుట కారంభించాను. ఆదియందు భూమ్యాకాశములను సృజించెను. భూమి నిరాకారముగా నుండెను. అగాధ జలములపై ఆత్మ అల్లాడుచుండెను. నోటి మాట ద్వారా కలుగజేస్తే వచ్చామా అని ఆశ్చర్యపడ్డాను. సూర్యచంద్రులు సముద్రము నేల యీ వివరాలన్నీ చదివాను. సృష్టి చేసిన వివరాలన్నీ చదివి చాల అవాక్కయ్యాను. నేను చేసిన రాతిని చెక్కను పూజించుట అనవసరమని గ్రహించాను. దేవుడున్నాడు అని నమ్మాను. తన రూపంలో మనల్ని సృష్టించానన్నారు.

పది ఆజ్ఞలను చదివిన తర్వాత దేవునికి కోపమెందుకో అర్థమయింది. సృష్టికర్తను వదలి సృష్టిని పూజించరాదని తెలిసింది. ఇంత గొప్ప దేవుని ప్రకటించుట లేదు. తగిన ఘనతనిచ్చుట లేదని బాధపడ్డాను. నిమ్నజాతులకే పరిమితమని నేను కూడా భావించానని పశ్చాత్తాపంతో దు:ఖం కల్గింది. దేవుడిని కనుగొన్నానన్న ఆనందం కూడా కల్గింది. అక్షయుడగు దేవుడిని నశించిపోయే వస్తువులు, జంతువులను పూజించానని భావించి నా స్వకీయులకు క్రీస్తే దేవుడని పదేపదే చెప్పుటకారంభించాను. కొందరు నమ్మారు. ఆనందించాను.

నా భర్త బ్రహ్మంగారి అభిమాని. నేను క్రీస్తే దేవుడని చెప్పాలని చాల ఆశించాను. క్రీస్తు గొప్ప రక్షకుడని ఆయనే మార్చుకోవాలని ప్రార్థించాను. నా పేరు అంజమ్మ అయిననూ ఒక దైవజ్ఞానురాలు ప్రవచనాత్మకంగా "కుమారీ నిన్ను ముద్రించుకున్నాను అని ఇక మీదట నీ పేరు అంజమ్మ కాదు. పరంజ్యోతమ్మ" అని ప్రభువు ఆమె ద్వారా



పలికారు. బాప్తీస్మమునకు సిద్ధపడాలి. యిదే ప్రవచనం విన్నాను. హిందూ పద్ధతిలో భర్తను వ్యతిరేకించరాదని నమ్మినందున ఎన్నో పూజలు చేయాలి చేయగలవా అన్నారు. లేకపోతే తీసికోరాదని చెప్పి బయటకు వెళ్ళిపోయారు. వెంటనే సుగుణమ్మగారని వారి కుటుంబీకులు సమస్యలను బట్టి ప్రార్థించి చాల ప్రార్థనాపరులై నన్ను ధైర్య పరిచారు. సరిగా 1994 మార్చి 7వ తారీఖున బాప్తీస్మం తీసికోదలిచి ఉపవాసముండి ప్రార్థించాను. నిశ్చయతతోనే ఉన్నాను. నా భర్త బయటనుండి యింటికి వచ్చారు. నేను లేవలేదు. నీళ్ళు కూడా వేడి చేయలేదు. ఉదయాన్నే 3గంటలకు వేడినీళ్ళు అందించాలి. మనస్సులో వేదనతోనే ఉన్నాను. నీవు యింకా లేవలేదేమి? నీవు చర్చి దగ్గరకు రావాలి కద! అని ఒక కుర్రాడు వచ్చి హెచ్చరించాడు. ఏది ఎలా జరగాలంటే అది జరుగుతుంది. వెళ్ళి తీసికో పో అన్నారు. వెంటనే పనులు ముగించి బాప్తీస్మము తీసికొనుటకై మరి నలుగురితో వెళ్ళి తీసికొని దేవుని ప్రవచనం నెరవేరింది. రక్షణ రాగానే ఆత్మ నాలో నిలిచింది. వెంటనే సాక్ష్యమిచ్చుటకు బయలుదేరాను. మందిరము పెట్టిన జాన్‌గారు భార్యగారి మందిరానికి వెళ్ళుటకారంభించాను. ఆ మందిరంలో రోజూ పాటలు ఆరాధనలో పాల్గొని ఆనందించసాగాను.

చెల్లికి నోవా చరిత్ర తెల్పి హెచ్చరించాను. కోపము తొలగించుకోవాలి. దేవుడు నీలోకి వస్తాడన్నాను. కోపం జయించే శక్తినిచ్చి చెల్లి రక్షణ పొంది నాకన్నా ఆసక్తిగా సేవలో కొనసాగుచున్నది. కుమార్తెకు సేవకునితో వివాహం చేసింది. అన్యజనుల మధ్య మేము గొప్ప సాక్ష్యాన్ని అందిస్తున్నాము. గొప్ప విగ్రహారాధికురాలినైన నేను గొప్ప దేవునిని నమ్మినందున నా సాక్ష్యం ప్రకటించుటకు ఆశించగా మై టెస్టిమోనీ టి.వి. ఛానల్ వారు నాకిచ్చిన అవకాశానికై దేవుని స్తుతిస్తూ భాను ప్రకాష్‌గార్కి కృతజ్ఞతలు. దేవుడు అందరినీ దీవించు గాక ఆమెన్.

## 48. మహిమగల క్రీస్తును తెలియని విగ్రహారాధికులముగా తాతగారు నాన్న అమ్మ తోబుట్టువులము వ్యర్థంగా జీవించాము. పూజారులుగా గ్రామముకు ఆరాధ్య దైవములుగా మారాము. క్రీస్తు స్నేహితుల ద్వారా మా జీవితాల్లో ప్రవేశించారు. అందరినీ రక్షించగా సంపూర్ణ సేవ చేయు ఆత్మజాలరులయ్యాము

పాస్టరు ప్రభు కుమార్, విశాఖపట్నం
అబండెంట్ లైఫ్ మినిస్ట్రీస్
ఫోన్ : 9059640708, 9493016196

"నీవు దేవునియందు ఆనందించెదవు. దేశము యొక్క ఉన్నత స్థలముల మీద నిన్ను ఎక్కించెదను" – యెషయా 58:14

**పరిచయం:**

ప్రభువు నామములో మీకు శుభములు. యేసులో సమృద్ధి జీవమిచ్చునన్న సత్యము నా జీవితమే సాక్ష్యము. నా పేరు ప్రభు కుమార్. గతంలో హిందూవునిగా నుండగా నా పేరు వీరాంజనేయులు. ఈ పుస్తకంలో నా రక్షణ సాక్ష్యాన్ని వివరించు అవకాశము యిచ్చిన దేవునికే నా కృతజ్ఞతలు. మాది రాయలసీమ ప్రాంతము. అనంతపురం జిల్లా గొందిరెడ్డి పల్లెలో నా బాల్యం గడిపాను. శ్రీశ్రీశ్రీ వీరేశ్వర స్వామి ఆశ్రమములోనే జన్మించాను. ఆ ప్రాంతంలోనే మా తాతగారిని సజీవ సమాధి చేసారు.



మా తాతగారి పేరు శ్రీ వీరాంజనేయులు గారు. ఆయనకు కొన్ని మంత్రశక్తు లున్నాయనియు ఆయన తలక్రిందులుగా వ్రేలాడినా క్రిందకు పడిపోయేవారు కాదట. దిగుడు బావిలో అరటి ఆకు పరచుకొని తపస్సు చేసేవారట. నీట మునిగిపోయే వారు కాదట. ఆయనను దైవంతో సమానంగా చూచేవారు. ఒకసారి చెట్టు మీద నుండి క్రిందకు పడిన వెంటనే నన్ను సజీవసమాధి చేయండి అని కోరారట. ఆయన గౌరవార్థము ఆయన పేరు మీద బంధువులు, ఆ గ్రామస్తులంతా కలిసి ఒక దేవాలయాన్ని నిర్మించారు. ఆ దేవాలయంలో మా నాన్నగారు దాదాపు 40 సంవత్సరాలుగా పూజారిగా అందరకు పూజలు చేసేవారు. భక్తినిష్టలతో అమ్మ



నేను యిద్దరు అక్కలాంతా కలిసి పూజలలో శ్రద్ధగా పాల్గొనేవారము. మా కుల దైవము వీంబ్రహ్మేంద్ర స్వామిగారు. అనేక రకాల పుణ్యక్షేత్రాలను దర్శించేవారము. తిరుపతి విజయవాడలో దేవాలయాలు దర్శించిననూ శాంతి నెమ్మది లేదు. మా హృదయాల్లో వేదన, బాధ నిండి ఉండేది. నాలో సత్యాన్వేషణ ఆరంభమయింది. చనిపోతే ఏమవుతాము. దేవుడున్నాడా? ఆయనను చూడగలమా అనే ఆలోచనలతో చాల అశాంతిని ఎదుర్కొన్నాను. అనేక ప్రశ్నలు నాలో ఉండేవి. ఎన్నో రకాల పుస్తకాలు చదివే వాడిని. ఎందరో స్నేహితులతో సంప్రతించేవాడిని. సంతోషాన్ని కల్గించుటకు నా స్నేహితులు ప్రయత్నించి విఫలమయ్యారు.

**బాల్యం :**

మాజీవితంలో ఆనందము కల్గించిన గొప్ప అనుభవం ఏదనగా నా అక్క తన కాలేజీ విద్యాకాలంలో ఒక రహస్య విశ్వాసి ద్వారా క్రీస్తును గూర్చి పరిచయము కల్గింది. అక్క స్నేహితురాలు ఒక క్రొత్త నిబంధన మా అక్కకు అందజేసింది. వాక్యము రెండంచుల ఖడ్గముగా వాడి గలదై అక్క హృదయాన్ని తాకి క్రీస్తును రక్షకునిగా అంగీకరించు ధన్యత పొందింది. ఆమె జీవితములో తన అలవాట్లు మారాయి. ఆమె మరొక అక్కకు ఆమె విశ్వాసాన్ని అందించింది. వారు యవ్వనస్తుల కూటాలలో రక్షణానుభవం తర్వాత రహస్యంగా నీటి బాప్తీస్మం పొందారు. ఎంతో గొప్ప పేరున్న తాతగారి విశ్వాసముతో పాటు ఎందరో దేవుళ్ళుండగా క్రీస్తు అనే క్రొత్త దేవుడు అవసరమా? అనే ప్రశ్నలు నాలో చెలరేగినందున చాల అయిష్టంగా అక్కయ్యలందించిన బైబిలు తీసికున్నాను. ఆ పేజీలన్నీ తిరగవేసాను.

యోహాను 14:6 "నేనే మార్గము సత్యము జీవమై యున్నాను" ఆ క్షణంలో ఒక స్వరం విన్నాను. నాతో సంప్రతించి మూడు ప్రశ్నలు నాముందుంచారు. మొదటిగా నీవారాధించేది నా జీవిత విశేషాలన్నీ ఇంటర్వ్యూ తీసికొనగా వివరాలన్నీ చెప్పాను. తాతగారు సజీవ సమాధి చేసికొనగా వారి పేరు వీరాంజనేయులు గారని నాకు ఆ పేరు పెట్టారు. నేను 1981 జూలై 10వ తేదీన జన్మించాను. యిద్దరి అక్కల తర్వాత పుట్టాను. నాన్నగారి పేరు ఆదినారాయణాచారి. అమ్మ లక్ష్మీదేవి. అనంతపూర్ జిల్లాలో గొందిరెడ్డి పల్లెలోనే బాల్యం గడిపాను. అగ్రకులంలో జన్మించి పూజారులుగా గొప్ప గుర్తింపుగల వారిగా జీవించాము. తాతగారి సమాధి వద్ద శ్రీశ్రీశ్రీ వీరయ్యస్వామి ఆశ్రమముగా గౌరవించారు.

మా నాన్నగారు తాతగారి తర్వాత పూజారిగానుండేవారు. జాతకాలు, వాస్తు తెల్పేవారు. 30 సంవత్సరాలకు పైగా పూజారిగా నున్నారు. మా పూర్వీకులకు మంచి చరిత్ర గలదు. తాతగారు వారి బంధువులతో అయోధ్య ఊరేగింపులో వి.హెచ్.పి. ప్రతినిధిగా రాయలసీమకు పేరు తెచ్చారు. క్రీస్తును గూర్చి తెలిసికొని అతను అతని కుటుంబము సర్వము వదలి స్వకీయులు వెలి వేయగా క్రైస్తవునిగా మరణించారు. మేమంతా హిందూ ఆచారాలు పాటించేవారము. మేమంతా శాఖాహారులము. మా తాతగారి అన్నయ్య విశ్వహిందూ పరిషత్‌లో రాయలసీమ ప్రతినిధిగా దేవాలయ పెద్దగా మతాలు వేదాలసారాంశాన్ని బోధించేవారు. ఆర్.ఎస్.ఎస్‌లో ప్రముఖుడు. సంస్కృతము తెలిసినవాడు. మా కుల దైవము వీరమహేంద్రస్వామి. అన్నదానాలు చేయుట, సంపూర్ణ రాత్రి భజనలలో పాల్గొనేవారము. హరికథల కాలక్షేపము చేసేవారము. ఊరందరూ మేము చేయు కార్యక్రమాల్లో శ్రద్ధగా పాల్గొనేవారు. అతిగా గౌరవాన్ని అందుకొనేవారము. ఊరి పెద్దగా నున్న నాన్నగారిని బట్టి నేను స్కూల్లో సంస్కృతములో అసెంబ్లీలో శ్లోకాలు చెప్పి ప్రార్థనలలో పాల్గొనేవాడను. సరస్వతి పూజ కూడ నిర్వహించేవాడను. నా జీవితం ద్వంద్వ ప్రవర్తన కల్గి ఉండేది. అందరికీ అతి మంచి బాలుడిగా కనపరచుకుంటూ చెడు సహవాసాలు దురభ్యాసాలకు లోనయ్యాను. శ్రీనివాసనే రౌడీ స్నేహితుడుండేవాడు. అతడు హత్యకేసులలో నిందితుడై చివరకు హత్యగావింపబడిన పేపర్లలో వార్త నన్ను భయాక్రాంతుడిని చేసింది.

**క్రీస్తుతో పరిచయం :**

నా అక్క పేరు నాగరత్నమ్మకు కమల అనే స్నేహితురాలు వుండేది. ఆమె అగ్ర కులస్థురాలు. వ్యాపారం చేయు కులములో జన్మించినను తన స్నేహితురాలి ప్రభావంతో క్రీస్తును నమ్మింది. క్రీస్తును నమ్మిన కారణాన చాల హింసలకు గురి అయింది. అక్క, కమల కలిసి బి.కామ్ చదివే రోజుల్లో, కమల క్రీస్తును గూర్చిన సువార్తతో పాటు ఆమె అచంచల భక్తి విశ్వాసాలు, అక్కను ప్రభావితం చేయగా, ఆమె కూడా క్రీస్తే గొప్ప దేవుడని నమ్మింది. ఆమె యింట్లో జరిగే పూజలన్నీ మానివేసింది. అది అందరికీ ఆశ్చర్యం కల్గించింది. తర్వాత రెండవ అక్క అశ్వర్థమ్మ కూడా ఆ క్రీస్తునే నమ్మింది. వారు రక్షణ పొంది నీటి బాప్తీస్మము అనుభవాన్ని పొందారు. వారిద్దరూ కలిసి వారి విశ్వాసాన్ని క్రీస్తు గొప్పతనాన్ని, క్రీస్తు సుబోధలు జీవితం, మరణ పునరుత్థాన వివరాలన్నీ తెల్పి ఒక బైబిలు నాకిచ్చారు. అక్కలు నమ్మిన క్రీస్తులో ప్రత్యేకత ఏమి? ఎంతో సనాతనాచారాలలో గొప్పగా చేసే పూజలను తృణీకరించుటకు కారణమేమని



ఆలోచించాను. నాలో మూడు ప్రశ్నలు చెలరేగాయి. నేను నిజమైన దేవునిని ఆరాధిస్తున్నానా? రెండవదిగా క్రీస్తులో ప్రత్యేకత ఏమి? నా ఆందోళన లేదా కలవరాన్ని ఎవరు తీర్చగలరు? క్రీస్తును నా యిష్ట దేవతలతో పోల్చి ఆలోచించసాగాను. చివరకు క్రీస్తులో ఔన్నత్యాన్ని ఎవరితో పోల్చలేమనియు ఎవరూ సరిరారని గ్రహించాను. క్రీస్తులో పరిశుద్ధత, పవిత్రత, అపార ప్రేమ, సర్వశక్తి కొనియాడదగినవి.

మా అక్కలు మొదటిగా యోహాను సువార్త మాత్రమే యిచ్చారు. ఆ సువార్త చదువుచూ ఒక ప్రత్యేక వాక్యభావము నన్ను ఆకర్షించింది. యోహాను 14:6 “నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నాను. నా అంతరాత్మలో ఒక మెల్లని స్వరం పలుకుట స్పష్టంగా విన్నాను. “నేనే నిజమైన దేవుడను. నీ పాపముల నుండి విమోచింపదగిన వారెవరూ లేరు”. ఎన్నో దేవుళ్ళను పూజించుచునే వున్నాను. గనుక ఏ రకమైన శాంతి లభించనందున నిజమైన దేవుడు కావాలనియు, నా పాప జీవితాన్ని క్షమించి సమాధానమివ్వగల దేవుడినే కోరుకున్నాను. నా గూర్చి సరిగా అందరికీ తెలియదు. నాలో అంతర్యుద్ధం గూర్చి కూడా ఎవరూ తెలిసికోలేదు. నా అక్కల సలహా మేరకు నా పాపాలకై పశ్చాత్తాపపడినందున క్రీస్తు కనికరించి నా ప్రార్థన ఆలకించి రక్షణానుభవాన్నిచ్చి, పరమానందభరితునిగా పరవశింపజేసారు. అదే నా రక్షణ దినము. ఆ రోజు నుండి క్రీస్తు అనుచరునిగా మారాను. హల్లెలూయ.

ఆ క్షణం నా ఆత్మీయ నేత్రాలు తెరువబడ్డాయి. జాన్ న్యూటన్ రచించిన ప్రఖ్యాత గీతం అర్థవంతంగా నాకు అవగాహన కల్గింది. మహోన్నతమైన కృప నీచుడనైన పాపిని రక్షించింది. ఒకప్పుడు నేను ఆత్మీయంగా అంధుడను. నేడు నేను చూడగల్గుచున్నాను. నా ఆధ్యాత్మిక నమ్మకము మాత్రమే కాక నా వ్యక్తిగత జీవిత గమనములో గణనీయమైన మార్పును పొందాను. యోహాను 8:32 “మీరు సత్యమును తెలిసికొందురు. సత్యము మిమ్ములను స్వతంత్రులను చేయును”. నా అక్కలిద్దరి విశ్వాసమును గమనించి నా తల్లిదండ్రులు అవాక్కయిన వెంటనే నేను కూడా అదే మార్గంలో క్రీస్తును నమ్ముట వారికి చాల కలవరం కల్గింది. నేను కూడా పూజలు చేయుట మాని వేసాను. స్కూలుకి వెళ్ళినపుడు నా విశ్వాసాన్ని గూర్చి చెప్పుట కారంభించాను. గతంలో సరస్వతిపూజ, సంస్కృతములో ప్రార్థనలు, శ్లోకాలన్ని మానివేసాను. చెడు స్నేహాలకు అలవాట్లకు స్వస్తి చెప్పాను. దేవుని ఆజ్ఞలను పాటిస్తూ, పవిత్ర జీవితం జీవించుటకు నిర్ణయించుకున్నాను. మా కుటుంబములో ముగ్గురము దృఢంగా క్రీస్తును నమ్మినందున ముగ్గురము కలిసి నాన్న, అమ్మలు రక్షణ పొందుటకు

చాల పట్టుదలతో భారంగా ప్రార్థించేవారము. క్రీస్తులో సత్యమున్నదని వారు గ్రహించిననూ, పూజారులుగా నుండుట చేతను లోకమంతా వెలివేసి నిందించగలరని భయపడేవారు.

**తల్లిదండ్రులు క్రీస్తును నమ్ముట :**

ప్రభువు నమ్మకంగా చేయు ప్రార్థనలను ఆలకిస్తారు గనుక మా ప్రార్థనల ఫలితంగా ఎవరో కొందరు మిషనెరీలు మా దేవాలయమును దర్శించి అక్కడున్న అమ్మ, నాన్నగార్లతో క్రీస్తు సువార్తను సవివరంగా బోధించగా, పరిశుద్ధాత్మ ఒప్పుదలను బట్టి వెంటనే అమ్మతో పాటు నాన్నగారు క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించారు. ఆ గ్రామములో పెద్దలు, కులము నుండి వెలివేసిననూ ధైర్యంగా ఎదుర్కొనుటకు తీర్మానం చేసికొన్నారు. నాన్నగారు క్రీస్తును అంగీకరించిన అనుభవము గమనించి అందరూ అవాక్కయ్యారు. ఆయన ధరించిన కాషాయ వస్త్రాలు వదిలి పెట్టారు. జ్యోతిష్యాస్త్రానికి సంబంధించిన పుస్తకాలన్నీ విసిరివేసారు. ఆయన ఆరాధించిన విగ్రహాలన్ని దూరపరచి క్రీస్తే సజీవుడని అందరికీ సాక్ష్యమిచ్చారు. ఆ గ్రామస్తులే కాక పరిసర గ్రామ ప్రజలంతా చాల ఆశ్చర్యచకితులయ్యారు. నా స్వకీయులంతా మేము నమ్మిన క్రీస్తు వెనుకబడినజాతి వారి దేవుడని హీనంగా చూచేవారంతా చాల బాధ పడ్డారు. వారంతా మమ్ములను అసహ్యించుకొని, తృణీకరించి అవమానించారు. హిందూ సమాజానికి అపకీర్తి తెచ్చామని నిందించారు.

మత్తయి 5:11 "జనులు మిమ్ములను నిందించి మీ మీద అబద్ధముగా చెడ్డ మాటలు పలుకునపుడెల్లా ధన్యులు. సంతోషించి ఆనందించుడి. పరలోకంలో మీ ఫలము అధికమగును. క్రీస్తు కొండమీద చేసిన ప్రసంగంలో స్పష్టంగా శ్రమ కల్గునని ధైర్యం తెచ్చుకోమని తెల్పినందున ధైర్యం తెచ్చుకున్నాము. మా కుటుంబము మాత్రమే క్రీస్తును నమ్మినందున మా తాతయ్య అన్నగారు ఆర్.ఎస్.ఎస్ లీడరుగా నున్నందున దేవునికి వ్యతిరేకంగా వుండగా మమ్ములను వెలివేస్తామన్నారు. అంతేకాదు చాల డబ్బులిస్తామని ప్రలోభపెట్టారు. ఎంత డబ్బులిచ్చినా వస్తువులిచ్చిననూ, మేము నమ్మిన సజీవుడగు క్రీస్తును మాత్రము వదిలి పెట్టేది లేదని స్పష్టం చేసాము. క్రీస్తు మాత్రమే ప్రపంచంలో అందరి పాపాలు క్షమించ సమర్థుడు. ఆయన మనకై సిలువలో మరణించాడు. ఆయన మరణాన్ని జయించి లేచారు. సజీవుడిగానున్నారు. నిత్యజీవము నిచ్చుటకు సిద్ధంగా నుండి అందరికీ గొప్ప నిరీక్షణ నిచ్చారని ప్రతిచోట ప్రతి వ్యక్తికి ప్రకటిస్తున్నాము.



యీ పరిస్థితుల్లో కట్టు బట్టలతో ఖాళీ చేతులతో యిల్లు వదిలి ఆస్తి వదిలి, స్వకీయులను వదిలి మా గ్రామాన్ని వదలవలసి వచ్చింది. అది చాల క్లిష్ట పరిస్థితిగా తోచింది. సమస్తమును కోల్పోయాము. యీ నిర్ణయము చాల కఠినమైన మార్పులు తెచ్చింది.

క్రీస్తు కొరకు సమస్తము వదిలి పెట్టావా లేదా క్రీస్తులో సాగిపోవాలంటే మా యాజక కులాన్ని, మా పరపతి సుఖానుభవాల్ని, మా స్నేహితులను, చివరకు మా స్వకీయులందరినీ వదులుకోవాలి. అట్టి బాధకరమైన అనుభవంతో దైవ వాక్యం ద్వారా క్రీస్తు మాట్లాడారు.

1 పేతురు 4:16 ఆధారంగా క్రీస్తు కొరకై శ్రమ పడిన యెడల సిగ్గు పడక దేవుని స్తుతించాలి, యేసు నామము భరించుట విలువైన అనుభవము అని ఆనందించాలి. ఈ వాక్యము మమ్ములను ఆత్మీయంగా స్థిరులను చేస్తూ బలపర్చింది. ఇక మేము మా గ్రామము నుండి బహిష్కరింపబడిన తర్వాత ప్రక్క చిన్న గ్రామములో చిన్న యిల్లును చూచుకొని నివసించుటకారంభించాము. మాకున్న విశ్వాసాన్ని బట్టి చాల శ్రమలు బాధలు, వేదనలు ఎదుర్కొన్నాము. అందరి గౌరవాన్ని బహుమతులను ఆ గ్రామస్తులలో అందుకున్న మా నాన్నగారు పేదవాడిగా వాచ్‌మెన్‌గా పనిచేసి మమ్ములను పోషించేవారు. ఎన్నెన్నో పరిశోధనలు బాధలు, కష్టాలను ఓర్పుతో భరిస్తూ సత్యదేవుని గూర్చిన జ్ఞానాన్ని పొంది క్రీస్తునందలి ప్రేమ, భక్తితో ప్రార్థన వాక్యమును ఆశ్రయించాము. పరిశుద్ధాత్ముని ఆదరణ పూర్తిగా గ్రహించేవారము. 1996వ సంవత్సరము మార్చి 20వ తేదీన మేమంతా నీటి బాప్తీస్మము తీసికొన్నాము. నిత్యత్వపు విలువ గ్రహించి దానినే ఎన్నుకొని లోకశ్రమలు భరించాము.

లూకా 9:23,24 "ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని ప్రతిదినము తన సిలువను ఎత్తుకుని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దానిని పోగొట్టుకొనును. నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దానిని రక్షించుకొనును. ప్రభువు స్వరంతో నా అక్కతో చెప్పినదేమనగా ఇంతవరకు విగ్రహాల ఆరాధనలో లోకస్తులకు పూజారిగా నున్నారు. గాని నేడు నా కొరకు యాజకధర్మం చేయుటకు యాజకులనుగా నియమిస్తున్నాను".

నా సోదరీ బైబిలు గూర్చి మరింత ఎక్కువగా తెలిసికోవాలని బైబిలు కోర్సు చదివించి బి.టి.హెచ్ ట్రెయినింగులో ఆనందించింది. నేను కూడా దక్షిణ భారత

దేశంలో బాచిలర్స్ ఆఫ్ థియాలజీ కోర్సు, బిబ్లికల్ సెమినెరీలో పూర్తి చేసాను. ఎమ్.ఎ.లో థియాలజీ కోర్సు, ఎస్.ఎ.ఐ.ఎ.సి.ఎస్ దక్షిణ ఆసియాలో చదివాను. అంతేకాదు సోషియాలజీ ఎమ్.ఎ. చేసాను. దేవుని సంపూర్ణ సేవలో లీనమయ్యాము. స్థిరతలేని యీ లోకంలో నిరీక్షణ గల క్రీస్తు సువార్తను అనేక ప్రాంతాలలో అందిస్తూ ఆనందిస్తున్నాము. దేవుని కొరకై జీవించుటకు, ఎన్నో పోరాటాలనెదుర్కొని విజేతలగుటకు మా అనుదిన అవసరాలలో చాలిన దేవుడిగా తోడుగా వుండేవారు. ఆయన కొరకై ఎట్లు జీవించాలో మెళుకువలెన్నో నేర్పించేవారు. భయపడకుము. నీకు తోడై యుందును. నిన్ను విడువను, ఎడబాయనన్న వాగ్దానంతో బలపర్చేవారు.

మా యిద్దరు అక్కయ్యలు దేవుని ఎరిగిన విశ్వాసులతో వివాహాలు నిర్వహించు కృప ప్రభువిచ్చారు. సంపూర్ణ కుటుంబాలతో క్రీస్తును సేవించు ధన్యులయ్యారు. అంకితభావంతో ఆనందంతో క్రీస్తు సువార్త ప్రకటిస్తున్నారు. ఈ రీతిగా యీ సమాజానికి సేవ చేయగల్గుచున్నారు. గతంలో నా జీవితము నిరీక్షణ లేనిదిగాను ఏ గమ్యం లేనిదై, అర్ధరహితమైనదిగా నుండెను. నేను చాల దైన్యస్థితిలో నుండేవాణ్ణి. నా పూర్వీకుల విశ్వాసపరంగా ఏ దేవుళ్ళతోనూ వ్యక్తిగత సంబంధాలు లేవు. గుండెనిండా బాధ, అశాంతి బరువులతో అన్ని ఆచారాలు పూజలెన్నో కొనసాగించాను. ఆత్మీయంగా అంధుడిగా జీవించాను. మరణించాక ఏమగుదునో తెలియని స్థితిలో నిరీక్షణ లేనివాడిగా జీవించాను. గొప్ప ఔన్నత్యము గల క్రీస్తు విలువ గ్రహించి అతి సన్నిహితుడనయ్యాను.

క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించిన తర్వాత క్రీస్తే నా నిరీక్షణ, నా జీవితానికి సరైన అర్ధమిచ్చువాడు. జీవితానికి గురి ఏమిటో తెలియజేసాడు. నాకు దేవునితో అతి సన్నిహిత సాంగత్యాన్ని బట్టి ఆయనను నా తండ్రీ, నా స్నేహితుడా నా దేవుడా అని పిలిచే చనువు కల్గి యున్నాను. నేడు నేను మరణభయం లేనివాడిగా నిత్యజీవ వారసుడిననే దృఢనిశ్చయత కల్గి ఉన్నాను. రోమా 6:23 వాక్యాధారంగా " ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము. అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము" చివరిగా నేను యీ సాక్ష్యాన్ని చదువుచున్న వారందరికీ యిచ్చేసందేశమేమనగా మన మంచి పనులు, మతపరమైన ఆచారాలు ముక్తిని ప్రసాదించలేవు. సమస్తము సమకూర్చేది రక్షణ భాగ్యము నిత్యజీవమిచ్చువాడు యేసుక్రీస్తు ప్రభువే.

ఆ క్రీస్తు జన్మము, మరణము, పునరుత్థానము ద్వారా లభ్యము కాగలవు.



నిమ్నజాతి వారికి మాత్రమే దేవుడు కాదుగాని, యావత్తు ప్రపంచానికి సృష్టికర్త మరియు రక్షకుడు. సృష్టిని పూజించుట చాలించి నిజమైన సృష్టికర్తను కనుగొని ఆయననే ఆరాధించి సేవించాలని మిమ్ములను ప్రేమతో బ్రతిమిలాడుచున్నాను. నిజమైన శాంతిని ముక్తిని ప్రసాదించువాడు క్రీస్తే.

నా పూర్వీకుల మూఢభక్తి, పూజారి జీవితంలో వ్యర్ధ విగ్రహాలను ఆరాధించి విలువైన జీవితాన్ని వ్యర్ధంగా గడిపాము. అక్కయ్యల స్నేహితుల ద్వారా నిజ దేవునిని ఆశ్రయించి విలువైన జీవితాన్ని పొందాము. క్రీస్తుకు నమ్మకమైన సాక్షులుగా అందరమూ జీవిస్తూ క్రీస్తుకు ఆత్మజాలరులుగా క్రీస్తు ఆజ్ఞను పాటిస్తున్నాము. మీరు అట్టివారు కావాలని నా ప్రార్థన. ఆమెన్.

## 49. క్రీస్తును ద్వేషించి విగ్రహాలను ఆరాధించాను. క్రీస్తు స్వస్థపర్చు దేవుడు జీవితాలను మార్చు దేవుడని మంచి దేవుడని నమ్మి సాక్షిగానున్నాను

బ్రదర్ సురేష్
C/o. RSJC మినిస్ట్రీస్, మంగళగిరి
C/o. పాస్టర్ మహేష్ కుమార్

**"నీతిమంతులు సంతోషించుదురు గాక. వారు దేవుని సన్నిధిని ఉల్లసించెదరు గాక" – కీర్తనలు 68:3**

**పరిచయం:**

ప్రభువు నామములో మీకు వందనములు. నేను పల్లెటూరులో బాల్యం గడిపాను. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి గ్రామంలో జన్మించాను. బాల్యం నుండి చాల కోపిష్టిగా జీవించాను. చాల గొడవలలో పాల్గొనేవాడిని. ఈ సంఘర్షణల వల్ల ఏడు లేదా ఎనిమిది కేసులలో నమోదయ్యాను. యేసుక్రీస్తు గురించి దేవుడని కాక ఒక వ్యక్తి అనేవాడిని. చర్చికి వెళ్లేవారిని చూచి చాల అసహ్యించుకొని పనిపాట లేనివారే చర్చికి తెల్లచీరలు ధరించి వెళ్తూ వుంటారని హేళన చేసేవాడిని. గతంలో చిల్లరకొట్టు వుండేది. తర్వాత పనులు చేసేవాడిని. సువార్త చెప్పాలని నేను పని చేసేచోటకు వచ్చి క్రీస్తే దేవుడని చెప్పారు. నా భార్యకు తుమ్ముల బాధ బాధిస్తూ ముఖం వాచిపోయేది. సరిగ్గా 5 సంవత్సరాలుగా బాధపడ్డది. నరాలు పట్టేసేవి. నా భార్య నమ్మి ప్రార్థించగా తుమ్ములు ఆగిపోయాయి. క్రీస్తును ప్రార్థిస్తే తుమ్ములు తగ్గిన స్థితి గమనించి నేను క్రీస్తుకు భయపడి చర్చికి వెళ్ళాను. అయ్యగారితో ప్రార్థన చేయించుకొనగా తిరిగి వచ్చిన తుమ్ములు దేవుని మహా కృప చేత పూర్తిగా తగ్గిపోయాయి. నేను కూడా ప్రార్థన చేయుట కారంభించాను. ఎవరైతే నన్ను అసహ్యించుకొన్నవారంతా నన్ను గౌరవించ సాగారు. బైబిలు చదువుటకారంభించాను.



కీర్తన 5:20,21 ఆ వాక్యం నన్ను త్రాకింది. గ్రుచ్చబడిన వాక్యంను బట్టి ప్రార్థించి నీ బిడ్డగా మారిపోతానయ్యా అని ప్రార్థించాను. క్రీస్తు ప్రేమ నాలో నిలిచింది.



కోపం పోయింది. సాత్వీకుడనయ్యాను. నా భార్య బిడ్డలు నా బలహీనతలు గమనించి బాధపడేవారు. ఒకసారి జైలుపాలయ్యాను. నన్ను చూడడానికి వచ్చిన భార్య బిడ్డలను చూచిన స్థితి గమనించి అధికంగా సిగ్గు పడ్డాను. ప్రభువా నన్ను పూర్తిగా మార్చు. నీ బిడ్డగా ఉంటానన్నాను. దేవుడు నాతో మాట్లాడారు. నరుల మార్గము యెహోవాకు తెలియును. అన్నిటినీ చూస్తారు. నా హృదయంలో ఆ వాక్యం కత్తిలా దూసుకొని పోయింది. నాలో కోపంతో పాటు జాలి ఉండేది. అవసరములో ఉన్న వారికి సహాయపడేవాడిని. దోషకుడనైన నాలో ప్రేమ దేవుడిచ్చాడు. గతంలో చనిపోవాలని ఆలోచించగా నీవు నాకు కావాలని ప్రభువు చెప్పారు. "నా హృదయం దేవునికి సమర్పించాను. నన్ను నన్నుగా ప్రేమించింది కేవలము క్రీస్తు మాత్రమే. నా ప్రేమ, నా జన్మ దేవునికే అంకితము. నాకీ మార్పు యిచ్చిన దేవునికి ఋణపడి యున్నాను. నా భార్యకు పూర్తి స్వస్థత లభించింది. నాలో సంపూర్ణ మార్పు కలిగింది. జీవపు వెలుగు పాస్టరుగారు అందించే ఆధ్యాత్మిక సందేశాలను క్రమంగా స్వీకరిస్తూ నేను నా కుటుంబము దేవునినే నమ్మకంగా సేవిస్తున్నాము. మా కొరకు ప్రార్థించాలని కోరుకుంటున్నాను. ఆమెన్.

## 50. విగ్రహ పూజలో లీనమై క్రైస్తవుల పట్ల ద్వేషంతో ఉండే కుటుంబంలో జన్మించాను. పేదరికంలో చాలా బాధలు పడ్డాను. అన్న అక్క క్రీస్తును నమ్మారు. అన్న సేవ చేస్తూ వాక్యం బోధించగా రక్షించబడి సేవ చేస్తున్నాను

పాస్టరు ఎలీషాగారు
పాలేరు, విశాఖపట్నం
ఫోన్ నెం. : 9391087457

**"నిశ్చయముగా నీ మధ్య దేవుడున్నాడు, మరి ఏ దేవుడు లేడు" – యెషయా 45:14**

**ముందు మాట :**

ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు సిద్ద అప్పల కొండ, క్రీస్తును నమ్మిన తరువాత ఎలిషాగా మారింది. చాలా మూఢనమ్మకాలు, చాదస్తముగా మా తల్లి పూజలు చేసేది. నిమ్నజాతి వాళ్ళు పాలేరు వస్తే పసుపు నీళ్లు జల్లించేది. స్నానము చేసి లోనికి వెళ్ళేవారము. మేము 12 మంది సంతానము. అదే క్రమంలో జీవించాము. మాకు చదువరాదు పశువులు మేపాలని కోరేవారు. చదివి ఉద్యోగం చేయాలనిపించేది. నాన్న సహకరించేవారు కాదు. మా టీచర్లు బాధపడేవారు. 7 మంది ఆడవారు, 5 మంది మగపిల్లలం. నేను ఊరు వదలి వెళ్ళి చదువుకోవాలని డ్రామా కంపెనీ వారు నా పద్యాలు విని నచ్చగా ఆ కంపెనీలో చేరాను. చిన్న వేషాలు వేస్తూ వాళ్ళు పెట్టింది తినేవాళ్ళం, నా జీతం ఇవ్వాలని అడిగి తీసుకునేవారు. మంచి అలవాట్లు లేని నాన్న అంటే భయపడేవారము. హరికథ నేర్చుకున్నాను. సామర్లకోట పంపారు. అక్కడ హరికథ నేర్చుకోసాగాను. నాన్న వెదికారు. తీసుకెళ్ళి పశువుల దగ్గర పెట్టారు. గతంలో అత్తిలిలో ఒక స్నేహితుండేవాడు. నాలాగే గొడవపడి కంపెనీలో చేరాడు. అత్తిలి వెళ్ళి స్నేహితుని కలవాలని వెళ్ళాను. వారింట్లో ఉండి వద్దురి పూజారిని కలిసాము. సంగీతము నేర్చుకోదలిచాను. 15 సంవత్సరాల వయసులో గుడి పరిచర్య చేసేవాడిని. వచ్చినవారంతా నన్ను చూచి పంతులు అనేవారు. మా అమ్మకు ఉత్తరం వ్రాసేవాడిని. నా అడ్రస్ రాసేవాడిని కాదు, ఊరిపేరు వివరాలు తెలిపేవాడిని. ముద్రలు చూచి చెట్లురు గ్రామమని గుర్తించారు. రిక్షాలో నాన్న వచ్చారు. గుడిలోనే పూజలు చేసేవాడిని. నేను గురువుగారి ఇంటికి వెళ్ళలేదు. నాన్నగారు వచ్చారు



చాలా కోపంగా ఉన్నారు. మీ అమ్మ బెంగతో ఉంది రా అన్నాడు, నీవు బ్రాహ్మణుల అబ్బాయని నమ్ముతున్నారు. నేను వేషాలు వేసేవాడిని గురువు హార్మోనీయం వేసేవాడు. పంతులు లేనపుడు పూజలు భక్తులకు చేసేవాడిని. మంత్రాలు నేర్చుకున్నాను. పద్యాలు పాడేవాడిని. గురువు చాడీలు విని వెళ్ళిపోమన్నాడు. తణుకు వచ్చేసాను. నాకు పరిచయస్తుడు చాకలి పని చేసేవాడు. అత్తిలి వెళ్లాలన్నాడు. మూటలు దగ్గర సర్దుకొని పండుకొని లేచాను. రెండు జతల బట్టలు తీసుకొని ఆకలితో ప్రయాణం చేసాను. మా నాన్న డబ్బులు ఇవ్వగా నాకన్న ముందు వెళ్ళారు. నేను పని చేస్తాను అని పనివారు భోజనం పెట్టి పంపారు. చివరకు అత్తిలి వచ్చాను. నా స్నేహితుడు పేదవాడు రాజమండ్రిలో నాటకాల కంపెనీలో చేరాను. చింత సుబ్బారెడ్డి గారిని కలిసాను. తరువాత ఇల్లు చేరాను. డ్రామా అలవాటు గనుక పైటి కొండ దగ్గర డ్రామాలో చేరాను. స్నేహితుని ఇంటికి తీసుకొని వెళ్ళి రాజులని చెప్పాను. ఇద్దరం పడుకున్నాము. తునిలో నాటకానికి వెళ్ళాలనుకున్నాను. నేనే డ్రామాల డైరెక్షన్ చేయదలిచాను. అన్ని కులస్తులతో తిరిగేవాడను. కుల బేధాలు లేవు. చెట్టుకు, గుమ్మాలకు పూజలు చేసేవాడిని. గడ్డిమేటుపై జపం చేసి తపస్సు చేసుకోదలచి యోగిగా వెళ్దామనుకున్నాను. రాజమండ్రి పేపరు మిల్లులో పని దొరికింది. నాకు వివాహం అయింది, చాలా పేద కుటుంబం పనులు చేసుకునేవారము. భద్రాచలం పేపరు మిల్లులో చేరాను. జీపులో ప్రయాణం చేయగా పెట్రోలు డ్రమ్ములో ఒలికిపోయింది. ఇద్దరు దిగారు. అగ్గిపుల్ల వెలిగించదలిచారు. గొప్ప ప్రమాదము నుండి ప్రభువు తప్పించారు. మంటలో వేడి ఆవరించి కళ్ళు పోవలసి యుండగా ప్రభువే రక్షించారు. నాటకాల కంపెనీలో పని మానివేసాను.

పాటలు, డ్రామాల వల్ల గుర్తింపు కలిగింది. ఇంట్లో ఆర్థిక స్థితి సరిగా లేదు. ఇల్లు పూరిల్లు అహారం, వస్త్రములకు ఇబ్బంది పడేవారం. భార్యను బాధించేవాడిని పేపరు మిల్లులో పని మానివేసి వివిధ రంగాల్లో చేరి పని చేసాను. రాజకీయంలో ఉండగా క్రీస్తును గురించి చెప్పగా వారంతా డబ్బు కోసం వ్యాపారం చేస్తూ అందరిని క్రైస్తవులుగా మార్చి లోబరచుకోవాలని చూస్తున్నారని వ్యతిరేకంగా మాట్లాడేవాడిని. విగ్రహారాధన చేస్తూ పుణ్యక్షేత్రాలు దర్శించేవాడిని. క్రైస్తవులుగా మారవద్దని హెచ్చరించేవాడిని. ప్రసంగాలలో క్రీస్తు అనుచరులను ద్వేషించాను. నాగాపురంలో అందరి కొరకు పార్టీవారి సహకారంతో బ్రిడ్జీ కట్టి ప్రజాసేవ చేయగా గౌరవించేవారు. నాకు డబ్బు లేదు గనుక వ్యాపారం చేయమని సలహా ఇచ్చారు. సైకిలుపై బట్టల

మూటలు వేసి నెమ్మదిగా సంపాదించాను. స్వార్థం లేకుండా సేవ చేసేవాడిని. కొందరికీ లోనులు ఇప్పించేవాడిని. నాకు ఇద్దరు కుమారులు ఒకరు చదివారు. పెద్ద కుమారుడు బట్టల వ్యాపారంలో సహకారిగా ఉన్నాడు. చిన్నబాబు లాయరు కోర్సు చదివాడు. 2005లో ప్రమాదంలో మరణించాడు. క్రీస్తులో నా జీవితం గురించి చెప్పదలిచాను. నా బాబు మరణించగా జీవితంపై విరక్తి కలిగింది. నేను నా రాజకీయాలు సంప్రదింపులు మానివేసాను.

కుమారపురంలో తక్కువ కులస్థులు ఉండేవారు. నాకందరూ పరిచయముగా ఉండేవారు. నేను అందరితో ప్రేమగా ఉండేవాడిని. ఆ గ్రామస్థులు చర్చి నిర్మాణానికి కొంత సొమ్ము అడిగారట. కులాల తేడాతో గొడవలు, కేసులు వల్ల ఆ గ్రామాన్ని వెలి వేస్తున్నామన్నారు. కూలికి పిలవమన్నారు. నాకీ పద్ధతి నచ్చలేదు. ఓటుకై వారి అవసరం కావాలన్నాను. మాకు తెలిసిన పెద్ద మనిషి కుమారుడు వ్యాధిగ్రస్తుడై మరణించాడు. ఆ కార్యక్రమానికి మమ్ములను పిలిచాడు. మా అన్నయ్య ప్రభువును నమ్మి ఇంటి మీద ఆరాధన చేస్తుండేవారు. మతంతో దేశమును ఆక్రమిస్తున్నాడని ఆ ఊరు ప్రెసిడెంటుగా ఉండి క్రైస్తవ మతములో ఉన్నాడని విమర్శించేవాడిని. ఏదైనా సలహా ఇస్తాడని అన్నయ్యను కలిసి గొడవలుగా ఉన్నాయి. వారికి మద్దతు ఇచ్చినందుకు కూడా వెలివేసారు. దేవుని గురించి మంచి మార్గము ఎంచితే నా మాట వింటావా అని అడిగాడు. ఉపవాస ప్రార్థనలో మీ సమస్య కొరకు ప్రార్థిస్తాము. వరంగల్‌లో జడ్సన్ గారు భార్య సేవలో ఉన్నారు. ఎట్టి సమస్య అయినా అబ్రహాము గారు ప్రార్థించినచో అన్ని సమస్యలు క్రీస్తు నామంలో సమకూడునని హెచ్చరించారు. పెద్దన్నయ్య సలహా చెప్పాడని మన్నించి అయిష్టంగా వెంటనే వరంగల్ వెళ్ళాను. ప్రార్థన కోసం వచ్చాను. నిద్ర పోవడానికి స్థలమియ్యండి. తుని నుండి వచ్చాను. చాలా పెద్ద హాలులో మీటింగు జరిగే వేదిక చూపారు. ఆయన చీపురితో గది తుడుస్తున్నాడు. నేను కూడ తుడుస్తానని మందిరం శుభ్రం చేసే భాగ్యం కలిగిందని ఏడుస్తూ ఆనందించాను. నా పరిస్థితి వివరిస్తుండగా ఒక పెద్ద ధైర్యం చెప్పారు. ప్రార్థన గానీ బైబిలుగానీ నాకు తెలియదు. అదే గదిలో నిద్ర పోయాను. భోజనశాలలో భోజనం తిన్నాను. ప్రార్థనకు స్వంత బస్సులో జనాలను తెస్తున్నారు. పాటలు వింటున్నాను గానీ అర్థం కాలేదు. భార్య, భర్తలు ఇద్దరు వాక్యం బోధ చేశారు. గది శుభ్రం చేసే సమయంలో నా సమస్య ఒక వ్యక్తికి చెప్పాను. కానుక ఇచ్చాను. తిరిగి తుని వచ్చాను. ప్రయాణీకులు ఉండే గదిలో గడిపాను. ఆదివారం గుడికి వెళ్దామని



మార్కొండెయ పేటలో క్రీస్తు మందిరానికి వెళ్ళి ఆరాధనలో పాల్గొన్నాను. నా పరిస్థితి చెప్పాను. నా కొరకు ప్రార్థన చేసారు. సాయంత్రం అన్నయ్య దగ్గరకు వచ్చాను. అన్నయ్యకు సమస్య గురించి చెప్పగా దేవునికి అసాధ్యమైనది ఏమి లేదు. దేవుడే సమస్యను తీర్చగలడని చెప్పాడు. మా అబ్బాయి బట్టల వ్యాపారంలోకి వెళ్ళాడు. నేను పొలం దగ్గరకు వెళ్ళాను. నా వెనుక ఇద్దరు బండి మీద వెంబడించారు నన్ను పిలుస్తున్నారు. నాగపురంలో మీరు వెలివేసింది పేపరులో వేయాలని వచ్చాడు. దేవుడు జ్ఞాపకం చేసుకున్నాడు. దేవుడు నన్ను కాపాడదలిచాడు. ఈ దేవుడు గొప్పవాడు. అన్నయ్య చెప్పిన మాటలు నమ్మదగినవని కన్నీరు కార్చాను. ప్రార్థనకు చాలా శక్తి ఉందని తలంచాను. నేను ఏమయానో అని నా భార్య, బాబు చాల ఆందోళన పడ్డారు. క్రమంగా క్రీస్తును వెంబడించసాగాను. పేదవారంతా బాధలు చెప్పుకున్నారు. నేను దేవుని ప్రార్థించుట నేర్చుకున్నాను. పోలీసులు గ్రామ పెద్దలంతా చేరారు. సమాధానపడండి లేదా జైలు పాలవుతారని అన్నారు. ఊరివారంతా కలిసి వచ్చి కేసు ముగించమన్నారు. వ్రాత రూపకంగా గొడవలు లేవని ఒప్పందం చేసుకోవాలని అన్నారు. కలిసి మెలిసి ఉందామా? గొడవలు చేద్దామా అనే చర్చ జరిగింది. కలిసి అందరము భోజనం చేసాము. గతంలో తెలియక మహిమ గల దేవుని విమర్శించాను. క్షమించమని ప్రార్థించాను. నా అన్నయ్య దారిలో నేను వెళ్ళాలనే నిర్ణయంతో దేవుడు చేసిన గొప్ప కార్యాలు ప్రచురించి సాక్షిగా జీవించాలని నిర్ణయించుకున్నాను. నీ పరిశుద్ధ రక్తంతో మమ్ములను శుద్ధి చేసిన దేవుడవు నా సమస్యలో అద్భుత పరిష్కారం చూచి దేవుని గొప్పతనం గ్రహించాను. రక్షణ లేనిచో శిక్ష తప్పదు నా అన్నయ్య ద్వారా రక్షణ ద్వారా బాప్తీస్మం తీసుకోదలిచాను. నా భార్య, నా కుమారుడు రక్షణ పొందలేదు గనుక అన్నయ్య బాప్తీస్మం ఇవ్వను అన్నాడు. యేసే మార్గం, జీవం, సత్యమని తెలుసుకున్నాను. ఆయనను నమ్ముట మతం కాదు మార్గం, ఆయన ప్రేమ రుచి తగిలితే తప్పక లోబడుతారు. మరణం వరకు వెంబడించి నిత్య జీవితంలో ఆయనను స్తుతించుటకు నేను బ్రతుకుతాను. నేను తుని దగ్గర దేవుని సేవ చేస్తూ పది లక్షల ఖర్చుతో ఆలయం నిర్మించాను. నా భార్య, బాబు రక్షణ కొరకు ఆగకుండా నేను తీర్మానం చేసుకొని అన్నయ్య ద్వారా బాప్తీస్మం పొందాను. సేవలకు ఉపక్రమించాను. 2010వ సంవత్సరంలో బాప్తీస్మం తీసుకున్నాను. దేవుడు నా పట్ల అద్భుతాలు చేసాడు. అన్నయ్య చర్చిలో సహకరించి కలిసి సేవ చేసాము. గతంలో క్రైస్తవులకు దూరంగా ఉండేవాడిని క్రీస్తు అద్భుత రక్షణ ఇచ్చి దీవించారు. అన్నయ్య

క్లిష్ట పరిస్థితుల్లో సముద్రంలో పడిపోయి మరణించదలచగా ప్రభువు సముద్రంలో పడిన అన్నయ్యను రక్షించారు.

ముందుగా అక్క సువార్త విని క్రీస్తును నమ్మి చాలా భారంతో ప్రార్థించేది. సత్యవతి సుజానమ్మగా మారింది. అన్నయ్య రక్షణకు ప్రోత్సహించాడు. నేను వాక్యం బోధిస్తూ సేవలో లీనమయ్యాను. నేను చెప్పిన వివరాలన్నీ అక్షరాల సత్యము. జరిగిన అనుభవాలన్నీ వివరించాను. నాటక రంగంలో రాజకీయాల్లో ఉండగా నా బాబు మరణ వేదనలో సత్యాన్వేషణలో అన్నయ్య హెచ్చరికను బట్టి క్రైస్తవ విశ్వాసుల పరిచయంతో క్రీస్తు ప్రేమ, త్యాగం గురించి తెలుసుకొని పశ్చాత్తాపంతో రక్షణ అనుభవం పొంది ఆనందిస్తున్నాను. నా కుటుంబీకులకు, ఊరి వారందరికీ క్రీస్తును గురించి ప్రకటించాలని నా వాంఛ. వాక్యం చదివి పరిశుద్ధాత్మ ద్వారా వాక్యం బోధిస్తూ అనేక ప్రాంతాలలో సాక్ష్యం వివరిస్తూ పరిచర్యలో ముందుకు కొనసాగుతున్నాను. నా కోసం ప్రార్థించండి. ఆమెన్.



ప్రభు క్రీస్తు సిలువ సాక్షులు

## 51. సరియైన విద్యలేని వాడినైనా సత్యాన్వేషణ ద్వారా క్రీస్తు రక్షకుడని తెలిసికొన్నాను. విదేశాలకు విజయవంతంగా నడిపించారు. నా విశ్వాస జీవితంలో స్వకీయుల హింసను సహనంతో ఓర్చుకొని నేను ఆత్మల జాలరిగా సేవిస్తున్నాను.

బ్రదర్ పాల్ గారు
ఒరిస్సా

"యేసు క్రీస్తు అందరికీ ప్రభువు". - అపో. 10:36

**పరిచయము :**



ప్రభువునామములో మీకు వందనములు క్రీస్తు నన్ను కృప ద్వారా రక్షించారు. నా సాక్షం ద్వారా నీ ప్రణాళిక ఎంత ఉన్నతమైనదో ఏరీతిగా నన్ను ఎన్నుకున్నారో స్పష్టంగా వివరించదలిచాను. నా పేరు అన్యులముగా నుండగా ఢిల్లీ వాడీలు అనే జాతి అనగా చేపలు పట్టు జాలరులము. తాతకు ముగ్గురు బిడ్డలు కల్గారు. నేను ఒరియా ప్రాంతీయుడిని. ఒరిస్సాలో ఉన్నాము. తెలుగు నేర్చుకున్నాను. తెలుగు వారమే గాని ఒరిస్సా ప్రజలతో జీవిస్తున్నాము. మా నాన్న పేరు భీమయ్య తమ్ముడు రాజు మరొక తమ్ముడు పాపయ్య.

నాకు 12 సం॥ వయస్సులో వాస్తవం గ్రహించాను. మా వూరు పేరు దయానిధి పేట. వాసి పల్ల కుటుంబికులము. గతం నుండి క్రైస్తవులున్నారు. మా నాన్న పెదనాన్నలు క్రీస్తును నమ్మినవారిని కొట్టి బాధించి తరిమి వేయదలిచారు. బాల్యంలో ఈ గొడవలు నాకు అర్థం కాలేదు. మావూరిలో బైబిలు మిషన్ సంఘముండేది. చాలా కేసులు పెట్టి కోర్టుకు వెళ్లేవారు. శత్రువులుగా జీవించేవారు. నా మనస్సు సిగ్గుగా ఉంటూ, మొహమాటస్తుడిగా నుంటూ, మౌనంగా ఉండేవాడిని. మా యువకులంతా నృత్యాలు చేసేవారితో కలిస్తే కొట్టేవారు. త్రాగుబోతు కాదు గాని కొంచెముగా నాన్న త్రాగేవారు. సాయంత్రము వేళ ఒక స్థలంలో ఉండేవారము. మమ్ములను పోకిరి యవ్వనస్థు లతో కలవనిచ్చేవారు కారు.

దేవునికి నమస్కారం పెట్టాలని అమ్మచెప్పింది. దగ్గరలో యేసు ప్రభువు పాటలు నచ్చేవి. ముస్లింవారు మా దేవుడే గొప్ప అనేవారు. అమ్మ అయితే ఒక్క దేవుడే



ఉన్నాడు, ఆయనే మన దేవుడన్నారు. ఎవరిని నమ్మాలి అనే భాధ ఆవరించేది. నేను యవ్వనులతో గ్రూప్ నృత్యంలో నేను బాగా చేస్తే అభినందించేవారు. అది తప్పుగా ఉందనిపించింది. వీరందరిలో నిజమైన దేవుడెవరు? అనే ఆలోచన ఎక్కువయింది. నన్ను ఎక్కువగా ఆకర్షించినవి యేసుప్రభువు పాటలు, యేసు గొర్రె పిల్లను, దేవునినామము ఎంతో గొప్పది అనే మాటలు చాల ఇష్టమయేవి. నా వృత్తిపరంగా రొయ్యలవేట చేస్తూ బకెట్టులో సేకరించి అమ్మే వారము 300 రొయ్యలు పట్టుకుంటే 300 రూపాయిలు సంపాదన పోటీగా ఉండేది, నేనే తక్కువ పొందుకొనేవాడిని, నా అక్క ఎక్కువ సంపాదించేది. నా మనస్సులో దేవుడి గూర్చి సత్యాన్వేషణలో పనిలో మనస్సు పెట్టలేక పోయేవాడిని.

యేసు ప్రభుని సేవించు వారి దగ్గర పాటలు కర పత్రాలు సేకరించి ఇంట్లో పుస్తకాల్లో దాచాను. వాటిపై చాలా ఇష్టత ఉండేది. వారి దేవుడిని ఇష్టపడరాదు. నాన్న కొడ్తాడని అమ్మ భేదిరించేది. ఈ క్రైస్తవులపై ద్వేషమునకు కారణము మాయింటివారే. ఒకసారి చర్చి వెనుక భాగం చేరి మోకరించి క్రైస్తవులు చేసిన రీతిగా ప్రార్ధన చేసికొన్నాను. నిజదేవుడెవరు? నాకు తెలియజేయండి ప్రభువా అని అడిగాను. మాఊరివారు నేను చేసిన ప్రార్ధన గూర్చి ఇంట్లో చెప్పేసారు. నాన్న నన్ను కొట్టడానికి వచ్చినపుడు నా నానమ్మ నన్ను దెబ్బలనుండి రక్షించేది. నాపై ప్రేమ ఎక్కువ క్రైస్తవులపై గొప్ప అసహ్యత ఉండేది. నాకర్ధమయ్యేది కాదు. నేను నాన్నకు భయపడి పారిపోయాను. నన్ను వెదికి నాన్నమ్మ రక్షించింది. ఇంటికి తీసుకెళ్లింది. నా మనస్సు ఎంత కొట్టినా యేసునే ప్రేమించదలిచాను.

ప్రభువా నీవే దేవుడవని నాకొక ఋజువు కావాలయ్యా అని ప్రార్థించాను వేరేదేశము వెళ్లాలని కోరి ప్రయత్నించాను. మరిచిపోయాను. నా సంస్థవారు ఇంటర్వ్యూ ఇచ్చారు. కతార్ అనే దేశం వెళ్ళాను. అక్కడ పరీక్షలో అపజయం పొందాను. మూడుసార్లు అవకాశమిస్తారు. ఒక లక్ష రూపాయలు ఖర్చు పెట్టి విదేశం వెళ్ళాను. హిందూ దేవతలను ప్రార్థించాను. మరల అపజయం పొందగా అందరూ విజేతలయ్యారు. నన్ను హేళన చేయగా బాధపడ్డాను. ఏ తప్పు చేశాను? అని ఆలోచించాను. సాయిరామ్‌ని నమ్మితే మంచిదని ఆలోచించాను. వారిపరంగా సనాతన అనే పుస్తకం చదివాను. వారి నమ్మకంలో క్రీస్తు కూడా ఒక దేవుడంటారు. మూడవ ఛాన్స్ ఉంది. నీకే ఎందుకిట్లు సంభవిస్తుందని స్నేహితులు ఆశ్చర్యపడ్డారు. మరలా అపజయం కల్గింది. నేను పనికి రాని వానిగా గేలి చేసేవారు. చాలా ఏడ్చేవాడిని ఇండియా తిరిగి వెళ్లిపోవాలని నిర్ణయంలో కనిపెట్టాను. అమ్మ నాన్న పూజలు చేస్తూనే ఉన్నారు. ఒంటరిగా ఏడుస్తూ ఉండగా ఒక స్వరం మెల్లగా వినిపించింది.

ఒక సారి నీవే నిజమైన దేవుడవైతే పరీక్షించు. ఈ పరీక్షా నేనే పెట్టాను అన్నారు. ఆ స్వరం విని చాలా ఆనందించాను. నా పనికిరాని స్థితిలో మాట్లాడవా దేవా అని ఆనందంతో సంతృప్తి పొందాను. యేసయ్య, నేను గ్రహించలేదయ్యా అని క్షమాపణ అడిగాను. ఇక పరీక్ష లేకపోతే ఈ ఆనందం ఏమి? అని ఆలోచించాను ఒక చేత్త స్థలంలో మోకరించి ప్రార్థించాను. బైబిలు పరిచయం లేదు. ఒక అవకాశం ఇమ్మని ఆఫీసర్‌ను అడిగాను. డైరెక్టర్ వచ్చి నీకు ఒక అవకాశం ఇస్తానన్నారు. ఈ సారి తప్పక విజేతను కాగలనని స్నేహితులతో చెప్పాను. యేసు నన్ను పరిక్షిస్తున్నారు. నాకు ఒక క్రైస్తవుడే సహాయపడ్డాడు. నేను విజేతనైతే ఏ.యి. గారు స్వయంగా విజేతనని చెప్పాలి ప్రభువా అని ప్రార్ధించాను. ఢిల్లీ నీవు పాస్ అయ్యావయ్యా అని ఆనందనగా చెప్పారు. నేను పరమానంద భరితుడనయ్యాను.

ప్రభువా, ఇక ఎవరు వ్యతిరేకించినా యేసును వదులుకోనని ధృడంగా నిర్ణయించుకున్నాను. అక్కడ ఒక వ్యక్తి సిద్ధాంతాలను నమ్మాడు. “ఎందుకు ప్రార్థిస్తున్నావు గాని ఏమి సాధించావని ఈ పార్టీ? అన్నాడు. 6 నెలలు అక్కడ ఉండి తిరిగి వచ్చాను. యేసునే ధ్వనిస్తూ ప్రార్థిస్తూ ఉన్నాను. తిరిగి ఇండియాకు వెళ్లాలని నిర్ణయిచుకున్నాను. విమానాశ్రయంలో చేరి, బాగా డబ్బులు సంపాదించలేదని దిగులుతో ఉన్నాను, ఆ ప్రాంతంలో తెలుగమ్మాయి ఏడుస్తూ కన్పించింది. పెద్ద వయస్సున్న స్త్రీ కన్పించి, నన్ను తెచ్చి వదిలిపెట్టి వెళ్ళి పోయారు. నేను యేసును నమ్మాను అని చెప్పి దగ్గరున్న మరొక వ్యక్తులకు ఆమెను అప్పగించాను. ఎక్కడికి వేళ్ళకు అని 100 రూ ఇచ్చివేసాను. ఆమె నంబర్లు సేకరించాను. అక్కడ దగ్గరలో ఒక పుస్తకము చదవే అవకాశము కల్గింది.

నా విమానము ఒక గంట ముందుగానే వెళ్లి పోయినట్లు తెలియలేదు. నా స్థితి భాధకరంగా మారింది. ఈ స్థితి షార్జా లో జరిగింది. నాకు కన్పించిన స్త్రీతో సంప్రదించిన వేళా నా విమానం తప్పి పోయింది. నేను హైద్రాబాదు చేరాను. పరమగీతం అనే స్త్రీ బంధువులకు ఫోను చేసి సహాయ పడ్డాను. అమ్మ నాన్న అక్క అన్నయలతో యేసును పరీక్షించి సహాయ పడ్డారు. ఆయనే నిజమైన దేవుడని చెప్పాను. నాన్న సరిగా సమ్మతించలేదు. ఒడియాలో 5 వ తరగతి వరకే చదివాను. కొందరు పేరు డబ్బుకై ఎంత తెగిస్తారు దారిని తలంచరాదని తలంచాను. యూట్యూబ్ ప్రసంగాలన్నీ వినేవాడిని ప్రముఖ సైంటిస్టులు క్రీస్తు గొప్ప జ్ఞానీ అని చెప్పేవారు. 2010లో అబుదాబిలో పని కోసం వెళ్ళాను. అక్కడ చర్చి చాలా దూరంగా ఉండేది. ప్రసంగాలు గాని ఆసక్తిగా చదవాలనుకోలేదు. నా స్నేహితులు హెబ్రోను చర్చికి



తీసుకొని వెళ్లారు, గాని బాప్తిస్మము గురించి అర్థం కాలేదు. అక్కడ వాక్యం విని గమనించాను. బాప్తీస్మం గూర్చిన వివరాలు తెల్పారు. పాపం గూర్చి పశ్చాతాపం గూర్చి, ఇతరుల పట్ల నా వైఖిలీ దగ్గర అన్ని బలహీనతలు ఒప్పుకున్నాను. రక్షణ స్థిరత కావాలని కోరాను. నాలో పరిశుదాత్మ నన్ను ఒప్పింపజేసింది నా కొక కాగితం ఇచ్చారు. ఎందుకు నీవు బాప్తీస్మం తీసి కోదలిచావని వివరించమన్నారు. హెబ్రోను సహవాసంలో నీటి బాప్తిస్మము తీసుకొన్నాను, మంచి జీతంతో ఉద్యోగం 40 వేలస్థితిలో ప్రశాంతంగా గడిపేవాడిని. నాలో ప్రశ్నలు ఎవరినైనా అడిగేవాడిని. నాకు క్రమంగా అనేక విషయాలన్నీ తెలిసికోసాగాను.

నేను నిన్ను ఇశ్రాయేలీయులకు కావలివానిగా నియమించియున్నాను గనుక నీవు నా నోటిమాటను విని నాకు ప్రతిగా వారిని హెచ్చరిక చేయవలెను. యెహె 33:7

తప్పుచేస్తే హెచ్చరించాలి లేదంటే దేవుడు లెక్క అడుగుతాడు

ప్రభువును నమ్మినందుకు అమ్మ, నాన్న బాధించారు, నేను వివామం చేసుకున్నాను. నా భార్యను అత్త మామలు చాలా బాధ కలిగించారు.

నేను నీయందు నా బలము చూపుటకును, నా నామము భూలోకమందంతట ప్రచురమగుటకును, అందు నిమిత్తమే నిన్ను నియమించితిని. రోమా 9:17

ఆ మాట నన్ను తాకింది, వాక్యం ద్వారా ఆనందించాను, బరంపూర్ చర్చికి పీటరు అన్న ద్వారా వెళ్ళాను.

ఇదిగో ఈయన నా సేవకుడు ఈయనను నేను ఏర్పరచుకొంటిని ఈయన నా ప్రాణమున కిష్టుడైన నా ప్రియుడు ఈయనమీద నా ఆత్మ నుంచెదను ఈయన అన్యజనులకు న్యాయవిధిని ప్రచురము చేయును. మత్తయి 12:18

సేవకు పిలుస్తున్నాడని గ్రహించాను. నేను తగనని తలంచాను, నిశ్చయత కొరకు ప్రార్థించమని పీటరు అన్న చెప్పాడు. ఈస్టరు పండుగలో దేవుడు గాడిదను వాడుకున్నాడు కద, నన్ను వాడుకోగలడని తలంచాడు.

ద్వీపములారా, నా మాట వినుడి, దూరముననున్న జనములారా, ఆలకించుడి, నేను గర్భమున పుట్టగానే యెహోవా నన్ను పిలిచెను తల్లి నన్ను ఒడిలో పెట్టుకొనినది మొదలుకొని ఆయన నా నామము జ్ఞాపకము చేసికొనెను.

నా నోరు వాడిగల ఖడ్గముగా ఆయన చేసియున్నాడు తన చేతి నీడలో నన్ను దాచియున్నాడు నన్ను మెరుగుపెట్టిన అంబుగా చేసి తన అంబులపొదిలో మూసిపెట్టియున్నాడు. యెషయా 49:1, 2

దేవుడు సేవకు పిలుస్తున్నాడని తలంచి కృపావరం అంకుల్‌కు చెప్పాను. అప్పటికే 4 లక్షల అప్పు ఉంది. అప్పు ఉండగా సేవకు రారాదు అన్నారు.

నాకు నాలుగు సంవత్సరాలు అనుభవం ఉండాలి. చివరిగా నా పేరు నమోదు చేసారు. నెలకు 70వేలు, లక్ష రూపాయిలు జీతం వచ్చింది. అప్పులు తీర్చేసాను. అప్పులు తీరాక జీవితంలో సేవ చేస్తానన్న నిబంధన గుర్తుకు వచ్చింది. ఉద్యోగం రిసైన్ చేశాను. సేవకు స్థిరపడ్డాను. అంకుల్‌గారుతో పరిచయంలో నేర్చుకొన్న ఆయన రోజూ సువార్త ప్రకటించేవారు. సమరయ స్త్రీ జీవజలములు క్రీస్తు ఇచ్చినందున క్రీస్తు భోజనం ఈ లోక సంబంధమైనది కాదని తెలిపారు. ఆస్త్రీ ఆ ఊరిలో అందరిని రక్షణ మార్గమునకు నడిపించింది. క్రీస్తు ఆహారము దేవుని చిత్తము నెరవేర్చుట అని గ్రహించాను. అది చేయుట కర్తవ్యముగా భావించి క్రీస్తును ఆహారముగా ఇవ్వక పస్తూవుంచుతున్నానని బాధపడ్డాను. ఈ శరీరము మన సొత్తు కాదు మనం ఆయన ఆధీనంలో ఉన్నాము. ఆయన అనుమతి తీసుకొని చేయాలనీ తెలుసుకున్నాను.

భూజనులందరియెదుట వారు నాకిష్టమైన పేరుగాను స్తోత్రకారణముగాను ఘనతాస్పదముగాను ఉందురు, నేను వారికి చేయు సకల ఉపకారములను గూర్చిన వర్తమానమును జనులువిని నేను వారికి కలుగజేయు సమస్త క్షేమమును బట్టియు సమస్తమైన మేలును బట్టియు భయపడుచు దిగులు నొందుదురు. యిర్మీయా 33:9

వాక్యము ద్వారా ధైర్యపరిచారు. నేను ప్రభువుకై నా జీవితాన్ని వినియోగించాలి, పెద్దలకులో బడి జీవించాలని కోరుకొని ప్రార్థించాను. ఇంట్లో వ్యతిరేఖతలను సహిస్తున్నాను. వారంతా ప్రభువును నమ్మాలని చాలా భారంతో ప్రార్థిస్తున్నాను. నా జీవితంలో చాలా కష్టాలు, శోధనలు, బాధలు ఎదుర్కొన్నాను. నేను నమ్మిన క్రీస్తు నన్ను రక్షించి కాపాడి నడిపించారు. చదువు సరిగా రాకపోయిననూ విదేశాల్లో ఉద్యోగం చేసే కృప నిచ్చారు. క్రీస్తు నిజారక్షకుడని తెలుకుని అన్యులైన తల్లి దండ్రులు పెట్టు బాధలను ఓర్పుతో భరిస్తూ సేవలోనే కొనసాగుచున్నాను, నా కొరకై ప్రార్థించండి. ఆమెన్.



## 52. విగ్రహారాధన ఇష్టపడి జీవించిన నన్ను డాక్టరు కోర్సులో అనంతపూర్ స్నేహితుల సహవాసంలో క్రీస్తును కనుగొన్నాను. మాట్లాడే దేవుడు నన్ను సాక్షిగా నడిపిస్తున్నారు.

పాస్టరు రమ అఖిలేష్, అనంతపురం,
ఫోను : 9494669417

"గర్భం నుండి బయటికి రాకమఱుందే నేను నిన్ను ప్రతిష్టించితిని"
– కీర్తనలు 1:4, 5

**1. పరిచయం:**

రక్షకుడైన క్రీస్తు నామములో మీకు శుభములు నేను హిందూ కుటుంబంలో జన్మించాను. నెల్లూరు జిల్లా పల్లెటూరులో జన్మించాను. నాకు ఇద్దరు అన్నయ్యలున్నారు. నాన్నగారు చాలా పేరున్న విద్యావంతుడు నా పుట్టుక సమయంలో 7 వ నెలలో అమ్మకు చాలా రక్త స్రావము కల్గినందుకునాసుపత్రిలో చేర్చారు. నాకు ఈ బ్డి ఉంటే ఉంటుంది అనే స్థితిలో నేను ప్రభువుకు కావాలి గనుక నేను ప్రసవించు సమయంలో దేవుడు సహాయపడ్డారు. అమ్మకు సుఖ ప్రసూతి కల్గింది.



నేను గర్భములో ఉండగా ఏర్పరచుకున్నారని తరువాత తెలిసింది.

అగ్ర కులస్తులు తక్కువ కులస్తులను తేడాగా చూచుట నన్ను బాధించేది. నన్ను ఆలోచింపచేసేది. క్రైస్తవులుండే ప్రాంతంలో అగ్రకులస్తులు క్రిస్మస్ కాలంలో స్వీట్లు పంచేవారు. మేమున్న గృహ యజమాని క్రైస్తవురాలు ప్రత్యేకంగా ఉన్నతంగా జీవించేవారు. దేవుని నమ్మినవారు మీలా ఉంటారా అని చిన్నప్పుడే ఆలోచించేదాన్ని. లోకస్తుల జీవితానికి విభిన్నంగా ఆలోచనలు ఉంటాయని గ్రహించాను. నన్ను ఆమె మందిరానికి తీసుకొని వెళ్ళింది. హెబ్రోను చర్చిలో ఆరాధించే సమయంలో అక్కడ ఉండగా నా హృదయంలో సంచనలనం కలిగింది. నాకు ఒక బైబిలు బహుమతిగా ఇచ్చారు. అది లాకరులో దాచాను. తల్లి చాలా స్ట్రిక్ట్‌గా ఉండేది. నాన్న నా కోసం జేబులో చిల్లర ఉంచేవారు. నేను తీసుకొని కొనుక్కునే దాన్ని. ఒక రోజు స్వరం వినిపించిం నీవు చేసేది తప్పు కద.

**విద్యాభ్యాసం అనుభవాలు :**

నాకు మేనరికంలో వివాహం చేయాలని మా తల్లి ప్రయత్నించు చున్నాపుడు దినకరన్ గారిని టివిలో చూచాను. నా సమస్యకు ఉత్తరం రాసాను నేను హిందూ దేవతలకు పూజలు చేయసాగాను. క్రైస్తవులను అసహించుకునే దానిని. రెండు కరపత్రాలు చూచాను. విత్తువాని ఉపమానం ఒకటి. మరొకటి బలవంతుడు బలహీనుని బాధించడం చదివాను. నాన్న నన్ను డాక్టరు చదివించాలని కోరేవారు. శ్రద్ధగా చదివేదాన్ని. నాకు సీటురావాలని తిరుపతి కొండపై పూజలు చేయగా సీటు రాలేదు. అనంతపూర్ మెడికల్ కాలేజిలో అవకాశముంది. విగ్రహం చేతిలో ఉంచుకొని పరీక్ష రాసాను. సూపర్‌వైజ్ చేసే లెక్చరరు చివరి ఘడియలో నా పేపరు తీసుకున్నది చాలా బాధపడ్డాను. నా పేపరు తీసుకోకపోతే బాగా రాసేదాన్ని సీటు వచ్చేది అనుకున్నాను.

అనంతపూర్లఓ చేరుట దేవుని చిత్తంలో ఉందని కాగితం ఆమె తీసుకున్నందుకు క్రైస్తవ విశ్వాసుల సహవాసం లభించినందుకు దేవుని స్తుతించాను. ఆతరువాత నాకు నిద్రపట్టెది కాదు చాలా అలసిపోయేదాన్ని అమ్మను పిలిపించుకున్నాను నా స్నేహితురాలు పక్క గదిలో శైలు ద్వారా ప్రార్థనలు జరుగగా ఒక ఆంటీ వచ్చి బోధ చేసేది. అది చాలా నచ్చింది. దేవుడు మాట్లాడితే బాగుంటుందని ఆశించేదాన్ని. క్రైస్తవ మందిరానికి క్రమంగా వెళ్ళసాగాను. చాలా ఆశ్చర్యంగా భావించేదాన్ని. నాలో ఆలోచనలన్నీ తెలిసినట్లు వారి మాటల్లో జవాబు దొరికేది. సందేహాలన్ని అడిగి తెలుసుకునేదాన్ని. నాకు ఉన్న అనుమానాలు నా స్నేహితులకు ఉండేవి జవాబులు చెప్పగలిగేది. చాలా సులభంగా హిందు స్నేహితులు దేవుని నమ్మి చక్కగా దేవుని గురించి చర్చించుకునేవారం. చాలా ఆనందంలో క్రీస్తు ప్రేమలో కొనసాగేవారం. దేవుడు మాట్లాడే దేవుడు నాకన్నీ చెప్పుటకారంభించాడు. నాలో ధైర్యము వచ్చింది. చదువులో కూడా మంచి ప్రగతి సాధించాను. ఆత్మీయంగా సహవాసంలో ఎదిగాను.

**వివాహ విషయంలో దేవుని ప్రణాళిక :**

నా చదువు పూర్తయింది. అనుదిన జీవితంలో దేవునికి ప్రథమ స్థానమిస్తే అన్ని సమకూడి జరుగుతాయి. కొన్ని పార్టిలకు దేవుని చిత్తం వద్దని తెలిస్తే మానుకునేదాన్ని. పవిత్రత కాపాడుకునేదాన్ని. మన జీవితాలను చూచివితరులు మారాలి. దేవునిలో ఉన్న వారి జీవితాలు విభిన్నంగా ఉండాలి. అందరు సినిమా



చూసే సమయంలో నేను దూరంగా ఉండేదాన్ని. మన ప్రవర్తన అనేకులకు మాదిరికరంగా సువార్త ప్రకటించడానికి సులభంగా ఉండేది. అపవిత్రత దరిచేరనీయరాదని చాలా జాగ్రత్తగా ఉండేదాన్ని. నా జూనియర్లు, లెక్చరర్ల దగ్గర విశ్వాసంతో ఉండేదాన్ని. మంచి ఉద్యోగం లభించింది. కొందరు దొంగ సంతకాలు పెట్టి అప్లై చేసారు నేను పెట్టలేదు చివరకు నాకే ఆ ఉద్యోగం లబించింది. చాలా ఆశ్చర్యపడ్డాను. దేవుని కొరకు చిన్న విషయాల్లో నిజాయితిగా జీవిస్తే గొప్ప విషయాల్లో విజయం తప్పదు. ఆ ఉద్యోగం నాకు చాలా లాభాలనిచ్చింది. అందరు చూసి రాసేవారు కాపీ కొట్టేవారు నెనెప్పు అలా చేయలేదు. నా నిజాయితి గురించి మెచ్చుకునేవారు. వివాహ విషయం దేవునితో సంప్రదించగా వద్దని స్పష్టంగా చేప్పేవారు. హెబ్రోను సహవాసంలో పాల్గొనెదాన్ని. ఎందరో సంబంధాల కొరకు వస్తే దేవుడు వద్దని చెప్పేవారు. అన్నీ నిరాకరించుట వలన నాన్నకు కోపం కలిగింది. ఒక సంబంధం ఎంగేజిమెంటుకు సిద్ధమయింది. నాకు కుదిర్చిన అబ్బాయి అమెరికా సంబంధం నేను వద్దని చెప్పగా వాళ్ళ నాన్న బాధపడ్డారు. తెలియని రీతిగా ఆ అబ్బాయి సైకో అని తెలిసింది. నాన్న నెమ్మది పొంది నన్ను బలవంత పెట్టలేదు. దేవా నేను తల్లిదండ్రుల మాట ప్రకారం చేసుకొంటాను బంధువుల ఫోర్స్ తట్టుకోలేక పోతున్నాను. మా కులంలో డాక్టరు కావాలని ఆశించాము. ఎవరినైన చేసుకోగలనని తలంచాను గానీ ఈ సంబంధం వద్దన్నారు. తెలియని రీతిగా ఆ అబ్బాయి హృదయం మార్చి నాకు చేసుకోవాలని లేదని చెప్పారు. దేవుని చిత్తంలో ఉన్న వ్యక్తిని వివాహం చేసుకోవాలనుకున్నాను.

**దేవుడు కాబోయే భర్త పేరు చెప్పుట :**

నేను ఏడుస్తూ ప్రార్థించాను ఎవరితో సంబందాల గురించి చెప్పలేదు. ఒక స్నేహితురాలు సంబంధం గురించి చెప్పింది. అతని పేరు అఖిలేష్ అనన్దఇ రపభువు నాకు అదే పేరు చెప్పినా నమ్మలేదు. అతని వివరాలు ఏమి తెలియదు 40 రోజులు ఉపవాసముండి కనిపెట్టాను. అనంతపూర్‌లో పిజికి సిద్ధపడుతుండగా కొంత కాలము నాతో మాటలు చాలించిన తిరిగి నాతో సంప్రదించుటకు ఆరంభించారు. మొదట ప్రభువు మాట్లాడినది ఈ వంశము ఆశీర్వదించబడును ఖ్యాతినొందుతారని తామారు పెరేసు దీవెన ఓబెదు పుట్టుట మా అన్న చూసిన సంబంధం అబ్బాయికి అనారోగ్యం

కారణంగా టి.బి. ఉందన్నారు. ఏది దాచిపెట్టకుండా చెప్పాడని అభినందించాను. యోసెపు మరియను విడనాడదలిచిన వాక్యం ఆదివారం మందిరంలో చెప్పారు. నేను ప్రార్థణ చేసుకొనగా నీవు చావనే చావవు అనే వాక్యం వచ్చింది. బాప్తిస్మమిచ్చు యోహాను సంసోను దూత ద్వారా స్పష్టంగా దేవుడు తెలిపారు.

యిర్మియా 29:11 వాక్యం ద్వారా నా గూర్చిన సంగతులు ప్రయోజనకరమైవని తెలిపారు. వివాహ విషయాలు తెలిపారు. టి.డి. ప్రసన్న కుమార్ దైవజనులు నెల్లూరు మీటింగుకు వచ్చినపుడు నేను ప్రార్థించి దేవుడు బయలుపరిస్తే చెప్తాను అన్నారు. బాప్తిస్మం కొరకు సిద్ధపడమని ప్రభువు తెలిపారు. మీటింగులో అమ్మా నీవు బాప్తిస్మం తీసుకోదలిచావా అని అడిగారు ఇది దేవుని చిత్తమని గ్రహించి అంగీకరించాను. ఉదయాన్నే ఒక వ్యక్తి కొరకు సమ్మతించి బాప్తిస్మం ఇచ్చారు. చర్చిలో కుదరక నది తీరంలో బాప్తిస్మమిచ్చారు. ఆ దైవజనుడు నీకు కాబోయే భర్తను పిలిపించు అని చెప్పగా ఈ రోజు వస్తున్నాడని తెలిపారు నేను కాస్త భయంగానే ఉన్నాను.

కాబట్టి మీరు ఒకరినొకరు చేర్చుకొనుడి. రోమా 15:7

నేను పెండ్లికుమారుని పరిచయం చేసుకొనుట ఇష్టం లేదు. అతడు మా నాన్నతో మాట్లాడినా బంధువులతో మాట్లాడినా ఎవరు సమ్మతించలేదు. అతడు విశ్వాసి సంబంధాలు వదులు కొనగా శ్రమలు పెట్టారు. నాకాబోవు భర్త అన్న చాలా పెద్దవాడు ఆయన నాన్నగారితో మీ అమ్మాయిని చంపుతా అని బెదిరించాడు. నాకు కాబోయే భర్త స్టేటు ర్యాంకు తెచ్చుకున్న వ్యక్తి అతనిని దేవుడు నా కొరకు సిద్ధపరిచాడని తలంచాను. నీ బంధువులను వుదులుకోవాలని అబ్రహాముతో చెప్పినట్లు ఇరు కుటుంబాల వారు ఒప్పుకోలేదు. సంఘం విశ్వాసుల సమక్షంలో అతని బంధువులు ప్రోత్సహించగా దేవుని చిత్తంలో దైవజనుల సమక్షంలో వివాహం దేవుడు జరిపించాడు. మన జీవితంలో సమస్యలు తప్పవు గానీ యుద్ధానికి వెళ్ళుట మన పని. ఆ యుద్ధము దేవుడే చేస్తాడు. నా ఆత్మీయ జీవితంలో వివాహమయ్యాక ఎడతెగక మాట్లాడేవారు దేవుడే మంచి భర్తను ఇచ్చి మంచి పిల్లల డాక్టరుగా నిలిపాడు. ఆసుపత్రిలో సూపరిడెంటు హెూస్టుగా నిలిపారు. కరోనా సమయంలో ఒంగోలుకు సహాయపడుటకు కలెక్టరు గారు నా సలహా పాటించేవారు. ఎక్కువ ప్రాధాన్యత



ఇచ్చేవారు. అందరూ ఆశ్చర్యపడేవారు. నా మాటపై నమ్మకం కుదిరింది. అన్ని ప్రాంతాలలో సమస్యలు సరి చేయగా జిల్లాలో చాలా ఘనతనిచ్చి దీవించారు. గాంధీలో పి.జి చదివాను. నా ఉద్యోగంలో సంపాదించలేని స్థితిలో ఒంగోలులో పని చేయగలిగాను. దేవుడు ఆర్థికంగా నిలబెట్టాడు. గతంలో ముగ్గురు కుష్టువారిని వాడుకొని ప్రజలను పోషించుట ఆశ్చర్యం కల్గిస్తుంది. నన్ను దేవుడు హెచ్చించి జనవరి 26వ తేదిన బెస్టు డాక్టరుగా నిలబెట్టారు దేవుని చిత్తానికి వ్యతిరేకంగా బయటికి వెళ్ళరాదు. నయోమి మోయాబు వెళ్ళి నష్టపోయింది. మనం జీవిస్తున్నామంటే సర్వ సృష్టికి సువార్త ప్రకటించాలి అది దేవుని ఆజ్ఞ. ఒక్కరికైనా పదిమందికైనా సువార్త బోధించాలి. అది తప్పించుకోరాదు. మన జీవితంలో దేవుని ప్రాణాళిక ఉండాలి. కష్టాలు వచ్చినా దేవుని సహాయంతో తట్టుకోవాలి. ప్రతిచోట ప్రభువు కొరకు సాక్షిగా జీవించాలి. మన సమస్యలు ఆయనతోనే విన్నవించుకోవాలి. ప్రభువు కొరకు సాక్షిగా ఉండాలి భయపడరాదు, సువార్త చెప్పకపోతే జీవచ్ఛవాలము. నాకు ఇద్దరు కుమారులను దేవుడిచ్చారు. అత్తగారి కుటుంబంలో రక్షించబడవల్సిన వారు కొందరున్నారు వారి కొరకు ప్రార్థించండి. విగ్రహారాధనలో మునిగిపోయి క్రీస్తును నమ్ముటకు ఇష్టపడని స్థితిలో సహవాసంలో మంచి భక్తి గల సందేశాలు ప్రార్థనా సహవాసంలో క్రీస్తు సజీవుడు మాట్లాడువాడని గ్రహించగా నాతో క్రీస్తు మాట్లాడి నా భర్త పేరు చెప్పి వివాహం దేవుని చిత్తంలో జరిగించాడు. ఆత్మజాలరులుగా నన్ను నా భర్తను వాడుకొని దీవించిన రీతిని బట్టి దేవుని స్తుతిస్తున్నాను. ఆమెన్.

# 53. క్రీస్తును అసహ్యించుకొనే హిందూ కుటుంబములో జన్మించి, కుల గర్వంతో విర్రవీగాను. చెడు వ్యసనాల పాలై రక్తము కక్కే స్థితికి చేరాను. పూజారి వంశంలో నున్న స్నేహితుడు క్రీస్తును నమ్మి చూపిన ప్రేమ నన్ను తాకింది. క్రీస్తు గొప్ప జీవితం నన్ను ప్రభావితం చేయగా సాక్షిగా మారాను

బ్రదర్ రవిచంద్రారెడ్డి, దీవెన టీవి సేకరణ
ముసలయ్య వారి పల్లె, చిత్తూరు జిల్లా

"నిన్ను స్వస్థపర్చు యెహోవాను నేనే" – నిర్గమ 19:26

**పరిచయం:**

పాస్టరు ఆర్. ఎస్. మాత్యూగారు పరిచయం చేసినందుకు కృతజ్ఞతలు. దేవుని నామములో మీకు శుభములు. మాది చిత్తూరు జిల్లాలో మసలయ్యపల్లి నాన్న సిద్ధారెడ్డి, అమ్మ గోవిందమ్మ. నాకు తోబుట్టువులున్నారు. ఐదవ తరగతి వరకు అక్కడ చదివి తిరుపతిలో హైస్కూలు చదివాను. ఐదుమంది పిల్లలను పోషించలేక వేద పాఠశాలలో హాస్టల్లో చేర్పించారు. భోజనము పెట్టి చదివించేవారు. కాలేజీ వరకు నేను తమ్ముడు అక్కడే చదివాము. ఫెయిల్ అయినాము. పనులు చేయాలని బెంగళూరులో చేతిపని చేయాలని ఫ్యాక్టరీలో పనిలో చేరాము. 19సంవత్సరాల వయస్సులో కూలిపని చేసికొనేవారము. బాల్యంలో చాల పేదరికం అనుభవించాము. ఆ తర్వాత నగరికి చేరాము. పనులు తగ్గాయి. మగ్గాలుండేవి. కల్లు సారాయి త్రాగేవారము. బెంగుళూరు కన్న ఎక్కువ త్రాగుట ఆ ప్రాంతంలో చాలమంది ఇదే జీవితం అని గడిపేవారు. తిరిగి బెంగళూరు వెళ్ళాము. జీవితంలో మార్పు లేదు. నా పరిస్థితికి తల్లి దండ్రులు చాల బాధపడేవారు. వివాహమయ్యింది. సోది అడిగే వారు నా అలవాట్లు ఎపుడు మారతనో అని అడిగేవారు. దేవుని ఆలయంలోనికి ప్రసాదం కోసం వెళ్ళి వచ్చేసే వాడిని.

దేవుడే లేడనే హేతువాదం అలవాటయింది. ఒక మేష్టారు నేర్పిన అనుభవంలో నున్నాను. ఒక డ్రయవర్స్ కలనీలో యిళ్ళు యిచ్చారు. త్రాగుడు మానలేదు. 2008వ సంవత్సరం 3వ నెలలో ఉమ్మితే రక్తము వచ్చేది. అది భయం కల్గింది. రక్తం చూచి చాల కంగారుతో ప్రాణభయం కల్గి వేదన కల్గింది. బైబిలు, వాక్యం యేసు పేరు చెప్పితే నాకసహ్యంగా ఉండేది. మాకు కోట్ల కొలది దేవుళ్ళు ఉంటే ఒక్క దేవుడే అని చెప్తారా? అని చచ్చిపోయిన దేవుడు క్రీస్తు దేవుడా అని తిరిగి కొట్టే వాడిని. కరపత్రాలు చించేవాడిని. నన్ను చూచి భయపడేవారు. తక్కువ జాతి దేవుళ్ళను నమ్మమంటారా? అని కుల గర్వంతో నుండేవాడిని. ప్రాణభయం వల్ల చాల ఆలోచించేవాడిని. నా భార్య, మా నాన్న మరణించారు. మరణాలు, సృష్టి ఏమి? అని ఆలోచించసాగాను. గతంలో ఏమి త్రాగాలి? అని ఆలోచించేవాడిని కాని రక్తము చూచి బాధపడ్డాను. ఒక బ్రాహ్మణ విశ్వాసి నన్ను కలిసి, బాబూ రవి అని పిలిచి స్టీవెన్ పేరుగల విశ్వాసి యింటికి పిలిచి ప్రేమతో ఆదరించాడు. దేవుని గూర్చి చాల చక్కగా సువార్త చెప్పాడు. ఆయన నాకొక బైబిలు యిచ్చాడు. అగ్ర కులస్తుడు క్రీస్తును బైబిలును నమ్మాడు. నేనెందుకు ఆయన మాట వినకూడదు? అనే భావం కల్గింది. త్రాగుడు ఆపలేదు. సైతాను త్రాగుడుకు బందీనయ్యాను. ఒకరాత్రి స్వప్నంలో ఒక స్వరం విన్పించింది. ఆశ్చర్యం కల్గింది. ఈ వాక్యం చదువు అని మూడుసార్లు స్వరం వినిపించింది. యెషయా 55:2 "ఆహారము కాని దాని కొరకు రూకలిచ్చెదరు". ఆ మాటకు కన్నీరు వచ్చింది. కారణమేమనగా ఆహారము కాని దానికై ఖర్చు పెడ్తున్నారని నాతో సూటిగా మాట్లాడారు. జాగ్రత్తగా నా మాట వినండి అన్న మాట నాకు మేల్కొలుపునిచ్చి ఆనందం కల్గించింది. యేసు గొప్ప దేవుడు. ప్రేమగా కర్తవ్యం పూర్తిగా ఒక్క మాటలో పొందుపర్చారు అని సూటిగా చెప్పారని స్టీవెన్‌గారు చెప్పిన మాటలు అర్థం కాసాగింది. యిది జీవవాక్యం. అది జీవంతో నింపేది దైవ వాక్యం గనుక నా రోగాన్ని బాగు చేయగలడని నమ్మాను. ప్రభువు దొరుకు కాలములో వెదకమన్నారు. స్టీవెన్‌గారు చాల మాటలు చెప్పి ప్రేమతో సమాధానంగా చెప్పేవారు. ఆయన క్రీస్తు ప్రేమను బట్టి భరించాడు. క్రీస్తు గూర్చి మరెక్కువ తెలిసికోదలచాము. నిజముగా క్రీస్తు మాట్లాడే దేవుడు. ఉన్నవాడు అనువాడు దేవుడే. దేవుని మాటలు జీవము గలవని నమ్మాను.

ఆ ఉదయాన్నే స్టీవెన్ గారికి రాత్రి ప్రభువు యిచ్చిన వాక్యము గూర్చి చెప్పగా నన్ను మందిరానికి రమ్మన్నారు. చెప్పనశక్యమైన మహిమాయుతమైన ఆనందం కల్గింది. రక్తస్రావము కూడ ఆగిపోయింది. దేవుణ్ని ఒప్పుకున్నాను. నా ఆనందం ఎక్కువయింది. శత్రువు వేధించసాగింది. మరలా త్రాగి ఆనందించాలనిపించింది. వాక్యం చదివి ఆనందించుటకు బదులుగా 500రూ అప్పు చేసి మరలా మామగారితో కలిసి త్రాగాము. నా సంతోషానికి కారణము నా యేసు నాతో సూటిగా మాట్లాడారని ఆనందంగా వుందని చెప్పాను. నన్ను క్షమించు అని యేసుతో క్షమాపణ అడిగాను. ఈ రోజుతో నా హృదయము ఇచ్చాను. ఇక త్రాగను, సిగరెట్టు కూడా మానివేస్తాను. చెడు


ప్రభు క్రీస్తు సిలువ సాక్షులు

పనులకు నా డబ్బులు వాడనని చెప్పి మరి ఏ దురభ్యాసాలకు చోటివ్వలేదు. దేవుడు నన్ను ఏర్పరచుకున్నారు. దేవుడు రోషము గలవాడు. ఆయనను వెంబడించు వారు రోషంగా వుండాలి. నా జీవితం దేవునివైపు చూస్తూ వుండగా నాకు హార్టు ఎటాక్ వచ్చింది. నా భార్య, బిడ్డ చాల బాధపడ్డారు. నేను బ్రతుకుట లేదా మరణించుట దేవుని చిత్తమని నమ్మాను.

ఆ రాత్రి తిరుపతి వెళ్ళాను. ఊపిరి అందలేదు. ప్రార్థన చేసాను. “ప్రభువా నాకు ప్రార్థన రాదు. బ్రతికించినా, చనిపోయిన నీ ఆధీనంలో ఉంది. నన్ను పోషించేదీ, నా కుటుంబాన్ని పోషించేది నీవే. నీవు నాకు జీవితం యిస్తే నిన్ను ఒప్పుకున్నానన్న ఆనందం ఉంది. ఈ వ్యర్థ జీవితంలో ప్రభువును పోలి జీవించి, నీగూర్చి సాక్ష్యము చెప్పుకోవాలి అని ప్రార్థించాను. నాతో ప్రభువు మాట్లాడిన వాక్యం బట్టి నాలో తెలియని శాంతి నెమ్మది నిలిచి పోయింది ప్రాణభయం పోయింది. సంతృప్తితోనే ఉన్నాను. నాకు వైద్యం ఆరంభించారు. ఈయన గుండె బాగుంది. తెల్లవారి ఒ.పి.లో చూపించుకొని వెళ్ళండి అన్నారు. ప్రభువు నన్ను తాకారు. మూడు రోజులు ఆస్పత్రిలో ఉంచి డయాబెటీస్‌కై చికిత్స చేసారు. ఆస్పత్రిలో నాకు చదువు నేర్పిన గురువుగారు ఆస్పత్రిలో నుండగా చూచాను. ఆయనతో నా గూర్చి క్రీస్తు సువార్త చెప్పాలని ఆశ కల్గింది. అయ్యా, ఒక చిన్న మాట చెప్పనా? క్రీస్తు ప్రేమ గొప్పది సార్ అన్నాను. బెడ్ మీద నుండి లేచాడు. క్రీస్తు సువార్త చెప్పాలన్న కోరిక కల్గింది. శిశువు మొదటిగా తల్లి ప్రేమ తర్వాత తండ్రి ప్రేమ తెలుస్తుంది. తర్వాత రక్తసంబంధుల ప్రేమ బంధువులు, దూరస్తులను ప్రేమిస్తాము. పెరిగిన తరువాత లోకసంబంధ ప్రేమ అమ్మాయి పట్ల ప్రేమ కళ్ళు మూసికొని పోతాయి. చివరిగా భార్యపై భర్త ప్రేమ, భర్తపై భార్య ప్రేమ ఉంటుంది. అన్ని ప్రేమలకన్నా గొప్ప ప్రేమ కల్వరి ప్రేమ. అగాపే ప్రేమ.

నా అనుభవపూర్వకంగా నాలోవున్న క్రీస్తు ప్రేమను అంగీకరిస్తూ భార్యను పిలిచి, నా శిష్యుడు గురువువలె బోధిస్తున్నాడని చెప్పి వారి యింటికి రమ్మని చెప్పారు. నేను ప్రార్థించి సువార్త చెప్పగా ఆనందించారు. ఆయన సంస్కృతము నేర్పిన గురువు. నమ్మిన వారిని రక్షిస్తాడు. నా భార్య నేను డాక్టరు పరీక్షలు గమనిస్తే గుండె జబ్బు లేదు. కీర్తనలు 91లో చీకటిలో తెగులుకు భయపడవు అన్న వాగ్దానము నమ్మాను. చాలా సంతోషపడిన వాక్యభాగాలు చాలా గుర్తున్నాయి. నేను తెలిసికొన్న వాక్యంను గూర్చి యితరులకు తెల్పాలని ఆశ. ఒకరు విన్న వినకపోయిన చెప్పుటకు ఆతృత పడేవాడిని. వారిలో కొందరు నమ్మారు. మా అమ్మ కూడా ఒక సంవత్సరము తర్వాత కేరళ పాస్టరు సువార్త బోధ విని రక్షణ పొందింది. నా తల్లి ఆకు, వక్క వాడేది. ఆమె అవన్ని మానుకున్నది. నేను త్రాగుడు మానివేసానమ్మా అని అమ్మకు చెప్పాను.



నాలో మార్పు అమ్మ గమనించింది. చర్చిలో ఏమి జరుగుచున్నదో నా తల్లి అందరికీ సాక్ష్యము చెప్పింది. టి.వి. చూడదు. యేసును నమ్మిన రవి అన్నీ వదిలి పెట్టాడని అందరూ గుర్తించారు. అత్త మామలు కూడా గమనించి ఆశ్చర్య పడ్డారు. రక్షణ పొందాక సమస్యలు తప్పలేదు. శోధనలు, అవమానము, నిందలు ఎదుర్కొన్నాను. క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రతుకగోరినవారు హింస పొందుతారని చక్కగా పౌలు తిమోతితో చెప్పాడు. సేవకుల ద్వారా కూడ సమస్యలు వచ్చాయి. త్వరగా వస్తాను అని క్రీస్తు చెప్పారు. వారి క్రియలు చొప్పున ప్రతిఫలమిస్తానన్నారు. లోకంలో శ్రమ కల్గునని చెప్పి ధైర్యం తెచ్చుకోవాలి, నిబ్బరంగా ఉండి దేవునివైపు చూచి సాగిపోవాలి. 139 కీర్తనలో మంచి మాటలున్నాయి. కీర్తనలు సామెతలు చాల యిష్టపడతాను. స్టీవెన్‌గారు ప్రభువునందు నిద్రించారు. ఆయన మాటలు నాలో పెట్టి నాలో జీవిస్తూ, నేను బాగుపడుటకు ఆయనను ప్రభువు వాడుకున్నారు. నేను పని చేస్తూ పరిచర్య చేస్తునే వున్నాను. దేవుని మాటలు అందరికీ నీవు వాక్కు యిస్తే ప్రకటిస్తాను. నా హృదయంలో నీ వాక్కు చెప్పు రోషం, ఆశ ఉండాలి.

నేను పాటలు పాడాలి. కరపత్రికలు పంచాలి, సువార్త బోధించేరీతిగా నేను రోషంగా వారివలె జీవించు నీ జీవితం గూర్చి నీ మాట యివ్వండి. నాకు చేతకాదు సహాయం చేయండి అని ప్రార్థించేవాడిని. దేవుని ఏర్పాటు బట్టి ఈ సాక్ష్యము చెప్పు అవకాశం యిచ్చారు.

యిర్మీయా 1:9లో నీ నోట నా మాట వుంచి యున్నాను. భయపడక మాట్లాడుము అని వాగ్దానమిచ్చారు. ఆనందించాను. తానెవరిని అంగీకరించిరో వారు దేవుని పిల్లలగుటకు అధికారము దేవుడిచ్చారు. ఆదికాండంలో సమస్తము ఏలుమని అధికారమిచ్చారు కద. దినసరి కూలీ చేసికొని ఎవరు కన్పించినా సువార్త ప్రకటిస్తూనే ఉన్నాను. ఎక్కడ కన్పించిన వారికైనా క్రీస్తు మాటలు చెప్పాడని నాకు పేరు వచ్చింది. అపొ. 10:36 క్రీస్తు అందరికీ ప్రభువు. నా మరణ పర్యంతము క్రీస్తును ప్రకటించుట నా కర్తవ్యంగా భావిస్తున్నాను. నా భయంకర జీవితము, నా వ్యసనాలకు బానిసగా మారి ఆరోగ్యం పాడయి భయంకర గుండెజబ్బు, రక్తము ఉమ్మిగా వచ్చిననూ క్రీస్తు వాక్యము ద్వారా మాట్లాడి రక్షించి స్వస్థపర్చారు. క్రీస్తే గొప్ప రక్షకుడు. బైబిలు వాక్యాలు గొప్ప సత్యము గలవి. అవి ఉత్సాహాన్ని కల్గిస్తాయి. వాక్యము ఆనందం కల్గిస్తాయి. ప్రతి వ్యక్తి క్రీస్తే దేవుడని నమ్మి చీకటి బ్రతుకు మాని వెలుగులోకి రావాలని నా ఆకాంక్ష. అట్టి దీవెన పొందాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

## 54. నామకార్థ క్రైస్తవునిగా జన్మించిననూ క్రీస్తు దర్శనమును యవ్వనంలో పొందాను. సేవాపిలుపునందుకొని ఉత్తర భారత దేశంలో మిషనరీ సేవలో క్రీస్తును సేవిస్తున్నాను.

బ్రదర్ విజయ్ అరోర
మిషనరీ, కాకినాడ, హిమాచల్‌ప్రదేశ్, జోయస్ మినిస్ట్రీస్

"దేవుని కృపాసువార్తను గూర్చి సాక్ష్యమిచ్చుటయందు నా పరుగు తుదముట్టించవలెనని నా ప్రాణమును ప్రియమైనదిగా ఎంచుటలేదు"
**– అపొ. 20:23**

**పరిచయం:**

ప్రభువు నామములో మీకు వందనములు. నా జీవిత సాక్ష్యం వివరించు ధన్యతకై వందనములు. గతంలో నా ఆలాపన మరణ భయము, భవిష్యత్తుపై ఆందోళన ఉండేది. ప్రయాణాలు, ఆరోగ్యం స్థితిలో కలతకు గురయ్యాను. నేను జీవించిన సమయం జారిపోవుచుండగా నన్ను రక్షించుకున్న చిత్తము నెరవేర్చాలి తీర్మానముతో సమర్పణ చేసికొన్నాను. ప్రభువు స్వరంలో మాట్లాడగా నేను విధేయత చూపగల్గాను. మన జీవితంలో రక్షణ పొందిన తర్వాత ఒక ప్రత్యేక పనిని దేవుడిస్తాడు. నా బాల్యం కాకినాడలో నామకార్థ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. నా పరుగు తుదముట్టించాలను నా ధ్యేయం మరచి నాతోటి వారు దుర్భ్యాసాలకు గురయ్యారు. కొందరు ప్రమాదాలకు గురయ్యారు. నా తల్లి, బ్లడ్ బ్యాంకులో పని చేసేవారు. కాకినాడలో ఉండలేనని భావించాను. ప్రభువు ఆయన కాడి మోయు ధన్యతనిచ్చి ఆయన సేవలో నడిపిస్తున్నారు. నేడు మిషనెరీ పరిచర్యలో సవాళ్ళు ఎదుర్కొంటున్న అనుభవాల్ని పంచుకోగలను. నా దర్శనాన్ని గ్రహించి ప్రార్థించండి. నా జీవితంలో గొప్ప మార్పునిచ్చి విశ్వాస కార్యం చేయుట దేవుని ఉచిత కృప. ఈ లోకానికి ఎందుకు పంపించారో మా యవ్వనంలో బలంతో ఏం చెయ్యాలో ప్రభువు నేర్పిస్తున్నారు. నా జీవితంలో దేవుని మహిమపర్చాలని ఆకాంక్ష.





**పరిచయం-2:**

మాది కాకినాడ. క్రమంగా చర్చికి సండేస్కూలుకు వెళ్ళేవాడను. 1992లో నా జీవితాన్ని సమర్పించుకున్నాను. రక్షణ గూర్చి అవగాహన లేదు గాని యూత్ మీటింగులో క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. 1992 వేసవి కాలంలో ఉత్తర భారత దేశం గూర్చి దర్శనమిచ్చారు. యింటిపైన ప్రార్థించేవాడిని. ఏడ్చేవాడిని. 1994-96 కాలంలో ఇంటర్యూ పూర్తి అయింది. నా భవిష్యత్తుపై అవగాహన లేదు. ఏ ప్రాంతం వెళ్ళలేదు.

1996లో డిగ్రీకై ప్రయత్నించాము. నేను సస్పెన్స్ అనేవాడిని. వాయిస్ ఆఫ్ ద క్రాస్ మ్యాగజైన్‌లో ఉత్తర ప్రదేశ్‌లో బైబిలు కాలేజీ వివరాలు ప్రార్థించమనే అభ్యర్థన చూచాను. యిది దేవుని చిత్తమని తోచింది. మా డాడీకి చెప్పాను. రాత్రి చాల ఆలస్యంగా నాన్న చేరారు. కలిసి మాట్లాడాను. ఆ తర్వాత దైవజనులు గతంలో 15సం. పరిచయం గల రూఫస్‌గారు కలిసారు. కోర్సులో చేరు ధన్యతనిచ్చారు. ఆ రోజులో మండే పులిని చూపారు. ప్రార్థనలోనే చూచాను. ఈ దర్శనం నాలో ఆసక్తి కల్గించింది. నేను వెళ్ళవలసిన స్థలమిదేనని గతంలో ప్రభువు స్థిరపరిచారు. రెండు సంవత్సరాల కోర్సు తరువాత ఎక్కడ పని చేయాలో ప్రార్థించాను. ఎస్.బి.సి. కాలేజీ చూపారు. మంట క్రిందిగా స్థలము పేరు చూపారు. అవిధేయత చూపాను. హిందీ రాదు ఒంటరిగా వెళ్ళలేని స్థితి. హిమాచల ప్రాంతం చూపారు. నేను అనారోగ్యం పాలయ్యాను. దేవుని చిత్తానికి లోబడగా నాకు ఆరోగ్యం కల్గింది. నాకు 2000 సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్‌కు వెళ్ళుటకు బదులు కాశ్మీరు బోర్డరు ప్రాంతం ఆటవీకుల మధ్య పరిచర్యను చూపించారు. గిడియన్స్ బైబిళ్ళు చేతపట్టి కొండ ప్రాంతం వెళ్ళి 4 గ్రామాలలో సువార్త బోధించాము. చాల ఆటంకాలు ఎదుర్కొన్నాను. చాలమందికి బైబిలు ట్రయినింగ్ ఇచ్చాము. యాదవులు మధ్య సేవ చేసాము. ఆటవీక ప్రాంతాల్లో కొండలున్న ప్రాంతంలో సేవ చేసాము.

ఈ పరిచర్య దేవుడిచ్చిన గొప్ప ధన్యతగా భావిస్తాను. బీహారులో కూడా అనేక ప్రాంతాల్లో సువార్త చెప్పగల్గాను. క్రొత్త ప్రాంతాల్లో మార్గాలు తెరిచి దేవుడు సహాయం చేసారు. నేను చదివిన బైబిలు కాలేజీ సంస్థతో పాటు నాతోటి స్నేహితులు నా పరిచర్యకు సహకరించారు. తీరిగ్గా కాకినాడ వెళ్ళిననూ నాకున్న డబ్బుతో తిరిగి

ఆ ప్రాంతాలు చేరి జమ్మూ కాశ్మీరు ప్రాంత పరిచర్య భారమిచ్చారు. 20,21 జిల్లాల్లో పరిచర్యకు ఆటంకాలుండేవి. ప్రార్థించి, సేవకులు లేని ప్రాంతాలలో పరిచర్యకై భారంతో ప్రార్థించి సేవకు కలిసి వెళ్ళేవాళ్ళము.

2030 వరకు మా దర్శనము సేవకై ప్రార్థిస్తూ పరిచర్యలో కొనసాగుచున్నాము. ప్రభువును వ్యతిరేకించేవారికి సేవ చేయుట నిజమైన సాక్ష్యము. అన్యుల మధ్య, రోడ్డుపై సేవ చేయుట సాక్ష్యము. క్రైస్తవులు క్రైస్తవుల యింటికి వెళ్ళి కారల్స్, భోజనాలు పంచుకొనుటకన్న పేదవారికి బహుమతులు అందించుట సరియైన సాక్ష్యము. కొన్నివేల మందికి బైబిలు పంచుచునే వున్నాను. బహిరంగ స్థలాల్లో సాక్ష్యం చెప్పుటకు ముందుకు వద్దాము. కృపా సువార్తకై ముందంజ వేద్దాం. ఈ పరిచర్య దేవుడే మనకిచ్చారని నమ్మాలి. దేవుని దర్శనానికి లోబడదాము. బైబిలులో ఆజ్ఞాపించిన ఆదేశాలు చాలా వున్నాయి. అది గ్రహించి మంచి సాక్షిగా నన్ను మార్చు అని ప్రార్థించి సాగిపోదాము. ప్రభువు మనలను సేవకై నడిపించు గాక. ఆమెన్.



## 55 . బాల్యము నుండి విగ్రహారాధన చేసాము. గ్రుడ్డివాడైన మేనమామ క్రైస్తవ విశ్వాసి ప్రార్థించగా రక్షణ అందుకొని నా తల్లిని రక్షించుకొనగా నేను క్రీస్తును వెంబడించాను. భక్తి విశ్వాసులైన దైవజనుల నడిపింపుతో అనేక దీవెనలు పొందాను. క్రీస్తుకే స్తుతి

**శ్రీమతి ఎస్తేరు లిగోరియ**
**విజయవాడ, పటమట**
**ఫోన్ : 08662551533, 9440711133**

**“ ఐగుప్తు దేశములో నుండి నిన్ను రప్పించిన నీ దేవుడను యెహోవాను నేనే. నీ నోరు బాగుగా తెరువుము. నేను దానిని నింపెదను” – కీర్తన 81:10**

**పరిచయం:**



నా పేరు ఎస్తేరు రాణి. విజయవాడ సమీపాన పోరంకి విగ్రహారాధన కుటుంబంలో జన్మించాను. నిత్యమూ నా తల్లి పూజలు చేసేది. నా మేనమామ పేరు దేవిడ్‌రాజు. చిన్నప్పుడు 14 సంవత్సరంలో రక్షణ పొందాడు. అమ్మమ్మ గారింట్లో ప్రార్థన చేసే విశ్వాసి ఉండేది. నా మేనమామ గతంలో పేరు సాంబయ్య. ఆ విశ్వాసి సాంబయ్యను రక్షించు అని ప్రార్థించేదట. క్రీస్తును నమ్మినందుకు తాత, అమ్మమ్మ బాగా కొట్టి హింసించేవారట. రక్తం కారేటంతా కొట్టినను ఓర్పుతో సహించి క్రీస్తును హత్తుకొనేవాడు. అతని శ్రమల ద్వారా మేమంతా రక్షింపబడ్డామని తెలుపుటకు ఆనందిస్తున్నాను. మా మామయ్య అమ్మ అక్క, బావను మార్చు వారిని పట్టుకో అని ప్రార్థించేవాడు. పట్టుకో అంటావెందుకు నేను భక్తి చేస్తున్నానని వ్యతిరేకించేది. మేము 5 మంది తోబుట్టులము. నాకు పిల్లలు పుట్టితే మ్రొక్కుబడి చేసికొన్నది. గతంలో నా పేరు వీరాంజనీదేవి. ఉయ్యూరు వీరమ్మ గుడి దగ్గర పూజించి నా చెల్లి తర్వాత 6నెలల గర్భంతో అయితే మడల కాన్పు వచ్చాక శిశువును తీసివేసి బిడ్డలు లేకుండా ఆస్పత్రిలో ఆపరేషన్ చేసేరట. నేను బిడ్డను చంపానని ఏడ్చి కంగారుపడే రోజుల్లో మామయ్య అమ్మతో పాపాలు దేవుని కృపతో

క్షమిస్తారని సువార్త తెల్పగా క్రీస్తును నమ్మిందట. నాన్న తాపీ పని చేసేవారు. నేను ఆడపిల్లను పుట్టాక మేస్త్రీగా మారాడట.

అమ్మకు పశ్చాత్తాపంతో ప్రభువు దర్శించాడు. మా నాన్న కాళ్ళు నొప్పిగా ఉండగా మా అమ్మ కాళ్ళకు నూనె వ్రాస్తూ వాక్యం చెప్పేదట. వినుట వలన విశ్వాసం కల్గునన్న వాక్యాధారంగా నాన్న కూడా రక్షణ పొందారు. యిద్దరూ ఏలూరులో నీటి బాప్తీస్మము తీసికొన్నారు. నేనంటే నాన్నకు చాల యిష్టము. ఆడపిల్లలు కావాలని కోరేవారట. ముగ్గురు మగపిల్లల తర్వాత నాన్నకు కలిసి వచ్చిందట, నన్ను గారాబంగా పెంచారు. నాన్న అమ్మ మేము క్రమంగా దేవుని ప్రేమలో పెరిగాము.

**నా అనుభవము :**

నేను ఏడవ తరగతి చదివే రోజుల్లో యెషయా 43:2 "అగ్ని మధ్య నడుచునప్పుడు కాలిపోవు జ్వాలలు నిన్ను కాల్చవు". వాగ్దానము నాకు వచ్చినందున నాకు జయమిస్తాడని నమ్మాను. బాల్యం నుండి వాక్యం బాగా విని దేవుడు చెప్పినట్లు పాటించుటకు ఆశించేదానిని. మే నెలలో కర్మేలులో వి.బి.యస్.కి వెళ్ళగా మోషే జీవిత చరిత్ర నన్ను చాల విలువైన భావాలతో నింపేసాయి. నిర్గమ 19వ అధ్యాయం 4,5,6 వచనాలు ప్రభావితం చేసాయి. చాలా మంచి వాగ్దానాలున్నాయి. నాకు ఒక ఆంటి వాక్యం చెప్పిన తర్వాత నీ హృదయమెట్లున్నది తెల్పాలి. ఫీబీ అక్కయ్య చెప్పినట్లు క్రీస్తు రక్తంతో కడుగబడితే తెల్లగా ఉంటుంది, లేదా నల్లగా ఉంటుంది, అని తెల్పింది. నా ఆత్మ నన్ను పరీక్షించింది. నేను చేసే పనులన్నీ వ్యతిరేకమే. స్కూలులో అల్లరిగా ఉంటూ, యింట్లో భక్తిగా వుండే మమ్ములను దేవునికై ప్రతిష్ఠించారు. మా అన్నయ్య గమనించేవాడు. చాల ద్వంద్వ స్వభావంతో జీవించాను. చదువు బాగా చదివేదాన్ని. అల్లరి చేసిన తప్పులు దేవుడు చూపించాడు. పాత టికెట్లు చూపి టికెట్లు తీసికోలేదని చూపించారు. అన్ని బలహీనతలను దేవుని దగ్గర ఒప్పుకున్నాను. కన్నీటితో దేవుని చేరాను. యథార్థ హృదయము తెల్లగా ఉన్నదని గుర్తించాను. అదే నా రక్షణ దినం. నన్ను స్వకీయ సంపాద్యంగా చేసికొన్నారు. నూజివీడులో మీటింగ్స్‌కి వెళ్ళాను. మా అమ్మ సమర్పించుకొని దేవుని యింటికి వెళ్ళేవారు. నాన్నకు మేమంటే చాల ప్రేమగా ఉండేవారు.

1988లో రక్షింపబడ్డాను. నాన్నతో దేవుడు పిలుస్తున్నాడని చెప్పారు. రక్తం కక్కేవారు లివరు పాడయిందన్నారు. నాన్నను సంపూర్ణ సేవకు పిలిచారు. నాన్న



లోబడలేదు. దేవుని మందిర పరిచర్యలో పెద్ద సేవకులు మా యింటికి వచ్చేవారు. బిల్డింగులు కట్టుటలో నాన్న సహకరించారు. నాన్నను మద్రాస్ అపోలో ఆసుపత్రిలో చేర్చారు. అప్పుడు దేవుని మాటగా సంపూర్ణ సేవ చేస్తావా అని అడుగగా ఒప్పుకున్నారు. నాన్నకు దర్శనం చూపారు. పళ్ళెంలో జీడిపప్పు తినుచుండగా, నా పని అయింది పరలోకం రావాలి అని ప్రభువు చెప్పారట. నాకు వయస్సు 14 సంవత్సరాలు మాత్రమే. ఆ పళ్ళెములో పదార్థాలు అన్నయ్యలు తినుటకు అర్థము నాన్న సేవ వారు చేయగలరని చూపించారు. నాన్న సంపూర్ణ సేవలో రెండు సంవత్సరాలు మంచి సేవ చేసారు. ప్రభువు నాతో ఇది మొదలు నేనే నీ తండ్రిని అని తెల్పారు. మా నాన్న యేసయ్య గనుక నీ అవసరాలన్ని యేసయ్యనే అడుగు అని అమ్మ చెప్పేది.

నా ప్రతి అవసరత ప్రభువునే అడిగేదాన్ని. మా మేనమామ పెండ్లి సంబంధము తెచ్చారు. చదివించి ఉద్యోగం చేయిస్తారట అన్నాడు. నాకా సంబంధము యిష్టము లేదు. నేను మరలా నా ప్రభువునే ప్రార్థించాను. స్కూలు డ్రెస్‌లోనే పెండ్లి చూపులు చూచారు. వి.బి.యస్. జరిగే రోజులు. వంట చేసి చిన్న వయస్సులో పోరంకి నుండి కర్మేలు చేరేదాన్ని. ఆ తర్వాత అన్నయ్యకు వంట చేసి ఏడ్చి ప్రార్థించాను. అమ్మ వాళ్ళు డేటు నిర్ణయించుట ఇష్టం లేదన్నాను. వేరే సంబంధము చూచుకొండని పంపివేసారు. నాకు తర్వాత ముళ్ళపాన్పుగా శ్రమలు ఆరంభమయ్యాయి. నీవే పాస్టరుగారికి చెప్పి పెండ్లి ఆపావు. అమ్మ చాల ఏడ్చి పెండ్లికి ఒప్పుకోమని బ్రతిమిలాడగా అమ్మ కోసం ఒప్పుకున్నాను. ప్రతిరోజూ ఏడ్చేదానిని నాకెందుకిట్లు చేసారు? నీ ద్వారా ఆ కుటుంబంలో గొప్ప కార్యాలు చేయగలరు అన్నారు. అత్తగారింట్లో 5మంది సంతానము వుండేవారు. కట్టెలపొయ్యి ఉండేది.

ఆడపిల్లలు పని నేర్చుకోవాలమ్మా అని అమ్మ పనులన్నీ నేర్పించారు. ప్రతి ఆదివారం దేవునింటికి క్రమంగా వెళ్ళుట ద్వారా నా అత్తగారు క్రమము నేర్చుకున్నారు. నా తల్లికి దర్శనం ద్వారా మగ బాబునిస్తారు, బలంగా ఉంటాడని చూపారట.నాకు డెలివరీ సమయంలో యింట్లో వుండగా బి కాంప్లెక్స్ ఇంజెక్షన్ వల్ల చాల సీరియస్ అయింది. లోపల పిల్లవాడు సరిగా లేడన్నారు. నొప్పి వచ్చినా ఎస్తేరు ఎంత మౌనంగా ఉందని అనేవారు. నాకు అప్పటికి 18వ ఏట. నార్మల్ డెలివరీలో 4కేజీలు బరువుతో బాబు పుట్టాడు. నర్సులు ఒక కాలు పట్టుకొని లాగారు. హెర్నియా కల్గుట వల్ల బాధ పడ్డాను. బాబు పుట్టుకతో ప్రేమ్ అని పెట్టారు. ఆ బాబు తర్వాత అందరికీ ప్రేమ కల్గిందని ఆత్మ ఫలాలలో ప్రేమ్‌కుమార్ అని పెట్టగా రెండవ బిడ్డను ప్రభువు కొరకు

నేనే పెంచాలి కదా ! యిద్దరు మగ పిల్లలనిచ్చారు. సంతోష్ అని పెట్టారు. పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్నాను. సంతోష్ పుట్టాక నా భర్త అంతవరకు ప్రవేటు పని చేయగా తర్వాత మంచిగా ఉద్యోగంలో స్థిరపర్చారు. బాగా ప్రార్థించేదాన్ని.

నా బిడ్డలకు తల్లి తండ్రి దేవుడే. వారినే మీ అవసరాలన్నీ అడగాలి అని నేను అమ్మ నేర్పించాము. అన్ని భాషలలో వారు నేర్చుకొని దేవుని దయలో మనుష్యుల దయలో పెరగాలని ప్రార్థించేదాన్ని. బిడ్డల చదువులలో డొనేషన్లు కట్టు సమర్థత కల్గించారు. నేను ఉద్యోగం చేయదలచాను. కాలేజీ అధికారులలో మేము లేనివారము అని చెప్పాడని చాల కోపం వచ్చి "నా తండ్రి కోటీశ్వరుడు నా అవసరాలు తీరుస్తాడని నా భర్తతో చెప్పాను. నా దేవుని దగ్గర ఒక్క గంట ప్రార్థిస్తే నా అవసరాలన్నీ తీర్చగలరని ధైర్యంగా చెప్పాను. నా బిడ్డలు దేవుని పిల్లలు అని చెప్పుకుంటాను. 2005లో పెద్దబ్బాయి 8వ తరగతి చదివేవాడు. ఆ రోజుల్లో వాగ్దానమిచ్చాడు రూతుకు. రూతు 8:2-12 సంపూర్ణ బహుమానమిస్తాడన్నారు. నీ రెక్కల క్రింది నన్ను దాచు ప్రభువా అని ప్రార్థించాను. ఏదైనా వాగ్దానాల గూర్చి దైవజనులతో సంప్రతించుట మాత్రమేగాక దేవుని దగ్గర ప్రార్థించేదాన్ని. అమ్మకు పక్షవాతం వచ్చి 6నెలలు బాధపడింది. నేను నా బిడ్డలు నా భర్త కుటుంబ ప్రార్థనలో ప్రార్థించేవారం. ప్రభుని స్తుతించుటతో ఆరంభించి విజ్ఞాపన చేసేదాన్ని. ప్రార్థన విజ్ఞాపన ఎన్నడూ విడువలేదు. ఈనాటికీ బైబిలు చదివి ప్రార్థించి యిల్లు బయటకు వెళ్ళాలని నేర్పించాను. రూతులో వాగ్దానాలను బట్టి మరెన్నో బహుమానాలిస్తారని నమ్మాను. నా తల్లి అనారోగ్య స్థితిలో నేను చాల పరిచర్య చేసాను. నా పరిసరాల్లో హిందువులుండేవారు. వారి మధ్య యిద్దరము సాక్షులుగా నుండేవారం. నా అన్నయ్యలు ప్రభువు సేవలో నుండగా వారిని ఆదరించాలి. నీ సేవ విజ్ఞాపన చేయాలి అని అమ్మ చెప్పేవారు. మందిరంలో వంటపని చేసేదాన్ని. అమ్మకు రొట్టె ద్రాక్షారసం తీసికొని వెళ్ళగా ప్రార్థనతో తీసికొనేది. ఒక సంవత్సరం వయస్సున్న పాపకు చేసినట్లు చేసాను. ఒకరోజు మాట్లాడుతూనే దగ్గర ఉండగానే ఆదివారము నవంబరులో ప్రభువు చెంత చేరింది. కృష్ణాజిల్లాలో నున్న సేవకులంతా నా యింటికి వచ్చేవారు. నాకు బహుమానంగా వాగ్దానమిచ్చారు. అమ్మ చాలా ప్రార్థన చేసేది. సైతాను గురుగులు విత్తుతాడు జాగ్రత్త అని చెప్పేది. అమ్మా ఎస్తేరు, నీవు అమ్మను కోల్పోయిన తర్వాత నీవు పూర్తిగా నామీద ఆధారపడతా వన్నారు. నా పెద్ద బాబుకు కండ్లు చూపు తేడా వచ్చింది. చిన్న బాబుకు పాల ఉబ్బసము బలహీనత వచ్చిననూ అమ్మకున్న ప్రార్థనా వరము నాకిచ్చారు. అమ్మ



లేచిన సమయంలోనే నేను ప్రార్థించేదాన్ని. నేను ఆదరణ కొరకు మందిరములో కూర్చొని వాక్యం ప్రకటించగానే నా హృదయంలో నుంచుకొనేదాన్ని. ఆది 31లో యాకోబు దగ్గర నీ పేరు పెట్టుకో అని జి.జాన్‌గారు చెప్పారు. నేను ప్రార్థన చేయించు కోవాలని వెళ్ళాను. ఈ రోజు వాక్యం నన్ను ఆదరించి ప్రార్థించారు. ఆనాటి నుండి ఆయన వెంట నేనున్నాను. ఆయన రెట్టింపు ఆశీర్వాదాలిచ్చారు. దేవుని స్తుతించాలి. ప్రాణప్రియుడిగా వర్ధించు. స్నేహితునితో అన్ని చెప్పుకుంటాము. అన్ని చెప్పుకో ఆ తర్వాత ప్రభువు రాజుకు విన్నవించుకో అని చెప్పారు. కుటుంబ ప్రార్థన లేకపోతే చెత్తంతా మాపై పడిపోతుంది. ప్రభువు తన ఆత్మను కుమ్మరించాడు. పెద్దబాబుకు స్వస్థతనిచ్చారు. చిన్నబాబును బాగు చేసారు. బాప్తీస్మ సమయంలో బాప్తీస్మంతో వాగ్దానమిచ్చారు.

1 కొరిం. 14:12 – "మీరు ఆత్మ సంబంధమైన వరముల విషయమై ఆసక్తి గలవారు గనుక, సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగు నిమిత్తము అవి మీకు విస్తరించునట్లు ప్రయత్నము చేయండి". పెద్దబాబు రక్షణ పొందాడు. చిన్న బాబు 7వ తరగతిలో నా అన్నయ్యతో చెప్పిన మాట "మామ్మ ప్రార్థన అనుభవాలు అమ్మకు యిచ్చారు, అమ్మ ప్రార్థన నాకు రావాలి, నాకు సొలోమోను జ్ఞానమివ్వాలని ప్రార్థిస్తున్ననన్నాడు".

సామె. 8:11 – "జ్ఞానము ముత్యముకన్నా శ్రేష్టమైనది. విలువ గల సొత్తులేవియు దానితో సాటి రావు". యింట్లోనే ఆత్మీయ అన్నయ్య వాక్యము బోధిస్తూ ఆత్మీయంగా బలపర్చారు. ఆ రోజుల్లో ఆలయానికి దూరంగా ఉండే రోజుల్లో దేవుని సన్నిధిచ్చారు. బెయేర్షబా సంఘ కాపరి మమ్ములను దర్శించారు. ఆత్మీయంగా నన్ను నా కుటుంబాన్ని బలపర్చారు. ఏ వ్యక్తి ఆత్మీయంగా వెనకకు జారిపోరాదని ఎంతగానో ప్రార్థించి ఆత్మీయంగా ఉజ్జీవము సమకూర్చు వరకు శ్రమపడి ప్రభువులో ఉజ్జీవం కల్పించారు. పెద్ద కుమారుని దైవసేవకురాలి దగ్గర వదిలిపెట్టగా ఆత్మీయంగా స్థిరపర్చగా రక్షణానుభవము సిద్ధపర్చారు. ఎమ్.సెట్ వ్రాసాడు. అది ఫెయిల్ అయ్యాడు. నీకిష్టమైతే ఈ సీటు యివ్వండని ప్రార్థించాము. యివ్వలేదు గనుక దేవుని చిత్తానికి అంగీకరించాను. సామెతలు 31 అధ్యాయాన్ని అన్వయించుకొని జీవించుట కారంభించాను. జీతం ద్వారా లాభప్రాప్తికి వెళ్తి రాలేదు.

యెహోషాపాతులాగ నీవే దిక్కు అని ప్రార్థించాను. ప్రభువా నీవే ఫీజు కట్టాలి అని ప్రార్థించాను. నా భర్త ఫీజు కట్టారని తెల్పారు. ఫ్రీ సీటుగా ఎస్.సి.సి.

కోటాలో ఎరోనాటికల్ ఇంజనీరింగు వచ్చింది. లోతుకు యెహోవా తోటలాగా కన్పించగా ప్రార్థించాను. దేవుడు చెప్పింది చేసాను. డిగ్రీ పూర్తి చేసాక పోస్టుగ్రాడ్యుయేటు చదివిస్తానన్నాను. అప్పుడు చిన్న బాబు ఆదివారం ఫ్రీగా ఉండే అవకాశం కావాలి. ఒక్క సంవత్సరము మార్కులు చూడమన్నాడు. గవర్నమెంటు కాలేజీలో ఇంటర్ చదువుకుంటానన్నాడు. దేవుని యింటిలో పరిచర్య చేస్తూ చదువుకుంటూ కాలేజీలో సెకెండు స్థానం పొందాడు. దేవుని ఘనపర్చాడు. ఫుల్ మార్కులు వచ్చాయి. యూత్ మీటింగ్ పూర్తయినపుడు బాబు పుట్టిన రోజు ప్రార్థించుకొని పరీక్ష వ్రాసాడు. నా బాబుకు యిల్లు మందిరము పరిమితంగా ఉండేవాడు.

హోషేయ 14:5,6 – "చెట్టునకు మంచు వున్నట్లు నేనతనికి ఉందును. తామర పుష్పము పెరుగునట్లు అతడు అభివృద్ధినొందును. లెబానోను పర్వతము దాని వ్రేళ్ళు తన్నునట్లు వారు తాను వ్రేళ్ళు తన్నుదురు. ఆ కాలేజీలో జపాన్ వెళ్ళారు. ఉద్యోగములో చేరాడు. పెద్ద బాబును మంచి ఉద్యోగములో స్థిరపర్చారు. సేవ చేయాలని ఆశించగా విద్యార్థుల మధ్య సేవ చేసాడు. నాలో భక్తి గర్వం తీసివేసి 2014లో ద్వితీ. 7:15లో వాగ్దానము యిచ్చి నెరవేర్చారు.

"యెహోవా నీయొద్ద నున్న సర్వ రోగములను తొలగించి, నీవెరిగియున్న ఐగుప్తులోని క్షయవ్యాధులన్నీటిని నీకు దూరపరచి నిన్ను ద్వేషించు వారికి పంపించెదను". చాల బలహీనతలలో ఆదరించారు. దర్శనాలు చూపించి బండను పట్టుకొని సిలువను వీడను అని ప్రార్థించానట. దైవసేవకురాలు వచ్చి ప్రార్థించింది. దేవుడిచ్చిన ప్రభువు అక్కగా నన్ను గద్దిస్తూ సరిచేస్తూ కలిసి ప్రార్థిస్తూ దేవుని సన్నిధిలో కొనసాగుచున్నాము. కన్నీటి ప్రార్థనలను బట్టి విమర్శిస్తారు కాని నేను మంటిదాన్ని. మహోన్నతునికే కన్నీరు అవసరమైనది. మనకు కన్నీటి ప్రార్థన కావాలి. బాబు విషయము వివాహ సమయంలో ప్రార్థించాము. ఉపవాసం ద్వారా విజయము సాధించగలము. నన్ను బ్రతికించాలని నా కొరకు సంఘమంతా అత్యాసక్తిగా ప్రార్థించేవారు. నా గుండె, లివరు, షుగరు వల్ల గుండె ఆగిపోవచ్చునని డాక్టర్లు చెప్పగా దేవునిని అడిగాను. మూడు రోజులు ఉపవాసము కఠిన ఉపవాసం ఉండగా ప్రభువుతో గడిపాము. గాఢాంధకార లోయలో 3రోజులు గడిపాను. 1పేతురు 3లో మంచి విషయాలపై ఆసక్తి కల్గి ఉండాలన్నారు. సేవ చేసే అన్నయ్యతో కలిసి ప్రార్థించమన్నారు. వాక్యం



ద్వారా ప్రార్థించగా బలపర్చారు. మీ దుఃఖం సంతోషమగును అని వాగ్దానమిచ్చారు. దేవుని చిత్తమునకు అప్పగించుకున్నాము.

నా బాబు వ్యక్తిగత జీవితం సరి చేసికోవాలని దైవజనులు చెప్పగా, నేను చేసిన తప్పుగా గ్రహించి, 2,3గంటలు ప్రతి సోమవారం ఏడ్చాను. నా తప్పు చూపించు ప్రభువా అని అడిగాను. దేవుని మెల్లని స్వరం విన్పించింది. చదువుకు ఉద్యోగానికి లంచము లేకుండా చదివించాము. పెండ్లికి మ్యాట్రిమోనీకి డబ్బు కట్టాము. అది తప్పు అని చూపించారు. ఉన్నతమైన స్థలాలలో ఉద్యోగాలనిచ్చారు. బాబు కూడా దేవుని చిత్తం కనిపెట్టుటకు ప్రార్థించాడు. నయోమిలో రూతు దేవుని చూచింది. పెండ్లి చూపులలో కారు ప్రమాదమయింది. ఆ అమ్మాయి మాకు వద్దన్నాము. మాకు కోరిన కోడలు క్రీస్తును నమ్మిన హిందువుల అమ్మాయి. దేవుడు చెప్పాడని అమ్మాయిని పెండ్లి చేసికున్నాము.

యెషయా 28:16 – "విశ్వసించువాడు కలవరపడడు. ఆ వాగ్దానములో వాక్యం విన్నాను. పరిశోధింపబడిన రాయి గనుక కలవరపడనీయదు. మా దైవజనుడు ప్రార్థించి పెండ్లి స్థిరపరిచారు. దేవుడు మాట యిచ్చి నెరవేర్చాడు. నన్ను మరణస్థితి నుండి తప్పించారు. పెండ్లి ప్రయత్నాలన్ని 128 కీర్తనలో వాగ్దానములో స్థిరపరచారు. వాగ్దానాలన్ని నెరవేర్చారు. దైవజనురాలు తరచుగా పలుకరిస్తూ ఊరక నిలిచి చూడు యుద్ధం యెహోవాదే అని మౌనంగా ఉండాలని అప్పుడే దేవుని శక్తి విడుదల కాగలదు. ప్రతి అవసరతకు దేవుని దగ్గరకు చేరాలి. లోకంలో వున్న వానికంటే మనలో ఉన్నవాడు గొప్పవాడు. ప్రార్థనాశక్తి అన్ని కార్యాలు నెరవేర్చగలదు ఆశీర్వాదాలు పొందుకోగలము. బల్ల చుట్టూ ఒలీవ మొక్కలుగా ఉంచమని ప్రార్థించాను. మద్రాసులో మంచి ఉద్యోగంతో బిడ్డలను దీవించారు. కూతురు వంటి కోడలునిచ్చారు. సమృద్ధిలో నుండి రిక్తురాలివగుదువని స్వరం విన్నాను. ఉన్నచోట ఉండమన్నారు. ద్వితీ 2:7లో వాగ్దానమిచ్చారు. నాటి నుండి నేటి వరకు విధేయతతో జీవించు ధన్యతనిచ్చారు. మాకై ప్రార్థించండి. ఆమెన్.